శ్రీ రస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

## సంగ్రహణీ ప్రకరణము.

### సంగ్రహణీకర్మ విపాకము.

శ్లో॥ అనన్యగతికాంభార్యా మదుష్టాంకారణంవినా ।
పరిత్యజతియస్సోపి గ్రహణీరోగవాన్భవేత్ ॥

తా॥ పతినే మిగుల ఆశ్రయించి దుష్టురాలునుగాని భార్యను కారణములేకనే యెవడు పరిత్యజించునో అట్టిమనుజునికి గ్రహణీరోగము సంభవించును.

### కర్మవిపాక శాన్తి.

శ్లో॥ శివసంకల్పసూక్తస్య జపస్యాత్తత్రశాన్తయే । అష్టోత్తరసహ
స్రంహి హిరణ్యంచతథామధు। దద్యాద్విత్తానుసారేణ శౌర
మంత్ర జపస్తథా । ధేనుంసలక్షణాందద్యా ద్వస్త్రాభరణ
సంయుతాం । పయస్వినీంగుణోపేతాం బ్రాహ్మణాయకుటుం
బినే।వత్సాభరణసంయుక్తాంవస్త్రాణాభరణేనచ ॥

తా॥ శివసంకల్పసూక్తమును 1008 మార్లుజపించి సువర్ణము తేనె వీటిని ద్రవ్యానుసారముగ దానంబొసంగి అటులనే సౌరమంత్రజపమునుజేసి శుభలక్షణములుగలదియు వస్త్రాభరణములచే నలంకరింపబడినదియు మిక్కుటముగ పాలుగలదియు మంచిగుణములుగలగోవును కుటుంబియగు బ్రాహ్మణునకు వస్త్రాభరణాదులచేనలంకరించి దూడతోకూడ దానంబొసంగిన గ్రహణీరోగము నివర్తించు.

### గుదరోగ కర్మవిపాకము.

శ్లో॥ సురాలయేజలేవాపి సకృద్వేషంకరోతియః ।
గుదరోగోభవేత్తస్య పాపరూపస్సుదారుణః ।



మాసంసురార్చనేనైవ గోదానద్వితయేనచ ।
ప్రాజాపత్యేనచైకేన శ్యామంతీగుదజారుజః ॥

తా॥ దేవాలయము వుదకము వీటిని దూషించుమనుజునికి మిక్కిలి దారుణమగు గుదరోగముజనించు దానినివృత్తికై 1 మాసము దేవపూజనుజేసి 2 గోదానముల నిచ్చి 1 ప్రాజాపత్యక్రిఛ్రమును జేయవలయు.

### సంగ్రహణీ నిదానము.

శ్లో॥ అతిసారేనివృత్తేపి మందాగ్నేరహితాశినః ।
భూయస్సందూషితోవహ్ని ర్గ్రహణీమపిదూషయేత్ ॥

తా॥ అతిసారము జనించి నివృత్తించిన పిదప అగ్నిపుష్టిలేని కాలమందు అపథ్యసేవనజేసిన జఠరాగ్ని మరల మిక్కిలి దూషింపంబడి గ్రహణిని సగా ప్రకోపింపంజేయు.

### గ్రహణీ స్థానము.

శ్లో॥ షష్ఠీపిత్తధరానామ యాకళాపరికీర్తితా ।
పక్వామాశయమధ్యస్థ గ్రహణీసాప్రకీర్తితా ॥

తా॥ పక్వాశయము ఆమాశయము వీటిమధ్యమునందుండు పిత్తము ధారణచేయు ఆరవకల సంగ్రహణియను జెప్పంబడు.

### గ్రహణీసంప్రాప్తి మరియు లక్షణము.

శ్లో॥ ఏకైకశస్సర్వశశ్చ దోషైరత్యర్థమూర్ఛితైః ।
సాదుష్టాబహుశోభుక్త మామమేవవిముంచతి ।
పక్వంవాసహాజంపూతిం ముహుర్బద్ధంముహుర్ద్రవం ।
గ్రహణీరోగమాహుస్త మాయుర్వేదవిదోజనాః ॥

తా॥ వాతపిత్తశ్లేష్మములు ప్రత్యేకముగగాని లేక అన్నియుగాని దుష్టంబులగుటచే గ్రహణిదూషితమై యేయే వస్తువులను భుజించునో ఆయావస్తువులను పక్వముగా లేక అపక్వముగా దుర్గంధయుక్తముగ నులితోగూడి అప్పుడప్పుడు పలచనగను మాటిమాటికి మలముగ వెడలింపంజేయు. ఈరోగమును ఆయుర్వేదవేత్తలు గ్రహణియని జెప్పెదరు.

### గ్రహణికి పూర్వరూపము.

శ్లో॥ పూర్వరూపంతుతస్యేదం తృష్ణాలస్యంబలక్షయః ।
విదాహోన్నస్యపాకశ్చ చిరాత్కాయస్యగౌరవం ॥

తా॥ దప్పి నిస్సత్తువ బలక్షయము భుజించినతోడనే కడుపుయందుమంట భుజించినఅన్నము త్వరలోపాకముగాకయుండుట శరీరమునందు జడత్వము యిట్టి లక్షణములు గ్రహణికి పూర్వరూపములని యెరుంగవలయు.

### వాతిక గ్రహణీ కారణము.

శ్లో॥ కటుతిక్తకషాయాతి రూక్షసందుష్టభోజనైః ।
ప్రమితానశనాత్యధ్వ వేగనిగ్రహమైథునైః ।
మారుతఃకుపితోవహ్నిం సంఛాద్యకురుతేగదాన్ ॥

తా॥ కారము చేదు వగరు అతిరూక్షపదార్థములు విరుద్ధములగు పదార్థములు వీటినిభుజించుట అల్పభోజనము వుపవాసము మిగుల మార్గము నడచుట మలమూత్రవేగనిరోధము అతిమైధునము వీటిచే వాయువు ప్రకోపించి అగ్నిమాంద్యమును గలుగంజేసి వాతికగ్రహణిని గలుగంజేయు.

### వాతికగ్రహణీ లక్షణము.

శ్లో॥ తస్యాన్నంపచ్యతేదుఃఖం శుక్తపాకంఖరాంగతా । కంఠాస్య
శోషఃక్షుత్తృష్ణా తిమిరంకర్ణయోస్స్వనః । పార్శ్వోరు
వఙ్క్షణగ్రీవా రుగభీక్ష్ణంవిషూచికా । హృత్పీడాకార్శ్యదౌ
ర్బల్యం వైరస్యంపరికర్తికా । గృద్ధిస్సర్వరసానాంచ మనసస్స
దనంతథా । జీర్ణేజీర్యతిచాధ్మానం భుక్తేస్వాస్థ్యముపైతిచ।
సవాతగుల్మహృద్రోగ ప్లీహాశంకీచమానవః । చిరాద్దుఃఖం
ద్రవంశుష్కం తన్వామంశబ్దఫేనవత్ ।పునఃపునస్సృజేద్వర్చః
కాసశ్వాసార్దితోనిలాత్ ॥

తా॥ మిగులకష్టముచే అన్నము పచనమగుట పులితేపులు వచ్చుట శరీరము గరగరలాడుట గొంతు నోరు యివియెండుట ఆకలి దప్పి యివిగలుగుట కన్నులు మబ్బుగయుండుట చెవులయందు ధ్వనిగలుగుట పక్కలు తొడలు సంధులు మెడ వీటియందు మిక్కుటముగ పీడగలుగుట మాటిమాటికి కడుపుయందు సూదులతో పొడిచినటులుండుట రొమ్ముయందునొప్పి శరీరకృశత్వము దుర్బలత్వము నోటియందు జిగట గుదమునందు రంపముతో కోయునటుల పీడగలుగుట సర్వరసభక్షణయందిచ్ఛ గలుగుట చపలచిత్తము మరియు అన్నము జీర్ణమగునపుడు లేక జీర్ణమైన పిదప కడుపుఉబ్బుట యేవస్తువనైనను భుజించునపుడు స్వస్థముగనుండుట మరియు వాతము గుల్మము హృద్రోగము ప్లీహము యివిగలిగినటులతోచుట మిగుల సావుకాశముగను మిగుల కష్టముగను ద్రవముగను లేక శుష్కముగను సూక్ష్మముగను ఆమయుక్తముగను నురుగుగను శబ్దయుక్తముగను మాటిమాటికి మలము వెడలుట దగ్గు ఉబ్బసము యివిగలిగియుండుట యిట్టిలక్షణములుగలది వాతసంగ్రహణియని యెరుంగవలయు.



### పిత్తసంగ్రహణీ నిదానము.

శ్లో॥ కట్వజీర్ణవిదాహ్యమ్ల క్షారాద్యైఃపిత్తముల్బణం ।
ఆప్లావయద్ధంత్యనలం జలంతప్తమివానలం ।
సోజీర్ణంనీలపీతాభం పీతాభంసార్యతేద్రవం ।
సధూమోద్గారహృత్కంఠ దాహారుచిత్పృడర్దితః ॥

తా॥ కారము అజీర్ణత్వము వెదురుమొలకలు మొదలగు విదాహకారకపదార్థములు పులుసు వుప్పు యివి మొదలగుపదార్థములసేవనచే పిత్తముకుపితమై జఠరమునందు పూరితమై వుష్ణోదకము అగ్నిని చల్లార్చునటుల జఠరాగ్నిని నశింపజేసి నీలవర్ణముగలదిగను పసుపువర్ణముగలదిగను ఆకుపసుపువర్ణముగలదిగను అపక్వముగను మలమును వెడలింపజేయుటయేగాక పొగతోగూడిన తేనుపులు హృదయము కంఠము వీటియందు మంట అరుచి దప్పి వీటిని గలుగంజేయు.

### కఫసంగ్రహణీ నిదానము.

శ్లో॥ గుర్వతిస్నిగ్ధశీతాది భోజనాదతిభోజనాత్ ॥ భుక్తమాత్రస్యచ
స్వప్నా ద్ధంత్యగ్నింకుపితఃకఫః । తస్యాన్నంపచ్యతేదుఃఖం
హృల్లాసచ్ఛర్ద్యరోచకాః । ఆస్యోపదేహమాధుర్య కాసష్ఠీ
వనపీనసాః । హృదయంమన్యతేస్తబ్ధ ముదరంస్తిమితందురు।
దుష్టోమధురముద్గారః సదనంస్త్రీష్వహర్షణం । భిన్నామ
శ్లేష్మసంసృష్ట గురువర్చఃప్రవర్తనం । అకృశస్యాపిదౌర్బల్య
మాలస్యంచకఫాత్మకే ॥

తా॥ గురుత్వకరములగు పదార్థములు చమురుగలపదార్థములు శీతలపదార్థములు మధురపదార్థములు వీటిని భుజించుటవలనను మిక్కుటముగ భుజించుటవలనను భుజిం

చినతోడనే నిద్రించుటవలనను కఫము కుపితమై జఠరాగ్నిని నశింపంజేయును. దీనివలన మిగులకష్టముచే భుజించిన అన్నము జీర్ణించుట శరీరము మినమినలాడుట వాంతి అరుచి నోటియందు జిగట తీపు దగ్గు కఫముపడుట పడిశము హృదయము కడుపు వీటియందు స్తబ్ధత్వము గురుత్వము వికారముగను మధురముగను తేనుపులువచ్చుట అగ్నిమాంద్యము స్త్రీసంభోగమునందిచ్ఛలేకయుండుట పలచనగను ఆమకఫయుక్తముగను జడముగమ మలము వెడలుట శరీరము చిక్కకనే బలహీనత పాలుమాలిక యిట్టి లక్షణములుగల శ్లేష్మసంగ్రహణి జనించునని యెరుంగవలయు.

## సన్నిపాత సంగ్రహణీనిదానము.

శ్లో॥ పృథగ్వాతాదినిర్దిష్ట హేతులింగసమన్వితే।
త్రిదోషంనిర్దిశేదేనం తస్యవక్ష్యామిలక్షణం ॥

తా॥ వాతాదిసంగ్రహణులకు ప్రత్యేకముగ జెప్పంబడిన నిదానములు లక్షణములన్నియుగలది సన్నిపాతసంగ్రహణి యనంబడు. దీనిలక్షణములు విశేషముగ జెప్పుచున్నారము.

శ్లో॥ ఆమంబహుసపైచ్ఛిల్యం సశబ్దంమందవేదనం।
పక్షాన్మాసాద్దశాహాద్వా నిత్యంచాపివిముంచతి ॥

తా॥ అపక్వము మిగులబంక మందవేదన శబ్దము వీటితోయుక్తమై 15 దినములు లేక 30 దినములు లేక 10 దినములు లేక నిత్యముగగాని అపానద్వారమువలన మలము వెడలుట సన్నిపాతసంగ్రహణీ లక్షణమని యెరుంగవలయు.

## అసాధ్య లక్షణము.

శ్లో॥ దివాప్రకోపోభవతి రాత్రౌశాంతింవ్రజత్యపి।
దుర్విజ్ఞేయాదునిర్వారా చిరకాలానుబంధినీ ॥

తా॥ పగటియందు ప్రకోపించుచు రాత్రులయందు కొంచము శమించుచు దీర్ఘకాలము అనుసరించి దుర్విజ్ఞేయముగనుండు సంగ్రహణి యసాధ్యమని యెరుంగవలయు.

## ఘటీయంత్ర గ్రహణీలక్షణము.

శ్లో॥ ప్రసుప్తిఃపార్శ్వయోశ్శూలం తథాజలఘటీధ్వనిః।
తంవదన్తిఘటీయంత్ర మసాధ్యంగ్రహణీగదం ॥



తా॥ శరీరమునందు గిల్లినను నొప్పి తెలియకయుండుట యిరుప్రక్కల శూల కలుగుట కడుపుయందు గళగళధ్వనిగలుగుట యిట్టిలక్షణములుగలది ఘటీయంత్రగ్రహణియని యెరుంగవలయు. ఇది యసాధ్యము.

శ్లో॥ లింగైరసాధ్యోగ్రహణీవికారో యైస్తైరతీసారగదోనిషిద్ధః।
వృద్ధస్యనూనంగ్రహణీవికారో హత్వాతనుంనోవినివర్తతేచ।

తా॥ అతిసారమునందు జెప్పంబడిన అసాధ్యలక్షణములుగల గ్రహణిరోగము వృద్ధునికి జనించిన అట్టి వృద్ధుడు మరణముజెందినను గ్రహణి నివర్తింపదని యెరుంగవలయు.

శ్లో॥ అతీసారేహ్యరిష్టాని గ్రహణ్యామపిలక్షయేత్ ॥

తా॥ అతిసారమునందుగల వుపద్రవములు గ్రహణీరోగమునందు సగా జనించునని యెరుంగవలయు.

## వాతజగ్రహణికి శాలిపర్ణ్యాదికషాయము.

శ్లో॥ శాలిపర్ణిబలాబిల్వ ధాన్యశుంఠీకృతశ్శృతః।
ఆధ్మానశూలసహితాం వాతజాంగ్రహణీంజయేత్ ॥

తా॥ ముయ్యాకుపొన్న వేరు చిట్టాముట్టివేరు లేతమారేడుకాయ ధనియాలు శొంఠి వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన కడుపుబ్బు శూల వీటితోయుక్తమగు వాతజగ్రహణి మానును.

## పిత్తజగ్రహణికి తిక్తాదికషాయము.

శ్లో॥ తిక్తామహౌషధరసాంజనధాతకీభిఃపథ్యేంద్ర బీజఘనకౌటజభంగురాభిః। క్వాథోహరేద్బహువిధంగ్రహణీవికారం।పిత్తోద్భవంసగుదశూలమతిప్రవృద్ధమ్ ॥

తా॥ కటుకరోహిణి శొంఠి రసాంజనము ఆరెపువ్వు కరకపిందెలు కొడిశపాల విత్తులు తుంగముస్తలు కొడిశపట్ట తెల్లఅతివస వీటిని సమముగ కషాయముబెట్టి యిచ్చిననానావిధవికారముగలదియు గుదశూలతోయుక్తమగుపిత్తజగ్రహణి మానును.

## చాతుర్భద్రాది కషాయము.

శ్లో॥ గుడూచ్యతీవిషాశుంఠీ ముస్తైక్వాథఃకృతోజయేత్।
ఆమానుషక్తాంగ్రహణీం గ్రాహీదీపనపాచనః ॥

తా॥ తిప్పతీగ అతివస శొంఠి తుంగముస్తలు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమయుక్తమగు సంగ్రహణి మానుటయేగాక గ్రాహకము అగ్నిదీప్తి జీర్ణము వీటిని గలుగంజేయు.

## శుంఠ్యాది కషాయము.

శ్లో॥ శుంఠీంసముస్తాతివిషాంగుడూచీం పిబేజ్జలేనక్వథితాంసమాంశాం।
మందానలత్వేసతతామవాతే సామానుబంధేగ్రహణీగదేచ॥

తా॥ శొంఠి తుంగముస్తలు అతివస తిప్పతీగ వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన అగ్నిమాంద్యము ఆమవాతము ఆమయుక్తమగు గ్రహణి వీటిని నశింపంజేయు.

## పునర్నవాది కషాయము.

శ్లో॥ పునర్నవావల్లిజబాణపుంఖ విశ్వాగ్నిపథ్యాచిరిబిల్వబిల్వైః।
కృతఃకషాయశ్శమయేదశేషాన్ దుర్నామగుల్మగ్రహణీవికారాన్

తా॥ తెల్లగలిజేరువేరు మిరియాలు వెంపలివేరు శొంఠి చిత్రమూలము కరకపిందెలు కానుగపట్ట బిల్వకాయ వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన నానావిధములగు దుర్నామగుల్మము గ్రహణీవికారములు వీటిని నివర్తింపంజేయు.

## నాగరాది కషాయము.

శ్లో॥ నాగరోశీరధనికా యవాన్యతివిషాఘనా।
శ్రీపర్ణాచశృతంచైషాం దీపనంపాచనంస్మృతం॥

తా॥ శొంఠి కురువేరు ధనియాలు వోమము అతివస తుంగగడ్డలు కోలపొన్న నేలపొన్న వీటిని కషాయముబెట్టి పుచ్చుకొని అగ్నిదీప్తి జీర్ణము వీటిని గలుగంజేయు.

## అతివిషాది కషాయము.

శ్లో॥ అతీవిషాఘనవాలుకధాతకీ కుటజదాడిమలోధ్రమధోదకీ॥
విహితమేభిరిదంసలిలంపిబేద్గ్రహణీవికారజితఃప్రసభంనరః।
సర్వజ్వరహరంజ్ఞేయం గ్రహణీవేగనాశనం।
ఆరోచమాంద్యదళనం ధాతువర్ధనకారకం॥

తా॥ అతివస తుంగముస్తలు కురువేరు ఆరెపువ్వు కొడిశపట్ట దాడిమబెరడు లొద్దుగచెక్క విషబొద్ది వీటిని సమముగచేర్చి కషాయముబెట్టి పుచ్చుకొనిన గ్రహణి



సర్వజ్వరములు గ్రహిణివేగము అరుచి మాంద్యము వీటిని పోగొట్టుటయేగాక ధాతువృద్ధిని గలుగంజేయు.

## దశమూలాది కషాయము.

శ్లో॥ విశ్వౌషధస్యగర్భేణ దశమూలజలంశృతం।
నిహన్యాత్తేనశ్వయథుం గ్రహణీంసామమామయం॥

తా॥ చివ్వినశొంఠి దశమూలములు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన వాపు ఆమగ్రహణి వీటిని నశింపంజేయు.

## శ్రీఫలాది కల్కము.

శ్లో॥ శ్రీఫలశలాటుకల్కో నాగరచూర్ణేనమిశ్రితస్సగుడః।
గ్రహణీగదమత్యుగ్రంతక్రభుజాతుశీలితోజయతి॥

తా॥ లేతమారేడుకాయను కల్కముజేసి అందు శొంఠిచూర్ణము బెల్లము వీటినిచేర్చి పుచ్చుకొనిన వుగ్రమగు గ్రహణిరోగము మానును. పథ్యము మజ్జిగన్నమిడవలయు.

## సంగ్రహణీ కవాటరసము.

శ్లో॥ తారమౌక్తికహేమానిసారాశ్చైకైకభాగికాః। ద్విభాగో
గంధకస్సూతస్త్రిభాగోమర్దయేద్భిషక్। కపిత్థస్వరసైర్గాఢం
మృగశృంగేతుతత్క్షిపేత్।పుటేన్మధ్యపుటేనైవతతతఉద్ధృత్య
మర్దయేత్। బలారసైస్సప్తవారమపామార్గరసైస్త్రిధా।
మాషమాత్రోరసోదేయో మధునామరిచైస్తథా। హన్యా
త్సర్వానతీసారాన్ గ్రహణీంసర్వజామపి। కవాటోగ్రహణీ
రోగే రసోయంవహ్నిదీపనః॥

తా॥ రజితభస్మము మౌక్తికభస్మము సువర్ణభస్మము కాంతభస్మము యివి ప్రత్యేకము 1 భాగము గంధకము 2 భాగములు రసము 3 భాగములు వీటిని ఖల్వమందునిచి వెలగపట్టిరసముచే మర్దించి లేడికొమ్ముయందునిచి మధ్యమపుటంబిడి సాంగశీతలమునదీసి మరల చిట్టాముట్టివేళ్ళరసముచే 7 భావనలు వుత్తరేణు ఆకురసముచే 3 భావనలుజేసి మాషమాత్రము మాత్రలుజేసి మిరియాలచూర్ణము తేనె యీ అనుపానమున 1 మాసము పుచ్చుకొనిన సర్వాతిసారములు సర్వగ్రహణులు వీటిని నశింపంజేయుటయేగాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయు.

## గ్రహణీ కవాటరసము.

శ్లో॥ తుల్యంజాతిఫలంవిశోధితరసంవ్యోషామృతంగంధకం ।
సంపిష్టంసహకారకోమలఫలద్రావైశ్చగుంజామితం ।
నామ్నేదంగ్రహణీకవాటకమిదంశ్రీకామదేవోదితం ।
సర్వాంశ్చగ్రహణీగదాన్బహువిధానర్శాంసిస్యహోనాశయేత్ ॥

తా॥ జాజికాయలు శుద్ధిజేసినరసము శొంఠి పిప్పలి మిరియాలు శుద్ధిచేసిన నాభి శుద్ధిచేసిన గంధకము వీటిని సమాంశములుగ ఖల్వమునందునిచి మామిడిపిందెల రసముచే మర్దించి గుంజామాత్రము పుచ్చుకొనిన సర్వగ్రహణులు సర్వార్శస్సులు వీటిని నశింపంజేయు. (దీనిని కామదేవునిచే జెప్పంబడిన గ్రహణీకవాటరసమని వచించెదరు.)

## అన్యచ్చ.

శ్లో॥ రసేనగంధాతివిషాభయాభ్రిందశత్రయంమోచరసోవనంచ ।
జయాచజంబీరరసేనపిష్ట్వా పిండీతకంస్యాద్గ్రిహణీకవాటం ॥

తా॥ పాదరసము గంధకము అతివస కరకాయ అభ్రికభస్మము యివి ప్రత్యేకముగ 10 భాగములు మోచరసము బంగిఆకు యివి ప్రత్యేకము 3 సి భాగములు వీటినన్నిటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముచే మర్దించి మాత్రలుజేసి సేవించిన గ్రహణి నివర్తించు.

## అన్యచ్చ.

శ్లో॥ రసాభ్రిగంధంసక్షార యవక్షారంజయావచా । సమభాగాని
సంగ్రాహ్య భృంగరాజేనమర్దయేత్ । విజయాదంతిజమ్బీ
రైః ప్రత్యహంమర్దయేత్పునః । కృత్వాథగోళకంతచ్చగుంజా
మాత్రప్రమాణతః।దధిజీరకసంయుక్తం గ్రహణీనాశనంపరం।
అతిసారంనిహన్త్యాశు కవాటమితికథ్యతే ॥

తా॥ రసము అభ్రికము గంధకము సద్యక్షారము యవక్షారము కరక్కాయ వస వీటిని సమభాగములుగ ఖల్వమునందువైచి గుంటగలగరఆకురసముచే మర్దించి పిదప గంజాయిఆకురసము దంతివేళ్ళకషాయము నిమ్మపండ్లరసము వీటిచే ప్రత్యేకము 3 దినములు మర్దించి గురిగింజలంత మాత్రలుజేసి పెరుగు జీలకఱ్ఱ యీ అనుపానములచే పుచ్చుకొనిన గ్రహణి అతిసారము యివి నశించు.



## వజ్రకవాట రసము.

శ్లో॥ మృతసూతాభ్రికంగంధం యవక్షారంసటంకణం।వచాజయా
సమంసర్వం జయంతీభృంగజైర్ద్రివైః । సజంబీరైస్త్రమం
మర్ద్యం శోషయిత్వాథగోళకం । మందవహ్నౌశనైస్స్వేద్యం
యామార్ధంలోహపాత్రకే।రసంసమంప్రతివిషం దేయోమోచ
రసస్తథా। మర్దయేద్విజయాద్రావైశ్శోష్యంపేష్యంచసప్తధా।
రసోవజ్రకవాటోయం నిష్కార్ధంమధునాలిహేత్ । వహ్ని
శుంఠీవిషాబిల్వంలవణంచూర్ణయేత్సమం। పిబేదుష్ణాంబునా
చాను వాతజాంగ్రహణీంజయేత్ ॥

తా॥ రసభస్మము అభ్రికభస్మము గంధకము యవక్షారము వెలిగారము వస కరక్కాయ వీటిని సమముగ ఖల్వమునందునిచి తక్కెడాకు రసము గుంటగలగరాకు రసము నిమ్మపండ్లరసము వీటిచే మర్దించి ముద్దజేసి యెండించి లోహపాత్రయందునిచి 4 ఘడియలు మందాగ్నిచేవండి సాంగశీతలమునదీసి ఔషధమును మరల అతివసరసము బూరుగపట్టరసము గంజాయిఆకురసము వీటిచే 7 మార్లు మర్దించి అర్ధనిష్కప్రమాణము గుళికెలుజేసి. నీడనుయెండించి తేనెతో పుచ్చుకొనిన పిదప చిత్రమూలము శొంఠి అతివస మారేడుపండు సైంధవలవణము వీటిని సమముగ చూర్ణించి ఆ చూర్ణమును వుష్ణోదకముచే పుచ్చుకొనిన వాతజగ్రహణీరోగము మానును.

## గ్రహణికి కామదవారణ సింహరసము.

శ్లో॥ సురభిపారదహింగుళచిత్రికాగగనభ్రష్టసుటంకణజాతికాః।
కనకబీజమధోతివిషాకటుత్రయహారీతకీభస్మసుదేవ్యకాః। గర
ళబిల్వకళింగకపిత్థకా నళదమోచకదాడిమధాతకీ । జలద
శాల్మలిపిచ్ఛయుతాస్సమాన్కనకసామ్యమఫేనమిదంధృఢం।
కనకపత్రరసైఃపరిమర్దయే న్మరిచమానవటీమధుసంయుతా ।
వినిహరేద్గ్రిహణీగడముత్కటం జ్వరయుతామసతీంచవిషూ
చికాం । అగ్నిమాంద్యమథశూలవిబంధం గుల్మశూలమథ
పాండుమమందం । సరుధిరామమతీవసముత్కటంగ్రహణికా
మదవారణసింహః ॥

తా॥ శుద్ధిజేసినపాదరసము యింగిలీకము చిత్రమూలము అభ్రికభస్మము పేల్చిన వెలిగారము జాపత్రి వుమ్మెత్తవిత్తుల అతివస శొంఠి పిప్పలి మిరియాలు కరకపిందెలు

మాల్కింగిణీవిత్తులు వోమము నాభి బిల్వఫలము కొడిశపాల వెలగ వట్టివేరు బూరుగబంక దాడిమఫలము ఆరెపువ్వు తుంగముస్తలు బూరుగపూలు యివియన్నియు సమముగను వుమ్మెత్తవిత్తులు సమముగ ఆఫేనము వీటినన్నియు నేకముగచేర్చి వుమ్మెత్త ఆకురసముచే మర్దించి మిరియాలంత వటుకములుజేసి తేనెచేర్చి పుచ్చుకొనిన వుత్కటమగు గ్రహణీరోగము జ్వరసహితమగు విషూచిక అగ్నిమాంద్యము శూల నానావిధములగు గుల్మశూలలు పాండువు రక్తస్రావము ఆమము వీటిని నశింపంజేయు.

## గ్రహణీగజ కేసరీరసము.

శ్లో॥ గంధంపారదమభ్రకంచ దరదంలోహంచజాతీఫలం । బిల్వం
మోచరసంవిషం ప్రతివిషంవ్యోషంతథాధాతకీ। భ్రష్టామప్య
భయాంకపిత్థజలదాదీప్యానలౌదాడిమం । టంకంభస్మకలింగ
కంకనకజంబీజంచయత్క్షేత్షుణాం । ఏతత్తుర్యమఫేనమేతదఖిలం
సమర్ద్యసంచూర్ణయే । ధుత్తూరచ్ఛదజైరసైస్సుమతి
మాన్కుర్యాన్మరీచాకృతిం । దత్తానాగ్రహణీగదంస రుధిరం
సామంసశూలంచిరా । తీసారంవినిహంతిజూర్తి సహితాంతీ
వ్రాంవిషూచీమపి। సాధ్యాసాధ్యమపిన్వయంపరిహారేదుక్తాను
పానైరపి।నామ్నాతుగ్రహణీమతంగజమదధ్వంస్యేషకంఠీరవః॥

తా॥ గంధకము పాదరసము అభ్రకభస్మము యింగిలీకము లోహభస్మము జాజికాయ బిల్వఫలము మోచరసము నాభి అతివస శొంఠి పిప్పలి మిరియాలు ఆరెపువ్వు వేయించిన కరక్కాయవలుపు వెలగపండు తుంగముస్తలు వోమము చిత్రమూలము దాడింబ పేల్చినవెలిగారము కొడిశపాలచూర్ణము శుద్ధిజేసిన వుమ్మెత్తవిత్తులు గెచ్చకాయ వీటినన్నిటిని సమముగచూర్ణించి చూర్ణమునకు 4 వ భాగము అభిని చేర్చి చూర్ణించి వుమ్మెత్తఆకురసముచేనూరి మిరిపిగింజలంత మాత్రలుజేసి సేవించిన గ్రహణి అతిసారము రక్తాతిసారము బహుకాలమునుండి శూలతోగూడిన ఆమాతిసారము జ్వరముతోయుక్తమైన తీవ్రమగువిషూచి వీటినన్నిటిని నివర్తింపంజేయు. మరియు అనుపానవిశేషముచే సేవించిన సాధ్యసాధ్యములగు రోగములన్నియు నివర్తించు.

## అన్యచ్చ.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం టంకణంలోహభస్మకం । జాతీఫలం
ధాతకీచ మరాశంచిత్రమూలకం । జీరకంనాగరంసింధుః చూత



బీజంస పిప్పలిం । మోచసారం బిల్వమజ్జా ముస్తాచాతి విషా
పృథక్ । సప్తభాగ మఫేనంచ సర్వతుల్యం మృతాభ్రకం ।
ధుత్తూరత్వక్కషాయేణ మర్దయే ద్యామమాత్రకం । బదరీ
బీజతుల్యంచ ఖాదే ద్వహ్నికరంపరం । అనుపాన విశేషేణ
గ్రహణీంచ చిరంతనాం । సర్వాజీర్ణం ప్రశమయే దనుపానం
సమాక్షికం । గజకేసరికోనామ గ్రహణీగదనాశకః ॥

తా॥ శుద్ధిచేసినరసము నాభి గంధకము వెలిగారము లోహభస్మము జాజికాయ ఆరెపువ్వు మరాటిమొగ్గలు చిత్రమూలము జీలకఱ్ఱ శొంఠి సైంధవలవణము మామిడిపిందెలు పిప్పళ్ళు బూరుగబంక మారేడుగిజరు తుంగముస్తలు అతివస వీటినన్నియు చేర్చి దానికి 7 భాగములు అభినిచేర్చి యిన్నిటికి సమముగ అభ్రకభస్మమునుచేర్చి ఖల్వమునందునిచి వుమ్మెత్తకషాయముచే 1 యామము మర్దించి రేగుగింజలంతమాత్రలు చేసి అనుపానవిశేషముచే నిచ్చిన చిరకాలముగనుండు గ్రహణిరోగము తేనె అనుపానమున నిచ్చిన సర్వాజీర్ణములు వీటిని నశింపంజేయుటయేగాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయు.

## సువర్ణరసపర్పటీ రసము.

శ్లో॥ శుద్ధసూతంపలమితం తుర్యాంశంస్వర్ణసంయుతం । మర్దయే
న్నింబునీరేణ యావదేకత్వమాప్నుయాత్ । ప్రక్షాళ్యోష్టాం
బునాపశ్చాత్పలమాత్రే సుగంధకే । ద్రుతేలోహ మయే
పాత్రే బాదరా నలయోగతః । ప్రక్షిప్య చాలయేల్లోహ్యా
మందంమందంవిలోడ్యచ । తతఃపాకంవిదిత్వాతు రంభాపత్రే
వినిఃక్షిపేత్ । గోమయస్థేతదుపరి రంభాపత్రేణయంత్రయేత్ ।
శీతంతమ్చూర్ణితంగుంజా క్రమవృధ్యానిషేవయేత్ । మాష
మాత్రం భవద్యావ త్తతోమాత్రాంన వర్ధయేత్ । సక్షౌద్రే
ణోషనేనైవ లేహయేద్భిషగుత్తమః । గ్రహణీంహంతిశోషంచ
సువర్ణరసపర్పటీ । సద్యోబలకరీశుక్ర వర్ధనీ వహ్నిదీపనీ ।
క్షయకాసశ్వాసమేహ శూలాతీసారపాండునుత్ ॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము 1 పలము సువర్ణభస్మము $\frac{1}{4}$ పలము వీటిని ఖల్వము నందునిచి వేపపట్టరసముచే 2 నేకముగ కలియువరకు మర్దించి వుష్ణోదకముచే కడిగి

1 పలము గంధకమును లోహపాత్రయందునిచి రేగుకఱ్ఱల నిప్పుయందు బెట్టి అందు పై జెప్పిన కల్కమును వైచి లోహదండముచే మెల్లగ కలియబెట్టుతూ వండి పక్వమైన పిదప గోమయముపై అరటియాకువైచి అందుపై ఔషధమునునిచి దానిపై అరటిఆకు వైచి మూసి చల్లారిన పిదప చూర్ణించి గుంజామాత్రము మొదలు క్రమముగ 5 గుంజములవరకు శొంఠి పిప్పలి మిరియాలచూర్ణము తేనెకలిపి యీ అనుపానముతో సేవించిన గ్రహణి శోష క్షయ కాస వుబ్బసము మేహము శూల అతిసారము పాండువు వీటిని నశింపంజేయుటయేగాక బలము అగ్నిదీప్తి శుక్రవృద్ధి వీటిని గలుగంజేయు.

## అగ్నిసూను రసము.

శ్లో॥ భాగోదగ్ధకపర్దకస్యచ తథాశంఖస్య భాగద్వయం। భాగోగంధక
సూతయోర్మిలితయోఃప్రొక్తామరీచస్యచ । భాగానాంత్రితయం
నియోజ్య సకలంనింబేరసేచూర్ణితం । నామ్నావహ్నిసుతో
రసోయమచిరాన్మాంద్యంజయేద్దారుణం । ఘృతేనఖండై
స్సహభక్షితోసౌ క్షీణాన్నరానాశుసమీకరోతి । సమాగధీ
చూర్ణఘృతేనలీఢో నరఃప్రముంచేద్గ్రహణీవికారాన్ । శోష
జ్వరారోచకశూలగుల్మాన్ పాండూదరార్శోగ్రహణీవికారాన్।
తక్రానుపానో జయతి ప్రమేహాన్ యుక్త్యా ప్రయుక్తోగ్ని
సుతోరసేంద్రః॥

తా॥ గవ్వలభస్మము 1 భాగము శంఖుభస్మము 2 భాగములు గంధకము పాదరసము 2 చేర్చి 1 భాగము మిరియాలు 3 భాగములు వీటివన్నియు ఖల్వమునందునిచి వేపపట్టరసముచేనూరిన సిద్ధమగు. దీనిని నెయ్యి ఖండచక్కెర యీ అనుపానముతో పుచ్చుకొనిన చిరకాలమునగనుండు అగ్నిమాంద్యము క్షీణత వీటిని నశింపంజేయు. మరియు పిప్పలిచూర్ణము నెయ్యిచేర్చి పుచ్చుకొనిన గ్రహణివికారములు మజ్జిగ అనుపానముతో పుచ్చుకొనిన క్షయ జ్వరము అరుచి శూల గుల్మము పాండువు వుదరము అర్శస్సు గ్రహణి వికారములు మేహము వీటిని నివర్తింపంజేయు. ఇదియు అగ్నిసూను రస మనంబడు.

## సూతరాజ రసము.

శ్లో॥ రసగంధాభ్రకాణాంచ భాగానేకద్వికాష్టకాన్ ।
సంచూర్ణ్యంసర్వరోగేషు యుంజ్యాద్వల్లచతుష్టయం ।



గ్రహణీక్షయగుల్మార్శో మేహధాతుగతజ్వరాన్ ।
నిహంతిసూతరాజోయం మండలస్యచసేవనాత్ ॥

తా॥ రసము 1 భాగము గంధకము 2 భాగములు అభ్రకభస్మము 8 భాగములు వీటిని చూర్ణించి 4 పలముల ప్రమాణము 40 దినములు పుచ్చుకొనిన సర్వరోగములు గ్రహణి క్షయ గుల్మము అర్శస్సు మేహము ధాతుగతజ్వరము వీటిని నివర్తింపంజేయు.

## పూర్ణచంద్ర రసేంద్ర రసము.

శ్లో॥ సూతంగంధంచాశ్వగంధాగుడూచీ యష్టీతాప్యైర్మర్దయేదేక
ఘస్రం । క్షుద్రంశంఖంమౌక్తికంలోహకిట్టంభస్మీభూతంసూత
తుల్యంతుదద్యాత్ । భూకూశ్మాండైస్త్రావతాసంవిమర్ద్య
గోళంకృత్వా భూధరేతంపుటేచ్ఛ । చూర్ణంకృత్వానాగవల్లీ
రసేనదద్యాదేతంమర్దయిత్వైకయామం । మధ్వాజ్యాభ్యాం
పూర్ణ చంద్రోరసేంద్రః పుష్టింవీర్యం దీపనంచైవకుర్యాత్ ।
ప్రాయోయోజ్యఃపిత్తరోగేగ్రహణ్యా మర్శోరోగేపిత్తజేగోళ
యుక్తం । స్త్రీణాంతాపేశాల్మలీనీరయుక్తంయోజ్యంచాజ్యం
వాశతాహ్వావిపక్వమ్ ॥

తా॥ రసము గంధకము వీటిని పెన్నేరుగడ్డ తిప్పతీగ యష్టిమధుకము వీటికషాయముచే 1 దినము మర్దించి పిదప గవ్వభస్మము మౌక్తికభస్మము మండూరము వీటిని ప్రత్యేకము పాదరసమునకు సమముగజేర్చి ఖల్వమునందునిచి భూకూశ్మాండరసముచే 1 దినము మర్దించి గోళములుచేసి భూధరయంత్రమునందు వండి సాంగశీతలమున దీసి చూర్ణించి తమలపాకురసముచే 1 యామము మర్దించి మాత్రలుచేసి కరాటమునందునిచి తేనె నెయ్యి వీటితో సేవించిన పుష్టి వీర్యము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు దీనిని మజ్జిగతో పుచ్చుకొనిన పిత్తరోగము పిత్తసంగ్రహణి పిత్తజమూలవ్యాధి బూరుగపట్టరసముచే పుచ్చుకొనిన స్త్రీలయొక్కసన్తాపము యివి నశించు. ఈ వ్యాధులయందు శతాహ్వాఘృతమునైనను లేక శతావరీఘృతమునైనను పుచ్చుకొనవలయు.

## చిత్రాంబర రసము.

శ్లో॥ శుద్ధసూతంమృతంచాభ్రం గంధకంమర్దయేత్సమం । లోహ
పాత్రే ఘృతాభ్యక్తే క్షణం మృద్వగ్నినాపచేత్ । చాలయే
ల్లోహదండేన హ్యావతార్యవిభావయేత్ । త్రిదినంజీరకక్వాథై
ర్మాషైకంభక్షయేత్సదా । గ్రహణీ శాన్తిమాయాతి సర్వోప
ద్రవసంయుతా । రస శ్చిత్రాంబరోనామ గ్రహణీ గ్రహ
హృన్మతః । శమయేదనుపానేన హ్యామశూలంప్రవాహికమ్ ॥

తా॥ శుద్ధిజేసిన రసము అభ్రకభస్మము గంధకము వీటిని సమముగ మర్దించి లోహపాత్రయందునిచి నెయ్యివైచి మృద్వగ్నిచే యినపకఱ్ఱతో కలియబెడుతూ వండి సాంగశీతలమున దించి పిదప 3 దినములు జీలకఱ్ఱ కషాయముచే భావనచేసి మాష మాత్రము భక్షించిన సర్వోపద్రవములతోగూడిన గ్రహణి అనుపానయుక్తముగ భక్షించిన ఆమశూల ప్రవాహిక వీటిని నివర్తింపంజేయు.

## అగస్తిసూతరాజ రసము.

శ్లో॥ రసబలిసమభాగం తుల్యహింగూలయుక్తం ద్విగుణకనకబీజం
నాగఫేనేనతుల్యం । సకలవిహితచూర్ణం భావయే ద్భృంగ
నీరై ర్గ్రహణిజలధిశోషే సూతరాజోహ్యగస్తిః । త్రికటుక
మధుయుక్త స్సర్వవాన్తించశూలం కఫపవనవికారం వహ్ని
మాంద్యంచనిద్రాం । ఘృతమరిచయుతోయం గుంజమాత్రః
ప్రవాహం హరతిషడతిసారాన్ జీరజాజీఫలేన ॥

తా॥ పాదరసము 1 భాగము గంధకము 1 భాగము యింగిలీకము 1 భాగము వీటిని సమభాగములుగచేర్చి వుమ్మెత్తవిత్తులు అహిఫేనము యివి ప్రత్యేకము రెండేసి భాగములు వీటిని చూర్ణించి గుంటగలగరాకు రసముచే భావనజేసిన సిద్ధమగు. దీనిని శొంఠి పిప్పలి మిరియాలు వీటిని చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానమున పుచ్చుకొనిన వాంతి శూల కఫము వాతవికారము అగ్నిమాంద్యము మయకము వీటిని నివర్తింపంజేయు. మరియు మిరియాలచూర్ణమున నెయ్యిచేర్చి యీ అనుపానమునందు 1 గుంజాప్రమాణము పుచ్చుకొనిన ప్రవాహికను నివర్తింపంజేయు. మరియు జీలకఱ్ఱ జాజీఫలము వీటిని చూర్ణించి యీ అనుపానమున 1 గుంజాప్రమాణము పుచ్చుకొనిన



షడ్విధాతిసారములను నశింపంజేయు. ఇదియు గ్రహణియను సముద్రమును శోషింప జేయుటయందు అగస్త్యమహామునీశ్వరునింబోలు.

## కనకసుందర రసము.

శ్లో॥ హింగుళం మరిచంగంధం పిప్పలీ టంకణంవిషం । కనకస్యచ
బీజాని సమాంశంవిజయాద్రవైః । మర్దయేద్యామమాత్రంతు
చణమాత్రావటీకృతా । భక్షణా ద్గ్రహణీంహన్తి రసః కనక
సుందరః । అగ్నిమాంద్యంజ్వరంతీవ్ర మతిసారంచనాశయేత్ ।
దధ్యన్నందాపయేత్పథ్యం తథాతక్రోదనంచరేత్ ॥

తా॥ ఇంగిలీకము మిరియాలు గంధకము పిప్పళ్ళు వెలిగారము నాభి వీటిని సమముగజేర్చి వీటికన్నిటికి సమముగ వుమ్మెత్తవిత్తులుచేర్చి గంజాయిఆకు కషాయమున 1 యామము మర్దించి శనగలంతమాత్రలుజేసి భక్షించిన గ్రహణి అగ్నిమాంద్యము జ్వరము తీవ్రమగు అతిసారము వీటిని నశింపంజేయు. పథ్యము పెరుగన్నము మజ్జిగన్నము నివ్వవలయు.

## క్షార తామ్రరసము.

శ్లో॥ శంఖక్షారార్కభూతించ వరాళంలోహభస్మకం । అయో
మలంయవక్షారం టంకణక్షారమేవచ । త్రికటుసైన్ధవం
తుల్యం భృంగతోయేనమర్దయేత్ । ఆటరూషరసైర్మర్ద్యక
స్వరసేనచ । చణమాత్రాంవటీంకృత్వా రసోయంక్షారతా
మ్రకః । శ్వాసేకాసేప్రతిస్యాయేపురాణజ్వరపీడితే । మందాగ్నౌ
గ్రహణీదోషేత్వనుపానంయథోచితం । సేవయేత్సప్తరాత్రేణ
నాశయేన్నాత్రసంశయః । చిరకాలానుబంధేచసేవయేన్మండ
లావధి । తత్తద్వ్యాధిహితంపథ్యం నియమేనసమాచరేత్ ॥

తా॥ శంఖభస్మము సజ్జక్షారము తామ్రభస్మము గవ్వలభస్మము లోహభస్మము మండూరము యవక్షారము వెలిగారము శొంఠి పిప్పలి మిరియాలు సైంధవలవణము వీటినన్నిటిని సమభాగములుగ ఖల్వమునందునిచి గుంటగలగరాకురసము అడ్డసరపాకు రసము అల్లపురసము వీటిచే ప్రత్యేకముగ మర్దించి శనగలంతమాత్రలుజేసి కరాటమునందునిచి యథోచితానుపానయుక్తముగ 7 దినములు భక్షించిన శ్వాస కాస పీనస పురాణజ్వరము అగ్నిమాంద్యము గ్రహణీదోషము వీటిని నశింపంజేయు. చిరకాలము

నుంచియుండినయెడల 40 దినములు భక్షించవలయు. ఆయారోగమునకు తగుపాటి పథ్యమిడవలయు.

## సంగ్రహణులకు నాగరాదిచూర్ణము.

శ్లో॥ నాగరాతివిషాముస్తా ధాతకీసరసాంజనం।వత్సకత్వక్ఫలంబిల్వం
పాఠాతిక్తకరోహిణీ । పిబేత్సమాంశకంచూర్ణం సక్షౌద్రం
తండులాంబునా।పిత్తజేగ్రహణీదోషేరక్తంయచ్చోపవేశ్యతే।
అర్శాంసిహృద్గుదవ్యాశూలంజయేచ్చైవప్రవాహికాం। నాగ
రాద్యమిదంచూర్ణం కృష్ణాత్రేయేణభాషితం ॥

తా॥ శొంఠి అతివస తుంగముస్తలు ఆరెపువ్వు రసాంజనము కొడిశపాలపట్ట కొడిశపాలవిత్తులు మారేడు ఆగలుశొంఠి సీమనేలవేము కటుకరోహిణి వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి బియ్యపు కుడితిలోవైచి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తసంగ్రహణి రక్తసంగ్రహణి అర్శస్సు హృద్రోగము గుహ్యరోగము శూలము ప్రవాహిక యివియన్నియు నశించు. ఇదియు (కృష్ణాత్రేయులచే వచింపబడిన నాగరాదిచూర్ణమనంబడు.)

## పిత్తసంగ్రహణికి యవన్యాదిచూర్ణము.

శ్లో॥ యవానీపిప్పలీమూల చాతుర్జాతకనాగరం। ధాతకీతింత్రిణీ
కృష్ణావాలుకంశైలకభాగకం।సితాషడ్భాగసంయుక్తంసర్వం
చూర్ణంప్రకల్పయేత్।కర్షకంభక్షయేన్నిత్యమజాక్షీరంపిబే
దను।నాశయేద్గ్రహణీరోగం పిత్తోత్థంసప్రవాహికం ॥

తా ఓమము మోడి లవంగపట్ట లవంగపత్రి నాగకేసరములు యేలకులు శొంఠి ఆరెపువ్వు చింత పిప్పళ్ళు వట్టివేరు వీటినన్నియు ప్రత్యేకము 1 తులమువంతునచేర్చి చూర్ణించి 6 భాగములు శర్కరచేర్చి నిత్యము 1 కర్షమువంతున పుచ్చుకొని మేక పాలు పానముచేసిన పిత్తసంగ్రహణి ప్రవాహిక యివియన్నియు నశించు.

## రసాంజనాది చూర్ణము.

శ్లో॥ రసాంజనంప్రతివిషా వత్సకస్యఫలత్వచా ।
నాగరంధాతకీచైవ తత్సక్షౌద్రంతండులాంబునా
పిత్తగ్రహణిదోషార్శో రక్తపిత్తాతిసారనుత్ ॥



తా॥ రసాంజనము అతివస కొడశపాలవిత్తులు కొడశపాలపట్ట శొంఠి ఆరెపువ్వు వీటినన్నిటిని సమభాగములుగ చూర్ణించి బియ్యపు కడుగులోచేర్చి తేనెవైచి పుచ్చుకొనిన పిత్తసంగ్రహణి అర్శస్సు రక్తపిత్తము పిత్తాతిసారము యివియన్నియు నశించు.

## శ్లేష్మగ్రహణికి సఠ్యాది చూర్ణము.

శ్లో॥ సఠీవ్యోషాభయాక్షారాగ్రంధికంబీజపూరకం ।
లవణామ్లాంబునాపేయం శ్లైష్మికేగ్రహణీగదే ॥

తా॥ కచ్చూరములు శొంఠి పిప్పలి మిరియాలు కరకపిందెలు యవక్షారము సజ్జరము మోడి మాదీఫలము వీటినిచూర్ణించి నిమ్మపండ్లరసములోవైచి సైంధవలవణముచేర్చి పుచ్చుకొనిన శ్లేష్మగ్రహణి నివర్తించు.

## రాస్నాది చూర్ణము.

శ్లో॥ రాస్నాపథ్యాసఠీవ్యోషం ద్వౌక్షారౌలవణానిచ ।
గ్రంధికంమాతులుంగంచ సమమేకత్రచూర్ణయేత్ ।
పిబేదుష్ణేనతోయేనశ్లైష్మికేగ్రహణీగదే ॥

తా॥ సన్నరాస్న కరక కచ్చూరములు శొంఠి మిరియాలు పిప్పళ్ళు యవక్షారము సజ్జక్షారము సైంధవలవణము సూరత్తునల్లవుప్పు బిడాలవణము మోడి మాదీఫలము వీటినన్నియు సమముగచూర్ణించి వేడినీళ్ళతో సేవించిన కఫసంగ్రహణి నశించు.

## శ్లేష్మవాతగ్రహణికి కచోరాదిచూర్ణము.

శ్లో॥ కచూరోలవణంపంచ రాస్నాతూర్ణంహారీతకీ ।
సర్జక్షారంయవక్షారం మాతులుంగంసమంసమం ।
చూర్ణముష్ణాంబునాపేయం బలవర్ణాగ్నివర్ధనం ।
శ్లైష్మికంగ్రహణీదోషం సవాతంచవినాశయేత్ ॥

తా॥ కచ్చూరములు పంచలవణములు సన్నరాస్న శొంఠి పిప్పలి మిరియాలు కరక సర్జక్షారము యవక్షారము మాదీఫలము వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి వేడినీళ్ళతో పుచ్చుకొనిన శ్లేష్మవాతసంగ్రహణిని నశింపంజేసి బలము వర్ణము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు.

## భూనింబాది చూర్ణము.

శ్లో॥ భూనింబాకౌటజకటుత్రిక ముస్తతిక్తాఃకర్షాంశకాశ్చశిఖిమూల
మపిద్వయంచ । త్వక్కౌటజీంపలచతుష్కమితాంగుడాంభః
పీతంన్నృణామిహహరేద్గ్రహణీవికారాన్ ॥

తా॥ సీమనేలవేము కొడిశపాలవిత్తులు శొంఠి మిరియాలు పిప్పళ్ళు తుంగముస్తలు కటుకరోహిణి యివియన్నియు ప్రత్యేకము 1 తులముయెత్తు చిత్రమూలము 2 తులములు కొడిశపాలపట్ట 16 తులములు వీటినన్నియు చూర్ణించి * గుడోదకముతో సేవించిన సంగ్రహణీజనిత వికారములు నశించు.

## వ్యోషాది చూర్ణము.

శ్లో॥ వ్యోషందీప్యాజమోదాకృమిరిపుదహనంరామఠంశాశ్వగంధా ।
సింధూత్థంజీరకౌద్వౌరుచకబదరికాధాన్యకంతుల్యభాగం ।
భంగీచూర్ణంలవంగంఘృతమధుసహితంశాణమాత్రంచదద్యా
దీప్తింపుష్టించకాంతింబలమపికురుతేనాశయేత్సంగ్రహాఖ్యం ॥

తా॥ శొంఠి మిరియాలు పిప్పళ్ళు వోమము అజామోదము వాయువిడంగములు చిత్రమూలము యింగువ పెన్నేరుగడ్డ సైంధవలవణము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ సూరతు నల్లవుప్పు రేగుపట్ట ధనియాలు బంగిఆకుచూర్ణము లవంగములు వీటినన్నియు సమముగ చూర్ణించి $\frac{1}{4}$ తులముయెత్తు నెయ్యి తేనెచేర్చి సేవించిన అగ్నిదీప్తి పుష్టి కాంతి బలము వీటిని కలుగంజేసి సంగ్రహణిని నిశింపంజేయు.

## తాళీసాది చూర్ణము.

శ్లో॥ తాళీసోగ్రనిశావిషాషణనిశాబిల్వాజమోదాసఠీ । చాతుర్జా
తలవంగధాతుకివిషాజాతీఫలందీప్యకం । పాఠామోచరసామ్ల
పంచలవణాజాజీద్వయంవేల్లకం । వృక్షామ్లామ్లవరాపలాశత
రుజంమాంస్యర్బ్బుదంవాలకం । ఐంద్రీబ్రహ్మసువర్చికాదృఢప
దాకుష్ఠంసమ సైన్నమా । బలానర్వసమాజయాఖిలసమామ
త్స్యండికా వాసితా । చూర్ణోయం గ్రహణీక్షయాది కసన
శ్వాసారుచి ప్లీహహృద్దుర్ణామాతి సృతిజ్వరార్తిపవన స్థౌల్య

* గుడోదకము–బెల్లపునీళ్ళు.



ప్రమేహప్రణుత్ । తీవ్రాపస్మృతి పాండుగుల్మజఠర శ్లేష్మోత్థ
పిత్తోద్భవో । న్మాదాధ్మాన విషూచిహంతిసకలం మాసార్ధ
సంసేవనాత్ । ఏవంతాలిస యుక్తమేవ విహితం చూర్ణంసు
సిద్ధంభువి । బాలానాంచ విశేషతో హితకరం సంస్పష్ట వాణీ
ప్రదం । మాంద్యధ్వంస విధాయకం విజయతే సర్వామయ
ధ్వంసకం । పుష్ట్యాయుర్బల కాంతిధీ స్మృతిమహా మేధా
విలాసప్రదమ్ ॥

తా॥ తాళిసపత్రి వస పసపు శొంఠి మిరియాలు పిప్పళ్లు మోడి చిత్రమూలము చవ్యము కస్తూరిపసపు మారేడుఫలము అజామోదము కచ్చూరములు చాతుర్జాతము లవంగములు ఆరెపువ్వు అతివస జాజికాయ వోమము అగలుశొంఠి బూరుగబంక మామిడిపప్పు పంచలవణము జీలకఱ్ఱ వాయువిడంగములు అమ్లవేతసము చింత త్రిఫలములు మోదుగకాయ జటామాంసి తంగేడు వట్టివేరు యేలకలు బ్రాహ్మి సజ్జక్షారము నేలవుశిరిక కోష్ఠము యివియన్నియు సమభాగములు వీటికన్నిటికిసమము చిట్టాముట్టి వీటికన్నిటికి సమము కరక వీటినన్నియు చూర్ణించి చూర్ణమునకు సమము ఖండ శర్కరచేర్చి పుచ్చుకొనిన సంగ్రహణి క్షయ దగ్గు వుబ్బసము అరుచి ప్లీహ మూలవ్యాధి అతిసారము జ్వరము వాయువు స్థూలత ప్రమేహము అపస్మారము పాండువు గుల్మము వుదరము కఫజవ్యాధి పిత్తజవ్యాధి వున్మాదము కడుపువుబ్బుట విషూచి పీటిని నశింపంజేయు. ఈ తాళీసాదిచూర్ణము యీ ప్రదేశములకు ప్రశస్తమైనది. మరియు బాలులకు మిగుల నుపయుక్తముగను వాక్కుయిచ్చునదిగను నుండుటయేగాక అగ్నిమాంద్యాది సంపూర్ణరోగములను నశింపంజేసి పుష్టి ఆయుష్యము బలము కాంతి బుద్ధి స్మృతి ధారణ వీటిని గలుగంజేయు.

## లాక్షీచూర్ణము.

శ్లో॥ కర్షగంధకమర్ధపారదముభేకుర్యాచ్చభాంకజ్జలీ ।
మత్షుంత్ర్యూషణకంచపంచలవణం సార్ధంచకర్షంపృథక్ ।
భ్రిష్టంహింగుళజీరకద్వయయుతం సర్వార్ధంభంగాయుతం ।
ఖాదేట్టంకమితంప్రవృత్తిగదవాన్ తక్రస్యబిల్వేనచ ॥

తా॥ గంధకము 1 కర్షము పాదరసము $\frac{1}{2}$ కర్షము వీటిని కజ్జలిజేసి శొంఠి మిరియాలు పిప్పళ్లు యివి ప్రత్యేకము 1 తులము పంచలవణములు ప్రత్యేకముగ $1\frac{1}{2}$ తులము

పేల్చినయింగువ జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ యివి ప్రత్యేకము 1 తులము వీటికన్నిటికి ½ భాగము బంగిఆకు వీటినన్నియు చూర్ణించి 1 తులము చూర్ణమును 4 తులముల మజ్జిగతో సేవించిన సంగ్రహణి మానును.

సన్నిపాతసంగ్రహణికి ముస్తాదిచూర్ణము.

శ్లో॥ ముస్తకాతివిషాబిల్వ కుటజంసూక్ష్మచూర్ణితం ।
మధునా చసమాలీఢం గ్రహణీంసర్వజాంహరేత్ ॥

తా॥ తుంగముస్తలు అతివస మారేడుఫలము కొడిశపాలవిత్తులు వీటిని సూక్ష్మముగచూర్ణించి తేనెతో సేవించిన సన్నిపాతసంగ్రహణి నశించు.

లవంగాది చూర్ణము.

శ్లో॥ లవంగకంకోలముశీరచందనం నతానసీలోత్పలకృష్ణజీరకం ।
ఏలాసకృష్ణాగరుభృంగకేసరంకణానవిశ్వానలదంసహాంబునా।
కర్పూరజాతీఫలవంశరోచనా స్సిద్ధార్ధభాగా స్సహసూక్ష్మ
చూర్ణితం । సురోచనంతర్పణమగ్నిదీపనం బలప్రదంవృష్యత
మంత్రిదోషనుత్ । అర్శోవిబంధంతమకంగలగ్రహం సకాస
హిక్కారుచియక్ష్మపీనసం । గ్రహణ్యతీసార మథాస్రృజా
క్షయం ప్రమేహగుల్మాంశ్చనిహంతిసత్వరమ్ ॥

తా॥ లవంగములు తక్కోలములు వట్టివేరు చందనము తగరము నల్లకలువ నల్లజీలకఱ్ఱ యేలకలు కృష్ణాగరు గుంటగలిజేరు నాగకేసరము పిప్పళ్ళు శొంఠి జటామాంసి కురువేరు పచ్చకర్పూరము జాజికాయ వెదురుప్పు పెసలు వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి సేవించిన రోచనము తృప్తి అగ్నిదీప్తి బలము వీర్యపుష్టి వీటిని గలుగంజేయు. మరియు త్రిదోషము అర్శస్సు మలబద్ధము తమకము గళగ్రహము దగ్గు యెక్కిళ్ళు అరుచి క్షయ పడిశము సంగ్రహణి అతిసారము రక్తక్షయ ప్రమేహము గుల్మము వీటినన్నిటిని నశింపజేయు.

పాఠాది చూర్ణము.

శ్లో॥ పాఠావిషాకుటజత్వక్ఫలమబ్దతిక్తా మదారసాంజనపనాగరబిల్వ
చూర్ణం । సక్షౌద్ర తండులజలం గ్రహణీప్రవాహికా రక్త
ప్రవాహ గుదరుగ్గుదజేషుదద్యాత్ ॥



తా॥ అగరుశొంఠి అతివస కొడిశపాలవిత్తులు కొడిశపాలపట్ట తుంగముస్తలు కటుకరోహిణి ఆరెపువ్వు రసాంజనము శొంఠి బిల్వఫలము వీటినన్నియు చూర్ణించి బియ్యపుకడితియందువైచి తేనెచేర్చి పుచ్చుకొనిన సంగ్రహణి ప్రవాహిక రక్తాతిసారము గుదరోగము మూలవ్యాధి యివియన్నియు నశించు.

శుంఠీ ఘృతము.

శ్లో॥ ఘృతంనాగరకల్కేన సిద్ధంవాతానులోమనం ।
గ్రహణీపాండురోగఘ్నం ప్లీహకాసజ్వరాపహమ్ ॥

తా॥ శొంఠి కల్కమునందు నెయ్యివైచి అగ్నియందునిచి పక్వముగ కాచి వాతానులోమనక్రియచేసిన గ్రహణి పాండురోగము ప్లీహ కాస జ్వరము యివియన్నియు నశించు.

పంచమూల ఘృతము.

శ్లో॥ పంచమూలభయవ్యోష పిప్పలీమూలసైంధవైః । రాస్నా
క్షార ద్వయంజాజీ విడంగ సఠీభిర్ఘృతం । కల్కంచ మాతు
లుంగస్య స్వరసే నార్ద్రికస్యచ । శుష్కమూలక కోలాంబు
చుక్రికాదాడిమస్యచ । తక్రమస్తుసురామండ సౌవీరకతుషో
దకైః । కాంజికేనచతత్పక్వా పీతమగ్నికరంపరం । శూల
గుల్మోదరానాహ కార్శ్యానిలగదాపహమ్ ॥

తా॥ పంచమూలములు వట్టివేరు శొంఠి మిరియాలు పిప్పళ్ళు పిప్పలిమూలము సైంధవలవణము సన్నరాస్న సజ్జక్షారము యవక్షారము జీలకఱ్ఱ వాయువిడంగము కచోరములు వీటినన్నియువైచి కల్కముచేసి ఘృతము సిద్ధపరచి మాదీఫలరసము అల్లపురసము యెండినముల్లంగియొక్క కషాయము యెండినరేగుపండు కషాయము చుక్కకూరరసము దాళింబపండురసము మజ్జిగ పెరుగుమీదితేట సుర యవలపేయము తుషకషాయము కాంజికము వీటిని ప్రత్యేకముగచేర్చి కాచి సిద్ధపరచి సేవించిన శూల గుల్మము వుదరము అనాహము కృశత వాతరోగము వీటిని నశింపజేయుటయేగాక అగ్నిపుష్టిని సగా గలుగంజేయు.

పిత్తగ్రహణికి చందనాది ఘృతము.

శ్లో॥ చందనం పద్మకోశీర పాఠామూర్వా కటుత్రయం । షడ్గ్రంథా
శారిబాస్ఫోటా సప్తపర్ణ పరూషకం । పటోలోదుంబరాశ్వత్థ

వటప్లక్షకబిల్వకం । కటుకారోహిణీముస్తనింబంచద్విపలాం
శకం । ద్రోణేంభసి క్షిపేత్పాద శేషేప్రస్థం ఘృతంపచేత్ ।
కిరాత తిక్తేంద్రయవ. వీరా మాగధికోత్పలైః । కల్కైరక్ష
సమైఃపేయం తత్పిత్తగ్రహణీగదే ॥

తా॥ శ్రీగంధము తామరతూండ్లు వట్టివేరు విషబొద్ది చాగ శొంఠి పిప్పలి మిరియాలు నల్లవస గూడపాల విష్ణుక్రాంతము యేడాకులఅరటిగడ్డ చిట్టీత చేతిపొట్ల మేడిచెక్క రావిచెక్క మఱ్ఱి జువ్వి మారేడుపండు కటుకరోహిణి కరకపిందెలు తుంగముస్తెలు వేప యివి ప్రత్యేకముగ 2 పలములు ద్రోణప్రమాణము నీళ్ళయందునిచి 4 వ పాలు మిగులునటుల కాచి అందు 1 ప్రస్థము నెయ్యివైచి అందు నేలవేము కొడిశపాల పెద్దపిల్లపీచర పిప్పలి కలువ వీటిని ప్రత్యేకముగ 1 తులముచేర్చి కల్కము జేసిచేర్చి ఘృతపక్వముగ కాచి పుచ్చుకొనిన పిత్తగ్రహణి మానును.

## బిల్వాగ్ని ఘృతము.

శ్లో॥ బిల్వాగ్నిచవ్యార్ద్రకశృంగబేరక్వాథేనకల్కేనచసిద్ధమాజ్యం ।
సచ్ఛాగదుగ్ధంగ్రహణీగదోత్థంశోషాగ్నిసాదారుచినుత్పరంతత్ ॥

తా॥ బిల్వవేరు చిత్రమూలము చవ్యము అల్లము శొంఠి వీటినన్నియు సమభాగములుగవైచి కషాయము కాచి వీటిని సమముగ కల్కముజేసి నెయ్యి మేకపాలు వీటినన్నియు నేకముగచేర్చి ఘృతపక్వముగ వండి పుచ్చుకొనిన సంగ్రహణి శోష అగ్నిమాంద్యము అరుచి వీటిని నశింపజేయు.

## చాంగేరీ ఘృతము.

శ్లో॥ పాఠాగోక్షురకంశుంఠీ పిప్పలీచూర్ణయేత్సమం । సర్వేషాం
షోడశగుణై స్తోయైఃక్వాథంప్రకారయేత్ । పాదశేషంవస్త్రి
పూత మాదాయై తత్సమంఘృతం । ఘృతాంశం చాంగే
రీద్రావం త్రయాణాం త్రిగుణందధి । గండారీ పిప్పలీమూలం
త్ర్యూషణంచవ్యచిత్రకం । ప్రత్యేకంద్విపలంచూర్ణం క్షిప్త్వా
సర్వంవిచూర్ణయేత్ । మృద్వగ్నినా ఘృతంయావ త్తత్త
మవతారయేత్ । యోజయే ద్భోజనేపానే గ్రహణ్యా మతి
సారకే । అగ్నిసందీపనంరుచ్యం చాంగేరీఘృతముత్తమమ్ ॥



తా॥ విషబొద్ది పల్లేరు శొంఠి పిప్పలి వీటిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు 16 భాగముల నీళ్ళయందువైచి 4 వ భాగము మిగులునటుల కషాయము కాచి వడియగట్టి కషాయమునకు సమముగ ఆవునెయ్యి నెయ్యికి సమము పులిచింత రసము యీమూటికి మూడింతలు పెరుగు తీగగరిక పిప్పలిమూలము శొంఠి పిప్పలి మిరియాలు చవ్యము చిత్రమూలము వీటినన్నిటిని ప్రత్యేకము 2 పలములవంతున చూర్ణించి వీటినన్నియు నేకముగజేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగకాచి సేవించుటయేగాక అన్నముతోచేర్చి భుజించిన గ్రహణి అతిసారము వీటిని నశింపజేసి అగ్నిదీప్తి రుచి వీటిని గలుగజేయు.

## మరీచ్యాది ఘృతము.

శ్లో॥ మరీచంపిప్పలీమూలంనాగరంపిప్పలీతథా। భల్లాతకంయవానీచ
విడంగంహస్తిపిప్పలీ। హింగూసౌవర్చలంచైవబిడాసైంధవకం
తథా। సాముద్రంచయవక్షారంచిత్రమూలంవచాతథా । ఏతై
రర్ధపలైర్భావ్యంసమభాగంవిపాచయేత్ ।దశమూలరసేసిద్ధం
పయసాద్విగుణేనతథా । గ్రహణీదోషవిధ్వంసం గర్భాజీర్ణవి
నాశనం । విష్కంభమామదౌర్బల్యంప్లీహానాహశ్ప్రకర్షతీ ॥

తా॥ మిరియాలు మోడి శొంఠి పిప్పలి జీడిగింజలు వోమము వాయువిడంగములు గజపిప్పలి యింగువ సౌవర్చలవణము బిడాలవణము సైంధవలవణము సాముద్రలవణము యవక్షారము చిత్రమూలము వస వీటిని ప్రత్యేకము ½ పలముచొప్పున చూర్ణించి నెయ్యి 1 ప్రస్థము పాలు 2 ప్రస్థములు దశమూలరసము 1 ప్రస్థము వీటినన్నియుజేర్చి ఘృతపక్వముగవండి సేవించిన గ్రహణీ గర్భాజీర్ణము శరీరస్తంభనము ఆమము దుర్బలత్వము ప్లీహము కడుపుబ్బరము యివియన్నియు నశించు.

## శొంఠీ ఘృతము.

శ్లో॥ శుంఠీతుద్వాదశపలం జలద్రోణేవిపాచయేత్ । చతుర్భాగావ
శేషంతు కషాయమవతారయేత్ । సర్పిషఃప్రస్థమాత్రంచ
ద్విప్రస్థంక్షీరసంయుతం । శనైర్మృద్వగ్నినాసమ్యక్ మృదు
పాకంభిషగ్వరైః । గహణిదీపనంచైవ కుక్షిరోగోవినశ్యతి ।
శుంఠీఘృతమిదంనామ్నా శ్రేష్ఠంకాశ్యపనిర్మితం ॥

తా॥ పైజెరడుచివ్విన శొంఠి 12 పలములు ద్రోణోదకమునందువైచి 4 వ భాగము మిగులునటుల కషాయముకాచి అందు ఆవునెయ్యి 1 ప్రస్థము ఆవుపాలు 2

ప్రస్థములుపైచి ఘృతపక్వమగకాచి సేవించిన గ్రహణీరోగము కుక్షిరోగము వీటిని నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు. ఇదియ (కాశ్యపమహామునిచే నిర్మింపబడిన కుంఠీఘృతమనంబడు.)

## గ్రహణులకు తాళీసాది వటుకములు.

శ్లో॥ తాళీసపత్రచవికామరిచానాంపలంపలం। కృష్ణాతన్మూలయో
ర్ద్వేద్వేపలేశుంఠీపలత్రయం। చాతుర్జాతముశీరంచకర్షాంశం
సూక్ష్మచూర్ణితం।చూర్ణస్యత్రిగుణేనైవగుడేనవటికాకృతా।
భక్షయేత్తుపలార్థంచ వాతశ్లేష్మోత్థితేగదే। ఉత్కటాంగ్రహ
ణీంచ్ఛర్దింకాసశ్వాసంజ్వరారుచీ। శోఫగుల్మోదరంపాండుం
తాళీసాద్యేననాశయేత్ ॥

తా॥ తాళిసపత్రి చవ్యము మిరియాలు యివి ప్రత్యేకము 1 పలము పిప్పలి పిప్పలిమూలము యివి ప్రత్యేకము 2 పలములు శొంఠి 3 పలములు చాతుర్జాతకములు వట్టివేరు యివి ప్రత్యేకము 1 రూపాయియెత్తు వీటినన్నియుచూర్ణించి చూర్ణమునకు మూడింతలబెల్లముతోచేర్చి $\frac{1}{2}$ పల ప్రమాణము వటుకములుజేసి సేవించిన వాతశ్లేష్మజ రోగములు మిక్కుటమగు గ్రహణి వాంతులు కాస శ్వాస జ్వరము అరుచి శోఫ గుల్మము ఉదరవ్యాధి పాండువు వీటినన్నిటిని నశింపంజేయు.

## గ్రహణులకు పారదాదివటుకములు.

శ్లో॥ పారదంగంధకంతాల మమృతంచానుశుల్బకం।
త్రిఫలాత్రిసుగంధీచ చిత్రకోశీరరేణుకాః।
రజనీద్వయసంయుక్తం సంపేష్యవటకీకృతం।
గ్రహణ్యష్టవిధంశూలం శోథాతీసారనాశనం॥

తా॥ పాదరసము గంధకము వెండిభస్మము వత్సనాభి తామ్రభస్మము త్రిఫలములు త్రిసుగంధములు చిత్రమూలము వట్టివేరు రేణుకలు పసుపు మానిపసపు వీటినన్నియు చూర్ణించి మంచినీళ్ళతోనూరి వుంటలుచేసి పుచ్చుకొనిన సంగ్రహణి 8 విధములగు శూలలు వాపు అతిసారము వీటిని నశింపంజేయు.

## గ్రహణులకు శంఖవటుకములు.

శ్లో॥ చించాక్షారపలంపుటత్రయపలంనింబూరసేకల్కితం।
తస్మిన్ శంఖపలంప్రతప్తమసకృన్నిర్వాప్యశీర్ణావధీ।



హింగువ్యోషపలంరసామృతబలీన్నిక్షిప్యనిష్కాంశకాన్।
బధ్వాశంఖవటీక్షయేగ్రహణికారుక్పక్తిశూలాదిషు॥

తా॥ చింతక్షారము 4 రూపాయలయెత్తు సైంధవలవణము బిడాలవణము సూరత్తునల్లవుప్పు యివి ప్రత్యేకము 4 రూపాయలయెత్తు వీటినన్నియు నిమ్మపండ్ల రసముచేనూరి కల్కముచేసి అందు 4 రూపాయలయెత్తు శంఖమును కాల్చికాల్చి శంఖము పొడియయ్యేవరకు చల్లార్చి పిదప యింగువ శొంఠి మిరియాలు పిప్పళ్ళు పాదరసము నాభి గంధకము యివి ప్రత్యేకము నిష్కప్రమాణమువైచినూరి వుంటలు చేసి పుచ్చుకొనిన క్షయ సంగ్రహణీ పక్తిశూల వీటిని నశింపంజేయు.

## గ్రహణులకు సూతాదిఘుటికలు.

శ్లో॥ సూతకంగంధకంలోహం విషచిత్రకపత్రకం। విడంగంరేణుకా
ముస్త మేలాగ్రంథికకేసరం। ఫలత్రికంత్రికటుకం శుల్బభస్మ
తథైవచ।ఏతానిసమభాగాని దీయతేద్విగుణోగుడః। కాసే
శ్వాసేక్షయేగుల్మే ప్రమేహేవిషమజ్వరే। లూతాయాంగ్రహ
ణీమాంద్యే శూలేపార్శ్వామయేతథా।హస్తపాదాదిరోగేషు
ఘుటికేయంప్రశస్యతే॥

తా॥ పాదరసము గంధకము లోహభస్మము వసనాభి చిత్రమూలము లవంగ పత్రి వాయువిడంగములు రేణుకలు తుంగముస్తలు యేలకులు మోడి నాగకేసరములు త్రిఫలములు త్రికటుకములు తామ్రభస్మము వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు 2 తలు బెల్లమువైచి నూరి వుంటలుజేసి పుచ్చుకొనిన దగ్గు వుబ్బసము క్షయ గుల్మము ప్రమేహము విషమజ్వరము లూత సంగ్రహణి అగ్నిమాంద్యము శూల పార్శ్వశూల యివియన్నియు నశించుటయేగాక కాళ్ళుచేతులయందు నొప్పులు సగా మానును.

## గ్రహణులకు చిత్రకాది ఘుటికలు.

శ్లో॥ చిత్రకంపిప్పలీమూలం ద్వౌక్షారౌలవణానిచ।
వ్యోషంహింగ్వజమోదంచ చవ్యమేకత్రచూర్ణయేత్।
ఘుటికామాతులుంగస్య దాడిమస్యరసేనవా।
కృతావిపాచయత్యామం దీపయత్యాశుచానలం॥

తా॥ చిత్రమూలము మోడి వజ్జక్షారము యవక్షారము సముద్రలవణము సైంధవలవణము సూరతువల్లపుప్పు శొంఠి మిరియాలు పిప్పళ్ళు యింగువ వోమము చవ్యము వీటినన్నియు సమభాగములుగనైచి చూర్ణించి మాదీఫలరసమునందుగాని లేక దాళింబ పండ్లరసమునందుగాని నూరి వుంటలుజేసి శక్త్యానుసారముగ సేవించిన ఆమమును పచనచేసి అగ్నిదీపనమును గలుగంజేయు.

## గ్రహణులకు కాంకాయన ఘుటికలు.

శ్లో॥ పథ్యాపంచ పలాన్యేక మజాజ్యా మరిచస్యచ । పిప్పలీపిప్పలీ
మూలం చవ్యచిత్రకనాగరైః । పలాభివృద్ధైఃక్రమశో యవ
క్షారంపలద్వయం । భల్లాతకపలాన్యష్టౌ సూరణోద్విగుణో
మతః । ద్విగుణేనగుడేనైషావటికాచాక్షసమ్మితా । ఏకైకాం
భక్షయేత్ప్రాత స్తక్రమమ్లం పిబేదను । వహ్నిం సందీపయ
త్యాశు గ్రహణీపాండురోగజిత్ । కాంకాయనేనశిష్యేభ్యః
శస్త్రక్షారాగ్నిభిర్వినా । కథితా ఘుటికాహ్యేషా గుదజానాం
వినాశికా ॥

తా॥ కరకపలుపు 20 రూపాయలయెత్తు జీలకఱ్ఱ 1 పలము మిరియాలు 2 పలములు పిప్పళ్ళు 3 పలములు మోడి 4 పలములు చవ్యము 5 పలములు చిత్రమూలము 6 పలములు శొంఠి 7 పలములు యవక్షారము 2 పలములు జీడిగింజలు 32 రూపాయలయెత్తు కంద 64 రూపాయలయెత్తు వీటినన్నియు చూర్ణించి చూర్ణమునకు రెండింతలు బెల్లమువైచి వొక్కొక్క రూపాయయెత్తువంతున వుంటలుజేసి ప్రాతఃకాలమునందు 1 మాత్ర చొప్పున పుచ్చుకొని పిదప పుల్లనిమజ్జిగ పానముజేసిన సంగ్రహణి పాండురోగము వీటిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తిని నగా గలుగంజేయు. మరియు శస్త్రక్షారాగ్ని కర్మలేకనే గుదరోగములను నశింపజేయు.

## వార్తాక ఘుటిక.

శ్లో॥ చతుఃపలంసుధాకాండం త్రిఫలంలవణత్రయం ।
వార్తాకాఃకుడవంచార్క మూలంబిల్వేత్తథానలః ।
దగ్ధ్వాద్రవేణవార్తాకై ర్గుటికాభోజనోత్తరం ।
భుక్తాభుక్తంపచేచ్ఛాశు నాశయేద్గ్రహణీగదం ।
శ్వాసంకాసంతథార్శాంసి విషూచీంచహృదామయమ్ ॥



తా॥ జెముడుతీగెలు 16 తులములు సైంధవలవణము బిడాలవణము కాచలవణము యివియన్నియు ప్రత్యేకము 4 తులములు వంకాయలు 16 తులములు జిల్లేడువేరు 8 తులములు బిల్వవేరు 8 తులములు చిత్రమూలము 8 తులములు వీటినన్నియుఁజేర్చి చూర్ణించి వంకాయలరసముతో మర్దించి వుంటలుజేసి భోజనోత్తరము పుచ్చుకొనిన భుజించిన అన్నము త్వరితముగ పచనమగుటయేగాక సంగ్రహణి దగ్గు పుబ్బసము మూలవ్యాధి హృద్రోగము వీటిని నశింపజేయు.

## గ్రహణులకు మధుపక్వహరీతకీ.

శ్లో॥ హరీతకీనాంచశతం డోలాయంత్రే శనైఃపచేత్ । సుస్విన్నం
గోమయేనీరే సంసృష్టంవాపునస్తతః । పశ్చాచ్ఛిద్రశలాకాభి
శ్ఛిద్రితంతత్సమంతతః । శతంపలానాంమధునో వస్త్రపూతం
వినిక్షిపేత్ । స్నిగ్ధభాండేవినిక్షిప్య క్షౌద్రందేయంతథాతథా ।
యథాయథాహి మధునో జలత్వం యాతినిశ్చితం । పుర
ద్దేయం మధుతథా యావన్నాయాతి విక్రియాం । తిష్ఠత్యేవం
తథాపథ్యా కషాయ గుణవర్జితా । పిప్పలీ మరిచంశుంఠీ
లవంగం వంశలోచనం । ప్రత్యేకంకర్షమాత్రంహి చూర్ణితం
తత్రనిక్షిపేత్ । మధుపక్వాభిధాపథ్యా బలవర్ణాగ్నిదీపనీ ।
ఏకైకాంభక్షయేత్ప్రాత స్సర్వరోగనివారిణీం । దుష్టవాతం
సంగ్రహంచ తథామందుష్టశోణితం । జీర్ణజ్వరంప్రతిశ్యాయం
వ్రణం విస్ఫోటకంతథా । వాతశూలం సంగ్రహణీం సరుజాం
నాశయత్యపి ॥

తా॥ కరక్కాయలు 100 ఆవుపేడనీళ్ళతో డోలాయంత్రమునందు మృదువు అయ్యేవరకు పచనజేసి పిదప నా కరక్కాయలను ముల్లుతో ఛిద్రములుజేసి నేతితో మాగిన కుండయందునిచి 400 తులములయెత్తు తేనెవైచి తేనె జలభావమును పొందునపుడెల్ల మరల తేనెను వైచుచునుండి జలభావము నివర్తించునపుడు తేనెను నిలిపిన దానియందుండు వగరు నివర్తించు. పిదప త్రిఫలములు లవంగములు వెదురుప్పు వీటిని ప్రత్యేకముగ 1 తులముయెత్తు చూర్ణించివైచిన (మధుపక్వహరీతకి యనంబడు) దానిని ప్రాతఃకాలమునందు సేవించిన దుష్టవాతము సంగ్రహణి ఆమము దుష్టరక్తము జీర్ణజ్వరము పడిశము విస్ఫోటము వాతశూల శూల సంగ్రహణి మొదలగు సర్వరోగములను నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి బలము వర్ణము వీటిని గలుగంజేయు.

మహాకల్యాణ గుడము.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలం చిత్రకంగజపిప్పలి । ధాన్యాకంచ విడంగాని యవానీ మరిచానిచ । త్రిఫలా చాజమోదాచ నళినీ జీరక స్తథా । సైంధవంరోమకంచాపి సాముద్రంరుచకంవిడం । ఆరగ్వధశ్చత్వక్పత్రం సూక్ష్మైలాచోపకుంచికా । శుంఠీశక్రయవాచైవ ప్రత్యేకం కర్షసమ్మితం । మృద్వీకాయాః పలాన్యత్ర చత్వారింశదిహాని । త్రివృతాయాఃపలాన్యష్టౌ గుడస్యార్థ తులాంతథా । తిలతైలంపలాన్యష్టౌ చామలక్యారసస్యతు। ప్రస్థత్రయ మిదంసర్వం శనైర్మృద్వగ్నినాపచేత్ । ఉదుంబరంచామలకం బాదరంవాయథాపలం । తావన్మాత్ర మిదంఖాదే ద్భక్షయేద్వాయథాబలం । నిఖిలాన్గ్రహణీరోగాన్ప్రమేహాం శ్చైకవింశతిమ్ । ఉరోఘాతం ప్రతిశ్యాయం దౌర్బల్యంవహ్నిసంక్షయం । జ్వరానపిహరేత్సర్వా న్కుర్యాత్కాంతిమతింస్వరం । యథాబలంవర్ధితాసా రక్తపిత్తంచ విడ్గ్రహం । ధాతుక్షీణవయఃక్షీణ స్త్రీప్రసక్షీణఃక్షయిాచయః। తేభ్యోహితశ్చవంధ్యాయై మహాకల్యాణకో గుడః ॥

తా॥ పిప్పలి మోడి చిత్రమూలము గజపిప్పలి ధనియాలు వాయువిడంగములు వోమము మిరియాలు త్రిఫలములు అజామోదము తామరగడ్డ జీలకఱ్ఱ సైంధవలవణము సాంబరుపుప్పు సాముద్రలవణము బిడాలవణము సూరతునల్లవుప్పు రేలగిజరు లవంగపత్రి సన్నయేలకులు పెద్దయేలకులు శొంఠి కొడిశపాలవిత్తులు యివియన్నియు ప్రత్యేకము 1 తులము నల్లద్రాక్ష 16 తులములు తెగడ 32 తులములు బెల్లము 200 తులములు నువ్వులనూనె 32 తులములు వుశిరికాయులరసము 64 తులములు వీటినన్నియు చేర్చి మందాగ్నిచే వండి అందు అత్తిపండు లేక వుశిరికాయ లేక రేగుపండు వీటి ప్రమాణపువుంటలుజేసి శక్త్యనుసారముగ పుచ్చుకొనిన సంపూర్ణగ్రహణీ యేకవింశతి మేహములు గుదరోగములు పీనస దుర్బలత్వము అగ్నిమాంద్యము సంపూర్ణజ్వరము వీటిని నశింపజేయును. మరియు క్రమముగ అధికముగ భక్షించిన రక్తపిత్తము విడ్బంధము ధాతుక్షీణము వయక్షీణము క్షయ వీట్లకు హితకరముగనుండుటయేగాక కాంతి బుద్ధి సుస్వరము వీటిని గలుగంజేయును. మరియు (గొడ్రాలు సగా పుత్రవతియగు).



ద్రాక్షాసవము.

శ్లో॥ మృద్వీకాయాః పలశతం చతుర్ద్రోణాం భసాపచేత్ । ద్రోణశేషేతు శీతేచ పూతేతస్మిన్ప్రదాపయేత్ । ద్విశతం క్షౌద్రఖండానాం ధాతక్యాః ప్రస్థమేవచ । కంకోలంచ లవంగంచ ఫలంజాత్యా స్తథైవచ । పలాంశకానిమరిచం త్వగేలాపద్మకేసరం । పిప్పలీచిత్రకంచవ్యం పిప్పలీమూలరేణుకం । ఘృతభాండ స్థితమిదం చందనాగరు ధూపితం । కర్పూర వాసితో హ్యేష గ్రహణీ దీపనఃపరః । అర్శసాం నాశనఃశ్రేష్ఠ ఉదావర్తాస్రగుల్మనుత్ । జఠరం కృమికుష్ఠాని వ్రణాంశ్చ వివిధాం స్తథా । అక్షిరోగశిరోరోగ గళరోగవినాశనః । జ్వరమామ మహావ్యాధింపాండురోగంసకామలం । నామ్నాద్రాక్షాసవో హ్యేష బృంహణోబలవర్ణకృత్ ॥

తా॥ ద్రాక్ష 400 తులములు అందు 4 ద్రోణములు వుదకమువైచి చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి చల్లారిన పిదప అందు తేనె 100 తులములు ఖండశర్కర 100 తులములు ఆరెపువ్వు 60 తులములు తక్కోలములు లవంగములు జాజికాయ మిరియాలు లవంగపట్ట యేలకులు లవంగపత్రి పిప్పలి చవ్యము చిత్రమూలము మోడి రేణుకలు వీటిని ప్రత్యేకము 4 తులములుచేర్చి నేతితోమాగినకుండకు చందనము అగరు వీట్లచేధూపమిడి అందు పచ్చకర్పూరమువైచి పైజెప్పిన కషాయమును జేర్చిన సిద్ధమగు. దానిని పుచ్చుకొనిన సంగ్రహణి అర్శస్సు వుదావర్తము గుల్మము వుదరరోగము క్రిమి కుష్ఠువు వ్రణము నేత్రరోగము శిరోరోగము గళరోగము జ్వరము ఆమము మహావ్యాధి పాండురోగము కామిల వీటినన్నిటిని నశింపజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు.

సంగ్రహణీ పథ్యములు.

శ్లో॥ విద్రాచ్ఛర్ద నలంఘనంచిరభవా యశ్శాలయఃషష్టికా ।
మండోలాజకృతో మసూరతువరీ ముద్గప్రభూతారసాః ।
నిశ్శేషంహ్యతసారమేవదధిజం గోక్షీరజాతంగవాం ।
ఛాగంవానవనీతమేవవిమలం తద్వత్పయస్సంభవం ।
ఛాగల్యాజపయోదధీనితిలజం తైలంసురామాక్షికం ।

శాలూకంలకుచంచదాడిమయుగం నవ్యానిభవ్యానిచ ।
రంభాయాఃకుసుమంఫలంచతరుణం బిల్వంచశృంగాటకం ।
చాంగేరీవిలయాకపిత్థ కుటజాజాతీకసేరూణిచ ।
న్యగ్రోధస్యఫలంచతక్రమమలం జాతీఫలంజాంబవం ।
ధాన్యాకానిచతిందుకానిచమహా నింబోరుణాఫేనవత్ ।
క్రవ్యాలాంబుశశైణతిత్తిర రసాఃక్షుద్రాణ్మషాసర్వశో ।
డిండీశోమధురాలికాచఖలిపా స్సర్వేఃకషాయోరసః ॥

తా॥ నిద్ర వమనమునకు పుచ్చుకొనుట లంఘనము 60 దినములపంటగల పాత బియ్యము పరిపేలాలచే జేయంబడిన మండము మసూరుధాన్యము కందులు పెసలు వీటిరసములు నిశ్శేషముగ వెన్నతీసినమజ్జిగ ఆవు మేక గొఱ్ఱె వీనిపాలు పెరుగు వెన్న నువ్వులనూనె మద్యము తేనె తామరగడ్డ పసపు తీపు పులుసుగల దాడిమఫలము అరటిపూలు అరటిపిందెలు మారేడు శింగాడికాయలు చుక్కకూర బంగిఆకు వెలగ కొడిశపాల జీలకఱ్ఱ కచోరములు మఱ్ఱికాయలు మంచిమజ్జిగ జాజికాయ నేరేడుపండు ధనియాలు తుమికి విషముష్టి వేప అతివస అభినిమందు బూడిదెగుమ్మడికాయ కుందేలు జింక తిత్తిరిపక్షి వీటిరసములు సన్నజాతిగల మత్స్యములు కోకిలపక్షులు బిలములలో నుండు వాటిమాంసము సంపూర్ణవగరుగల పదార్థములు యివి సంగ్రహణీరోగమునకు పథ్యములని యెఱుంగవలయు.

## అపథ్యములు.

శ్లో॥ రక్తస్రుతింజాగరమంబుపానంస్నానం స్త్రియంవేగవినిగ్రహంచ ।
నస్యాంజనంస్వేదనధూమపానంశ్రమంవిరుద్ధాన్నమతాతపంచ ।
గోధూమనిష్పావకలాయమాషయవారకచ్ఛత్రకరాజమాషాః ।
ఉపోదకీవాస్తుకకాకమాచీకూష్మాండతుంబీమధుశిగ్రుకన్దాః ।
తాంబూలమిక్షుంబదరంరసాలఉర్వారుకంపూగఫలంరసానాం ।
ధాన్యామ్లసౌవీరతుషోదకానిదుగ్ధంగుడంమస్తుచనారికేలం ।
పునర్నవాచార్మాతబైల్వకానిసర్వాణిశాకానిచపత్రవంతి ।
దుష్టాంగగోవారికురంగనాభీక్షారంసమస్తానిసరాణిచాపి ।
ద్రాక్షామథామ్లంలవణంరసంచగుర్వన్నపానంసకలంచపూగం ।
వైద్యశ్చికిత్సేద్గ్రహణీవికారంవివర్జయేత్సంతతమప్రమత్తః ॥



తా॥ రక్తస్రావము జాగరణము వుదకపానము స్నానము స్త్రీసంభోగము వేగధారణము నస్యము అంజనము చమటతీయుట ధూమపానము విరుద్ధాన్నము యెండ గోధుమలు అనుములు పటాణి వుద్దులు యవలు అలసందులు చకోతపుకూర చక్రవర్తి కూర కాచి గుమ్మడికాయ సొరకాయ మునగ కంద తాంబూలము చెఱుకు రేగు మామిడి దోసకాయ వక్కలు ధాన్యామ్లము సౌవీరమను గంజివిశేషము హిమోదకము పాలు బెల్లము పెరుగుమీది తేట టెంకాయ గజ్జెర ములక బిల్వఫలము ఆకుకూరలు రోగముగల ఆవుపాలు కస్తూరి క్షారములు సారకద్రవ్యములు ద్రాక్ష పులుసు తీపు వీటిరసములు జడాన్నపానములు పోకలు యీపదార్థములన్నియు గ్రహణీరోగికి అపథ్యములని యెఱుంగవలయు.

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంఠ
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
పాండు కామిల శోఫ అతిసార
సంగ్రహణీ ప్రకరణన్నామ
పంచమోవిలాసః.

శ్రీ రస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్ర తాత్పర్యము.

## వాత ప్రకరణము.

శ్లో॥ వాతాశనైర్భ్యాషితాంగం వందిత్వాహంభిషగ్వరం ।
వాతరోగనిదానాదీ౯ వృక్ష్యామిచయధామతి ॥

### వాతవ్యాధి కర్మవిపాకము.

శ్లో॥ దేవానాంబ్రాహ్మణానాంవా ధనాపహరణాత్తథా ।
స్వామిద్రోహాద్వాతరోగీ భవేదస్యాపినిష్కృతిః ॥

తా॥ పూర్వజన్మమందు దేవతలు లేక బ్రాహ్మణులు వీర్లయొక్క ధనమును అపహరించినను లేక స్వామిద్రోహమునుచేసినను వాతరోగము జనించు. ఇందుకు ప్రాయశ్చిత్తము చేసికొనవలయు.

### వాతరోగ శాంతి.

శ్లో॥ గురుప్రత్యర్థితాంయాతో వాతరోగీభవేన్నరః ।
నామమంత్రేణకుర్వీత జపంహోమంచశాంతయే ॥

తా॥ ఏమనుజుడు గురుద్వేషముచేయునో అట్టిమనుజుడు వాతరోగియగు గాన వాతరోగశాంత్యర్థము అచ్యుత అనంత గోవింద అను మొదలగు నామమంత్రములచే జపహోమములు జేయవలయు.

### ధనుర్వాత శాంతి.

శ్లో॥ అనిచ్ఛదక్షతాంయస్తు హ్యుపభుంక్తేపర స్త్రియం। బలాదా
క్రమ్యసనరస్సర్వసందిషువేదనాం । తీవ్రామాప్నోత్యరుచిమా
న్ధనుర్వాతయుతో భవేత్ । జ్వరీతదుపశాంత్యర్థం మహిషీ
దానమాచరేత్ । కృచ్ఛ్రాతికృఛ్రాకుర్వీత చాంద్రాయణ



మధాపరం।సూర్యనామజపంచైవ శక్త్యాబ్రాహ్మణతర్పణం ।
నామత్రయంజపేన్మర్త్యో రోగశాంత్యర్థమాత్మనః । సహస్ర
నామకంచాపిస్తోత్రంసమ్యగ్విధానతః।అచ్యుతానంతగోవిందే
త్యేతన్నామత్రయంద్విజః । ఆయుతత్రితయావృత్యా జపే
ద్రోగస్యశాంతయే ॥

తా॥ ఇచ్ఛలేని ప్రౌఢగానిస్త్రీని బలాత్కారముగ భోగించిన మనుజునికి సర్వసంధులయందు తీవ్రమగువేదన అరుచి జ్వరము వీటితోయుక్తమగు ధనుర్వాతము జనించు. ఇది నివర్తించుటకై మహిషీదానము కృచ్ఛ్రము అతికృచ్ఛ్రము చాంద్రాయణము యీప్రాయశ్చిత్తములు సూర్యమంత్రజపము యథాశక్తిగ బ్రాహ్మణభోజనము అచ్యుత అనంత గోవింత యనునామత్రయ జపము 30000 సహస్రనామ స్తోత్రమును యథావిధిగ పారాయణము వీటిని నాచరించవలయు.

### పక్షవాత శాంతి.

శ్లో॥ సభాయాంపక్షపాతీచ జాయతేపక్షఘాతవా౯ ।
నిష్కత్రయమితంహేమ సపద్యాచ్ఛద్విజాతయే ।
శ్రార్థంచవైష్ణవంకుర్యా దాత్మనోహితమిచ్ఛతా ।
సప్తధాన్యానిదద్యాచ్ఛ గోదానంతత్రకారయేత్ ॥

తా॥ సభయందు పక్షపాతముగ మాటలాడువానికి పక్షఘాతవాయువు జనించు. ఇది నివర్తించుటకై 3 నిష్కముల ప్రమాణము బంగారు బ్రాహ్మణునికి దానంబొసంగి వైష్ణవశ్రార్థము సప్తధాన్యదానము గోదానము వీటిని సగా జేయవలయు.

### రక్తవాత శాంతి.

శ్లో॥ రక్తవస్త్రప్రవాళానాం హారీస్యాద్రక్తవాతవా౯ ।
సవస్త్రాంమహిషీందద్యా త్పద్మరాగసమన్వితాం ॥

తా॥ ఎఱ్ఱనివస్త్రములు పగడములు వీటిని దొంగిలించినవానికి రక్తవాతరోగము జనించు. ఇది నివర్తించుటకై పద్మరాగము యెఱ్ఱటివస్త్రము వీటితోయుక్తముగ యెనుమును బ్రాహ్మణునకు దానంబొసంగవలయు.

### వాతరక్తవాత పిత్తహరశాంతి.

శ్లో॥ సువర్ణాగమనేవాత రక్తవాఞ్జాయతేనరః। సువర్ణాగమనేవాత
పిత్తవానపిజాయతే । లక్ష్మీనారాయణంరూపం సువర్ణేనప్రక

ల్పయేత్ । పలేనవాతదర్ధేన తదర్ధేనాథవాపునః । లక్ష్మీనారా
యణంరూపం సర్వదాసర్వకామికం ॥

తా॥ సువర్ణాపరస్త్రీసంభోగముజేయువానికి వాతరక్తరోగము లేక వాతపిత్తరోగము జనించు. ఇది నివర్తించుటకై 1 పలముగాని లేక ½ పలముగాని లేక ¼ పలముగాని సువర్ణముతో సమస్తకోరికలనిచ్చు లక్ష్మీనారాయణ ప్రతిమను జేయించి దానంబిడవలయు.

## వాతపిత్తహర శాంతి.

శ్లో॥ లశునంగృంజనంతాల ఫలంవాశ్నాతియోద్విజః ।
సవాతపిత్తరోగీచ భవేచ్చాంద్రాయణంచరేత్ ॥

తా॥ వెల్లుల్లి గంజాయి తాటిఫలము వీటిని భుజించిన బ్రాహ్మణునికి వాతపిత్తరోగములు జనించు. ఇవి నివర్తించుటకై చాంద్రాయనవ్రతం బాచరించవలయు.

## జ్యోతిశ్శాస్త్రాభిప్రాయముచే వాతవ్యాధినిదానము.

శ్లో॥ అతిమారుతవేగార్తో పరస్వహారీవిలోలమతిచేష్టః ।
కర్కటసంస్థేభానౌస్వ పుత్రదృష్టేపుమాన్పిశునః ॥

తా॥ జననకాలమునందు కర్కాటకరాశియందు సూర్యుడుండి శనిచేత జూడబడిన అట్టిమనుజుడు వాతరోగపీడితుడును దొంగగను చపలచిత్తుడుగను కొండెము జెప్పువాడుగనుండు.

శ్లో॥ వాతపిత్తోద్భవాపీడా హీనజైరుగ్రవిగ్రహః ।
విదేశగమనంచాపి సౌరిమధ్యేయదాశిఖీ ॥

తా॥ మనుజునికి జననకాలమున శనిమధ్యమునందు కేతువుండిన వాతపిత్తరోగము హీనజాతితోకలహము దేశాంతరగమనము యివి సంభవించు.

## వాతవ్యాధి నిదానము.

శ్లో॥ వాయురాయుర్బలంవాయు ర్వాయుర్ధాతాశరీరిణాం ।
వాయుర్విశ్వమిదంసర్వ ప్రభుర్వాయుఃప్రకీర్తితః ।
అశీతిర్వాతజారోగా జాయంతేతత్ప్రకోపతః ।
సామాన్యంభేషజంతేషాం స్నేహనంస్వేదనంతథా ।
విశేషేణతుయద్దృష్ట ముచ్యతేత్రసమాసతః ॥



తా॥ ఆయుస్సు బలము ఆధారము పోషకము సమస్తపంచస్వరూపము యివి యన్నియు వాయువు స్వరూపముగనుండుగాన అట్టివాయువు ప్రకోపించిన అశీతి వాతములు జనించు. ఇందు శరీరమునకు తైలలేపనము చమటదీయుట యివి సామాన్య చికిత్సలని యెరుంగివలయు.

శ్లో॥ ఋక్షశీతాల్పలఘ్వన్న వ్యాయామాతిప్రజాగరైః । విషమా
దుపచారాచ్చ దోషాసృక్స్రావణాదపి । లంఘనప్లవనాత్యధ్వ
వ్యాయామాతివిచేష్టనైః । ధాతూనాంసంక్షయాచ్చింతా
శోకరోగాతికర్షణాత్ । వేగసంధారణాదామా భిఘాతాదభోజ
నాత్ । మర్మబాధాద్గజోష్ట్రాశ్వ శీఘ్రయానాదిసేవనాత్
దేహేస్రోతాంసిరిక్తాని పూరయిత్వానిలోబలీ । క్రరోతివివిధా
న్వ్యాధి న్సర్వాంగైకాంగసంశ్రయాన్ ॥

తా॥ రూక్షముగను శీతలముగను అల్పముగను లఘువుగనునుండు అన్నమును భుజించుట మిగులమైథునము మిగులజాగరణ విషమోపచారములు కఫము పిత్తము మలము మూత్రము రక్తము వీటిని వెడలింపజేయుట పల్లము మొదలగువాటిపైదాటుట నీటియందీదుట అధికముగ మార్గమునడుచుట మిగుల పనులచే శ్రమబడుట రసాది ధాతుక్షయము చింత శోకము దీర్ఘరోగమువలన కృశత్వము మలమూత్రముల నిరోధము రసధాతువు దుష్టంబై వాయుమార్గము నడ్డగించుట కఱ్ఱలు మొదలగువాటిచే దెబ్బలు పడుట వుపవాసముజేయుట మర్మస్థానములయందు దెబ్బలుతగులుట యేనుగ వొంటె గుఱ్ఱము వీటియందు శీఘ్రగమనము యిట్టికారణములచే వాయువు శరీరమందు రక్తమై యుండు నాడీమార్గమునుపూరించి తానుబలిష్టమై యేకాంగమునందుగాని లేక సర్వాంగములయందుగాని నానావిధములగు వాతరోగములను గలుగంజేయు.

## వాతవ్యాధికి పూర్వరూపము.

శ్లో॥ అవ్యక్తంలక్షణంతేషాంపూర్వరూపమితిస్మృతం ॥

తా॥ ఆ వాతవ్యాధియొక్క అవ్యక్తలక్షణములచే బూర్వరూపమని యెరుంగవలయు.

## వాతవ్యాధికి స్వరూపము.

శ్లో॥ ఆత్మరూపంతుతద్వ్యక్త మపాయోలఘుతాపునః । సంకోచః
పర్వణాంస్తంభో భంగోస్థ్నాం పర్వణామపి । లోమహర్షః
ప్రలాపశ్చపార్శ్వపృష్ఠంశిరోగ్రహః । ఖాంజ్యపంగుత్వకుబ్జత్వం

శోథోంగానామనిద్రతా । గర్భశుక్రరజోనాశ స్స్పందనంగాత్ర
సుప్తతా । శిరోనాసాక్షిజత్రూణాంగ్రీవాయాశ్చాపిహుండనం ।
భేదస్తోదా ర్తిరాక్షేపో మోహశ్చాయాసఏవచ । ఏవంవిధాని
రూపాని కరోతి కుపితోనిలః । హేతుస్థాన విశేషాచ్చ భవే
ద్రోగ విశేషకృత్ ॥

తా॥ వాయువు కుపితమై అంగనాశము శరీరలఘుత్వము కీళ్ళయందు సంకోచము యెముకలు కీళ్ళు విటి స్తంభనము పీడ గగుర్పాటు తరుచుమాటలాడుట చేతులు వీపు తల వీటియందు యీడ్పు గూని కుంటి పొట్టితనము నిద్రానాశము గర్భము శుక్రము రజస్సు యివి నశించుట శరీరము వణుకుట శరీరమందు గిల్లినను తెలియకయుండుట తల ముక్కు కన్నులు గొంతు యివి లోపలికి యీడ్చుట లేక వంకరపోవుట శూలముతో పొడిచినటులనుండుట పగలగొట్టినటులనుండుట ఆక్షేపకవాతము మోహము ఆయాసము యివి గలుగుట మెడయీడ్చుట శ్వాస సర్వాంగములయందు నీడ యిట్టి లక్షణములను గలుగంజేయు. మరియు హేతువిశేషము స్థానవిశేషము యీ కారణము వలన సమస్తరోగములను జనింపంజేయు.

## కోష్ఠగతవాత లక్షణము.

శ్లో॥ వాతేకోష్ఠాశ్రితేదుష్టే నిగ్రహోమూత్రవర్చసోః ।
వర్ధహృద్రోగగుల్మార్శః పార్శ్వశూలంచజాయతే ॥

తా॥ వాతము కోష్ఠాశ్రితమై దుష్టమైనయెడల మూత్రము మలము వీటిని బంధించుట అండవృద్ధి హృద్రోగము గుల్మము అర్శస్సు పార్శ్వశూల వీటిని గలుగంజేయు.

## కోష్ఠలక్షణము.

శ్లో॥ స్థానాన్యామాగ్నిపక్వానాం మూత్రస్యరుధిరస్యచ ।
హృదుండుకఃపుప్పుసశ్చ కోష్ఠఇత్యభిధీయతే ॥

తా॥ ఆమాశయము పక్వాశయము అగ్న్యాశయము మూత్రాశయము రుధిరాశయము హృదయము వుండుకము పుప్పుసము యిటుల కోష్ఠములు 8 విధములుగనుండు.

## ఆమాశయగతవాత లక్షణము.

శ్లో॥ హృత్పార్శ్వోదరనాభిరుక్ తృష్ణోద్గారవిషూచికాః ।
కాసఃకంఠస్యశోషశ్చ శ్వాసశ్చామాశయేనిలే ॥



తా॥ హృదయము పార్శ్వభాగము వుదరము బొడ్డు వీటియందు పోట్లు దప్పి వోకిరింత విరేచనము దగ్గు కంఠము యెండుట వుబ్బసము యిట్టి లక్షణములుగలది ఆమాశయగతవాతమని యెరుంగవలయు.

## ఆమాశయ లక్షణము.

శ్లో॥ నాభిస్తనాంతరంజన్తో రాహురామాశయంబుధాః ॥

తా॥ ప్రాణులకు బొడ్డు స్తనములు వీటియొక్క మధ్యప్రదేశము ఆమాశయమని యెరుంగవలయు.

## పక్వాశయస్థవాత లక్షణము.

శ్లో॥ పక్వాశయస్థోంత్రకూజం శూలాటోపౌకరోతిచ ।
మూత్రకృచ్ఛ్రపురీషత్వ మానాహంత్రికవేదనామ్ ॥

తా॥ వాతము పక్వాశయగతమైనయెడల పేగులు అరచుట పోట్లు గుడగుడధ్వని మూత్రకృచ్ఛ్రము పురీషబంధము కడుపువుబ్బుట ముడ్డిపూసనొచ్చుట యిట్టి లక్షణములు గలిగియుండు.

## సర్వాంగవాత లక్షణము.

శ్లో॥ సర్వాంగపవనేక్రుద్ధే గాత్రస్ఫురణభంజనం ।
వేదనాభిఃపరీతస్స్యాత్ స్ఫుటన్తీవాస్యసంధయః ॥

తా॥ సర్వావయవములయందు వాయువు ప్రకోపించినయెడల శరీరము అదురుట పగులుట నొప్పి సంధులువదిలినటులనుండుట యిట్టి లక్షణములు గలిగియుండు.

## గుదస్థితవాత లక్షణము.

శ్లో॥ గ్రహోవిణ్మూత్రవాతానాం శూలాధ్మానాశ్మశర్కరాః ।
జంఘోరుత్రికహృత్పృష్ఠ రోగశోషోగుదేస్థితే ॥

తా॥ గుదస్థితవాతము ప్రకోపించిన మలము మూత్రము అపానవాయువు వీటిని నిరోధించుట శూల కడుపువుబ్బుట రాతివలెగట్టిగ పెంటికలుపడుట పిక్కలు తొడలు ముడ్డిపూస హృదయము వీపు వీటియందునొప్పి వాపు యిట్టి లక్షణములు గలిగియుండు.

## శ్రోత్రాదిగతవాత లక్షణము.

శ్లో॥ శ్రోత్రాదిష్వింద్రియవధం కుర్యాత్క్రుద్ధసమీరణః ॥

తా॥ శ్రోత్రాదిగతవాయువు ప్రకోపించిన యింద్రియనాశమునుంజేయు.

## జృంభవాత లక్షణము.

శ్లో॥ పీత్వైకంశ్వాసమలినః పునస్త్యజతివేగవాన్ ।
ఆలస్యనిద్రాయుక్తశ్చ సజృంభఇతికథ్యతే ॥

తా॥ ఉదకము మొదలగువాటిని వూపిరిపట్టి వకటేసారిగపుచ్చుకొనిన శ్వాస గలిగి తోడుతోనే గ్రక్కుట ఆలస్యము నిద్ర ఆవలింత యిట్టి లక్షణములుగలది జృంభ వాతమని యెఱుంగవలయు.

## ప్రలాపకవాతము.

శ్లో॥ స్వహేతుకుపితాద్వాతా దసంబద్ధంనిరర్థకం ।
పచనంయన్నరోబ్రూతే సప్రలాపఃప్రకీర్తితః ॥

తా॥ తన కారణమువలన కుపితమయినవాతముచే అసంగతముగను నిరర్థకము గను మాటలాడుటయే ప్రలాపకవాతలక్షణమని యెఱుంగవలయు.

## రసాజ్ఞాన నిదానము.

శ్లో॥ భుంజానస్యనరస్యాన్నం మధురప్రభృతీన్ రసాన్ ।
రసనాయన్నజానాతి రసాజ్ఞానంతదుపచ్యతే ॥

తా॥ మధురాద్యాహారములు భుజించువానినాలుకకు యివి మధురము యిది చేదు అని తెలియకపోవుటయే రసాజ్ఞానవాతలక్షణమని యెఱుంగవలయు.

## త్వక్శూన్యతావాత నిదానము.

శ్లో॥ స్పృశ్యమానత్వచాయాతు శీతోష్ణంమృదుకర్కశం ।
నజానాతిబుద్ధై స్త్వక్సా శూన్యేతిపరికీర్త్యతే ॥

తా॥ చర్మమునందు శీత వుష్ణ మృదు కఠినపదార్థములను స్పృశింపజేసిన వాటి గుణములు తెలియకబోవుటయే త్వక్శూన్యవాతలక్షణమని యెఱుంగవలయు.

## త్వగ్గతవాత లక్షణము.

శ్లో॥ త్వగ్రూక్షాస్ఫుటితాసుప్తా కృశాకృష్ణాచతుద్యతే ।
ఆతన్యతేసరాగాచ మర్మరుక్ త్వగ్గతేనిలే ॥

తా॥ త్వగ్గతమగు వాయువు ప్రకోపించినయెడల చర్మము రూక్షముగను పగిలియు మొద్దుబారియు కృశించియు నల్లగను యెఱ్ఱగను చర్మమునందు పోట్లు నొప్పి యిట్టిలక్షణములు గలిగియుండు. ఇది త్వగ్గతవాత మనంబడు.



## రక్తగతవాత లక్షణము.

శ్లో॥ రుజస్తీవ్రాస్ససంతాపా వైవర్ణ్యంకృశతారుచిః ।
గాత్రేచారూంషిభుక్తస్య స్తంభశ్చాసృగ్గతేనిలే ॥

తా॥ వాతము రక్తగతమగునపుడు శరీరపీడ సంతాపము వివర్ణత కృశత్వము అరుచి శరీరమందు వ్రణములు భుక్తానంతరమందు శరీరస్తంభము యిట్టిలక్షణములు గలిగియుండు.

## మాంసగతవాత లక్షణము.

శ్లో॥ గుర్వంగంతుద్యతేస్తబ్ధం దండముష్టిహతంయథా ।
సరుక్శ్రమితమత్యర్థం వాతేమాంససమాశ్రితే ॥

తా॥ వాతము మాంసగతమగునపుడు శరీరము బరువుగనుండుట పోట్లు స్తబ్ధత్వము కఱ్ఱలు మొదలగువాటిచే కొట్టబడినటులనుండుట నిశ్చలత్వముగనుండుట యిట్టి లక్షణములు గలిగియుండు.

## మేదోగతవాత లక్షణము.

శ్లో॥ తథామేదశ్శ్రితఃకుర్యా ద్గ్రంధీన్మందరుజోవణాన్ ॥

తా॥ వాతము మేదోగతమగునపుడు గ్రంధులు తిన్నని నొప్పితోగూడిన వ్రణములు యివిగలుగు.

## అస్థిగతవాత లక్షణము.

శ్లో॥ భేదోస్థిపర్వణాంసంధా శూలంమాంసబలక్షయః ।
అస్వప్నస్సంతతారుక్చ వాతేదుష్టేస్థిసంశ్రితే ॥

తా॥ వాతము అస్థిగతమై ప్రకోపించియుండిన యెముకల సంధులయందు విరగగొట్టినటులనుండుట కీళ్ళయందునొప్పి మాంసము బలము క్షీణించుట నిద్రలేక పోవుట యెల్లప్పుడు శరీరమంతయునొప్పి యిట్టి లక్షణములు గలిగియుండు.

## మజ్జాగతవాత లక్షణము.

శ్లో॥ వాతేమజ్జాగతేపీడా నకదాచిత్ప్రశామ్యతి ॥

తా॥ వాతము మజ్జాగతమైనను దేహమునందు సర్వదాపీడ కలిగియుండునని యెఱుంగవలయు.

## శుక్రగతవాత లక్షణము.

శ్లో॥ క్షిప్రంముంచతిబధ్నాతి శుక్రంగర్భమథాపివా ।
వికృతింజనయేచ్చాపి శుక్రస్థఃకుపితోనిలః ॥

తా॥ వాతము శుక్రగతమై దుష్టమగునపుడు రేతస్సు శీఘ్రముగ స్ఖలనమగుట లేక బంధించుట లేక గర్భముకాకపోవుట వికారము యిట్టిలక్షణములు గలిగియుండు.

## స్నాయుగతవాత లక్షణము.

శ్లో॥ శూలమాక్షేపకఃకంపః స్తంభస్స్నాయ్వనిలోభవేత్ ॥

తా॥ వాతము స్నాయుగతమగునపుడు శూల ఆక్షేపకవాతరోగము వణుకు స్తంభము యివి గలిగియుండు.

శ్లో॥ సర్వాంగైకాంగరోగాంశ్చ కుర్యాత్స్నాయుగతోనిలః ॥

తా॥ వాతము స్నాయుగతమగునపుడు శరీరమునంతయుగాని నొక అవయవమునందుగాని నొప్పులు జనించునని యెరుంగవలయు.

## సంధిగతవాత నిదానము.

శ్లో॥ హన్తిసన్ధిగతిస్సంధీ న్శూలశోథౌకరోతిచ ॥

తా॥ వాతము సంధిగతమగునప్రుడు సంధినాశము శూల వాపు వీటిని గలుగంజేయు.

## పిత్తకఫాశ్రిత ప్రాణవాయు నిదానము.

శ్లో॥ ప్రాణేపిత్తావృతేచ్ఛర్ది ర్దాహశ్చైవోపజాయతే ।
దౌర్బల్యంసదనంతంద్రా వైరస్యంకఫకావృతే ॥

తా॥ ప్రాణవాయువు పిత్తాశ్రితమైయుండుగా వాంతి దాహము ఇవి గలుగు. కఫాశ్రితమైయుండిన దుర్బలత్వము కృశత్వము తంద్ర వైరస్యము యివి గలుగు.

## పిత్తకఫాశ్రిత ఉదానవాయునిదానము.

శ్లో॥ ఉదానేపిత్తయుక్తేతు దాహోమూర్ఛాభ్రమఃక్లమః ।
అస్వేదహర్షౌమందాగ్ని శ్శీతతాచకఫావృతే ।



తా॥ ఉదానవాయువు పిత్తాశ్రితమైయుండిన దాహము మూర్ఛ భ్రమ శ్రమ యివి గలుగు. కఫాశ్రితమైయుండిన చమటలేకయుండుట రోమాంచము అగ్నిమాంద్యము శైత్యము యివి గలుగునని యెరుంగవలయు.

## పిత్తకఫాశ్రిత సమానవాయునిదానము.

శ్లో॥ స్వేదదాహౌష్ణ్యమూర్ఛా స్స్యుస్సమానేపిత్తసంయుతే॥
కఫేనసంగేవిణ్మూత్రే గాత్రహర్షశ్చజాయతే ॥

తా॥ సమానవాయువు పిత్తాశ్రితమైయుండిన చమట దాహము వుష్ణము మూర్ఛ యివి గలుగు. కఫాశ్రితమైయుండిన మలమూత్రనిరోధము శరీరము గగుర్పొడుచుట యిట్టిలక్షణములు కలిగియుండు.

## పిత్తకఫాశ్రిత అపానవాయునిదానము.

శ్లో॥ అపానేపిత్తయుక్తేతు దాహౌష్ణ్యంరక్తమూత్రతా ।
అధఃకాయేగురుత్వంచ శీతతాచకఫావృతే ॥

తా॥ అపానవాయువు పిత్తాశ్రితమైయుండిన దాహము వుష్ణము రక్తమూత్రము కఫాశ్రితమైయుండిన కిందిశరీరము బరువుగనుండుట శీతలము యిట్టిలక్షణములు గలిగియుండు.

## పిత్తకఫాశ్రిత వ్యానవాయునిదానము.

శ్లో॥ వ్యానేపిత్తావృతేదాహో గాత్రవిక్షేపణంక్లమః ।
స్తంభనోదండకశ్చాపి శోధశూలౌకఫావృతే ॥

తా॥ వ్యానవాయువు పిత్తాశ్రితమైయుండిన దాహము కాళ్లుచేతులువిరుచుట శ్రమ కఫాశ్రితమైయుండిన శరీరము స్తంభించుట వాపు శూల యిట్టిలక్షణములుగలిగియుండు.

## ఆక్షేపకవాయు సామాన్యలక్షణము.

శ్లో॥ యదాతుధమనీస్సర్వాః కుపితోభ్యేతిమారుతః ।
తదాక్షిపత్యాశుముహు ర్ముహుర్దేహంముహుశ్చరః ।
ముహుర్ముహుస్తదాక్షేపా దాక్షేపకఇతిస్మృతః ॥

తా॥ వాయువు శరీరమునందుండు సమస్తశిరలయందెప్పుడు వ్యాపించి ప్రకోపించునో అప్పుడు మాటిమాటికి శీఘ్రముగ శరీరమునందు సంచరించుచు శరీరమంతయు చలింపజేయు. ఇదియు (ఆక్షేపకవాతమనంబడు.)

## ఆక్షేపకవాయు చారభేదము.

శ్లో॥ పిత్తశ్లేష్మాచితోవాయు ర్వాయురేవచ కేవలః ।
కుర్యాదాక్షేపకంచాన్యశ్చ తుర్థస్త్వభిఘాతజః ॥

తా॥ పిత్తజమనియు శ్లేష్మజమనియు కేవలవాతజమనియు అభిఘాతజమనియు యిటుల ఆక్షేపకవాయువు 4 విధములుగనుండు.

## అపతంత్రకవాత లక్షణము.

శ్లో॥ క్రుద్ధస్స్వైః కోపనైర్వాయుస్థ్సానాదూర్ధ్వంప్రవర్తతే ।
పీడయన్ హృదయంగత్వా శిరశ్శంఖౌచపీడయేత్ ।
ధనుర్వన్నామయేద్గాత్రా ణ్యాక్షిపేన్మోహయేత్తథా ।
సకృచ్ఛ్రాదుచ్ఛ్వసేచ్చాపి స్తబ్ధాక్షోథనిమీలకః ।
కపోతఇవకూజేచ్చ నిస్సంజ్ఞస్సోపతంత్రకః ॥

తా॥ వాయువు కారణవిశేషములచే ప్రకోపించి స్వస్థానమునువదలి పూర్ధ్వముగవ్యాపించి హృదయమందుజేరి శరీరమునందుపీడ శిరస్సు కణతలు వీటియందునొప్పి ధనుస్సువలెశరీరమునువంచుట మోహమును జెందుట కష్టముగనిట్టూర్పువిడుచుట నిలువు కన్నులుబడుట కన్నులుమూయుట కపోతమువలె ధ్వనిజేయుట సంజ్ఞ లేకయుండుట యిట్టిలక్షణములను గలుగంజేయునది (అపతంత్రకవాతమనంబడు.)

## దండాపతానకవాత లక్షణము.

శ్లో॥ కఫాన్వితోయదావాయు ర్ధమనీష్వేవతిష్ఠతి ।
సదండవత్స్తంభయతి కృచ్ఛ్రోదండాపతానకః ॥

తా॥ వాయువు కఫాన్వితమై నాడులయందుండి శరీరమును కర్రవలె స్తంభింపంజేసినదానిని దండాపతానకమనియెదరు. (ఇదియ కష్టసాధ్యము.)

## అపతానక లక్షణము.

శ్లో॥ దృష్టింసంస్తభ్యసంజ్ఞాంచ హత్వాకంఠేనకూజతి ।
హృదిముక్తేనరఃస్వాస్థ్యం యాతిమోహంవృతేపునః ।
వాయునాదారుణంప్రాహు రేకేతమపతానకం ॥



తా॥ ఆక్షేపకవాతము హృదయమునందుజేరిన దృష్టిని స్తంభింపంజేసి సంజ్ఞానాశమునుంజేసి కంఠమునందు ధ్వనిని గలుగంజేయు. మరియు హృదయస్థానమును వదలినపుడు స్వస్థతను గలుగంజేయు. మరల హృదయస్థానమునుజెందిన దారుణమగు మోహమును గలుగంజేయు. (ఇదియ అపతానకవాతమనంబడు.)

## అసాధ్య లక్షణము.

శ్లో॥ గర్భపాతనిమిత్తశ్చ శోణితాతిస్రవాచ్చయః ।
అభిఘాతనిమిత్తశ్చ నసిధ్యత్యపతానకః ॥

తా॥ గర్భపాతనము మిగుల రక్తస్రావము అభిఘాతము యీ కారణములచే జనించిన అపతానకవాత మసాధ్యమని యెరుంగవలయు.

## ధనుస్తమ్భవాత లక్షణము.

శ్లో॥ ధనుస్తుల్యోనమేద్యస్తు సధనుస్తమ్భసంజ్ఞితః ।
వివర్ణబద్ధవదన స్స్రస్తాంగోనష్టచేతనః ।
ప్రస్విద్యంశ్చధనుస్తమ్భీ దశరాత్రంనజీవతి ॥

తా॥ ముఖవైవర్ణ్యము పండ్లుకిట్టుకొనుట అవయవములు వదలినటులుండుట సంజ్ఞలేకయుండుట స్వేదము యిట్టిలక్షణములుగలిగి శరీరము ధనుస్సువలె వంచుకొనుటయే ధనుర్వాతలక్షణమని యెరుంగవలయు. (ఈ రోగి 10 రాత్రులకన్న అధికముగ జీవించడు.)

శ్లో॥ కంఠావరోధో ధనురాకృతిస్స్యా న్ధృదివ్యథాదంత నిబంధ
నంచ । ముఖస్యశోషశ్శిరస్యకాంక్షా యస్మిన్ ధనుర్వాయు
రుదాహృతస్సః ॥

తా॥ గొంతు బట్టుకొనుట హృదయమందు శూల పండ్లుగిట్టుకొనుట నోరు యెండుట చల్లనిపదార్థములయందిచ్ఛ ఇట్టిలక్షణములుగలిగి శరీరము ధనుస్సువలె వంచుకొనుటయే ధనుస్తంభవాతలక్షణమని యెరుంగవలయు.

## కుబ్జవాత లక్షణము.

శ్లో॥ హృదయంయదివాపృష్ఠ మున్నతంక్రమశస్సరుక్ ।
క్రుద్ధోవాయుర్యదాకుర్యా త్తదాతంకుబ్జమాదిశేత్ ॥

తా॥ వాయువు ప్రకోపించుటవలన హృదయము వీపు వీటియందు వేదనగలిగి శరీరము కృంగుటయే కుబ్జవాతలక్షణమని యెరుంగవలయు.

## అంతరాయామ వాతలక్షణము.

శ్లో॥ అంగుళీగుల్ఫజఠర హృద్వక్షోగళసంశ్రితః । స్నాయుప్రతాన
మనిలో యదాక్షిపతివేగవాన్ । విష్టబ్ధాక్షస్తబ్ధహను ర్భగ్న
పార్శ్వః కఫంవమన్ । అభ్యంతరం ధనురివ యదానమతి
మానవః । తదాసోభ్యంతరాయామం కురుతేమారుతోబలీ ॥

తా॥ శరీరమధ్యమునందుండు వాయువు ప్రకోపించి వేళ్లు గుల్ఫప్రదేశము జఠరము హృదయము వక్షస్థలము గళము వీటిని ఆశ్రయించి అతివేగముగలదై నరముల యందు వ్యాపించుటచే నిలువుకన్నులుబడుట దవడలు బట్టుకొనుట పార్శ్వముల యందు నొప్పి కఫమును గ్రక్కుట మధ్యప్రదేశము ధనుస్సువలె వంగుట ఇట్టిలక్షణ ములతోగూడి జనించునది అంతరాయామవాయువని తెలియవలయు.

## బాహ్యాయామ వాతలక్షణము.

శ్లో॥ మహాహేతుర్బలీవాయు స్సిరాస్సస్నాయుకండరాః ।
మన్యాపృష్ఠాశ్రితాబాహ్యాః సంశోష్యానామయేద్బహిః ।
యత్రతంబహిరాయామం ప్రవదన్తిభిషగ్వరాః ।
తమసాధ్యంబుధాఃప్రాహు ర్వక్షఃకట్యూరుభంజనమ్ ॥

తా॥ వాతము ప్రకోపించి పెడతల వీపు వీటిని ఆశ్రయించియుండు బాహ్య శిరలు మొదలగువాటిని శోషింపంజేసి వెలుపలికి వంచి రొమ్ము మొకాలు తొడలు వీటియందు నొప్పిని గలుగంజేసిన దానిని బాహ్యాయామమని వచించెదరు. (ఇది అసాధ్యము.)

## పక్షవధవాత లక్షణము.

శ్లో॥ గృహీత్వార్ధంతనోర్వాయు స్సిరాస్నాయూర్విశోష్యచ ।
పక్షమన్యతరంహన్తి సంధిబంధాన్విమోక్షయన్ ।
కృత్స్నోఽర్ధకాయ స్తస్యస్యా దకర్మణ్యోవిచేతనః ।
ఏకాంగరోగంతంకేచి దన్యేపక్షవధంవిదుః ॥

తా॥ వాయువు ప్రకోపించి శరీరముయొక్క అర్థభాగమును వ్యాపించి సిరలు నరములు వీటిని శోషింపంజేసి ఆపక్షమునుచంపి సంధిబంధములు వదలింపంజేసి అర్ధ శరీరము యేపనిచేయుట కుపయోగములేక చేతనారహితమై యుండునటులజేసిన దానిని కొందరు ఏకాంగరోగమనియు మరికొందరు పక్షవధమనియును వచించెదరు.



## సర్వాంగరోగ లక్షణము.

శ్లో॥ సర్వాంగరోగంతంకేచిత్ సర్వకాయస్థితేనిలే ॥

తా॥ సర్వావయవములయందుండు వాయువు ప్రకోపించుటచే సిరలు నరములు వీటిని శోషింపజేసి శరీరము వుపయోగరహితముగ జేయుటయే సర్వాంగవాతరోగ లక్షణమని యెరుంగవలయు.

శ్లో॥ దాహసంతాపమూర్ఛాస్స్యుర్వాయౌపిత్తసమన్వితే । శైత్య
శోథగురుత్వాని తస్మిన్నేవకఫాన్వితే । శుద్ధవాతహతంపక్షం
కృచ్ఛ్రసాధ్యతమంవిదుః । సాధ్యమన్యేనసంసృష్ట మసాధ్యం
క్షయహేతుకం । గర్భిణీ సూతికాబాల వృద్ధక్షీణే ష్వసృక్
స్రుతౌ । పక్షాఘాతంపరిహరే ద్వేదనారహితోయది ॥

తా॥ వాయువు పిత్తయుక్తమైయుండిన దాహము సంతాపము మూర్ఛ ఇవి గలుగు. కఫయుక్తమైయుండిన శైత్యము వాపు గురుత్వము ఇవిగలుగు. కేవల వాయువు ప్రకోపించిన పక్షవధవాతము జనించు. ఇది కష్టసాధ్యము. మరియొకదోష ముతో గూడిన సాధ్యమనియు క్షయను గలుగంజేసిన అసాధ్యమనియు మరియు గర్భిణి సూతిక బాలులు వృద్ధులు క్షీణించువారలు రక్తమోక్షణముగలవారలు వీరలకు పక్షఘాతము జనించి బాధలేకయుండినను దానిని వైద్యుడు విడువవలయు.

## అర్దితవాత నిదానము.

శ్లో॥ ఉచ్చైర్వ్యాహరతోత్యర్థం ఖాదతః కఠినానిచ । హసతో
జృంభతోభారా ద్విషమాచ్ఛయనాసనాత్ । శిరోనాసౌష్ఠ
చిబుక లలాటేక్షణసంధిగః । అర్దయత్యనిలోవక్త్ర మర్దితం
జనయేత్తతః । వక్రీభవదివక్త్రార్ధం గ్రీవాచాప్యప్రవర్తతే ।
శిరశ్చలతివాక్సంగో నేత్రాదీనాంచవైకృతం । గ్రీవాచిబుక
దంతానాం తస్మిన్పార్శ్వేచవేదనా । తమర్దిత మితిప్రాహు
ర్వాతవ్యాధి విశారదాః । వాతాత్పిత్తాత్కఫాచ్చస్యా త్త్రివి
ధంతం సమానతః ॥

తా॥ ఘట్టిగ మాటలాడుట గట్టిగనుండు వస్తువులను కొరుకుట మిగులనవ్వుట శరీరము విరుచుకొనుట మిగుల బరువుమోయుట మిట్టపల్లములయందు శయనించుట

లేక కూర్చుండుట వీటివలన వాయువు ప్రకోపించి శిరస్సు ముక్కు పెదవి దవడలు నొసలు కన్నులు సంధులు ముఖము వీటియందు వ్యాపించి పీడను గలుగంజేసి ముఖము యొక్క అర్ధభాగమును కంఠమును వక్రముగజేసి శిరఃకంపము మాటలాడుటకు రాక యుండుట నేత్రాదులకు వైకల్యము కంఠము దవడలు దంతములు వీటియందు వక్ర పార్శ్వమున వేదనకలిగియుండుట యిట్టిలక్షణములను గలుగంజేయునది అర్దిత వాత మనంబడు. ఇది (వాత పిత్త కఫములచే మూడువిధములుగనుండు.)

### వాతార్దితవాయు లక్షణము.

శ్లో॥ లాలాస్రావోవ్యథాకంపః స్ఫురణంహనువాగ్రహః ।
ఓష్ఠయోశ్శ్వయథుశ్శూల శ్చార్దితేవాతజేభవేత్ ॥

తా॥ చొంగకారుట వేదన వణుకు శరీరము అదురుట మాటలడ్డపడుట చంపలు బిగబట్టుట పెదవులు మిక్కిలివాచుట ఇట్టిలక్షణములుగలది వాతార్దితమని యెరుంగ వలయు.

### పిత్తాశ్రిత కఫాశ్రితార్దిత వాయులక్షణము.

శ్లో॥ పీతామాస్యంజ్వర స్తృష్ణా పిత్తజేమోహధూపనే ।
గండేశిరసిమన్యాయాం శోథస్తంభఃకఫాత్మకే ॥

తా॥ ముఖము పచ్చగనుండుట జ్వరము దప్పి మోహము తాపము యివిగలది పిత్తాదితమనియు గండస్థలము శిరస్సు పెడతల పెద్దనరము వీటియందు వాపుశరీరము స్తభించుట ఇట్టిలక్షణములుగలది కఫార్దితవాతమని యెరుంగవలయు.

### అర్దిత సాధ్యాసాధ్యములు.

శ్లో॥ క్షీణస్యానిమిషాక్షస్య ప్రసక్తావ్యక్తభాషిణః ।
నసిధ్యత్యర్దితంగాఢం త్రివర్షంవేపనస్యచ ॥

తా॥ బలహీనత రెప్పపాటు లేకయుండుట అవ్యక్తముగ మాటలాడుట (అనగా కొళరుట) వణుకుట ఇట్టిలక్షణములుగల అర్దితవాతరోగి 3 సంవత్సరములకు పై జీవించడు.

### హనుగ్రహ నిదానము.

శ్లో॥ జిహ్వానిర్లేఖనాచ్ఛుష్క భక్షణాదభిఘాతతః ।
కుపితోహనుమూలస్థః స్రంసయిత్వానిలోహనుం ।



కరోతివివృతాస్యత్వ మథవాసంవృతాస్యతామ్ ।
హనుగ్రహస్సతేనస్యాత్ కృచ్ఛ్రాచ్చర్వణభాషణమ్ ॥

తా॥ నాలుకను మిక్కుటముగగీచుట ద్రవములేక ఘుట్టిగనుండు పదార్థములను కొరుకుట అభిఘాతము వీటివలన వాయువుకుపితమై దవడలక్రిందుభాగము నాశ్రయించి వ్రేలాడునటులజేసి నోరుతెరిచిన మూయనియ్యకను లేక మూసిన తెరువనీయకను జేయుట మిగుల కష్టముచే భుజించుట కష్టముచే మాటలాడుట ఇట్టిలక్షణములను గలుగంజేసిన దానిని హనుగ్రహవాతమని యెరుంగవలయు.

### మన్యాస్తమ్భవాయు లక్షణము.

శ్లో॥ దివాస్వప్నాశనస్నాన విక్రుతోర్ధ్వనిరీక్షణైః ।
మన్యాస్తమ్భంప్రకురుతే సఏవశ్లేష్మణాయుతః ॥

తా॥ పగలు నిద్రపోవుట విరుద్ధాన్నభక్షణము విరుద్ధోదకస్నానము వికృతముగ ఊర్ధ్వనిరీక్షణము వీటిచే వాయువు ప్రకోపించి శ్లేష్మముతోగూడినదై పెడతల పెద్ద నరమును స్తభింపంజేసిన దానిని మన్యాస్తంభమని జెప్పెదరు.

### జిహ్వాస్తంభవాయు నిదానము.

శ్లో॥ వాగ్వాహినీసిరాసంస్థో జిహ్వాం స్తమ్భయతేనిలః ।
జిహ్వాస్తమ్భస్సతేనాన్న పానవాక్యేష్వనీశతా ॥

తా॥ నోటియందుండు సిరల నాశ్రయించిన వాయువు ప్రకోపించి నాలుకను స్తంభింపంజేసి అన్నభక్షణము వుదకపానము సంభాషణము వీటియందు శక్తిలేక యుండునటులజేయు. దానిని జిహ్వాస్తంభవాయువని వచించెదరు.

### శిరోగ్రహవాయు నిదానము.

శ్లో॥ రక్తమాశ్రిత్యపవనః కుర్యాన్మూర్ధధరాస్సిరాః ।
రూక్షాస్సవేదనాఃకృష్ణా సోసాధ్యస్స్యాచ్ఛిరోగ్రహః ॥

తా॥ వాయువు కారణవిశేషమువలన ప్రకోపించి రక్తము నాశ్రయించి శిరమున కాధారముగనుండు సిరలను రూక్ష వేదన నలుపు యిట్టిగుణములను గలుగం జేయు. దానిని శిరోగ్రహవాతమనియెదరు (ఇది యసాధ్యము.)

## గృధ్రసీ లక్షణము.

శ్లో॥ స్ఫిక్పాయూరుకటీపృష్ఠ జానుజంఘాపదంక్రమాత్ ।
గృధ్రసీ స్తంభరుక్తోదైః గృహ్ణాతిస్పందతేముహుః ।
వాతాద్వాతకఫాభ్యాంసా విజ్ఞేయాద్వివిధాపునః॥

తా॥ పిరుదులు గుదము తొడలు కటిప్రదేశము వీపు మోకాళ్ళు పిక్కలు పాదములు వీట్లయందు క్రమముగ స్తంభనము నొప్పి పోట్లు పలుమారుచలనము వీటిని గలుగంజేయునది గృధ్రసీవాతమని యెరుంగవలయు.

## వాతజగృధ్రసీ వాతలక్షణము.

శ్లో॥ వాతజాయాంభవేత్తోదో దేహస్యాతీవవక్రతా ।
జానుజంఘోరుసంధీనాం స్ఫురణం స్తబ్ధతాభృశం ॥

తా॥ శరీరమునందు పోట్లు దేహము మిక్కిలి వంకరగనుండుట మోకాళ్ళు పిక్కలు తొడలు వీటిసంధులయందు అదురుట స్తభించియుండుట యిట్టిలక్షణములు గలది వాతజగృధ్రసీవాతమని యెరుంగవలయు.

## వాతశ్లేష్మజగృధ్రసీవాత నిదానము.

శ్లో॥ వాతశ్లేష్మోద్భవాయాంతు గౌరవంవహ్నిమార్దవం ।
తంద్రాముఖప్రసేకశ్చ భక్తద్వేష స్తథైవచ ॥

తా॥ వాతశ్లేష్మమువలనగలిగిన గృధ్రసీవాతమునందు శరీరజడత్వము అగ్నిమాంద్యము తంద్ర చొంగకారుట అన్నద్వేషము యిట్టిలక్షణములు గలిగియుండు.

## విశ్వాచీవాత లక్షణము.

శ్లో॥ తలంప్రత్యంగులీనాంయాః కండరాబాహుపృష్ఠతః ।
బాహ్వోఃకర్మక్షయకరీ విశ్వాచీతిహసోచ్యతే ॥

తా॥ భుజపృష్ఠము మొదలు అరిచేతులపరియంతమునుండు అంగుళీసిరలనుచెరిచి చేతులను యేపనియుచేయుట కనర్హముగచేయునది విశ్వాచీవాతమనియెదరు.

## క్రోష్టుశీర్ష లక్షణము.

శ్లో॥ వాతశోణితజశ్శోథో జానుమధ్యేమహారుజః।
జ్ఞేయఃక్రోష్టుకశీర్షస్తు స్థూలఃక్రోష్టుకశీర్షవత్ ॥



తా॥ మోకాళ్ళయందు వాతమువలన రక్తముకట్టి వేదనాసహితముగ వాచుట క్రోష్టుశీర్ష వాతమనంబడు.

## ఖంజ పంగు వీటిలక్షణము.

శ్లో॥ వాయుఃకట్యాశ్రితస్సక్థ్నః కండరామాక్షిపేద్యదా ।
ఖంజ స్తదాభవేజ్జన్తుః పంగుస్సక్థ్నోర్ద్వయోర్వధాత్ ॥

తా॥ కటిప్రదేశమును ఆశ్రయించిన వాయువు ప్రకుపితమై 1 తొడయందుండు శిరలనుచెరిచి కుంటిగజేసిన వానిని ఖంజవాతమనియు 2 తొడలయందుండు శిరలనుచెరిచి కుంటిగజేసిన పంగువాతమనియును వచించెదరు.

## కలాయఖంజ లక్షణము.

శ్లో॥ కంపతేగమనారంభే ఖంజన్నివచలక్ష్యతే ।
కలాయఖంజంతంవిద్యా న్ముక్తసంధిప్రబంధనం ॥

తా॥ గమనారంభకాలమునందు కాళ్ళువణుకుట కుంటుట సంధులు వదులుట యిట్టిలక్షణములుగలది కలాయఖంజవాతమని యెరుంగవలయు.

## వాతకంటక నిదానము.

శ్లో॥ రుక్పాదేవిషమేన్యస్తే శ్రమాద్వాజాయతేయదా ।
వాతేనగుల్ఫమాశ్రిత్య తమాహుర్వాతకంటకం ॥

తా॥ మిట్టపల్లములయందు అడుగుపెట్టుటవలనగాని లేక శ్రమమువలనగాని కుపితమగువాయువు గుల్ఫప్రదేశము నాశ్రయించి నొప్పి గలుగంజేసిన దానిని వాతకంటకమని వచించెదరు.

## పాదదాహ లక్షణము.

శ్లో॥ పాదయోఃకురుతేదాహం పిత్తాసృక్సహితోనిలః ।
విశేషతశ్చంక్రమతః పాదదాహంతమాదిశేత్ ॥

తా॥ పిత్తరక్తముతోగూడిన వాయువు కుపితమై విశేషముగ సంచరించుకాలమునందు పాదములయందు మంటనుగలుగంజేయు. దానిని పాదదాహవాతమనియెదరు.

## పాదహర్ష లక్షణము.

శ్లో॥ హృష్యేతేచరణౌయస్య భవతశ్చప్రసుప్తకౌ ।
పాదహర్షస్సవిజ్ఞేయః కఫవాతప్రకోపజః ॥

తా॥ మిగులకాలము కూర్చుండి లేచినడుచుటకు అడుగుబెట్టిన శూలముతో బొడుచునటులను గిల్లిన తెలియకపోవుటయు యిట్టిలక్షణములుగలది కఫవాత ప్రకోపమువలన జనించిన పాదహర్షవాతమని యెరుంగవలయు.

## బాహుశోష నిదానము.

శ్లో॥ అంసదేశస్థితో వాయు శ్శోషయేదంసబంధనం ।
అంసబంధనశోషస్స్యా ద్బాహుశోషస్సవేదనః ॥

తా॥ భుజశిరస్సులయందు వాయువు ప్రకోపించుటచే వాటియందు శోషించుట బంధనము నొప్పి యిట్టిలక్షణములుగలది బాహుశోషవాతమని యెరుంగవలయు.

## అవబాహుక లక్షణము.

శ్లో॥ సిరాస్సంకోచ్య బాహుస్థః సకుర్యాదపబాహుకః ॥

తా॥ భుజములను ఆశ్రయించియుండు సిరలను సంకోచింపచేయునది అవబాహుకవాతమని యెరుంగవలయు.

## మూక మిమ్మిణ గద్గద వీటిలక్షణములు.

శ్లో॥ అవృత్యవాయుస్సకఫో ధమనీశ్శబ్దవాహినీః ।
నరాన్కరోత్యవచనా న్మూకమిమ్మిణగద్గదాన్ ॥

తా॥ వాయువు కఫముతోగూడి శబ్దవాహినులగు శిరలను అడ్డగించి మనుజులను మూకత్వము ముక్కుతో మాటలాడుట అస్పష్టాక్షరముగ మాటలాడుట యిట్టిలక్షణములనుగలవారుగజేయుగాన క్రమముగ వాటిని మూక మిమ్మిణ గద్గదవాతములని వచించెదరు.

## ఆధ్మానవాయు లక్షణము.

శ్లో॥ సాటోపమత్యుగ్రరుజ మాధ్మాతముదరంభృశం ।
ఆధ్మానమితిజానీయా ద్ఘోరంవాతనిరోధజం ॥

తా॥ కడుపుయందు గుడగుడశబ్దము మిగులనొప్పి కడుపుబ్బరము. యిట్టి లక్షణములుగలది ఆధ్మానవాతమని యెరుంగవలయు. (ఇదియు వాతనిరోధమువలన జనించు.)

## ప్రత్యాధ్మాన నిదానము.

శ్లో॥ విముక్తపార్శ్వహృదయం తదేవామాశయోత్థితం ।
ప్రత్యాధ్మానంవిజానీయా త్కఫవ్యాకులితానిలం ॥



తా॥ ఆధ్మానవాతము కఫముతోగూడి ప్రకోపించి ఆమాశయమునువదిలి పూర్ధ్వముఖంబై పక్కలు రొమ్ము వీటియందు నొప్పినిగలుగంజేయు. దానిని ప్రత్యాధ్మాన వాతమని వచించెదరు.

## వాతష్ఠీలా నిదానము.

శ్లో॥ నాభేరధస్తాత్సంజాత స్సంచారీయదివాచలః ।
అష్ఠీలావద్ఘనగ్రంధి రూర్ధ్వమాయతమున్నతః ।
వాతాష్ఠీలాంవిజానీ యాద్బహిర్మార్గావరోధినీం ॥

తా॥ నాభికి క్రిందుభాగమునందు పొడవుగను వెడల్పుగను గుండురాయివలెను సంచరించుచునయినను సంచరించకనయినను మలమూత్రమార్గము నరోధించుచునుండు గ్రంధిని వాతాష్ఠీలయని యెరుంగవలయు.

## ప్రత్యష్ఠీలా నిదానము.

శ్లో॥ ఏతామేవరుజోయుక్తాం వాతవిణ్మూత్రరోధినీం ।
ప్రత్యష్ఠీలామితివదే జ్జఠరేతిర్యగుత్థితాం ॥

తా॥ పైజెప్పంబడిన వాతాష్ఠీలయే కడుపుయందు అడ్డముగబుట్టి నొప్పితోగూడి మలమూత్రాపాన వాతములను నిరోధించిన దానిని ప్రత్యష్ఠీలయని తెలిసికొనవలయు.

## ఖల్లీవాత లక్షణము.

శ్లో॥ ఖల్లీతుపాదజంఘోరు కరమూలావమోటనీ ॥

తా॥ పాదములు పిక్కలు తొడలు మణికట్టు వీటియందుండు శిరలను నిరోధించునది ఖల్లీవాతమని యెరుంగవలయు.

## అశీతివాతనిదానము.

## ధూమవాత లక్షణము.

శ్లో॥ విషూచికావాంతివిదాహకాశ్చ జ్వరోతితృష్ణాప్యతిసారకశ్చ ।
పిత్తంచమూర్ఛాభ్రిమణంవికారో ధూమంచవాతంతువదంతి తజ్జ్ఞాః ॥

తా॥ విషూచి వాంతి శరీరమునందు విదాహము మిగులజ్వరము దప్పి అతిసారము పిత్తము ప్రబలమగుట మూర్ఛజెందుట భ్రమగలుగుట వికారముగనుండుట యిట్టి లక్షణములచే ధూమవాతమని యెరుంగవలయు.

## విధూమవాత లక్షణము.

శ్లో॥ శరీరేతువిదాహశ్చ జ్వరస్యోత్కటసంభవః ।
శిరశ్శూలంరక్తనేత్రం విధూమంవాతకంవిదుః ॥

తా॥ శరీరమునందు విదాహము మిక్కటమగుజ్వరము శిరోవ్యథ నేత్రములు రక్తవర్ణముగనుండుట యిట్టిలక్షణములచే విధూమవాతమని యెరుంగవలయు.

## ఏకాంగవాత లక్షణము.

శ్లో॥ వాతాధికంజ్వరవిదాహవికారకం వందేహాతి దుఃఖగతిపీడిత
వాంతిదోషం । శుష్కాంగకంచశిరశోభ్రమణంక్షుతంచనిష్ఠీ
వనంమలనిరోధనకుక్షిదాహం ॥

తా॥ వాతము ప్రబలమగుట జ్వరముజనించుట శరీరమునందు విదాహముగనుండుట వికారముగనుండుట వణుకుగలుగుట నొప్పిగలుగట నడుచుటకు శక్తిలేక యుండుట వాంతియగుట అవయవములు శుష్కించుట తలతిరుగుట తుమ్ములువచ్చుట కారివుమియుట మలము వెడలకయుండుట కడుపుయందు మంటగలుగుట యిట్టిలక్షణములచే యేకాంగవాతమని యెరుంగవలయు.

## కఫవాత లక్షణము.

శ్లో॥ వేహశోషోజ్వరఃకార్శ్యం కాసశ్చహ్యల్పభాషితా ।
దేహస్థూలంచవహతి కఫవాతస్యలక్షణం ॥

తా॥ శరీరమునందువాపు జ్వరము శరీరము చిక్కిపోవుట దగ్గుగలుగుట హీనస్వరముగ మాటలాడుట శరీరము స్థూలించుట యిట్టిలక్షణములుగలది కఫవాతమని యెరుంగవలయు.

## జిహ్వాంగవాత లక్షణము.

శ్లో॥ జిహ్వాంగబంధనందోషో జ్వరఃతృష్ణాపరిభ్రమః ।
మూకబాధిర్యతాపంచ జిహ్వాంగవాతలక్షణం ॥

తా॥ నాలుక లోపలికీడ్చుకొనుట దోషజ్వరము దప్పి భ్రమ మూకత్వము చెవుడు తాపము యిట్టిలక్షణములుగలది జిహ్వాంగవాతమని యెరుంగవలయు.



## స్కంధవాత లక్షణము.

శ్లో॥ సంతాపందృష్టిహీనాంగం శిరోభ్రమణకంపనం ।
సజ్వరంశూలికంతశ్చ స్కంధవాతస్యలక్షణం ॥

తా॥ శరీరమునందు వేడి నేత్రములు తెలియకయుండుట తలత్రిప్పుట వణుకు బుట్టుట జ్వరము మెడనొప్పి యిట్టిలక్షణములుగలది స్కంధవాతమని యెరుంగవలయు.

## కంధరవాత లక్షణము.

శ్లో॥ దాహశుష్కాంగశోఫంచ తంద్రానిద్రామతిభ్రమః ।
జ్వరః స్తృష్ణావికారశ్చ వాతకందరలక్షణం ॥

తా॥ తాపము శరీరముకృశించుట వాపు తంద్ర నిద్రగలుగుట మతిభ్రమ (తబ్బిబ్బులాడుట) జ్వరము దప్పి యిట్టిలక్షణములుగలది కంధరవాతమని యెరుంగవలయు.

## పాదవాత లక్షణము.

శ్లో॥ మోహానంఘాతతంద్రంచ జ్వరశ్శూలంచకంపనం ।
అక్షిశూలంకర్ణశూలం శిరశ్శూలంచగుహ్యకం ।
కటిశూలంపాదశూలం పాదవాతస్యలక్షణం ॥

తా॥ మోహము శరీరమునందుపోట్లు తంద్ర జ్వరము కడుపుయందు శూల శరీరమువణుకుట నేత్రములు చెవులు శిరము గుహ్యము కటిప్రదేశము పాదములు వీటియందు శూల యిట్టిలక్షణములుగలది పాదవాతమని యెరుంగవలయు.

## మధునాత లక్షణము.

శ్లో॥ జ్వరఃపాండుశ్చహిక్కాచ నాసికాకుసుమంతథా ।
దేహకండూశ్శిరఃకండూః కఫస్యాన్మధువాతకే ॥

తా॥ శరీరమునందు జ్వరము పాండువర్ణము యెక్కిళ్లు ముక్కులయందు నెత్తురుగారుట శరీరము శిరస్సు వీటియందు దురద దగ్గు యిట్టిలక్షణములుగలిగియుండిన మధువాతమని యెరుంగవలయు.

## వస్తివాత లక్షణము.

శ్లో॥ సజ్వరంచాగ్నిమాంద్యంచ నిద్రాభంగవిదాహకృత్ ।
మహావరోధనందుఃఖం శిరోభంగఃపరిభ్రమః ।
అతిమూర్ఛాతిశీతంచ వస్తివాతస్యలక్షణం ॥

తా॥ జ్వరము అగ్నిమాంద్యము నిదురలేకయుండుట విదాహము శరీరము మిగులజర్ఘగించుట శరీరమునందు మిగుల నొప్పులుగలుగుట తలత్రేలుట తలదిరుగుట మిగులమూర్ఛగలుగుట శరీరము మిగులచల్లగనుండుట యిట్టిలక్షణములుగలది వస్తివాతమని యెఱుంగవలయు.

## క్షుతవాత లక్షణము.

శ్లో॥ క్షుతఘాతశ్చదౌర్బల్య మన్నద్వేషోవికారితా ।
అగ్నిమాంద్యంజ్వరః స్తృష్ణా క్షుతవాతస్యలక్షణం ॥

తా॥ తుమ్ములు దౌర్బల్యము అన్నద్వేషము శరీరమునందు వికారము అగ్నిమాంద్యము జ్వరము దప్పి యిట్టిలక్షణములుగలది క్షుతవాతమని యెఱుంగవలయు.

## శృంఖలవాత లక్షణము.

శ్లో॥ దేహపాండుశ్చశుష్కశ్చ నిద్రానాశశ్శిరోవ్యథా ।
వాంతిర్హిక్కాచవిస్ఫోట శృంఖలవాతస్యలక్షణం ॥

తా॥ శరీరము పాండువర్ణముగనుండుట కృశించుట నిదురబట్టకయుండుట తలనొచ్చుట వాంతి యెక్కిళ్ళుగలుగుట బొబ్బలుగలుగుట యిట్టిలక్షణములుగలది శృంఖలవాతమని యెఱుంగవలయు.

## విస్ఫోటవాత లక్షణము.

శ్లో॥ దేహస్యభ్రమణంచైవ హిక్కాతీవశిరోభ్రమః ।
నేత్రశూలంమహారోగో విస్ఫోటవాతలక్షణం ॥

తా॥ శరీరముత్రిప్పుట యెక్కిళ్ళు తలదిరుగుట కన్నులయందు నొప్పి శరీరమునందు పీడ యిట్టిలక్షణములుగలిగి బొబ్బలు గలుగుటయే విస్ఫోటవాతమని యెఱుంగవలయు.

## స్నాయువాత లక్షణము.

శ్లో॥ దేహస్యస్ఫుటితంపుంసా మంగవైకల్యపీడనం ।
దేహశోఫోనేత్రశూలం స్నాయువాతస్యలక్షణం ॥

తా॥ శరీరము పగులుపారుట అంగవైకల్యము పీడ శోఫ కన్నులయందునొప్పి యిట్టిలక్షణములుగలది స్నాయువాతమని యెఱుంగవలయు.



## గృధ్రివాత లక్షణము.

శ్లో॥ స్ఖలనంవాతశోఫాచ కరపాదవిదాహకృత్ ।
స్వేదోమూర్ఛాభ్రమస్తృష్ణా గృధ్రివాతస్యలక్షణమ్ ॥

తా॥ పాదములు తడబడుట శరీరమునందు వాతప్రకోపమగుట శరీరమునందు వాపుగలుగుట చేతులు కాళ్ళుమండుట చమటబట్టుట మూర్ఛగలుగుట భ్రమమాటలాడుట దప్పిగలుగుట యిట్టిలక్షణములుగలది గృధ్రివాతలక్షణమని యెఱుంగవలయు.

## పాంశువాత లక్షణము.

శ్లో॥ స్ఖలనంపాయుమేఢ్రేచ కరపాదవిదాహకృత్ ।
స్వేదోమూర్ఛాభ్రమస్తృష్ణ పాంశువాతస్యలక్షణమ్ ॥

తా॥ గుదము మేఢ్రము వీట్లయందు వీర్యముస్రవించుట చేతులుకాళ్ళు వీటియందు మంటలుబుట్టుట చమటబట్టుట మూర్ఛగలుగుట భ్రమమాటలాడుట దప్పిగలుగుట యిట్టిలక్షణములుగలది పాంశువాతమని యెఱుంగవలయు.

## స్ఖలనవాత లక్షణము.

శ్లో॥ వనితాసంగమేకాలే రేతఃపతనకారణాత్ ।
భవేచ్ఛీతంస్వేదమూర్ఛా పాదశూలంచకంపనం ।
అక్షోసత్వవిహీనత్వం తీవ్రశ్వాసోద్భవస్తథా ।
దేహతాపశ్చవిజ్ఞేయ స్ఖలనవాతస్త్వయంబుధైః ॥

తా॥ స్త్రీసంభోగాంత్యమునందును రేతఃపతనానంతరమునందును శరీరము చల్లగనుండుట చమట మూర్ఛ పాదములయందు నొప్పి శరీరము వణుకుట కన్నులుసోలుట తీవ్రమగుశ్వాస శరీరతాపము యిట్టిలక్షణములుగలది స్ఖలనవాతమని యెఱుంగవలయును.

## శుక్లవాత లక్షణము. గారు

శ్లో॥ ఇంద్రియంపుంస్త్వవర్జ్యంచ విదాహంచవికారితా ।
అంతర్వాయుఃప్రవర్త్తేత శుక్లవాతస్యలక్షణమ్ ॥

తా॥ రేతస్సు శరీరమునందే యిముకుట శిరమునందుమంట వికారము అంతర్వాయువు ప్రకోపించుట యిట్టిలక్షణములుగలది శుక్లవాతమని యెఱుంగవలయు.

## సూతికావాత లక్షణము.

శ్లో॥ అంగమర్దోజ్వరఃకంపో పిపాసాగురుగాత్రతా ।
శోకశ్శోఫోతిశీతంచ సూతికావాతలక్షణమ్ ॥

తా॥ శరీరమంతయు నొచ్చుట జ్వరమువచ్చుట శరీరమువణుకుట దప్పిగలుగుట శరీరము బరువుగనుండుట కన్నులయందు నీరుకారుట శరీరమునందువాపుగలుగుట శరీరము చల్లగనుండుట యిట్టి లక్షణములుగలది సూతికావాతమని యెరుంగవలయు.

## త్వగ్వాత లక్షణము.

శ్లో॥ దేహస్ఫోటనసర్వాంగ పాదమూలవిదారణం ।
కరపాదవిదాహశ్చ త్వగ్వాతస్యచలక్షణమ్ ॥

తా॥ సర్వాంగములు పాదమూలములు పగులుబారుట చేతులుకాళ్ళుమండుట యిట్టి లక్షణములుగలది త్వగ్వాతమని యెరుంగవలయు. ఈ వాతమునకు రసకర్పూరముగాని బోడతరపుఆకురసముతో వాతారిరసమునుగాని 40 దినములు సేవించిన నివర్తించును.

## భోగవాత లక్షణము.

శ్లో॥ విధూమంచవిదాహశ్చ హ్యమ్లఃకంపశ్చదేహినాం ।
విస్పష్టంవాయుకోపశ్చ హ్యంగవైకల్యకారితా ।
నేత్రశూలంశిరశ్శూలం భోగవాతస్యలక్షణమ్ ॥

తా॥ తేనుపులువచ్చుట శరీరమునందుమంట శరీరమునందలి పులుసు కంపువేయుట శరీరమువణుకుట వాయువు ప్రకోపించుట అంగములన్నియు నొచ్చుట నేత్రములు శిరము వీటియందుశూల యిట్టిలక్షణములుగలది భోగవాతమని యెరుంగవలయు.

## కిక్కసవాత లక్షణము.

శ్లో॥ కటిప్రదేశశూలంచ మహాశూలావరోధనం ।
పాదేపీడాశిరోఘూర్ణే కిక్కసవాతలక్షణమ్ ॥

తా॥ నడుముచుట్టుశూల శరీరమంతయు పట్లుపట్టుట పాదములునొచ్చుట తలయందు శూలబుట్టుట ముక్కునొచ్చుట యిట్టి లక్షణములుగలది కిక్కసవాతమని తెలిసికొనవలయు.



## కటివాత లక్షణము.

శ్లో॥ కటిభంగోవికారశ్చ మహాశూలంచక్రోధకృత్ ।
అపస్మారీచదుర్భాషీ కటివాతస్యలక్షణమ్ ॥

తా॥ మొలచుట్టు పగలకొట్టినటుల నొచ్చుట వికారము మిగుల కోపము అపస్మారము పుట్టుట దుర్భాషలుగ మాటలాడుట యిట్టి లక్షణములుగలది కటివాతమని తెలిసికొనవలయు.

## మలబద్ధ వాతలక్షణము.

శ్లో॥ వక్షస్యూరావగ్నితాపో మూత్రబంధయితిస్మృతః ।
ఆనాహశ్చశిరఃకంపో మలబద్ధస్యలక్షణమ్ ॥

తా॥ రొమ్ము తొడలు యివిమండుట మూత్రము వెడలకయుండుట కడుపుబ్బరముగనుండుట తలవణుకుట యిట్టి లక్షణములుగలది మలబద్ధవాతమని యెరుంగవలయు.

## మూత్రబద్ధవాత లక్షణము.

శ్లో॥ అనీహతామూత్రవిదాహికాచ కంఠావరోధోగుదకీలకంచ ।
ఆధ్మానముక్తం హృదయావరోధో మూత్రంవిబద్ధం త్వితి
వాతవిద్భిః ॥

తా॥ శరీరము వెలవెలబారుట మూత్రద్వారమునందు మండుట మెడ పట్టుకొనుట మూలవ్యాధిగల్గుట కడుపుబ్బుట రొమ్ముయందునొప్పిగలుగుట యిట్టి లక్షణములచే మూత్రబద్ధవాతమని తెలిసికొనవలయు.

## ఊరుస్తంభవాత లక్షణము.

శ్లో॥ ఊరుస్తంభశ్చమేఢ్రేచ గుదేపాదేచశూలకం ।
రక్తవాంతిర్నఖేశూల మూరువాతస్యలక్షణమ్ ॥

తా॥ తొడలు స్తంభమువలె కదలకయుండుట శిశ్నము గుదము పాదములు శూలించుట నోట రక్తముగ్రక్కుట గోళ్ళునొచ్చుట యిట్టి లక్షణములుగలది వూరుస్తంభవాతమని యెరుంగవలయు. ఇది అసాధ్యము.

## ఊరువాత లక్షణము.

శ్లో॥ దేహంచపాండురంమూత్రం దేహనేత్రేచకంపనం ।
శరీరేచవికారోయ మూరువాతఃప్రకీర్త్యతే ॥

తా॥ శరీరము తెలుపువర్ణముగనుండుట మూత్రము పాండువర్ణముగలిగి నురుగుతో వెడలుట శరీరమువణుకుట కన్నులుదిరుగుట శరీరము వికారముగనుండుట యిట్టి లక్షణములుగలది పూరువాతమని యెరుంగవలయు.

### తిమిరవాత లక్షణము.

శ్లో॥ దేహంతిమిరయుక్తంచ గజదేహోపమంభవేత్ ।
దేహంతాపశ్చాంగశోషో తిమిరవాతలక్షణమ్ ॥

తా॥ శరీరము యేనుగుచర్మమువలెనుండి త్రాకిన తెలియకపోవుట శరీరము మంటలుగనుండుట శరీరాంగములు శోషించుట యిట్టి లక్షణములుగలది తిమిరవాతమని యెరుంగవలయు. ఇందుకు పంగువాతమునకు చెప్పబడిన ప్రభావతివటుకములను నల్లకాచిఅకురసమునగాని లేక పున్మాదమునకు జెప్పంబడిన గంధకపిష్ఠముగాని 6 మాసంబులు సేవించిన తిమిరవాతము హరించు.

### కంపవాత లక్షణము.

శ్లో॥ కరపాదతలేకంపో దేహభ్రిమణదుఃఖితే ।
నిద్రాభంగోమతిక్షీణా కంపవాతస్యలక్షణమ్ ॥

తా॥ చేతులు కాళ్ళు యివి వణుకుట శరీరమువణుకుట మిగుల దుఃఖముగనుండుట నిదురబట్టకయుండుట యేమియుతోచకయుండుట యిట్టి లక్షణములుగలది కంపవాతమని యెరుంగవలయు.

### బాహుకంపవాత లక్షణము.

శ్లో॥ ఏకబాహుప్రకంపశ్చ వికారశ్చాపిదేహినాం ।
మహాదుఃఖందివరాత్రౌ బాహుకంపస్యలక్షణమ్ ॥

తా॥ ఒకచెయ్యి వణుకుట దేహమునందు వికారముగలిగియుండుట అహోరాత్రములయందు మిగుల దుఃఖముగలుగుట యిట్టి లక్షణములుగలది బాహుకంపవాతమని యెరుంగవలయు.

### శీతవాత లక్షణము.

శ్లో॥ దేహేతిశీతలంమూర్ఛా నేత్రభ్రిమణమేవచ ।
కంఠశూలంశిరశ్శూలం శీతవాతస్యలక్షణమ్ ॥

తా॥ శరీరము చల్లగనుండుట మూర్ఛగలుగుట నేత్రములు తిరుగుట కంఠము శిరస్సు వీటియందు శూల యిట్టి లక్షణములుగలది శీతవాతమని యెరుంగవలయు.



### సిరావాత లక్షణము.

శ్లో॥ సర్వాంగంచసిరాదుఃఖం శరీరంచచరాచరం ।
దేహఃపాండుశ్చపీతశ్చ శిరావాతస్యలక్షణమ్ ॥

తా॥ సర్వావయవములు శూలించుట శరీరము దౌర్బల్యముగనుండుట శరీరము పాండువర్ణముగగాని పసుపువర్ణముగగానినుండుట యిట్టి లక్షణములుగలది సిరావాతమని యెరుంగవలయు.

### నయనవాత లక్షణము.

శ్లో॥ నయనేకంపరోగశ్చ శిరోభ్రిమణమారుతం ।
ఉష్ణాశ్రుసహితంనేత్రం నయనవాతలక్షణమ్ ॥

తా॥ నేత్రములు అదురుట తలదిరుగుట శరీరము వాతప్రకోపముగనుండుట నేత్రములుమండుట నీరుకారుట యిట్టి లక్షణములుగలది నయనవాతమని యెరుంగవలయు. మరియు పరంగిచెక్కను ప్రతిదినము 2 కాలములయందు సేవించినను లేక రసకర్పూరమును సేవింపుచు పులుసు వర్జితముగ మధురపదార్థములు భుజించినను నయనవాతము నివర్తించు.

### నాసావాత లక్షణము.

శ్లో॥ పూరితంకుసుమంఘ్రాణే నిర్వేదనమహాభయం ।
శిరోభ్రిమణపిత్తంచ నాసావాయప్రకీర్తితమ్ ॥

తా॥ శరీరము దుర్బలముగనుండుట మిగుల భయముగలుగుట తలవణుకుట శరీరము పిత్తాధిక్యముగనుండుట యిట్టి లక్షణములతోగూడి నాసికయందు రక్తము పూరించి కారుటయే నాసావాతమని యెరుంగవలయు. (ఇందుకు మజ్జిపూడల నస్యముచేసిన నివర్తించు.)

### ముఖవాత లక్షణము.

శ్లో॥ నిష్ఠీవనంకృశత్వంచ ముఖనాసాత్కఫస్యచ ।
దేహకంపూశ్చశ్వాసశ్చ ముఖవాతప్రకీర్తితః ॥

తా॥ శరీరము కృశించుట శరీరమునందు దురదగలుగుట పుబ్బసము ముక్కు నోరు వీటియందు తెమడకారుట యిట్టి లక్షణములుగలది ముఖవాతమని యెరుంగవలయు.

## ఉదరవాత లక్షణము.

శ్లో॥ ఉదరంశూలబద్ధంచ బాహుకంపశ్శిరోవ్యథా ।
నిద్రానాశోతిపీడాచ ఉదరవాతలక్షణమ్ ॥

తా॥ కడుపుయందు శూలించి బద్ధగించుట భుజములువణుకుట తలనొచ్చుట నిదురబట్టకయుండుట శరీరమున పీడగలుగుట యిట్టి లక్షణములుగలది వుదరవాతమని యెరుంగవలయు.

## కుక్షివాత లక్షణము.

శ్లో॥ కుక్షిశూలంశోఫపాండు శిరోభ్రిమణకంతథా ।
నేత్రభ్రిమోనాభిశూలం కుక్షివాతస్యలక్షణమ్ ॥

తా॥ కడుపుయందు శూల శరీరమునందు వాపు శరీరమునందు పాండువర్ణము తల కన్నులు యివి తిరుగుట బొడ్డుయందు శూలగలుగుట యిట్టి లక్షణములుగలది కుక్షివాతమని యెరుంగవలయు.

## అజీర్ణవాత లక్షణము.

శ్లో॥ మలస్యబంధోవయవేచదుఃఖం జంఘాదిపాదేశిరశూలశోషం ।
మందాగ్నిరోగోహ్యరుచిక్లమంచ హ్యజీర్తివాతంప్రవదన్తి
తద్జ్ఞాః ॥

తా॥ మలము బద్ధగించుట అవయవములు నొచ్చుట పిక్కలుమొదలు పాదముల వరకు శూలించుట తలనొచ్చుట శరీరము శుష్కించుట అగ్నిమాంద్యము అరుచి బడలిక భుజించిన అన్నము జీర్ణించకయుండుట యిట్టి లక్షణములుగలది అజీర్ణవాతమని యెరుంగవలయు.

## అమ్లవాత లక్షణము.

శ్లో॥ అరుచిశ్చామ్లవాతశ్చ మందాగ్నిర్నాభిశూలనం ।
గురూకరత్వపీడాచ హ్యమ్లవాతస్యలక్షణమ్ ॥

తా॥ అరుచిబుట్టుట పులితేపులువచ్చుట అన్నము అరగకయుండుట నాభియందు శూలించుట శరీరము బరువుగనుండుట నొచ్చుట యిట్టి లక్షణములుగలది ఆమ్లవాతమని యెరుంగవలయు.



## అనులోమవాత లక్షణము.

శ్లో॥ శిరఃకండూశ్చదేహశ్చ పాండురశ్చర్దనంభ్రిమః ।
స్వేదమూర్ఛాభయంచైవ ధాతుశోషోవికారకృత్ ।
హాస్యంనిద్రాతిశ్వాసశ్చ హ్యనులోమస్యలక్షణమ్ ॥

తా॥ శిరస్సుయందు దురదగలుగుట శరీరము పాండువర్ణముగనుండుట వాంతి భ్రిమ చమట మూర్ఛ భయము యివి గలుగుట ధాతువులు శోషించుట శరీరము వికారముగనుండుట హాస్యము మిగులనిద్ర మిగులశ్వాస యిట్టి లక్షణములుగలది అనులోమవాతమని యెరుంగవలయు.

## విలోమవాత లక్షణము.

శ్లో॥ అతితంద్రాప్యతిశ్వాసః పాండుతానేత్రశూలకృత్ ।
స్వేదోహిక్కాతివాంతిశ్చ విలోమవాతలక్షణమ్ ॥

తా॥ శరీరమునందు మిగుల తంద్ర మిగుల శ్వాస యివి గలుగుట శరీరము పాండువర్ణముగనుండుట నేత్రములు శూలించుట చమట యెక్కిళ్ళు వాంతి యిట్టి లక్షణములుగలది విలోమవాతమని యెరుంగవలయు.

## ధనుర్వాత లక్షణము.

శ్లో॥ ధనుర్వత్కంపనంమూర్ఛా హ్యగ్నిమాంద్యప్రలాపనం ।
మృత్యుతుల్యానిచిహ్నాని ధనుర్వాతస్యలక్షణమ్ ॥

తా॥ శరీరము విల్లువలెవంగుట వణుకు మూర్ఛ అగ్నిమాంద్యము వదురుట మృతిజెందినవానివలె నగుపడుట యిట్టి లక్షణములుగలది ధనుర్వాతమని యెరుంగవలయు. (ఇది యసాధ్యము).

## పక్షఘాతవాయు లక్షణము.

శ్లో॥ శిరసఃపాదపర్యంత మర్ధాంగేపార్శ్వశూలకృత్ ।
మహాశూలందివారాత్రౌ పక్షఘాతస్యలక్షమ్ ॥

తా॥ శిరము మొదలు పాదపర్యంతము యొకపార్శ్వము మాత్రము శూలించుట రేయింబగలు శరీరము మిగుల నొచ్చుట యిట్టి లక్షణములుగలది పక్షాఘాతవాతమని యెరుంగవలయు. (ఇది యాప్యము).

## అర్ధాంగవాత లక్షణము.

శ్లో॥ అర్ధాంగంబాహుకంపశ్చ నిద్రానాశనమేవచ ।
హృదయాగ్నిర్మలంబద్ధ మర్ధాంగవాతలక్షణమ్ ॥

తా॥ అర్ధశరీరము యీడ్చుకొనుట నిదురబట్టకయుండుట కడుపులోమండుట మలము బంధించుట యిట్టి లక్షణములుగలది అర్ధాంగవాతమని యెరుంగవలయు. (ఇది యాప్యము)

## పార్శ్వవాత లక్షణము.

శ్లో॥ దేహస్యశీతలంపార్శ్వే వ్యున్మాదశ్చశిరోభ్రమః ।
కర్ణనేత్రేచవిస్ఫోటః పార్శ్వవాతస్యలక్షణమ్ ॥

తా॥ శరీరమునందు అర్ధపార్శ్వము చల్లగనుండుట వున్మాదముగలుగుట తల తిరుగుట చెవులు నేత్రములు యివి నొచ్చుట యిట్టి లక్షణములుగలది పార్శ్వవాతమని యెరుంగవలయు. (ఇది యాప్యము).

## ఆతపవాత లక్షణము.

శ్లో॥ పాండుశ్చదృష్టి ర్భ్రమణంవికారః ప్రాణస్యహాని ర్భయతాప
సంభవః । దుఃఖాతిపీడాకుటిలంవ్యథాచ శరీరఇత్యాతపవాత
లక్షణమ్ ॥

తా॥ నేత్రములు పాండువర్ణముగనుండుట శరీరము తిరుగుట శరీరము వికారముగనుండుట ప్రాణహానిగలుగునటులనుండుట తాపము దుఃఖము మిగుల సంకటములు నానావిధ వుపద్రవములు యిట్టి లక్షణములుగలది ఆతపవాతమని యెరుంగవలయు.

## అగ్నివాత లక్షణము.

శ్లో॥ అగ్నౌదేహవికారయంతిమనుజా మూర్ఛావిదాహశ్శిరో ।
భంగస్స్యాచ్చతథాశరీరమలినా శ్శుష్కాంగతాకోపితా ।
ఆయుర్వర్ధనదోబలక్షయకరః కాంతింవినామానుషా ।
హ్యగ్నింవాతమిమంవదంతిమునయో ధాత్రీచరంమారుతమ్ ॥

తా॥ శరీరము అగ్నిచే దహింపబడినటులనుండుట శరీరమునందు, వికారము మూర్ఛ విదాహము తలనొప్పి శరీరమాలిన్యము కృశత్వము కోపము చంపకబాధించుట



దౌర్బల్యము శరీరమునందు కాంతివిహీనత యిట్టిలక్షణములుగలది అగ్నివాతమని యెరుంగవలయు. (ఇది యాప్యము.)

## ఆఢ్యవాత లక్షణము.

శ్లో॥ వక్షామణిజఠరేదాహ శ్శిరోనేత్రేభ్రమ స్తథా ।
పాదశూలంకర్ణశూల మాఢ్యవాతస్యలక్షణం ॥

తా॥ శిరస్సు నేత్రములు యివిత్రిప్పుట పాదములు కర్ణములు వీటియందు శూల శరీరమునందు కణుతులుకట్టుట యిట్టిలక్షణములుగలది ఆఢ్యవాతమని యెరుంగవలయు.

## శుష్కవాత లక్షణము.

శ్లో॥ దేహశ్చపాండుశ్శ్రమమారుతౌచ మూర్ఛాతి కంపభ్రమ
తాపయుక్తః । సేదశ్చతృష్ణాబధిరత్వయోగశుష్కంచవాతం
ప్రవదన్తితజ్ఞాః ॥

తా॥ శరీరము పాండువర్ణముగనుండుట శ్రమ వాతోపద్రవములు మూర్ఛ వణుకు భ్రమ తాపము చమట దప్పి చెవుడు శరీరము శుష్కించుట యిట్టిలక్షణములు గలది శుష్కవాతమని యెరుంగవలయు. (ఇందుకు ఆఢ్యవాతచికిత్సనయినను శేష వాతగజాంకుశమునయినను సేవించవలయు.)

## సుప్తవాత లక్షణము.

శ్లో॥ భయంబీభత్సతాక్రోధం శోషఃకర్ణాంతరుగ్భవేత్ ।
మూర్ఛాకంపభ్రమస్వేదా స్సుప్తవాతంవినిర్దిశేత్ ॥

తా॥ భయపడుట చిత్తవికారము కోపము శరీరముశుష్కించుట చెవికొనల యందునొప్పి మూర్ఛ వణుకు భ్రమ చెమట స్పర్శజ్ఞానము లేకయుండుట యిట్టిలక్షణములుగలది సుప్తవాతమని యెరుంగవలయు.

## సంధివాత లక్షణము.

శ్లో॥ శరీరగంధలిప్తంచ శూలంవాయుప్రకోపతః ।
దేహేచవికృతిశ్చైవ రోమహర్షోవిలాపనం ।
అంగసంధిషుపీడాచ సంధివాతస్యలక్షణం ॥

తా॥ శరీరమునందు గంధముచే పూయబడినటులనుండుట వాతప్రకోపముచే శూల శరీరమునందు గాడెలుగట్టుట గగుర్పాటుగలుగుట ప్రలాపించుట అంగసంధుల యందు నొప్పులుగలుగుట యిట్టిలక్షణములుగలది సంధివాతమని యెరుంగవలయు.

## సాధ్యవాత లక్షణము.

శ్లో॥ రోమహర్షణకంచైవ శిరోభ్రమణశూలకం ।
కర్ణభాధిర్యమజ్ఞానం సాధ్యవాతంవినిర్దిశేత్ ॥

తా॥ గగుర్పొడుచుట తలదిరుగుట శరీరముశూలించుట చెవుడుగలుగుట అజ్ఞానముగలుగుట యిట్టిలక్షణములుగలది సాధ్యవాతమని యెరుంగవలయు. దీనికి సంధివాతచికిత్సనే జేయవలయు.

## శిరోవాత లక్షణము.

శ్లో॥ శిరోవాతేచహృచ్ఛూలం రోమహర్షోవిశేషణం ।
దాహస్సర్వాంగనేత్రేచ శిరోవాతస్యలక్షణం ॥

తా॥ తలనొచ్చుట రొమ్మునొచ్చుట రోమములు గగుర్పొడుచుట శరీరము యెండుట సర్వాంగములు నేత్రములు యివి మండుట యిట్టిలక్షణములుగలది శిరోవాతమని యెరుంగవలయు. (దీనికి రసకర్పూరమునుగాని లేక కాలాగ్నిరుద్రరసమునుగాని సేవించవలయు.)

## స్వరహీనవాత లక్షణము.

శ్లో॥ ఆతపోదేహశుష్కత్వం స్వరహానిశ్చకంపనం ।
పరిభ్రమఃకర్ణశూలం స్వరహీనంనిరీక్షయేత్ ॥

తా॥ శరీరముపుడుకుట శుష్కించుట స్వరహీనమగుట వణుకుట తబ్బిబ్బులాడుట చెవులయందు శూలబుట్టుట యిట్టి లక్షణములుగలది స్వరహీనవాతమని యెరుంగవలయు.

## రక్తవాత లక్షణము.

శ్లో॥ రక్తవాంతిశ్చహిక్కాచ మూర్ఛాదాహశ్చకంపనం ।
దేహకాంతిహరస్స్వేదో రక్తవాతస్యలక్షణం ॥

తా॥ రక్తవాంతి యెక్కిళ్ళు మూర్ఛ దాహము శరీరమునందువణుకు కాంతివిహీనము చమట యిట్టిలక్షణములుగలది రక్తవాతమని యెరుంగవలయు.



## క్షీణవాత లక్షణము.

శ్లో॥ క్షీణేచవాతేశిరసోవ్యధాచ నాశానఖేదుఃఖితమంగశూలం ।
దివాచరాత్రౌచవినష్టనిద్రః కపాలనేత్రేచవివృద్ధశూలం ॥

తా॥ శరీరముకృశించుట తలనొప్పి ముక్కు గోళ్లు యివిశూలించుట అంగములు నొచ్చుట యెల్లప్పుడు నిదురబట్టకయుండుట కపాలము కన్నులు మిగులనొచ్చుట యిట్టి లక్షణములుగలది క్షీణవాతమని యెరుంగవలయు.

## ఖంజావాత లక్షణము.

శ్లో॥ జాగరశ్చదివానిద్రాహ్య జీర్తిశ్చాగ్నిమాంద్యకం ।
అంగవైకల్యనిశ్చేష్టం ఖండావాతస్యలక్షణం ॥

తా॥ రాత్రులయందు నిదురబట్టకయుండుట పగటియందునిద్రించుట అన్నము జీర్ణముగాకయుండుట అగ్నిమాంద్యము లేక కడుపుయందు మంట అంగములు నొచ్చుట శరీరమునందు ప్రజ్ఞలేకయుండుట యిట్టిలక్షణములుగలది ఖంజావాతమని యెరుంగవలయు.

## కళావాత లక్షణము.

శ్లో॥ శరీరంపాండురంచాస్యే వైవర్ణ్యంరక్తనేత్రతా ।
కృష్ణజిహ్వాచశూలంచ కళావాతస్యలక్షణం ॥

తా॥ శరీరము పాండువర్ణముగనుండుట ముఖము వివర్ణమైయుండుట నేత్రములు రక్తవర్ణముగనుండుట నాలుక కృష్ణవర్ణముగనుండుట శరీరమునందు శూల యిట్టిలక్షణములుగలది కళావాతమని యెరుంగవలయు.

## నయవాంగవాత లక్షణము.

శ్లో॥ అవయవాంగేవాతశూలం దేహేచాగ్నివిదాహకం ।
మలమూత్రవినాశశ్చ నిద్రానాశశ్శిరోవ్యధా ॥

తా॥ శరీరమంతయునొచ్చుట మండుట మలమూత్రములు వెడలకయుండుట నిదురబట్టకయుండుట తలనొచ్చుట యిట్టి లక్షణములుగలది అవయవాంగవాతమని యెరుంగవలయు.

## స్త్ర్యైనవాత లక్షణము.

శ్లో॥ మహావాతంభవేద్దేహే దివారాత్రౌచశూలనం ।
సదానిరశనంస్వేద స్త్ర్యైనవాతస్యలక్షణం ॥

తా॥ వాతము మిగులప్రకోపించుట రాత్రింబగలు మిగుల అంగములు శూలించుట యెల్లపుడు ఆకలిలేకయుండుట చెమటబట్టుట యిట్టిలక్షణములుగలది స్త్యానవాతమని యెరుంగవలయు.

## గుల్భవాత లక్షణము.

శ్లో॥ శరీరంపాండువర్ణంచ కటిదేశేచతాపనం।
శిరశ్శూలంనేత్రశూలం గుల్భశూలంవిదాహికా।
తన్నిద్రానాశయేద్రాత్రౌ గుల్భవాతస్యలక్షణం॥

తా॥ శరీరమునందు పాండువర్ణము మొలచుట్టుమంట శిరస్సు నేత్రములు వీటియందుశూల శరీరమునందువిదాహము రాత్రులయందు నిద్రాభంగము యిట్టిలక్షణములుగలది గుల్భవాతమని యెరుంగవలయు.

## అంగుళీవాత లక్షణము.

శ్లో॥ దేహేతాపశ్చాంగుళీనాం దాహశ్చకరపాదయోః।
అంగుళ్యఃకుబ్జరూపేణ హ్యంగుళీవాతలక్షణం॥

తా॥ శరీరమునందుమంట చేతివ్రేళ్ళు కాలివ్రేళ్ళు వీటియందుమంట వ్రేళ్ళు ముడుచుకొనుట యిట్టిలక్షణములుగలది అంగుళీవాతమని యెరుంగవలయు.

## జానువాత లక్షణము.

శ్లో॥ జానుశుష్కత్వకంపౌచ వాంతిర్మూర్ఛాపరిభ్రమః।
హృద్దాహోజానుశూలంచ జానువాతంవినిర్దిశేత్॥

తా॥ మోకాళ్లు శుష్కించుట నొచ్చుట శరీరమువణుకుట వాంతులు మూర్ఛయివిగలుగుట తబ్బిబ్బుమాటలాడుట రొమ్మునయందుమంటుట యిట్టిలక్షణములుగలది జానువాతమని యెరుంగవలయు.

## జంఘావాత లక్షణము.

శ్లో॥ భీతంభీతంచాతిశూలం రోమహర్షోనిరీక్షణం।
భ్రూమధ్యేశూలనంమూర్ఛా జంఘావాతస్యలక్షణం॥

తా॥ మిక్కిలిభీతినొందుట శరీరమునందు శూలించుట శరీరముగగుర్పొడుచుట రెప్పవేయకచూచుట కనుబొమలనడుమశూలించుట మూర్ఛగలుగుట యిట్టిలక్షణములు గలది జంఘావాతమని యెరుంగవలయు.



## అస్థివాత లక్షణము.

శ్లో॥ దేహస్యకంపనంమూర్ఛా స్వేదదాహోగ్నిమాంద్యకం।
శ్రోత్రేతిబధిరత్వంచ హ్యస్థివాతస్యలక్షణం॥

తా॥ శరీరమువణుకుట మూర్ఛజెందుట చమటపట్టుట తాపముగలుగుట అగ్నిమాంద్యము చెవుడుకలుగుట అస్థులయందు మిక్కుటముగనొచ్చుట యిట్టిలక్షణములు గలది అస్థివాతమని యెరుంగవలయు. (ఇది హరించుటకు గంధకకల్పమునుగాని వాతగజాంకుశ రసమునుగాని సేవింపవలయు.)

## కాకవాత లక్షణము.

శ్లో॥ హస్తేపాదేచకంపశ్చ శిరోభ్రమణకంతథా।
నేత్రభ్రమణకంచైవ కాకవాతస్యలక్షణం॥

తా॥ చేతులుకాళ్ళువణుకుట తలదిరుగుట నేత్రములుతిరుగుట యిట్టిలక్షణములు గలద కాకవాతమని యెరుంగివలయు. ఇది హరించుటకు గంధకకల్పమునుగాని లేక సిందూరమును టెంకాయనీళ్ళయందుకలిపిగాని లేక కానుగవిత్తులచూర్ణము పిప్పలిచూర్ణము వీటిని 6 మాసలు సేవించిన నివర్తియగు.

## భ్రమణవాత లక్షణము.

శ్లో॥ భ్రమణేమారుతేశీఘ్రం మూర్ఛాతృష్ణావికారకృత్।
అంగశోఫోదరంగుల్మం దేహశోషశ్చలక్షణం॥

తా॥ శరీరముత్రిప్పుట మూర్ఛజెందుట దప్పికలుగుట శరీరము వికారముగనుండుట అంగములయందు వాపుగలుగుట వుదరరోగము గుల్మరోగములుగలుగుట శరీరముశుష్కించుట యిట్టిలక్షణముగలది భ్రమణవాతమని యెరుంగవలయు.

## పంగువాత లక్షణము.

శ్లో॥ గృహీతోరుద్వయఃపంగౌ గతిభంగశ్చవాతకే॥

తా॥ 2 తొడలు యిరుకుబడి నడుచుటకు శక్తిలేకయుండుటయే పంగు వాతమని తెలియవలయు. దీనినే చచ్చువాతమనియును వచించెదరు. (దీనికి గంధకకల్పమును 6 మాసములు సేవింపవలయు.)

## దండవాత లక్షణము.

శ్లో॥ దండవత్ స్తంభతేయస్మి మందాగ్నిశ్చాతిశీతతా।

అపస్మారశ్చతంద్రాచ కఫఃపాండుశ్చస్వాపితా ।
ఉదరంగంధలేపేన శూలవాయుశ్చదండకః ॥

తా॥ శరీరము దండమువలె స్తంభించుట అగ్నిమాంద్యము మిగుల శైత్యము అపస్మారము తంద్ర యివిగలుగుట దగ్గుపుట్టుట శరీరము పాండువర్ణముగనుండుట నిదురవచ్చుట వుదరమునందు గంధము లేపనముచేసికొనినటుల వాసనబుట్టుట శూల యిట్టిలక్షణములుగలది దండవాతమని యెరుంగవలయు.

## మందవాత లక్షణము.

శ్లో॥ పాండురశ్చభ్రమోమూర్ఛా స్వేదఃకంఠేపరిభ్రమః।
వాంతిదోషోవికారశ్చ మదంవాతస్యలక్షణం ॥

తా॥ శరీరము పాండువర్ణముగనుండుట తబ్బిబ్బుమాటలాడుట మూర్ఛగలుగుట మెడయందు చమటగలుగుట శరీరము త్రిప్పుచుండుట వాంతిగలుగుట వోకిరింతలు యిట్టిలక్షణములుగలది మందవాతమని యెరుంగవలయు.

## కోష్ఠవాత లక్షణము.

శ్లో॥ దేహక్షయోహర్నిద్రాచ స్వేదోహీనమలస్తథా ।
అగ్నిమాంద్యంవికారశ్చ కోష్ఠవాతస్యలక్షణం ॥

తా॥ శరీరము కృశించుట శరీరము పసుపువర్ణము గలిగియుండుట చమటగలుగుట స్వల్పముగ మలము వెడలుట అగ్నిమాంద్యము కుక్షియందు వికారము యిట్టిలక్షణములుగలది కోష్ఠవాతమని యెరుంగవలయు.

శ్లో॥ సతతంచాగ్నిమాంద్యంచ శోథాతీసారసంభవః ।
దేహంచపాండురంమూత్రం కోష్ఠవాతస్యలక్షణం ॥

తా॥ నిరంతరము అగ్నిమాంద్యము శరీరమునందు వాపు అతిసారము శరీరమునందు పాండువర్ణము మూత్రము పాండువర్ణముగనుండుట యిట్టిలక్షణములుగలది కోష్ఠవాతమని యెరుంగవలయు.

## గుల్మవాత లక్షణము.

శ్లో॥ అజీర్తిర్భోజనేభంగో కుక్షిశూలంశిరోవ్యథా ।
ధాతుశోషావికారశ్చ గుల్మవాతస్యలక్షణం ॥



తా॥ అన్నము అరగకయుండుట భోజనమునందిష్టములేకయుండుట కడుపుయందు శూలగలుగుట తలనొప్పిగలుగుట ధాతువులు శోషించుట శరీరము వికారముగనుండుట యిట్టిలక్షణములుగలది గుల్మవాతమని యెరుంగవలయు.

## మజ్జావాత లక్షణము.

శ్లో॥ సర్వాంగశోథఃకంపశ్చ హిక్కావైఛర్దనంతథా ।
తీవ్రభ్రమణశూలంచ మజ్జావాతస్యలక్షణం ॥

తా॥ సర్వాంగములయందు వాపు శరీరమునందు వణుకు యెక్కిళ్ళు వాంతి శరీరము త్రిప్పుట శూలబుట్టుట యెముకలయందుండు క్రొవ్వు శోషించుట యిట్టిలక్షణములుగలది మజ్జావాతమని యెరుంగవలయు. (దీనికి వాతారిరసమునుగాని లేక వాతగజాంకుశమునుగాని సేవించవలయు.

## క్షతవాత లక్షణము.

శ్లో॥ ఆనాహోమూత్రకృచ్ఛ్రంచ హ్యంగదాహశ్చకంపనం ।
నాభిశూలంకుక్షిశూలం క్షతవాతస్యలక్షణం ॥

తా॥ కడుపుపుబ్బుట మూత్రము బొట్లుబొట్లుగవెడలుట అవయవములయందు మండుట శరీరమువణుకుట నాభి కుక్షి వీటియందుశూల యిట్టిలక్షణములుగలది క్షతవాతమని యెరుంగవలయు.

## వసావాత లక్షణము.

శ్లో॥ గాత్రేశోథశ్చనేత్రేచ నిద్రాభంగశ్శిరోవ్యథా ।
నానాశూలంశిరశ్శూలం వసావాతస్యలక్షణం ॥

తా॥ శరీరము వాచుట నేత్రములయందు పుబ్బుగలుగుట నిదురబట్టకయుండుట తలనొచ్చుట ముక్కు తల యివి శూలించుట మాంసముయందుండు క్రొవ్వుశోషించుట యిట్టిలక్షణములుగలది వసావాతమని యెరుంగవలయు. (ఇది హరించుటకు వాతారిరసమునుగాని లేక వాతగజాంకుశమునుగాని సేవించిన నివర్తియగు.)

## అణువాత లక్షణము.

శ్లో॥ అణువాతేకుబ్జరూప మంగేష్టుపరిపీడనం ।
గాత్రభేదోగతేర్భంగో హ్యణువాతస్యలక్షణం ॥

తా॥ శరీరము స్వల్పమగుట (కురుచనగుట) అవయవములయందు వేదన శరీరమునందు విరుపు నడుచుటకశక్తత నడుములోపలికి వంగదీసుకొనుట యిట్టిలక్షణములు గలది అణువాతమని యెరుంగవలయు. (ఇదియ యాప్యము.) ఇందుకై వాతగజాంకుశమును సేవించి విషతిందుకతైలమును లేపనముజేయవలయు.

## దధివాత లక్షణము.

శ్లో॥ అక్షిశూలంకర్ణశూలం నాసాశూలంశిరోభ్రమః ।
హిక్కాతిసారకంచైవ దధివాతస్యలక్షణం ॥

తా॥ కన్నులు చెవులు ముక్కు యివి శూలించుట తలత్రిప్పుట యెక్కిళ్ళు అతిసారము యిట్టిలక్షణములుగలది దధివాతమని యెరుంగవలయు.

## కర్ణవాత లక్షణము.

శ్లో॥ కర్ణవాతేచబాధిర్యం మహాశూలేనపీడనం ।
అహోరాత్రంచదుఃఖంస్యా ద్దేహశోషఃప్రకీర్తితః ॥

తా॥ కర్ణములునొచ్చుట చెవులువినబడకయుండుట రాత్రింబగలు దుఃఖించుట శరీరముచిక్కుట యిట్టిలక్షణములుగలది కర్ణవాతమని యెరుంగవలయు.

## బధిరవాత లక్షణము.

శ్లో॥ వాతేనబధిరోజాతః తథాశ్రోత్రధ్వనిర్భవేత్ ।
కర్ణవాతహరంతైలం ప్రయోక్తవ్యంప్రలాయతే ॥

తా॥ వాయువువలన చెముడు చెవులయందు ధ్వని యిట్టిలక్షణములుగలది బధిరవాతమని యెరుంగవలయు. ఇది హరించుటకు కర్ణవాతహరమగు తైలములను ప్రయోగించవలయు.

## ఉన్మాదవాత లక్షణము.

శ్లో॥ ప్రలాపకృత్తథాకోపీ భూతావేశవికారకృత్ ।
దిగంబరఃస్మృతిభ్రంశ ఉన్మాదస్యాచ్చమారుతః ॥

తా॥ ప్రలాపించుట కోపగించుట భూతావేశముగలవానివలెనుండుట దిగంబరముగనుండుట స్మృతిదప్పియుండుట వున్మాదముగలుగుట యిట్టిలక్షణములుగలది వున్మాదవాతమని యెరుంగవలయు.



## ఊర్ధ్వవాత లక్షణము.

శ్లో॥ ఉపరోధోమలంబద్ధ ముచ్ఛ్వాసశ్వాసకాసకా ।
అన్నంక్షీణంచమందాగ్ని రూర్ధ్వవాతస్యలక్షణం ॥

తా॥ శరీరము బద్ధగించుట మలము బిగించుట వుఛ్వాసము శ్వాస కాస యివి గలుగుట అన్నముయందిచ్ఛలేకయుండుట అగ్నిమాంద్యము యిట్టిలక్షణములుగలది వూర్ధ్వవాతమని యెరుంగవలయు.

## ఆమవాత లక్షణము.

శ్లో॥ దేహంచపాండురంమూత్రం తృష్ణాచ్ఛర్దిశ్చనేత్రకం ।
పీతవర్ణంభవేదుష్ణ మామవాతస్యలక్షణమ్ ॥

తా॥ శరీరము మూత్రము యివి పాండురవర్ణముగనుండుట నొప్పిగలుగుట వాంతిగలుగుట నేత్రములు పసుపువర్ణముగనుండుట శరీరము వుష్ణముగనుండుట యిట్టిలక్షణములుగలది ఆమవాతమని యెరుంగవలయు.

## కోష్ఠగతవాత చికిత్స.

శ్లో॥ విశేషతస్తుకోష్ఠస్య వాతేక్షీరంపిబేన్నరః । వ్యోష సౌవర్చలా జాజీ పథ్యా లవణపంచకం । శారిబాబృహతీపాఠా కలింగాగ్ని యవాగ్రజం । చూర్ణీకృతం దధిసురా తన్మండోష్ణాంబు కాంజికైః । పిబేదగ్ని వివృద్ధ్యర్థం కోష్ఠవాత హరంపరమ్ ॥

తా॥ కోష్ఠగతవాతమునకు పాలుపుచ్చుకొనవలయు. లేక శొంఠి మిరియాలు పిప్పళ్ళు సూరణునల్లవుప్పు జీలకర్ర కరకపిందెలు వుప్పు వెలిగారము సైంధవలవణము బిడాలవణము సుగంధపాల ములక అగలుశొంఠి కొడిశపాలవిత్తులు చిత్రమూలము వీటిని చూర్ణించి పెరుగు మద్యము మజ్జిగమీదితేట వేడినీళ్ళు పుల్లనీళ్ళు యీ అనుపానములతో దేనితోనయినను పుచ్చుకొనిన కోష్ఠగతవాతమును నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు.

శ్లో॥ పాచనీయైరసైర్యుక్తై రన్యైర్వాపాచయేన్మలాన్ ।
విశేషతఃపిబేత్క్షీరం నరఃకోష్ఠగతేనిలే. ॥

తా॥ పచనముచేయునట్టి రసములచేతగాని లేక యితరములైన ఔషధములచేతగాని మలమూత్రములను వెడలింపంజేసి క్షీరపానముజేసిన కోష్ఠగతవాతము నివర్తించు.

## ఆమాశయవాతగత చికిత్స.

శ్లో॥ ఆమాశయస్థేత్వనిలేప్రశస్తం ప్రాగ్భోజనందీపనపాచనంచ ।
ప్రచ్ఛర్దనంతీక్ష్ణవిరేచనంచముద్గాయవాశ్శాలియుతాఃపురాణాః॥

తా॥ ఆమాశయవాయువు నివర్తించుటకై భోజనాత్పూర్వము దీపన పాచన ఔషధములనుగాని లేక వాంతి విరేచనమునకు ఔషధమునుగాని యిచ్చి పెసలు యవలు పాతబియ్యపుఅన్నము పథ్యంబిడవలయు.

## పక్వాశయవాత చికిత్స.

శ్లో॥ వహ్నేస్సంవర్ధనంకార్యం కర్మోదావర్తికంతథా ।
దేహస్నేహవిరేకశ్చ పక్వాశయగతేనిలే ॥

తా॥ పక్వాశయగతవాయువు నివర్తించుటకై అగ్నిదీప్తిగలుగునట్టి చికిత్సనైనను లేక వుదావర్తమునందు జెప్పియుండు వుపచారమునైనను జేయవలయు. లేక ఆముదముచే విరేచనమునకైనను యివ్వందగు.

శ్లో॥ వాతేజఠరగేదద్యాత్క్షారచూర్ణాదిదీపనం ।
శుంఠీకుటజబీజాగ్ని చూర్ణంకోష్ణాంబుకుక్షిగే ॥

తా॥ ఉదరమునందుండు వాయువు నివర్తించుటకై దీపనకరములగు క్షారములు చూర్ణములు వీటిని సేవించవలయు. కుక్షిగతవాయువు నివర్తించుటకై శొంఠి కొడిశపాలవిత్తులు చిత్రమూలము వీటిచూర్ణమును వేడినీళ్ళతో పుచ్చుకొనవలయు.

శ్లో॥ పక్వాశయగతేవాతే హితంస్నేహైర్విరేచనం ।
వస్తయశ్శోధనీయాశ్చ ప్రాశ్యాశ్చలవణోత్తరాః ॥

తా॥ పక్వాశయగతవాయువు నివర్తించుటకై విరేచనమునకు ఆముదమును పుచ్చుకొనవలయు. మరియు వస్తిశోధన లవణాదిచూర్ణసహితముగ అన్నమును భుజించవలయు.

## సర్వాంగవాత చికిత్స.

శ్లో॥ సర్వాంగగతమేకాంగ గతంవాప్యసమీరణం ।
తైలావగాహనంహంతి తోయవేగమివాచలః ॥

తా॥ సర్వాంగవాతము లేక యేకాంగవాతము యివి నివర్తించుటకై ఆముదముచే అభ్యంజనముజేసికొని వుష్ణోదకముతో స్నానముజేసిన “పర్వతములు వుదకవేగమును అడ్డగించుచందంబున” నివర్తింపంజేయు.



## గుదస్థితవాత చికిత్స.

శ్లో॥ వాతేగుదాశ్రితేదుష్టే కర్మోదావర్తికంహితమ్ ॥

తా॥ గుదాశ్రితవాతదోషము నివర్తించుటకై వుదావర్తమునందు జెప్పంబడిన చికిత్సోపచారములం జేయందగు.

శ్లో॥ దశమూలీకషాయేణ మాతులుంగరసేనవా ।
పిబేద్దైరండతైలంవా బస్తికుక్షిగుదేశ్రితే ॥

తా॥ వస్తి కుక్షి గుదము వీటియందు కుపితమగు వాయువు నివర్తించుటకై దశమూలకషాయముతోనైనను లేక మాదీఫలరసముతోనైనను ఆముదమునుజేర్చి పుచ్చుకొనవలయు.

## శ్రోత్రాదిగతవాత చికిత్స.

శ్లో॥ శ్రోత్రాదిష్వనిలేదుష్టే కార్యోవాతహరఃక్రమః ।
స్నేహాభ్యంగోపనాహాశ్చ మర్దనాలేపనానిచ ॥

తా॥ కర్ణాది యింద్రియస్థానములయందు కుపితమగువాయువు నివర్తించుటకై వాతనాశక వుపచారములుజేసి నూనెపూయుట అభ్యంజనము వుపనాహక్రియ మర్దన స్నేహ లేపనము మొదలగునవి జేయవలయు.

## జృంభవాత చికిత్స.

శ్లో॥ శుంఠీ పిప్పల్యూషణం దీప్యకశ్చ సింధూద్భూతంచేతి సర్వం
పృథగ్వా । తద్రూపంవా సూక్ష్మచూర్ణీకృతంవా జృంభా
భంగస్తత్కృతస్యాత్తథైవచ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు వోమము సైంధవలవణము వీటినన్నియుగాని లేక ప్రత్యేకముగగాని చూర్ణించి యేకముగజేర్చి సేవించిన తత్కాలమునందే జృంభవాతము నశించు.

## ప్రలాపకవాత చికిత్స.

శ్లో॥ సతగరవరతిక్తారేవతాంభోదతిక్తానలదతురగగంధాభారతీహార
హూరాః । మలయజదశమూలాశంఖపుష్ప్యస్సుపక్వాఃప్రల
పనమతిహన్యుఃపానతోనాతిదూరాత్ ॥

తా॥ గ్రంథితగరము పర్పాటకము రేల తుంగముస్తలు కటుకరోహిణి వట్టివేరు పెన్నేరుగడ్డ తులసి నల్లద్రాక్ష చందనము దశమూలములు శంఖపుష్పి వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన ప్రలాపకవాతము శీఘ్రముగ నశించు.

## రసాజ్ఞాన చికిత్స.

శ్లో॥ ఘృష్టేజిహ్వాంజడాంసింధు త్ర్యూషణైస్సామ్లవేతసైః । ఆమ్లవేతసకాభావే చుక్రందాతవ్యమీరితం । కిరాతతిక్తకఃకట్వీ కుటజస్యఫలంత్వచా । బ్రాహ్మీఫలంచ పాలాశం రాజికాం కృష్ణజీరకం । పిప్పలీపిప్పలీమూలం చిత్రంనాగరమూషణం । యేషాంకల్కైర్ముహుర్ఘృష్టే జిహ్వాకామార్ద్రికారసైః । తేన సమ్యగ్విజానాతి రసనాసకలాన్రసాన్ ॥

తా॥ నాలుక జడముగనుండిన సైంధవలవణము శొంఠి మిరియాలు పిప్పళ్ళు పులసావిత్తులు వీటిని చూర్ణించి నాలుకయందు రుద్దినను లేక అమ్లవేతసము దొరకనియెడల చుక్కకూర పుచ్చుకొనినను లేక సీమనేలవేము కటురోహిణి కొడిశపాలవిత్తులు కొడిశపాలపట్ట బ్రాహ్మి మోదుగవిత్తులు ఆవాలు నల్లజీలకఱ్ఱ పిప్పళ్ళు మోడి చిత్రమూలము శొంఠి మిరియాలు వీటిని చూర్ణించి అల్లపురసముతో కల్కముజేసి మాటిమాటికి నాలుకయందు రుద్దిన నాలుక చులకనై రసాజ్ఞానమును నివర్తింపంజేయు.

## త్వక్శూన్యత చికిత్స.

శ్లో॥ సుప్తవాతేత్వసృజ్మోక్షం కారయేద్బహుశోభిషక్ ।
దిహ్యాచ్చలవణాగార ధూమైస్తైలసమన్వితైః ॥

తా॥ సుప్తవాతము నివర్తించుటకై మాటిమాటికి రక్తమునుదీసి సైంధవలవణము కరుధూపము వీటిని తైలముతోచేర్చి లేపనముజేయవలయు. దీనినే త్వక్శూన్యవాతమని జెప్పెదరు.

## సప్తధాతుగతవాయు చికిత్స.

శ్లో॥ వాయౌత్వగాశ్రితేస్వేహో భ్యంగస్స్వేదశ్చకారయేత్ ।
రక్తస్థేశీతలాన్లేపా న్విరేకంరక్తమోక్షణమ్ ॥

తా॥ త్వగ్గతవాతదోషము నివర్తించుటకై స్నేహపానము అభ్యంజనము చమటతీయుట యిట్టిక్రియలం జేయవలయు. మరియు రక్తగతవాతదోషము నివర్తించుటకై శీతమగు లేపను విరేచనము రక్తముతీయుట యిట్టిక్రియలం జేయవలయు.



## స్నాయుగత చికిత్స.

శ్లో॥ స్వేదోపనాహాగ్నికర్మ బంధనోన్మర్దనానిచ ।
క్రుద్ధేస్నాయుగతేవాతే కారయేత్కుశలోభిషక్ ॥

తా॥ స్నాయువాతదోషము నివర్తించుటకై చమటదీయుట వుపనాహక్రియ వాతవేయుట కట్టుకట్టుట మర్దవజేయుట యిట్టిక్రియలం జేయవలయు.

## సంధిగతవాత చికిత్స.

శ్లో॥ ఇంద్రవారుణికామూలం మాగధీగుడసంయుతం ।
భక్షయేత్కర్షమాత్రం తత్సంధివాతంవ్యపోహతి ॥

తా॥ వెఱ్ఱిపుచ్చవేరు పిప్పళ్లు వీటినిచూర్ణించి బెల్లముచేర్చి 1 తులము పుచ్చుకొనిన సంధివాతము నశించు.

## పిత్తకఫాశ్రిత ప్రాణాదివాతచికిత్స.

శ్లో॥ వాతేసపిత్తేకుర్వీత వాతపిత్తహరీంక్రియాం ।
సకఫేతత్రకుర్వీత వాతశ్లేష్మహరీంక్రియాం ॥

తా॥ పిత్తయుక్తమగు వాయువు నివర్తించుటకై వాతపిత్తహరక్రియను చేయవలయు. ఆదేవాయువు కఫమిశ్రితమైనను వాతశ్లేష్మహరక్రియను జేయవలయు.

## ఆక్షేపకవాయు చికిత్స.

శ్లో॥ బలామూలకషాయస్యదశమూలీశతస్యస। యవకోలకుళుత్థానాంక్వాథస్యపయసస్తథా । అష్టావష్టౌస్మృతాభాగా స్తైలాదేకస్తదేకతః । పచేదావాప్యమధురగణంసైంధవసంయుతం। తథాగురుంసర్జరసం సరళందేవదారుచ । మంజిష్ఠాంపద్మకం కుష్ఠ మేలాంకాలాంచసారివాం । మాంసీంశైలేయకంపత్రం తగరంసారివాంవచాం । శతావరీమశ్వగంధాం శతపుష్పాం పునర్నవాం । తత్సాధుసిద్ధంసౌవర్ణే రాజతేమృన్మయేపివా । ప్రక్షిప్యకలశేశమ్యక్ స్వనుగుప్తంనిధాపయేత్ । ఏతన్మహాబలాతైలం ప్రయుక్తమవిలంబితం । సర్వానాక్షేపకాదీంస్తు వాతవ్యాధీన్వ్యపోహతి । హిక్కాంశ్వాసమధీమంథంగుల్మం

కాసంసుదుస్తరం । షణ్మాసాదుపయుక్తంత దంత్రవృద్ధించశ
నాశయేత్ । యథాబలబలంమాత్రాం సూతికాయైప్రదా
పయేత్ । యాచగర్భార్థినీనారీ క్షీణశుక్రశ్చయఃపుమాన్ ।
వాతక్షీణేమర్మహతే మథితేభిహతేతథా । భగ్నేశ్రమాభి
పన్నేచసర్వథైతత్ప్రయుజ్యతే।ఏతద్ధిరాజ్ఞాకర్తవ్యం కర్తవ్యం
రాజపూజితైః।సుఖిభిస్సుకుమారైశ్చ ధనిభిర్మానవైస్సదా ॥

తా॥ చిట్టాముట్టివేరు దశమూలి యవలు రేగు వులవలు వీటికషాయము పాలు యివి ప్రత్యేకము 8 భాగములు నూనె 1 భాగము మధురగణము సైంధవలవణము అగరు గుగ్గులము సరళదేవదారు దేవదారు మంజిష్ఠ తామరదుంప కోష్ఠము యాలకలు నల్లజీలకర్ర సుగంధపాలవేరు జటామాంసి శిలాజిత్తు లవంగపత్రి గ్రంధితగరము సన్నసుగంధపాల వస చల్లగడ్డ పెన్నేరుగడ్డ సోపు తెల్లగలిజేరు యివియన్నియు ప్రత్యేకము 1 తులము యిటులచేర్చి కషాయముబెట్టి పైకషాయముతోచేర్చి తైలముకాచి బంగారు లేక వెండి లేక మట్టిపాత్రయందునిచి సేవించిన త్వరలో ఆక్షేపకవాయువులు వాతవ్యాధి వీటిని నశింపంజేయుటయేగాక యెక్కిళ్ళు శ్వాస అధిమంథము గుల్మము దగ్గు వీటిని నశింపంజేయు. మరియు 6 మాసములు లేపనముజేసిన అండవృద్ధి నశించు. మరియు బాలింతయొక్క బలమును కాలమునుయెరిగియిచ్చిన బాలింతరోగముమానును. మరియు గర్భేచ్ఛయుండు స్త్రీలకు యిచ్చిన గర్భము ధరించు. క్షీణధాతువుగల పురుషులకిచ్చిన ధాతువృద్ధిగలుగు. వాయువుచే క్షీణమైన పురుషునికి మర్మస్థానమునందు దెబ్బబడినవానికి శ్రమజెందినమనుజునికి అభిఘాతముజెందినవానికి యెముకలు మొదలగునవి విరిగినవార్లకు నొసంగందగు. మరియు రాజపూజితులు సుఖులు సుకుమార్లు వీర్లునగా సేవించిన సుఖమునుజెందెదరు.

## మహారాస్నాది కషాయము.

శ్లో॥ రాస్నైరండామృతోగ్రాసహాచ రచవికారామసేనాబ్దభార్గీ ।
దీప్యానంతాయవాసీవృకిముర క్రిమిచ్ఛృంగిశుంఠీబలాభిః ।
మూర్వాత్వక్తానమంగాద్వివిష శఠీవరాపిప్పలీయానశూకై ।
రక్తశ్రీఖండకారగ్వధకటు కఫలైర్వత్సవృశ్చికయుక్తైః ।
సర్వైరేతైర్ద్విశాంఘ్రిప్రయుత సమలవైఃసాధితోష్టావశేషః ।
క్వాథోరాస్నాదిరాదౌమహదుపపదవాన్కౌశికోక్తోనిహంతి ।
సర్వాంగైకాంగవాతాన్ శ్వసనకసనహృత్స్వేదశైత్యాతితంద్రా



శూలంతూనీంప్రతూనీంగళగ దనిఖిలాంగవ్యథాకంపఖల్లీః ।
విశ్వాచీశ్లీపదామానిలనిఖిల మహాసూతికారోగసుప్తీ ।
జిహ్వాసంధాపతానంస్ఫుటనవి మధనఃక్లీబతాక్షేపకౌబ్జం ।
శోభాటోపాపతంత్రార్ది తఖుడనహానుగృధ్రశిపావశూలం ।
వాయుంశ్లేష్మోత్తరోగానపిగిరితనయావల్లభేనోపదిష్టః ॥

తా॥ రాస్న ఆముదపువేరు తిప్పతీగ వస పచ్చగోరింట తీటకసివింద పర్పాటకము తుంగముస్తలు భారంగి వోమము ఖురాసానివోమము అగళుశొంఠి దేవదారు వాయువిండగాలు కర్కాటకశృంగి శొంఠి చిట్టాముట్టివేరు చాగ కటుకరోహిణి మంజిష్ఠ నలుపు తెలుపు అతివస కచోరములు కరక తాండ్ర వుశిరికలు పిప్పళ్లు యవక్షారము రక్తచందనము రేలగిజరు కాయఫలము కొడిశపాలపట్ట తెలుగొండివేరు దశమూలములు వీటినన్నియు సమభాగములుగ కషాయముబెట్టి అష్టమాంశముగ కాచి పుచ్చుకొనిన యేకాంగవాతము సర్వాంగవాతము శ్వాస కాస చమట శైత్యము అతి తంద్ర శూల తూని ప్రతూని గళరోగము సర్వాంగములయందు పోట్లు కంపవాతము ఖల్లీవాతము విశ్వాచీ శ్లీపదము ఆమవాతము బాలింతరోగములు సుప్తీవాతము జిహ్వాస్తంభము అపతానకము పోట్లు నొప్పులు క్లీబవాతము అక్షేపకవాతము కుబ్జవాతము వాపు ఆటోపవాతము అపతంత్రవాతము అర్దితవాతము ఖుడవాతము హనుగ్రహవాతము గృధ్రసీవాతము పాదశూల వాతశ్లేష్మవ్యాధులు యివియన్నియు నశించు.

## మహాబిల్వాది కషాయము.

శ్లో॥ మహాబలామూల మహౌషధాభ్యాంక్వాథం పిబేన్మిశ్రితపిప్ప
లీకం । శీతంసకంపంపరిదాహాయుక్తం వినాశయేత్ ద్విత్రిదిన
ప్రయుక్తః ॥

తా॥ చిట్టాముట్టివేరు శొంఠి వీటికషాయమునందు పిప్పలిచూర్ణముపైచి 2-3 దినములు పుచ్చుకొనిన శీతవాతము కంపవాతము దాహము యివియన్నియు నశించు.

## సర్వాంగవాతమునకు మాషాదికషాయము.

శ్లో॥ మాషాత్మగుప్తావాతారీ వాట్యాలకజలశ్రితం ।
హింగుసైంధవసంయుక్తం పక్షాఘాతంవినాశయేత్ ।
మాషకేహింగుసింధూత్థే జరణాద్యాస్తుశాణికాః ॥

తా॥ ఉద్దులు దురదగొండి ఆముదపువేరు చిట్టాముట్టివేరు వీటికషాయము నందు వేల్చిన యింగువ మాషమెత్తు సైంధవలవణము మాషమెత్తు జీరకాదులు శాణ మెత్తువైచి పుచ్చుకొనిన పక్షాఘాతవాతమును నశింపజేయు.

## కపికచ్ఛ్వాది కషాయము.

శ్లో॥ కపికచ్ఛూబలైరండ మాషనాగరసాధితం ।
నసైంధవంపిబేత్క్వాథం నాపారంధ్రేణమానవః ॥
పక్షాఘాతంనిహంత్యాశు శిరోరోగంహనుగ్రహం ।
అర్దితంసన్ధివాతంచ మన్యాస్తంభంసుదారుణం ॥

తా॥ దురదగొండివిత్తులు చిట్టాముట్టివేరు ఆముదపువేరు వుద్దులు శొంఠి వీటిని కషాయముబెట్టి అందు సైంధవలవణమువేసి ముక్కులో నస్యముచేసిన పక్షాఘాతము శిరోరోగము హనుగ్రహము అర్దితవాతము సంధివాతము మన్యాస్తంభము వీటిని నశింపజేయు.

## గృధ్రసీవాతమునకు రాస్నాదికషాయము.

శ్లో॥ రాస్నామృతారగ్వధదేవదారుత్రికంటకైరండపునర్నవానాం।
క్వాథంపిబేన్నాగరచూర్ణమిశ్రంజంఘోరుపృష్ఠత్రికపార్శ్వశూలీ ॥

తా॥ రాస్నా తిప్పతీగ రేల దేవదారు పన్నపల్లేరు ఆముదపువేరు తెల్లగలిజేరు వీటిని కషాయమబెట్టి అందు శొంఠిచూర్ణమువైచి పుచ్చుకొనిన తొడలు పిక్కలు వీపువెన్నెముక క్రిందుభాగమునకు పక్కలు వీటియందుండు శూల యివియన్నియు నశించు.

## స్వచ్ఛందభైరవ రసము.

శ్లో॥ శుద్ధసూతంమృతంలోహం తాప్యంగంధకతాళకం । పథ్యాగ్ని
మంథనిర్గుండీ త్ర్యూషణంటంకణంవిషం । తుల్యాంశంమర్ద
యేత్ఖల్వే దినంనిర్గుండికాద్రవైః । ముండీద్రావైర్దినైకంతు
ద్విగుంజంవటకీకృతం । భక్షయేద్వాతరోగార్తో నామ్నాస్వ
చ్ఛందభైరవః । రాస్నామృతాదేవదారు శుంఠీవాతారిజం
సృతం । సగుగ్గులుంపిబేత్కోష్ణ మనుపానంసుఖావహం ॥



తా॥ శుద్ధపాదరసము లోహభస్మము స్వర్ణమాక్షికభస్మము శుద్ధగంధకము తాళకము కరకపెండెలు ఆముదపువిత్తులు వావిలి శొంఠి మిరియాలు పిప్పళ్లు వేల్చిన వెలిగారము శుద్ధిచేసినవసనాభి యీ 13 న్ను సమభాగములుగ గ్రహించి వావిలాకు రసముతో ఖల్వమునందు 1 దినముమర్దించి పిదప బోడతరపురసముతో 1 దినము మర్దించి 2 గురిగింజలప్రమాణము రాస్నా తిప్పతీగ దేవదారు శొంఠి ఆముదపువేరు వీటికషాయమునందు గుగ్గులమువైచి యీ అనుపానముతో పుచ్చుకొనిన వాతరోగము లన్నియు నశించు.

## సమీరపన్నగ రసము.

శ్లో॥ అభ్రగంధవిషవ్యోష రసటంకణసమాంశకాః ।
భావయేత్సప్తధాభృంగ రసేనస్యాత్సమీరహా ।
ఆర్ద్రద్రవేణవల్లోవా ఖండవ్యోషేణయోజితః ।
మహావాతాజయత్యాశు నాసాధ్మాతంసుసంజ్ఞకృత్ ॥

తా॥ అభ్రకభస్మము గంధకము వత్సనాభి శొంఠి మిరియాలు పిప్పళ్ళు పాదరసము వెలిగారము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి గుంటగలగ రాకురసముతో 7 మార్లు నూరి యెండించిన సమీరపన్నగరసమనబడు. దీనిని అల్లపు రసముతోగాని లేక ఖండశర్కర లేక త్రికటుకచూర్ణము యీ అనుపానములతో 3 గురిగింజలయెత్తు రసమును సేవించిన ప్రబలమగు వాతము క్షణమందు నివర్తించు టయేగాక తెలివిని సగా గలుగంజేయు.

## వాతరాక్షస రసము.

శ్లో॥ మృతంసూతంతథాగంధం కాంతంచాభ్రకమేవచ । తామ్ర
భస్మకృతంసమ్య జ్జగ్ధ ఇత్వాసమాంశకం । పునర్నవాగుడూ
చ్యగ్నిసురసామూష్షణంతథా । ఏతేషాంస్వరసేనైవభావయే
త్రిదినంపృథక్ । దత్వాలఘుపుటంసమ్యక్ స్వాంగశీతంసము
ద్ధరేత్ । వాతరాక్షసనామాయం వాతరోగేప్రయోజయేత్।
తత్తద్రోగాను పానేనా ద్విగుంజా మాత్రసేవనాత్ । ఊరు
స్తంభంవాతరక్తం గాత్రభంగంతథైవచ । ఆమవాతం ధను
ర్వాతం వేదనా వాతమేవచ । పక్షాఘాతంకంపవాతం సర్వ
సంధిగతంతథా । సుప్తవాతం వాతశూల మున్మాదంచ వినా
శయేత్ । తత్తద్రోగానుపానేన వాతశీతివినాశనః ॥

తా॥ రసభస్మము గంధకము కాంతభస్మము అభ్రకభస్మము తామ్రభస్మము వీటినన్నియు సమభాగములుగ గ్రహించి తెల్లగలిజేరు తిప్పతీగ చిత్రమూలము తులసి శొంఠి మిరియాలు పిప్పళ్ళు వీటిస్వరసమునందు ప్రత్యేకముగా మూడేసిదినములు నూరి భావనజేసి పిదప లఘుపుటంబిడి సాంగశీతలమున దీసిన వాతరాక్షసరసమనంబడు. ఈ రసమును 2 గురిగింజలప్రమాణము అనుపానభేదములచే సేవించిన వూరుస్తంభము వాతరక్తము గాత్రభంగము ఆమవాతము ధనుర్వాతము వేదనావాతము పక్షాఘాతవాతము కంపవాతము సర్వసంధిగతవాతము సుప్తవాతము వాతశూల వున్మాదము వీటిని నశింపజేయుటయేగాక అనుపానభేదములచే సేవించిన 80 వాతములను సగా నశింపజేయు.

## వాతారి రసము.

శ్లో॥ రసోగంధో వరావహ్ని గుగ్గులుః క్రమవర్ధితః । తత్రైకభాగ
స్సూతస్యా ద్గంధకో ద్విగుణ స్తతః । త్రిభాగా త్రిఫలాయోజ్యా
చతుర్భాగస్తుచిత్రకః । గుగ్గులుః పంచభాగోరు బుకతైలేన
మర్దితః । క్షిప్త్వాతత్రోదితంచూర్ణం తేనతైలేనమర్దయేత్ ।
గుటికాంకర్షమాత్రాంతు భక్షయేత్ప్రాతరేవహి । నాగరై
రండమూలానాం కషాయం ప్రపిబేదను । అభ్యంజైరండ
తైలేన స్వేదయే త్పృష్టదేశకం । విరేక పరిణామేను స్నిగ్ధ
ముష్ణంచభోజయేత్ । వాతారిసంజ్ఞకోహ్యేష రసోనిశ్వాత
సేవితః । మాసేనమరుతోరోగా న్హారేత్సురతవర్జితః ॥

తా॥ పాదరసము 1 భాగము గంధకము 2 భాగములు త్రిఫలములు 3 భాగములు చిత్రమూలము 4 భాగములు గుగ్గులము 5 భాగములు యిటుల క్రమముగచేర్చి చూర్ణించి ఆ చూర్ణమును ఆముదముతో నూరి కర్షమెత్తు ఔషధమును ప్రాతఃకాలమునందు పుచ్చుకొని పిదప శొంఠి ఆముదపువేరు వీటికషాయము పుచ్చుకొని వీపును ఆముదముపూసి పిసికి నిప్పులచేకాచిన భేదులగు. చాలుననితోచిన స్నిగ్ధము వుష్ణముగల భోజనముజేసి గాలిలేనిప్రదేశమునందు వసించుచు మైధునవర్జితముగ 1 మాసము సేవించిన సర్వవాతములు నివర్తించు.

## సమీరగజకేసరి రసము.

శ్లో॥ నవాహిఫేనం కుచిలం నవాని మరిచానిచ । సమభాగాని
సర్వాణి రక్తికాప్రమితానిచ । దేయాత్సమీరేచైతాని పునః



స్తాంబూలచర్వణం । కుబ్జేచఖంజవాతేచ సర్వజేగృధ్రసీగ్రహే ।
అవబాహకాప్రయోక్తవ్య శ్శ్లేష్మకంపేప్రతానకే । విషూచ్యా
మరుచౌదేయ మపస్మారేవిశేషతః ॥

తా॥ నూతనమగు అభిని ముష్టివిత్తులు కొత్తమిరియాలు వీటినన్నియు సమముగచూర్ణించి గుంజమెత్తుచూర్ణమును సేవించి తాంబూలమునుజేసిన కుబ్జవాతము ఖంజవాతము సర్వజవాతము గృధ్రసీవాతము అవబాహుకము వాపు కంపము ప్రతానకవాతము విషూచి అరుచి అపస్మారము వీటిని నశింపజేయు.

## మృతసంజీవనీ రసము.

శ్లో॥ మ్లేచ్ఛంస్యభాగాశ్చత్వార స్తదర్ధంవిషసంయుతం । టంకణం
దంతిబీజంచ ఆర్ద్రకస్య రసేనవై । ఏతత్సర్వం క్షిపేత్ఖల్వే
మర్ద్యంయామద్వయంభిషక్ । భానుదుగ్ధై ర్మహాదర్వ్యా
ద్విగుంజం భక్షయేత్సదా । వాతవ్యాధిమురుస్తంభ మామ
వాతంవిశేషతః । గ్రహణ్యర్శో వికారేషు జ్వరమష్ట విధం
తథా । నిహన్తి తత్క్షణాదేవ తమస్సూర్యోదయే యథా ।
మృతసంజీవనీనామ ప్రఖ్యాతో రససాగరమ్ ॥

తా॥ ఇంగిలీకము 4 భాగములు నాభి 2 భాగములు వెలిగారము నేపాళము యివి ప్రత్యేకము 1 భాగము వీటినన్నియు అల్లపురసమునందు 2 యామములు మర్దించి పిదప జిల్లేడుపాలు శతావరిరసము వీటితో భావనజేసి 2 గుంజములయెత్తు సేవించిన వాతరోగము వూరుస్తంభము ఆమవాతము సంగ్రహణి అర్శస్సు మరియు 8 విధములగు జ్వరములు యివియన్నియు నశించు. ఇది (మృతసంజీవిని లేక రససాగరమనంబడు.)

## వాతగజాంకుశ రసము.

శ్లో॥ మృతంసూతంమృతంలోహం గంధతాళకమాక్షికం । పథ్యా
శృంగీవిషంత్ర్యూష మగ్నిమంథంచటంకణం । తుల్యంఖల్వే
దినంమర్ద్యం ముండీనిర్గుండిజైర్ద్రవైః । ద్విగుంజాంవటికాం
ఖాదే త్సర్వవాతప్రశాంతయే । సాధ్యాసాధ్యంనిహంత్యాశు
రసోవాతగజాంకుశః ॥

తా॥ రసభస్మము లోహభస్మము గంధకము తాళకము స్వర్ణమాక్షికభస్మము కరక కర్కాటకశృంగి వత్సనాభి శొంఠి మిరియాలు పిప్పళ్ళు కూరసెల్లి వెలిగారము వీటినన్నియు సమభాగములుగ గ్రహించి షోడశతరపురసము నిర్గుండీరసము వీటియందు ప్రత్యేకముగ నొక్కొకదినము నూరి 2 గుంజములయెత్తు పుచ్చుకొనిన సమస్తవాతములు సాధ్యాసాధ్యరోగములన్నిటిని నశింపజేయు.

వ్యాధిగజకేసరి రసము.

శ్లో॥ పారదం గంధకంతాలం విషం త్ర్యూషణకంసమం । త్రిఫలా టంకణక్షారంప్రత్యేకంశాణమాత్రకం । దంతిబీజంచటంకైకం సూక్ష్మచూర్ణానికారయేత్ । భృంగరాజరసేనైవ మర్దయే ద్దినసప్తకం । కాకమాచీరసేనైవ నిర్గుండీరసకేనచ । మరిచా భావటీకార్యా దోషమావేక్ష్యదాపయేత్ । క్షీరేణ సహదా తవ్యాచాష్టజ్వరనివృత్తయే । అశీతింవాతజాన్ హన్తి నిర్గుండీ ముస్తకేనవా । గుడేనసహదాతవ్యాచత్వారింశశ్చపైత్తికాన్ । అనుపానేనసంయుక్త స్తత్రద్రోగహరఃస్మృతః ॥

తా॥ పాదరసము గంధకము తాళకము వత్సనాభి శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి పుశికలు వెలిగారము యివి ప్రత్యేకము ½ తులము నేపాళము 1 తులము వీటినన్నియు సూక్ష్మముగ చూర్ణించి గుంటగలగర కాచి వావిలి వీటి రసములతో ప్రత్యేకము 7 భావనలుజేసి మిరపగింజలంత మాత్రలుజేసి దోషములనెరిగి క్షీరానుపానముతో సేవించిన 8 విధములగు జ్వరము వావిలాకు తుంగముస్తలు వీటికషాయమున సేవించిన అశీతివాతములు బెల్లముతో సేవించిన 40 విధములగు పిత్తములు యివి నశించుటయేగాక అనుపానవిశేషములచే సేవించిన సర్వరోగములు నివర్తించు.

సూర్యప్రభావ ఘుటిక.

శ్లో॥ చిత్రకత్రిఫలానింబపటోలమధుయష్టికాః । వరాంగీకేసరంచైవ యవానీచామ్లవేతసం । భూనింబకంచదార్వ్యేలాముస్తాపర్పట కంతథా । తుత్థకంకటుకాభార్గీ చవ్యపద్మకదీప్యకం । పిప్పలీ మరిచందంతీపత్రీశుంఠీసపుష్కరం । విడంగంపిప్పలీమూలంజీర కందేవదారుచ । పత్రకంకుటజంరాస్నా దురాలంభామృతా త్రివృత్ । లతాదుష్కరితాళీసంవృక్షామ్లంలవణత్రయం । ధాన్య



కంచాజమోదాచ కారవీధాతుమాక్షికం । జాతీఫలంతుగా క్షీరీ వాజిగంధాసదాడిమం । కంకోలకముశీరంచ ద్విక్షారం మరిచంతథా । ఏతానిపలమాత్రాణి సూక్ష్మచూర్ణానికార యేత్ । గిరిజస్యపలాన్యష్టౌ ద్వేపలేచైవగుగ్గులోః । ప్రస్థమేకం సితాయాశ్చ ఘృతస్యకుడవంతథా । గిరిజస్య సమంలోహం ప్రస్థార్ధంయామాక్షికస్యచ । సర్వమేకత్రసంమిశ్ర్యస్నిగ్ధభాండేనిధాప యేత్ । వాతవ్యాధిమూరుస్తంభ మర్దితంగృధ్రశీంతథా । విద్రధి శ్లీపదంగుల్మం పాండురోగం హలీమకం । కాసంపంచ విధం ఘోటం మూత్రకృచ్ఛ్రలింగళగ్రహం । ఆనాహమశ్మరీవర్ధ్మ గ్రహణీమపబాహుకం । ఆరోచకంపార్శ్వశూల ముదరంస భగంధరం । హృద్రోగంశూలముత్కంపవిషమజ్వరనాశనం । ఉరఃక్షతేచ యేదోషాముఖరోగేచదారుణే । ప్రాశయేద్గుటికా చాపిచూర్ణంవాపాణితలోన్మితం । విధధాన్యానిమంజీతయథేష్టం చయథాసుఖం । ఘుటికాభాస్కరీనామ్నాసృష్టాదేవేనశంభునా । ప్రమేహంరక్తపిత్తంచపాండురోగంసకామలం । అగ్నిసందీపనం హృద్యందీర్ఘాయుఃపుష్టిదోభవేత్ । యేవాతప్రభవారోగా యేచపిత్తసముద్భవాః । కఫరోగాశ్చయేకేచిత్ ద్వంద్వజా సన్నిపాతికాః । తేసర్వేప్రశమంయాంతి భాస్కరేణతమో యథా । రోగవిద్రావిణీకార్య గుటికాసూర్యవత్ప్రభా ॥

తా॥ చిత్రమూలము కరక తాడి పుశికలు వేప చేదుపొట్ల అతిమధురము పసపు నాగకేసరములు వోమము అమ్లవేతసము సీమనేలవేము మానిపసపు యేలకులు తుంగముస్తలు పర్పాటకము రసాంజనము కటుకరోహిణి భారంగి చవ్యము పద్మకాష్టము ఖురసానివోమము పిప్పళ్ళు మిరియాలు నేపాళము కచ్చూరము శొంఠి పుష్కరమూలము వాయువిళంగములు మోడి జీలకఱ్ఱ దేవదారు లవంగపత్రి కొడిశపట్ట రాస్న (తీటకసింద) తిప్పతీగ తెగడ కలువవిత్తులు తాళిసపత్రి వృక్షామ్లము సైంధవలవణము బిడాలవణము గాజుపుప్పు ధనియాలు అజామోదము సోపు స్వర్ణమాక్షికము జాజికాయ విదురుప్పు పెన్నేరుగడ్డ దాడింబతోలు తక్కోలము వట్టివేరు యవక్షారము సజ్జక్షారము మిరియాలు వీటినిప్రత్యేకము 4 తులములవంతున చూర్ణించి

శిలాజితుభస్మము 32 తులములు గుగ్గులము 8 తులములు లోహభస్మము 3 తులములు మాక్షికభస్మము 8 తులములు వీటినన్నియు నేకముగచేర్చి నేతితో మాగిన కుండయం దునిచి చక్కెర 1 ప్రస్థము నెయ్యి $\frac{1}{2}$ ప్రస్థముచేర్చి కలిపి రోగియొక్క బలము నెరింగి 1 తులముయెత్తువరకు సేవింపజేసిన వాతవ్యాధి వూరుస్తంభము అర్దితవాతము గృధ్రసీవాతము విద్రధి శ్లీపదము గుల్మము పాండురోగము హలీమకము 5 విధములగు కాసలు మూత్రకృఛ్రము గళరోగము ఆనాహము అశ్మరీ అండవృద్ధి సంగ్రహణి అవ బాహుక అరుచి పార్శ్వశూల వుదరరోగము భగందరము వ్రాణరోగము శూల వూర్ధ్వ కంపములు విషమజ్వరము వురక్షత ముఖరోగము ప్రమేహము రక్తపిత్తము పాండు రోగములు కామిల వాతజరోగములు పిత్తజరోగములు కఫజరోగములు సన్నిపాతజ రోగములువీటినన్నిటిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి మనోల్లాసము ఆయుర్వృద్ధి పుష్టి వీటినిసగా గలుగంజేయు. (ఇదియ సాంబమూర్తిచే నిర్మింపబడినసూర్యప్రభావ ఘుటికయనంబడు.)

## లఘువాతవిధ్వంసమాత్ర రసము.

శ్లో॥ పారదంటంకణంగంధపాషాణభిద్వత్సనాగోవరాట స్తథాతాలకం।
త్ర్యూషణంహేమనీరేణతిస్మర్ద యేద్రక్తికాభావటీవాతవిధ్వంసికా
సన్నిపాతకేమారుతేకఫేశీతమాంద్యకేశ్వాససంభవే।
సంగ్రహాభిధేశూలగదేకాసనంస్మృతౌ యోజయేత్సదా॥

తా॥ పాదరసము వెలిగారము గంధకము పాషాణభేది వత్సనాభి గవ్వలభస్మము తాళకభస్మము శొంఠి మిరియాలు పిప్పళ్లు వీటినన్నియు సమభాగములుగజేర్చి వుమ్మెత్తఆకు రసమునందు నూరి గుంజాప్రమాణము మాత్రలుజేసి సేవించిన సన్నిపాతము కఫము వాయువు శీతము అగ్నిమాంద్యము శ్వాస శూల సంగ్రహణి దగ్గు యివి యన్నియునశించు. ఇదియ (లఘువాతవిధ్వంసియనంబడు.)

## వహ్ని కుమారము.

శ్లో॥ టంకణంపారదోగంధశంఖౌకపర్ద స్సమోవత్సనాభ స్త్రిభాగ
స్తథా। వల్లిజంహ్యష్టభాగంతథావహ్నిపూర్వఃకుమారఃస్మృ
తో భృంగనీరేణసంమర్దితః। వాతరోగేషుసర్వేషుశ్వసనేవహ్ని
మాంద్యకే। కఫామయేప్లీహకాసే శూలేత్వగ్నికుమారకః॥

తా॥ పేల్చినవెలిగారము పాదరసము గంధకము శంఖభస్మము గవ్వలభస్మము యివి సమభాగములు వత్సనాభి 3 భాగములు మిరియాలు 8 భాగములు వీటినన్నియు



గుంటగలిజేరురసమున మర్దించి సేవించిన సమస్తములగు వాతరోగములు శ్వాస కఫము అగ్నిమాంద్యము ప్లీహా దగ్గు శూల యివియన్నియు నశించు. (ఇదియు వహ్నికుమార మనంబడు.)

## వాతవిధ్వంస రసము.

శ్లో॥ రసగంధంవిషంచైవ తామ్రలోహంసమాక్షికం। ఏతత్సర్వం
సమంయోజ్యంవిషంచద్విగుణంభవేత్।నేపాలంతాళకంచైవ
రసేనసహయోజయేత్। త్ర్యూషణంచసమంయోజ్యంసర్వ
మేకత్రకారయేత్। నిర్గుండీసూరణద్రావైర్భానోశ్చపయసస్త
థా।తత్కారీభృంగరాజశ్చతతోన్మత్తరసస్యచ। భావనాఖ
లుదాతవ్యాసప్తసప్తక్రమాదితః। ద్విగుంజంభక్షయేత్ప్రాత
ర్మరిచైశ్చసమన్వితం। జానుజంఘాకటిస్థానా నాదగుల్ఫాష్ఠ
శీర్షకం।మన్యాస్తంభంహనుస్తంభం త్రికస్తంభంచశుష్కకం।
జిహ్వాస్తంభంబాహుభవం త్రికస్తంభంచపాదజం। అధో
భాగేచయేవాతా స్సర్వాంగేవిచరంతియే। సర్వాన్వాతాం
జయేదాశుదైవ్యం నారాయణోయథా॥

తా॥ పాదరసము 1 భాగము గంధకము 1 భాగము వత్సనాభి 2 భాగములు తామ్రభస్మము 1 భాగము లోహభస్మము 1 భాగము మాక్షికభస్మము 1 భాగము నేపాళము 1 భాగము తాళకము 1 భాగము శొంఠి మిరియాలు పిప్పళ్లు యివి 3 న్ను 1 భాగము వీటిన్నియుచేర్చి వావిలి కంద జిల్లేడుపాలు తక్కేడు గుంటగలిజేరు వుమ్మెత్త వీటిరసముతో ప్రత్యేకముగ 7 సి మార్లు నూరి 2 గుంజములప్రమాణము మిరి యాలు చూర్ణముతో పుచ్చుకొనిన మోకాళ్లు పిక్కలు మొల తొడలు వెన్ను పాద ములు చీలమండలు పెదవి తల వీటియందునొప్పి పెడతల పెద్దనరము దవడలు వెన్నుకు క్రిందిభాగము వీటియందు స్తంభము శుష్కవాతము జిహ్వాస్తంభము బాహుస్తంభము పాదస్తంభము అధోభాగమందు జనించు వాయువులు సర్వవాయువులు వీటినన్నిటిని "నారాయణమూర్తి దారిద్ర్యమును నశింపంజేయుభంగి" నశింపంజేయు.

## సమీరపన్నగ రసము.

శ్లో॥ సూతంతాలకమాక్షికాయ సరజోగంధంసమాంశంకృతం।
పథ్యాత్ర్యూషణవహ్నిమంథసురసాశృంగీవిషంటంకణం।

క్షిప్త్వాఖల్వతలేచవారిసురసాముండీరసేమర్దితం ।
మాత్రావల్లమితాససైంధవయుతాశుంఠీతథాచిత్రకై ॥

తా॥ పాదరసము తాళకము స్వర్ణమాక్షికభస్మము లోహభస్మము గంధకము కరక శొంఠి మిరియాలు పిప్పళ్ళు కూరనెల్లి రాస్న తులసివేరు కర్కాటకశృంగి వత్సనాభి పేల్చినవెలిగారము వీటినన్నియు సమభాగములుగగ్రహించి తులసి బోడతరము వీటిరసమునందు మర్దించి 2 గురిగింజలంతమాత్రలుజేసి సైంధవలవణము శొంఠి చిత్రమూలము వీటిరసములతో సేవించిన వాతములు మానును.

రసేంద్ర చింతామణి.

శ్లో॥ సూతాత్పంచార్కతశ్చైకం కృత్వాపిష్టంసగంధకం ।
సూతాంశంనాగవల్యాశ్చద్రవైఃపిష్ట్వాప్రలేపయేత్ ।
తామ్రపృష్ఠేప్రతిప్తైతాంరుద్ధ్వాగజపుటేపచేత్ ।
ద్విగుంజంతూర్యషణేనార్ధ పపుర్వాతంసకంపకం ।
నిహన్తిదాహసంతాప మూర్ఛాపిత్తసమన్వితం ॥

తా॥ పాదరసము 5 భాగములు తామ్రభస్మము 1 భాగము గంధకము 5 భాగములు వీటినికజ్జలిచేసి తమలపాకులరసముతో మర్దించి తామ్రరేకులకు లేపనముజేసి యెండించి మూకుటియందునిచి చీలజేసి గజపుటంబిడి సాంగశీతలమునదీసి శొంఠి పిప్పలి మిరియాలుచూర్ణముతో సేవించిన దాహము సంతాపము మూర్ఛ పిత్తము వీటితోగూడిన అర్ధాంగవాతము కంపవాతము యివియన్నియు నశించు.

కాలకంట రసము.

శ్లో॥ వజ్రసూతాభ్రహేమార్కదక్షిమండంక్రమోత్తరం।మారితం
మర్ధయేదమ్లవర్గేణదివసత్రయం । త్రిక్షారంపంచలవణంమర్ది
తస్యసమంసమం।దత్వానిర్గుండికాద్రావైర్మర్దయేద్దివసత్రయం
శుష్కమేతద్విచూర్ణ్యాథ విషంచాస్యాష్టమాంశతః । టంక
ణంవిషతుల్యాంశందత్వాజంబీరజైద్రవైః। భావయేద్దినమేకం
తురసోయంకాలకంటకః । దాతవ్యస్సర్వరోగేషు సన్నిపాతే
విశేషతః।ద్విగుంజమార్ద్రకద్రావైర్ఘృతైర్వావాతరోగిణాం।
నిర్గుండీమూలచూర్ణంతుమాహిషాఖ్యంచగుగ్గులుం। సమాం



శంమర్దయేదాజ్యేతద్వటీకర్షసంమితా । అనుయోజ్యాఘృతై
ర్నిత్యం స్నిగ్ధముష్ణంచభోజనం । మండలాన్నాశయేత్సర్వా
న్వాతరోగాన్నసంశయః । సన్నిపాతేపిబేచ్చాను రవిమూల
కషాయకం ॥

తా॥ వజ్రము పాదరసము అభ్రకము బంగారు తామ్రము వుక్కు మండలోహము వీటిభస్మములు యేకోత్తరవృద్ధిగతీసుకొని ఆమ్లవర్గములతో 3 దినములు మర్దించి పిదప త్రిక్షారములు పంచలవణములు వీటిని దానికి సమభాగములుగవైచి నిర్గుండీరసమునందు 3 దినములుమర్దించి యెండించి చూర్ణించి పిదప వత్సనాభి పేల్చినవెలిగారము వీటిని ప్రత్యేకముగ చూర్ణమునకు 8 వ భాగముచేర్చి నిమ్మపండ్లరసమున 1 దినముమర్దించిన కాలకంటకరసమనంబడు. దీనిని 2 గురిగింజలయెత్తు అల్లపురసముతోగాని లేక నేతితోగాని లేక నిర్గుండీమూలచూర్ణము మహిసాక్షి గుగ్గులము వీటిని సమభాగములుగచూర్ణించి కర్షమాత్రము చూర్ణములో నెయ్యి చేర్చి నూరి దానితోగాని సేవించిన సర్వవాయువులునశించు. మరియు జిల్లేడువేళ్ల కషాయముతో సేవించిన సన్నిపాతములునశించు. ఇందుకుపథ్యము స్నిగ్ధముగను వుష్ణముగనునుండు అన్నము.

త్రిగుణాఖ్య రసము.

శ్లో॥ గంధకాష్టగుణంసూతం శుద్ధంక్షిప్త్వాగ్నినాక్షణం । పక్త్వావ
తార్యసంచూర్ణ్య చూర్ణతుల్యాభయాయుతం । సప్తగుంజ
మిదంఖ్యాదే ద్వర్ధయేచ్చదినేదినే । గుంజైకైకంక్రమేణైవ
యావత్స్యాదేకవింశతి॥క్షీరాజ్యశర్కరామిశ్రం శాల్యన్నం
పథ్యమాచరేత్ ।కఫవాతప్రశాంత్యర్థం నిర్వాతేనివసేత్సదా।
త్రిగుణాఖ్యోరసోనామ త్రిపక్షాత్కఫవాతనుత్ ॥

తా॥ గంధకము 8 భాగములు మందాగ్నిచేపచనజేసి అందు పాదరసము 1 భాగముచేర్చి క్షణమాత్రముఅగ్నిపైనునిచి దానికిసమము కరకచూర్ణముచేర్చి ప్రథమదివసమునందు 7 గురిగింజలయెత్తు 2 వ దినమందు 8 గురిగింజలయెత్తు యిటుల దినము వొక్కొకగురిగింజలయెత్తువంతున హెచ్చించుచు 21 గురిగింజలుయెత్తు అయ్యేవరకు సేవించి పాలు నెయ్యి శర్కర అన్నముభుజించి గాలిలేనిస్థళమందు సంచరించిన 3 పక్షములలో కఫవాతమును నశింపజేయును. ఇదియ (త్రిగుణాఖ్యరసమనంబడు.)

## విధూమవాతమునకు వాతారి రసము.

శ్లో॥ అష్టభాగారసస్యాపివిషతిందోస్తథైవచ।గంధకస్యతథైవాష్టౌ
కటుత్రయఫలత్రయం । వహ్నిపత్రకముస్తానాం వచాశ్వగంధ
యోరపి। రేణుకావిషకుష్ఠానాంపిప్పలీమూలకస్యచ।ఏకైకంతు
భవేద్భాగా మింద్రదారోస్తథైవచ । చతుర్వింశద్గుడేచాత్ర
వటకాచణకాకృతిః । వాతారిరసనామాయం విధూమవాత
నాశకం ॥

తా॥ శుద్ధిచేసిన పాదరసము 8 పలములు కుడితియందు 3 దినములు బాగుగ నానబెట్టి యెండించిన ముష్టిగింజలు 8పలములు గంధకము 8 పలములు శొంఠి పిప్పలి మిరియాలు కరక్కాయవలుపు తానికాయవలుపు వుసిరికపప్పు చిత్రమూలము ఆకుపత్రి తుంగముస్తలు వస పెన్నేరుగడ్డ రేణుకలు శుద్ధిచేసిన నాభి చెంగల్వకోష్ఠు పిప్పలీమూలము పాపటవేరు వీటిని చూర్ణించి ప్రత్యేకము 1 పలమువంతున గ్రహించి అందు 24 పలములు బెల్లమువైచి బాగుగమర్దించి శనగలంతమాత్రలుజేసి ఆవునెయ్యి మిరియాలచూర్ణము యీఅనుపానమునందు వొక్కొకమాత్రచొప్పున సేవించిన విధూమవాతము హరించు, ఇదియ (వాతారిరసమనంబడు.)

## ఏకాంగవాతమునకు స్పర్శారిరసము.

శ్లో॥ రసభాగోభవేదేకోగంధకోద్విగుణోమతః।ద్వాదశబ్రహ్మబీజా
నాంవిషతిందోస్తథైవచ।త్రిదినంకాంజికేక్షిప్త్వాశోధయేద్విష
తిందుకాః । ఏకీకృత్యతతశ్చూర్ణంమధునాలోడయేత్తతః ।
స్నిగ్ధంభాండేనిధాయాథ ధాన్యరాశౌవినిక్షిపేత్ । మాసా
నూర్ధ్వంతతస్తస్య ఖాదయేద్గుళికాద్వయం । ఏకాంగవాత
మత్యర్థంఖంచకంచవివర్జయేత్ ॥షణ్మాసేవతుసేవేతరసంస్పర్శా
రికాహ్వయం ॥

తా॥ శుద్ధిచేసినరసము 1 భాగము శుద్ధిచేసినగంధకము 2 భాగములు మోదుగవిత్తులు 12 భాగములు కలియందు 3 దినములు నానబెట్టిన ముష్టిగింజలు 12 భాగములు వీటినన్నియు ఖల్వమునందునిచి చూర్ణముజేసి తేనెవైచికలిపి నేతితోమాగిన కుండయందువైచి 1 మాసము ధాన్యరాశియందునిచి పిదప 2 గుళికలచొప్పున 6 మాసములు సేవించిన యేకాంగవాతము ఖంజవాతము యివి హరించు.



## కఫవాతారి రసము.

శ్లో॥ మృతశూతంతీక్ష్ణకాంతం తాళంమాక్షికగంధకం।తుల్యాంశం
మర్దయేత్ఖల్వే వాతారేరార్ద్రకోద్భవైః । భృంగజైఃకాక
మాచ్యుత్థైః గిరికన్యాద్రవైర్దినం । మర్దితంభాండగంరుధ్వా
పచేన్మందాగ్నినాదినం । వ్యోషాగ్నిగంధకవిషం సూరణా
భయటంకణం । సమాంశంచూర్ణితంమిశ్రంతుల్యాంశంపూర్వ
పాచితం । త్రిదినంమర్దయేద్ద్రావైర్ముండీనిర్గుండిభృంగజైః।
అష్టగుంజామితంఖాదేత్కఫవాతనికృంతనం ॥

తా॥ రసభస్మము లోహభస్మము కాంతభస్మము శుద్ధిచేసిన తాళకము హేమమాక్షికభస్మము శుద్ధిచేసినగంధకము వీటిని సమభాగములుగ ఖల్వమునందువైచి ఆముదపువేరు అల్లము గుంటగలిజేరు కాచాకు తెల్లగంటెన వీటిరసములతో ప్రత్యేకము వొక్కొకదినము మర్దించి ఘుటికలుజేసి కుండయందునిచి చీలమన్నుజేసి క్రమముగ మందాగ్నిచే 1 దినమువండి సాంగశీతలమునదీసి ఖల్వమునందువైచి చూర్ణించి దానికి సమముగ శొంఠి పిప్పలి మిరియాలు చిత్రమూలము శుద్ధగంధకము శుద్ధనాభి కందగడ్డ కరక్కాయలు పేల్చినవెలిగారము వీటిచూర్ణములనుకలిపి బోడతరము వావిలి గుంటగలిజేరు వీటిరసములతో 3 దినములు మర్దించి 8 గుంజములప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున అనుపానవిశేషములతో సేవించిన కఫవాతము నివర్తించు.

## జిహ్వాంగవాతాంకుశ రసము.

శ్లో॥ సూతంపంచపలంప్రోక్తం పలంస్యాత్తామ్రభస్మకం ।
జంబీరాణాంద్రవైఃపిష్టంసూతతుల్యంచగంధకం ।
నాగవల్లీరసైఃపిష్టం కాచేపిష్టంప్రకల్పయేత్ ।
రుధ్వాలఘుపుటేపాచ్యంతూర్యూషణేనసుమిశ్రితం ।
జిహ్వాంగకంపవాతార్తో భక్షయేత్తద్విగుంజకం ॥

తా॥ శుద్ధిచేసిన పాదరసము 5 పలములు తామ్రభస్మము 1 పలము శుద్ధగంధకము 5 పలములు వీటినన్నియు నిమ్మపండ్లరసము తమలపాకులరసము వీటిచే ప్రత్యేకముగ మర్దించి గాజుకుప్పెయందునిచి చీలమన్నుయిచ్చి లఘుపుటంబిడి సాంగశీతలమునదీసి ఖల్వమునందువైచి మరలమర్దించి శొంఠి పిప్పలి మిరియాలు వీటిచూర్ణమును సమముగచేర్చి 2 గురిగింజలయెత్తువంతున సేవించిన జిహ్వాంగవాతము కంపవాతము యివిహరించు.

## స్కంధవాతమునకు వాతముద్గరరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం టంకణంచమనశ్శిలా ।
ధూర్తబీజసమంఖల్వే హంసపాదిరసేనచ ।
మర్దితంకజ్జలీంకృత్వా శరావేసంపుటేపచేత్ ।
స్నుహిక్షీరేణసంమర్ద్య మత్స్యపిత్తేనభావయేత్ ।
గుంజామాత్రంప్రదాతవ్యం స్కంధవాతంవినశ్యతి ॥

తా॥ పాదరసము నాభి గంధకము పేల్చినవెలిగారము మణిశిల వుమ్మెత్తవిత్తులు వీటినన్నియు శుద్ధిజేసిన సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిఆకు రసముచే మర్దించి వుంటజేసి శరావమునందునిచి చీలజేసి వాలుకాయంత్రమున 4 ఝాములు వండి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి జెముడుపాలువైచి మర్దించి పిదప మత్స్యపిత్తముతో భావనజేసి గుంజాప్రమాణము మాత్రలుజేసి అనుపానవిశేషముచే సేవించిన స్కంధవాతము కంధరవాతము యివి నివర్తించు.

## పాదవాతమునకు స్వచ్ఛందనాయక రసము.

శ్లో॥ మృతసూతంమృతంలోహం గంధకంతాళమాక్షికం ।
పథ్యాశృంగివిషంత్రూష మగ్నిమంధంచటంకణం ।
తుల్యంఖల్వేదినంమర్ద్యం ముండీనిర్గుండిజద్రవైః ।
ద్విగుంజవటికాంఖాదే త్పాదవాతంవినశ్యతి ॥

తా॥ రసభస్మము లోహభస్మము శుద్ధగంధకము శుద్ధితాళకము హేమమాక్షికభస్మము కరక్కాయనలుపు కర్కాటకశృంగి శుద్ధిజేసిన నాభి శొంఠి పిప్పలి మిరియాలు కూరనెల్లి పేల్చినవెలిగారము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి బోడతరము వావిలి వీటిరసములచే 1 దినముమర్దించి 2 గురిగింజలంత ప్రమాణము మాత్రలు చేసి అనుపానవిశేషములతో సేవించిన పాదవాతము నివర్తించు.

## వస్తివాతమునకు స్వచ్ఛందభైరవ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రం హింగుళంబలితాళకం ।
తుల్యంతుల్యంఖల్వమధ్యే క్షిపేన్మర్ద్యందినత్రయం ।
హంసపాదికషాయేణ కుక్కుటీపుటపాచితం ।
చూర్ణంకృత్వాతతోదేయం మత్స్యకూర్మవరాహకే।



పిత్తేదినత్రయంభావ్యం మాషమార్ద్రానుపానతః ।
వస్థివాతంనిహంత్యాశు చాత్యుగ్రంనాశయేధ్రువం ॥

తా॥ రసము శుద్ధవసనాభి అభ్రకభస్మము శుద్ధఇంగిలీకము శుద్ధిచేసినగంధకము శుద్ధిచేసిన తాళకము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాదిఆకు కషాయముతో 3 దినములుమర్దించి కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి ఖల్వమునందువైచి చూర్ణముజేసి చేప తాబేలు అడవిపంది వీటిపిత్తములతో ప్రత్యేకముగనొక్కొక్కదినము భావనజేసి మినపగింజలంత మాత్రలుచేసి అల్లపురసముతో సేవింపుచుండిన మిగుల వుగ్రమైన వస్తివాతము నివర్తించు.

## శృంఖలవాతమునకు త్రిగుణాఖ్యరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధంచాభ్రకంచామ్లవేతసం। ద్వీదినంభావయేత్ఖల్వేహంసపాదిరసైస్తథా।కాచకుప్యాన్నివేశ్యాథ కుక్కుటీపుటపాచితం । భావితంమత్స్యపిత్తేన ద్విగుంజంభక్షయేత్సదా।అనుపానవిశేషేణ శృంఖలవాతనాశనం। పథ్యంక్షీరోదనందేయం నారికేళజలప్లుతం ॥

తా॥ శుద్ధిచేసినరసము శుద్ధిచేసిననాభి శుద్ధిచేసినగంధకము అభ్రకభస్మము ఆమ్లవేతసము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాదిఆకు రసముచే 2 దినములు మర్దించి గాజుకుప్పెయందునిచి కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి మరల ఖల్వములోవైచి చేపపిత్తమున భావనజేసి 2 గురిగింజలంత మాత్రలుజేసి వొక్కొక మాత్రచొప్పున వసకషాయమునగాని లేక వొరగొమ్మచెక్క రసము మిరియాలు వీటితోగాని సేవించిన శృంఖలవాతము హరించు. ఇందుకుపథ్యము పాలన్నము లేక టెంకాయపాలుసహితముగ అన్నము భుజించవలయు.

## శుక్లవాతమునకు ఫణిపతిరసము.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధం చాభ్రకంలోహభస్మకం ।
తామ్రభస్మసమంమర్ద్యం జంబనీరేణసంయుతం ।
ద్విదినంగుళికాకార్య కాచకుప్యాంవినిక్షిపేత్ ।
విలేప్యమృత్తికావస్త్రం వాలుకాయంత్రకేపచేత్ ।
షడ్యామాంతేసముద్ధృత్య గుంజామాత్రంప్రదాపయేత్ ।
అనుపానవిశేషేణ శుక్లవాతంనిహంతిచ ॥

తా॥ శుద్ధిచేసిన పాదరసము శుద్ధిచేసిన గంధకము అభ్రకభస్మము లోహభస్మము తామ్రభస్మము వీటిని సమభాగములుగ ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే 2 దినములు మర్దించి వుంటచేసి గాజుకుప్పెయందునిచి చీలచేసి యెండించి వాలుకాయంత్రమున 6 ఝాములువండి సాంగశీతలమునదీసి గురిగింజయెత్తు ఔషధమును తీటకోవిలవేళ్ళచూర్ణముతోగాని లేక మిరియాలచూర్ణములో నెయ్యిచేర్చిగాని సేవించిన శుక్లవాతము హరించు.

నష్టేంద్రియమునకు వాతాంతకరసము.

శ్లో॥ హేమార్క కాంతలోహాభ్రం సూతభస్మచ గంధకమ్ । వైక్రాంతం విద్రుమంచైవ తారంతాళ సమన్వితం । సుముహూర్తేఖల్వమధ్యే చిత్రమూలస్యచద్రవైః । చతుర్యామంచ సంమర్ద్యంఛాయాశుష్కంచకారయేత్ । కుక్కుటీపుటపాకేన సాంగశీతలముద్ధరేత్ । ఇదంచమూర్ణితంశ్లక్ష్ణం తదర్ధసూత భస్మకం । సూతతుల్యంమృతంతాళంసర్వంఖల్వేవిమర్దయేత్ । చిత్రకార్ద్రక నీరేణ నిర్గుండీ వారుణీద్రవైః । వాసాజంబక నీరేణ సప్తభావ్యం పృథక్పృథక్ । గుంజామాత్రం ప్రయోగేణ కణా మధ్వాజ్యసంయుతం । సుప్తవాతం వాతశూలం వేదనా వాతమేవచ । స్నాయుకంపంగాత్రభంగం పక్షఘాతం హనుగ్రహం । వాయోర్మూర్ఛాంచ తిమిరం వాతాశీతించ నాశయేత్ । వంధ్యాచలభతేగర్భం నష్టవీర్యం ప్రశస్యతే । వాతాంతకరసోనామ్నా సర్వరోగనివారకః । లోకోపకరణార్థాయ హ్యాశ్వినీదేవనిర్మితః ॥

తా॥ సువర్ణభస్మము తామ్రభస్మము కాంతభస్మము లోహభస్మము అభ్రకభస్మము రసభస్మము శుద్ధిజేసిన గంధకము వైక్రాంతభస్మము ప్రవాళభస్మము రజితభస్మము తాళకభస్మము వీటిని సమభాగములుగ సుముహూర్తమున ఖల్వమునందువైచి 4 ఝాములు చిత్రమూలరసముచే మర్దించి బిళ్ళజేసి నీడను యెండించి కుక్కుటపుటంబిడి సాంగశీతలమున దీసి సూక్ష్మముగచూర్ణించి చూర్ణమునకు సమము రసభస్మము తాళకభస్మము కలిపి చిత్రమూలము అల్లము వావిలి చాగ అడ్డసరము నిమ్మకాయ వీటిరసములతో ప్రతిదానిచే యేడేసిమార్లు మర్దించి గుంజామాత్రము మాత్రలుజేసి



పిదప పిప్పలిచూర్ణమునందు తేనెగాని లేక నెయ్యిగాని చేర్చి పూటకొకమాత్ర చొప్పున సేవించిన సుప్తవాతము వాతశూల వేదనాయుక్తమగు వాతము స్నాయువాతము కంపవాతము గాత్రభంగవాతము పక్షఘాతవాతము హనుగ్రహవాతము మూర్ఛావాతము తిమిరవాతము మొదలగు 80 వాతములు సమస్తరోగములు నశించుటయేగాక గొడ్రాలుగనుండు స్త్రీ గర్భమును ధరించు. నష్టవీర్యము సగావృద్ధినిజెందు. ఇది (అశ్వినీదేవతలచే నిర్మింపబడిన వాతాంతకరసమని బరంగు.)

సూతికావాతమునకు బడబానలరసము.

శ్లో॥ శుద్ధసూతంచైకభాగం తామ్రభస్మంచతత్సమం । ద్విభాగం గంధకంచైవత్రిభాగంచకటుత్రయం । వహ్నినామాచైకభాగం కోష్ఠభాగంచతత్సమం । జ్వాలాముఖీరసైర్మర్ద్యం బదరాస్థి ప్రమాణకం । బడబానలనామాయం సూతికావాతనాశనః ॥

తా॥ శుద్ధిచేసిన రసము 1 భాగము తామ్రభస్మము 1 భాగము శుద్ధిచేసిన గంధకము 2 భాగములు త్రికటుకములు 3 భాగములు చిత్రమూలము 1 భాగము చంగల్వకోష్ఠు 1 భాగము యిటుల వీటినన్నియూ ఖల్వమునందునిచి నెమలిచెక్కరసమున 1 దినము మర్దించి రేగుగింజలంతవటుకములుజేసి మినుపకట్టు వెల్లుల్లిరసముతో పూటకొకమాత్రచొప్పున సేవించినను లేక తీటకసిందవేళ్ళగసమునగాని లేక ములువెలగపట్టరసము మిరియాలచూర్ణముతోగాని సేవించిన ప్రసూతివాతము హరించు.

సూతికావాతమునకు వాతవిధ్వంసిరసము.

శ్లో॥ రసంగంధకం నాగవంగంచలోహం తథాతామ్రజం వ్యోమనిశ్చంద్రకంచ । కణాటంకణం శోమణంనాగరంవై పృథగ్భాగమేకంక్షిపేత్ఖల్వమధ్యే । తతోవత్సనాభంచతుష్కార్ధంభాగం దృఢంమర్దయేద్వ్యోషజైశ్చత్రివారం । వరాచిత్రకైర్మార్కకుష్ఠైస్త్రివారంపృథగ్భావయేత్సింధువారార్ద్రవాసైః । తథా మోహినీజంబనీరైఃపృథగ్వై మహావాతవిధ్వంసకోయం రసశ్చ । సమీరేచశూలేతథాశ్లేష్మరోగే గ్రహణ్యాంతథా సన్నిపాతేచమూకే । అపస్మారమాంద్యేచ శీతేచపిత్తేచ సప్లీహాదరేరుష్ణ రోగేచదద్యాత్ । స్త్రియసూతికావాతరోగేతథైవ ద్విగుంజంప్రదద్యాదిమంసూతరాజమ్ ॥

తా॥ శుద్ధిచేసినరసము శుద్ధగంధకము సీసభస్మము తగరభస్మము లోహభస్మము తామ్రభస్మము శుద్ధమగు అభ్రకభస్మము పిప్పళ్ళు పేల్చినవెలిగారము మిరియాలు శొంఠి యివి ప్రత్యేకము 1 భాగము శుద్ధిచేసిన వసనాభి $4\frac{1}{2}$ భాగము వీటినన్నిటిని ఖల్వమునందునిచి శొంఠి పిప్పలి మిరియాలు వీటికషాయము నేలతాడిగడ్డలరసము చిత్రమూలపురసము గుంటగలగరాకురసము చెంగల్వకోష్ఠుకషాయము వీనితో ప్రత్యేకము 3 సి మార్లు వావిలిఆకు అల్లము అడ్డసరము గంజాయిఆకు నిమ్మపండ్లు వీటిరసములతో ప్రత్యేకముగ వొక్కొకసారిమర్దించి గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకు 2 మాత్రలుచొప్పున అనుమానవిశేషములతో సేవింపుచుండిన వాతరోగము శూల శ్లేష్మరోగము గ్రహణి సన్నిపాతము మూకవాతము అపస్మారము అగ్నిమాంద్యము శీతపిత్తము ప్లీహోదరము కుష్ఠువు యివి హరించి. మరియు నక్కపీటాకురసములో పిప్పలిచూర్ణముగలిపి సేవించిన ప్రసూతివాతములు హరించు. ఇదియ వాతవిధ్వంసకరసమనంబడు.

## కటివాతమునకు వాతకేసరీరసము.

శ్లో॥ హింగుళంవత్సనాభంచ చక్రాంగింత్రికటుంవచాం ।
చిత్రమూలకషాయేణ సమభాగంవిమర్దయేత్ ।
డోలాయంత్రేపచేద్యామం కటివాతంనిహంతిచ ॥

తా॥ శుద్ధిజేసిన యింగిలీకము శుద్ధిజేసినవసనాభి కటుకరోహిణి త్రికటుకములు వస వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలపుకషాయముచే మర్దించి ముద్దజేసి డోలాయంత్రమున 1 యామమువండి సేవించిన కటివాతము హరించు.

## ఊరుస్తంభవాతమునకు వాతగజాంకుశ రసము.

శ్లో॥ అష్టభాగారసస్యాపి విషతిందోస్తథైవచ ।
గంధకస్యత్రిభాగంచ కటుత్రయఫలత్రయం ।
గుంజామాత్రంవటీంఖాదే దశీతీవాతనాశనం ।
వాతగజాంకుశోనామ్నా హన్త్యూరుస్తంభంనిహన్తిచ ॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము 8 భాగములు 3 దినములు కలియందు నానబెట్టిన ముష్టివిత్తులు 8 భాగములు శుద్ధిజేసినగంధకము 8 భాగములు త్రికటుకములు 3 భాగములు త్రిఫలములు 3 భాగములు వీటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముతో మర్దించి గురిగింజలంతప్రమాణము మాత్రలుజేసి పూటకు 3 మాత్రలుచొప్పున నెయ్యి



మిరియాలచూర్ణము యీఅనుపానముతో సేవించిన ఊరుస్తంభవాతము నివర్తించుటయేగాక అశీతివాతములుసగా నివర్తించు.

## కంపవాతమునకు విజయభైరవ రసము.

శ్లో॥ మృతసూతంమృతంతామ్రం మర్ద్యంగోకంటకద్రవైః ।
ఏకవింశతివారంచ శోష్యంపేష్యంపునఃపునః ।
చణమాత్రవటీంకుర్యాత్కంపవాతంవినాశయేత్ ॥

తా॥ రసభస్మము తామ్రభస్మము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి పల్లేరువేళ్ళరసముతోనూరి యెండించి యిటుల 21 దినములుజేసి శనగగింజలంత మాత్రలుజేసి నీడనుయెండించి దుంపరాష్ట్రతోగాని లేక నెయ్యి మిరియాలచూర్ణముతో గాని 6 మాసములుసేవించిన కంపవాతము హరించు.

## శీతవాతమునకు అగ్నికుమార రసము.

శ్లో॥ సూతభస్మైకభాగంచశుల్బభస్మతథైవచ । విషంచతత్సమం
గ్రాహ్యంగంధకంద్విగుణీకృతమ్ । త్రికటుత్రిఫలాచైవసర్వమేక
త్రమర్దయేత్ ।నిర్గుండిధావనీవహ్ని వ్యాఘ్రీపాతాళకంతథా ।
కర్కోటీకాకమాచీచఇంద్రవారుణికాతథా। ఏతేషాంస్వరసం
గ్రాహ్యంభావయేదేకవింశతి। రసోహ్యగ్నికుమారాఖ్యఃప్రత్య
క్షంపరమేశ్వరీ । సన్నిపాతేత్రిదోషేచ శీతాంగేవాతబంధనే ।
యమాలయస్యకర్తవ్యం సూచికాగ్రప్రమాణకం। సన్నిపాత
హరంచైవ శీతజ్వరనివర్తకం ॥

తా॥ రసభస్మము తామ్రభస్మము శుద్ధిజేసినవసనాభి యివిప్రత్యేకము 1 భాగము శుద్ధిజేసినగంధకము 2 భాగములు త్రికటుకములు 1 భాగము త్రిఫలములు 1 భాగము వీటినన్నియు ఖల్వమునందునిచి వావిలాకు నేలములకవేళ్ళు చిత్రమూలము యెఱ్ఱఆముదపువేళ్ళు దూసరితీగె గొడ్డుకాకర నల్లకాచి పాపటవేళ్ళు వీనిరసములతో 21 మార్లు మర్దించి భావనజేసి మినుపగింజలంతమాత్రలుజేసి అల్లపురసముతో సేవించిన సన్నిపాతము శీతాంగవాతము వాతపట్లు యివి హరించు. మరియు సన్నిపాతశీతజ్వరమువలన యమాలయమున కేగుట సిద్ధముగనుండువానియొక్క నడినెత్తియందు వెంట్రుకలు తీసి యీ అగ్నికుమారమునందు సూచ్యగ్రప్రమాణమును వునిచి రక్తముతోగలియువరకు వ్రేలితోబాగుగమర్దించిన వాడు జీవించు. (ఈ అగ్నికుమారరసము పరమేశ్వరునిచే పార్వతికి జెప్పంబడియె).

## ముఖవాతమునకు చతుర్ముఖ రసము.

శ్లో॥ మృతసూతాభ్రకంతుత్థం రాజావర్తంశిలాజితు ।
గుగ్గులుశ్చశిలాచైవం సమాంశంమధుమిశ్రితం ।
భక్షయేన్మాషమేకంతు ముఖవాతప్రశాంతయే ॥

తా॥ రసభస్మము అభ్రకభస్మ శుద్ధిచేసినమయిలుతుత్థము కలువురాయి శుద్ధిచేసినశిలాజిత్తు శుద్ధిచేసినగుగ్గిలము శుద్ధిచేసినమణిశిల వీటిని సమభాగములుగ తేనెతో మర్దించిన మినపగింజలంతమాత్రలుజేసి సేవించిన ముఖవాతము శమించు.

## అశీతివాతములకు కాలాగ్నిరుద్ర రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం మజామోదంఫలత్రయం । సర్జక్షారం
యవక్షారం వహ్నిసైంధవజీరకం। సౌవర్చలంవిళంగాని టంక
ణంచకటుత్రయం । విషముష్టిస్సర్వసమో జంబీరైర్మర్దయే
ద్దినం । మరీచమాత్రవటికా హ్యగ్నిమాంద్యంప్రణాశయేత్ ।
అశీతివాతజాన్ రోగాన్ గుల్మంచగ్రహణీగదాన్ ।రసఃకాలాగ్ని
రుద్రోయం పూజ్యపాదేననిర్మితః ॥

తా॥ రసము వసనాభి గంధకము వీటినిశుద్ధిజేసి అజామోదము త్రిఫలములు సజ్జక్షారము యవక్షారము చిత్రమూలము సైంధవలవణము జీలకఱ్ఱ సౌవర్చలవణము వాయువిళంగములు పేల్చినవెలిగారము త్రికటుకములు వీటినన్నియు సమభాగములుగచేర్చి చూర్ణముజేసి యింటుకు సమముగ శుద్ధిచేసిన విషముష్టిగింజలచూర్ణమును జేర్చి ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే 1 దినము మర్దించి మిరపగింజప్రమాణము మాత్రలుజేసి నెయ్యి మిరియాలచూర్ణము యీ అనుపానముతో సేవించిన అగ్నిమాంద్యము కుక్షివాతము మొదలగు 80 వాతములు గుల్మము గ్రహణి యివి నశించు.

## విలోమవాతమునకు వాతసమ్మోహన రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రం వ్యోషంగంధకటంకణం । సైంధవం
ధూర్తబీజంచతుల్యంతుల్యంవిచూర్ణయేత్ । త్రిదినంమర్దయే
త్ఖల్వే కారవల్లీరసేనచ। వజ్రమూషాంతరేక్షిప్త్వాకాచకుప్యా
మథాపివా । వాలుకాయంత్రకేపక్త్వా ద్వియామాంతేసముద్ధ
రేత్ । ఏతత్సర్వంసమాదాయ మత్స్యపిత్తేనభావయేత్ ।
మాషమాత్రంనిషేవేత హ్యనులోమంనిహన్తిచ ॥



తా॥ శుద్ధిచేసినరసము శుద్ధిచేసినవాభి అభ్రకభస్మము శొంఠి పిప్పలి మిరియాలు శుద్ధిచేసినగంధకము పేల్చినవెలిగారము సైంధవలవణము శుద్ధిచేసిన వుమ్మెత్తవిత్తులు వీటినన్నియు సమభాగములుగఖల్వమునందునిచి కాకరాకురసముచే 3 దినములు మర్దించి వజ్రమూషయందుగాని లేక గాజుకుప్పెయందుగానివైచి వాలుకాయంత్రమున 2 యామములువండి సాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి చేపపిత్తముతో భావనచేసి మినుపగింజలంత మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున తీటకసివిందవేళ్లరసముతో గాని వావిలిఆకురసముతోగానిజేర్చి సేవించిన అనులోమవాతము నివర్తించు.

## విలోమవాతమునకు సింహనాద రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం సమంమణిశిలారసం ।
దంతిబీజంసమంఖల్వే మర్దయేద్దివసద్వయం ।
కారవల్లీరసైస్సమ్యక్పుటపాకేచయోజయేత్ ।
ఉద్ధృత్యచూర్ణయేత్ఖల్వే ద్వియామంచానుపానతః ।
గుంజామాత్రంప్రదాతవ్యం విలోమవాతనాశనం ॥

తా॥ పాదరసము వసనాభి గంధకము మనుశిల కఫరి వీటినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ గ్రహించి వీటికిసమముగ నేలదంతివిత్తులచూర్ణమునుజేర్చి ఖల్వమునందునిచి కాకరాకుపసురుచే 2 దినములుమర్దించి పిదప 2 యామములు వాలుకాయంత్రమున వండి సాంగశీతలమునదీసి చూర్ణించి గుంజామాత్రము వావిలాకురసముతో గాని తీటకసివిందరసముతో గాని సేవించిన విలోమవాతము హరించు.

## పక్షఘాతమునకు కాలకంఠ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం మరీచంటంకణంకణా। ధూర్తబీజంచ
త్రిఫలాసమభాగంచఖల్వకే । తిందుకోబృహతీఫల్గుసోమవల్లీక
పిత్తకః । ఆర్ద్రకంభృంగరాజంచద్రవైర్భావ్యందినత్రయమ్ ।
కాచకుప్యాంవిలేప్యాథవాలుకాయంత్రకేపచేత్ । యామద్వ
యంచమందాగ్నౌసాంగశీతలముద్ధరేత్ । వారాహఛాగపిత్తేచ
భావయేచ్ఛదినద్వయం । గుంజామాత్రంప్రదాతవ్యంపక్షఘా
తంవినాశయేత్ । త్రికటుత్రిఫలాక్వాథమనుపానంపిబేత్సదా॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసినవసనాభి శుద్ధిజేసినగంధకము మిరియాలు పేల్చినవెలిగారము పిప్పళ్ళు శుద్ధిజేసిన వుమ్మెత్తవిత్తులు త్రిఫలములు వీటిని సమభాగ

ములుగ చూర్ణించి ఖల్వమునందువైచి నల్లతుమికి పెద్దములుక బ్రహ్మమేడి బావంచి విత్తులు వెలగ అల్లము గుంటగలగర వీటిరసములతో 3 దినములు మర్దించి గాజుకుప్పె యందునిచి చీలజేసి యెండించి వాలుకాయంత్రమున 2 యామములు మందాగ్నితో వండి స్వాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి అడివిపంది మేక వీటిచేదులతో 2 దినములు భావనజేసి గుంజామాత్రము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున త్రికటుకములు త్రిఫలములు వీటికషాయముతో సేవించిన పక్షాఘాతము నశించు.

## ఆతపవాతమునకు వాతశార్దూలరసము.

శ్లో॥ విషంసూతాభ్రికంగంధ వచాహింగుళసైంధవం ।
లవంగంపిప్పలీమూలం తుల్యంతుల్యంవిమర్దయేత్ ।
దినంహంసపదీద్రావైః కుక్కుటీపుటపాచితం ।
చూర్ణీకృతంతతోదేయ మనుపానవిశేషతః ।
ఆతపవాతనిర్ముక్తి స్తమసస్సూర్యోదయేయథా ॥

తా॥ శుద్ధిజేసిననాభి శుద్ధిజేసినరసము అభ్రకభస్మము శుద్ధిజేసిన గంధకము అతివస శుద్ధిజేసిన యింగిలీకము సైంధవలవణము మోడి వీటిని సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిఆకురసముచే 1 దినము మర్దించి కుక్కుటపుటంబిడి స్వాంగశీతలమునదీసి చూర్ణించి గుంజమెత్తు నెయ్యి మిరియాలచూర్ణముతో సేవించిన “ సూర్యుడు వుదయించుటచే అంధకారము యెటుల తొలుగునో ” అటుల ఆతపవాతము నశించు.

## అగ్నివాతమునకు వీరభద్రరసము.

శ్లో॥ మృతంసూతంమృతంతామ్రం మర్దయేత్కంటకీద్రవైః ।
ఏకవింశతివారంవై శోష్యంపేష్యంపునఃపునః ।
చణమాత్రాంవటీంఖాదే త్సర్వాంగేచాగ్నివాతకే ।
స్వర్ణక్షీరీవిషావహ్నిః వారిణాపేషయేత్సమం ।
ఈషన్మాత్రఘృతేపాచ్యం లేపాద్వాతోవినశ్యతి ॥

తా॥ రసభస్మము తామ్రభస్మము వీటిని ఖల్వమునందునిచి పల్లేరువేళ్ళకషాయముచే 21 మార్లునూరినూరియెండించి మాత్రలుజేసి సేవించుటయేగాక రెడ్డినానబాలు అతివస చిత్రమూలము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి వుదకముచేనూరి అందు కొంచముఘృతమునుకలిపివండి శరీరమునకు లేపనముజేసిన అగ్నివాతముశమించు.



## సుప్తవాతమునకు కనకసుందరరసము.

శ్లో॥ శుద్ధంచపాదరంశుల్బం గంధకంటంకణంకణా ।
కాకజంఘాకషాయేణ దినమేకంతుమర్దయేత్ ।
డోలాయంత్రేపచేద్యామం సమ్యక్తీవ్రాగ్నివాతతః ।
ఆర్ద్రికస్యానుపానేన మాషమాత్రంపిబేదను ।
సుప్తవాతంనిహంత్యాశు సర్వవాతనికృంతనః ॥

తా॥ శుద్ధిజేసినరసము తామ్రభస్మము శుద్ధిజేసిన గంధకము పేల్చినవెలిగారము పిప్పళ్ళు వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి వెలుమసంధివేళ్ళకషాయముతో 1 దినము మర్దించి ఘుటికలుజేసి డోలాయంత్రమునందు 1 ఝామము గాఢాగ్నిచే వండి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన సుప్తవాతము హరించుటయేగాక సర్వవాతములును నశించు.

## రక్తవాతమునకు రక్తవాతాంతకరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రిం విషంత్రికటుకంసమం ।
చిత్రమూలకషాయేణ దినంమర్ద్యంచవాసయా ।
అర్కమూలకషాయేణ దినంజంబీరనీరకైః ।
డోలాయంత్రేయామమాత్రం మాషమాత్రంచభక్షయేత్ ।
క్షీణవాతంనిహంత్యాశు రక్తవాతంవినాశయేత్ ॥

తా॥ శుద్ధిజేసిన రసము శుద్ధిజేసిననాభి అభ్రికభస్మము అతివస త్రికటుకములు వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయము అడ్డసరపాకురసము జిల్లేడువేళ్ళకషాయము నిమ్మపండ్లపులుసు వీటిచే నొక్కొకదినము మర్దించి ఘుటికలు జేసి డోలాయంత్రమునందు 1 యామము పచనజేసి మినుపగింజలంతమాత్రలుజేసి పూటకొకమాత్ర చొప్పున నీరుగొలిమిడికషాయముతో సేవించిన రక్తవాతమును నెయ్యి మిరియాలచూర్ణముతో సేవించిన క్షీణవాతమును నశింపంజేయు.

## ఖంజావాతమునకు వాతవజ్రరసము.

శ్లో॥ అభ్రికంగంధకంసూతం విషవ్యోషకసైంధవమ్ ।
హింగుళంచవిళంగంచ పిప్పలీమూలచిత్రకమ్ ।
దినంహంసపదీద్రావైః కుక్కుటపుటపాచితమ్ ।

చూర్ణంకృత్వాతతోదేయం హ్యనుపానవిశేషతః ।
మాషమాత్రంచ సేవేత. ఖంజావాతంవినాశయేత్ ॥

తా॥ అభ్రకభస్మము శుద్ధిజేసిన గంధకము శుద్ధిజేసినరసము శుద్ధిజేసిన వసనాభి శొంఠి పిప్పలి మిరియాలు సైంధవలవణము శుద్ధిజేసిన యింగిలీకము వాయువిడంగములు వాండి చిత్రమూలము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాదిరసరసముచే 1 దినము మర్దించి కుక్కుటపుటంబిడి స్వాంగశీతలమున దీసి చూర్ణించి మాషప్రమాణము నెయ్యి మిరియాలచూర్ణము వీటితో సేవించిన లేక దుంపరాస్న చూర్ణముతో సేవించినను ఖంజావాతము నివర్తించు. మరియు కళావాతమునకు దీనినే సేవింపవలయు.

స్త్యానవాతమునకు వాతోన్మూలరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం ధూర్తబీజంత్రిభిస్సమమ్ । పంచకోల
కషాయేణ మర్దయే ద్దివసద్వయం । మూషయో ర్భూధరే
పాచ్యం స్వాంగశీతంవిచూర్ణయేత్ । మత్స్యపిత్తేభావయేచ్చ
మర్దయేద్దివసద్వయం । పంచకోలకషాయేణ గుంజామాత్రం
ప్రదాపయేత్ । స్త్యానవాతంహరేచ్ఛీఘ్రంసర్వవాతవికారనుత్ ॥

తా॥ పాదరసము నాభి గంధకము వీటిని శుద్ధిజేసి వీటికి సమము శుద్ధిజేసిన వుమ్మెత్తచూర్ణముజేర్చి ఖల్వమునందువైచి పంచకోలములకషాయముచే 2 దినములు మర్దించి మూషయందునిచి మూతవైచి చీలజేసి యెండించి భూధరయంత్రమునందు పుటంబిడి స్వాంగశీతలమున దీసి చూర్ణించి చేపచేదుతో 2 దినములు భావనజేసి గుంజామాత్రము మాత్రలుజేసి పంచకోలకషాయముతో సేవించిన స్త్యానవాతము హరించుటయే గాక సర్వవాతములు సగా శీఘ్రముగ నివర్తించు.

గుల్ఫవాతమునకు ప్రాణవల్లభరసము.

శ్లో॥ రసంవిషంచాభ్రం గంధకంచమనశ్శిలా ।
మర్దితంపర్పటద్రావై ర్వజ్రమూషాంతరేక్షిపేత్ ।
భూధరేపుటపాకంచ స్వాంగశీతలముద్ధరేత్ ।
ఖల్వమధ్యేవినిక్షిప్య మత్స్యాజశిఖిపిత్తకైః ।
భావితంయామమాత్రంతు గుంజామాత్రంప్రదాపయేత్ ।
గుల్ఫవాతంనిహంత్యాశు సర్వవాతవికారనుత్ ॥



తా॥ శుద్ధిజేసినరసము వసనాభి అతివస అభ్రకభస్మము గంధకము మణిశిల వీటినన్నియు సమభాగములుగ గ్రహించి ఖల్వమునందువైచి పర్పాటకకషాయముతో 2 దినములు మర్దించి వజ్రమూషయందునిచి భూధరపుటంబిడి స్వాంగశీతలమునదీసి చేప మేక నెమిలి వీటిపిత్తములతో 1 యామము మర్దించి గురిగింజలంతేసిమాత్రలుజేసి అల్లపుస్వరసముతో సేవించిన గుల్ఫవాతము హరించుటయేగాక సర్వవాతములు సగానివర్తించు.

జంఘావాతమునకు లక్ష్మీవిలాసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం నేపాళందరదంసమం ।
చిత్రమూలకషాయేణ డోలాయంత్రేదినంపచేత్ ।
మత్స్యపిత్తేనసంశోధ్య ద్వియామంచవిమర్దయేత్ ।
స్నుహీక్షీరేదినంమర్ద్యం ద్విగుంజంభక్షయేత్సదా ।
జంఘావాతంనిహంత్యాశు హ్యనుపానవిశేషతః ॥

తా॥ రసము నాభి గంధకము నేపాళములు యింగిలీకము వీటిని సమభాగములుగ శుద్ధిజేసి ఖల్వమునందువైచి చిత్రమూలకషాయముతో 1 దినము మర్దించి డోలాయంత్రమునందు 1 దినము పచనజేసి స్వాంగశీతలమునదీసి చేపచేదుచే 2 యామములు బ్రహ్మజెముడుపాలతో 1 దినము మర్దించి 2 గురిగింజలంతమాత్రలుజేసి 6 నెలలు బోడతరపాకురసములో మిరియాలచూర్ణమువైచి సేవించిన జంఘావాతము నివర్తించు.

భ్రమణవాతమునకు విష్ణుపరాక్రమరసము.

శ్లో॥ శుద్ధపారదగంధంచటంకణంవిషమంసమం । త్రిక్షారంసైంధవం
తుల్యాంసర్వందుత్తూరజైర్ద్రవైః । మర్దితంగోళకీకృత్యకుక్కుటీ
పుటపాచితం । ఖల్వమధ్యేవినిక్షిప్యమత్స్యవారాహపిత్తకే ।
భావితంమాషమాత్రంచ దేయంశీతోదకంత్వను । సన్నిపాతే
జ్వరేశ్వాసే దోషేవిషమశీతకే । అపస్మారేధనుర్వాతే కంప
వాతేచమూర్ఛకే । తత్క్షణేన నిహంత్యాశు స్వేచ్ఛాపథ్యం
ప్రదాపయేత్ । మనుష్యాణాం హితార్థాయ సర్వరోగ
భయాపహః । విష్ణునాకథితఃపూర్వం రసోవిష్ణుపరాక్రమః ॥

తా॥ శుద్ధిజేసిన రసము శుద్ధిజేసిన గంధకము పేల్చినవెలిగారము శుద్ధిజేసిన వసనాభి సజ్జక్షారము యవక్షారము టంకణక్షారము సైంధవలవణము వీటిని సమభాగములుగ ఖల్వమునందువైచి వుమ్మెత్తాకురసముచే మర్దించి ఘుటికలుజేసి కుక్కుటపుటంబిడి

సాంగశీతలమునదీసి మరల చూర్ణించి చేప ఆడవిపంది వీటిపిత్తములచే భావనజేసి మినపగింజలంత మాత్రలుజేసి పూటకొకమాత్ర చొప్పున శీతోదకముతోగాని లేక శేల వేరుగంధముచేగాని లేక శ్రీగంధముతోగాని సేవించిన సన్నిపాతము జ్వరము శ్వాస విషమశీతదోషములు అపస్మారము ధనుర్వాతము కంపవాతము భ్రమణవాతము యివి యన్నియు హరించు. దీనికి యిచ్ఛాపథ్యంబిడిన సర్వరోగములను హరించు. మానవులకు హితముకలుగుటకై విష్ణుపరాక్రమమనురసము పూర్వము విష్ణువుచే నిర్మింపబడియె.

దండవాతమునకు విజయభైరవ రసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం మరీచంనాగరంసమం।త్రిక్షారంపంచ
లవణం పేషయేదార్ద్రికద్రవైః।కాచకుప్యంతరేక్షిప్త్వా శనై
ర్మృద్వగ్నినాపచేత్ । సాంగశీతంసముద్ధృత్య దశమాంశం
విషంక్షిపేత్ । సూక్ష్మచూర్ణంకృతంఖల్వే గుంజామాత్రం
ప్రదాపయేత్।ఆర్ద్రికద్రవసంయుక్తం దండవాతవినాశయేత్॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసిననాభి శుద్ధిజేసినగంధకము మిరియాలు శొంఠి సజ్జక్షారము యవక్షారము టంకణక్షారము సైంధవలవణము సౌవర్చలవణము బిడాలవణము కాచలవణము సముద్రలవణము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి అల్లపురసముతో 1 దినముమర్దించి గాజుకుప్పెయందునిచి చీలజేసి యెండించి 8 యామములు మృద్వగ్నితో పచనచేసి సాంగశీతలమునదీసి దానికి పదింటనొకభాగము శుద్ధిజేసిన నాభిజేర్చి బాగుగనూరి గుంజాప్రమాణము అల్లపుస్వరసముతో సేవించిన దండవాతము నివర్తించు.

మందవాతమునకు కాలకంటక రసము.

శ్లో॥ శుద్ధసూతంమృతంగంధం చాభ్రికంతీక్ష్ణతామ్రకం ।
హంసపాదిరసైర్మర్ద్యం కాచకుప్యాంనివేశయేత్ ।
వాలుకాయంత్రకేపాచ్యం షడ్యామాంతేసముద్ధరేత్ ।
మాషమాత్రప్రయోగేణ మందవాతోవినశ్యతి ॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసినగంధకము అభ్రికభస్మము లోహభస్మము తామ్రభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిఆకురసముచే 1 దినముమర్దించి గాజుకుప్పెయందునిచి చీలజేసి వాలుకాయంత్రమున 6 యామములువండి సాంగశీతలమునదీసి మినుపగింజంత మినుపకట్టు వెల్లుల్లిరసము వీటితో సేవించిన మందవాతము నశించు.



కోష్ఠవాతమునకు స్వచ్ఛందభైరవరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంగంధం నేపాళవిషచిత్రకం ।
అర్కమూలకషాయేణ మర్దయేద్యామమాత్రకం ।
డోలాయంత్రేపచేద్యామం గుంజామాత్రప్రదాపయేత్ ।
కోష్ఠవాతవినాశస్స్యా త్సర్వవాతవికారనుత్ ॥

తా॥ శుద్ధిజేసిరసము శుద్ధిజేసిననాభి శుద్ధిజేసినగంధకము శుద్ధిజేసిన నేపాళములు అతివస చిత్రమూలము వీటినన్నియు సమభాగములుగచేర్చి ఖల్వమునందువైచి జిల్లేడు వేళ్లకషాయముతో 1 యామముమర్దించి డోలాయంత్రమునందొక యామము వండి గుంజాప్రమాణముసేవించిన కోష్ఠగతవాతము నివర్తించుటయేగాక సర్వవాతములు నశించు.

గుల్మవాతమునకు త్రివిక్రమరసము.

శ్లో॥ శుద్ధసూతామృతంతామ్రం శిలాతాళంచగంధకం ।
కుష్ఠంమహాబలాపథ్యా శిఖికంఠివిదారికా ।
ఏరండతైలసంయోజ్య దినమేకంతుమర్దయేత్ ।
పునర్నవాద్రవేణైవ హ్యనుపానేనవైతథా ।
గుంజామాత్రాంవటీంఖాదే గుల్మవాతనిబర్హణామ్ ॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసిననాభి తామ్రభస్మము శుద్ధిజేసిన మనుశిల శుద్ధిజేసినతాళకము శుద్ధిజేసినగంధకము చెంగల్వకోష్టు ముత్తవపులగవేరు కరక్కాయలు శుద్ధిజేసినమయిలుతుత్థము నేలగుమ్మడుగడ్డ వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి ఆముదమువైచి 1 దినముమర్దించి గురిగింజలంతమాత్రలుజేసి పూటకొకమాత్ర చొప్పున గలిజేరురసముతో సేవించినగుల్మవాతము హరించు.

దధివాతారి రసము.

శ్లో॥ రసగంధకనేపాళం సమంఖల్వేవిమర్దయేత్ ।
చిత్రమూలకషాయేణ డోలాయంత్రేణపాచయేత్ ।
గుంజామాత్రంపాయయేత్తు దధివాతంవినశ్యతి ॥

తా॥ రసము గంధకము నేపాళములు వీటినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందువైచి చిత్రమూలకషాయముచే 1 దినముమర్దించి డోలాయంత్రమున వండి గురిగింజయెత్తుసేవించిన దధివాతము నివర్తించు.

## ఊర్ధ్వవాతమునకు వాతారిరసము.

శ్లో॥ క్రమోత్తరగుణంశుద్ధం రసంగంధం ఫలత్రయమ్ । చిత్రకం
గుగ్గులుంమర్ద్యం పంచైరండకతైలకైః । పున్నాగంబృహతీ
యుగ్మం దేవదారుసుచూర్ణకం । ఏతత్సర్వౌషధ సమం
మర్దయేద్యామమాత్రకం । కర్షంఖాదేత్పిబేత్క్వాథం నాగరై
రండమూలజం । అభ్యజ్యైరండ తైలేన పృష్ఠే స్వేదంచ
కారయేత్ । విరేచనం భవేత్తేన స్నిగ్ధముష్ణంచభోజయేత్ ।
రసోవాతారినామాయ మూర్ధ్వవాతంచనాశయేత్ ॥

తా॥ శుద్ధిజేసినరసము 1 భాగము శుద్ధగంధకము 2 భాగములు కరక్కాయ 3 భాగములు తానికాయ 4 భాగములు ఉశిరికపప్పు 5 భాగములు చిత్రమూలము 6 భాగములు శుద్ధిజేసిన గుగ్గిలము 7 భాగములు వీటినన్నియు ఖల్వమునందునిచి 5 భాగములు ఆముదముబోసి మర్దించి పిదప దానికి సమముగ సురపొన్న నేలములక వాకుడు దేవదారు వీటిచూర్ణముకలిపి 1 యామముమర్దించి కర్షప్రమాణములుగ వటుకములుజేసి పూటకొకమాత్రచొప్పున ఆముదపువేళ్ళకషాయమునందు సేవించి ఆముదముతో అభ్యంజనమును స్వేదస్రావమగునటుల మర్దనమునుజేయించిన వూర్ధ్వవాతము నివర్తించు.

## శుంఠీ చూర్ణము.

శ్లో॥ లఘుశుంఠీకృతంచూర్ణం పలసప్తమితంబుధైః ।
తత్సమంగోఘృతందత్వా భర్జయిత్వాతతోబుధః ।
శుంఠీసమంరసోనంచ పిష్ట్వాతత్రవినిక్షిపేత్ ।
పక్షాఘాతంహనుస్తంభం కటిభంగంతథైవచ ।
బాహుపీడాంజయేత్తీవ్రాం వాతరోగంచనాశయేత్ ॥

తా॥ శొంఠిచూర్ణము 28 తులములు నేతితో వేయించి వెల్లుల్లి 28 తులములు నూరి కలిపి అగ్నిపుష్టిసెరిగి సేవించిన పక్షాఘాతము హనుస్తంభము కటిభంగము బాహుపీడ వాతరోగము వీటినన్నిటిని నశింపంజేయు.



## నారాచ చూర్ణము.

శ్లో॥ కర్షమాత్రాభవేత్కృష్ణా త్రివృతాస్యాత్పలోన్మితా ।
ఖండాదపిపలంగ్రాహ్యం చూర్ణమేకత్రకారయేత్ ।
మధునాక్షమితంలిహ్యా చూర్ణమాధ్మాననాశనమ్ ॥

తా॥ పిప్పళ్లు 1 తులము తెగడ 4 తులములు వీటినిచూర్ణించి 4 తులములు ఖం: శర్కరజేర్చి $\frac{1}{4}$ తులము చూర్ణమువంతున తేనెతో సేవించిన ఆధ్మానవాయువు నశించు.

## హింగ్వాది చూర్ణము.

శ్లో॥ హింగుగ్రంధికధాన్యజీరకవచా చవ్యాగ్నిపాఠాశఠీ ।
వృక్షామ్లంలవణత్రయంత్రికటుకం క్షారద్వయందాడిమం ।
పథ్యాపౌష్కరవేతసామ్లహపుషా జాజ్యస్తదేభిఃకృతం ।
చూర్ణంభావితమేతదార్ద్రికరసై స్స్యాద్బీజపూరద్రవైః ॥

తా॥ ఇంగువ మోడి ధనియాలు జీలకఱ్ఱ వస చవ్యము చిత్రమూలము అగలు శొంఠి కచోరములు చింతబెరడు సైంధవలవణము బిడాలవణము పుప్పు శొంఠి మిరియాలు పిప్పళ్ళు యవక్షారము వెలిగారము దాడిమీఫలము కరక్కాయ పుష్కరమూలము ఆమ్లవేతసము బోడతరము జీలకఱ్ఱ వీటినన్నియు సమముగచూర్ణించి అల్లపురసము మాదీఫలరసము వీటిచే భావనజేసి యోగ్యమగు అనుపానముతో సేవించిన వాతరోగములు నశించు.

## రాస్నాది చూర్ణము.

శ్లో॥ రాస్నాశతావరీ దారు కంకోలం లాంగలీకణా । రక్తచందన
మంజిష్ఠా వృద్ధి స్సైంధవపద్మకమ్ । అశ్వగంధా వృతాపాఠా
ముస్తైలా శాలిపర్ణికా । శతపుష్పాజ మోదాచ శుంఠీకుష్ఠ
సమాంశతః । సంఘృష్టం చూర్ణమేతేషాం భక్షితం తప్త
వారిణా । త్వగస్థిస్నాయుసంభూతం మారుతంహంతివేగతః ॥

తా॥ రాస్న శతావరి దేవదారు తక్కోలములు నీటిపిప్పళ్ళు పిప్పళ్ళు రక్తచందనము వృద్ధియనెడు ఓషధి సైంధవలవణము తామరతూండ్లు పెన్నేరుగడ్డ తిప్పతీగ అగలుశొంఠి తుంగముస్తెలు యేలకులు ముయ్యాకుపొన్న సదాప అజామోదము శొంఠి కోష్ఠము వీటినన్నియు సమముగచూర్ణించి వేడినీళ్ళతో పుచ్చుకొనిన త్వగ్గతవాతము అస్థిగతవాతము స్నాయువాతము యివియన్నియు నశించు.

## శిగ్రుమూలాది చూర్ణము.

శ్లో॥ శిగ్రుమూలకణారాస్నా శుంఠీగోక్షురసైంధవమ్ ।
వహ్నిశ్చైరండమూలంచ హ్యేభిఃషాంచూర్ణసంభవామ్ ।
గుటికాంప్రత్యహంతాసా మేకైకాంభక్షయేధ్రువమ్ ।
సర్వాంగకుపితోవాయుః శమంయాత్యతివేగతః ॥

తా॥ మునగవేరు పిప్పళ్ళు రాస్నా శొంఠి పల్లేరు సైంధవలవణము చిత్రమూలము ఆముదపువేరు వీటినన్నియు చూర్ణించి ఘుటికచేసి సేవించిన సర్వాంగముల యందు కుపితమగువాయువు అతివేగముగ శమించు.

## అజామోదాది చూర్ణము.

శ్లో॥ అజామోదాకణారాస్నా గుడూచీవిశ్వభేషజం ।
శతపుష్పాశ్వగంధాచ శతమూలీసమాంశతః ।
సుశ్లక్ష్ణంచూర్ణమేతేషాం భక్షితంసర్పిషాసహ ।
హృత్కుక్షికోష్ఠకంఠస్థం మారుతంహంతివేగతః ॥

తా॥ ఓమము పిప్పళ్ళు రాస్న తిప్పతీగ శొంఠి సోపు పెన్నేరుగడ్డ చల్లగడ్డ వీటిని సమభాగములుగ చూర్ణించి నేతితో సేవించిన హృద్గత కుక్షిగత కోష్ఠగత కంఠగతవాతములు అతివేగముగ నశించు.

## కుష్ఠాది చూర్ణము.

శ్లో॥ కుష్ఠంకేంద్రయవాపాఠా పావకోతివిషానిశా ।
ఏతేషాంచూర్ణముష్ణాంబు పీతంహంత్యనిలాన్బహూన్ ॥

తా॥ కోష్ఠము కొడిశపాలవిత్తులు అగలుశొంఠి చిత్రమూలము అతివస పసపు వీటినన్నిటిని సమముగచూర్ణించి వేడినీళ్ళతో పుచ్చుకొనిన సమస్తవాతవికారములను నశింపంజేయు.

## ధూమవాతమునకు త్రిఫలాదిచూర్ణము.

శ్లో॥ ఏరండతైలంత్రిఫలా గోమూత్రంచిత్రకంవిషమ్ ।
ఏకమాసంఘృతైఃపానం ధూమవాతంవినాశయేత్ ॥

తా॥ కరక్కాయలు తానికాయలు ఉసిరికపచ్చు చిత్రమూలము అతివస వీటిని సమభాగములుగజేర్చి చూర్ణించి ఆముదము గోమూత్రము నెయ్యి యీఅనుపానము లందు 1 మాసము సేవించిన ధూమవాతము నివర్తించు.



## స్నాయువాతమునకు భృంగరాజచూర్ణము.

శ్లో॥ తాపసద్రుమమూలస్య త్వక్పిప్పల్యాదిచూర్ణితాపునః ।
క్రమాత్తతర్ధంమరిచం తదర్ధంచలవంగకమ్ ।
సర్వంసమాంశకంచూర్ణం శర్కరాసహితంభజేత్ ।
ఉష్ణోదకేనసమ్మిశ్రం మధవాఘృతసంయుతమ్ ।
సవాతపిటకాన్హంతి వివిధాన్వాతసంభవాన్ ।
నాశయేన్నాత్రసందేహో ముక్తకంచూరగాఇవ ॥

తా॥ గారచెట్టువేళ్ళచూర్ణము 1 భాగము మిరియాలచూర్ణము $\frac{1}{2}$ భాగము లవంగపుచూర్ణము $\frac{1}{4}$ భాగము వీటినన్నియు నేకముగజేర్చి ఇందుకుసమము చక్కెరవైచి పూట వొకటికి $1\frac{1}{2}$ తులము చొప్పున వేడినీళ్ళతోగాని లేక ఆవునేతితోగాని సేవించిన వాతమువలన జనించిన పిటకములుమాని శరీరము కూసము విడిచిన పామువలె నగు.

## భోగవాతమునకు ఏరండమూలచూర్ణము.

శ్లో॥ స్థూలైరండకమూలస్య కర్షంఘృష్ట్వాజలైఃపిబేత్ ।
భోగవాతవికారంచ సర్వవాతంచనాశయేత్ ॥

తా॥ పెద్ద ఆముదపువేళ్ళను చూర్ణించి కర్షప్రమాణము పాచినీళ్ళలోకలిపి 40 దినములు సేవించిన భోగవాతము సర్వవాతములు హరించు.

## మలబద్ధవాతమునకు వాకుచ్యాదిచూర్ణము.

శ్లో॥ శతశోభావితంమూత్రం భావయేత్తేనవాకుచిమ్ ।
పలద్వయంశారిబాచ తథాకృష్ణతిలాన్వితమ్ ।
కైడర్యంశంఖపుష్పీచ సమభాగంవిచూర్ణయేత్ ।
ఉష్ణోదకేపిబేచ్చూర్ణం మలబద్ధంవినాశయేత్ ॥

తా॥ భావంచివిత్తులు 2 పలములు గూడపాలవేరు నల్లనువ్వులు పెద్దమానుచెక్క కట్లచెక్క వీటినన్నియు సమభాగముగచూర్ణించి బాగుగ వడియకట్టిన మేకపంచితమున భావనచేసి వుష్ణోదకలోవైచి సేవించిన మలబద్ధవాతము నివర్తించు.

## ముఖవాతమునకు విళంగాదిచూర్ణము.

శ్లో॥ విళంగహింగ్వపామార్గ బీజనక్తాహ్వసర్షపైః ।
అగ్నింపురస్తాన్నిక్షిప్య ముఖవాతేచధూపయేత్ ॥

తా॥ వాయువిళంగములు యింగువ వుత్తరేణువిత్తులు కానుగవిత్తులు ఆవాలు వీటినన్నియు చూర్ణించి పొగవేసిన ముఖవాతము నివర్తించు.

## పథ్యాది గుగ్గులు.

శ్లో॥ పథ్యావిభీతామలకీఫలానాం శతంక్రమేణద్విగుణాభివృద్ధమ్ ।
ప్రస్తేనయుక్తంచపలంకషాణాం ద్రోణేజలేసంస్థితమేకరాత్రం ।
అర్ధావశేషంక్వథితంకషాయం భాండేపచేత్తత్పునరేవతాహే।
అమూనివస్త్రారవతార్యదద్యాద్ద్రవ్యాణిసంచూర్ణ్యపలార్థకానీ।
విడంగదంతీత్రిఫలాగుడూచీ కృష్ణాత్రివృన్నాగర కోషణాని ।
యథేష్టచేష్టస్య వరస్యశీఘ్రం హిమాంపానానిచ భోజనాని ।
నిషేవ్యమాణోతి నిహంతిరోగాన్ సగృధ్రసీంనూతన ఖంజ
తాంచ । ప్లీహానముగ్రంజఠరాణిపంగు పాండుత్వకండూవమి
వాతరక్తం । పథ్యాదికోగుగ్గులురేషనామ్నా ఖ్యాతఃక్షితావ
ప్రతిమప్రభావః। బలేననాగేంద్రసమంమనుష్యం జవేనకుర్యా
త్తురగేనతుల్యం । ఆయుఃప్రకర్షం విదదాతిచక్షు ర్బలంతథా
పుష్టి కరోవిషఘ్నః । క్షతస్యసంధాన కరోవిశేషా ద్రోగేషు
శస్త్ర స్నకలేషుతద్జ్ఞైః ॥

తా॥ కరక్కాయలు 100 తాండ్రకాయలు 200 వుశిరికకాయలు 400 కణ గుగ్గులు 64 తులములు వీటినన్నియు 1024 తులములు వుదకములో రాత్రి నానబెట్టి వుదయమున పొయిమీదబెట్టి $\frac{1}{2}$ భాగము మిగులునటుల కాచి అందుండు వుదకమున వడియగట్టి యినపబాణలియందువైచి బాగుగకాచి దించి అందు వాయువిళంగములు దంతిమూలము కరక తాండ్ర వుశిరికలు తిప్పతీగ పిప్పళ్లు తెగడ శొంఠి మిరియాలు యివి ప్రత్యేకముగ 2 తులములయెత్తు చూర్ణమునువైచిన సిద్ధమగు. దీనిని సేవించి యథేచ్ఛభోజనము శీతోదకపానము యథేష్టాచరణము జేసినను గృధ్రసి నూతనఖంజత్వము ప్లీహ జ్వరము పంగుత్వము పాండు దురద వాంతి వాతరక్తము వీటినన్నిటిని నశింపజేయుటయేగాక యేనుగవంటిబలము గుఱ్ఱమువంటివేగము ఆయుర్వృద్ధి నేత్రపాటవము శరీరపుష్టి వీటిని గలుగంజేయు. మరియు నరుకుడుదెబ్బలను మాన్పుటయే గాక విషదోషములు సమస్తరోగములు వీటిని నిశింపంజేయు. (ఇదియు మహాప్రభావముగల పథ్యాదిగుగ్గులని బరంగు.)



## ద్వాత్రింశక గుగ్గులు.

శ్లో॥ త్రికటు త్రిఫలాముస్తం విడంగం చవ్యచిత్రకౌ । వచైలాపిప్పలీ
మూలం హపుషాసురదారుచ । తుంబరుం పౌష్కరంకుష్ఠం
విషాచ రజనీద్వయమ్ । బాహ్లీకాజీరకంశుంఠీ శతపత్రాదురా
లభా । సౌవర్చలం విడంగంచ క్షారా ద్విరదపిప్పలీ । సైంధ
వంచ సమానానీ తుల్యం దత్వాచగుగ్గులుం । సాధయిత్వా
విధానేన కోలమాత్రాం వటీంచరేత్ । ఘృతేన మధునాలాపి
భక్షయేత్తామహర్ముఖే । ఆమంహన్యా ద్గుదావర్త మంత్ర
వృద్ధింగుదకృమీన్ । మహాజ్వరోపసృష్టానాంభూతోపహత
చేతసామ్ । అనాహోన్మాద కుష్టాని పార్శ్వశూల హృదా
మయాన్। గృధ్రసీంచహాను స్తంభంపక్షాఘాతాపతానకాన్।
శోఫప్లీహా సమత్యుగ్రం కామలా మపచీంతథా । నామ్నా
ద్వాత్రింశకోహ్యేష గుగ్గులుః కథితోమహాన్ । ధన్వంతరి
కృతోయోగః సర్వరోగ నికృంతనః ॥

తా॥ శొంఠి మిరియాలు పిప్పళ్లు కరక తాండ్ర వుశిరికలు తుంగముస్తలు వాయువిళంగములు చవ్యము చిత్రమూలము వస యేలకులు మోడి బోడతరము దేవదారు తుంబురుయ సెడుగ్రంథ్యము పుష్కరమూలము కోష్ఠము అతివస పసపు మానిపసపు మెట్టతోటకూరవేరు జీలకఱ్ఱ శొంఠి శతపత్రి తీటకసిందవేరు సూరుతునల్లవుప్పు వాయువిళంగములు యవక్షారము సజ్జక్షారము గజపిప్పలి సైంధవలవణము యివి యన్నియు నొక్కొక్కభాగము వీటికన్నిటికి సమంగుగ్గిలమువైచి సంప్రదాయప్రకారముగ ఔషధముసిద్ధపరచి రేగుపండంత గుటికలుజేసి తేనె లేక నెయ్యి అనుపానముతో ప్రాతఃకాలమువసేవించిన ఆమము వుదావర్తము అండవృద్ధి గుదకృమి మహాజ్వరము భూతబాధ ఆనాహము వున్మాదము కుష్ఠము పార్శ్వశూల హృద్రోగము గృధ్రసీ హనుస్తంభము పక్షాఘాతము అపతానకము శోష ప్లీహ కామిల అపచి యివియన్నియు నశించు. దీనిని ద్వాత్రింశగుగ్గులయని జెప్పెదరు. సర్వరోగములు నివర్తించుటకై ధన్వంతరిచే నిర్మింపబడియె.

## షడశీతి గుగ్గులు.

శ్లో॥ సైర్యయాసవిషాధారు వ్యాఘ్రీయుక్చవికాంన్వృషః । కృష్ణా
బ్రోగ్రాఘునాభీరు వాట్యాలామిశివల్లరీ । పథ్యాంశుంఠీచ్ఛిన్న

రుహా శతావరగ్వధగోక్షురం । విశాఖా మోదకీతిక్తగ్రంధిభార్జ్గీవిదారికా । అలంబుషాహస్తికర్ణీ వస్తగంధావిషాణికా । శివాక్షుం ముసలీకొంతీ కాకోలీ దీప్యయుగ్మకమ్ । త్రివృద్దంతీ శిఖిశృంగీ కోకిలాక్షో దురాలభా । పంచమూలం మహాద్వీరతరుః కుష్ఠంచజోంగకమ్ । జాతీపత్రీఫలైలంచ కేసరం త్వక్కిరాతకమ్ । కుంకుమం దేవకుసుమం విశాలా నిశిసైంధవమ్ । మందారమూలం కృమిజిద్దేమదుగ్ధా రవిప్రియా । గజపిప్పల్యపామార్గా వానరీ నక్తమూలకమ్ । ఏతైస్సమా రసాచాభా ద్విగుణాతైః పురస్సమః । సూతగంధక హింగూలం టంకణం లోహమభ్రికమ్ । శుల్బంవంగం సూతభస్మ నాగంతాప్యమయోరజః । మిాలితం పురపాదంచ సర్వమేకత్రకారయేత్ । పచేచ్చతుర్గుణేక్వాథే పురం షట్కటుజేపురా । తుర్యాంశశోషితేక్వాథేపూతేచాత్రవినిక్షిపేత్ । చూర్ణానిపురముఖ్యాని పాచయేన్మృదువహ్నినా । యావద్ఘన తరంతావ ద్వటికాః కారయేత్తతః । స్వర్ణప్రమాణా సేవ్యాస్తా మధుసర్పిస్సమన్వితాః । సప్తధాతుగతాన్వాతాన్ సిరాస్నాయ్వస్థిసంధిగాన్ । శామాన్నిరామాన్సంసృష్టాన్ శ్లేష్మజాన్ హంతి కేవలాన్ । యక్ష్మాణమగ్నిమాంద్యంచ జ్వరంధాతు గతంతథా । గుల్మజానూరుకట్యూరూ దరహృత్కుక్షికక్షగాన్ । అంసమన్యాహనుశ్రోత్ర భూలలాటాక్షి శంఖగాన్ । ప్రమేహం మూత్రకృచ్ఛ్రంచ శూలమధ్మానమశ్మరీం । కింపునర్భేదకాన్వాతాన్ప్రింత్యంగస్థాన్ జయత్యలం । గుగ్గులుష్షడశీతిర్వై నామ్నా భోజేనకీర్తితః । క్షీయమాణేనశిష్యేణ ప్రార్థితేనఃపునఃపునః । సపషరాజయోగోయం నదేయోయస్యకస్యచిత్ । వత్సరేణాస్యయోగేన షండోపి ప్రమదాప్రియః । వాజీకరణ మన్యచ్చ పరంనాస్మాద్విశేషతః । గుణోస్య సేవనాన్నిత్యం యోస్యాత్సోస్యాద్భ్రిమిమికిమ్ ॥



తా॥ తెల్లగోరింట తీటకసింద దేవదారు ములుక చవ్యము అడ్డసరము పిప్పళ్లు తుంగముస్తలు వస ధనియాలు చల్లగడ్డ చుట్టూముట్టి పెద్దసోపు కరక శొంఠి తిప్పతీగ కచ్చూరములు రేలగిజరు పల్లేరు గలిజేరు మోదకీ కటుకరోహిణి మోడి గంటుభారంగి నేలగుమ్మడు ముండి ఆముదపువేరు అజామోదము కర్కాటకశృంగి పుశిరికవలుపు నేలతాడిగడ్డ రేణుకవిత్తులు కాకోళి వోమము ఖురాసానివోమము తెగడ దంతి చిత్రమూలము కర్కాటకశృంగి నీరుగుబ్బివిత్తులు యెఱ్ఱతీటకసిందవేరు బృహత్పంచమూలము అనగా (బిల్వవేరు కూరనెల్లి దుందిలము లేక మహిసాక్షి నేలగుమ్మడు కలిగొట్టు) వెణుతురు కుష్ఠము కృష్ణాఅగరు జాపత్రి జాజికాయ యేలకలు నాగకేసరములు లవంగపట్ట సీమనేలవేము వేప కుంకుమపువ్వు లవంగములు పెద్దపాపరవేరు పసపు సైంధవలవణము మందారపువేరు వాయువిళంగములు మోడి జిల్లేడు గజపిప్పలి వుత్తరేణివేరు తీటకసిందవిత్తులు కానుగవేరు వీటికన్నిటికి సమము సన్నరాస్న వీటికన్నిటికి 2 డింతలు గుగ్గిలము పాదరసము గంధకము యింగిలీకము వెలిగారము లోహభస్మము అభ్రికభస్మ తామ్రభస్మము వంగభస్మము రసభస్మము నాగభస్మము స్వర్ణమాక్షికభస్మము మండూరము వీటినన్నియు గుగ్గిలములకు నాలవపాలుచేర్చి షట్కటుకషాయమునందు గుగ్గిలమును శోధనజేసి ఆకషాయము చతుర్థాంశమునిలిపి వడియగట్టి అందుపైజెప్పిన చూర్ణములన్నియు చేర్చి మందాగ్నిలో నౌషధము గట్టిపడువరకు పచనజేసి గుటికలు చేసి శక్త్యానుసారముగ తేనె లేక నెయ్యి యీఅనుపానముతో సేవించిన సప్తధాతుగతవాయువులు శిర స్నాయు అస్థి సంధులు వీటియందుండు వాయువు సామవాతము నిరామవాతము సన్నిపాతకవాతము కేవలశ్లేష్మవాతము క్షయ అగ్నిమాంద్యము ధాతుగతజ్వరము చీలమండలు మోకాళ్లు తొడలు మొలరొమ్ము పక్కలు చంకలు మెడగొంతు చెవులు భూమిమధ్యము లలాటము నేత్రములు నేత్రములోనుండు గుడ్డు వీటియందుండువాయువు ప్రమేహము మూత్రకృఛ్రము శూల ఆధ్మానము అశ్మరీ వీటిని నశింపంజేయుటయేగాక యితర ఆమముతోజేరిన వాయువులన్నియు నశించు. మరియు నీవౌషధమును సంవత్సరము సేవించిన నపుంసకుడు పుంస్త్వముగలవాడగు. (ఇదియు వాజీకరణక్రియకన్నను శ్రేష్ఠముగనుండు.)

### భ్రిమవాతమునకు విశాద్యగుగ్గులు.

శ్లో॥ విశైరండశివాశుంఠీ దారుకుష్ఠససైంధవమ్ ।
రాస్నామృతోద్భవంచూర్ణం గుగ్గులుద్విగుణస్తథా ।
ఏకైకోఘుటికాతస్య ప్రత్యహంభక్షితాసతీ ।
పత్థ్యాశినోతివేగేన హంతివిభ్రిమమారుతమ్ ॥

తా॥ చల్లగడ్డ ఆముదపువేరు జటామాంసి శొంఠి మానిపసపు కోష్ఠము సైంధవ లవణము రాస్న తిప్పతీగ వీటినన్నియు చూర్ణించి చూర్ణమునకు 2 డింతలు గుగ్గిలమును చేర్చి ఘుటికలుజేసి బలానుసారముగ సేవించి పథ్యముగ భుజించిన గృధ్రసి వాతము నివర్తించు.

శ్లో॥ శుంఠీకణాకణామూలం విడంగందారుసైంధవం।
రాస్నావన్హిర్యవానీచ మరిచోగ్రాభయాసమం।
ద్విగుణంగుగ్గులోశ్చూర్ణ మాజ్యయుక్తంనిహంతితాః।
వాతంవిషూచికాంగుల్మం శూలంకంపంచగృధ్రసీమ్॥

తా॥ శొంఠి పిప్పలి పిప్పలిమూలము వాయువిళంగములు దేవదారు సైంధవలవణము రాస్న చిత్రమూలము వోమము మిరియాలు నల్లవస కరక్కాయలు వీటినన్నియు సమముగచూర్ణించి చూర్ణమునకు 2 డింతలు గుగ్గిలము చేర్చి నేతితో సేవించిన వాయువు భేదులు గుల్మము శూల కంపము గృధ్రసీవాతము వీటిని నశింపంజేయు.

## అస్థిమజ్జాగతజ్వరమునకు కేతకాదితైలము.

శ్లో॥ కేతకనాగబలాతిబలానాం యద్భవహుళేనరసేనవిపక్వం।
తైలమనల్పతుషోదకసిద్ధం మారుతమస్థిగతంవినిహంతి॥

తా॥ మొగిలి చిట్టాముట్టి పేరాముట్టి వీటిరసమునందు తుషోదకము మంచి నూనె వీటినిచేర్చి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనముజేసిన అస్థిగతవాతమును నశింపంజేయు.

## బాహ్యాయామవాతమునకు సర్జతైలము.

శ్లో॥ ధనుర్వాయుశ్శమంయాతి సర్జతైలస్యమర్దనాత్।
దశమూలీకషాయోవా పానేనస్యేచశస్యతే॥

తా॥ ధనుర్వాతమునకు సర్జతైలముచే మర్దనజేసినను దశమూలికషాయము పానము లేక నస్యముజేసినను ధనుర్వాయువు నశించు.

## పక్షఘాతవాతమునకు గ్రంధికాదితైలము.

శ్లో॥ గ్రంధికాగ్నికణాశుంఠీ రాస్నాసైంధవకల్కితం।
మాషక్వాథాశ్రితంతైలం పక్షాఘాతంవ్యపోహతి॥



తా॥ మోడి చిత్రమూలము పిప్పళ్లు శొంఠి రాస్నా సైంధవలవణము వీటిని కల్కముచేసి వుద్దులకషాయము తిలతైలము వీటినన్నిటిని చేర్చి పక్వముగకాచి శరీరమునకు లేపనముజేసికొనిన పక్షాఘాతవాతము నంశిచు.

## పక్షాఘాతమునకు మాషాదితైలము.

శ్లో॥ మాషాత్మగుప్తాతి విషాబుబూక, రాస్నాశతాహ్వ లవణై
స్సుపిష్టైః। చతుర్గుణేమాషబలాకషాయే తైలంశృతంహంతి
హంతిహిపక్షఘాతమ్॥

తా॥ ఉద్దులు తీటకసింద అతివస ఆముదపువేరు రాస్నా చల్లగడ్డ సైంధవలవణము వీటిని చూర్ణించి వుద్దులు చిట్టాముట్టి వీటిని కషాయముబెట్టి కషాయమునకు 4 వపాలు నూనెవైచి వీటినన్నియు నేకముగచేర్చి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనముజేసిన పక్షాఘాతవాయువు హరించు.

## సర్జతైలము.

శ్లో॥ సముద్ధరేత్సర్జతైలం యంత్రేచనలికాభిధే।
విమర్దనంతేనతనో పక్షాఘాతంవినాశయేత్॥

తా॥ గుగ్గిలమునుచూర్ణించి నలికాయంత్రముచే తైలముదీసి శరీరమునకు లేపనముజేసిన పక్షాఘాతవాయువు హరించు.

## సమస్తవాతములకు లఘువిషగర్భతైలము.

శ్లో॥ తైలాఢకంసమతుషాంబుహయారిహేమ నిర్గుండీభాస్కరశిఖా
మృతయాతుసిద్ధమ్। ధుత్తూరకుష్ఠ ఫలినీ విషహేమదుగ్ధా
రాస్నాహయారి కటభీ మరిచోపచిత్రా। మాంసీవచాదహన
సర్షప దేవదారు దార్వీనిశాబు బుజతు త్రిఫలాసమంగా।
పిష్ట్వాక్షిపేత్పలమితావిషగర్భమేత తైలంసమస్తపవనామయ
నాశనంస్యాత్॥

తా॥ నూనె 256 తులములు నూనెకుసమము తుషోదకము గన్నేరు వుమ్మెత్త వావిలి జిల్లేడువేరు జటామాంసి తిప్పతీగ వీటిని కషాయముబెట్టి పిదప వుమ్మెత్త విత్తులు కోష్ఠము ప్రేంకణము వసనాభి అత్తి రాస్న గన్నేరు మాల్కోణివిత్తులు మిరియాలు బృహద్దంతి జటామాంసి వస చిత్రమూలము తెల్లఆవాలు దేవదారు మానిపసపు

మునుపు ఆముదపువేరు లక్క కరక తాండ్ర పుశిరికలు మంజిష్ఠ యివి ప్రత్యేకము 4 తులములవంతున చూర్ణించి వీటినన్నియు నేకముగచేర్చి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనముజేసిన వాతరోగములన్నియు నశించు.

## మహావిషగర్భ తైలము.

శ్లో॥ కనకంతుచ నిర్గుండీ తుంబినీచ పునర్నవా । వాతారి శ్చాశ్వగంధాచ ప్రపున్నాటం సచిత్రకమ్ । సౌభాంజనం కాకమాచీ కలికారీచ నింబకమ్ । మహాసంబేశ్వరీచైవ దశమూలంశతావరీ । కారవల్లీ శారిభాచ శ్రావణీచ విదారికా । వజ్ర్యర్కా మేషశృంగీచ కరవీర ద్వయంవచా । కాకజంఘా త్వపామార్గ బలాచాతిబలాద్వయం । వ్యాఘ్రీమహాబలావాసా సోమవల్లీ ప్రసారిణీ । పలోన్మితాని చైతాని ద్రోణేంభసి వినిక్షిపేత్ । పచేత్పాదాన శేషేస్మి న్కల్కస్య కుడవంక్షిపేత్ । త్రికటుం విషతిందుంచ రాస్నాకుష్ఠంవిషంఘునం । దేవదారుర్వత్సనాభో ద్యావక్షారా లవణానిచ । తుష్థకం కట్ఫలంపాఠా భార్గీచ నవసాగరమ్ । త్రాయంతీ ధన్వయాసంచ జీరకం చేంద్రవారుణీ । తైలప్రస్థం సమాదాయ పాచయే న్మృదువహ్నినా । విషగర్భమిదంనామ్నా సర్వాన్వాతా న్వ్యపోహతి । వక్షోరు కటి జంఘానాం సంధానం శ్రేష్ఠమేవచ । గృధ్రసీంచమహావాతా న్సర్వాంగగ్రహణంతథా । దండాపతానకంచైవ కర్ణనాదంచ శూన్యతాం । వనమధ్యే యథాసింహా త్పలాయంతే త్వరా న్మృగాః । తథాశ్వగజభగ్నానాం నరాణాంచచతుష్పదాం । న్నాశయేన్నాత్రసందేహో విషగర్భప్రలేపనాత్ ॥

తా॥ ఉమ్మెత్త వావిలి సార గలిజేరు ఆముదపువేరు పెన్నేరుగడ్డ తగిరిసె చిత్రమూలము మునగపట్ట కాచి తాండ్ర వేప తురకవేప యిశ్వరితీగ దశమూలములు చల్లగడ్డ కాకర తెల్లసుగంధపాల బోడతరం నేలగుమ్మడు జముడుపాలు జిల్లేడు మద్ది యెరుపు తెలుపు గన్నేరు వస వెలుమసంధి వుత్తరేణి చిట్టాముట్టి పేరాముట్టి ముళక పెద్దవలగోగు అడ్డసరము సోమతీగ గొంతెన గొమురుచెట్లు వీటినన్నియు



ప్రత్యేకము 4 తులములయెత్తు చూర్ణించి 1024 తులముల వుదకములోవైచి కషాయముకాచి చతుర్థాంశముగదించి అందు శొంఠి మిరియాలు పిప్పళ్ళు విషముష్టివిత్తులు రాస్న కుష్ఠము అతివస తుంగముస్తలు దేవదారు వత్సనాభి యవక్షారము వెలిగారము సైంధవలవణము బిడాలవణము సూరతునల్లవుప్పు వుప్పు మైలతుత్తము కాయఫలము అగలుశొంఠి గంటుభారంగి నవాసాగరము గోరింట తీటకసింద నేరు జీలకఱ్ఱ పెద్దనదావ వీటిని సమభాగములుగచూర్ణించి యీచూర్ణము 16 తులములు 64 తులములు నూనె వీటినన్నియు నేకముగజేర్చి మందాగ్నిచే తైలముపక్వముగకాచి సిద్ధపరచిన విషగర్భతైలమనంబడు. ఈతైలమును శరీరమునకు లేపనముజేసిన వాతములన్నియు నశించుటయేగాక రొమ్ము తొడలు నడుము మోకాళ్లు పిక్కలు కీళ్ళు వీటియందుండు వాతములు ఆఢ్యవాతము గృధ్రశీవాతము మహావాతము సర్వాంగవాతము దండాపతానకము కర్ణనాదము తిమురువాతము యివియన్నియు అరణ్యమునందు సింహమువలన మృగములు పరుగులిడు చందంబున తొలగు. మరియు గుఱ్ఱము యేనుగ వీటిపైనుంచి పడి భగ్నమైన వరునికిగలిగిన నొప్పులు పశువులకుగలిగిన నొప్పులు సగా నశించు.

## ప్రసారిణీ తైలము.

శ్లో॥ సమూలపత్రాం పుష్పాఢ్యాం జాతసారాం ప్రసారిణీమ్ । కుట్టయిత్వా పలశతం కటాహే సమధిశ్రయేత్ । దద్న స్తత్రాఢకం దద్యాత్ ద్విగుణంచామ్లకాంజికమ్ । ప్రసారిణీ చతుర్థాంశం తిలతైలంచనిక్షిత్ ! భేషజా నిరుపేష్యాణి తత్రేమాని సమావపేత్ । శుంఠీపలాని పంచైవ రాస్నాయాశ్చ పలద్వయం । ప్రసారిణీ పలేద్వేచ ద్వేపలే మధుకస్యచ । ఏతత్సర్వం సమాలోడ్య శనైర్మృద్వగ్నినాపచేత్ । ఏతత్ప్రి భంజనే శ్రేష్ఠం నస్యకర్మణిశస్యతే । ఏకాంగగ్రహణంవాపి సర్వాంగగ్రహణం తథా । అపస్మారం తథోన్మాదం విద్రధిం మందవహ్నితాం । త్వగ్గావాతాశ్చాపియేవాతా స్సిరాసంధిగతాశ్చయే । అస్థిసంధిగతా యేచ యేచశుక్రా ర్తవేస్థితాః । సర్వాన్వాతా మయాన్నూనం నాశయత్యేవసర్వధా । హయంనరంగజంవాపి వాతజర్ఝరితంభృశం । సద్యః ప్రశమయేత్తైల మేతన్నాత్ర విచారణా । ఇంద్రియస్య ప్రజననం వంధ్యానాంచ ప్రజాకరం ।

వృద్ధానాం బాలకానాంచ స్త్రీణాంరాజ్ఞాం హితంపరమ్ ।
పంగుర్వాపీఠసర్పిర్వా పీత్త్వైతత్సంప్రధావతీ ॥

తా॥ గొంతెమగొమరుచెట్టును సమూలముదంచి 400 తులముల రసమునుదీసి బానయందుపైచి వుడికించి అందు 256 తులములు పెరుగు 512 తులములు పుల్లనీళ్ళు 100 తులములు నూనెచేర్చి శొంఠి 20 తులములు రాస్న 8 తులములు గొంతెమగొమరు 8 తులములు అతిమధురము 8 తులములు వీటినన్నియు చూర్ణించి అందుచేర్చి మందాగ్నిచే పక్వముగవండి సేవించినను లేక నస్యముజేసినను యేకాంగవాతము సర్వాంగవాతము అపస్మారము వున్మాదము విద్రధి అగ్నిమాంద్యము చర్మరోగము వరములు అస్థులు వీటిసంధులయందుండు వాయువులు శుక్రగతవాయువు రజోగతవాయువు సమస్తవాయువులు వీటిని నిశ్చయముగ నశింపంజేయును. మరియు గుజ్జము యేనుగ మనుజులు వీర్లకు జర్ఝరతయున్నయడల వార్లకు తత్కాలమునందే ఆరోగ్యము నిచుటయేగాక పురుషునికి వీర్యవృద్ధి వంధ్యస్త్రీలకు గర్భమును గలుగంజేయును. మరియు వృద్ధులు బాలురు స్త్రీలు లాజులు వీర్లకు హితముగనుండు. మరియు పంగు గూని మొదలగువార్లు యీతైలమును పుచ్చుకొనిన పరుగెత్తుటకుసమర్థులగుదురు.

## శతావరీ తైలము.

శ్లో॥ శతావరీబలాయుగ్మం పర్ణ్యాగంధర్వహస్తకః । అశ్వగంధాశ్వ
దంష్ట్రాచ బిల్వఃకాశఃకురంటకః । ఏతాన్సార్ధపలాన్భాగాన్
కల్పయేచ్చవిపాచయేత్ । చతుర్గుణేననీరేణ పాదశేషంశృతం
నయేత్ । నియోజ్య తైలప్రస్థేచ క్షీరప్రస్థంవినిక్షిపేత్ । శతా
వరీ రసప్రస్థం జలప్రస్థంచ యోజయేత్ । శతావరీ దేవదారు
మాంసీ తగరచందనం । శతపుష్పా బలాకుష్ఠ మేలా శైలేయ
ముత్పలం । ఋద్ధిర్మేదాచ మధుకం కాంకోలీ జీవకస్తథా ।
ఏషాంకర్ష సమైఃకల్కైస్తైలం గోమయవహ్నినా । పచేత్తేనై
తైలేన స్త్రీషునిత్యం వృషాయతే । నారీచ లభతేపుత్రం
యోనిశూలంచ నశ్యతి । అంగశూలంశిరశ్శూలం కామిలాం
పాండుతాంగరం । గృధ్రసీ ప్లీహశోషాంశ్చ మేహదండాపతా
నకం । నదాహం వాతరక్తంచ వాతపిత్త గదార్దితం । అసృ



గ్దరం తథాధ్మానం రక్తపిత్తంచ నశ్యతి । శతావరీ తైలమిదం
కృష్ణాత్రేయేణభాషితమ్ ॥

తా॥ చల్లపిల్లిగడ్డలు చిట్టాముట్టి పేరాముట్టి కోలపొన్న నేలపొన్న అనుదపువేరు పెన్నేరుగడ్డ పల్లేరు మారేడు రెల్లు గోరింట వీటిచి ప్రత్యేకము $1\frac{1}{2}$ పలమువంతునచేర్చినూరి కల్కముచేసి దానికి 4 గింతలు వుదకముపైచి కషాయముకాచి చాతుర్భాగావశేషముగదించి వడియగట్టి అందు 1 ప్రస్థమునూనె 1 ప్రస్థము ఆవుపాలు 1 ప్రస్థము చల్లపిల్లిగడ్డరసము 1 ప్రస్థము వుదకముపైచి పిదప చల్లపిల్లిగడ్డలు దేవదారు జటామాంసి గ్రంధితగరము శ్రీగంధము పెద్దసోపు చిట్టాముట్టి చెంగల్వకోష్ఠు యేలకులు రాతిపువ్వు నల్లకలువ ఋద్ధియనెడు గ్రంథ్యము లేక నేలతాడి మేదయష్టిమధుకము యిప్పపట్ట (కాకోళి) లేక పెన్నేరుగడ్డ (జీవకము) లేక గుమ్మడుగడ్డ వీటినన్నియు ప్రత్యేకము కర్షప్రమాణముచేర్చినూరి కల్కముజేసిచేర్చి ఆవుపేడతోజేయబడిన పిడకలచే తైలముకాచి వడియగట్టి పురుషులు శరీరమునకు లేపనము జేసికొనిన కామోద్రేకముగలిగి ప్రతిదినమును స్త్రీలతో రమించెదరు. స్త్రీలు శరీరమునకు లేపనముజేసికొనిన యోనిశూలలునశించి పుత్రులుంగనియెదరు. మరియు అంగశూలలు శిరశ్శూలలు కామిల పాండు విషబాధ గృధ్రసీవాతము ప్లీహము శోష మేహములు దండాపతానకము తాపముతోగూడిన వాతరక్తము పిత్తములచే జనించిన స్త్రీల ప్రదరరోగములు కడుపుబ్బుట రక్తపిత్తము యివియన్నియు నశించు. (ఇదియ కృష్ణాత్రేయులచే వచియింపబడిన శతావరీతైలమనంబడు.

## మాషతైలము.

శ్లో॥ మాషప్రస్థంసమావాప్య పచేత్సమ్యగ్జలాఢకే । పాదశేషేరసే
తస్మిన్ క్షీరందద్యాచ్చతుర్గుణం । ప్రస్థంచతిలతైలస్య కల్కం
దత్వాక్ష సంమితం । జీవనీయా నియాన్యష్టౌ శతపుష్పాస
సైంధవం । రాస్నాత్మగుప్తామధుకం బలావ్యోషంత్రికంటకం ।
పక్షఘాతార్దితే వాతే కర్ణశూలేచ దా... । మందశ్రుతౌచ
శ్రవణే తిమిరేచవిదోషజే । హస్తకంపే శిరఃకంపే బాహుశోషే
నబాహుకే । శస్తంకలాయ ఖంజేచ పానాభ్యంజనస్తిభిః ।
మాషతైలమిదంశ్రేష్ఠ మూర్ధ్వజత్రుగదాపహమ్ ॥

తా॥ ఉద్దులు 64 తులములు 256 తులములు వుదకమునందువైచి కషాయము కాచి 4 వపాలు మిగులునటుల దించుకొని అందు కషాయమునకు 4 గింతలుపాలు నూనె 64 తులములు జీవనీయగణమునందుజెప్పిన 8 అవుషధములు పెద్దసోపు సైంధవలవణము రాస్న తీటకసింద అతిమధురము చిట్టాముట్టి శొంఠి మిరియాలు పిప్పళ్లు వల్లేరు యివి ప్రత్యేకము 1 తులమువంతున కల్కముజేసివైచి తైలపక్వముగ కాచి పానము అభ్యంజనము వస్తికర్మ వీటినిచేసిన పక్షాఘాతము అర్దితవాయువు కర్ణశూల చెవుడు తిమిరరోగము సన్నిపాతజరోగము హస్తకంపము శిరఃకంపము బాహుశోష అపబాహుకము కలాయఖంజము మెడకొంకులయందుండురోగము ఇవి యన్నియు నశించు.

## శతావరీనారాయణ తైలము.

శ్లో॥ శతావరీచాంశుమతీ పృశ్నిపర్ణీసరీబలా । ఏరండస్యచమూలాని
బృహత్యోఃపూతికస్యచ । గవేధుకస్యమూలాని తథాసహాచర
స్యచ । ఏతాన్దశపలాన్భాగాన్ జలద్రోణేపచేద్బుధః । పాదావ
శేషే పూతేచ గర్భేచైతాన్సమావపేత్ । పునర్నవా వచా
దారు శతాహ్వచందనాగరూ । శైవేయంతగరంకుష్ఠం త్రుటీ
మాంసీస్థిరాబలా । అశ్వాహ్వసైంధవంరాస్నా మంజిష్ఠాఘన
చోరకం । కౌంతీప్రియంగుస్థౌణేయంపలార్ధంకల్పయేత్పృథక్ ।
గవాజపయసోఃప్రస్థౌ ద్వౌద్వావత్రప్రయోజయేత్ । శతావరీ
రసప్రస్థం తైలప్రస్థంభిషక్పచేత్ । లవంగనఖకంకోల వేల్లకం
జీరకంభిషక్ । త్వక్కటూకంచకర్పూరంతురుష్కశ్రీనివాసకం ।
స్పృక్కాకుంకుమకస్తూరీ దద్యాదత్రావతారితే । అస్యతైలస్య
సిద్ధస్య శ్రుణువీర్యమతఃపరం । అశ్వానాంవాతరుగ్ణానాం కుంజ
రాణాంతథానృణాం । తైలమేత త్ప్రయోక్తవ్యం సర్వవాత
వికారనుత్ । అయుష్మాంశ్చనరఃపీత్వానిశ్చయేనదృఢోభవే
త్ ॥ గర్భమశ్వతరీవిందేత్కింపునర్మానుషీతథా । హృచ్ఛూలం
పార్శ్వశూలంచతథైవార్ధావభేదకం । అపచింగండమాలాంచ
వాతరక్తంహనుగ్రహం । కామలా మశ్మరింపాండు మున్మా



దంచనియచ్ఛతి । నారాయణేనగదితం తైలమేతత్కృపాళునా ।
నారాయణమితిఖ్యాతంనామ్నాతస్మాదిదంభువి ॥

తా॥ శతావరీ ముయ్యాకుపొన్న కోలపొన్న కచోరములు చిట్టాముట్టి ఆముదపువేరు ములక వాకుడు గొమ్మనగొ్రెపిండిచెట్టు కానుగ పచ్చములుగోరింట వీటి నన్నియు ప్రత్యేకము 40 తులములుచేర్చి 5024 తులములు వుదకమునందువైచి కషాయముకాచి చతుర్థాంశముగదించి వడియగట్టి అందు తెల్లగలిజేరు వస మానిపసపు శతావరి చందనము కృష్ణాగరు శిలాజితు గ్రంథితగరము కుష్ఠము రాతిపువ్వు సన్నయేలకులు జటామాంసి తులసి చిట్టాముట్టి పెన్నేరుగడ్డ సైంధవలవణము రాస్న మంజిష్ఠ తుంగముస్తెలు కచోరములు రేణుకవిత్తులు ప్రేంఖణము గ్రంధిపర్ణిభేదము వీటినన్నియు ప్రత్యేకముగ 6 తులములుచేర్చి కల్కముజేసి అవుపాలు మేకపాలు యివిప్రత్యేకముగ 2 శేర్లు పిల్లపీచరరసము 1 శేరు నూనె 1 శేరు వీటినన్నియుజేర్చి తైలపక్వముగకాచి దించుకొని లవంగములు నఖమనుగ్రంధ్యము తక్కోలములు వాయువిళంగములు జీలకఱ్ఱ లవంగపట్ట కటుకరోహిణి పచ్చకర్పూరము తురష్కమను గ్రంధ్యము శ్రీనివాసకం స్పృక్కఅనెడి గ్రంధ్యము కుంకుమపువ్వు కస్తూరి వీటినన్నియుచూర్ణించి తైలమునందువైచిన సిద్ధమగు. దానిని వాయువువలన పీడింపబడ్డ గుఱ్ఱములకు యేనుగులకు మనుజులకు లేపనముజేసినసర్వవాతములు నశించు. నరులు పానముజేసిన దీర్ఘాయువు బలము నిశ్చయముగ గలుగు. గుఱ్ఱమునకు సేవింపజేసిన గర్భము ధరించు. మరియు హృదయశూల పార్శ్వశూల వొంటితలనొప్పి అరుచి గండమాల వాతరక్తము హనుగ్రహము కామిల అశ్మరీ పాండు వున్మాదము వీటిని నశింపజేయు. ఇది (కృపాళువైన నారాయణునిచే జెప్పంబడిన శతావరీ నారాయణతైలమనంబడు.)

## ప్రసారిణీతైలము రెండవప్రకారము.

శ్లో॥ సమూలదళశాఖాయాః ప్రసారిణ్యాశ్శతత్రయం । శతమేకంశతా
వర్యాఅశ్వగంధాశతంతథా । కేతకీనాంశతంచైకందశమూలం
శతంశతం । వాట్యాలకస్యాపిశతం శతంసహాచరస్యచ । జల
ద్రోణశతందత్వా శతభాగావశేషతః । తతస్తేనకషాయేణ
కషాయాద్విగుణేనచ ।సున్యక్తేనారనాళేన దధిమండాఢకేనతు ।
క్షీరశుక్తేక్షునిర్యాస చ్ఛాగమాంసరసాఢకైః । తైలద్రోణ
సమాయుక్తం దృఢేపాత్రేపిధాపయేత్ । గ్రవ్యాణీయానిక్షే
ప్యాణితానివక్ష్యామతఃపరం । భల్లాతకంనతంశుంఠీ పిప్పలీచిత్ర

కంసరీ। వచాస్పృక్కా ప్రసారిణ్యౌ పిప్పలీమూలమేవచ దేవ। దారుశతాహ్వౌచసూక్ష్మైలాత్వచవాలుకం। కుంకుమంమద మంజిష్ఠారుష్కరంనఖికాగురు। కర్పూరంకుందరునిశాలవంగం ధ్యామచందనం। కంకోలంనలికాముస్తా కాలియోత్పలపత్రకం। సతీహరేణుశైలేయం శ్రీవాసంచసకేతకం। త్రిఫలాకచ్ఛురా భీరు సరళంపద్మకేసరం। ప్రియంగూశీరబలదంజీవకాద్యంపున ర్నవా। దశమూలానిగంధంచ నాగపుష్పంవసాంజనం। కటుకా జాతిపున్నాగః ఫలానిసల్లకీరసం। భాగాస్త్రిఫలికాన్దత్వా శనైర్మృద్వగ్నినాపచేత్। విస్తీర్ణేసుదృఢేపాత్రేపాచ్యైషాతు ప్రసారిణీ। ప్రయోగఃషడ్విధశ్చాత్ర రోగార్తానాంప్రశస్యతే। అభ్యంగాత్త్వగతంహంతీపానాత్కోష్ఠగతంతథా। భోజనా త్సూక్ష్మనాడీస్థాన్సాధూర్ధ్వగతాంస్తథా। పక్వాశ్రయగతే వస్తిన్నిరూహాస్సార్వకాయికే। ఏతద్ధివటుకార్తానాం కిశోరా ణాంయథామృతం। ఏతదేవమనుష్యాణాం కుంజరాణాంగవా మపి। అనేనైవచతైలేనశుష్యమాణామహాద్రుమాః। సిక్తాః పునఃప్రరోహంతి భవంతిఫలశాలినః। వృద్ధోప్యనేనతైలేనపున శ్చతరుణాయతే। నప్రసూయేతయానారీపాయితాచాప్రసూ యతే। అప్రజఃపురుషోయస్తు పీత్వాశులభతేసుతం। అశీతం వాతజాన్రోగాన్ పైత్తికాన్ శ్లైష్మికానపి। సన్నిపాతసము త్థాంశ్చనాశయేత్క్షిప్రమేవచ। ఏతానాంధకవృష్ణీనాం కృతం పుంసవనంమహత్। కృత్వావిష్ణోర్బలించాపితైలమేతత్ప్ర యోజయేత్॥

తా॥ గొంతెమగొమరుచెట్టుసమూలము 300 తులములు చల్లగడ్డ 400 తులములు పెన్నేరుగడ్డ 400 తులము. మొగిలిచండ్లు 400 తులములు దశమూలములు ప్రత్యేకము 400 తులములు చిట్టాముట్టి 400 తులములు గోరింట 400 తులములు వుదకము 100 ద్రోణములు వీటికషాయముకాచి శతాంశముగ అనగా 1024 తులములు కషాయము మిగులునటులకాచి అందు కషాయమునకు 2 డింతలు కూటినీళ్లు పెరుగుమీదితేట పాలు తెల్లచెరుకురసము మేకమాంసరసము యివి ప్రత్యేకము 1024 తులము నువ్వులనూనె



1024 తులములు వీటినన్నియు నేకముగచేర్చి పిదప జీడి గ్రంధితగరము శొంఠి చిత్రమూలము పిప్పళ్ళు కచోరములు వసప్పృక్కయనెడిగ్రంధిగొంతెమగొమరు సోడి దేవదారు శతావరి యేలకులు లవంగపట్ట వట్టివేరు కుంకుమపువ్వు కస్తూరి మంజిష్ట నల్లజీడి నఖమను గ్రంధ్యము అగరు పచ్చకర్పూరము కుందరు అను గ్రంధ్యము పసపు లవంగములు కామంచిగడ్డి చందనము తక్కోలములు వుత్తరేణి తుంగముస్తెలు మానిపసపు చంగల్వకోష్ఠము తమాలపత్రము కచ్చూరములు రేణుకవిత్తులు శిలారసము కృష్ణాగరు మొగలి కరక తాండ్ర వుశిరికలు కర్పూరకచోరములు చల్లగడ్డ సరళదేవదారు తామరకేసరములు ప్రేంఖణము వట్టివేరు నీరుచిత్రి ఋషభకము మేద మహామేద కాకోళి క్షీరకాకోళి అడవిపెసలు అడివివుద్దులు తెల్లశతావరి నేలతాడి గలిజేరు దశమూలములు బోళము రక్తబోళము నాగకేసరములు రసాంజనము కటుకరోహిణి జాజి పొన్నకాయలు అందుగవిత్తులు వీటిని ప్రత్యేకముగ 12 తులములయెత్తు వంతునచేర్చి కల్కముజేసినైచి మందాగ్నిచే తైలపక్వముగ కాచి అభ్యంజనముచేసిన చర్మరోగము పానమువలన కోష్ఠగతవాతము భోజనముతో చేర్చి భుజించిన సూక్ష్మనాడిగతవాయువు నస్యముజేసిన వూర్ధ్వగతవాయువు వస్తికర్మచేసిన పక్వాశ్రితవాయువు నిరూహక్రియ చేసిన సర్వాంగ వాతములు సర్వశరీరమునందుండు వాయువు యివియన్నియు నశించు. మరియు పిల్లకాయలు శిశువులు వీర్లకు అమృతమువంటిదైయుండు. మరియు యేనుగు గుఱ్ఱము ఆవు వీటివ్యాధులను నివర్తింపంజేయు. మరియు యెండిపోవుచుండెడి వృక్షమునకు చిలికించిన మరల చిగిరించి ఫలించు. మరియు వృద్ధులుసేవించిన దారుఢ్యము గలుగు. గొడ్రాలు పానముజేసిన పుత్రవతియగు పురుషులు పానముజేసిన సంతానము గలుగు. మరియు వాతపిత్తకఫ సన్నిపాత సంబంధములగు వ్యాధులన్నియు శీఘ్రముగ నశించు. మరియు నీతైలముచే అంధక వృష్టి మొదలగు యాదవులకు పుత్రోత్పత్తి గలిగె. మరియు నీతైలమును విష్ణుబలిచేసి సేవించవలయు.

## విషగర్భతైలము.

శ్లో॥ నిర్గుండికారసప్రస్థం ప్రస్థంమార్కవజోరసః। రసోధుత్తూరజః
ప్రస్థోగోమూత్రంప్రస్థసమ్మితం। వచాకుష్ఠంహేమబీజం తేజో
హ్వాకట్ఫలంతథా। పలార్ధాంశానిసర్వైస్తువత్సనాగస్సమో
మతః। తైలప్రస్థంపచేమక్త్యా వాతరోగేషుశస్యతే। హేమం
తేహరిణాంక్షీణాంగాధమూలింగనంతథా॥

తా॥ వావిలి గుంటగలిజేరు వుమ్మెత్త వీటిరసములు గోమూత్రము యివి ప్రత్యేకము 64 తులములు వస కోష్ఠము వుమ్మెత్తవిత్తులు (తేజోహ్వ) కాయఫలము యివి

యున్నియు ప్రత్యేకము 2 తులములు వీటినన్నియు కల్కముచేసి చేర్చి కల్కద్రవ్యములకు సమము వత్సనాభి నువ్వులనూనె 64 తులములువైచి తైలపక్వముగ కాచి అభ్యంజనము చేసిన వాతవ్యాధులన్నియు నశించు.

### వ్యాఘ్రీతైలము.

శ్లో॥ వ్యాఘ్రీంశిరస్సమాదాయ కుట్టయిత్వాజలేబహు । క్వాథ్య
పాదావశేషంతు రసంనీత్వాసుగాలితం। తైలమర్ధజలందత్వా
ఛాగగవ్యపయోన్వితం । మదిరామస్తుధాన్యామ్లంతైలమా
నేనదాపయేత్ । దత్వాకటాహేసుదృఢేపచేత్పాకవిధానతః।
ద్రవ్యాణ్యేతానిమతిమాన్పాదమానేనదాపయేత్ । దేవదారు
వచాకుష్ఠంతగరంచందనంఘనం। మంజిష్ఠాపౌష్కరంరాస్నా
చాతుర్జాతంచసైంధవం । పిప్పలీమరిచంశుంఠీ మాంసీసహాచ
రంజలం।అశ్వగంధాత్మగుప్తాచచిత్రకంవంశజంవరీ। శ్వదంష్ట్రా
కేతకీమూర్వా యష్టీమధుగిరేర్మృదా । జాతీఫలంచసుమనః
పత్రకంకటురోహిణీ । గ్రంథికంశుక్లకందాచ శతపుష్పాపున
ర్నవా।జీవనీయోగణశ్చైవ రాలంబోలంసకేసరమ్ । నఖంచ
కృష్ణసారంచ వత్సనాగంసుచూర్ణితం। అస్యతైలస్యపక్వస్య
శ్రుణువీర్యమతఃపరం । అశీతింవాతజాన్రోగా న్హన్యాదాశు
జరామపి।అశ్వానాంవాతభగ్నానాం గజానాంశుష్యతామపి।
వృష్యంతుష్టిప్రదంపుష్టిమేధాఅగ్నిలవర్ధనం । శ్రుతిభంశేఖం
జవాతేక్రోష్టుశీర్షేకటిగ్రహే । మన్యాస్తంభేహనుస్తంభేవాతే
మేదస్తథాంతశే । వంధ్యానాంపుత్రజననం షండానాంకామ
వర్ధనం।అశ్విభ్యాంనిర్మితంచైత ద్విజానాంహితకామ్యయా।
అనేనైవవిధానేనమృతార్ఘంవిపచేద్భిషక్ ॥

తా॥ పులితలను నీళ్లుచిలకరించి దంచి రసమును కషాయముకాచి వడియగట్టి అందుకు సగమునూనె మేక ఆవు వీటిపాలు మద్యము పెరుగుమీది తేట కూటినీళ్ళు వీటినన్నియు తైలమునకు సమముగజేర్చి పాత్రయందువైచి అందు దేవదారు వస కోష్ఠము గ్రంథితగరము చందనము తుంగముస్తెలు మంజిష్ఠ పుష్కరమూలము రాస్న లవంగపట్ట లవంగపత్రి యేలకులు నాగకేసరములు సైంధవలవణము పిప్పళ్లు మిరియాలు శొంఠి జటామాంసి గోరింట వట్టివేరు పెన్నేరుగడ్డ దురదగొండి చిత్రమూలము వెదు



రుప్ప శతావరీ పల్లేరు మొగిలి చాగ అతిమధురము కావిరాయి జాజికాయ జాపత్రి లవంగములు కటుకరోహిణి మోడి అతివస సోపు గలిజేరు జీవనీయగణములయందు జెప్పిన ఔషధములు గుగ్గిలము బోళము నాగకేసరములు నఖమను గ్రంధ్యము కృష్ణాగరు వత్సనాభి వీటిని మాణికించి కల్కముజేసి నూనెకు నాలవపాలుచేర్చి మందాగ్నిచే తైలపక్వముగ కాచి అభ్యంజనముచేసిన 80 వాతములు ముదిమి వీటిని నశింపంజేయు. మరియు వాయువుచే పీడింపబడిన గుఱ్ఱము యేనుగు వీటికి సేవింపజేసిన వాతములు నివర్తించు. మరియు మనుజులు సేవించిన వీర్యపుష్టి సంతోషము శరీరపుష్టి బలము అగ్నిదీప్తి వీటిని గలుగంజేయు. మరియు చెవుడు ఖంజవాతము క్రోష్ఠుశీర్షక వాతము కటిగ్రహవాతము మన్యాస్తంభవాతము హనుస్తంభవాతము మేదోవాతము అంత్రవాతము యివియన్నియు నశించు. మరియు వంధ్యాస్త్రీలు సేవించిన పుత్రోత్పత్తి గలుగు. నపుంసకుడు సేవించిన పుంస్త్వము గలుగు. (ఇదియ లోకహితార్థమై అశ్వినీ దేవతలచే నిర్మింపబడియె.)

### మహాబలాదితైలము.

శ్లో॥ బలామూలకషాయస్య దశమూలీశ్రుతస్యచ । యవకోలకుళు
త్థానాం క్వాథస్యపయసస్తథా । అష్టావష్టౌశుభాన్భాగాన్
తైలాదన్యంతదేకతః । పచేదావాప్యమధురం గణంసైంధవ
సంయుతం।తథాగరుంసర్జరసంసరళం దేవదారుచ । మంజిష్ఠా
చందనంకోష్ఠ మేలాకోలాంజనంవరా । మాంసీశైలేయకం.
పత్రంతగరంసారివావచా । శతావరీమశ్వగంధంశతపుష్పాపున
ర్నవా।తత్సాధుసిద్ధంసౌవర్ణేరాజతేవాథమృన్మయే । ప్రక్షిప్య
సకలంసమ్యక్సుగుప్తస్థానయేద్బుధః। బలాతైలమిదంఖ్యాతం
సర్వవాతవికారనుత్ । యథాబలంభిషజ్మాత్రాంసూతికాయై
ప్రదాపయేత్ ।యాచగర్భార్థినీనారీక్షీణశుక్రశ్చయఃపుమాన్।
క్షీణేనాతేమర్మహతేమథితేపీడితేతథా । భగ్నేస్థిన్యభిపన్నేచ
సర్వథైవప్రయోజయేత్ । సర్వానాక్షేపకాదీంశ్చవాతవ్యాధీ
న్వ్యపోహతి । ప్రత్యగ్రధాతుపురుషోభవేచ్చస్థిరయౌవనః।
రాజ్ఞామేతద్విక ర్తవ్యంరాజమానైశ్చస్థానరైః ॥

తా॥ చిట్టాముట్టివేరు దశమూలములు యవలు రేగు ఉలవలు వీటికషాయము పాలు యివియన్నియు ప్రత్యేకము 8 భాగములు నూనె 1 భాగము మధురగణము

సైంధవలవణము వీనినన్నియుచేర్చి పిదప అగరు గుగ్గులను సరళదేవదారు దేవదారు మంజిష్ట చందనము కోష్ఠము యేలకులు రేగు నల్లమునగ కరక తాడి పుశిరికలు జటామాంసి శిలారసము లవంగపత్రి గ్రంధితగరము సుగంధపాల వస చల్లగడ్డ పెన్నేరుగడ్డ పెద్దసదాప గలిజేరు వీటిని కల్కముజేసిచేర్చి పైకషాయమునందువైచి తైలపక్వముగ గాచి బంగారుపాత్రయందైనను లేక వెండిపాత్రయందైనను లేక మృణ్మయపాత్రయందైనను వుంచి సేవించిన సర్వవాతములు నశించు. బాలింతకు బలానుసారముగనిచ్చిన బాలింతరోగము నివర్తించు. వంధ్యాస్త్రీసేవించిన పుత్రవతియగు పురుషుడుసేవించిన ధాతువృద్ధియగు. మరియు యథాబలముగసేవించిన క్షీణవాతము మర్దఘాతము దండాఘాతము పీడ అస్థిభంగము ఆక్షేపకాదివాతములు యివియన్నియు నశించు. వృద్ధు సేవించిన స్థిరయౌవనముగలవాడగు. (ఈతైలము. రాజపూజితంబుగనుండు.)

### శతావరితైలము రెండవప్రకారము.

శ్లో॥ శతావరీజాతరసం గృహ్ణీయాద్యంత్రపీడితం। ప్రభూతంతద్రసం
లీఢ్వాతైలస్యాఢకమేవచ। దధిక్షీరేణవిపచేత్ ద్రవ్యాణ్యేతా
నిదాపయేత్।శతపుష్పావచాకుష్ఠ మాంసీశైలేయచందనైః।
ప్రియంగుపద్మకంముస్తం హ్రీబేరోశీరకల్పలం।సైంధవంమధు
కంలోధ్రంగ్రణేయకకుచందనం। చండాయేలాముురాస్పృక్కా
నాలికంపద్మకేసరం। శ్రీవేష్టకంసర్జరసం జీవకర్షభకౌసరీ।
పతంగరేణుకాదార్వీకచ్చూరంశారిబాతథా। మంజిష్ఠామధు
కంచైవద్రవ్యైరేతైః పలోన్మితైః।మధ్యపాదంవిజానీయత్తత్ర
తదవతారయేత్। పథ్యేపానేతథాభ్యంగేనస్యేభోజ్యేచదాప
యేత్।పీడ్యమానేతథావాయౌపక్షాఘాతాధిమంధకే। అర్దితే
కర్ణశూలేచ హ్యూరుస్తంభే కటిగ్రహే। పవనేచశిరఃకంపే
సూతికాయాంప్రదాపయేత్। మన్యాస్తంభేధనుఃకంపేహ్యాం
స్థిభంగేచదారుణే। తథాసర్వాంగదేహాయా శుష్యమాణేషు
ధాతుషు। అనార్తక్షీణరేతస్సు వంధ్యాయాంగర్భిణీషుచ।
వృష్యంపుంసర్నవకరం బల్యమారోగ్యదంమహత్। శతావరీ
తైలమిదంసర్వవాతవికారనుత్॥

తా॥ శతావరి వేళ్ళరసమును పుష్కళముగ యంత్రములోతీసి అందు 256 తులములనూనె పెరుగు పాలు పెద్దసదాప వస కోష్ఠము జటామాంసి శిలాజితు చందనము



నల్లఆవాలు తామరతూండ్లు తుంగముస్తలు వట్టివేరు కురువేరు కాయఫలము సైంధవలవణము అతిమధురము లొద్దుగచెక్క గ్రణేయకము రక్తచందనము యెలికచెవ్విఆకు యేలకలు మురయనెడు వోషధి అత్తిపత్తిఆకు తామరతూండ్లు తామరకేసరములు శ్రీవేష్టకం గుగ్గిలము జీవకమనుగ్రంధ్యము లేక వేగిసచెట్టు ఋషభకము కచోరములు పతంగము రేణుకవిత్తులు మానిపసపు కచోరములు సుగంధపాల మంజిష్ఠ అతిమధురము వీటినన్నియు ప్రత్యేకము 4 తులములవంతునచేర్చి కల్కముజేసి పైకషాయమునందువైచి మధ్యపాకముతో తైలముసిద్ధపరచి పథ్యముతోపానము అభ్యంజనము నస్యము అన్నసహితముగ సేవనజేసిన వాయుపీడ పక్షాఘాతము అధిమంథము అర్దితవాతము కర్ణశూల వూరుస్తంభము కటిగ్రహము శిరఃకంపవాతము సూతికావాతము మన్యాస్తంభము ధనుర్వాతము కంపవాతము అస్థిభంగము సర్వాంగవాతము సప్తధాతుక్షయము రోగములేకనే శుక్లక్షయము యివియన్నియు నశించుటయేగాక వంధ్యయు పుత్రవతియగు. మరియు మైధునపటుత్వము వయస్థాపకము బలము ఆరోగ్యము గర్భిణీస్త్రీలకు హితము. వీటిని గలుగంజేయు.

### చందనాదితైలము.

శ్లో॥ చందనంపద్మకంకుష్ఠ ముశీరందేవదారుచ। నాగకేసరపత్రైః
లాత్వఙ్మాంసీతగరంజలం। జాతీఫలంఘోటఫలం కుంకుమం
జాతిపత్రికా। సఖుంకుందరుకస్తూరిచండాశైలేయమార్ద్రికం।
పతంగంపుష్కరంముస్తా రక్తచందనశారిబాః। సటీకర్పూర
మంజిష్ఠాలాక్షాయష్టిప్రియంగవః। శతపుష్పావరీమూర్వాహ
శ్వగంధామహౌషధం। పద్మకేసరశ్రీవేష్టరసాగరుహరేణవః।
స్పృక్కాలవంగకంకోలం ద్రవ్యైరేభిర్ద్వికార్షికైః। దశ
మూలకషాయస్య షడ్భాగాఃపయసః స్తథా। యవకోలకుళు
త్థానాం బలామూలస్యచైకతః। నిక్వాథ్యక్వాథోభాగాచ్చా
తైలస్యచచతుర్దశ। తతఃపక్వంవిజానీయాత్ క్షిప్రంతదవతా
రయేత్।శుభేపాత్రేవినిక్షిప్య హర్మ్యాషధైస్సుగంధిభిః। ప్రతి
వాసంతతఃకార్య మేషాంసంయోజనేవిధిః। ప్రాయోయంసుకు
మారాణా మీశ్వరాణాంసుఖాత్మనాం। స్త్రీణాంస్త్రీబృంద
గర్భాణామలక్ష్మీకలినాశనం। అశీతివాతజాన్రోగా న్వాత

రక్తంవిశేషతః। సూతికాబాలమర్మాస్థిహతక్షీణేషుపూజితం ।
జీర్ణజ్వరంసదాహంవా శీతంవావిషమజ్వరం । శోషాపస్మా
రకుష్ఠఘ్నం వంధ్యాయాంచసుఖంప్రదం । వ్యాధితానాం
హితార్థాయయేతుకండూడిపీడితాః। విశేషాద్రూక్షదేహానాం
శ్విత్రిణాంచవిశేషతః । సర్వకాలప్రయోగేణ కాంతలావణ్య
పుష్టిదం । వినిర్మితమిదంతైలమాత్రేయేణమహర్షిణా । నచా
స్మాత్సహసారోగో ప్రభవత్యూర్ధ్వజత్రుజః । అస్యప్రయోగా
త్తైలస్యజరానలభతేనరం। చందనాద్యమిదంతైలంలోకానాం
చహితంమతం ॥

తా॥ చందనము తామరతూండ్లు కుష్ఠము వట్టివేరు దేవదారు నాగకేసరములు లవంగపత్రి యేలకులు లవంగపట్ట జటామాంసి గ్రంథితగరము వట్టివేరు జాజికాయ గొట్టికాయలు కుంకుమపువ్వు జాపత్రి నఖమను గ్రంథ్యము గుగ్గిలము కస్తూరి వోమము రాతిపువ్వు అల్లపురసము పతంగము పుష్కరమూలము తుంగముస్తెలు రక్తచందనము సుగంధపాల కచోరములు పచ్చకర్పూరము మంజిష్ఠ లక్క అతిమధురము కటుకరోహిణి పెద్దసోపు చల్లగడ్డ చాగ పెన్నేరుగడ్డ శొంఠి తామరకేసరములు శ్రీవేష్ఠము అగరుశొంఠి కృష్ణాగరు రేణుకవిత్తులు అత్తిపొత్తాకు లవంగములు తక్కోలములు వీటిని ప్రత్యేకముగ 2 తులములవంతున గ్రహించి కషాయముబెట్టి దశమూలములకషాయము 8 భాగములు పాలు 6 భాగములు యవలు రేగుపులవలు చిట్టాముట్టి వీటికషాయము ప్రత్యేకము వొక్కొక్క భాగము వీటినన్నియు నేకముగచేర్చి కషాయములో 14 వ భాగము నూనెవైచి తైలపక్వముగకాచి ఉత్తమభాండమునకు ధూపాధివాసనలుయిచ్చి అందులో తైలముపునిచి అభ్యంజనముజేసిన ఆశీతివాతములు వాతరక్తము బాలింతరోగము బాలరోగము మర్మాఘాతము అస్థిభంగము క్షీణవాతము తాపయుక్తమగు జీర్ణజ్వరము శీతజ్వరము విషమజ్వరము శోష అపస్మారము కుష్ఠము దురద అత్యుష్ణము శ్వేతకుష్ఠము యివినశించుటయేగాక వంధ్యాస్త్రీలకు పుత్రోత్పత్తిగలుగు. మరియు దీనిని సర్వకాలమునందు సేవించిన తేజస్సు పుష్టి వీటిని గలుగంజేయు. మరియు నీతైలమును సేవించిన గొంతు కుడిభాగమునందుండు రోగములు ముదిమి యివి యెప్పుడునుగలుగదు. ఇదియు సుకుమారులు రాజులు స్త్రీలు గర్భిణీస్త్రీలు వీర్లకు సుఖావహముగనుండుటయేగాక అలక్ష్మి పాపము యివి యన్నియుందొలుగు. (ఇదియు సర్వలోకహితావహముగ ఆత్రేయమహాముని చే నిర్మింపబడిన చందనాది తైలము.)



## రాస్నాపూతికతైలము.

శ్లో॥ దశమూలబలాదారు హ్యశ్వగంధాశతావరీ । వరుణైరండ
నిర్గుండీ తర్కారీశిగ్రుమోరటం। సహచరంచిత్రమూలం కరం
జాంకోలమూలకం । పునర్నవంచభూపీలు హ్యర్కపుంఖీ
దురాలభా । జీవంతీవిషతిందుశ్చ వాతారీహింస్రశిగ్రుకం ।
అలర్కయవకోలంచ కులిత్థానాంకషాయకం । ఏతేషాంచ
సమంరాస్నా పూతికంచతయోస్సమం॥ అష్టభాగావశేషంతు
కషాయమవతారయేత్ ।తత్సారంతిలత్ లంచ హ్యజాక్షీరంచ
తత్సమం।గుగ్గులుంతగరంమాంసీ త్రికటుత్రిఫలానిచ । చాతు
ర్జాతంకచోరంచ విడంగామరదారుచ । హింగురాస్నావచా
తిక్తా పాఠాయష్టికచిత్రకం। ప్రియంగుపిప్పలీమూలంచందనం
చవ్యదీప్యకం।వరాళంచంపకంకుష్ఠమంజిష్ఠామిశిసర్షపాః । జాతీ
ఫలంసుగంధంచ హ్రీవేరంసమాంశకం । ఏతత్ లస్యషష్ఠాం
శం కల్కద్రవ్యాణిదాపయేత్ । సుముహూర్తేసునక్షత్రేనవ
వస్త్రేణపీడయేత్ । పానలేపనవస్యాద్యై శ్శిరోవస్తిషుయో
జితం। ధనుర్వాతేంతరాయామేగృధ్రిస్యానవబాహుకే।ఆక్షే
పకేన్రణాయామే విశ్వాచ్యామపతంత్రకే । అర్ధ్యవాతే
హనుస్తంభేశిరావాతేపతానకే। భ్రూశంఖకర్ణనాసాక్షిజిహ్వా
స్తంభేచదారుకే । ఖలాయఖంజతాపంగు సర్వాంగైకాంగ
మారుతే। అర్దితేపాదహర్షేచపక్షాఘాతేప్రశస్యతే । ఊరు
స్తంభంసుప్తతాతం నాశయేన్నాత్రసంశయః । రాస్నాపూతి
కనామైతత్తైలమాత్రేయనిర్మితం ॥

తా॥ దశమూలము చిట్టాముట్టి మానిపసపు పెన్నేరుగడ్డ చల్లగడ్డ పులిమిడి ఆముదపువేరు వావిలితక్కెడుమునగ చెరుకువేళ్ళు పచ్చగోరింట చిత్రమూలము కానుగ అంకోలములు ముల్లంగి గలిజేరు నేలగోగు అర్కపుంఖి తీటకసింద తిప్పతీగ ముష్టివిత్తులు యెర్రఆముదపువేరు జటామాంసి మునగ యెర్రపత్తి యవలు రేగు ఫులవలు వీటికన్నిటికి సమం రాస్న వీటికన్నిటికి సమము కానుగపట్ట వీటిసన్నిటియు కషాయము కాచి అష్టమాంశముగదించుకొని కషాయమునకు చతుర్థాంశము నూనె నూనెకు సమము

మేకపాలు గుగ్గులము గ్రంథితగరము జటామాంసి శొంఠి మిరియాలు పిప్పళ్లు కరకతాండ్ర పుశిరికలు లవంగపట్ట లవంగపత్రి యేలక్కాయలు నాగకేసరములు కచోరములు వాయువిళంగములు దేవదారు ఇంగువ రాస్న వస కటుకరోహిణి అగరుశొంఠి అతిమధురము చిత్రమూలము ప్రేంకణము మోడి చందనము చవ్యము వోమము లవంగములు సంపంగిమొగ్గలు కుష్ఠము మంజిష్ఠ పెద్దసోపు తెల్లఆవాలు జాజికాయ సుగంధపుకసువు అగలుశొంఠి పట్టివేరు వీటినన్నియు చూర్ణించి నూనెకు ఆరవభాగము చేర్చి మందాగ్నిచే తైలపక్వముగకాచి సుదినంబునదించి పానము లేపన శిరోవస్తి వీట్లనుజేసిన ధనుర్వాతము అంతరాయామవాతము గృధ్రసీవాతము అవబాహుకవాతము ఆక్షేపకవాతము ప్రణాయామవాతము విశ్వాచీవాతము అపతంత్రకవాతము అఢ్యవాతము హనుస్తంభవాతము శిరావాతము అపతానకవాతము భ్రమివాతము శంఖవాతము కర్ణవాతము నాసావాతము అక్షివాతము జిహ్వాస్తంభము కలాయఖంజవాతము పంగువాతము సర్వాంగవాతము యేకాంగవాతము అర్దితవాతము పాదహర్షవాతము పక్షాఘాతవాతము వూరుస్తంభవాతము సుప్తవాతము వీటినన్నిటిని నశింపజేయు. (యిదియు ఆత్రేయ మహామునిచే నిర్మింపబడిన రాస్నాపూతిక తైలము.)

## బలాతైలము.

శ్లో॥ బలామూలకషాయేణ దశమూలశృతేనచ। కులిత్థయవకోలా
నాంక్వాథేనపయసస్తథా । అష్టాష్టభాగయుక్తేనభాగమేకం
చతైలకం । గణేనజీవనీయేన శతావర్యేంద్రదారుణా । మంజి
ష్ఠాకుష్ఠశైలేయతగరాగరుసైంధవైః । వచాపునర్ణవామాం
సీసారివాహయపత్రకైః। శతపుష్పాశ్వగంధాభ్యామేలయాచ
విపాచయేత్ । గర్భార్థినీనాంనారీణాంపుంసాంచక్షీణరేతసాం।
వ్యాయామక్షీణగాత్రాణాం సూతికానాంచయుజ్యతే। రాజ
యోగ్యమిదంతైలం సుఖినాంచవిశేషతః । బలాతైలమితి
ఖ్యాతంసర్వవాతామయాపహం ॥

తా॥ చిట్టాముట్టి 8 భాగములు దశమూలము 8 భాగములు వులవలు యవలు రేగువిత్తులోని పప్పు యివిప్రత్యేకము 8 భాగములు వీటిని ప్రత్యేకముగ 32 భాగముల నీళ్ళయందువైచి ప్రత్యేకముగ చతుర్భాగావశేషముగ కషాయముకాచి వడియగట్టి 8 భాగములు పాలు 1 భాగము నువ్వులనూనె వీటినన్నియు నేకముగచేర్చి అందు జీవనీయగణమునందు జెప్పంబడిన ఔషధములు చల్లగడ్డ మంజిష్ఠ కోష్ఠము దేవదారు



రాతిపువ్వు గ్రంథితగరము అగరు సైంధవలవణము వస తెల్లగలిజేరు జటామాంసి తెల్లసుగంధపాల నల్లసుగంధపాల లవంగపత్రి పెద్దసోపు పెన్నేరుగడ్డ యేలకులు వీటినన్నియు నూనెకు చతుర్థాంశమువైచి కల్కముజేసి చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి సేవించిన సమస్తవాతములను నివర్తించు. మరియు వంధ్యాస్త్రీలు పానముజేసిన పుత్రులుంగనియెదరు. ధాతుక్షీణముగల పురుషులు సేవించిన ధాతువృద్ధిగలుగు. మిగుల మార్గాయాసముజెందిన మనుజులు సేవించిన శ్రమ నివర్తియగు. బాలింతలు సేవించిన బాలింతరోగము నిర్జించు. మరియు నిది రాజయోగ్యముగనుండు.

## గ్రీవస్తంభాది వాతమునకు మాషాదితైలము.

శ్లో॥ మాషాయవాతసీక్షుద్రా మర్కటీచకురంటకః । గోకంటటుం
టుకశైచ్ఛపాం కుర్యాత్సప్తపలంపృథక్ । చతుర్గుణాంబునా
పక్త్వాపాదశేషంశృతంనయేత్ । కార్పాసాస్థినిబదరంశణబీజం
కులిత్థకం। పృథక్ చతుర్దశపలంచతుర్గుణజలేపచేత్। చతుర్థాం
శావశిష్టంచగృహ్ణీయాత్క్వాథముత్తమం। ప్రస్థైకంఛాగమాం
సస్యచతుష్షష్టిపలేజలే। నిక్షిప్యపాచయేద్ధీమాన్పాదశేషంరసే
నయేత్ । తైలప్రస్థంతతఃక్వాథాన్సర్వానేతాన్వినిక్షిపేత్ ।
కల్కైరేభిశ్చవిపచేదమృతాకుష్ఠనాగరైః । రాస్నాపునర్న
వైరండైఃపిప్పల్యాశతపుష్పయా। బలాప్రసారిణీభ్యాంచమాం
సీకటుకయాతథా । పృథగర్ధపలైరేతైస్సాధయేన్మృదువహ్ని
నా । హన్యాత్తైలమిదంశీఘ్రంగ్రీవాస్తంభాపబాహుకౌ । అ
ర్ధాంగశోషమాక్షేపమూరుస్తంభాపతానకౌ । శాఖాకంపం
శిరఃకంపంవిశ్వాచీమర్దితంతథా । మాషాదికమిదంతైలం
సర్వవాతవికారనుత్ ॥

తా॥ మినుములు యవలు అగశివిత్తులు ములుకదురదగొండివిత్తులు గోరింట పల్లేరుటుంటుక యివియన్నియు ప్రత్యేకము 7 పలములు వీటిని 224 పలముల నీళ్ళయందువైచి చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి ప్రత్తిగింజలలోనిపప్పు రేగువిత్తులలోని పప్పు గోగువిత్తులు వులవలు వీటినన్నియు ప్రత్యేకముగ 14 పలములవంతున 224పలముల నీళ్ళయందువైచి చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి ఛాగమాంసము 1 ప్రస్థము 64 పలముల నీళ్ళయందువైచి చతుర్థాంశముగ కషాయము కాచి వడి

యగట్టి పిదప 1 ప్రస్థము నూనె వీటినన్నియు నేకముగజేర్చి అందు తిప్పతీగ కుష్ఠము శొంఠి రాస్న తెల్లగలిజేరు ఆముదపువేరు పిప్పళ్లు పెద్దసోపు చిట్టాముట్టివేరు ప్రసారిణి జటామాంసి కటుకరోహిణి వీటినన్నియు ప్రత్యేకముగ ½ పలముచేర్చి కల్కముచేసి వైచి మృద్వగ్నిచే తైలపక్వముగ కాచి సేవించిన గ్రీవాస్తంభవాతము అపబాహుక వాతము అర్ధాంగవాతము ఆక్షేపకవాతము వూరుస్తంభవాతము అపతానకవాతము హస్తపాదాదిశాఖాకంపము శిరఃకంపము విశ్వాచీవాయువు అర్దితవాయువు యివి యన్నియు నశించుటయేగాక సర్వవాతములు నశించు.

బాహుకంపవాతమునకు మాషతైలము.

శ్లో॥ మాషప్రస్థేహ్యపామష్టౌ పాకేస్మిన్పాదశేషితే ।
జీవనీయమిసీవ్యోష రాస్నాయష్ట్యాహ్వసైంధవైః ।
అత్మగుప్తాయుతంతైలం ప్రస్థంక్షీరంచతుర్గుణం ।
వస్తికంచాపబాహుంచ బాహుకంపంవినాశయేత్ ॥

తా॥ మినుములు 4 శేర్లు భాండమునందువైచి దానికెనిమిదింతలు నీళ్లుబోసి చాతుర్భాగావశేషముగకాచి అందు పాలతూర పిన్నసదాప త్రికటుకములు దుంప రాస్న యష్టిమధుకము సైంధవలవణము ధూలగొండివిత్తులు వీటినిచూర్ణించి ప్రత్యేకము పావు శేరుచేర్చి మంచినూనె 4 శేర్లు పాలు 16 శేర్లు వీటినన్నియు నేకముగ కలిపి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనము జేయుచుండిన వస్తివాతము అప బాహుకవాతము బాహుకంపవాతము యివి హరించు.

ఆమ్లాదివాతములకు విషతిందుకతైలము.

శ్లో॥ విషతిందుకవృక్షస్య ఫలసారస్యప్రస్థకం । ద్వావ్యష్టకేనారనాళే
నసంమిశ్ర్యాలోడ్యయత్నతః। జంబీరనీరంద్విప్రస్థంప్రస్థంతద్బీజ
చూర్ణకం। ప్రస్థమేరండతైలంచద్విప్రస్థంతిలతైలకం । తావ
త్కషాయంతత్తైలంనవవస్త్రేణడోలితం ॥ సర్వాంగసంధ్యస్థి
గతామ్లనాయుకఫామయేచానిలఘోరశూలే । విలోమవా
యావనులోమవాయాస్తంభేధనుర్వాతఇతిప్రశస్తం ॥

తా॥ విషముష్టివిత్తులు 4 శేర్లయందు జొన్నకలి 32 శేర్లువైచి 12 శేర్లు మిగులునట్లుల కషాయముకాచి నూతనవస్త్రమున వడియగట్టి అందు నిమ్మపండ్లరసము 8 శేర్లు ముష్టివిత్తులచూర్ణము 4 శేర్లు మంచినూనె 8 శేర్లు వీటినన్నియు నేకముగకలిపి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనముజేయుచుండిన సర్వాంగవాతము సంధివాతము



అస్థివాతము ఆమ్లవాతము కఫవాతము ఘోరమగు వాతశూలలు విలోమవాతము అను లోమవాతము వూరుస్తంభవాతము ధనుర్వాతము యివియన్నియు నశించు.

స్వరహీనవాతమునకు వాతకులాంతకతైలము.

శ్లో॥ రసగంధశిలాతాళచూర్ణంమర్ద్యంచకాంజికైః ।
లిప్త్వావస్త్రేకృతాంవర్తింతైలాక్తాంజ్వాలయేన్ముఖాత్ ।
స్రావయేద్గ్రాహయేత్తైల మధఃపాత్రేఘృతైస్సహ ।
తత్తైలంలేపయేత్పత్రేనాగవల్ల్యాస్తుభక్షయేత్ ।
స్వరహీనవికారఘ్నం సర్వవ్రణహరంపరమ్ ॥

తా॥ పాదరసము గంధకము కర్పూరశిలాజితు తాళకము వీటినన్నియు ప్రత్యేకముగ శుద్ధిజేసి సమభాగములుగచేర్చి ఖల్వమునందువైచి కలితోమర్దించి వస్త్రమునకు పూసి యెండించి వర్తిజేసి నూనెయందుతడిపి దీపము ముట్టించి దానిక్రిందుగ నొక పాత్రయునిచిన అందునూనె వడియును. ఆనూనెయందు ఆవునెయ్యి కలిపి తమల పాకుకు లేపనముజేసి సేవించిన స్వరహీనవాతము శరీరమునకు లేపనముజేసిన సర్వ వ్రణములు నశించు.

కర్ణవాతమునకు దశమూలాదితైలము.

శ్లో॥ క్వాథశ్చదశమూలానాం ఛాగక్షీరంచతత్సమమ్ ।
తిలతైలంద్వయోస్తుల్యం పాచ్యంతైలావశేషితమ్ ।
తత్తైలం[illegible]ర్ణే బాధిర్యంనాశయేద్ధ్రువమ్ ॥

తా॥ మారేడు గుమ్ముడు తక్కలి కలిగొట్టు దుండిలము కోలపొన్న నేలపొన్న పెద్దములక నేలములక పల్లేరు వీటినన్నియు సమభాగములుగజేర్చి కషాయముబెట్టి కషాయమునకుసమం మేకపాలునుజేర్చి యీరెంటికిసమం మంచినూనెవైచి తైలపాక ముగవండి కర్ణములయందువైచిన బధిరత్వము ధ్వని ఇవి శీఘ్రముగ నివర్తియగు.

సర్వవాతములకు అర్కాదితైలము.

శ్లో॥ అర్కక్షీరమజాక్షీరం నిర్గుండీతింత్రిణీరసః ।
తిలతైలసమాయుక్తం వాతాశీతివినాశనమ్ ॥

తా॥ జిల్లేడుపాలు మేకపాలు వావిలియాకురసము చింతాకురసము నూనె వీటిని సమభాగములుగ భాండమునందువైచి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనము జేసిన 80 వాతములుహరించు.

### ఏరండపుటపాకము.

శ్లో॥ నిస్తుషంబీజమేరండంపయస్యష్టగుణేపచేత్ । తస్మిన్పయసిసంశోష్యతద్బీజంపరివేషయేత్ । పశ్చాద్ఘృతేనసంయుక్తంసంపచేన్మృదువహ్నినా। కటుత్రికంలవంగంచఏలాత్వక్పత్రకేసరం। అశ్వగంధాశిఫారాస్నా షడ్గంధారేణుకానరీ । లోహంపునర్నవాశ్యామాహ్వయశీరంజాతిపత్రకం । జాతీఫలంత్వభ్రికంచ సూక్ష్మచూర్ణంతుకారయేత్ । శీతభూతేవలేహోయంతస్మిన్ఖండసమోదయమ్ । వాతారిపాకనామాయంప్రాతరుత్థాయ భక్షయేత్ । అశీతివాతరోగాంశ్చచత్వారింశచ్చపైత్తికాన్॥ ఉదరాణితథాచాష్టౌ స్వయంరోగాన్నిహంతిచ । వింశతింమేహాన్రోగాన్షష్టినాడీవ్రణానిచ । హంత్యష్టాదశకుష్ఠాని క్షయరోగాంశ్చసప్తచ । పంచైవపాండురోగాంశ్చపంచశ్వాసాన్ప్రణాశయేత్ । చతుర్గ్రహణీరోగాన్దృష్టిరోగంగళగ్రహమ్ । అనేకవాతరోగాంశ్చతాన్సర్వాంశ్చవినాశయేత్ । శుక్లపాకమిదంఖ్యాతంసర్వరోగనివారకమ్ ॥

తా॥ ఆముదపుగింజలలోని పప్పుతీసి యెనిమిదు [illegible] పాలువైచి పచనముజేసి పప్పునుయెండించి మెత్తగనూరి నేతిలోవైచి మందాగ్నితో పచనముజేసి చల్లారిన పిదప శొంఠి మిరియాలు పిప్పళ్ళు లవంగములు ఏలకలులవంగపట్ట లవంగపత్రి నాగకేసరములు పెన్నేరుగడ్డ జటామాంసి రాస్న నల్లవస రేణుకవిత్తులు చల్లగడ్డ లోహభస్మము గలిజేరు కరక్కాయ వట్టివేరు జాజికాయ జాపత్రి అభ్రకభస్మము వీటిని సమభాగములుగ చూర్ణించి వీటినన్నియు నేకముగచేర్చి వీటికిసమము చక్కెర పాకముబట్టి అందువైచి బాగుగ కలియబెట్టిన సిద్ధమగు. దానిని వుదయమునందు పుచ్చుకొనిన అశీతివాతము 40 విధములగు పిత్తరోగములు 8 విధములగు వుదరరోగములు వింశతిమేహములు 60 విధములగు నాడీవ్రణములు అష్టాదశకుష్ఠువులు 7 విధములగు క్షయలు 5 విధములగు పాండువులు 5 విధములగు శ్వాసలు 4 విధములగు సంగ్రహణి దృష్టిరోగములు గళగ్రహము సమస్తవాతరోగములు ఇవియన్నియు నశించుటయేగాక సర్వరోగములు నశించు.



### రసోన పాకము.

శ్లో॥ తేషూగ్రగంధనాశాయరాత్రౌతక్రేవినిక్షిపేత్ । ప్రాతస్త్వపాస్యతత్పిష్ట్వాతతేదుగ్ధేవిపాచయేత్ । విస్తుషంలశునంప్రస్థంక్షీరప్రస్థచతుష్టయమ్ । విపాచ్యసాంద్రీభూతేస్మిన్సర్పిషఃకుడవంక్షిపేత్ । రాస్నావటీవృషాచ్ఛిన్నాసఠీవిశ్వాసురద్రుమమ్ । వృద్ధదారుకదీప్యాగ్నిశతాహ్వాపునర్నవా । ఫలత్రయంపిప్పలీచక్రమిఘ్నఃకర్షసంమితమ్ । విచూర్ణ్యశీతేమధునఃకుడవంతత్రయోజయేత్ । సితయాభక్షయేన్మాత్రా మాధ్యవాతేహనుగ్రహే। ఆక్షేపకాదిభగ్నేచకట్యూరుస్తంభహృద్గ్రహే। సర్వాంగేసంధిభంగేచ వాతజాశీతిరోగిణః । పథ్యోలశునపాకోయంవర్ణాయఃపుష్టికారకః ॥

తా॥ వెల్లుల్లి పొట్టుతీసినది 64 తులములు మజ్జిగలోనానబెట్టి మరుదినమునూరి 246 తులములపాలలోవైచి ఘట్టిపడేటట్టు పచనచేసి అందు 16 తులములనెయ్యి రాస్న చల్లగడ్డ అడ్డసరము తిప్పతీగ కచోరములు శొంఠి దేవదారు వృద్ధదారు వోమము చిత్రమూలము పెద్దసోపు గలిజేరు కరక తాడి వుశిరికలు పిప్పళ్ళు వాయువిళంగములు వీటిని ప్రత్యేకముగ చూర్ణించిప్రత్యేకము 1 తులమువైచి చల్లారినపిదప 16 తులములు తేనెచేర్చిన సిద్ధమగు. దానిని శర్కరానుపానముతో పుచ్చుకొనిన ఆఢ్యవాతము హనుగ్రహవాతము ఆక్షేపకవాతము భగ్నవాతము కటివాతము వూరుస్తంభవాతము హృద్రోగము [illegible]ర్వాంగవాతము సంధిభంగవాతము అశీతివాతములు యివియన్నియు నశించుటయేగాక శరీరకాంతి ఆయుర్వృద్ధి పుష్టి వీటిని గలుగంజేయు.

### కుబేర పాకము.

శ్లో॥ కుబేరంప్రస్థనీరేచ కుస్త్వారాత్రౌచతుర్గుణం। క్షీరేప్రాతఃపచేత్సమ్యగ్ఘృతేనమృదువహ్నినా । శీతంకృత్వాసునిష్పన్నం మధ్యేమధునియోజయేత్ । చాతుర్జాతంత్రికటుకంజాతిపత్రఫలంతథా। దేవపుష్పంవిడంగంచమిశీజీరంఘనంబలా।నిశాద్వయంతథాలోహంశుల్బంవంగంపలార్ధకమ్ । ప్రత్యేకంచూర్ణితంక్షిప్త్వా భక్షయేచ్చపలంబుధః । సర్వాన్వాతమయాన్హంతిహ్యగ్నిమాంద్యంబలక్షయమ్ । ప్రమేహంమూత్రకృచ్ఛ్రంచ

హ్యాశ్మరీగుల్మపాండునుత్ । పీనసంగ్రహణీదోషమతీసారమరో
చకమ్ । మధుపక్వఃకుబేరోయం భక్షయేన్నితరాంబుధః ।
కామవృద్ధికరస్తస్య ధాతువృద్ధిశ్చజాయతే । కాంతిపుష్టికరో
బల్యః కుబేరాఖ్యోరసోత్తమః ॥

తా॥ గచ్చకాయలను ప్రస్థపరిమితజలమునందు రాత్రినానబెట్టి వుదయమున దానిపప్పుతీసి నూరి దానికి 4 గింతలపాలు నెయ్యివైచి మృద్వగ్నితో పచనముజేసి చల్లారినపిదప తేనెవైచి అందు లవంగపట్ట లవంగపత్రి యేలకులు నాగకేసరము శొంఠి మిరియాలు పిప్పళ్ళు జాజికాయ జాపత్రి లవంగములు వాయువిళంగములు పెద్దసోపు జీలకర్ర తుంగముస్తలు చిట్టాముట్టివేరు పసపు మానిపసపు వీటి చూర్ణము ప్రత్యేకము 2 తులములు లోహభస్మము తామ్రభస్మము వంగభస్మము ఇవియన్నియు ప్రత్యేకము 2 తులములు వీటినన్నియు నేకముగజేర్చికలిపి దేహబలాబలమెరిగి సేవించిన సంపూర్ణవాయువు అగ్నిమాంద్యము బలక్షయము ప్రమేహము మూత్రకృఛ్రము అశ్మరీ గుల్మము పాండురోగము పీనస సంగ్రహణి అతిసారము అరుచి వీటిని వశం చేయుటయేగాక కామవృద్ధి ధాతువృద్ధి కాంతి పుష్టి బలము వీటిని గలుగంజేయు.

## లశున పాకము.

శ్లో॥ నిస్తుషంలశునంప్రస్థంక్షీరకుంభేపచేత్సుధీః । ఘృతంపలం చతు
ష్కంచపచేచ్చమృదువహ్నినా । సునిష్పన్నేమధునిక్షేఖండం
ప్రస్థద్వయంక్షిపేత్ । త్రూషణంచచతుర్జాతం గ్రధికంచవ్య
చిత్రకం। విడంగంరజనీయుగ్మంహపుషాగ్నిత్థో ...పకం। పౌష్క
రందీప్యపుష్పంచసురదారుపునర్నవా। శ్వదంష్ట్రానింబరాస్నా
చశతపుష్పావరీశఠీ । అశ్వగంధాత్మగుప్తాచద్రవ్యాణిపిచుమా
త్రయా శుక్రేయథాబలంసేవ్యంరసోనాఖ్యంరసాయనం।సర్వా
న్వాతామయాన్శూలమపస్మారమురఃక్షతం । గుల్మోదరవమి
ప్లీహావర్ధ్మవృద్ధికృమీన్జయేత్ । విబంధానాహశోఫాంశ్చవహ్ని
మాంద్యంబలక్షయం । హిక్కాంశ్వాసంచకాసాంశ్చ హ్యప
తంత్రకమేవచ । ధనుర్వాతంతథాయామం పక్షఘాతాపతాన
కం। అర్దితాక్షేపకంకుబ్జం హనుగ్రహశిరోగ్రహం । విశ్వాచీ
గృధ్రసీఖల్లీపంగువాతంచసంధిజం । బాధిర్యంసర్వశూలంచ



నాశయేదతివేగతః । వాతవ్యాధిగజేంద్రస్య కేసరీవకృతశ్శుభః।
కఫవ్యాధిప్రశమనోబలపుష్టికరస్మృతః ॥

తా॥ 1024 తులములపాలలో బాగుగవొలిచిన వెల్లుల్లి 64 తులములువైచి వుడి కించి పిదప 16 తులములు నెయ్యివైచి చక్కగమధువర్ణముగ పచనజేసి 128 తులములు శర్కర శొంఠి మిరియాలు పిప్పళ్ళు లవంగపట్ట లవంగపత్రి యేలకులు నాగకేసరములు మోడి చవ్యము చిత్రమూలము వాయువిళంగములు పసపు మానిపపు బోడతరము వృద్ధదారు పుష్కరమూలము వోమము లవంగములు దేవదారు గలిజేరు పల్లేరు వేప రాస్న సోపు శతావరీ కచోరములు పెన్నేరుగడ్డ తీటకసిందవిత్తులు వీటి నన్నియు ప్రత్యేకముగచూర్ణించి ప్రత్యేకము 1 తులమువంతునవైచి బాగాకలిపి బలాబలమును యెరిగి సేవించిన సర్వవాతరోగములు శూల అపస్మారము ఉరక్షత గుల్మము వుదరము వాంతి ప్లీహ అండవృద్ధి క్రిమి మలబంధము ఆనాహవాతము వాపు అగ్నిమాంద్యము బలక్షయము యెక్కిళ్ళు వుబ్బసము దగ్గు అపతంత్రకవాతము ధనుర్వాతము అంతరాయామవాతము పక్షాఘాతము అపతానక వాయువు అర్ధితవాతము ఆక్షేపకవాతము కుబ్జవాతము హనుగ్రహవాతము శిరోగ్రహవాతము విశ్వాచీవాతము గృధ్రసీవాతము ఖల్లీవాతము పంగువాతము సంధివాతము బధిరత్వము సమస్తశూలలు కఫము వీటిని శీఘ్రముగ నశింపజేయు. మరియు యీలశునపాకము వాతవ్యాధి యను (యేనుగకు సింహమువలెనుండుటయేగాక బలము పుష్టి వీటినిగలుగంజేయు,)

## స్కందవాతమునకు ఇంద్రవారుణి ఘుటికలు.

శ్లో॥ ఇంద్రవారుణికామూలం మాగధీగుడసంయుతం ।
భక్షయేత్కర్షమాత్రంతు స్కంధవాతంహరంభవేత్ ॥

తా॥ పాపరవేళ్ళు పిప్పళ్ళు వీటినిచూర్ణించి బెల్లమువైచిమర్దించి కర్షమాత్రము సేవించిన స్కంధవాతము నివర్తించు.

## మధువాతమునకు పిప్పల్యాదిఘుటికలు.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలం హింగుళంచశిలాజిత్ ।
గుగ్గులుంవర్థమానంవా మాక్షికేనగుడేనవా ।
పథ్యాశుంఠ్యమృతాక్వాథ పిప్పలీచూర్ణమిశ్రితం ।
భక్షయేన్నిష్కమాత్రంతు మధువాతవినాశయేత్ ॥

తా॥ పిప్పళ్ళు మోడి శుద్ధిజేసిన యింగిలీకము శిలాజితు గుగ్గులము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి తేనెవైచిగాని లేక బెల్లమువైచిగాని నూరి నిష్క

ప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున కరక శొంఠి తిప్పతీగ వీటిని కషాయముబెట్టి పిప్పలిచూర్ణమునుజేర్చి యీ అనుపానముతో సేవించిన మధువాతము హరించు.

## గృధ్రివాతమునకు ద్రాక్షాదిఘుటికలు.

శ్లో॥ ద్రాక్షాయష్టికఖర్జూర మేలాత్వక్పత్రకేసరం।
మధుకులీచందనంచ ముసలీకందమేవచ।
ప్రియాళుమజ్జాసంతుల్యం సర్వాంశంజాతికాఫలం
సిందూరమష్టభాగంచ నవనీతేనమిశ్రితం।
మహావీర్యకరోవృద్ధిం వనితాశతసంగమం॥

తా॥ ద్రాక్ష అతిమధురము ఖర్జూరము యేలకులు లవంగపుచక్క పత్రికెలు నాగకేసరములు తంగేడువిత్తులు శ్రీగంధము నేలతాడిగడ్డలు మెరలిబంక యివి యన్నియు సమభాగములు వీటికిసమము జాజికాయలు వీటికన్నిటికి 8 వ పాలు సిందూరము వీటినన్నియు ఖల్వమునందువైచి మర్దించి చిన్నచిన్నమాత్రలుజేసి సేవించిన నష్టవీర్యదోషమునుమాన్పి వీర్యవృద్ధి దంఢవృద్ధి వీటినిగలుగంజేయుటయే గాక 100 గురు స్త్రీలను రమించుటకు శక్తినిగలుగంజేయు. యిందుకుపథ్యము మధురపదార్థములను సేవించవలయు.

## ఆఢ్యవాతమునకు ప్రభావతివటుకములు.

శ్లో॥ భాగమేకంతుకర్పూరం తదర్ధంశుద్ధగంధకం। తత్సమానవిడం
గాని జాతీపత్రలవంగకం।జాజీఫలంతథాచైలా వ్యోషంచాపి
సమంసమం। శ్లక్ష్ణచూర్ణమిదంసర్వం మర్దయేద్యామ
మాత్రకం। గుడేనమాషమాత్రంతు వటికాంకారయేద్బుధః।
ఇయంప్రభావతీనామ్నా హాఢ్యవాతవినాశకృత్॥

తా॥ రసకర్పూరము 1 భాగము గంధకము $\frac{1}{2}$ భాగము వాయువిడంగములు $\frac{1}{2}$ భాగము లవంగములు 1 భాగము జాపత్రి 1 భాగము జాజికాయ 1 భాగము యేలకులు 1 భాగము శొంఠి 1 భాగము పిప్పలి 1 భాగము మిరియాలు 1 భాగము వీటినన్నియు చూర్ణించి అందు బెల్లమువైచికలిపి 1 యామము మర్దించి మినుపగింజలంత మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున సేవించిన ఆఢ్యవాతము నివర్తించు.



## పంగువాతమునకు ప్రభానతివటుకములు.

శ్లో॥ హరిద్రానింబపత్రాణీ పిప్పలీమరిచానిచ।విడంగంభద్రముస్తాచ
జీరకంవిశ్వభేషజం। చిత్రకంసైంధవంకుష్ఠం విషంపాఠాహరీ
తకీ। ఏతానిసమభాగాని హ్యజామూత్రేణపేషయేత్। చణ
ప్రమాణవటీకా శ్చాయాశుష్కాశ్చ కారయేత్। ఏకా
హ్యుష్ణోదకైఃపీతా విషూచీంచవ్యపోహతి। లూతవిస్ఫోట
భేదేచ గోమూత్రేణవిలేపయేత్। ఉషామూలేనపీతాచే
త్సర్పదష్టవిషంహరేత్। మేహేరక్తప్రవాహేచ శ్రీగంధేన
సమంపిబేత్। అర్కక్షీరేణసంలిప్తావృశ్చికస్యవిషంహరేత్।
హంతిపుష్పంచపటలం రంభాకంధరసాన్వితా। కాకమాచీ
రసైఃపీతా తిమిరాణివినాశయేత్। నీలికాయా రసైరంక్తా
రక్తాక్షిత్వంవినాశయేత్। గుడేనభక్షితాచైవ వాతరోగం
వినాశయేత్॥ భృంగరాజరసైః పీతాశిరోదాహంహరేద్భ్ర
శం।తండులోదకసంయుక్తాకాసంకృఛ్రంవినాశయేత్।గోమూ
త్రేణయుతాపీతాప్లీహారోగంవినాశయేత్। ఛాగక్షీరసమాయు
క్తా వటికాసాశ్వగంధికా।పీతామండలపర్యంతం రాజయక్ష్మ
వినాశినీ॥

తా॥ పసపు వేపాకు పిప్పళ్ళు మిరియాలు వాయువిళంగములు తుంగముస్తలు జీలకఱ్ఱ శొంఠి చిత్రమూలము సైంధవలవణము చెంగల్వకోష్టు అతివస చిరుబొద్ది కరక్కాయవొలుపు వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి ఖల్వమునందునించి మేకమూత్రముతో 4 యామములుమర్దించి శనగలంతమాత్రలుజేసి యెండించి పూటకొకమాత్రచొప్పున వేనీళ్ళతో సేవించిన విషూచి గోమూత్రముతోనూరి శరీరమునకు లేపనముజేసిన లూత విస్ఫోటకవ్రణములు నాగురువేరుయొక్క చందనముతో సేవించిన సర్పవిషములు శ్రీగంధముతో సేవించిన ప్రమేహములు కుసుమరోగములు జిల్లేడుపాలచేనూరి లేపనముజేసిన తేలువిషము అరటిదుంపరసముచే నూరి నేత్రములకువైచిన కంటిలోపడియుండు పూలు పటలములు నల్లకామంచి ఆకురసముతో సేవించిన కన్నులయందుబుట్టు తిమిరరోగములు నీలిఆకుపసరుతోచాది నేత్రములకు అంజనం బిడిన రక్తోద్రేకము నేత్రరోగములు బెల్లముతో సేవించిన వాతరోగంబులును గుంటగలిజేరాకు పసురుతో సేవించిన శిరోవాతము శిరస్సునజనించు తాపము బియ్యపు

కడుగుతో సేవించిన కాస మూత్రకృఛ్రియులు గోమూత్రముతో సేవించిన ప్లీహరోగములు మేకపాలు పెన్నేరుగడ్డ చూర్ణముతో సేవించిన పర్వక్షయలు యిటుల సేవించిన యివియన్నియు నశించు.

## స్నాయువాతమునకు పంచానన కల్పము.

శ్లో॥ మృతంసూతంతథాగంధం కాంతంచాభ్రికమేవచ । తామ్రభస్మమ్మృతంసమ్యక్ నిష్కార్ధంశిఖితుత్థకం । సింధువారస్య భృంగస్య పత్రచూర్ణంపలత్రయం । ఖాదిరంద్విపలంచైవ సర్వంసంచూర్ణ్యనిక్షిపేత్ । స్నిగ్ధభాండేవినిక్షిప్య ద్వికాలం భక్షయేత్సుధీః । నిష్కార్ధమాత్రంసేవేత పథ్యంతక్రౌదనం హితం । లవణక్షారకామ్లాని వర్జయిత్వానిషేవయేత్ । చిరకాలసముద్భూతం వాతంస్నాయుకసంజ్ఞితం।నాశయేన్నాత్ర సందేహో ముక్తకంచూరగాఇవ ॥

తా॥ రసభస్మము గంధకము కాంతభస్మము అభ్రకభస్మము తామ్రభస్మము యివి ప్రత్యేకముగ 4 తులములు శుద్ధిజేసిన మయిలుతుత్థము అర్థనిష్కము వావిలి గుంటగలగర చంద్ర వీటిచూర్ణములు ప్రత్యేకము 2 పలములు వీటినన్నియు నేకముగ జేర్చి బాగుగ చూర్ణించి నేతితోమాగిన భాండమునందునిచి అర్థనిష్కప్రమాణము 2 కాలములయందు వేడినీళ్ళతో పుచ్చుకొనిన చిరకాలముగ బాధింపుచుండెడి స్నాయువాతము నశించి శరీరము శుద్ధమగు. ఇందుకు పథ్యము వుప్పు కారము పులుసు మైథునము మొదలగువాటిని వర్జించి మజ్జిగ అన్నమును భుజింపవలయు.

## పక్ష అర్దిత వాతములకు భృంగాదినస్యము.

శ్లో॥ భృంగైరండకనిర్గుండ్యో మత్స్యాక్షీచార్కపత్రకం ।
సతైలమరిచంనస్యం పక్షఘాతార్దితేషుచ ॥

తా॥ గుంటగలగర ఆముదపుచిగురు వావిలిచిగురు పొన్నగంటిఆకు జిల్లేడు చిగుళ్ళు వీటినన్నియు సమభాగములుగనూరి కల్కముజేసి కల్కమునందు మిరియాల చూర్ణమువైచి నస్యముచేయించిన పక్షఘాతవాతములు అర్దితవాతము యివినశించు.

## మూర్ఛావాతమునకు మధూకాదినస్యము.

శ్లో॥ మధూకపిష్టంసితయాచయుక్తం స్తన్యేననస్యంవినిహంతిమూర్ఛాం। స్తన్యేనక్షీరాళువ్వరసేననస్యం సుచందనంచైవనిహంతి మూర్ఛా



తా॥ ఇప్పపిండి కలకండ వీటిని చనుబాలచేనూరి నస్యముచేసినను లేక చనుబాలు చెరుకురసము శ్రీగంధము వీటిని నేకముగజేసి నస్యముచేసినను మూర్ఛావాతము హరించు.

## అర్దితాదివాతములకు కాశ్మర్యాదినస్యము.

శ్లో॥ కాశ్మరీచవ్యకుష్ఠంచ లవంగందారుసైంధవం ।
పిప్పలీనస్యకంహంతి హ్యర్దితంచహనుగ్రహం ॥

తా॥ గుమ్మడుకొనలు చవ్యము చెంగల్వకోష్ఠు లవంగములు దేవదారు సైంధవలవణము పిప్పలి వీటినన్నియు సమభాగములుగ నూరి నస్యముచేసిన అర్దితవాతము హనుగ్రహవాతము యివి నివర్తించు.

## మూర్ఛాదులకు కుంకుమాదినస్యము.

శ్లో॥ కుంకుమంఘృతసంయుక్తం మూర్ఛాపిత్తవికారనుత్ ।
శిరోభ్రమహరంశ్రేష్ఠ నస్యంవైనాత్రసంశయః ॥

తా॥ కుంకుమపువ్వు నేతియందువైచి నస్యముచేసినను మూర్ఛ పైత్యవికారము తలద్రిప్పుట యివియన్నియు మానును.

## సర్వవాతములకు త్రికటుకాదినస్యము.

శ్లో॥ త్ర్యూషణంచిత్రకంచైవ లాంగలీచేంద్రవారుణీ । వాచామధుకబీజాని తత్రపాఠానదీఫలం । తాళకంవత్సనాభంచ అంకోలక్షారయుగ్మకం । ఏవంపంచదశైతాని సమభాగాని కారయేత్ ।సూక్ష్మచూర్ణీకృతంచైవ నిర్గుండీతింత్రిణీరసైః। ఆర్ద్రికస్యరసైర్మర్ద్యం త్రివిధైశ్చవిచక్షణః । ఏవంనస్యం ప్రదాతవ్య మర్కమూలరసేనచ.। అపస్మారంచహృద్రోగం వాతసంకులమేవచ।ధనుర్వాతంభ్రమంహంతి హ్యున్మాదం సన్నిపాతకం । పూజ్యపాదకృతోయోగో నరాణాంహితకామ్యయా ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు చిత్రమూలము చన్నచర్లగడ్డ పాపరవేళ్ళు వస యిప్పవిత్తులు చిరుబొద్దివేరు సముద్రపాలవిత్తులు శుద్ధతాళకము శుద్ధవసనాభి ఊడుగకొనలు సర్జక్షారము యవక్షారము వీటినన్నియు సమభాగములుగ సూక్ష్మముగ

చూర్ణించి వావిలాకు చింతాకు అల్లము వీటిరసములతో 1 దినము మర్దించి శనగ లంతమాత్రలుజేసి యెండించి పూటకొకమాత్రచొప్పున జిల్లేడువేళ్ళరసముతోచాది నస్యముజేసిన అపస్మారము హృద్రోగము వాతరోగముచే ప్రజ్ఞతెలియకపడుట ధనుర్వాతము భ్రిమణవాతము వున్మాదము సన్నిపాతము యివియన్నియు నశించు.

వాతసాధ్యా సాధ్యములు.

శ్లో॥ పార్శ్వస్థానవిశేషాచ్చ భవేద్రోగవిశేషకృత్ । ధనురాదిరసా
ధ్యస్తు ద్వంద్వలక్షణక స్తథా । స్థాననామానురూపేణ లింగ
భేదాద్వినిర్దిశేత్ ।శుద్ధవాతహతంపక్షం కృచ్ఛ్రిసాధ్యతమం
విదుః । హనుస్తంభార్దితాక్షేప పక్షఘాతాపతానకాః ।
కాలేనమహతాసాధ్యా హ్యసాధ్యాశ్చచిరంగతాః ॥

తా॥ పార్శ్వస్థాన విశేషమువలన రోగవిషములు జనించు. అందు ద్వంద్వ లక్షణములుగల ధనుర్వాతము మొదలగునవి అసాధ్యములు. ఇవి స్థాననామానురూపముగా చిన్హములు భేదములవలన దెలిసికొనవలయు. (శుద్ధవాతజనితము) అనగా కేవలవాతజనితమైన పక్షవాతము కష్టసాధ్యము. హనుస్తంభ అర్దిత ఆక్షేపక పక్షాఘాత అపతానకవాతములు కాలక్రమమున సాధ్యములు. చాలాకాలము గడచిన యెడల అవియు అసాధ్యములని దెలిసికొనవలయు.

వాతరోగ పథ్యములు.

శ్లో॥ అభ్యంగోమర్దనంవస్తిః స్నేహంస్వేదోపగాహనం । సంవా
హనంసంశమన ప్రవృత్తిర్వాతివర్జనం । అగ్నికర్మోపనాహాశ్చ
భూశయ్యాస్నానమాసనం । తైలద్రోణీశిరోవస్తిశ్శమనంనస్య
మాతపః । సంతర్పణంబృంహణంచ కీలాటదధికూర్చికాః ।
సర్పిస్తైలంవసామజ్జా స్వాద్వమ్లలవణారసాః । నవీనాస్తిలగో
ధూమ మాషాస్సంవత్సరోషితాః । శాలయష్షష్టికాశ్చాపి
కులిత్థానాంరసాఃపురః । గ్రామ్యానూపఖరోష్ట్రాశ్చ రాస
భచ్ఛాగలాదయః । ఆరూపాఃకోలమహిష న్యంకుఖడ్గిగజా
దయః । ఔదకాహంసకాదంబ చక్రమర్దబకాదయః । బిలే
శయాభేకగోధా నకులశ్చద్విజాదయః । చటకఃకుక్కుటోబర్హి



స్తిత్తిరశ్చైతిజాంగలాః । శిలీంధ్రిపర్వతోసక్రో గర్గరఃకవయీ
లిశః।ఏరండచులకీకర్మశిశుమార స్తిమింగలః ।రోహితో మద్గురః
శ్రృంగీ వర్మిచఖుడిశోర్ఘుషః । పటోలంశిగ్రువార్తాకం లశునం
దాడిమద్వయం।పక్వంతాలంరసాలంచ లలదంబుపరూషకం ।
జంబీరంబదరంద్రాక్షా నాగరంగోమధూకజమ్ । ప్రసారిణీ
గోక్షురక శ్శుక్లాక్షీపారిభద్రకః । పయాంసిచపయఃపేటీ రుబు
తైలంగవాంజలం । మత్స్యండికాచతాంబూలంధాన్యామ్లం
తిత్తిడీఫలం।స్నిగ్ధోష్ణానిచభోజ్యాని స్నిగ్ధోష్ణంచామలేపనమ్।
విశేషాత్పవనార్తానామామాశయముపాగతే । పక్వాశయస్థే
మాంసస్థే తథాస్నిగ్ధంపిరేచనం । ప్రత్యాధ్మానాధ్మానయో
ర్వావర్తిలంఘనదీపనం । అష్ఠిలాఖ్యేమూత్రవిధిశ్శుక్రస్థేక్షయ
జిత్క్రియా । త్వఙ్మాంసాసృక్సిరాప్రాప్తే హితంశోణితమో
క్షణం।యథాశ్రమంయథావస్థం యథాచరణమేవహి । వాత
వ్యాధౌసముత్పన్నే పథ్యమేతన్నృణాంభవేత్ ॥

తా॥ ఆభ్యంజనము మర్దనము వస్తికర్మ స్నేహము చమటదీయుట స్నానము అంగమర్దన వాతసామక క్రియలు విరేచనము గాలిలేని స్థలమునందువసించుట వాతవేయుట కట్టుకట్టుట భూమిపైశయనించుట స్నానము ఆసనము నూనెపాత్రయందు కూర్చుండుట శిరోవస్తికర్మ శమనక్రియ నస్యము వొత్తడమువేయుట సంతర్పణక్రియ బృంహణక్రియలుజేయుట మజ్జిగతేట నెయ్యి నూనె వస మజ్జ తీపు పులుసు వుప్పు యీరసములు కొత్తనువ్వులు గోధుమలు పాతవుద్దులు 60 దినములకు 12 ధాన్యముల యొక్క పాతబియ్యము వులవలు గుగ్గులము గ్రామ్య అనూపమాంసము మరియు గాడిదె వొంటె పొట్టేలు పంది యెనుబోతు ఖడ్గమృగము యేనుగ దుప్పి వీటిమాంసము మరియు హంస కలహంస చక్రవాక కొంగ వీటిమాంసము కప్ప వుడుము ముంగిస యంద్రకాయలు వీటిమాంసము వూరపిచ్చికలు కోడి నెమలి తిత్తిరి వీటిమాంసము జాంగలమాంసము కుక్కగొడుగు ముసలి మరియు గర్గర కంబ యిరీష గండూష యేరండ చులకి కర్మ శిశుమార తిమింగిల రోహిత మద్గుర శృంగి వర్మి ఖుడీశయను మత్స్యములు మరియు పొట్లకాయ మునగకాయ వంకాయ పుల్లి తియ్య దాడింబ పుల్ల దాడింబ తాటిపండు మామిడిపండు పారుచుండెడినీరు చిట్రేతపండ్లు నిమ్మపండ్లు రేగు పండ్లు ద్రాక్షపండ్లు కిచ్చిలిపండ్లు యిప్పపూలు అత్తిపత్తిఆకు పల్లేరుఆకు శుక్లాక్షి

కూర వేప పాలు పయఃపేటి ఆముదము గోమూత్రము ఖండశర్కర తాంబూలము కూటినీళ్ళు చింతపండు మరియు స్నిగ్ధముగను పుష్టముగను భుజించుట అనులేపనము మిగుల వాతము చేపీడితులు ఆమాశ్రితవాతరోగులు పక్వాశయస్థితివాతరోగులు మాంసగతరోగులు వీర్లకు స్నిగ్ధమగుభోజనము విరేచనము ప్రత్యాధ్మానవాయువుగలవారలకు గుదవస్తి లంఘనము దీపనౌషధములు అష్టీలావాతరోగులకు మాత్రవిరేచనము శుక్రగతవాతరోగులకు క్షయనాశక ఔషధములు మరియు చర్మము మాంసము రక్తము శిరలు వీటియందుండు వాతవికారములకు రక్తముతీయుట యిటుల ఆయారోగుల యొక్క క్రమ అవస్థలను అనుసరించి ఆచరించవలయు. ఇవి వాతరోగములకు పథ్యంబులని తెలిసికొనవలయు.

## అపథ్యములు.

శ్లో॥ చింతాప్రజాగరణవేగవిధానధారణా నిచ్ఛర్ది శ్రమోనశనతాచణకాఃకలాయాః । నీవారకంగుశరనైణవకోరదూషశ్యామాకచూర్ణకురువిందముఖానియాని । ధాన్యానితాలతృణజాతిచరాజమాషాముద్గాగుడాంగతదినీసలిలంకరీరం । జంబూకసేరునలకం క్రముకంమృణాలంలిక్షార బీజమపితాలఫలాస్థిమజ్జా। శాలూకతిందూకకటిల్లకాదీర్ఘరసాలశింబీచవేత్రవరశారముద్గరంచ । శితాంబురాసభవయోపి విరుద్ధమన్నంక్షారోపిశుష్కపలలంక్షుతజస్రుతిశ్చ । క్షౌద్రంకషాయకటుతిక్తరసావ్యవాయోహా స్త్యశ్వయానమపిచంక్రమణంచఖట్వా । ఆధ్మాని నోదినవతోపిపునర్నవి శేషాత్ స్నానంప్రదుష్టసలిలోద్విజఘర్షణంచ। నిశ్శేషతంత్రపరికీర్తితపపవర్గోన్నృణానంమీరణగదేషు ముదంనదత్తే॥

తా॥ ఎల్లపుడుచింత మిగులనిద్రమేలుకొనుట మలమూత్రవిరోధము వమనమునకు ఔషధముపుచ్చుకొనుట మిక్కిలిశ్రమజెందుట వుపవాసముసేయుట శనగలు బొడశనగలు నీవారధాన్యము కొఱ్ఱలు పెరుగుమీదిమీగడ వెదురుబియ్యము శ్యామధాన్యము పిండి కారుబియ్యము మొదలగునవి తాటిపండు మొదలగునవి తృణధాన్యములు అలసందులు పెసలు బెల్లముతోజేర్చిన పదార్థములు యేటినీరు వెదురుమొలకలు సేరెడుపండు తామరవిత్తులు పోకలు తామరతూండ్లు లిక్షారబీజములు తాటివిత్తులోని మజ్జ జాజికాయ తుమికిపండ్లు కాకర మామిడిపండ్లు కాయలు కందిపప్పు పేముపండ్లు



చేపలు పచ్చిపెసలు చల్లనీళ్ళు గాడిదపాలు విరుద్ధాన్నములు క్షారములు యెండిన మాంసములు నెత్తురుదీయుట లావుకమాంసము వగరుపదార్థములు మిగులకారము చేదుపదార్థము మైథునము యేనుగలు గుఱ్ఱములు వీటిమీదయెక్కిపోవుట మిగులతిరుగుట మంచముమీద శయనించుట కడుపుబ్బరముగనుండునపుడు భుజించుట భోజనముజేసి మరల భోజనముజేయుట దుష్టోదకస్నానము దంతముల సందులయందు పొడుచుట యివియన్నియు సమస్తవైద్యశాస్త్రములయందును వాతరోగముల కపథ్యంబులని జెప్పంబడియె.

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంత
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
వాత ప్రకరణన్నామ
షష్ఠోవిలాసః.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

### పిత్తప్రకరణము.

#### రక్తపిత్త కర్మవిపాకము.

శ్లో॥ మద్యపోరక్తపిత్తీస్యా త్సదద్యాత్సర్పిషోఘటమ్ ।
మధునోర్ధఘటంచైవ సహిరణ్యంవిశుద్ధయే॥

తా॥ పూర్వజన్మమందు మద్యపానముజేసినవాడు రక్తపిత్తరోగముగలవాడగు అట్టిరోగి పూర్ణఘృతకుంభమును అర్ధఘటము తేనెను సువర్ణసహితముగ దానంబిడిన రక్తపిత్తము నివర్తించు.

#### రక్తపిత్తమునకు జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ చంద్రక్షేత్రేయదాభౌమో జాయతేమనుజస్తథా ।
రక్తపిత్తీచదుర్నామ నానావ్యాధిసమాకులః ॥

తా॥ చంద్రక్షేత్రమునందు అంగారకుడుండగ జనించిన మనుజుడు రక్తపిత్తము దుర్నామరోగము నానావ్యాధులు వీటిచే పీడింపబడు.

శ్లో॥ రక్తపిత్తంజ్వరందాహ మగ్నివాయ్వోరుపద్రవం ।
లభతేనాత్రసందేహ శ్చంద్రమధ్యేయదాకుజః ।
భౌమమంత్రజపఃకార్యో హోమఃఖాదిరజైస్తిలైః ।
ఘృతేనచసమాయుక్తం దానంరక్తవృషస్యచ ॥

తా॥ మనుజునిజన్మసమయమునందు అంగారకుడు చంద్రమధ్యగుడాయనేని ఆమనుజునికి రక్తపిత్తము జ్వరము దాహము అగ్నివాయువు వీటివలన వుపద్రవము యివి సంభవించుగాన అంగారకమంత్రమును జపించి చంద్రసమిధలు తిలలు వీటిచే హోమముజేసి ఘృతసహితముగ రక్తవర్ణముగల వృషభమును దానంబిడిన పైజెప్పంబడిన వ్యాధులు నివర్తించు.



శ్లో॥ బిల్వచందనబలాశణపుష్పై ర్హింగులీకఫలినీవకుళైశ్చ ।
స్నానమద్భిరిహమగ్నియుతాభి ర్భౌమదోషవినివారణమాశు ॥

తా॥ మారేడు చందనము చిట్టాముట్టి గిలకపూలు నేలములకాకు ప్రేంఖణపు ఆకు వకుళఫలము వీటినన్నియువైచి వుదకముకాచి రోగికి స్నానముజేయించిన చంద్రస్థానస్థితాంగారక దోషము నివర్తించు.

#### రక్తపిత్త నిదానము.

శ్లో॥ ఘర్మవ్యాయామశోకాధ్వ వ్యవాయైరతిసేవితైః । తీక్ష్ణోష్ణ
క్షారలవణై రమ్లైఃకటుభిరేవచ । పిత్తంవిదగ్ధంస్వగుణై ర్విద
హత్యాశుశోణితమ్ । తతఃప్రవర్తతేరక్త మూర్ధ్వంచాధో
ద్విధాపివా । ఊర్ధ్వంనాసాక్షికర్ణాస్యై ర్మేఢ్రయోనిగుదై
రధః।కుపితంరోమకూపైశ్చ సమస్తైస్తత్ప్రవర్తతే ॥

తా॥ చమట వ్యాయామము శోకము మిగులదూరమునడుచుట మైథునము తీక్ష్ణము వుష్ణము యవక్షారాదిక్షారములు వుప్పు పులుసు కారము వీటిని మిక్కిలి సేవించిన పిత్తము కుపితమై తనదాహాదికగుణములచే రక్తమును త్వరితముగ ప్రకోపింపంజేయు. పిదప యారక్తము వూర్ధ్వముఖముగగాని అధోముఖముగగాని లేక వూర్ధ్వాధోముఖముగగాని వెడలు వూర్ధ్వమనగా ముక్కు కన్ను చెవులు నోరు అధః అనగా శిశ్నము యోని గుదము మరియు రోగప్రాబల్యమున అతికుపితమైనయడల సర్వరోమకూపమువలన నగా వెడలు.

#### రక్తపిత్తమునకు పూర్వరూపము.

శ్లో॥ సదనంశీతకామిత్వం కంఠధూమాయనంవమిః ।
లోహగంధశ్చనిశ్వాసో భవత్యస్మిన్భవిష్యతి ॥

తా॥ శరీరము కృశించుట శీతపదార్థములయందు ప్రీతిగలుగుట కంఠమునందుండి పొగవెడలుట వాంతి నిట్టూర్పువిడిచిన యినుము వాసనగలుగుట యిట్టిలక్షణములు రక్తపిత్తమునకు పూర్వరూపములని యెరుంగవలయు.

#### రక్తపిత్తాసాధ్య లక్షణము.

శ్లో॥ మాంసప్రక్షాళనాభంక్వథితమి వచయత్కర్దమాంభోనిభంచ ।
మేదఃపూయాస్రకల్పంయకృదివ యదివాపక్వజంబూఫలాభం ।

యత్కృష్ణంయచ్చనీలంభృశమతి కుణపంయత్ర-చోక్తావికారా ।
స్తద్వర్జ్యంరక్తపిత్తంసురపతి ధనుషాయచ్చతుల్యంవిభాతి ॥

తా॥ రక్తపిత్తము మాంసమునుకడిగిన నీరువలెగాని కషాయమువలెగాని బురద నీళ్ళవలెగాని మెదడు చీము రక్తము మలము వీటివలెగాని పండిన నేరేడుపండువలెగాని నల్లగగాని నీలవర్ణముగగాని పీనుగకంపుగలదిగగాని యింద్రధనుస్సువలె నానావర్ణములుగలదిగగానియుండిన అట్టిరోగిని వైద్యుడు విడువవలయు.

వాతరక్తపిత్తనిదానము.

శ్లో॥ శ్యావారుణంసఫేనంచ తనురూక్షంచవాతికం ॥

తా॥ రక్తపిత్తము నల్లగను యెఱ్ఱగను నురుగుతోగలిసియు సూక్ష్మముగను రూక్షముగను యుండిన యది వాతజన్యమని యెఱుంగవలయు.

పైత్తికరక్తపిత్త నిదానము.

శ్లో॥ రక్తపిత్తంకషాయాభం కృష్ణంగోమూత్రసన్నిభం ।
మేచకాంగారధూమాభ మంజనాభంచపైత్తికం ॥

తా॥ రక్తపిత్తము కషాయమువలెగాని నల్లగగాని గోమూత్రమువలెగాని మద్దిచెక్కు నేతియుమశివలెగాని పొగవలెగాని కాటుకవలెగానియుండిన పిత్తజమని యెఱుంగవలయు.

కఫజరక్తపిత్త నిదానము.

శ్లో॥ సాంద్రంసపాండుసస్నేహం పిచ్ఛిలంచకఫాత్మకం ॥

తా॥ రక్తపిత్తము గట్టిగను యించుక తెల్లగను జిడ్డుగను చిక్కగనుండిన కఫజన్యమని యెఱుంగవలయును.

కఫవాయుసంబంధమువలన రక్తపిత్తప్రవర్తన.

శ్లో॥ ఊర్ధ్వగంకఫసంసృష్ట మధోగంమారుతానుగం ॥

తా॥ రక్తపిత్తము ఊర్ధ్వముఖముగ వెడలిన కఫజమనియు అధోముఖముగ వెడలిన వాతజమని యెఱుంగవలయు. ఇదియసాధ్యము.

ద్వంద్వజసన్నిపాత రక్తపిత్తనిదానము.

శ్లో॥ సంసృష్టలింగంసంసర్గా త్త్రిలింగంసాన్నిపాతికమ్ ॥



తా॥ రక్తపిత్తము ద్విదోషలక్షణయుక్తముగనుండిన ద్వంద్వజమనియు త్రిదోషలక్షణయుక్తమైన సాన్నిపాతికమనియును నెఱుంగవలయు.

అసాధ్యరక్తపిత్త లక్షణము.

శ్లో॥ ద్విమార్గంకఫవాతాభ్యా ముభాభ్యామనువర్తతే ।
ఊర్ధ్వంసాధ్యమధోయాప్య మసాధ్యంయుగపద్గతం ।
ఏకమార్గంబలవతో నాతివేగంనవోత్థితం ।
రక్తపిత్తంసుఖేకాలే సాధ్యంస్యాన్నిరుపద్రవం ।
ఏకదోషానుగంసాధ్యం ద్విదోషంయాప్యముచ్యతే ।
యత్త్రిదోషమసాధ్యంత న్మందాగ్నేర్నాతివేగవత్ ।
వ్యాధిభిఃక్షీణదేహస్య వృద్ధస్యానశ్నతశ్చయత్ ॥

తా॥ కఫము వాతము యీరెంటివలన జనించిన రక్తపిత్తము ఊర్ధ్వాధోమార్గముగ వెడలు అందు వూర్ధ్వముఖముగ వెడలిన సాధ్యము. అధోముఖముగ వెడలిన కష్టసాధ్యము వుభయమార్గములుగ వెడలిన యసాధ్యమనియు నెఱుంగందగు. మరియు బలవంతునికి నూతనముగజనించి అతివేగములేక యేకమార్గముగ వెడలినను లేక హేమంతశిశిరాదిఋతువులయందు వుత్పన్నమైనను అది సుఖసాధ్యమని యెఱుంగవలయు. మరియు వొకదోషమువలన జనించిన సుఖసాధ్యమనియు ద్విదోషమువలన జనించిన కష్టసాధ్యమనియు త్రిదోషమువలన జనించిన రక్తపిత్తము అగ్నిమాంద్యముగలదిగను వేగరహితముగనుండుగాన అసాధ్యమని యెఱుంగవలయు. మరియు వ్యాధివలన క్షీణించినవానికి వృద్ధునికి అన్నద్వేషముగలవానికి జనించిన రక్తపిత్తము అసాధ్యమని యెఱుంగవలయు.

రక్తపిత్తోపద్రవ లక్షము.

శ్లో॥ దౌర్బల్యంశ్వాసకాసజ్వరవమథుమదాఃపాండుతాదాహమూర్ఛా
భుక్తేఘోరోవిదాహ స్త్వధృతిరపిసదాహృద్యతుల్యాచపీడా ।
తృష్ణాకోష్ఠస్యభేదశ్శిరసిచతపనంపూతినిష్ఠీవనత్వం ।
భక్తద్వేషావిపాకౌవికృతిరపిభవేద్రక్తపిత్తోపసర్గాః ॥

తా॥ దుర్బలత్వము శ్వాస కాస జ్వరము వాంతి మత్తత శరీరము తెల్లగనుండుట తాపము మూర్ఛ మిగులఅన్నము భుజించుట మిగుల దాహము అస్థైర్యము సర్వకాలములయందు హృదయమున సహించతగనిపీడ దప్పి మలము వెడలునపుడు కోష్ఠ

స్థానమునందు నొప్పి శిరస్సంతాపము వుమిశినయెంగిలి దుర్గంధముగనుండుట అన్నద్వేషము అజీర్ణము యిట్టివికారములు రక్తపిత్తోపద్రవములని యెరుంగవలయు.

అసాధ్య లక్షణము.

శ్లో॥ యేనచోపహతంరక్తం రక్తపిత్తేనమానవః ।
పశ్యేద్దృష్టంపియచ్చాపి తచ్చాసాధ్యమసంశయం ।
లోహితంఛర్దయేద్యస్తు బహుశోలోహితేక్షణః ।
లోహితోద్గారదర్శీచ మ్రియతేరక్తపైత్తికః ॥

తా॥ మనుజునికి రక్తపిత్తమువలన రక్తముచెడియుండినను ఆకసముపడునటుల నుండినను అట్టిమనుజుడు జీవించడు. మరియు రక్తముగ్రక్కినను కన్నులు మిక్కిలి యెఱ్ఱగనుండినను రక్తయుక్తముగ తేనుపువచ్చినను సమస్తపదార్థములు రక్తవర్ణముగ గనిపించినను అట్టిమనుజుడు జీవించడు.

రక్తపిత్తోపచారములు.

శ్లో॥ అతిప్రవృద్ధదోషస్య పూర్వంలోహితపిత్తినః। అక్షీణబలమాం
సాగ్నేఃకర్తవ్యమపితర్పణం । ఊర్ధ్వగేరేచనంశస్తమధోగేవ
మనంహితం।పిత్తాస్రంశమయేన్నాదౌప్రవృత్తంబలినస్సృతం।
హృత్పాండుగ్రహణీరోగ ప్లీహగుల్మోదరాదికృత్ । క్షీణమాం
సబలంబాలంవృద్ధంశోషానుబంధినం। అవామ్యమవిరేచ్యంచ
శమనీయైరుపాచరేత్ । శాలిపర్ణ్యాదినాసిద్ధః పేయోయూష
స్త్వథోగతే । రక్తాతిసారహన్తాచ యోజ్యోవిధిరశేషతః। ప
యాంసిశీతానిరసాశ్చజాంగలాస్సతీనయూషాశ్చస శాలిపిష్ట
కాః।హితానిచైతానిరసక్తపిత్తేచాన్యాన్యపిస్యుఃకిలపిత్తహాని॥
మసూరముద్గచణకాస్సమకుష్ఠాఢకఫలాః। ప్రశస్తాసూపయూ
షార్థేకల్పితారక్తపిత్తినాం ॥

తా॥ రక్తపిత్తను జనించిన మనుజునికి వాతపిత్తశ్లేష్మములు మిక్కిలి వృద్ధిజెందినను బలమాంసములు క్షీణించకయుండెనేని ముందుగ వుపచారము చేయవలయు. మరియు రక్తపిత్తము వూర్ధ్వముఖముగ వెడలిన విరేచనమును అధోముఖముగ వెడలిన వమనమును జేయించవలయు. మరియు బలవంతుడగు మనుజుడు ఆదియందే రక్తపిత్తమునకు చికిత్సజేయుడేని హృద్రోగము పాండు గ్రహణి ప్లీహ గుల్మము వుదరము



యివిమొదలు రోగములను గలుగంజేయు. మరియు మాంసము బలము యివిక్షీణించిన మనుజునికి బాలులకు వృద్ధులకు శోషించినవారలకు రక్తపిత్తరోగమునందు వమనవిరేచనములను యివ్వంజనదు. వుపచారములు మాత్రము జేయందగు. మరియు రక్తపిత్తము అధోముఖముగవెడలువానికి శాలిపర్ణ్యాదికషాయము గంజి వీటినినొసంగి రక్తాతిసారనివర్తకములగు సర్వోపచారములంజేయవలయు. అవియెవ్వియనిన చల్లారినపాలు జాంగలాదిమాంసరసములు గంజి బియ్యపుపిండి రొట్టెలు పిత్తహరములగు పదార్థములు చిరిశెనగలు పెసలు శనగలు పిల్లపీసర కందులు వీటియూషము మొదలగువానిని యివ్వందగు.

రక్తపిత్త కషాయములు.

రక్తపిత్తమునకు త్రిఫలాదికషాయము.

శ్లో॥ త్రిఫలాకృతమాలభవంక్వథనం సితయామధునామిళితంహరతి ।
ననుశోణితపిత్తరుజంవివిధాంఘనదాహకయుక్పిత్తసూలహరం॥

తా॥ కరక తాడి వుశిరికలు రేలవేరు వీటిని కాషాయము బెట్టి చక్కెర తేనె చేర్చియిచ్చిన నానావిధములగు రక్తపిత్తము మిక్కిలి దాహముతో కూడుకొనిన పిత్తశూల వీటిని నివర్తింపంజేయు.

హ్రీబేరాది కషాయము.

శ్లో॥ హ్రీబేరముత్పలంధాన్యంచందనంయష్టికామృతా ।
ఉశీరంచవృషశ్చైషాంక్వాథస్సమధుశర్కరః ।
పాయయేత్తేనసద్యోహిరక్తపిత్తంప్రణస్యతి ।
రక్తపిత్తంజయత్యుగ్రంతృష్ణాదాహజ్వరంతథా ॥

తా॥ కురువేరు కలువకాడలు ధనియాలు శ్రీచందనము యష్టిమధుకము తిప్పతీగ వట్టివేరు అడ్డసరము వీటిని సమముగనైచి కషాయముబెట్టి చక్కెర తేనెచేర్చియిచ్చిన వుగ్రమగురక్తపిత్తము దప్పి తాపము జ్వరము వీటిని వశింపంజేయు.

ఇక్ష్వాదికషాయము.

శ్లో॥ ఇక్షూణాంమధ్యకాండాని సకందంనీలముత్పలం ।
కేసరంపుండరీకస్య మోచంమధుకపద్మకే ।
వటప్రరోహాశ్శృంగాశ్చ ద్రాక్షాఖర్జూరమేవచ ।
ఏతానిసమభాగాని కషాయముపకల్పయేత్ ।

ద్యుషితంమధుసంయుక్తం. కషాయంశర్కరాన్వితం ।
సప్రమేహంరక్తపిత్తం క్షిప్రమేతన్నియచ్ఛతి ॥

తా॥ గణుపులుతీసిన చెరుకుఖండములు నల్లకలువసమూలము శ్వేతకమల కేసరములు మోచరసము అతిమధురము పద్మకాష్ఠము మఱ్ఱివూడకొనలు ద్రాక్ష ఖర్జూరము వీటిని సమభాగములుగ కషాయబెట్టి అందు తేనెచక్కెరచేర్చి పుచ్చుకొనిన ప్రమేహముతోగూడిన రక్తపిత్తము మానును.

## చందనాది కషాయము.

శ్లో॥ చందనేంద్రయవాపాఠా కటుకాసుదురాలభా ।
గుడూచీవాలుకంలోధ్రం పిప్పలీక్షౌద్రసంయుతం ।
కఫాన్వితంజయేద్రక్తం తృష్ణాకాసజ్వరాపహం ॥

తా॥ చందనము కొడిశపాల విషబొద్ది కటుకరోహిణి దూలగొండి తిప్పతీగె కురువేరు లొద్దుగ వీటిని కషాయముబెట్టి పిప్పలి చూర్ణముజేర్చి తేనెకలిపి సేవించిన కఫముతో కూడుకొనిన రక్తపిత్తము దప్పి కాస జ్వరము వీటిని నశింపజేయు.

## ఉశీరాది కషాయము.

శ్లో॥ ఉశీరంచందనంపాఠా ద్రాక్షామధుకపిప్పలీ ।
సక్షౌద్రంపాయయేత్క్వాథం రక్తపిత్తహరంధ్రువం ॥

తా॥ వట్టివేరు చందనము అగలుశొంఠి ద్రాక్ష యష్టిమధుకము వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పిప్పలిచూర్ణము తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము హరించు.

## అమృతాది కషాయము.

శ్లో॥ అమృతామధుకంచైవ ఖర్జూరంగజపిప్పలీ ।
క్వాథఃక్షౌద్రయుతోహ్యేష రక్తపిత్తవికారనుత్ ॥

తా॥ తిప్పతీగ యష్టిమధుకము ఖర్జూరము గజపిప్పలి వీటిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన రక్తపిత్తము మానును.

## ముద్గాది కషాయము.

శ్లో॥ ముద్గాస్సలాజాస్సయవాస్సకృష్ణా స్సోశీరముస్తాఃసహచందనేన ।
బలాజలైః పర్యుషితఃకషాయస్స రక్తపిత్తంశమయత్యుదీర్ణమ్ ॥



తా॥ పెసలు వరిపేలాలు యవలు పిప్పళ్ళు వట్టివేరు తుంగముస్తలు చందనము చిట్టాముట్టి వీటిని సమముగచేర్చి నలియగొట్టి పూర్వదివసమునందు నీళ్ళుపోశియుంచి మరునాడు కషాయముకాచి పుచ్చుకొనిన వుత్కటమగు రక్తపిత్తము మానును.

## యష్ట్యాది కషాయము.

శ్లో॥ యష్టీమధుసమాయుక్తం క్షీరంసంక్వాథ్యశీతలం ।
శర్కరామధుసంమిశ్రం రక్తపిత్తహరంపిబేత్ ॥

తా॥ యష్టిమధుకమును పాలయందువైచి కాచి చల్లార్చి చక్కెర తేనెచేర్చి సేవించిన రక్తపిత్తము నివర్తించు.

## ఆటరూషాది కషాయము.

శ్లో॥ ఆటరూషకనిర్యూహః ప్రియంగూమృత్తికాంజనే ।
వినీయలోధ్రంసక్షౌద్రం రక్తపిత్తహరంపిబేత్ ॥

తా॥ అడ్డసరపురసము కొర్జులు పటిక రసాంజనము లొద్దుగచెక్క వీటిని కషాయముకాచి అందు చక్కెర తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము మానును.

## వాసాది కషాయము.

శ్లో॥ వాసాకషాయోత్పలమృత్ప్రియంగు లోధ్రాంజనాంభోరుహ
కేసరాణి । పీత్వాసితాక్షౌద్రయుతానిజహ్యా త్పిత్తాసృజోవేగ
ముదీర్ణమాశు ॥

తా॥ అడ్డసరము నల్లకలువకాడలు కొర్జులు లొద్దుగచెక్క రసాంజనము కమల కేసరములు వీటిని కషాయముబెట్టి అందు చక్కెర తేనెచేర్చి పుచ్చుకొనిన వేగముగ నుండు రక్తపిత్తము మానును.

## రక్తపిత్తకుఠార రసము.

శ్లో॥ శుద్ధపారదబలిప్రవాళకం హేమమాక్షికభుజంగరంగకం ।
మారితంసకలమేతదుత్తమం భావయేచ్చవితతంద్రవైస్త్రిశః ।
చందనస్యకమలస్యమాలతీ కోరకస్యవృషపల్లవస్యచ ।
ధాన్యవారణకణాశతావరీ శాల్మలీవటజటామృతస్యచ ।
రక్తపిత్తకులఖండనాభిధో జాయతేరసవరోస్రపిత్తినాం ।
ప్రాణదోమధున్వషద్రవైరయం సేవితస్తువసుకృష్ణమాషతః ।
నాస్త్యనేనసమమత్రభూతలే భేషజంకిముపిరక్తపిత్తినాం ॥

తా॥ శుద్ధిచేసినరసము గంధకము పగడభస్మము సువర్ణమాక్షికభస్మము నాగభస్మము కడిలభస్మము వీటిని సమభాగములుగచేర్చి ఖల్వమునందునించి శ్రీగంధము కమలములు జాజిమొగ్గలు అడ్డసరపుఆకులు ధనియాలు గజపిప్పలి పిల్లిగడ్డలు బూరుగ ఆకు మజ్జిపూడలు తిప్పతీగ వీటిరసములచే ప్రత్యేకము 3 భావనలుజేసి కరాటము నందునుచుకొని దీనిని 8 గురిగింజల ప్రమాణము అడ్డసరపుఆకురసము తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము నివర్తించు. రక్తపిత్తముగలవారలకు దీనితో సమమగు ఔషధము లేదని యెరుంగవలయు.

## సుధానిధి రసము.

శ్లో॥ గంధంసూతం మాక్షికలోహచూర్ణం సర్వంఘృష్టంత్రైఫలే
నోదకేన।లోహపాత్రేగోలికాసాచ కార్యారాత్రౌదద్యాద్రక్త
పిత్తప్రశాన్త్యై॥

తా॥ శుద్ధిజేసిన గంధకము రసము స్వర్ణమాక్షికభస్మము లోహభస్మము వీటి నన్నియు సమముగ త్రిఫలకషాయముచే మర్దించి లోహపాత్రయందునించి మాత్రలు జేసి రాత్రియందు సేవించిన రక్తపిత్తము మానును.

## రక్తపిత్తమునకు ఖర్జూరాది రసాయనము.

శ్లో॥ ఖర్జూరప్రస్థయుగ్మంచ తత్సమంశర్కరాంక్షిపేత్। గోక్షీరం
ప్రస్థయుగ్మంచ శారీబాద్వయమేవచ।వ్యోషంత్రిజాతకంమాం
సీత్రిఫలాధాన్యకంమిశీ।కచ్చూరంరేణుకాముస్తాచందనద్వయ
భార్ఙికం। తక్కోలమింద్రయవకంవరాళంకృష్ణజీరకం। ఉశీరం
వాలుకాకుష్ఠం కపిత్థంద్రాక్షకుంకుమం। కార్పాసబీజసారంచ
ఫలంజాత్యాంసపత్రకం। ఏకైకంపలయుగ్మంచ సూక్ష్మ
చూర్ణంతుకారయేత్। భ్రమరంప్రస్థయుగ్మంచ గోఘృతం
ప్రస్థమేవచ। లేహ్యపాకవిశేషేణ పాచయేదేతదుత్తమం।
సేవయేద్బుద్ధిమాంశ్చైవ మాసమాసత్రయంతువా। రక్త
పైత్యం చామ్లపైత్యం శిరోభ్రమణపైత్యకం। పిటకం
స్ఫోటకంపైత్యం ద్వివిధంపైత్యముల్బణం। వింశతింపైత్య
జాన్రోగాన్జ్వరంనానావిధంతథా।క్షయాంశ్చవింశతించైవ
హృద్యున్మాదంచాగ్నిమాంద్యకం। ఉన్మాద శూలసంతాప



ముజీర్ణారుచిదాహకం। పిపాసాంకంఠశోషంచనాశయేన్నాత్ర
సంశయః।సర్వధాతుహితంగోప్యం ఖర్జూరాదిరసాయనం॥

తా॥ ఖర్జూరపు పండ్లరసము 2 ప్రస్థములు తూమెడు నీళ్ళయందునించి కషాయముకాచి అందు 2 ప్రస్థముల చక్కెరచేర్చి ఆవుపాలు 2 ప్రస్థములువైచి పక్వముగ వండి అందు 1 ప్రస్థము ఆవునెయ్యిజేర్చి అందు సుగంధపాలవేళ్ళు గూడపాలవేళ్ళు త్రికటుకములు త్రిజాతకములు జటామాంసి త్రిఫలములు ధనియాలు సదాపాకు కచ్చూరములు రేణుకలు తుంగముస్తలు మంచిగంధము కృష్ణాగరు భారంగి తక్కోలములు కొడిశపాల లవంగములు నల్లజీలకర్ర వట్టివేరు కురువేరు కోష్ఠు వెలగపండు ద్రాక్ష కుంకుమపువ్వు ప్రత్తిగింజలపప్పు జాజికాయ జాపత్రి వీటినన్నియు ప్రత్యేకము 2 పలముచొప్పునచేర్చిచూర్ణించి అందునించి 2 ప్రస్థముల తేనెకలిపి లేహ్యపాకముగ వండి ధాన్యపుటమిడి 1 మాసముగాని లేక 3 మాసములుగాని సేవించిన రక్తపైత్యము అమ్లపైత్యము శిరోభ్రమణపైత్యము పిటకపైత్యము స్ఫోటకపైత్యము ద్వివిధపైత్యములు వింశతిపైత్యరోగములు నానావిధజ్వరములు వింశతిక్షయలు పున్మాదము అగ్నిమాంద్యము పున్మాదశూల సంతాపము అజీర్ణము అరుచి దాహము దప్పి కంఠశోష వీటిని నశింపజేయును.

## రక్తపిత్తమునకు ఉశీరాదిచూర్ణము.

శ్లో॥ ఉశీరకాళీయకలోధ్రపద్మకం ప్రియంగుకాకట్ఫలశంఖగైరికం।
పృథక్పృథక్చందనతుల్యభాగకంసశర్కరంతండులధావనాప్లుతం।
సరక్తపిత్తంతమకంపిపాసాం దాహంచపీతంశమయేద్దినద్వయః॥

తా॥ వట్టివేళ్ళు మానిపసపు లొద్దుగచెక్క పద్మకాష్ఠము ప్రేంకణము కాయఫలము శంఖము గైరికము చందనము వీటినన్నియు ప్రత్యేకము సమభాగములుగ చూర్ణించి చక్కెరచేర్చి కడుగునీళ్ళలో పుచ్చుకొనిన రక్తపిత్తము తమకము దప్పి తాపము వీటిని నశింపజేయును.

## మృద్వీకాది చూర్ణము.

శ్లో॥ మృద్వీకాంచందనంలోధ్రం ప్రియంగుంచవిచూర్ణయేత్।
చూర్ణమేతత్పిబేత్క్షౌద్ర వాసారససమన్వితం।నాసికాముఖపా
యుభ్యో యోనిమేఢ్రాచ్చవేగతః।రక్తపిత్తంస్రవద్ధన్తిసిద్ధయేన
ప్రయోగరాట్। యచ్ఛశస్త్రక్షతేనైవరక్తంస్రవతివేగతః।

తదప్యనేనచూర్ణేన లిప్త్వైవావచూర్ణితం । మేఢ్రతో
తిప్రవృత్తేస్రేవస్తిరుత్తమఇష్యతే ॥

తా॥ ద్రాక్ష చందనము లొద్దుగ ప్రేంకణము వీటినిసమముగ చూర్ణముచేసి తేనె అడ్డసరపాకురసము వీటిలోకలిపి సేవించిన ముక్కు ముఖము గుదము యోని శిశ్నము వీటివలన వేగముగ స్రవించు రక్తపిత్తమానును. మరియు శస్త్రక్షతమువలన స్రవించురక్తమునకు లేపనముజేసిన నివర్తించు. మరియు శిశ్నమువలన రక్తము మిగుల స్రవించుచున్నయడల ఔషధాన్తమునందు వస్తికర్మను జేయవలయు.

## చందనాది చూర్ణము.

శ్లో॥ చందనంనలదంలోధ్రముశీరంపద్మకేసరం । నాగపుష్పంచ
బిల్వంచ భద్రముస్తంసశర్కరం । హ్రీబేరంచైవపాఠాచ
కుటజోత్పలమేవచ । శృంగబేరంసాతివిషాధాతకీసరసాంజనా॥
ఆమ్రాస్థిజంబుసారాస్థి తథాపాచరసోపిచ । నీలోత్పలంసమం
గాచసూక్ష్మైలాదాడిమీత్వచః । చతుర్వింశతిమేతానిసమ
భాగానికారయేత్ । తండులోదకసంయుక్తం మధునాసహ
యోజయేత్ । అతిసారంతథాఛర్దిం స్త్రీణాంచాపిరజో
గ్రహం।పచ్యుతానాంచగర్భాణాం స్థాపనంవరమిష్యతే। అశ్వి
నోస్సమ్మతోయోగోరక్తపిత్తనిబర్హణః ॥

తా॥ చందనము జటామాంసి లొద్దుగ వట్టివేరు తామరకింజల్కములు నాగకేసరములు బిల్వఫలము భద్రముస్తెలు శర్కర కురువేరు విషబొద్ది కొడిశపాలవిత్తులు కలువకాడలు శొంఠి అతివస ఆరెపువ్వు రసాంజనము మామిడివిత్తులలోనిపప్పు నేరేడువిత్తులలోనిపప్పు పాదరసము నల్లకలువకాడలు మంజిష్ఠ యేలకులు దాడిమపండుపైతోలు యీ 24 వస్తువులను సమభాగములుగ చూర్ణించి బియ్యపుకడుగు తేనె వీటితో పుచ్చుకొనిన అనిసారము వాంతి స్త్రీలకు రజస్స్రావము గర్భస్రావము రక్తపిత్తము వీటిని నివర్తింపజేయు. ఇది (అశ్వినీదేవతలచే నిర్మింపబడిన చందనాది చూర్ణమని తెలియవలయు.)

## పత్రకాది చూర్ణము.

శ్లో॥ పత్రత్వగేలానతచందనానాం శ్యామాకశుంఠీ మధుకోత్పలా
నాం । స్యాద్ధాత్రివాసాద్విగుణోత్తరాణాం చూర్ణంసితాఢ్యా



సమన్వితానాం । ఖాదేజ్జ్వరేలోహితరక్తపిత్తే కాసేక్షయే
లోహితమూత్రకృచ్ఛ్రే । రక్తేతినిష్ఠీవతిగాత్రసాదేదాహేచ
సద్యస్స్మృతివిభ్రమేచ । దేహస్థితేవూర్ధ్వగతేచవాతేశ్వాసే
చహిక్కాసహృదామయేషు । మనోభితాపేసతతాంగతాపే
యోన్యామయేనప్రదరేచరోగే। రక్తేతిమాత్రంపతితే ముఖా
భ్యాంగుదేధనాసాముఖమేఢ్రయోనౌ । రక్తస్యపిత్తస్యవినా
శనార్థంనూక్తంచశిష్టేనమహాగదఘ్నం ॥

తా॥ తమాలపత్రి 2 భాగములు దాల్చిన్ని 4 భాగములు యేలకులు 6 భాగములు గ్రంధితగరము 8 భాగములు చందనము 10 భాగములు నల్లతెగడ 12 భాగములు శొంఠి 14 భాగములు యష్టిమధుకము 16 భాగములు కలువడాలు 18 భాగములు పుశిరికెవలుపు 20 భాగములు అడ్డసరము 22 భాగములు వీటినన్నియు చూర్ణించి చక్కెర తేనెచేర్చి సేవించిన జ్వరము రక్తపిత్తము కాస క్షయ రక్తమూత్రకృఛ్రము రక్తవాన్తి శరీరకృశత్వము తాపము స్మృతి భ్రమ దేహస్థితవాతము వూర్ధ్వవాతము వుబ్బసము యెక్కిళ్ళు హృద్రోగము మనస్సన్తాపము శరీరతాపము యోనిరోగము ప్రదరరోగము ఊర్ధ్వాధోముఖముగ స్రవించురక్తము గుదము ముక్కు శిశ్నము యోని వీటివలన మిగులరక్తమును స్రవింపజేయు రక్తపిత్తము వీటిని నశింపజేయు.

## కర్పూరాది చూర్ణము.

శ్లో॥ కర్పూరకంచకంకోలం జాజీఫలదళంసమం ।
లవంగంస్యాత్సమరిచం కృష్ణాశుంఠీవివృద్ధితం ।
చూర్ణంసమసితంహృద్యం దీపనంవహ్నికారకం ।
రక్తపిత్తంప్రతిశ్యాయం శ్వాసంకాసమరోచకం ।
హృద్రోగంచజయేచ్ఛీఘ్రమింద్రారిమశనిర్యథా ॥

తా॥ పచ్చకర్పూరము 1 భాగము కంకోలములు 2 భాగములు జాజికాయలు 3 భాగములు జాపత్రి 4 భాగములు లవంగములు 5 భాగములు మిరియాలు 6 భాగములు పిప్పళ్ళు 7 భాగములు శొంఠి 8 భాగములు వీటినన్నియుచూర్ణించి యీచూర్ణమునకుసమము చక్కెరచేర్చి కలిపి సేవించిన రక్తపిత్తము పీనస శ్వాస దగ్గు అరుచి హృద్రోగము వీటిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తిని గలుగజేయు.

## కూశ్మాండాది లేహ్యము.

శ్లో॥ పురాణంపీనమానీయకూశ్మాండస్య ఫలందృఢం । తద్బీజాధారబీత్వక్శిరాశూన్యంచకారయేత్ । తతస్తస్యచఖండానిపచేజ్జలతులాద్వయే । తస్మిన్నర్ధశిష్టేతు యత్నతశ్శీతలీకృతే । తానికూశ్మాండఖండానిపీడయేద్దృఢవాససా। యత్నతస్తజ్జలం నీత్వా పునఃపాకాయధారయేత్ । కూశ్మాండంశోషయేద్ఘర్మేతామ్రపాత్రేతతఃక్షిపేత్ । క్షిప్త్వాతస్తఘృతప్రస్థంకూశ్మాండంతేనభర్జయేత్ । మధువర్ణంతదాలోక్యతజ్జలంతత్రనిఃక్షిపేత్ । సితాయాశ్చతులాంతత్రక్షిప్త్వాతల్లేహవత్పచేత్। సుపక్వేపిప్పలీశుంఠీజీరణద్వేపలేపృథక్। పృథక్పలార్ధంధాన్యాకపత్రైలామరిచత్వచం । చూర్ణమేషాంక్షిపేత్తత్రఘృతార్ధంక్షౌద్రమాహరేత్ । క్షౌద్రాధికాపితాకేచిత్క్షౌద్రాత్కేచిత్సితార్ధకం । ద్రాక్షార్ధానిలవంగానికర్షంకర్పూరకంక్షిపేత్ । తద్యథాగ్నిబలంఖాదేద్రక్తపిత్తక్షతక్షయీ । కాసశ్వాసీతతశ్ఛర్దీతృష్ణాజ్వరనిపీడితః । వృష్యంపునర్నవకరంబలవర్ణప్రసాధనం । ఉరస్సంధానకరణంబృహణంసర్వబోధనం।అశ్విభ్యాం నిర్మితంశ్రేష్ఠంకూశ్మాండకరసాయనం ॥

తా॥ పండి పెద్దదిగనుండు బూడిదెగుమ్మడికాయనుదెచ్చి దానియందుండు విత్తులు గుజ్జు బెరడు మొదలగువాటినితీసివైచి ఖండములుగతరిగి 200 పలముల నీళ్ళయందువైచి సగము మిగులునటులకాచి చల్లార్చి ఆకూష్మాండఖండములను గట్టివస్త్రముచేపిండి ఆకషాయమునువుంచి ఆఖండములను తామ్రపాత్రయందునిచి యెండించి 16 పలముల నెయ్యిచేర్చి తేనెవర్ణముగలుగువరకువేయించి ఆకషాయమును దానియందునిచి 100 పలముల చక్కెరచేర్చి పాకముగవండి దానియందు పిప్పళ్ళు శొంఠి జీలకఱ్ఱ వీటిని ప్రత్యేకము 2 పలములు చూర్ణించిచేర్చి మరియు ధనియాలు తమాలపత్రి మిరియాలు దాల్చిన్ని వీటిని ప్రత్యేకము $\frac{1}{2}$ పలము చూర్ణించి చేర్చి తేనె 8 పలములు చక్కెర తేనెకు అధికముగగాని తేనెలో సగముగాని ద్రాక్ష 4 పలములు లవంగములు 2 పలములు పచ్చకర్పూరము 1 కర్షము వీటినన్నియు చేర్చిన సిద్ధమగు. యీలేహ్యమును అగ్నిబలానుసారముగ సేవించిన రక్తపిత్తము



క్షతక్షయ కాస శ్వాస ఛర్ది తృష్ణా జ్వరము వీటిని నశింపజేయుటయేగాక వీర్యవృద్ధి దారుణ్యము బలము వర్ణము రోమ్మపుష్టి స్వరవృద్ధి వీటినిగలుగంజేయు. (ఇదియ అశ్వినిదేవతలచే రచియింపంబడిన కూశ్మాండాదిలేహ్యమని యెరుంగవలయు.)

## ఖండకూశ్మాండ లేహ్యము.

శ్లో॥ కూశ్మాండకస్యస్వరస పలానాంశతమాత్రకం ।
రసతుల్యంగవాంక్షీరం ధాత్రీచూర్ణంపలాష్టకం ।
మృద్వగ్నినాపచేత్తావ ద్యావద్భవతిపిండవత్ ।
ధాత్రీతుల్యాసితాయోజ్యా పలార్ధంలేహయేదను ।
ఖండకూశ్మాండకంహ్యేత ద్భుక్తమభ్యాసతోహరేత్ ।
రక్తపిత్తంహ్యమ్లపిత్తం దాహంతృష్ణాంచకామిలామ్ ॥

తా॥ కూశ్మాండరసము 100 పలములు ఆవుపాలు 100 పలములు వుశిరికె వలువు చూర్ణము 8 పలములు వీటినన్నియుజేర్చి మందాగ్నిచే ముద్దయగువరకు వండి చక్కెర 8 పలములుచేర్చి కలిపి $\frac{1}{2}$ పలమువంతున భక్షించిన రక్తపిత్తము అమ్లపిత్తము దాహము దప్పి కామిల యివిమానును.

## వాసాఖండాది లేహ్యము.

శ్లో॥ తులామాదాయవాసాయాః పచేదష్టగుణేజలే । తేనపాదావశేషేణపాచయేదాఢకంభిషక్ । చూర్ణానామభయానాంతుఖండంశతపలంతథా । శీతీభూతేతన్నిదధ్యాత్ క్షౌద్రస్యాష్టాపలానిచ। వంశోద్భవాచచత్వారిపిప్పలీద్విపలంతథా। చాతుర్జాతంపలంత్వేకంచూర్ణితంతత్రదాపయేత్ । రక్తపిత్తంనిహంత్యాశు కాసంశ్వాసంక్షతక్షయం । విగ్రధింజాఠరంగుల్మంతృష్ణాహృద్రోగపీనసాన్ । పలార్ధభక్షణంచాస్యయథేష్టంతత్రభోజనం ॥

తా॥ అడ్డసరము 100 పలములు 800 పలముల నీళ్ళయందువైచి 4 వ భాగము మిగులునటులకాచి 256 పలముల కరకచూర్ణము కలకండ 100 పలములుచేర్చి లేహ్యపాకముగవండి చల్లారినపిదప తేనె 8 పలములు తవక్షీరి 4 పలములు పిప్పలి చూర్ణము 2 పలములు చాతుర్జాతకచూర్ణము 1 పలము వీటినన్నియుచేర్చి కలిపి $\frac{1}{2}$ పలమువంతున సేవించిన రక్తపిత్తము కాస శ్వాస క్షతక్షయ విద్రధి జాఠరరోగము గుల్మము తృష్ణ హృద్రోగము పీనస యివి నశించు. యిందుకిచ్ఛాపథ్యంబిడవలయు.

### ఖండకావ లేహ్యము.

శ్లో॥ శతావరీముండితికాబలామృతాపలంత్వచఃపుష్కరమూలభా
ర్గీ । వృషోబృహత్యౌఖదిరస్యమూలంపృథక్పృథక్పంచపలప్ర
మాణం। పక్వంజలేద్రోణమితేష్టమాంశంయావద్భవేచ్ఛేషమ
థైవపూతం । విమూర్ఛితస్యాపినిధాయధీమాన్పలానిచద్వా
దశమాక్షికస్య । తథాసువర్ణస్యచలోహజస్యవిద్యాద్ధితం
ఖండఘృతస్యతుల్యం। దేయంపలంషోడశకంవిధిజ్ఞోవిపాచయే
ల్లోహమయేకటాహే । గుడేనతుల్యంచయదాభవేత్తదాతు
గావిడంగంమగధాచశుంఠీ । ద్వాజీరకౌకర్కటకంఫలత్రికం
ధాన్యంమరీచంసకణాసకేసరం। పలేనమాత్రావిదధీతతత్పృథ
క్సుఘట్టితంచూర్ణమిదంఘృతేన। స్నిగ్ధేకటాహేప్రణిధాయ
యుంజ్యాత్కర్షప్రమాణంవిదధీతచూర్ణం । ప్రభాతకాలే
చసదుగ్ధపానంగురూణిచాన్నానిచభోజనాని । రక్తంసపిత్తంస
హసానిహన్తిరక్తప్రవాహంచసరక్తశూలం। రక్తాతిసారందుధిర
ప్రమేహంతథైవ వస్త్రావిహితంసరాణాంభగన్దర్యాఃశ్వయథుం
నిహన్తితథామ్లపిత్తంకిలరాజరోగం । విశేషతఃకుష్ఠయుజశ్చ
గుల్మాన్బలప్రదంవృష్యతమంప్రదిష్టం । వాతరక్తంప్రమే
హంచశీతపిత్తంవమిక్రిమీన్।శ్వయథుంపాండురోగంచకుష్ఠం
ప్లీహోదరంతథా । ఆనాహంమూత్రసంస్రావమమ్లపిత్తం
నిహంతిచ । చక్షుష్యంబృంహణంవృష్యంమాంగల్యంప్రీతివర్ధ
నమ్ । ఆరోగ్యంపుత్రదంశ్రేష్ఠంకామాగ్నిబలవర్ధనం । శ్రీక
రంలాఘవకరంఖండకాద్యంప్రకీర్తితం। ఛాగపారావతంమాం
సం తైత్తిరంకృకలాసకం । కురంగాఃకృష్ణసారాశ్చ మాంస
మేషాంప్రయోజయేత్ । నారికేళపయఃపానంసునిషణ్ణకవా
స్తుకం । శుష్కమూలకబీజాఖ్యం పటోలంబృహతీఫలం ।
ఫలంవార్తాకపక్వామ్రంఖర్జూరంస్వాదుదాడిమం । కకార
పూర్వకంపంచ మాంసంచానూపసంభవం । వర్జనీయంవిశే
షేణఖండకాద్యంసమశ్నతా ॥



తా॥ పిల్లపీచరగడ్డలు బోడతరము చిట్టాముట్టి తిప్పతీగ యివి ప్రత్యేకము 1 పలము దాల్చిన్ని పుష్కరమూలము భారంగి అడ్డసరము వాకుడు ములక చంద్ర వేర్లు వీటిని ప్రత్యేకము 5 పలములవంతునచేర్చి ద్రోణప్రమాణోదకమునందునిచి 8 వ భాగము మిగులునటులకాచి వడియగట్టి అందు స్వర్ణమాక్షికభస్మము 12 పలములు సువర్ణభస్మము 12 పలములు లోహభస్మము 12 పలములు కలకండ 16 పలములు నెయ్యి 16 పలములు వీటినన్నియుచేర్చి కలిపి లోహపాత్రయందు లేహపాకముగ వండి పిదప తవక్షీరి వాయువిళంగములు పిప్పలి శొంఠి నల్లజీలకఱ్ఱ తెల్లజీలకఱ్ఱ కర్కాటకశృంగి కరక తాడి వుశిరికెలు ధనియాలు మిరియాలు పిప్పలి నాగకేసరములు వీటిని ప్రత్యేకము 1 పలమువంతునచేర్చి చూర్ణించి పైచెప్పంబడిన లేహ్యమునందుచేర్చి కలిపి నేతితోమాగిన కుండయందునిచి ధాన్యపుటమిడి ప్రాతఃకాలమున కర్షప్రమాణము పుచ్చుకొని పాలుత్రాగి గుర్వన్నములను భక్షించిన రక్తపిత్తము రక్తప్రవాహికము రక్తశూల రక్తాతిసారము రక్తప్రమేహము భగందరము మూలవ్యాధి వాపు ఆమ్లపిత్తము పిత్తము క్షయ కుష్ఠువు గుల్మము వాతరక్తము ప్రమేహము శీతపిత్తము వాంతి కృమి పాండురోగము ప్లీహ వుదరము అనాహము మూత్రకృచ్ఛ్రము వీటినన్నిటిని నశింపంజేయుటయేగాక నేత్రములకుహితము పుష్టి మాంగల్యము సంతోషము ఆరోగ్యము పుత్రోత్పత్తి కామము అగ్నిబలము సంపత్తు లఘుత్వము వీటినిగలుగంజేయు. మరియు మేకమాంసము పారావతమాంసము తిత్తిరమాంసము తొండమాంసము లేడి జింక వీటిమాంసముల నియ్యందగు. నారికేళోదకపానము చెంచలికూర వరుగుకూరలు ముల్లంగి జీవంతి పొట్లకాయ ములకకాయలు వంకాయలు మామిడిపండ్లు కకార పూర్వకములగు శాఖములు అనూపజంతుమాంసములు యివియన్నియు వర్జ్యములని యెరుంగవలయు.

### కామదేవ ఘృతము.

శ్లో॥ అశ్వగంధాతులైకాస్యాత్తదర్ధోగోక్షురఃస్మృతః । బలామృ
తాశాలిపర్ణీవిదారీచశతావరీ । పునర్నవాశ్వత్థశుంఠీ కాశ్మ
ర్యాస్తుపలాన్యపి। పద్మబీజంమాషబీజందద్యాద్దశపలంపృథక్।
చతుర్ద్రోణాంభసాపక్త్వాపాదశేషంశృతంనయేత్ । జీవనీయ
గణఃకుష్ఠంపద్మకంరక్తచందనం । పత్రకంపిప్పలీద్రాక్షాకపిక
చ్ఛూఫలంతథా। నీలోత్పలంనాగపుష్పంశారిబేద్వేబలేతథా।
పృథక్పృథక్సమాభాగాశర్కరాయాఃపలద్వయం । రసశ్చపౌం

ద్రకేక్షూణా మాఢకైకంసమాహరేత్ । ఘృతస్యచాఢకందత్వాపాచయేన్మృదునాగ్నినా। ఘృతమేతన్నిహంత్యాశురక్తపిత్తమురఃక్షతం । హలీమకంపాండురోగంవర్ణభేదంస్వరక్షయమ్ । వాతరక్తంమూత్రకృచ్ఛ్రంపార్శ్వశూలంచకామిలామ్। శుక్రక్షయమురోదాహంకార్శ్యమోజఃక్షయంతథా। స్త్రీణాం చైవాప్రజానాంచగర్భదంశుక్రదంనృణామ్। కామదేవఘృతంనామ్నాహృద్యంబల్యంరసాయనం ॥

తా॥ పెన్నేరుగడ్డ 1 తులము పల్లేరు ½ తులము చిట్టాముట్టివేరు తిప్పతీగ ముయ్యాకుపొన్నవేళ్ళు తెల్లనేలగుమ్మడువేళ్ళు పిల్లిపీచరవేళ్ళు తెల్లగలిజేరు రావివేళ్ళు శొంఠి గుమ్మడుపండ్లు పద్మబీజములు మినుములు వీటినన్నియు ప్రత్యేకము 10 పలములుజేర్చి 4 ద్రోణముల నీళ్ళయందువైచి 4 వ పాలు మిగులునటులకాచి అందు జీవనీయ్యగణము చంగల్వకోష్టు తామరకాడలు రక్తచందనము తమాలపత్రి పిప్పలి ద్రాక్ష దూలగొండివిత్తులు నల్లకలువ నాగకేసరాలు సుగంధపాల గూడపాల పెద్దముత్తవపులగ చిన్నముత్తవపులగ వీటినన్నియు ప్రత్యేకము కర్ష ప్రమాణము కల్కముజేసివైచి చక్కెర 2 పలములు చెరకురసము ఆఢకము నెయ్యి అఢకముచేర్చి మృద్వగ్నిచే ఘృతపక్వముగవండిన సిద్ధమగు. దీనినిసేవించిన రక్తపిత్తము వురఃక్షతము హలీమకము పాండురోగము వర్ణభేదము స్వరక్షయము వాతరక్తము మూత్రకృఛ్రము పార్శ్వశూల కామిల శుక్రక్షయము రొమ్మయందుమంట కృశత్వము వోజఃక్షయము వీటినినశింపంజేయుటయేగాక స్త్రీలకుగర్భము పురుషులకు శుక్రవృద్ధి వీటినిగలుగంజేయు.

## దూర్వాఘృతము.

శ్లో॥ దూర్వాముత్పలకింజల్కం మంజిష్ఠాశ్చైవవాలుకం। శివాలోధ్రముశీరంచ ముస్తాచందనపద్మకం। విపచేత్కార్షికైః కల్కైః ఘృతప్రస్థంసుఖాగ్నినా । తండులాంబుహ్యజాక్షీరం దత్వా చైవచతుర్గుణం । తత్పానాద్వమతోరక్తం నావనాన్నాసికాగతం । కర్ణాభ్యాంయస్యగచ్ఛేచ్చ తస్యకర్ణేప్రపూరయేత్ । చక్షుస్రావిణిరక్తేచ పూరయేత్తేనచక్షుషీ । మేఢ్రపాయుప్రవృత్తేషువస్తికర్మప్రకారయేత్ ।రోమకూపేప్రవృత్తేచ తదభ్యంగే ప్రయోజయేత్ । సర్వేషురక్తపిత్తేషు తస్మాచ్ఛ్రేష్ఠమిదం ఘృతం ॥



తా॥ గరికవేళ్ళు తామరకింజల్కములు మంజిష్ఠ కురువేరు కరకపిందెలు లొద్దుగవేళ్ళు వట్టివేళ్ళు తుంగముస్తలు చందనము తామరకాడలు వీటిని ప్రత్యేకము 1 తులముచూర్ణించి కల్కముజేసి 16 పలముల నేతియందువైచి తండులోదకము మేకపాలు వీటిని నెయ్యికి 4 గింతలు అధికముగజేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగ వండి సేవించిన రక్తవాంతి నవర్తించు. మరియు నస్యముజేసిన నాసారక్తము నివర్తించు. చెవులయందువైచిన కర్ణస్రావిరక్తము నివర్తించు. నేత్రములయందువైచిన నేత్రస్రావికరక్తము నివర్తించు. వస్తికర్మజేసిన మేఢ్రము గుదము వీటివలన స్రవించు రక్తము నివర్తించు. అభ్యంజనముజేసిన రోమకూపములవలన స్రవించురక్తము నివర్తించు. ఇటుల దీనినిసేవించిన సర్వరక్తపిత్తములు మానును.

## దూర్వాతైలము.

శ్లో॥ దూర్వామధుకమంజిష్ఠా ద్రాక్షేక్షురసచందనైః ।
శారిబాఘనన క్తాహ్వై స్తైలప్రస్థంవిపాచయేత్ ।
క్షీరంచతుర్గుణందత్వా సిద్ధమభ్యంజనేహితం ।
రక్తపిత్తంహరత్యేతద్బల్యంవాతహరంతథా ।
దూర్వాతైలమితిఖ్యాతం సువర్ణకరణంమహత్ ॥

తా॥ గరికవేళ్ళు యష్టిమధుకము మంజిష్ఠ ద్రాక్ష చెరకురసము శ్రీగంధము సుగంధపాల తుంగముస్తలు మానిపసపు యివియన్నియు సమభాగములు తైలము 1 ప్రస్థము తైలమునకు 4 గింతలధికముగ పాలు వీటినన్నిటినిచేర్చి తైలపాకముగకాచి అభ్యంజనముచేసికొనిన రక్తపిత్తము వాతము వీటిని నశింపంజేయుటయేగాక బలమును కాంతిని గలుగంజేయు.

## వృషాదిస్వరసము.

శ్లో॥ వృషాపత్రాణినిష్పీడ్య రసంసమధుశర్కరం ।
అనేనప్రశమంయాతి రక్తపిత్తంసుదారుణం ॥

తా॥ అడ్డసరపాకురసమున తేనె చక్కెరచేర్చి పుచ్చుకొనిన దారుణమగు రక్తపిత్తము నివారించు.

## వాసాదిస్వరసము.

శ్లో॥ వాసాయాంవిద్యమానాయా మాశాయాంజీవితస్యచ ।
రక్తపిత్తక్షయీకాసీ కిమర్థమవసీదతి ॥

తా॥ భూమియందు రక్తపిత్తముగలవాడు క్షయరోగముగలవాడు కాసరోగముగలవాడు వీర్లకు జీవితమందు ఆశయుండినయెడల అడ్డసరపాకురసమును బుచ్చుకొనవలయును.

## మధ్వాదిపేయము.

శ్లో॥ మధ్వాటరూషకరసాయదితుల్యభాగౌ కృత్వానరః పిబతిపుణ్యతరః ప్రభాతే । తద్రక్తపిత్తమతిదారుణమప్యవశ్యమాశుప్రశామ్యతిజలై రివవహ్నిపుంజః ॥

తా॥ తేనె అడ్డసరపాకురసము సమభాగములుగజేర్చి ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన అతిదారుణమగు రక్తపిత్తము "ఉదకముచే అగ్నినశించుభంగి" శీఘ్రముగ నశించు.

## శతావర్యాదిపేయము.

శ్లో॥ శతావరీబలారాస్నా కాశ్మర్యంసపరూషకం ।
పాయయేద్రక్తపిత్తఘ్నం సద్యశ్శూలహరంపరం ॥

తా॥ పిల్లపీచర చిట్టాముట్టి సన్నరాస్న గుమ్మడు యీత వీటినికషాయము బెట్టి పుచ్చుకొనిన రక్తపిత్తము శూల యివినశించు.

## హరీతక్యాదినస్యము.

శ్లో॥ అభయాదాడిమీపుష్పం లాంగలీపిష్టమంభసా ।
నస్యతోహన్తినాసాయా రక్తస్రావమతిస్రుతం ।
త్రిదినంశర్కరాక్షీర ప్లుతం గోధూమచూర్ణకం ।
నాసారక్తంవారయతి వేగతోవహమానకం ॥

తా॥ కరక్కాయవలుపు దాడిమపుష్పములు నీటిపిప్పలి వీటిని నీళ్ళచే నూరి నస్యముజేసినను మరియు చక్కెర పాలు వీటిచే గోధుమచూర్ణమును మిళితముచేసి నస్యముజేసినను నాసారక్తము నివర్తించు.

## దాడీమీపుష్పాదినస్యము.

శ్లో॥ నస్యందాడిమపుష్పోత్థో రసోదూర్వాభవోథవా ।
నాసాస్రుతంశోణితౌఘం నివారయతిశీఘ్రతః ।
ఆమ్రాస్థ్యశ్వపలాండోర్వా నాసికాస్రావిరక్తజిత్ ।
నాసాప్రవృత్తేరుధిరే జలనస్యంప్రశస్యతే ॥



తా॥ దాడిమపుష్పరసము లేక గరికెరసము లేక మామిడివిత్తుయందలిపప్పురసము లేక వుల్లిగడ్డలరసము లేక నీళ్ళు వీటిని నస్యముచేసిన నాసికమువలన స్రవించు రక్తము నివర్తించు.

## ఆర్ద్రికాదినస్యము.

శ్లో॥ శృంగబేరికయోఃకల్కం ధాతక్యామధుకస్యచ ।
ఘ్రాణస్రుతేసృజిప్రోక్తం యోషిత్క్షీరేణనావనం ॥

తా॥ అల్లము కావిరాయి ఆరెపువ్వు యష్టిమధుకము వీటినిచూర్ణించి చనుబాలలోకలిపి నస్యముజేసిన నాసారక్తము నివర్తించు.

## రక్తపిత్తహరవమనములు.

శ్లో॥ ముస్తేంద్రయవయష్ట్యాహ్వా మదనాహ్వంపయోమధు ।
శిశిరంవమనంయోజ్యం రక్తపిత్తహరంపరం ॥

తా॥ తుంగముస్తలు కొడిశపాల యష్టిమధుకము మదనాహ్వము పాలు తేనె వీటినినూరి పుచ్చుకొనిన వమనమగు రక్తపిత్తమును హరించు.

శ్లో॥ యష్టీమధుకసంయుక్తం సక్షౌద్రవమనంహితం ॥

తా॥ యష్టిమధుకమునుచూర్ణించి తేనెచేర్చిపుచ్చుకొనిన హితమగువమనంబగు.

## ఆరగ్వధాదిరేచనము.

శ్లో॥ ఆరగ్వధేనధాత్ర్యావా త్రివృతాపథ్యయాథవా ।
విరేచనంప్రయోక్తవ్యం శర్కరామాక్షికోత్తరం ॥

తా॥ రక్తపిత్తమునకు విరేచనమునకిచ్చునెడల రేలగిజరు వుశిరికెవలుపు తెగడ కరకపిందెలు వీటిలో దేనినైన కషాయముబెట్టి అందు చక్కెర తేనెచేర్చి పుచ్చుకొనవలయు.

శ్లో॥ ద్రాక్షామధుకకాశ్మర్య సితాయుక్తంవిరేచనం ॥

తా॥ ద్రాక్ష యష్టిమధుకము గుమ్మడు వీటినిచూర్ణించి చక్కెరజేర్చి పుచ్చుకొనిన విరేచనమగు.

## రక్తపిత్తమునకు పథ్యములు.

శ్లో॥ అధోగతేచ్ఛర్దనమూర్ధ్వనిర్గమేవిరేచనం స్యాదుభయత్రలంఘనమ్ । పురాతనాఃషష్టికశాలికోద్భవాః ప్రియంగునీవారయ

వాఃప్రసాదకాః । ముద్గామసూరాశ్చణకాస్తువర్గ్యోమకుష్ఠ
కాశ్చాగడువర్మిముత్స్యాః। శస్తఃకపోతోహరిణైణలావఃశశా
రిపారావతవార్తికశ్చ। బకాఉదరభారిశ్చసకాలపుచ్ఛాఃకపిం
జలాశ్చాపికషాయవర్గాః । గవామజాయాశ్చపయోఘృతంచ
ఘృతంమహిష్యాఃవనసంప్రియాళుః।రంభాఫలంకంచనతండులీ
యపటోలవేత్రాగ్రమహాద్రకాణి। పురాణకూష్మాండఫలంచ
పథ్యంతాలానితద్భిజజలానివాసా । స్వాదూనిచిల్లానిచదాడి
మానిఖర్జూరధాత్రీమిశినారికేళం । కసేరుశృంగాటకపౌష్క
రాణికపిత్థాశాలూకపరూషకాణి। భూనింబశాకం పిచుమంద
పత్రంతుంబీకళింగానిచలాజసత్తు। దాక్షాసితామాక్షికమిక్షు
వశ్చశీతోదకంచోద్భిదవారిచాపి । సేకావగాహాశ్శతధౌత
సర్పిరభ్యంగయోగఃశిశిరప్రదేశః । హిమానిలశ్చందనమిందు
పాదాఃకథావిచిత్రాశ్చమనోనుకూలాః । ధారాగ్రహంభూమి
గృహంసుశీతంవైడూర్యముక్తామణిధారణంచ। రక్తోత్పలాం
భోరుహపత్రశయ్యాక్షౌమాంబరంచోపవనంసుశీతం । ప్రయే
ణవై చందనరూషితానాం మాలింగితంచాపివరాంగనానాం।
పద్మాకరాణాంసరితోద్గతానాంచంద్రోదయానాంహిమశీకరా
ణామ్।సుశీతలానాంగిరినిర్ఝరాణాం అతిప్రశస్తానిచకీర్తితాని।
ప్రతీరనీరంహిమవాలుకాని మిత్రంనృణాంశోణితపిత్తరోగే ॥

తా॥ రక్తపిత్తము అధోముఖముగ వెడలువానికి వమనమునకును వూర్ధ్వముఖముగ వెడలువానికి రేచనమునకును యివ్వయలయు. మరియు వుభయమార్గముల వెడలువానికి లంఘనము 60 దినములపంటగల పాతబియ్యము కొఱ్ఱలు నీవారధాన్యము యవలు పెసలు చిరుశనగలు కందులు అడవిపెసలు గండమత్స్యములు కొండేటిమాంసము గువ్వపిట్టమాంసము లేడిమాంసము జింకమాంసము లావుకమాంసము అడేలనెడు పిట్టమాంసము పావురపిట్టమాంసము వార్తికపక్షిమాంసము కొంగమాంసము గొఱ్ఱెమాంసము రాబులుగుమాంసము కపింజలమాంసములు కషాయవర్గములు ఆవు మేక వీటి పాలు నెయ్యి బఱ్ఱెనెయ్యి పనసపండు సారెపప్పు అరటిపండు కాంచనపురూర చిత్రికూర పొట్లకాయ వెదురుమొలకలు అల్లము బూడిదెగుమ్మడికాయ తాటిపండు తాటిముంగులనీరు అడ్డసరము చిల్లశాకము దాడిమఫలము ఖర్జూరఫలము వుశిరిక



పండ్లు సదాప బెంకాయ తుంగముస్తెలు పరికెగడ్డ (శింగాడి) పుష్కరమూలము వెలగపండు జాజికాయ ఫాలసాపండు నేలవేము వేపపూత తుంబీఫలము కొడిశపాల పేలపిండి ద్రాక్ష చక్కెర తేనె చెరుకు శీతోదకము వూటనీరు నీటియందు మణుగుట 100 మార్లుకడిగిన నేతితోస్నానము చల్లనిప్రదేశమునందు సంచరించుట చల్లనిగాలి చందనము వెన్నెల చిత్రకథలనువినుట ధారాగృహము చల్లనిగృహము వైడూర్యము ముత్యము మొదలగుమణులుధరించుట యెఱ్ఱకలువలు కమలములు వీటి ఆకుల మీద శయనించుట తెల్లనివస్త్రములు చల్లగనుండు యుద్యానవనము చందనమలదిన స్త్రీలనాలింగనము సరస్సు నదులు చంద్రోదయము మంచు బిందువులు చల్లగనుండు శిలయేర్లు వీటియందు విహరించుట దరులవెంబడినిలిచిననీరు పచ్చకర్పూరము యివి రక్తపిత్తముగలవారలకు పథ్యములని యెరుంగవలయు.

## అ ప థ్య ము లు.

శ్లో॥ వ్యాయామాధ్వనిషేవణం రవికరాస్తీక్ష్ణానికర్మాణిచ ।
స్రోతోవేగవిదారణంచ పలతాహస్త్యశ్వపానానిచ ।
స్వేదాంబుప్రతిధూమపాన సురతక్రోధఃఖలుస్యాద్గుడో ।
వార్తాకీతిలమాషసర్ష పదధిక్షీరాణికౌపంపయః ।
తాంబూలంలలదంబుమద్య లశునంశింబీవిరుద్ధాశనం ।
కట్వమ్లంలవణంవిదాహిచ గనస్యాజ్జోస్రపిత్తేనృణామ్ ॥

తా॥ సంచరించుట మార్గమునడచుట సూర్యకిరణములు వుగ్రకర్మలు మలమూత్రాదివేగనిరోధము చాపల్యము గుఱ్ఱములు యేనుగులు వీటినివాసములనుగూర్చిపోవుట చమట ధూమపానము మైధునము క్రోధము బెల్లము వంకాయలు నువ్వులు మినుములు ఆవాలు పెరుగు పాలు బావినీళ్ళు తాంబూలము వూటనీరు మద్యము వుల్లిగడ్డలు శింబిధాన్యము విరుద్ధాన్నము కారము పులుసు వుప్పు విదాహపదార్థములు యివియన్నియు రక్తపిత్తరోగములకు అపథ్యంబులని యెరుంగవలయు.

## చతుర్వింశతి పైత్యనిదానము.

శ్లో॥ అవగ్ణంచవిసర్ణంచ సూర్యావర్తంచకామిలా ।
ఆమ్లంరక్తంచస్వేదశ్చ హ్యుస్మత్తంపాండ్రసర్పికం ।
కరపాదంచశీతంచ మూర్ఛామధురకసుముకం ।
క్రోధోభ్రింశశ్శిరఃశస్తుశ్చ తృష్ణాదుర్గానచగ్మణే ।

దుర్గంధంమదనంపిత్తం చతుర్వింశతిపైత్త్యకం ।
పూర్వాచార్యైరిదంప్రోక్తం శాస్త్రమార్గవిచారణాత్ ॥

తా॥ అవర్ణపైత్త్యము వివర్ణపైత్త్యము సూర్యావర్తనపైత్త్యము కామిలాపైత్త్యము అమ్లపైత్త్యము రక్తపైత్త్యము స్వేదపైత్త్యము వున్మాదపైత్త్యము పుండరీకపైత్త్యము విసర్పిపైత్త్యము కరపాదపైత్త్యము శీతపైత్త్యము మూర్ఛాపైత్త్యము మధురపైత్త్యము కుసుమపైత్త్యము క్రోధపైత్త్యము భ్రమపైత్త్యము శిరఃపైత్త్యము క్షుధాపైత్త్యము తృష్ణాపైత్త్యము దుర్భాషాపైత్త్యము చర్మపైత్త్యము దుర్గంధపైత్త్యము మదనపైత్త్యములన పైత్త్యరోగములు 24 విధంబులుగనుండు.

## ఆవర్ణపైత్త్య లక్షణము.

శ్లో॥ దేహనేత్రాదిభ్రమణం మూర్ఛాస్వేదోతితృష్ణతా ।
మలమూత్రంపునర్ముక్త మావర్ణపైత్త్యలక్షణం ॥

తా॥ దేహము కన్నులు మొదలగునవి తిరుగుట మూర్ఛ చమట దప్పి మలమూత్రములు మాటిమాటికివెడలుట యిట్టిలక్షణములుగలది ఆవర్ణపైత్త్యమని యెరుంగవలయు.

## వివర్ణపైత్త్య లక్షణము.

శ్లో॥ స్వేదఃకాంతిహరస్తృష్ణాదుర్గంధోమలినాంగతా ।
రోమనాశశ్శిరోభ్రంశో వివర్ణేలక్షణంమతం ॥

తా॥ చమటబట్టుట దేహము కాంతిలేకయుండుట దప్పిగలుగుట దేహము దుర్గంధముగను మలినముగనుండుట రోమములునశించుట తలత్రిప్పుట యిట్టిలక్షణములుగలది వివర్ణపైత్త్యమని యెరుంగవలయు.

## సూర్యావర్తపైత్త్య లక్షణము.

శ్లో॥ సూర్యందృష్ట్వాభ్రమేన్నేత్రం మూర్ఛాతీవ్రవిదాహకం ।
సూర్యావర్తనపైత్త్యస్య లక్షణంశాస్త్రసమ్మతం ॥

తా॥ సూర్యునిజూచిన కన్నులుదిరుగుట మూర్ఛజెందుట తీవ్రమగు దాహము గలుగుట యిట్టిలక్షణములుగలది సూర్యావర్తపైత్త్యమని యెరుంగవలయు.

## కామిలాపైత్త్య లక్షణము.

శ్లో॥ ముఖంనఖంమలంమూత్రం పీతవర్ణస్థితంపరం ।
తృష్ణామాద్యంక్షుధామాద్యం కామిలాపైత్త్యలక్షణం ॥



తా॥ ముఖము గోళ్ళు మలము మూత్రము ఇవి పచ్చగనుండుట దప్పి ఆకలిలేకయుండుట యిట్టిలక్షణములుగలది కామిలాపైత్త్యమని యెరుంగవలయు.

## అమ్లపైత్త్య లక్షణము.

శ్లో॥ అమ్లోద్గారశ్చతృష్ణాచ హ్యరుచిఃకాన్తిహీనతా ।
జిహ్వాత్వగ్జ్వలనత్వంచ హ్యమ్లపిత్తస్యలక్షణం ॥

తా॥ పులితేనుపువచ్చుట పులుసుగ వాంతివచ్చుట దప్పి అరుచి కాంతిహీనత నాలుక చర్మము యివి అదురుట యిట్టిలక్షణములుగలది అమ్లపైత్త్యమని యెరుంగవలయు.

శ్లో॥ అవిపాకక్లమోత్క్లేశతిక్తామ్లోద్గారగౌరవైః ।
అరుచిఃకంఠతృడ్దాహ మోహమూర్ఛాఃక్వచిద్భ్రమః ।
తిక్తామ్లకటుకోద్గార శ్వాసహృల్లాసతాపతృట్ ।
ప్రలాపఃకుక్షిరోధశ్చ హ్యమ్లపిత్తస్యలక్షణం ॥

తా॥ అమ్లపైత్త్యమునందు అజీర్ణము ఆయాసము శరీరమునందు పగులుబారుట చేదుగను పులుసుగను తేపులువచ్చుట శరీరము భారముగనుండుట అరుచి కంఠమునందు తడిలేకయుండుట తాపము మోహము మూర్ఛ వొకానొకకాలమునందు భ్రమ చేదుగను పులుసుగను వగరుగను వాంతిజేయుట వుబ్బసము వోకిరింత ప్రలాపము కడుపుయందునొప్పి యిట్టిలక్షణములు గలిగియుండునని తెలిసికొనవలయు.

శ్లో॥ అమ్లాత్పిత్తాచ్ఛిరోర్తిర్జ్వరితతనువపుఃకోష్ఠహృత్కంఠదాహ ।
స్స్వేదోమూర్ఛాపిపాసాకఫసహితవమిశ్చామ్లశేషోరసస్య ।
వాచాఘ్రాణేనతస్మిన్జఠరముపగతేచామ్లశేషస్యవాంతి ।
స్తిక్తామ్లోద్గారకండూబహువిధపిటకామండలాన్యమ్లపిత్తే ॥

తా॥ అమ్లపిత్తమునందు తలనొప్పి జ్వరము శరీరకృశత్వము కడుపు రొమ్ము పీటియందు తాపము చమట మూర్ఛ దప్పి కఫసహితముగను పుల్లగను వాంతియగుట కుక్షియందు వ్యాపించిన అమ్లపిత్తమువలన నోరు ముక్కు పీటియందు పుల్లగ రసము వెడలుట చేదుగను పులుసుగను తేనుపులు దురద నానావిధపిటకములు దద్దులు యిట్టిలక్షణములు గలిగియుండునని యెరుంగవలయు.

## రక్తపైత్య లక్షణము.

శ్లో॥ రక్తవాంతిర్మహాహిక్కా తాంబూలంచనకారయేత్ ।
దేహతాపోవికారశ్చ రక్తపైత్తస్యలక్షణం ॥

తా॥ నెత్తురుగ్రక్కుట విశేషముగ యెక్కిళ్ళువచ్చుట తాంబూలము సరిపడక యుండుట దేహముమండుట వికారము యిట్టిలక్షణములుగలది రక్తపైత్యమని యెరుంగవలయు.

## స్వేదపైత్య లక్షణము.

శ్లో॥ అతిస్వేదోదుర్బలత్వం దేహంచజలపూరితం ।
లక్షణంస్వేదపైత్యస్య విజ్ఞేయంచచికిత్సకైః ॥

తా॥ మిక్కిలిచమట దౌర్బల్యము దేహము జలపూరితముగనుండుట యిట్టిలక్షణములుగలది స్వేదపైత్యమని యెరుంగవలయు.

## ఉన్మాదపైత్య లక్షణము.

శ్లో॥ విదాహశ్చవికారశ్చ వాంతిర్మూర్ఛాపరిభ్రమః ।
మలమూత్రంత్యజేచ్ఛీఘ్రమున్మత్తస్యచదోషకృత్ ॥

తా॥ శరీరము విదాహించుట వికారము వాంతి మూర్ఛగలుగుట శరీరము తిరుగుట మలమూత్రములు శీఘ్రముగవెడలుట పిచ్చివానివలె మాటలాడుట యిట్టిలక్షణములుగలది వున్మాదపైత్యమని యెరుంగవలయు.

## పుండరీకపైత్య లక్షణము.

శ్లో॥ దేహమాంతంపుండరీకం రోమహర్షశ్చకండుతా ।
ఉష్ణాతిశయనంతృష్ణా పుండరీకేచపైత్తకే ॥

తా॥ శరీరమునందు తెల్లదామరవంటి దద్దులుగలుగుట గగుర్పొడుచుట దురదగలుగుట మిగుల వుష్ణముగనుండుట దప్పిగలుగుట యిట్టిలక్షణములుగలది పుండరీకపైత్యమని యెరుంగవలయు.

## భుజంగపైత్య లక్షణము.

శ్లో॥ భుజంగచర్మవద్దేహో వైవర్ణ్యంమూర్ధ్నివాతకం ।
అరుచిఃకుష్ఠరోగశ్చ హ్యంగేచైవవిదాహకం ।
భుజంగపైత్యంచాసాధ్యం లక్షణంచప్రకీర్తితం ॥



తా॥ దేహము పాముకుసుమువలెనుండుట వివర్ణత శిరోవాతము అరుచి కుష్ఠువువలెనుండుట విదాహముగలుగుట యిట్టిలక్షణములుగలది భుజంగపైత్యమనంబడు. (యిది యసాధ్యము.)

## కరపాదపైత్య లక్షణము.

శ్లో॥ కరపాదేతీవ్రదాహో హ్యంగేవాతాచ్చశోషణం ।
వేదనాకరపాదస్య లక్షణంపైత్యకస్యచ ॥

తా॥ చేతులు కాళ్ళు మండుట దేహము వాతమువలన శుష్కించుట వేదన యిట్టిలక్షణములుగలది కరపాదపైత్యమని యెరుంగవలయు.

## శీతపైత్య లక్షణము.

శ్లో॥ శీతపైత్త్యేరుచిశ్శైత్యం మందాగ్నిశ్చభ్రమస్తథా ।
మూర్ఛాపరీచస్వేదశ్చ జ్ఞేయంవైద్యవిశారదైః ॥

తా॥ అరుచి చలవ మందాగ్ని భ్రమ విశేషమూర్ఛగలిగి చమటబట్టుట యిట్టిలక్షణములుగలది శీతపైత్యమని యెరుంగవలయు.

## మూర్ఛాపైత్య లక్షణము.

శ్లో॥ అరుచిర్మధురంవక్త్రం ప్రసేకోభ్రమమూర్ఛతా ।
ఛర్దిరోమాంచకశ్చైవ మూర్ఛాపైత్యస్యలక్షణం ॥

తా॥ అరుచి నోరుతియ్యగనుండుట నోటనీరుకారుట తలదిరుగుట వాంతి గలుగుట గగుర్పాటు యిట్టిలక్షణములుగలది మూర్ఛాపైత్యమని యెరుంగవలయు.

## మధురపైత్య లక్షణము.

శ్లో॥ అరుచిర్మధురోద్రేక ఉషఃకాలేచకోపితా ।
శిరోభ్రమణమాధుర్యం ఛర్దిరోమాంచహర్షణం ॥

తా॥ అరుచి ప్రాతఃకాలమున కోపము తలదిరుగుట నోరుతియ్యగనుండుట వాంతి రోమాంచము యిట్టిలక్షణములుగలది మధురపైత్యమని యెరుంగవలయు.

## కుసుమపైత్య లక్షణము.

శ్లో॥ రక్తప్రవాహోతితృష్ణా హ్యేతపాసహనంతథా ।
నాసికాయారక్తస్రుతిః కుసుమంపైత్యకంవిదుః ॥

తా॥ నోటరక్తముగ్రక్కుట లేక ముక్కునుండి రక్తముస్రవించుట మిక్కిలి దప్పి యెండసరిపడకపోవుట యిట్టిలక్షణములుగలది కుసుమపైత్యమని యెరుంగవలయు.

### క్రోధపైత్య లక్షణము.

శ్లో॥ తామసంచాపిదుర్భాషా గతిస్తీవ్రాతికోపనః ।
క్రోధనాఖ్యస్యపైత్యస్య లక్షణంపరికీర్తితం ॥

తా॥ తామసాచారము గలిగియుండుట దుర్భాషలాడుట తీవ్రగమనముగలుగుట విశేషక్రోధముగలుగుట యిట్టిలక్షణములుగలది క్రోధపైత్యమనియెరుంగవలయు.

### భ్రింశపైత్య లక్షణము.

శ్లో॥ అపభ్రింశోమతీస్తంభ స్సదాచింతానిరీక్షణం ।
సంభాషణపతిక్రోధా ద్భ్రింశపిత్తస్యలక్షణం ॥

తా॥ తబ్బిబ్బుమాటలాడుట యేమియుతోచకనుండుట యెల్లపుడు చింత రెప్పపాటులేకచూచుట మిగులక్రోధముగ మాటలాడుట యిట్టిలక్షణములుగలది భ్రింశపైత్యమని యెరుంగవలయు.

### శిరఃపైత్య లక్షణము.

శ్లో॥ సదామూర్ధ్నిభ్రమశ్చైవ ప్రసేకారుచివాంతికం ।
అమ్లద్వేషశ్చసంతాప శ్శిరఃపైత్యస్యలక్షణం ॥

తా॥ సదా తలద్రిప్పుట నోటనీరుకారుట అరుచి వాంతి పులుసుసరిపడకయుండుట శరీరసంతాపము యిట్టిలక్షణములుగలది శిరఃపైత్యమని తెలియవలయు.

### క్షుధాపైత్య లక్షణము.

శ్లో॥ తీవ్రక్షుధాంగదాహశ్చ హ్యన్నంతీవ్రేణజీర్యతే ।
నేత్రశూలంతథాహిక్కా క్షుదాపిత్తస్యలక్షణం ॥

తా॥ తీవ్రమగు ఆకలియుండుట శరీరమునందు విదాహము తీవ్రముగ అన్నము జీర్ణించుట నేత్రశూల యెక్కిళ్ళు యిట్టిలక్షణములుగలది క్షుధాపైత్యమని యెరుంగవలయు.

### తృష్ణాపైత్య లక్షణము.

శ్లో॥ ప్రాతఃకాలేతితృష్ణాచ వక్షస్థలగతేతపః ।
తృష్ణాపైత్యస్యవిజ్ఞేయం లక్షణంచభిషగ్వరైః ॥



తా॥ ప్రాతఃకాలమునందు మిక్కిలిదప్పిగలుగుట రొమ్ము కంఠము వీటియందు మంట యిట్టిలక్షణములుగలది తృష్ణాపైత్యమని యెరుంగవలయు.

### దుర్భాషాపైత్య లక్షణము.

శ్లో॥ శరీరకార్శ్యయుక్తశ్చ సర్వసంగవివర్జితః ।
స్వప్నాలాపోవపుశ్శీర్ణం దుర్భాషాపైత్యకంవిదుః ॥

తా॥ శరీరకృశత్వము దేనియందిష్టములేకయుండుట స్వప్నమునందు కలవరించుట శరీరము శిథిలముగనుండుట యిట్టిలక్షణములుగలిగి దుర్భాషలాడుటయే దుర్భాషాపైత్యమని యెరుంగవలయు.

### చర్మపైత్య లక్షణము.

శ్లో॥ జిహ్వాంగేచర్మశీర్ణత్వం కరసాదోష్ఠకాదికే ।
శీఘ్రంకండ్వబలంహిక్కా చర్మపిత్తస్యలక్షణం ॥

తా॥ నాలుక శరీరము అరచేతులు కాళ్ళు పెదవులు మొదలగువానియందు చర్మము పూడుట శరీరమునందు మిగులదురద బలహీనత యెక్కిళ్ళు యిట్టిలక్షణములు గలది చర్మపిత్తమని యెరుంగవలయు.

### దుర్గంధపైత్య లక్షణము.

శ్లో॥ అంతర్దాహంబహిశ్శీతం దుర్గంధస్స్వేదకస్తథా ॥

తా॥ శరీరమునందు లోపలదాహము శరీరము వెలపల చల్లగనుండుట చమట శరీరదుర్గంధము యిట్టిలక్షణములుగలది దుర్గంధపైత్యమని యెరుంగవలయు.

### మదనపైత్య లక్షణము.

శ్లో॥ తాంబూలచర్వణంనైవ మూర్ఛాకామదనస్వేదనం ।
శిరోభ్రమణకంచైవ మదనపిత్తలక్షణం ॥

తా॥ తాంబూలము సరిపడకయుండుట రతివిలాసముగలుగుట మూర్ఛగలుగుట చమటబట్టుట తలదిరుగుట యిట్టిలక్షణములుగలది మదనపైత్యమని యెరుంగవలయు.

### చతుర్వింశతిపిత్తములకు ఏలాదిచూర్ణము.

శ్లో॥ ఏలాలవంగంచఘనశ్చభద్రంపాషాణభేదీచశిలాజితంచ । తక్కోలకంచందనజీరకంచ దార్శీవయస్థావరినాకులీచ । ఏకైకవృద్ధి

హీనభాగక్రమేణతచ్చూర్ణమాత్రంచగుళూచిసారం । సర్వ
స్యతుల్యాహిసితాచశుభ్రా భక్ష్యంద్వికాలంసనుకర్షమాత్రం
ప్రమేహకంగ్రహణీంచాతిసారంతథాసోమరోగంహ్యతిమూత్ర
రక్తం। పైత్యేషుసర్వేష్విదమేవశస్తంశుక్లస్యవృద్ధింజనయేత్సు
తంచ।సంతానకరణంనామహ్యశ్వినీదేవనిర్మితం ॥

తా॥ ఏలకులు 1 తులము లవంగములు 2 తులములు తుంగముస్తలు 3 తులములు భద్రముస్తలు 4 తులములు కొండపిండివేళ్ళు 5 తులములు కర్పూరశిలాజితు 6 తులములు తక్కోలములు 7 తులములు మంచిగంధపుచక్క 8 తులములు జీలకఱ్ఱ 9 తులములు పసపు 10 తులములు పుళిరికపప్పు 11 తులములు పిల్లపీచరవేళ్ళు 12 తులములు తంగేడువిత్తులు 13 తులములు వీటినన్నియు చూర్ణించి చూర్ణమునకు సమము తిప్పసత్తుచేర్చి వీటికన్నిటికి సమము చక్కెరచేర్చి ప్రాతఃస్సాయంకాలములయందు కర్షమాత్రముచొప్పున సేవించిన సర్వప్రమేహములు గ్రహణి అతిసారము సోమరోగము బహుమూత్రము రక్తస్రావము సర్వపైత్యములు నశించుటయేగాక శుక్రవృద్ధి పుత్రోత్పత్తి వీటిని గలుగంజేయు.

భ్రంశపిత్తమునకు భృంగరాజచూర్ణము.

శ్లో॥ భృంగరాజరసేప్రస్థేసాధితేమరిచాంజలౌ ।
అభయాపిప్పలీభార్గీసైంధవంపుష్కరాహ్వయం ।
అక్షప్రమాణకంచూర్ణం మిశ్రయిత్వామధుప్లుతం ।
భక్షయేత్ప్రాతరుత్థాయభ్రంశపిత్తంనియచ్ఛతి ॥

తా॥ మిరియాలను అంజలిప్రమాణముగ్రహించి అందు గుంటగలగరఆకురసము ప్రస్థమువైచి నూరి యెండించి చూర్ణముజేసి కరక్కాయ పిప్పళ్ళు గంటుభారంగి సైంధవలవణము పుష్కరమూలము లేక ఆముదపువేళ్ళు వీటినన్నియు ప్రత్యేకముగ చూర్ణించి ప్రత్యేకము అక్షప్రమాణముకలిపి తేనెతోసేవించిన భ్రంశపిత్తము నివర్తించు,

ఆవర్ణపైత్యమునకు పైత్యాంతకరసము.

శ్లో॥ మృతసూతాభ్రముండార్క తీక్ష్ణంమాక్షికతాళకం। గంధకం
మర్దయేత్తుల్యం యష్టిద్రాక్షామృతాద్రవైః। జలమంటపకః
పాఠాద్రవైః క్షీరవిదారికా । మర్దయేచ్చదినంఖల్వే సితా



క్షౌద్రయుతావటీ।నిష్కమాత్రీనిహంత్యాశు పిత్తంపిత్తజ్వరం
క్షయం । దాహతృష్ణాశమశ్శోషం హంతిపిత్తాంతకోరసః ।
సితాక్షీరంపిబేచ్చాను యష్టిగాఢంసితాన్వితం । పిబేద్వా
పిత్తశాంత్యర్థం శీతతోయేనవాలుకం ॥

తా॥ పాదరసభస్మము అభ్రకభస్మము అయోభస్మము తామ్రభస్మము పుష్కభస్మము మాక్షికభస్మము తాళకభస్మము గంధకభస్మము వీటినన్నియు ఖల్వమునందునిచి యష్టిమధుకము ద్రాక్ష తిప్పతీగె నీటిమీదపెరిగెడు కూరను (నీరుతూటు) విషబొద్ది నేలగుమ్మడుగడ్డ వీటిరసములతో 1 దినము నూరి నిష్కమెత్తుమాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున పంచదారతోగాని లేక తేనెతోగాని లేక పంచదార పాలు వీటితోగాని లేక యష్టిమధుక కషాయమునందు పంచదారవైచి అకషాయముతోగాని లేక కూతురుబుడమచూర్ణమును చల్లనినీళ్ళయందుకలిపి ఆయనుపానముతోగాని పుచ్చుకొనిన ఆవర్ణపైత్యము వింశతి పిత్తములు పిత్తజ్వరము క్షయ దాహము దప్పి శోష యివియన్నియు హరించు.

వివర్ణపైత్యమునకు బడబాగ్నిరసము.

శ్లో॥ పారదంగంధకంచైవ భస్మలోహాష్టకంసమం ।
కుమారీస్వరసేనైవ మర్దితంయామమాత్రకం ।
గుంజామాత్రంప్రదాతవ్యం వివర్ణంపిత్తనాశనం ।
నిహన్యాత్సర్వపిత్తార్తిం యోగోయంబడబాగ్నికః ॥

తా॥ శుద్ధిచేసినపాదరసము శుద్ధగంధకము తీక్ష్ణభస్మము అయోభస్మము తగరభస్మము నాగభస్మము రజితభస్మము సువర్ణభస్మము తామ్రభస్మము కాంతభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి కలబందరసముతో 1 యామము మర్దించి గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున పిప్పలిచూర్ణముతో సేవించిన సర్వపైత్యములు నివర్తించు.

సూర్యావర్తపైత్యమునకు మృగజరసము.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధం టంకణంచమనశ్శిలా ।
ఏలాతక్కోలజాజీచ సమభాగంచఖల్వకే ।
శతావరీకషాయేణ దివసంమర్దయేద్దృఢం ।
శర్కరామధుసంయుక్తం సూర్యావర్తంనిహంతిచ ॥

తా॥ రసము గంధకము వెలిగారము మణిశిల యేలకులు తక్కోలము జాజికాయ వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి పిల్లపీచరవేళ్ళ కషాయముతో 1 దినము నూరి గుంజామాత్రము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున జీలకఱ్ఱ చక్కెర వీటితోగాని తేనె శర్కర వీటితోగాని సేవించిన సూర్యావర్తపైత్యము నివర్తించు.

కామిలాపైత్యమునకు కపర్దకరసము.

శ్లో॥ రసభస్మసమంగంధ మేలావాలుకటంకణం ।
అమృతాశిరకుష్ఠాబ్ధ్రా సమభాగంవిచూర్ణయేత్ ।
ఆర్ద్రికస్యరసైఃఖల్వే ద్వియామాంతంవిమర్దయేత్ ।
జీరకస్యకషాయేణ ద్విగుంజంభక్షయేత్సదా ।
కామిలాపిత్తనాశాయ దాహశాంతిహరఃపరః ॥

తా॥ రసభస్మము శుద్ధగంధకము యేలకులు కూతురుబుడమ పేల్చినవెలిగారము తిప్పసత్తు వట్టివేళ్ళు చంగల్వకోష్ఠు తుంగగడ్డలు వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి ఖల్వమునందువైచి అల్లపురసముతో 2 యామములు మర్దించి 2 గుంజముల ప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున జీలకఱ్ఱకషాయముతో సేవించిన కామిలాపైత్యమును నశింపజేసి దాహమును శాంతిని జెందించు.

ఆమ్లపైత్యమునకు సుధానిధిరసము.

శ్లో॥ గంధకంపారదంచాభ్రి మేలాగ్రంధికకేసరం ।
సమభాగయుతంఖల్వే జీరకేణచమర్దితం ।
కాచకుప్యాంనివేశ్యాథ ద్వియామంతుతుషాగ్నినా ।
సాంగశీతలముద్ధృత్య ద్విగుంజంభక్షయేత్సదా ।
శర్కరామధుసంయుక్తం మామ్లపిత్తవికారనుత్ ॥

తా॥ శుద్ధిజేసినగంధకము శుద్ధరసము అభ్రికభస్మము యేలకులు గ్రంధితగరము నాగకేసరములు వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి జీలకఱ్ఱ కషాయముతో 1 దినము మర్దించి గాజుకుప్పెయందునిచి తుషాగ్నిచే పుటంబిడి సాంగశీతలమునదీసి 2 గుంజములయెత్తు తేనెతోగాని లేక చక్కెరతోగాని సేవించిన ఆమ్లపైత్యము నశించు.



ఆమ్లపిత్తమునకు సంజీవరసము.

శ్లో॥ రసగంధకతామ్రంచ కాంతభస్మసమాంశకం । ముసలీరసనం
మర్ద్యంకాచకుప్యాంవినిక్షిపేత్ । పాచయేద్వాలుకాయంత్రే
ద్వియామాంతేసముద్ధరేత్ ।సిందూరంత్రిఫలావ్యోషం క్షారం
లవణపంచకం।హింగుగుగ్గులువహ్నిచకుబేరాక్షశ్చటంకణం।
దీప్యత్రయంచజాతిశ్చ సూరణంవిశ్వవత్సకం । శిగ్రుద్వయం
తథాపుంఖివ్యాఘ్రీత్రయుపటోలకం । తాళుసీవజ్రవల్లీచకటభీ
క్షురపీలుకం। సమభాగానిసంచూర్ణ్యఖల్వమధ్యేవినిక్షిపేత్ ।
శృంజనార్ద్రికజంబీర రసైఃకుర్యాచ్ఛభావనాం । నిష్కార్ధం
మధునాలేహ్యం యామేయామేచభక్షితం । ఆమ్లపిత్తనిహం
త్యాశు సర్వవ్యాధిహరంపరః । కుర్యాత్ప్రాణపరిత్రాణంసం
జీవరసఉత్తమః ॥

తా॥ రసము గంధకము తామ్రభస్మము కాంతభస్మము వీటినన్నియు సమభాగములుగవైచి నేలతాడిగడ్డలరసముచే మర్దించి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 2 యామములువండి సాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి బాగుగ చూర్ణించి పిదప శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికలు త్రిక్షారములు పంచలవణములు యింగువ మహిసాక్షి గుగ్గులము చిత్రమూలము గచ్చపప్పు వెలిగారము ఖురాసాని వోమము వోమము అజామోదము జాజికాయలు అరణ్యకంద అరణ్య అల్లము కొడిశపాల మునగవేరు కారుమునగవేరు ములువెంపలివేరు నేలములక పెద్దములక రామములక వీటివేళ్ళు చేతిపొట్ల బలురక్కసిదుంప నల్లేరు వొరగొమ్మచెక్క నేలగొలిమిడి గాడిదెగడపవేళ్ళు వీటినన్నియు ప్రత్యేకము రసమునకు సమభాగములుగవైచి బాగుగ మర్దించి వెల్లుల్లి అల్లము నిమ్మపండ్లు వీనిరసములతో ప్రత్యేకముగ మూడేసి భావనలుజేసి ఝామునకొక పర్యాయము ½ నిష్కమువంతున తేనె అనుపానముతోగాని లేక తమలపాకుల అనుపానముతోగాని సేవించిన వేడినీళ్ళను పుచ్చుకొనిన ఆమ్లపైత్యము గ్రహణీ అజీర్ణము మొదలగు రోగములన్నియు నశించు.

ఆమ్లపిత్తమునకు పిత్తభంజనరసము.

శ్లో॥ పారదంగంధకంతామ్రం ముసలీరసమర్దితం । కాచకుప్యాంవిని
క్షిప్యవాలుకాయంత్రకేతథా । పచేద్బుసక్చసంచూర్ణ్యఖల్వ
మధ్యేవినిక్షిపేత్ । త్రిక్షారంపంచలవణం హింగుగుగ్గులు

కుష్ఠకం । కటుత్రయంచత్రిఫలాగంధారీజాతికద్వయం । దీప్య
త్రయంత్రిఫేనంచ ముసాంబ్రంవిషవత్సకం। ఏలాద్వయంచసౌ
భాగ్యం కుబేరావహ్నిమూలకం। తింత్రిణీఫలగ్రంధీచ చూతం
దాడిమకంఫలం । సమభాగానిసంచూర్ణ్య ఖల్వమధ్యేవినిక్షి
పేత్ । భావయేత్సప్తవారంచశృంగబేరరసేనచ । నిష్కార్ధం
మధునాలేహ్యాం యామేయామేచభక్షయేత్ । ఆమ్లపిత్తంని
హంత్యాశుగ్రహణీచవినశ్యతి ॥

తా॥ పాదరసము గంధకము తామ్రభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి నేలతాటిగడ్డలరసముచే మర్దించి ఘుటికలుజేసి కాచకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 2 యామములువండి సాంగశీతలమునదీసి పిదప త్రిక్షారములు పంచలవణములు పేల్చినయింగువ మహిసాక్షి గుగ్గులము చంగల్వకోష్ఠము త్రికటుకములు త్రిఫలములు గంజాయివిత్తులు జాజికాయ జాపత్రి వోమము ఖురాసానివోమము అజామోదము పోస్తుకాయ గసగసా నల్లమందు మూసాంబ్రం అతివస కోడిశపాల ఏలకులు పెద్దయేలకులు వెలిగారము గచ్చపప్పు చిత్రమూలము చింతయీనెలు మయూఫలము కాచు మోడి మామిడిపప్పు దాడింబపండు వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి అల్లపురసముతో 7 మార్లు భావనజేసి ½ నిష్కము తేనె అనుపానముతో ఝాముకొకపర్యాయము సేవించిన ఆమ్లపిత్తము నశించు.

## లీలావిలాసరసము.

శ్లో॥ శుద్ధసూతంతథాగంధంమృతతామ్రాభ్రరుచ్యకం । తుల్యాం
శంమర్దయేద్యామం రుద్ధ్వాపాచ్యంలఘుపుటే । అక్షంధా
త్రీంచపథ్యాంచక్రమవృద్ధ్యావిపాచయేత్ । జలేనాష్టగుణేనై
వగ్రాహ్యమష్టావశేషితం। అనేనభావయేత్పూర్వం పక్వసూ
తంపునఃపునః । పంచవింశతివారంచతావత్భృంగజైర్ద్ర
వైః । సంశోష్యభక్షయేద్రాత్రై పంచగుంజంమధుప్లుతం।
రసోలీలావిలాసోయమామ్ల పిత్తంనియచ్ఛతి ॥

తా॥ పాదరసము గంధకము తామ్రభస్మము అభ్రకభస్మము సౌవర్చలవణము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే 1 యామము మర్దించి గాజుకుప్పెయందునిచి లఘుపుటంబిడి పిదప గచ్చపప్పు 1 భాగము వునికెపప్పు 2 భాగములు కరక్కాయలు 3 భాగములు వీటినన్నియు నేకముగదంచి



వీటికి 8 దింతలు నీళ్ళుబోసి అష్టావశేషముగ కషాయముగాచి వడియగట్టి ఔషధమును ఖల్వమునందువైచి పైజెప్పిన కషాయముతో 25 మార్లు మర్దించి పిదప గుంటగలరాకురసముతో 25 మార్లు మర్దించి యెండించి చూర్ణముజేసి అందు 5 గురిగింజలయెత్తు ఔషధము గుంజమెత్తు సింధూరముచేర్చి తేనెతో సేవించిన ఆమ్లపిత్తము నివర్తియగు.

## స్వేదపైత్యమునకు అమృతేశ్వరరసము.

శ్లో॥ రసగంధంవత్సనాభం వాసాత్రికటుకంవచా । జీరకంచిత్రకం
శుంఠీత్రిఫలాచసమంసమం । తతస్తత్ఖల్వమధ్యస్థంత్రియామం
మర్దయేద్భిషక్ । కాచకుప్యాంనివేశ్యాథత్రిదినంమందవహ్ని
నా । సాంగశీతలముద్ధృత్యద్విగుంజంభక్షయేత్సదా। శర్కరా
మధుసంయుక్తంస్వేదపైత్తవికారనుత్ ॥

తా॥ శుద్ధరసము శుద్ధగంధకము శుద్ధనాభి అడ్డసరము త్రికటుకములు వస జీలకఱ్ఱ చిత్రమూలము శొంఠి త్రిఫలములు వీటినన్నియు సమ భాగములుగ ఖల్వమునందు వైచి నిమ్మపండ్లరసముతో 3 యామములునూరి గాజుకుప్పెయందునిచి మందాగ్నిచే 3 దినములువండి సాంగశీతలమునదీసి 2 గుంజములయెత్తు పంచదారతో సేవించినను లేక తేనెతో సేవించినను స్వేదపైత్యము నశించు.

## ఉన్మాదపైత్యమునకు చండభైరవరసము.

శ్లో॥ రసభస్మత్రయోభాగా హేమభస్మైకభాగకం । టంకణంరవి
దుగ్ధేనసర్వతుల్యంచఖల్వకే ద్వియామంమర్దయేత్సమ్యగుద్ధృ
త్యగోళకంతథా। కాచకుప్యాంనివేశ్యాథ సప్తవస్త్రైర్మృదాలి
పేత్ । వాలుకాయంత్రమధ్యస్థంద్వియామంమృదువహ్నినా ।
సాంగశీతలముద్ధృత్యద్విగుంజంవటకీకృతం । శర్కరామధు
సంయుక్తంమున్మత్తపైత్తనాశకృత్ ॥

తా॥ రసభస్మము 3 భాగములు సువర్ణభస్మము 1 భాగము వెలిగారము 4 భాగములు వీటినన్నియు ఖల్వమునందునిచి జిల్లేడుపాలతో 2 యామములునూరి ఘుటికజేసి గాజుకుప్పెయందునిచి 7 గుడ్డలతోచీలజేసి వాలుకాయంత్రమునందు 2 యామములు మందాగ్నిచే పచనజేసి సాంగశీతలమునదీసి 2 గుంజములయెత్తు పంచదార. లేక తేనెతోగాని పుచ్చుకొనిన వున్మాదపైత్యము హరించు.

### పుండరీకపైత్యమునకు విశ్వమూర్తిరసము.

శ్లో॥ శుద్ధసూతం సమంగంధం తామ్రభస్మ మనశ్శిలా । చందనం
త్రిఫలావాసాకుష్ఠజీరకదీప్యకం। ఏతానిసమభాగానిహంసపాదీ
రసేనచ । తతస్సర్వంఖల్వమధ్యే త్రిదినంమర్దయే ద్భిషక్ ।
తతస్తుగోళకంకృత్వా వజ్రమూషాంతరే క్షిపేత్ । భూధరే
యంత్రకేపాచ్యంసాంగశీతలముద్ధరేత్ । ద్వగుంజంభక్షయే
న్నిత్యంపుండరీపైత్తనాశనం ॥

తా॥ శుద్ధరసము శుద్ధగంధకము తామ్రభస్మము శుద్ధమనుశిల శ్రీగంధము త్రిఫలములు అడ్డసరము చంగల్వకోష్టు జీలకఱ్ఱ వోమము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాది ఆకురసముచే 3 దినములు నూరి ముద్దజేసి వజ్రమూషయందునిచి భూధరయంత్రమునందు పచనజేసి సాంగశీతలమునదీసి 2 గుంజముల యెత్తు సేవించిన పుండరీక పైత్యము నివర్తించు.

### సర్వపైత్యములకు పాణిబద్ధరసము.

శ్లో॥ గంధకంపారదంచైవభస్మలోహాష్టకంసమం । జీరకస్యకషాయే
ణమర్దితంయామమాత్రకం । కుప్పికాయాంవినిక్షిప్య వాలు
కాగ్నిప్రయోజితం । గాఢాగ్నౌత్రిదినంచైవసాంగశీతలముద్ధ
రేత్ । గుంజామాత్రంప్రదాతవ్యం పైత్తేపాదకరేస్మృతం ।
నిహన్యాత్సర్వపిత్తార్తింయోగోయంపాణిబద్ధకః ॥

తా॥ శుద్ధగంధకము శుద్ధరసము తీక్ష్ణభస్మము తగరభస్మము రజితభస్మము స్వర్ణభస్మము అయోభస్మము నాగభస్మము తామ్రభస్మము కాంతభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి జీలకఱ్ఱకషాయతో 1 యామము మర్దించి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 3 దినములు గాఢాగ్నిచే వండి సాంగశీతలమునదీసి గుంజమెత్తు తేనె పిప్పలిచూర్ణముతో గాని లేక పుళిరికెవలుపు పంచదారతోగాని సేవించిన కరపాదపైత్యములు సర్వపైత్యములు హరించి.

### శీతపైత్యమునకు పూర్ణాభ్రకరసము.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధ మభ్రకంచమనశ్శిలా । మర్దితంవరు
ణాద్రావైర్మర్దయేద్దినద్వయం । కాచకుప్యాం నివేశ్యాథ
వాలుకాయంత్రకేపచేత్ ।షడ్యామాంతేసముద్ధృత్య సూక్ష్మ



చూర్ణంతు కారయేత్ । ద్వగుంజం భక్షయేన్నిత్యం
శీతపైత్యనివారకం ॥

తా॥ శుద్ధరసము శుద్ధగంధకము అభ్రకభస్మము శుద్ధమనుశిల వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి వులిమిడిచక్కరసముతో 2 దినములు మర్దించి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 6 యామములు పచనజేసి సాంగశీతలమునదీసి మర్దించి 2 గురిగింజలయెత్తు తేనె పిప్పలిచూర్ణము లేక నెయ్యి మిరియాలచూర్ణముతో సేవించిన శీతపైత్యము నివర్తించు.

### మూర్ఛాపైత్యమునకు పైత్యాంకుశరసము.

శ్లో॥ శుద్ధపారదగంధంచ టంకణంచాభ్రభస్మకం । ఏతానిసమభా
గాని ఖల్వమధ్యేవినిక్షిపేత్ । భద్రముస్తకషాయేణ మర్దయే
త్రిదినంతథా । కాచకుప్యాంవినిక్షిప్య పుటమేకంతుభూధరం।
సాంగశీతల ముద్ధృత్య గుంజామాత్రం ప్రదాపయేత్
మూర్ఛాపిత్తవినాశాయ సర్వపైత్తనివారణం ॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధిజేసినగంధకము వెలిగారము అభ్రకభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి తుంగముస్తలకషాయముతో 3 దినములు మర్దించి గాజుకుప్పెయందునిచి భూధరయంత్రమునందు పుటంబిడి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి తుంగముస్తలకషాయముతో నూరి గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున నారికడపుకాయ నీరుతో సేవించిన మూర్ఛాపైత్యము నశించు.

### మధురపైత్యమునకు పైత్యగజాంకుశరసము.

శ్లో॥ శుద్ధగంధకటంకంచ తాళకంచ మనశ్శిలా । సర్వంహంసపదీ
ద్రావైర్దినమేకం విమర్దయేత్ । వాలుకాయంత్రకేపాచ్యం
షడ్యామాంతంనిరుధ్యచ। దేయాగుంజానుపానేన మధుపిత్తం
వినాశయేత్ ॥

తా॥ గంధకము వెలిగారము తాళకము మనుశిల వీటినన్నియుశుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదియాకురసముతో 1 దినము మర్దించి గాజుకుప్పెలోనునిచి వాలుకాయంత్రమున 6 యామములు వండి గుంజమెత్తు అనుపానయుక్తముగ సేవించిన మధురపిత్తము మానును.

## కుసుమపైత్త్యమునకు గజకేసరిరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రిం గంధకంహింగుతాళకం । ఏతాని సమభాగాని ఖల్వమధ్యేవినిక్షిపేత్ । మర్దయేద్భృంగనీరేణ కాచకుప్యాంతరేక్షిపేత్ । వాలుకాయంత్రకేపాచ్యం దినైకంమందవహ్నినా । సాంగశీతల ముద్ధృత్య చణమాత్రంచ భక్షయేత్ । సుమపిత్తవినాశాయ సర్వపిత్తవినాశకః ॥

తా॥ శుద్ధరసము శుద్ధవసనాభి అభ్రికభస్మము శుద్ధగంధకము శుద్ధయింగిలీకము శుద్ధతాళకము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి గుంటగలగరరసముచే 1 దినమునూరి గాజుకుప్పెయందునిచి 1 దినము వాలుకాయంత్రమున మాందాగ్నిచే పచనజేసి చల్లారినపిపద శనగగింజంత తేనె లేక నెయ్యితోగాని సేవించిన కుసుమ పైత్త్యములు సర్వపైత్త్యములు నశించు.

## క్రోధపైత్త్యమునకు నారాచరసము.

శ్లో॥ రసభస్మసమంగంధం విషంమరిచనాగరం। త్రిక్షారంపంచలవణం సమభాగంచఖల్వకే । జీరకస్యకషాయేణ ద్వియామాంతం విమర్దయేత్। కాచకుప్యాంతరేక్షిప్త్వా వాలుకాయంత్రకేపచేత్। శనైర్మృద్వగ్నినాపాచ్యా సాంగశీతలముద్ధరేత్। గుంజామాత్రంప్రదాతవ్యా క్రోధపిత్తనివృత్తయే ॥

తా॥ రసభస్మము గంధకము నాభి మిరియాలు శొంఠి త్రిక్షారములు పంచలవణములు వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి జీలకఱ్ఱ కషాయముతో 2 యామములునూరి గాజుకుప్పెయందునిచి చీలమన్నుబూసి వాలుకాయంత్రమున 4 ఝామములు మృద్వగ్నితోవండి సాంగశీతలమునదీసి గురిగింజప్రమాణము తేనె లేక జీలకఱ్ఱ పంచదార ఈ అనుపానముతోగాని సేవించిన క్రోధపైత్త్యము మానును.

## శిరఃపైత్త్యమునకు పైత్త్యకాలాంతకరసము.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధం నేపాళందరదంవిషం । ఖల్వమధ్యేవినిక్షిప్య వహ్నిమూలకషాయకే । మర్దితం తద్వియామంచ డోలాయంత్రే దినంపచేత్। స్నుహిక్షీరే విమర్ద్యాథద్వయామం ఖల్వమధ్యకే । గుంజామాత్రం ప్రదాతవ్యం శిరఃపిత్తం నియచ్ఛతి ॥



తా॥ రసము గంధకము నేపాళములు యింగిలీకము నాభి వీటినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముతో 2 యామములు మర్దించి చిత్రమూలకషాయముచేతనే డోలాయంత్రమునందు 1 దినము పచనజేసి బొంతజెముడుపాలతో 2 యామములు మర్దించి గురిగింజలంతమాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున ఆవునెయ్యి లేక సున్నపుతేట వీటితో సేవించిన శిరఃపైత్త్యము మానును.

## క్షుధాపైత్త్యమునకు పిత్తభంజనరసము.

శ్లో॥ రసగంధాభ్రికంతుల్యం దినమేకంవిమర్దయేత్ । భృంగరాజరసేఖల్వే వజ్రమూషాంతరేక్షిపేత్ । కుక్కుటీపుటపాకేచ సాంగశీతలముద్ధరేత్ । ఆర్ద్రకస్యానుపానేన గుంజామాత్రం పిబేత్తథా । క్షుధాపిత్తవినాశస్స్యా త్సర్వపిత్తవినాశకః ॥

తా॥ శుద్ధరసము శుద్ధగంధకము అభ్రికభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి గుంటగలగరఆకురసముతో 1 దినము మర్దించి వజ్రమూషయందుగాని లేక గాజుకుప్పెయందుగాని వునిచి కుక్కుటపుటంబిడి సాంగశీతలమున దీసి గురిగింజ ప్రమాణము అల్లపురసముతో సేవించిన క్షుధాపైత్త్యము సర్వపైత్త్యములు మానును.

## తృష్ణాపైత్త్యమునకు పైత్త్యహింసకరసము.

శ్లో॥ విషంమణిశిలాసూతం గంధకంటంకణంకణా । ధూర్తబీజం సమంఖల్వే దినంహంసపదీరసే। మర్దితంకజ్జలీంకృత్వా శరావసంపుటేపచేత్ । స్నుహిక్షీరేణసంమర్ద్యం గుంజామాత్రం పిబేదను । సర్వపైత్తవినాశస్స్యా త్తృష్ణాపిత్తంచనశ్యతి ॥

తా॥ నాభి మనుశిల రసము గంధకము వెలిగారము వుమ్మెత్తవిత్తులు యివియన్నియు శుద్ధిజేసినది పిప్పళ్ళు వీటినన్నిటిని సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిఆకురసమున 1 దినము మర్దించి మూకుటియందునిచి చీలజేసి పచనజేసి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి బొంతజెముడుపాలతో మర్దించి గుంజామాత్రము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున కురువేరుకషాయముతోగాని లేక వుశిరిక రసముతోగాని సేవించిన తృష్ణాపైత్త్యము సర్వపైత్త్యములు నివర్తించు.

## చర్మపైత్త్యమునకు పిత్తవిధ్వంసరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రిం త్ర్యూషణంగంధటంకణం । ధూర్తబీజంసైంధవంచ తుల్యంతుల్యంవిచూర్ణితం । ఖల్వమధ్యే

వినిక్షిప్య కటిల్లద్రవమర్దితం। సజ్జమూషాగతంకృత్వా వాలుకాయంత్రకేపచేత్। ద్వియామాంతేసముద్ధృత్య మాషమేవానుపానతః। భక్షయేచ్ఛర్మపైత్తేతు సర్వపైత్తనివారకః ॥

తా॥ శుద్ధరసము శుద్ధనాభి అభ్రికభస్మము త్రికటుకములు శుద్ధగంధకము వెలిగారము శుద్ధిజేసిన వుమ్మెత్తవిత్తులు సైంధవలవణము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి కాకరాకురసముతో మర్దించి వాలుకాయంత్రమున 2 యామము లుపండి సాంగశీతలమునదీసి మినపగింజంత హంసపాదిఆకురసము $\frac{1}{4}$ శేరు (నాటాకు) మేకనెయ్యి 1 తులము మిరియాలచూర్ణము యీ అనుపానముతోగానిలేక బోడ తరపాకురసముతోగాని లేక తేనె పంచదారతోగాని సేవించిన చర్మపైత్యము సర్వ పైత్యములు నశించు.

## మదనపైత్యమునకు రామబాణరసము.

శ్లో॥ శుద్ధసూతంవిషంచాభ్రం దినంఖల్వేవిమర్దయేత్ ।
కాకజంఘూకషాయేణ డోలాయంత్రేద్వియామకం ।
ఆర్ద్రికస్యానుపానేన మదనపైత్తస్యనాశనం ॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము శుద్ధనాభి అభ్రికభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి వెలుమసంధికషాయమువైచి 1 దినము మర్దించి డోలాయంత్రమునందు 2 యామములు పైజెప్పంబడిన కషాయముతో పచనజేసి గుంజామాత్రము అల్లపురసముతో సేవించిన మదనపైత్యము నివర్తించు.

## సర్వపైత్యములకు మహాకుమారితైలము.

శ్లో॥ కుమారీస్వరసఃప్రస్థం మత్స్యాక్షీచశతావరీ । ధాత్రీబింబరసంచాపి కదళీకందకేతకీ। సహదేవీమేఘనాదనారికేళోదకంతథా। చందనంకేతకీపుష్పం మధుకంనకుళంతథా । శారిబోశీరకేశామ్బుచోచంచోరకచంపకం। మృణాళంమృద్ధముస్తాచగిరివాలుకమేవచ। పృథక్పృథక్ ద్విపలికంజలద్రోణేవిపాచయేత్। తత్ర కల్కంప్రయుంజీత తైలప్రస్థంపయస్సమం । మంజిష్ఠావాలుకోశీరంశారిబాజీరకద్వయం । ఏలాలవంగపత్రంచ జటామాంసీతపశ్వినీ। పౌష్కరంయష్టిమధుకంగిరివాలుకచంపకం। జాతీఫలంచతక్కోలం చక్రాంగీనాగకేసరం । సుగంధబీజతగరం మృగనాభిశ్శతావరీ । చోరచోరకముస్తంచ కస్తూరీలఘుచందనం। జాతీపుష్పంచకర్పూరంపుష్పవల్లీమృణాళకం। మధూకపుష్పంమృద్వీకానీలోత్పలసురద్రుమం। కుంకుమంత్రిఫలాచైవ గళూచీగంధబీజకం । ఏతత్తైలంమహావీర్య మభ్యంగాత్సర్వపైత్యజిత్ । అంగదాహశిరోదాహనేత్రదాహేచశస్యతే । ఊర్ధ్వజత్రుగతాన్రోగాన్నాశయేన్నాత్రసంశయః । మహాకుమారికంతైలం దేవదేవేనభాషితం । ప్రశస్తదిననక్షత్రేసుముహూర్తేపరిశ్రితం । పూజయేద్దేవతాశ్చైవ వైద్యంచ పరిపూజయేత్ । స్వస్తివాచనపుణ్యాహం దేవతానాంచదర్శనం । ఏతద్భగవతాప్రోక్తంసర్వైర్ఋషిగణైస్తథా ॥

తా॥ కలబందరసము 1 పడి పొన్నగంటిరసము చల్లగడ్డలరసము పులిరికరసము మొగిలిపూలరసము దొండాకురసము అరటిగడ్డరసము మొగిలిచండ్లరసము సహదేవిరసము తుంగగడ్డలరసము యెళనీరు ఇవి ప్రత్యేకము $\frac{1}{2}$ పడి మంచిగంధము మొగిలిపూలు అతిమధురము పొగడపూలు సుగంధపాలవేరు వట్టివేరు కురువేరు లవంగపట్ట కచోరములు సంపంగిమొగ్గలు తామరతూండ్లు పెద్దతుంగగడ్డలు కొండకురువేరు వీటి నన్నియు ప్రత్యేకము 2 పలములుచేర్చి ద్రోణపరిమాణజలమునందువైచి చాతుర్భాగావశేషముగ కషాయముకాచి అందు నువ్వులనూనె 1 పడి పాలు 1 పడివైచి అందు మంజిష్ట కురువేరు వట్టివేరు సుగంధపాలవేరు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ యేలకులు లవంగపత్రి జటామాంసి తపసిపట్టపుష్కరమూలము అతిమధురము కొండకురువేరు సంపంగిమొగ్గలు జాజికాయలు తక్కోలాలు చిన్న కటుకరోహిణి నాగకేసరములు మంచిగంధము తామరవిత్తులు గ్రంథితగరము కస్తూరి చల్లగడ్డలు లవంగపట్ట కచోరములు తుంగముస్తలు కస్తూరీ కుచందనము జాజిపూలు పచ్చకర్పూరము పుష్పవల్లి తామరతీగలు యిప్పపువ్వు ద్రాక్ష నల్లకలువగడ్డ దేవదారు కుంకుమపువ్వు కరక తాడి పులిరికలు తిప్పతీగ గంధబీజకం వీటినన్నియు ప్రత్యేకము మాడయెత్తు చూర్ణించి తైలమునందు వైచి కరపక్వముగకాచి దించుకొని అభ్యంజనముజేసిన। సర్వపైత్యములు అంగదాహము నేత్రదాహము యివి నశించు. మఱియు నస్యముజేసిన శిరోరోగములు ఊర్ధ్వపైత్యములు పూర్ధ్వవాయువులు యివియన్నియు నశించు. ఈ తైలము యీశ్వరునిచే పార్వతీదేవికి జెప్పంబడియె.

## మహాశతావరి తైలము.

శ్లో॥ శతావరీరసంప్రస్థం ధాత్రీఫలరసంతథా । మండూకపర్ణీమత్స్యాక్షీ ప్రస్థంప్రస్థంపృథక్పృథక్ । ముద్గయూషారసంప్రస్థ

ముపోదకాన్యస్తథైవచ బింబంకుమారికాకంసంనీలోత్పలరసం తథా । ఉర్వారుకరసప్రస్థంఐలేయస్వరసంతథా । నారంగం మాతులుంగంచ జంబీరస్వరసంతథా । గౌళిరంభోదకంప్రస్థం కూశ్మాండస్వరసంతథా । అమృతాసహదేవీచ భూధాత్రీవా లుకంఘనః । నాగవల్లీదళంచైవఉదీచ్యంచాపిపద్మకం । ప్రత్యేకంస్వరసంప్రస్థం తైలప్రస్థంచతుర్గుణం । నారికేళజలద్రోణే నారీక్షీరార్ధభాగికం । గవ్యదుగ్ధసమంమస్తు ద్విగుణంచందనోదకం । కోష్ఠంత్రిజాతకంముస్తాకుంకుమంనాగకేసరం। పద్మకేసరకంచైవ మాంసీతక్కోలచందనం । పృథక్పలానిచైతాని సూక్ష్మచూర్ణానికారయేత్ । దినేముహూర్తేనక్షత్రే శుద్ధకాలేచదేహినాం । తైలమభ్యంజనంశ్రేష్ఠం నానాపిత్తవికారజిత్ । అంగదాహంశిరోదాహ మంతర్దాహంచనాశయేత్ । కర్ణనాసాక్షిదాహంచసర్వాధేవవినాశయేత్ । అంతర్గతహరం చైవ హ్యస్థిజ్వరహరంతథా । ఏకాహికంద్వ్యాహికంచ త్ర్యాహికంచచతుర్థకం।సర్వవాయుహరంచైవ పక్షకంమాసకంతథా । షణ్ణవత్యక్షిరోగాంశ్చ ప్రమేహంచాపివింశతిం । క్షీరాబ్ధిమథనాత్పూర్వంశంకరేణోదితంపురా । శతావరీతైలమిదంశంభునానిర్మితంపురా ॥

తా॥ చల్లగడ్డలరసము 1 ప్రస్థము పుళిరికాయలరసము 1 ప్రస్థము మండూకపర్ణి పొన్నగంటిఆకు వీటిస్వరసములు ప్రత్యేకము 1 పడి పెసలకషాయము 1 పడి బచ్చలిఆకురసము 1 పడి దొండాకురసము కలుబందరసము నల్లకలువరసము దోసాకురసము నూగుదోసాకురసము నారదుంపపండ్లరసము మాదీఫలరసము నిమ్మపండ్లరసము అరటిగడ్డరసము గౌపుళిపాత్రోదకము పెద్దగుమ్మడికాయరసము తిప్పతీగె సహదేవి నేలవుశిరికెలు కురివేరు తుంగముస్తలు తమలపాకులు వట్టివేరు తామరగడ్డలు వీటిరసములన్నియు ప్రత్యేకము 1 పడి మంచినూనె 4 పళ్ళు యాళనీరు ద్రోణప్రమాణము చనుబాలు ½ ద్రోణము ఆవుపాలు ½ ద్రోణము పెరుగుమీదితేట ½ ద్రోణము గంధపుచక్కల కషాయము 1 ద్రోణము వీటినన్నియు నేకముగజేర్చి అందు కోష్ఠము శొంఠి పిప్పలి మిరియాలు తుంగముస్తలు కుంకుమపువ్వు నాగకేసరములు తామరకేసరములు జటామాంసి తక్కోలములు గంధపుచక్క వీటినన్నియు ప్రత్యేకము 1 పలమువంతున



జేర్చి చూర్ణించివైచి సుదినంబున సుముహూర్తమునందు సునక్షత్రంబున మంచి రాశియందు తైలపక్వముగవండి దించుకొని అభ్యంజనముజేసిన సర్వపైత్యములు శరీరములోపలి దాహము శిరస్సుయందు మంట శరీరమంతయు మంట అరికాళ్ళు అరిచేతులు తల వీటియందు మంట చెవులయందు మంట కన్నులయందు మంట ముక్కుయందు మంట అంతర్గతరూక్ష అస్థిజ్వరములు ఏకాహికము ద్వ్యాహికము త్ర్యాహికము చాతుర్థికము సమస్తవాయువులు పక్షాహికము మాసాహికము 96 నేత్రరోగములు 20 మేహములు యివియన్నియు మానును. (ఇదియ శ్రీమహావిష్ణ్వాదులకు సాంబమూర్తిచే జెప్పంబడిన మహాశతావరితైలము.)

## ఆమలక తైలము.

శ్లో॥ ఆమలక్యారసద్రోణం ద్విప్రస్థంతైలమేవచ । క్షీరంతథైవసం యోజ్య కల్కద్రవ్యాణిపేషయేత్ । ఏలాత్వఙ్నాగకుసుమం కోష్ఠంయష్టిశ్శతావరీ । ఉశీరంచసమాంశంచ ప్రత్యేకంపలమాత్రకం । మర్దయేత్సూక్ష్మచూర్ణంతుతైలద్రవ్యేణయోజయేత్ । శిరస్సర్వాంగమభ్యంగోదేహదాహంనివర్తయేత్। పాదదాహంశిరోదాహం నేత్రదాహంశిరోభ్రమం। సర్వాంగదాహశమనంతైలమామలకోత్తమం ॥

రా॥ ఉశిరికాయలరసము 2 తూములు అందు మంచినూనె 2 పళ్ళు ఆవుపాలు 2 పళ్ళు వీటినన్నియు నేకముగజేర్చి యాలకులు లవంగపట్ట నాగకేసరములు చెంగల్వకోష్ఠు అతిమధురము చల్లగడ్డలు వట్టివేళ్ళు వీటినన్నియు ప్రత్యేకము పొక్కొక్కపలమువంతునచేర్చి చూర్ణించి వస్త్రఘాలితముజేసి తైలమునందు కలిపి చిక్కణపక్వముగకాచి స్నానముజేసిన శరీరతాపము పాదదాహము శిరోదాహము నేత్రదాహము శిరోభ్రమ సర్వాంగదాహము యివియన్నియు శమించు.

## కేతకీతైలము.

శ్లో॥ కేతకీమూలసారేతు తైలంక్షీరంసమాంశకం । చందనంమధుకంకుష్ఠమశ్వగంధాసురద్రుమః। ఉశీరముత్పలంమాంసీ పత్రాగరునతాబలా । హ్రీబేరంనాగపుష్పంచ స్పృక్కామంజిష్ఠశారిబా।అగరుమృగనాభిశ్చశతపుష్పాహరేణుకం।సూక్ష్మైలాత్వగ్వచాచోచం సమభాగైశ్చకల్కితైః । తైలాభ్యంజనమాత్రేణ వాతశోణితనాశనం । పిత్తశోణితనాశంచ శ్లేష్మ

శోణితనాశనం । అంగదాహంశిరోదాహమంతర్దాహంవినాశ
యేత్ । జ్వరంచవిషమంశీతం పురాశ్విభ్యాంవినిర్మితం ॥

తా॥ మొగలిచండ్లరసము ఆవుపాలు మంచినూనె యీమూటిని సమభాగములుగజేర్చి శ్రీగంధము అతిమధురము చెంగల్వకోష్టు పెన్నేరుగడ్డ దేవదారు సరళదేవదారు వట్టివేళ్ళు వల్లకలువగడ్డలు జటామాంసి సముద్రాపచ్చ కృష్ణాగరు గ్రంధితగరము చిట్టాముట్టివేరు కురువేరు సన్ననాగకేసరములు నీలివేరు పక్కివేరు మంజిష్ఠ సుగంధపాలవేరు అగరు కస్తూరి సదాపవిత్తులు రేణుకలు ఏలకలు లవంగపట్ట వస కచోరములు వీటినన్నియు సమభాగములుగనూరి కల్కముజేసి తైలమునందు కలిపి పక్వముగ కాచి అభ్యంజనముజేసిన వాతశోణితవాయువులు పిత్తశోణితవాయువులు శ్లేష్మశోణితవాయువులు శరీరమునందు మంటలు అంతర్దాహము జ్వరము విషమ శీతజ్వరము యివియన్నియు మానును. (ఇదియ అశ్వినీదేవతలచే నిర్మింపబడిన కేతకీతైలమనంబడు.)

## భృంగామలక తైలము.

శ్లో॥ భృంగంచామలకంప్రస్థంతైలంప్రస్థంచపాదశః। రోహిణీమధు
కంకుష్ఠ ముశీరంచందనోత్పలం । ముస్తాజీరఃకుమార్యేకంతూ
శీతంమస్తునోద్వయం। తైలంపక్వంకృతంసమ్య క్సాంగశీతంస
ముద్ధరేత్। శిరోభ్యంజననస్యాభ్యాంశిరోరోగనివారణం।అక్షి
రోగమపస్మారం కర్ణశూలంనివారయేత్ । ఉన్మాదకఫరోగ
ఘ్నం సర్వరోగనివారణం । కేశానాంభృంగసాదృశ్యందేహ
కాంతివివర్ధనం। సర్వరోగవినిర్ముక్త్యైనిత్యనాథేనభాషితం ॥

తా॥ గుంటగలగరాకురసము 1 ప్రస్థము నెల్లికాయలరసము 1 ప్రస్థము నూనె 1 ప్రస్థము వీటిని నేకముగజేర్చి కటుకరోహిణి అతిమధురము చెంగల్వకోష్టు వట్టివేరు శ్రీగంధము కలువదుంపలు తుంగముస్తలు జీలకఱ్ఱ యివిప్రత్యేకముగ $\frac{1}{4}$ ప్రస్థము కలుబందరసము 1 ప్రస్థము పెరుగుమీదితేట 2 ప్రస్థములు పైజెప్పిన కల్కద్రవ్యములను పైతేటయందు నూరి వీటినన్నియు నేకముగకలిపి సన్నపుమంటచే తైలమును పక్వముగకాచి అభ్యంజనముజేసినను నస్యముజేసినను శిరోరోగములు అక్షిరోగములు అపస్మారరోగములు కర్ణశూలలు వున్మాదరోగములు శ్లేష్మరోగములు యివియన్నియు మానుటయేగాక తెల్లనివెంట్రుకలు నల్లనగుట శరీరకాంతి వీటిని గలుగంజేయు. మఱియు నిదియ సర్వరోగములు నివర్తించుటకై నిత్యనాథునిచే వచింపబడియె.



## మహాచించాది లేహ్యము.

శ్లో॥ చించాపత్రంశతపలం హ్యాయసంచతదర్ధకం । తదర్ధంచిత్ర
మూలంస్యా త్తదర్ధంకిట్టమార్ద్రకం । నిర్గుండీపాటలీబిల్వా
వాశాదారుపునర్నవాః । వరుణాబృహతీచైవ కంటకారి స్తథై
వచ । వర్ధపుష్పీవిదారీచ శాపవల్లీచవాలుకం । అపామార్గ
శ్చఖదిరో హ్యగ్నిమంథాశ్వగంధికా । వారాహీసాలపర్ణీచ
వాసంతీసురసాధ్రువం। పాషాణభేదీమూలంచ సౌభాగ్యంగో
క్షురంతథా । కాకజంఘావిషాణీకా శార్ఙ్గీసహచరాశమీ ।
శ్యోనాకవీరవృక్షౌచ శరపుంఖీహ్యాళర్కకం భృంగంచామల
కీదంతీ నీలపుష్పహాపుష్పకా । అరగ్వథామృతావల్లీ గార
వల్లీఫలంతథా । త్రికటుత్రిఫలాచైవ చవ్యగ్రంధికరాస్నికా।
దీప్యంవిళంగంమధుకం జీరకోశీరపత్రకం । శ్రీగంధదారుమం
జిష్ఠాత్వక్చహ్యాబ్దకమేవచ । ప్రత్యేకంవసమూలంచ పలంశ
తికమాచరేత్ । ప[illegible]గ్రంధ్యష్టకఫలం భాండగర్భేవినిక్షి
పేత్ । ద్వాదశాఢకతోయంచ క్వాథమష్టానశేషకం। పురా
ణస్యగుడస్యాపి పలానాంశతమిశ్రితం వస్త్రిపూతించతత్క్వా
థంమాధీఫలరసంతథా । భృంగరాజార్ద్రకరసం సూక్ష్మపత్ర
రసంతథా । ప్రత్యేకంప్రస్థమిశ్రంచ తచ్చమందాగ్నినాపచేత్।
వ్యోషతాళీసపత్రాణి చాతుర్జాతవిళంగకం । గజకృష్ణానలం
చైవ గ్రంథికంవత్సకంతథా । త్వక్షీరీధాన్యకంజాజీ దీప్యయు
గ్మకరేణుకం । జాతీఫలంచతత్పత్ర లవంగంమాంసికంమధు ।
భార్ఙ్గీశీతమరీచంస్యా త్త్రిఫలాకృష్ణజీరకమ్ । రాస్నాబ్దోశీర
ద్వారీచ కుంకుమంత్రిపుటంశఠీ । తక్కోలంటంకణంశృంగీ
క్రోష్టుకంబాహరేద్బుషక్ । మంజిష్ఠాదేవదారుశ్చ ప్రత్యేకంద్వి
పలంతథా। పటఘాలితతచ్చూర్ణం పక్వేసమ్మిశ్రితంభవేత్।
క్షౌద్రంశతపలంచైవ నిక్షిపేల్లోహకాంతకం। మండూరంచ
తథైవస్యా త్ప్రత్యేకంపలయుగ్మకం । లేహ్యంపాచ్యంసుప
క్వంచ స్నిగ్ధభాండేవినిక్షిపేత్ । ధాన్యారాశౌవినిక్షిప్య

ధన్వంతరిగణాధిపౌ । అష్టదిక్పాలకాదీంశ్చ పూజయేచ్చప్ర
యత్నతః । భిషజస్తుమనస్తుష్టిం వైద్యభాగంప్రకల్పయేత్ ।
ఏకంధన్వంతరేర్భాగం ద్రవ్యభాగంయథాక్రమం । ధర్మ
భాగంమిత్రభాగం ద్వికాలం శేవయేన్నరః । అక్షప్రమాణ
లేహస్య భక్షణంమాసమాచరేత్ । శోభకామిలపాండూంశ్చ
గుంభకశ్వాసకాసకౌః । ద్వాదశక్షయరోగాంశ్చ క్రిమిశ్లేష్మ
జ్వరంహరేత్ । పురాణశూలమత్యుగ్రం మలబద్ధంచమూ
త్రకం । మేహపిత్తంశోఫరోగ మగ్నిమాంద్యమరోచకం ।
అక్షిశూలోదరంచైవ రక్తపైత్యంచఛర్దికం । నేత్రేరక్తవిహీ
నేతు మేహవింశతినాశనం । సర్వరోగహితార్థాయ జనానాం
హితకారణాత్ । మహాచించాదినామేదమశ్వినీదేవనిర్మితం॥

తా॥ ముదిరినచింతాకు 100 పలములు యినుము 50 పలములు చిత్రమూలము 25 పలములు పాతకిట్టము $12\frac{1}{2}$ పలము అల్లము వావిలివేరు పాదిరివేరు బిల్వవేరు అడ్డసరపువేరు దేవదారువేరు తెల్లగలిజేరువేరు మొగలింగచెక్క ములకవేరు వాకుడు వేరు సహదేవివేరు నేలగుమ్మడువేరు సుగంధపాలవేరు నాగుదోసవేరు ఉత్తరేణివేరు చంద్రవేరు తక్కలివేరు పెన్నేరుగడ్డ నేలతాడిగడ్డలు కొలపొన్నవేరు నోబిలివేరు కృష్ణతులసివేరు కొండపిండివేరు కారుమునగగడ్డ పల్లేరువేరు చీకివెలగవేరు బొద్దివేరు వేపవేరు ములుగోరింటవేరు జమ్మివేరు దుందిలపువేరు వెణుతురువేరు ములువెంపలివేరు ముళ్లనుస్తెలవేరు గుంటగలగరవేరు నేలవుశిరికవేరు దంతివేరు విష్ణుక్రాంతవేరు బోడ తరం రేలవేరు తిప్పతీగ చిటిగారవేరు నెల్లివేరు శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికలు చెవ్యము మోడి దుంపరాస్న వోమము వాయువిడంగములు అతిమధురము నల్లజీలకఱ్ఱ వట్టివేరు ఆకుపత్రి మంచిగంధపుచక్క మంజిష్ఠ లవంగపుచక్క తుంగ గడ్డలు యివిప్రత్యేకము 100 పలములచొప్పునను గ్రంధిదినుసులు ప్రత్యేకము 8 పల ములచొప్పునను కుండలోవైచి పన్నిద్దుము నీళ్ళుబోసి కషాయముకాచి అష్టభాగావ శేషముగ దించుకొని అందు పాతబెల్లము 100 పలములువైచి వడియగట్టి పొయిమీది బెట్టి అందు మాదీఫలరసము 1 ప్రస్థము గుంటగలగరరసము 1 ప్రస్థము అల్లపురసము 1 ప్రస్థము పులిచెంచలిఆకురసము 1 ప్రస్థము వీటినన్నియువైచి వండిన లేహ్యపాక ముగవచ్చునపుడు త్రికటుకములు తాళిసపత్రి లవంగపుచక్క ఆకుపత్రి యాలకులు నాగకేసరములు వాయువిళంగములు గజపిప్పలి చిత్రమూలము గ్రంధితగరము కొడిశ పాల తవక్షీరి కొలిమర్లు జీలకఱ్ఱ వోమము కురాసానివోమము రేణుకలు జాజికాయ



జాపత్రి లవంగాలు జటామాంసి యిప్పపువ్వు భారంగి చలవమిరియాలు కరక్కాయలు తాడికాయలు వుశిరికపప్పు నల్లజీలకఱ్ఱ దుంపరాస్న తుంగముస్తలు వట్టివేరు మానిపసపు కుంకుమపువ్వు త్రివృత నల్లఅతివస తక్కోలములు వెలిగారము కర్కాటకశృంగి కోష్ఠు మంజిష్ఠ దేవదారు వీటినన్నియు ప్రత్యేకము 2 పలములచొప్పున చూర్ణించి వస్త్రఘాలితమొనర్చివైచి బాగుగ కలియబెట్టి దించుకొని అందు 100 పలములు తేనె లోహభస్మము 2 పలములు అయస్కాంతసిందూరము 2 పలములు మండూరము 2 పలములుచేర్చి నేతితోమాగిన కుండయందువైచి ధాన్యరాశియందునిచి ధన్వంతరి గణపతి అష్టదిక్పాలకులు వీగ్లను పూజించి వైద్యుని సంతోషపరిచి వైద్యభాగంబిచ్చి పిదప ధన్వంతరిభాగము 1 ద్రవ్యభాగము ధర్మభాగము మిత్రభాగము యివినొసంగి పిదప పూటకు అక్షప్రమాణమువంతున 2 కాలములు 1 మాసము సేవించిన శోభ కామిల పాండు గుంభికశ్వాస కాస ద్వాదశక్షయలు క్రిములు శ్లేష్మజ్వరము పురాణశూల మిగులమలబద్ధము మూత్రము మేహము పిత్తము శోఫ అగ్నిమాంద్యము అరోచకము అక్షిశూల వుదరరోగము రక్తపైత్యము ఛర్ది వింశతిమేహములు యివియన్ని నశించు. మరియు నేత్రములకు రక్తమునుగలుగంజేసి సర్వరోగములను నశింపంజేయు. (ఇదియ సర్వలోకహితార్థముగ అశ్వినీదేవతలచేత నిర్మింపబడిన మహాచించాది లేహ్యమనంబడు.)

## మహాబిల్వాది లేహ్యము.

శ్లో॥ బిల్వమూలంశతపలంతదర్ధంచవిదారికా । తదర్ధంశారిబామూ
లంతులసీద్వయవాలుకం । కుండలీద్వయవారాహీ బలాద్వ
యదురాలభాః । పాటలీముద్గపర్ణీచ బృహతీద్వయవాలుకం ।
వాసాగుడూచీత్రిఫలా దార్వీకేరళరాస్నకం । శరపుంఖీచమ
త్స్యక్షీవర్షాభూచవ్యపర్పటం । మృణాళపద్మకందంచలాజా
పాషాణభేదికం । జయాగ్నిశోచ్ఛత్పలంముస్తా దేవదారుకపిత్థ
కం । చందనంచాశ్వగంధాచగ్రంథిదూర్వాశతావరీ । తండు
లీయకజీవంతీపీతముద్గాచపూతికా । తలపోటకభూధాత్రీకుస్తుం
బురువటాంకురం । పృథగ్వింశత్పలంక్షుణ్ణంసమాం శేనవినిక్షి
పేత్ । దశద్రోణజలేపక్వమష్టభాగావశేషితం । పురాణగుడసం
మిశ్రంతులామాత్రప్రమాణతః । ఆర్ద్రికస్వరసంచైవమాతు
లుంగరసంతథా । ధాత్రీఫలరసంచైవత్వక్షుసారంచదాడిమం ।
జంబీరస్వరసంచైవ కపిత్థఫలసారకం । ప్రత్యేకంస్వరసంప్రస్థం

మాక్షికంచతులార్ధకం । తదర్ధంగోఘృతంచైవలేహ్యపాకేన శుధ్యతే। చాతుర్జాతకతాళీసంమిశీధాన్యకముస్తకం। మాంసీచందనతక్కోలంజీరకద్వయకుష్ఠకం। రాస్నావిళంగంమంజిష్ఠావరాళంపద్మకేసరం । జాతీఫలంచతత్పత్రం వహ్నిస్సైంధవనాగరం।ఉశీరంచోత్పలంయష్టిగోణాలాగ్రంధిశిలాజతు।మధుస్నుహీదీప్యకంచభార్జ్జీహ్రీబేరటంకణం। మృద్వీకాచవ్యఖర్జూరం వంశలోచనరేణుకాః। పృథక్పలద్వయంచైవసూక్ష్మచూర్ణాని కారయేత్ । మరిచంచూర్ణితంప్రస్థంలోహంకుడుపసంయుతం। కృష్ణచూర్ణంచకుడుపం మండూరంచచతుష్పలం । కుంకుమంరోచనంచైవప్రత్యేకంకర్షమాత్రికం। కర్షార్ధంమృగనాభిశ్చహైత్రైశ్చసహామిశ్రితం । సుపక్వంచభిషకుర్యా ద్ధన్వంతరిసుపూజనం। ధన్వంతరిమితంభాగంధర్మభాగంచదాపయేత్। ద్వికాలంసేవయేన్నిత్యంనిష్కత్రియప్రమాణకం।అమ్లపైత్యమజీర్ణంచహ్యుదావర్తంచశోషణం। ఏకవింశతిమేహాంశ్చహ్యష్టగుల్మాన్నిహంతిచ । అధ్మానమ్వాతుశూలంచహ్యశీతివాతనాశనం।అంగదాహంలింగదాహంనేత్రదాహంవినాశయేత్ కరదాహంపాదదాహంశిరోభ్రమణనాశనం । వీర్యవృద్ధికరం చైవ సర్వధాతువివర్ధనమ్ । మహాబిల్వాదికంలేహ్యం ధన్వంతరివినిర్మితమ్ ॥

తా॥ పైబెరడుతీసిన మారేడువేరు 100 పలములు నేలగుమ్మడుగడ్డలు 50 పలములు గూడపాలవేరు 25 పలములు తులసి కూతురుబుడమ భూతులసి తెల్లపుప్పి నల్లపుప్పి నేలతాడిగడ్డలు చిట్టాముట్టి పేరాముట్టి దురదగొండి. కలిగొట్టు పిల్లపీచర మూలక వాకుడు అడ్డసరము వట్టివేరు తిప్పతీగె త్రిఫలములు మానిపసపు వెంకాయ బోళము దుంపరాస్న ములువెంపలి పొన్నగంటి తెల్లగలిజేరు చవ్యము పర్పాటకము తామరగడ్డలు పేలాలు కొండపిండిచేరు తక్కోడు చిత్రమూలము కలువగడ్డ తుంగముస్తలు దేవదారు వెలగవేరు మంచిగంధపుచక్క పెన్నేరుగడ్డ మోడి గరిక పిల్లిగడ్డలు చిట్టివేరు మనుబాలవేరు పచ్చపెసరవేరు గొమ్మనగొట్టెపిండివేరు తపిశిచక్క నేలవుశిరిక ధనియాలు మట్టియిగుళ్లు వీటినన్నియు ప్రత్యేకము 20 పలములవంతున దంచి 10 ద్రోణముల నీళ్ళయందువైచి అష్టభాగావశేషముగ కషాయముకాచి అందు



పాతబెల్లము 100 పలములుకలిపి అల్లపురసము మాదీఫలరసము వుశిరికపండ్లరసము చెరుకురసము దాడింబపండ్లరసము మంచినిమ్మపండ్లరసము వెలగపండ్లరసము యివియన్నియు ప్రత్యేకము 1 ప్రస్థము తేనె 50 పలములు నెయ్యి 25 పలములువైచి లేహ్యపాకముగ వచ్చునపుడు అందు యేలకులు లవంగపుచక్క ఆకుపత్రి నాగకేసరములు తాళిసపత్రి సహజీర ధనియాలు తుంగముస్తలు జటామాంసి మంచిగంధపుచక్క తక్కోలములు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ కోష్ఠు దుంపరాస్న వాయులవంగాలు మంజిష్ఠ లవంగాలు పద్మకేసరములు జాజికాయ జాపత్రి చిత్రమూలము సైంధవలవణము శొంఠి వట్టివేరు కలువగడ్డ అతిమధురము మోడి కర్పూరశిలాజిత్తు విప్పపువ్వు వోమము భారంగి చంగల్వకోష్ఠు వెలిగారము ద్రాక్ష చవ్యము ఖర్జూరపుపండ్లు వెదురుప్పు రేణుకులు వీటినన్నియు చూర్ణించి ప్రత్యేకము 2 పలములు మిరియాలచూర్ణము 1 ప్రస్థము పిప్పలిచూర్ణము కుడుపప్రమాణము లోహభస్మము కుడుపప్రమాణము మండూరము 4 పలములు కుంకుమపువ్వు 1 తులము గోరోచనము 1 తులము కస్తూరి ½ తులము వీటినన్నియు చూర్ణించిచేర్చి బాగుగ కలియబెట్టి దించి నేతితోమాగిన కుండయందునిచి శాస్త్రోక్తవిధానముగ ధన్వంతరిని పూజించి ధన్వంతరిభాగము ధర్మభాగము వీటినినొసంగి పిదప 2 కాలములయందు నిష్కత్రయప్రమాణము సేవించిన అమ్లపిత్తము అజీర్ణము వుదావర్తము శోష యేకవింశతిమేహములు అష్టగుల్మములు అధ్మానవాయువు ఋతుశూల అశీతివాతములు అంగదాహము లింగదాహము నేత్రదాహము కరదాహము పాదదాహము శిరోభ్రమణము యివియన్నియు నశించుటయే గాక వీర్యవృద్ధి సర్వధాతువులకుపుష్టి వీటినిగలుగంజేయు. (ఇదియ ధన్వంతరిచే నిర్మింపబడిన మహాబిల్వాదిలేహ్యము.)

## శతావరీ రసాయనము.

శ్లో॥ శతావరీవిదారీక్షు కూశ్మాండ కరసోజటా । వారాహీమోచముద్గాత్మగుప్తాధాత్రీరసస్తథా । నారికేళోదకంక్షీరంసితారంభాఫలంతథా । ప్రత్యేకంప్రస్థమాత్రంతు ఘృతంవింశత్పలంభవేత్ । ఆదాయసర్వమేకంతు లేహయేన్మృదునాగ్నినా । త్రిజాతకతుగాద్రాక్షా వాజిగంధాకశేరుకం । శారిబామధుకంశృంగీ మధూకంజాతిపత్రకం । కోకిలాక్షశ్చజాజీచ వర్గాష్టకమధూళికా । ప్రియాళుమజ్జహ్రీబేరంద్వినిష్కార్ధంపృథక్పృథక్ । కృష్ణాశుంఠీవలద్వేద్వే సర్వంసంచూర్ణ్య నిక్షిపేత్ ॥ సితామధుపలాన్యష్టషష్ఠ్యావసంలేహయేత్తతః । ధాన్యరాశౌ

స్థితంపక్షంశుద్ధంకోష్టంయథాబలం । ఏకవారప్రయోగేణ స్త్రీ
శతంరమతేముదా । త్రివారంసేవనాద్గచ్ఛేన్నారీర్నిత్యంసహ
స్రకం । వంధ్యాచలభతేగర్భంక్లీబత్వాన్ముచ్యతేపుమాన్ ।
బ్రాలార్ణవకరంచైవరుచ్యమాయుష్కరంపరం ।అసృగ్దరంరక్త
పిత్తంఆమ్లపిత్తంచనాశయేత్ । కామిలాంపాండురోగంచరాజ
యక్ష్మాదికారుజః । సోమరోగంమూత్రకృఛ్రింశుక్లస్రావంచ
నాశయేత్ । సర్వపిత్తభవాన్రోగాన్ వింశతిమేహనాశనం।
రసాయనమిదంశ్రేష్ఠనారాయణవినిర్మితమ్ ॥

తా॥ పిల్లిగడ్డలరసము నేలగుమ్ముడు గడ్డలరసము చెరుకుపాలు బూడిదెగుమ్మడి కాయరసము నేలవుశిరికరసము నేలతాడిగడ్డరసము మునగపట్టరసము దూలగొండి రసము నల్లపెసరకట్టు వుశిరికపండ్లరసము టెంకాయపాలు ఆవుపాలు తులసిరసము అరటిపండ్లరసము విటినన్నియు ప్రత్యేకము 1 ప్రస్థము చేర్చి అందుచక్కెర 4 శేర్లు ఆవునెయ్యి 20 పలములువైచి లేహ్యపాకముగవచ్చినపుడు యేలకులు లవంగపుచెక్క ఆకుపత్రి తవక్షీరి ద్రాక్ష పెన్నేరుగడ్డ ధనియాలు గూడపాలవేరు అతిమధురము యిప్పపూలు కర్కాటకశృంగి జాపత్రి తీటకోవిలవిత్తులు సహజీర అష్టవర్గములు చ్ఛాగద్రాక్ష తామరగడ్డ కురువేరు యివిప్రత్యేకము 1 తులము యెత్తు శొంఠి పిప్పళ్ళు ప్రత్యేకము 2 పలములు వీటినన్నియు చూర్ణించివైచి బాగుగకలియబెట్టి దించి ఆరిన పిదప 8 పలముల తేనెవైచి 15 దినములు ధాన్యరాశియందుంచి పిదప బలానుసారముగ ప్రతిదినము యేకవారము సేవించిన 100 స్త్రీలతో రమించునటులను త్రివారము సేవించిన నిత్యము 1000 స్త్రీలతో రమించునటులను పటుత్వమును గలుగంజేయు. మఱియు వంధ్యాస్త్రీ సేవించిన గర్భమును నపుంసకుడు సేవించిన పుంస్త్వమునుగలుగు. మఱియు అసృగ్దరము రక్తపిత్తము ఆమ్లపిత్తము కామిల పాండురోగము రాజయక్ష్మాదిరోగములు సోమరోగము మూత్రకృఛ్రము శుక్లస్రావము సమస్తపిత్తములు వింశతిమేహములు యివియన్నియు నశించుటయేగాక అధికముగ బలము రుచి ఆయుస్సు వీటిని గలుగంజేయు. ఇదియ నారాయణమూర్తిచే నిర్మింపబడిన శతావరీరసాయనము.

## పైత్యరోగములయందు పథ్యములు.

శ్లో॥ పురాణశాలిగోధూమా పటోలంతండులీయకం ।
ధాత్రీపయస్థార్ఘురసీ ద్రాక్షాదాడిమచందనం ।
చతుర్వింశతిపైత్తేతు సేవితంచహితంసదా ॥



తా॥ పాతవడ్లబియ్యము గోధుమలు పొట్లకాయ చిర్రికూర వుశిరికపప్పు పొన్నగంటికూర చేతరాసికూర ద్రాక్ష దాడిమపండ్లు చందనము యివి చతుర్వింశతి పైత్యరోగములయందు పథ్యంబులని యెరుంగవలయు.

## పైత్యరోగములయందు అపథ్యములు.

శ్లో॥ దధిక్షీరగుడంసర్పి ర్మాషనిష్పావసర్షపం ।
విదాహిగురువస్తూని వ్యాయామక్రోధఆతపః ।
చతుర్వింశతిపైత్తేచ హ్యపథ్యంసముదాహృతం ॥

తా॥ పెరుగు పాలు బెల్లము నెయ్యి మినుములు అవాలు విదాహకరద్రవ్యములు గురుపదార్థములు సంబారము కోపము వుష్ణము యెండయందు సంచరించుట యివి చతుర్వింశతి పైత్యరోగములయందు అపథ్యములని యెరుంగవలయు.

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంఠ
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
పిత్తప్రకరణన్నామ
సప్తమోవిలాసః.

శ్రీ రస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్ర తాత్పర్యము.

## అరుచి ప్రకరణము.

### అరుచిరోగ కర్మవిపాకము.

శ్లో॥ శ్రద్ధాహీనోధనీఆదా తాదానరతిర్వాతామసగుణాన్వితోయః।
సోరుచిమార్గశూలీవాజాయతేతస్య ప్రాయశ్చిత్తంవిధావ్యం॥
కృఛ్రిమతికృఛ్రించాంద్రా యణంవ్యస్తంసమస్తంవావ్యాధి
తారతమ్యేనకుర్యాత్ । అత్రాశక్తాధనీచనిత్యంపంచాశద్బ్రా
హ్మణభోజనంప్రతిదినంమిష్టాన్నేనకారయేత్ ॥ తత్రాప్యశ
క్తాః॥ జపంహోమంతథాతీర్థస్నానంవాపిసమాచరేత్।తీవ్ర
వైరాగ్యసంయుక్తఃకుర్యాద్బ్రాహ్మణభోజనం ॥

తా॥ ధనవంతుడుగనుండి శ్రద్ధాహీనుడై దానము చేయకనుండినను లేక తామస దానము చేసినను అట్టిమనుజునికి అరుచిరోగముగాని లేక శూలరోగముగాని గలుగు. అది నివర్తించుటకై కృఛ్రి అతికృఛ్రి చాంద్రాయణములను వ్యాధి తారతమ్యములను దెలిసికొని అన్నిటినిగాని లేక ఒక్కొక్కటినిగాని ఆచరించవలయు. మరియు నీప్రాయశ్చిత్తముచేయుట కశక్తుడైనవాడు ధనికుడుగనుండినవాడు వ్యాధి నివర్తించు వరకు ప్రతిదినము 50, బ్రాహ్మణులకు మృష్టాన్నంబిడవలయు. ధనము లేనివాడుగ నుండిన జప హోమ తీర్థస్నానములంజేసి తీవ్రవైరాగ్యసంపన్నుడై శక్త్యను సారముగ బ్రాహ్మణులకు భోజనంబిడిన అరుచిరోగము నివర్తించు.

### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ అతిపరిభూతక్షుపణస్సహజయుతో మానవోభవతి। జీవేమం
దాగ్నివిజితోదుశ్చిత్తకోపాపకర్మాచ । దుశ్చికిత్స్యస్థానస్థిత
గురోఃప్రాగుక్తజపహోమస్నానాదికంవిదధ్యాత్ ॥



తా॥ మనుజునికి జననకాలమునందు సహజస్థానమున క్రూరగ్రహములుండినను లేక గురువుసహజస్థానమునందు క్రూరగ్రహముతో గూడియుండినను అట్టి మనుజునకి మందాగ్ని శత్రువులచే పరాజయము దుర్బుద్ధి పాపకృత్యము యివి జనించు. ఇవి నివర్తించుటకై జపహోమస్నానాదిక్రియలం జేయవలయు.

### అరోచక నిదానము.

శ్లో॥ పరిత్యస్యసంముఖేచాన్నం జంతోర్నస్వాదతేముహుః। అరోచ
కస్సవిజ్ఞేయో భక్తద్వేషమథోశృణు । చింతయత్యథమనసా
దృష్ట్వాదృష్ట్వాతుభోజనం।ద్వేషమాయాతియోజంతుర్భక్త
ద్వేషస్సఉచ్యతే । యస్యాన్నేన భవేఛ్రద్ధా సభక్తచ్ఛంద
ఉచ్యతే । కుపితస్యభయార్తస్య జ్వరితస్యవిరోధకః ॥

తా॥ నోటియందు అన్నము మొదలగుపదార్థముల నునిచికొనిన రుచి తెలియక పోవుటయే అరుచిరోగలక్షణమని తెలిసికొనవలయు. మఱియు భోజనము జేయుటకు అన్నమునుజూచిన ద్వేషముగలిగెనేని నది అన్నద్వేషమనంబడు. అన్నమును భుజించుటకు శ్రద్ధలేకయుండుట భక్తచ్ఛందమనంబడు. ఇవి కోపయుక్తునికి భయముగల వానికి జ్వరితునికిగలిగిన యసాధ్యములని తెలిసికొనవలయు.

### అరోచక కారణము.

శ్లో॥ వాతాదిభిశ్శోకభయాతిలోభ క్రోధైర్మనోఘ్నాశనరూపగంధైః।
అరోచకాస్స్యుఃపరిహృష్టదంత కషాయవక్త్రశ్చవరోనిలేన ॥

తా॥ వాతము పిత్తము శ్లేష్మము సన్నిపాతము వీటి ప్రకోపమువలనను శోకము భయము అతిలోభము వీటివలనను అప్రియమగు అన్నము రూపము గంధము వీటివలన అరోచకరోగములు జనించు. అందు [illegible] తము కోరపోవుట నోరువగరుగనుండుట యిట్టిలక్షణములుగలిగెనేని వాతజారోచకమని యెఱిగవలయు.

### పిత్తజన్యఅరోచక నిదానము.

శ్లో॥ కట్వామ్లముష్ణంవిరసంచపూతి పిత్తేనవింద్యాల్లవణంచవక్త్రః ॥

తా॥ నోరుచేదుగను పులుసుగను వుష్ణముగను విరసముగను దుర్గంధముగను వుప్పగనుయుండిన పిత్తజన్యారోచకమని యెఱుంగవలయు.

### కఫజన్యఅరోచక నిదానము.

శ్లో॥ మాధుర్యపైచ్ఛిల్యగురుత్వశైత్య విబద్ధసంబద్ధయుతంకఫేన॥

తా॥ నోటియందు మాధుర్యము జిగట గురుత్వము శీతలత్వము భక్షించుట కళ్తత తెమడ యివిగలిగియుండిన కఫజారోచకమని తెలిసికొనవలయు.

శ్లో॥ అరోచకేశోకభయాతిలోభ క్రోధాద్యహృద్యాశుచిగంధజే
స్యాత్ । స్వాభావికంచాస్యమథారుచిశ్చ త్రిదోషజేనైకరసం
భవేత్తు।హృచ్ఛూలపీడనయుతంపవనే నపిత్తతృట్ దాహశో
షబహుళంసకఫప్రసేకం । శ్లేష్మాత్మకంబహురుజంబహుభిశ్చ
విద్యాద్వైగుణ్యమోహజడతాభిరథాపరంచ ॥

తా॥ శోకము భయము అతిలోభము క్రోధము ప్రియములేనిఅన్నము రూపము గంధము వీటివలన జనించిన అరోచకరోగమునందు నోరు స్వభావముగల అరుచిగ నుండుటయే లక్షణమని యెరుంగవలయు. మఱియు హృదయమునందు పీడ శూల యివిగలది వాతజారోచకమనియు దప్పి తాపము శోష యిట్టిలక్షణములుగలది పిత్తజారోచకమనియు నోటియందు కఫస్రావముగలది శ్లేష్మజారోచకమనియు నానావిధమగు వేదనలు మోహము జడత్వము వైగుణ్యము యిట్టి లక్షణములుగలిగి నోరు నానారసములతోగూడియుండుటయే సన్నిపాతారోచకమని తెలిసికొనవలయు.

### తాళీసాది చూర్ణము.

శ్లో॥ తాళీసంమరిచంశుంఠీ పిప్పలీవంశరోచనా।ఏకద్విత్రిచతుఃపంచ
కర్షైర్భాగాన్ప్రకల్పయేత్ । ఏలాత్వచోస్తుకర్షార్ధం ప్రత్యేకం
భాగమావహేత్। మృతంవంగంమృతంతామ్రం సమభాగా
వికారయేత్ । ద్వాత్రింశత్కర్షతులితా ప్రదేయాశర్కరా
బుధైః। తాళీసాద్యమిదంచూర్ణం రోచనంపాచనంస్మృతం।
కాసశ్వాసజ్వరహర ఛర్ద్యతీసారనాశనం। శోషాధ్మానహర్తం
ప్లీహ గ్రహణీపాండురోగజిత్ ॥

తా॥ తాళిసపత్రి 1 తులము మిరియాలు 2 తులములు శొంఠి 3 తులములు పిప్పళ్ళు 4 తులములు తవక్షీరి 5 తులములు యేలకులు లవంగపట్ట యివి ప్రత్యేకము 3 తులములు వీటినన్నియు చూర్ణించి అందు వంగభస్మము తామ్రభస్మము యివి సమభాగములు చక్కెర 32 కర్షములుజేర్చి పుచ్చుకొనిన అరుచి అజీర్ణము కాస



శ్వాస జ్వరము వాంతి అతిసారము శోష ఆధ్మానము ప్లీహ గ్రహణి పాండురోగము వీటిని నశింపంజేయు.

### ఖాండవ చూర్ణము.

శ్లో॥ తుల్యంతాళిసచవ్యోషణలవణ గజాంద్వికణాగ్రంథ్యజాజీ।
వృక్షామ్లాగ్నిత్వచంత్రిర్ఘనబదరధన్యా లాజమోదామ్లవిశ్వమ్ ।
సార్ధశ్చైతోంఘ్రిసారోస్మృతిక్ర మిదమిఖాండవోరుచ్యజీర్ణే।
గుల్మాధ్మానానలాశోర్యుదరగ లగుదహృత్స్మృదశ్వాసకాసే॥

తా॥ తాళిసపత్రి 1 భాగము చవ్యము 1 భాగము మిరియాలు 1 భాగము సైంధవలవణము 1 భాగము నాగకేసరములు 2 భాగములు పిప్పళ్ళు 2 భాగములు పిప్పలిమూలము 2 భాగములు జీలకఱ్ఱ 2 భాగములు చింత 2 భాగములు చిత్రమూలము 2 భాగములు లవంగపట్ట 3 భాగములు తుంగముస్తలు 3 భాగములు రేగు 3 భాగములు ధనియాలు 3 భాగములు యేలకులు 3 భాగములు అజామోదము 3 భాగములు అమ్లవేతసము 3 భాగములు శొంఠి 3 భాగములు వీటినిచూర్ణించి అందు $4\frac{1}{2}$ పలము చక్కెర దాడిమపండ్లరసము 9 తులములుచేర్చి కలిపి అనుపానయుక్తముగసేవించిన అతిసారము వాంతి అరుచి అజీర్ణము గుల్మము ఆధ్మానము అగ్నిమాంద్యము ముఖరోగము వుదరరోగము గళరోగము గుదరోగము మృత్తికాజన్యరోగము శ్వాసకాస వీటినన్నిటిని నశింపంజేయు.

### యవానీఖాండవ చూర్ణము.

శ్లో॥ యవానీదాడిమంశుంఠీతిత్త్రిడీకామ్లవేతసా।బదరామ్లంచకుర్వీత
చతుశ్శాణమితానిచ।సార్ధద్విశాణంమరిచంపిప్పలీదశశాణికా।
త్వక్సౌవర్చలధాన్యాకంజీరకంద్విద్విశాణకం ।చతుష్షష్టిమితై
శ్శాణైః శర్కరామత్రయోజయేత్ ।చూర్ణితంసర్వమేకత్రయ
వానీఖాండవాభిధమ్ । చూర్ణంజయేత్పాండురోగం హృద్రో
గంగ్రహణీజ్వరం । ఛర్దిశోషాతిసారాంశ్చ ప్లీహానాహవిబంధ
తామ్ । అరుచింశూలమందాగ్నిమర్శోజిహ్వాగళామయాన్॥

తా॥ అజామోదము దాడింబపండుబెరడు శొంఠి చింతబెరడు ఆమ్లవేతసము పుల్లరేగు వీటినన్నియు ప్రత్యేకము 4 శాణములయెత్తు మిరియాలు $2\frac{1}{2}$ శాణమెత్తు పిప్పళ్ళు 10 శాణములయెత్తు లవంగపట్ట సౌవర్చలవణము ధనియాలు।జీలకఱ్ఱ యివి ప్రత్యేకము 2 శాణములు వీటినిచూర్ణించి 64 శాణములయెత్తు చక్కెరచేర్చి కలిపి

పుచ్చుకొనిన పాండురోగము హృద్రోగము గ్రహణి జ్వరము వాంతి క్షయ అతిసారము ప్లీహ ఆనాహము మలబంధము అరుచి శూల మందాగ్ని అర్శస్సు జిహ్వారోగము గళరోగము వీటిని నివర్తింపంజేయు.

## ఆమలకాది చూర్ణము.

శ్లో॥ ఆమలంచిత్రకఃపథ్యా పిప్పలీసైంధవంతథా ।
చూర్ణితోయంగణోజ్ఞేయ స్సర్వజ్వరవినాశనః ।
భేదీరుచికరశ్లేష్మ జేతాదీపనపాచనః ॥

తా॥ ఉశిరికవలుపు 1 చిత్రమూలము 2 కరక 3 పిప్పలి 4 సైంధవలవణము 5 భాగములు వీటినన్నిటిని చూర్ణించి సేవించిన సర్వజ్వరములు శ్లేష్మములు వీటిని నశింపంజేయుటయేగాక భేది రుచి దీపనము పాచనము వీటిని గలుగంజేయు.

## కర్పూరాది చూర్ణము.

శ్లో॥ కర్పూర చోరకంకోల జాతీఫలతమాలకైః । లవంగం నాగ
మరీచం కృష్ణాశుంఠీవివర్ధితాః । చూర్ణంసితాసమంగ్రాహ్యం
రోచనంక్షయకాసజిత్ । వైస్వర్యశ్వాసగుల్మార్శ ఛర్దికంఠా
మయాపకమ్।ప్రయుక్తంచాన్నపానేషుభిషజారోగిణాంహితం॥

తా॥ పచ్చకర్పూరము లవంగపట్ట కంకోలములు జాజికాయ తమాలపత్రి యివి ప్రత్యేకము 1 తులము లవంగములు 2 తులములు నాగకేసరములు 3 తులములు మిరియాలు 4 తులములు పిప్పళ్ళు 5 తులములు శొంఠి 6 తులములు వీటిని చూర్ణించి యీ చూర్ణమునకు సమము చక్కెరకలిపి పుచ్చుకొనిన అరుచి క్షయ కాస స్వరభేదము శ్వాస గుల్మము మూలవ్యాధి వాంతి కంఠరోగము వీటిని నశింపంజేయు. (ఇందు స్వేచ్ఛాపథ్యమిడవలయు.)

## చవ్యాది చూర్ణము.

శ్లో॥ చవ్యామ్లవేతసకటుత్రయతిత్రిడీక తాళీసజీరకతుగాదహనైస్స
మాంశైః । చూర్ణంగుడప్రముదితంత్రిసుగంధియుక్తం వై
స్వర్యపీనసకఫారుచిషుప్రశస్తం ॥

తా॥ చవ్యము ఆమ్లవేతసము శొంఠి మిరియాలు పిప్పళ్ళు తిత్రిడీకము తాళిసపత్రి జీలకఱ్ఱ తవక్షీరి చిత్రమూలము లవంగపట్ట ఆకుపత్రి యేలకులు వీటిని చూర్ణించి బెల్లముచేర్చి పుచ్చుకొనిన స్వరభేదము పీనస కఫము అరుచి వీటిని నశింపంజేయు.



## దాడిమ చూర్ణము.

శ్లో॥ ద్వేపలేదాడిమంచాష్టౌ ఖండంవ్యోషంపలత్రయం ।
త్రిసుగంధిపలంచైకం చూర్ణమేకత్రకారయేత్ ।
దీపనంరోచనంహృద్యం పీనసస్వాసకాసజిత్ ॥

తా॥ దాడింబబెరడు 2 పలములు చక్కెర 8 పలములు శొంఠి పిప్పలి మిరియాలు యివి ప్రత్యేకము 1 పలము లవంగపట్ట యేలకులు తమాలపత్రి 1 పలము వీటిని చూర్ణించి సేవించిన దీపనము రుచి హృద్యము వీటిని గలుగంజేయుటయేగాక పీనస శ్వాస వీటిని నివర్తింపంజేయు.

## పిప్పల్యాది చూర్ణము.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలం చవ్యచిత్రకనాగరం । మరిచందీప్యకం
చైవ వృక్షామ్లంసామ్లవేతసం। ఏలాలవంగశాలూక దాధిత్థం
చేతికార్షికం । ప్రదేయంచాతిశుద్ధాయాః శర్కరాయాశ్చతుః
పలం । చూర్ణమగ్నిప్రసాదస్స్యా త్పరమంరుచివర్ధనం ।
ప్లీహకార్శ్యమథార్శాంసిశ్వాసంశూలంజ్వరంవమిం। నిహన్తి
దీపయత్యగ్నింబలవర్ణరుచిప్రదం। వాతానులోమనంహృద్యం
జిహ్వాకంఠవిశోధనం ॥

తా॥ పిప్పలి పిప్పలిమూలము చవ్యము చిత్రమూలము శొంఠి మిరియాలు వోమము వృక్షామ్లము ఆమ్లవేతసము యేలకులు లవంగములు జాజికాయ దాధిత్థము వీటిని ప్రత్యేకము 1 తులమువంతునచేర్చి చూర్ణించి తెల్లచక్కెర 4 పలములుజేర్చి కలిపి పుచ్చుకొనిన అగ్నిదీప్తి రుచి బలము వర్ణము వాతానులోమనము హృద్యము జిహ్వా కంఠము వీటిశోధనము వీటిని గలుగంజేయుటయేగాక ప్లీహ కార్శ్యము అర్శస్సు శ్వాస శూల జ్వరము వాంతి వీటిని నశింపంజేయు.

## శుంఠ్యాది చూర్ణము.

శ్లో॥ తృటిత్వక్కేసరంపుష్పం వల్లిజంసకణౌషధం ।
సమఖండంభాగవృద్ధం చూర్ణితంభక్షయేద్గదీ ।
శ్వాసకాసప్రసేకేషు హృత్పార్శ్వారుచిజేగదే ।
గళామయేప్రశస్తంచ ముఖపాకవిధౌహితం ॥

తా॥ ఏలకులు లవంగపట్ట నాగకేసరములు లవంగములు మిరియాలు పిప్పళ్ళు శొంఠి వీటిని యేకోత్తరవృద్ధిగజేర్చి చూర్ణించి సమముగ చక్కెరచేర్చి పుచ్చుకొనిన శ్వాస కాస జొల్లు హృద్రోగము పార్శ్వశూల అరుచి గళరోగము ముఖపాకము వీటిని నివర్తింపంజేయు.

—— ఖండార్ద్రికయోగము. ——

శ్లో॥ ఆర్ద్రికస్యసితాయాశ్చద్విగుణాష్టపలానిచ। నిష్కద్వాదశకం
తీక్ష్ణ మష్టనిష్కాచమాగధీ। అష్టనిష్కంచతన్మూలం పంచ
నిష్కంచనాగరం। జాతీఫలైలాదహన వంశాఖ్యాఃపంచ
నిష్కకాః। సర్వాణ్యేతానిశుష్కాణి చూర్ణంకృత్వాపృథ
క్పృథక్। అర్ద్రికంఖండశఃకృత్వా గోఘృతేష్టపలేపచేత్।
శర్కరాపూర్ణ చూర్ణంచ హ్యార్ద్రికం సహమేలయేత్।
మండలంసేవయేన్నిత్యంమహాపిత్తవినాశనం।ఆమ్లపిత్తంసిహం
త్యాశు సర్వపిత్త వికారజిత్। సర్వారుచిం వాతరోగం
మందాగ్నించనియచ్ఛతి॥

తా॥ అల్లము 64 తులములు శర్కర 64 తులములు మిరియాలు 4 తులములు పిప్పళ్ళు 3 తులములు మోడి 3 తులములు శొంఠి 1½ తులము జాజికాయలు యేలకులు చిత్రమూలము వెదురుప్పు యివి ప్రత్యేకము 1½ తులము వీటినన్నియు యెండించి చూర్ణించి అల్లము సన్నఖండములుగజేసి 32 తులముల నేతితో భర్జనజేసి అందు పైచూర్ణము శర్కరచేర్చి 1 మండలము సేవించిన మహాపిత్తములు ఆమ్లపిత్తము సర్వపిత్తవికారములు అరుచి వాతరోగములు మందాగ్ని యివియన్నియు నశించు.

ఆర్ద్రికమాతులుంగావ లేహ్యము.

శ్లో॥ ఆర్ద్రికస్వరసంప్రస్థం తదర్ధాంశంగుడంక్షిపేత్। కుడవంబీజ
పూరామ్లం గాలయిత్వావిచక్షణః। సర్వంమందాగ్నినా
పక్త్వా తత్రేమానివినిక్షిపేత్। త్రిజాతకంత్రికటుకం త్రిఫలా
యాసమేవచ। చిత్రకంగ్రంధికంధాన్యం జీరకద్వయమేవచ।
కర్షాంశంశ్లక్ష్ణచూర్ణంతు మేలయిత్వాతుభక్షయేత్।
అరోచకక్షయహర మగ్నిదీప్తికరంపరం। కామిలాపాండు
శోఫఘ్నం కాసశ్వాసహరంపరం। అధ్మానోదరగుల్మాంశ్చ
ప్లీహంశూలంచనాశయేత్॥



తా॥ అల్లపురసము 64 తులములు బెల్లము 32 తులములు మాదీఫలరసము 16 తులములు వీటినన్నియుచేర్చి మందాగ్నిచే పచనజేసి అందు లవంగపట్ట లవంగపత్రి యేలకులు శొంఠి మిరియాలు పిప్పళ్ళు కరక తాండ్ర వుశిరికలు దురదగొండివేరు (ధమాసా) చిత్రమూలము మోడి ధనియాలు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ వీటినన్నియు ప్రత్యేకము 1 తులము చూర్ణించి అందువైచి కలిపి సేవించిన అరుచి క్షయ కామిల పాండురోగము వాపు దగ్గ శ్వాస ఆధ్మానము వుదరరోగము గుల్మము ప్లీహ శూల వీటినన్నిటిని నశింపంజేయుటయే గాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయు.

శృంగబేరాది లేహ్యము.

శ్లో॥ శృంగబేరరసంవాపి మధునాసహయోజయేత్।
అరుచిశ్వాసకాసఘ్నం ప్రతిశ్యాయకఫాపహం॥

తా॥ అల్లపురసమునందు తేనెచేర్చి పుచ్చుకొనిన అరుచి వుబ్బసము దగ్గ పడిశము కఫము వీటిని నశింపంజేయు.

కారవ్యాధిఘుటిక.

శ్లో॥ కారవ్యాజాజీమరిచం ద్రాక్షావృక్షామ్లదాడిమం।
సౌవర్చలంగుడఃక్షౌద్ర మేషాంకార్యావటీశుభా।
బదరాస్థిమితాహస్యే ధార్యారోచకనాశినీ॥

తా॥ పెద్దసోపు జీలకఱ్ఱ మిరియాలు ద్రాక్ష వృక్షామ్లం దాడిమీఫలము నూరతు నల్లవుప్పు వీటినన్నియు నేకముగచేర్చి చూర్ణించి తేనె బెల్లమువైచి నూరి రేగు విత్తులంత ఘుటికలుచేసి నోటియందుంచుకొనిన అరుచిరోగము నశించు.

రాజికాది శిఖరిణీ.

శ్లో॥ రాజికాజీరకఃకుష్ఠో భృష్టహింగుచనాగరం।
సైంధవందధిగోస్సర్వం వస్త్రపూతంప్రకల్పయేత్।
తానన్మానంక్షిపేత్తత్ర యథాస్యాద్రుచిరుత్తమా।
తక్రమేతద్భవేత్సద్యో రోచనంవహ్నిదీపనం॥

తా॥ పెసలు జీలకఱ్ఱ కోష్ఠము పేల్చినయింగువ శొంఠి సైంధవలవణము వీటి నన్నియు చూర్ణించి యథాయోగ్యముగ అవుపెరుగుయందుజేర్చి దానిని వస్త్రము నందు రుద్దివడియగట్టి సేవించిన అరుచిరోగమును నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు

## తామ్రశిఖరిణీ.

శ్లో॥ గవ్యమావర్తితందుగ్ధం నిబద్ధందధిమాహిషం ।
ఏకీకృత్యపటేఘృష్టం శుభ్రశర్కరయాశుభం ।
ఏలాలవంగకర్పూర మరిచైశ్చసమన్వితా ।
తామ్రాశిఖరిణీకుర్యా ద్రుచింసకలవల్లభా ॥

తా॥ ఆవుపాలు యెనపపెరుగు వీటిని సమభాగములుగజేర్చి వస్త్రముపై చక్కెరపరిచి అందుపైజెప్పంబడిన పాలు పెరుగునువైచి బాగుగమర్దించి వడియగట్టి పాత్రలోవుంచి అందు యేలకులు లవంగాలు పచ్చకర్పూరము మిరియాలు వీటిని చూర్ణించి యథాయోగ్యముగచేర్చి సేవించిన అరుచిని నశింపంజేసి రుచినిగలుగంజేయు.

## అమృతప్రభావ వటుకములు.

శ్లో॥ మరిచంపిప్పలీమూలంలవంగంచహరీతకీ । యవానీతిత్రిడీకంచ
దాడిమంలవణత్రయం । ఏతానిపలమాత్రాణి మాగధీక్షార
చిత్రకం । ద్విజాజీనాగరంధాన్యం ఏలాధాత్రీఫలంసమం ।
ఏతాన్ద్విపలికాన్భాగా భావయే ద్బీజపూరకైః । భావనా
త్రితయందత్వా గుటికాంకారయేద్బుధః। చ్ఛాయాశుష్కాం
ప్రకుర్వీత హ్యజీర్ణస్యప్రశాంతయే। అగ్నించకురుతేఘోరం
ఘుటికాచామృతప్రభా ॥

తా॥ మిరియాలు పిప్పలిమూలము లవంగాలు కరక వోమము చింత దాడింబపండు సైంధవలవణము బిడాలవణము కాచలవణము యివియన్నియు ప్రత్యేకము 4 తులములు పిప్పళ్ళు యవక్షారము చిత్రమూలము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ శొంఠి ధనియాలు యేలకులు వుశిరికవలుపు యివి ప్రత్యేకము 8 తులములు వీటినన్నియు చూర్ణించి మాదీఫలరసమునందు 3 మార్లు భావనజేసి వటుకములుజేసి నీడనుయెండించి పుచ్చుకొనిన అజీర్ణమును నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు.

## లవణార్ద్రికయోగము.

శ్లో॥ భోజనాదౌసదాపథ్యం లవణార్ద్రికభక్షణం ।
రోచనందీపనంవహ్నే జిహ్వాకంఠవిశోధనం ॥



తా॥ భోజనాత్పూర్వము లవణము అల్లముజేర్చి భుజించిన అరుచిని నశింపంజేసి కంఠము నాలుక వీటిని శుద్ధిజేసి అగ్నిదీపనమును గలుగంజేయు.

## జీరకాది ఘృతము.

శ్లో॥ విష్టాజాజీసధాన్యాకం ఘృతప్రస్థవిపాచయేత్ ।
కఫపిత్తారుచిహరం మందానలవమింజయేత్ ॥

తా॥ 64 తులముల నేతియందు జీలకఱ్ఱ ధనియాలు నూరివైచి ఘృతపక్వముగ వండి సేవించిన కఫపిత్తమువలన జనించిన అరుచి మదాగ్ని వాంతులు యివియన్నియు నశించు.

## అరుచికి పథ్యములు.

శ్లో॥ వస్తిర్విరేకో వమసంయథాబలం ధూమోపసేక కబళగ్రహ
స్తథా। తిక్తానికాష్ఠానిచదంతఘర్షణేచిత్రాన్నపానానిహితైః
కృతాన్యపి । గోధూమముద్గాఢకశా లిషష్టికామాంసంవరా
హశ్శశశైణసంభవం । వేగోర్ఘుపాండంమధురా లికేలిశః
ప్రోష్ఠీఖలేశఃకవచీచరోహితః । కర్కారువేత్రాగ్రనవీనమూలకం
వార్తాకసౌభాంజనమోచదాడిమం । భవ్యంపటోలంరుచకం
పయోఘృతంబాలానితాలానిరసోనసూరణం । ద్రాక్షార
సాలంలలదంబుకాంజికం మద్యంరసాలాందధితక్రమార్ద్రికం ।
కంకోలఖర్జూరప్రియాలతిందుకం పక్వంకపిత్థబదరంవికంకంత ।
తాలాదిమజ్జాహిమనాలుకాసితాపథ్యాయవానీమరిచానిరా
మఠం । స్వాదవ్లమ్లతిక్తానిచదే హమార్జనంవర్గోయముక్తోరుచి
రోగిణాంహితః ॥

తా॥ రోగియొక్క బలాబలమునుయెరిగి వస్తికర్మ రేచనము వమనము వీటిని చేయించవలయు. మఱియు ధూమపానము నోటియందు ఔషధకబళము వేపపుడకతో దంతధావనము నానావిధములగు హితకరఅన్నము పానము గోధుమలు పెసలు కందులు 60 దినములపంటగల పాతసంబాబియ్యము; మఱియు పంది కుందేలు జింక వీటిమాంసము చేపగుడ్లు మధురాళి కేళిశ ప్రోష్టి ఖలేశ కవచీ రోహిత యిట్టి మత్స్యములు గుమ్మడికాయ దోసకాయ లేతముల్లంగి వంకాయ మునగకాయ అరటిపిందెలు దాడిమ్మపండ్లు నిమ్మపండ్లు సైంధవలవణము పాలు నెయ్యి లేతతాటిముంజలు వెల్లుల్లి కంద

ద్రాక్ష మామిడి పారెడునీరు కాంజి తేనె శిఖరిణి పెరుగు మజ్జిగ అల్లము ఖర్జూరము సారెపప్పు వెలగపండు రేగుపండు శర్కర కరక వోమము మిరియాలు యింగువ తీపు పులుసు చేదు ఈ రసములు స్నానము అభ్యంజనము యివి అరుచి రోగములకు పథ్యములని యెరుంగవలయు.

## అరుచికి అపథ్యములు.

శ్లో॥ తృష్ణోద్గారక్షుధానేత్ర వారివేగవిధారిణం ।
అహృద్యాన్నమసృజ్మోక్షం క్రోధంలోభంభయంశుచం ।
దుర్గంధారూపసేవాంచ నకుర్యాదరుచౌనరః ॥

తా॥ దప్పి వోకిరింత ఆకలి కంటినీరు వీటివేగమును నిరోధించుట అనిష్టమగు అన్నము రక్తస్రావము క్రోధము లోభము శోకము దుర్గంధము వికారముగనుండు వాటినిచూచుట యివియన్నియు అరుచియందు అపథ్యములని తెలిసికొనవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

## ఛర్దిప్రకరణము.

### ఛర్దిరోగ కర్మవిపాకము.

శ్లో॥ యోబ్రాహ్మణాయ కేశకీటకాక సారమేయాద్యుపహతమన్నం ।
జానన్నేవప్రమాదాత్ప్రియచ్ఛతిసఛర్దిమానన్యజన్మని ॥

తా॥ ఏమనుజుడు బ్రాహ్మణులకు వెంట్రుకలు పురుగులు వీటిచే దుష్టంబైనదియు కాకులు కుక్కలు వీటిచే స్పృశింపంబడినదిగయుండు యన్నమును వున్మత్తుడై బుద్ధిపూర్వకముగ నొసంగునో అట్టిమనుజునికి జన్మాంతరమునందు ఛర్దిరోగముజనించు.

శ్లో॥ విశ్వాసఘాతకీఛర్దియుక్తో భవతితదుపశాంతయే ।
పంచాశద్బ్రాహ్మణ భోజనంకారయేత్ ।
అన్నదానంచయథాశక్త్యా ఆజ్యయుక్తంచకుర్యాత్ ॥
తేనోపశాంతిర్భవతి ॥

తా॥ విశ్వాసఘాతముజేయువానికి ఛర్దిరోగముజనించు. అది నివర్తించుటకై 50 బ్రాహ్మణులకు అన్నంబిడవలయు. లేక శక్త్యానుసారముగ ఘృతయుక్తముగ అన్నదానమునుం జేయవలయు.

### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ రిపుస్థానేయదాస్యాతాం చంద్రశుక్రౌతతోభవేత్ ।
ఛర్దిమాన్మనుజః స్తృష్ణా యుక్తోవాప్యవలోకితే।
క్షీణచంద్రావలోకీతు షష్ఠస్థానస్థితోబుధః। (ధ్యాత్ ॥
శుక్రబాధోపశాంతయేబుధస్య పూర్వోక్తమేవసకలంజపాదివిద

తా॥ జననకాలమునందు 6 వ యింటిలో చంద్రుడు శుక్రుడు వీరలుండినను లేక వీరలదృష్టిగలిగియుండినను ఛర్దిరోగము లేక తృష్ణారోగముజనించు. మఱియు బుధుడు 6 వ స్థానమునందుండి క్షీణచంద్రునిచూచెనేని ఛర్దిరోగము లేక తృష్ణా రోగముగాని వుత్పన్నంబగు. శుక్ర బుధుల దోషము నివర్తించుటకై పూర్వోక్త జపాదులనన్నిటిని జేయవలయు.

ఛర్దినిదానము - సంప్రాప్తి - వీటిలక్షణము.

శ్లో॥ దుష్టైర్దోషైఃపృథక్సర్వై ర్బీభత్సాలోకనాదిభిః । ఛర్దయః
పంచవిజ్ఞేయా స్తాసాంలక్షణముచ్యతే । అతిద్రవైరతిస్నిగ్ధై
రహృద్యైర్లవణైరపి । అకాలే చాతిమాత్రైశ్చ తథా
సాత్మ్యైశ్చభోజనైః । శ్రమాద్భయా తథోద్వేగా దజీర్ణా
త్కృమికోపతః । నార్యాశ్చాపన్నసత్వాయా స్తథాతిద్రుత
మశ్నతః । బీభత్సైర్హేతునిశ్చాన్నైర్ధ్రుతిముత్క్లేశితో
బలాత్ । ఛాదయన్నాననంవేగై రర్దయన్నంగభంజనైః ।
నిరుచ్యతేచ్ఛర్దిరితి దోషోవక్త్రంప్రధావతి ॥

తా॥ అతిద్రవము అతిస్నిగ్ధము అసహ్యపదార్థములు క్షారములు వీటిసేవన అకాలమునందు అధికముగ భోజనము శరీరమునకు యిమడని పదార్థములనుభుజించుట శ్రమ భయము వుద్వేగము అజీర్ణము జంతువులవికృతి గర్భిణిస్త్రీలకు గర్భపీడ అతి త్వరితముగ భోజనముచేయుట వీటిచే వాత పిత్త శ్లేష్మములు ప్రకోపించిన వాత ఛర్దియని పిత్తఛర్దియని కఫఛర్దియని సన్నిపాతఛర్దియని భీభత్సపదార్థములనుచూచుటచే జనించెడి ఆగంతుకఛర్దియని యిటుల 5 విధంబులుగ ఛర్దిరోగములుజనించు. మరియు యితరకారణములవలన కోష్ఠగతదోషము బైటికివెడలునపుడు శరీరమునందు విరుపు పీడ వీటియుక్తముగ ముఖద్వారముచే భుజించిన అన్నాదులు బైటికివెడలునదియే ఛర్ది రోగమనంబడు.

పూర్వరూపము.

శ్లో॥ హృల్లాసోద్గారసంరోధాః ప్రసేకోలవణస్తనుః ।
ద్వేషోన్నపానేచభృంశం వమీనాంపూర్వలక్షణం ॥



తా॥ ఓకిరింత తేనుపులు మలమూత్రములు బద్ధగించుట నోటియందు జొల్లు కారుట నోరుకొంచము వుప్పగనుండుట యిట్టిలక్షణములు ఛర్దిరోగమునకు పూర్వ రూపములని యెరుంగవలయు.

వాతచ్ఛర్ది లక్షణము.

శ్లో॥ హృత్పార్శ్వపీడాముఖశోషశీర్షనాభ్యర్తికాసస్వరభేదతోదైః ।
ఉద్గారశబ్దప్రబలంసఫేనంవిభిన్నకృష్ణంతనుకంకషాయం ।
కృచ్ఛ్రేణచాల్పంమహతాచవేగేనార్తోనిలాచ్ఛర్దయతీహదుఃఖం

తా॥ వాతచ్ఛర్దియందు హృదయము పక్కలు శిరస్సు నాభి వీటియందు శూల నోరుయెండుట దగ్గు స్వరభంగము సూదులతో పొడుచునటుల పీడ వీటితో గూడి మిగులవేగముగను మిగులకష్టముగను బలమగు వుద్గారశబ్దముతో నలుపుగ తెలుపుగ వగరుగ పలచనగ కొంచముగను వాంతియగు.

పిత్తచ్ఛర్ది లక్షణము.

శ్లో॥ మూర్ఛాపిపాసాముఖశోషమూర్ధ్వతాల్వక్షి సంతాపతమో
భ్రమార్తః । పీతంభృశోష్ణంహరితంసతిక్తంధూమ్రంసపిత్తేన
వమేత్సదాహం ॥

తా॥ మూర్ఛ దప్పి యివిగలుగుట ముఖమువాడుట తల దవడలు కన్నులు యివి మండుట అజ్ఞానము భ్రమ యివిగలుగుట పచ్చగను మిగుల వుష్ణముగను ఆకుపసురు వర్ణముగను వగరుగను నలుపు యెరుపుగను దాహయుక్తముగను వమనమగుట యిట్టి లక్షణములుగలది పిత్తఛర్దియని యెరుంగవలయు.

కఫచ్ఛర్ది లక్షణము.

శ్లో॥ తంద్రాస్యమాధుర్యకఫప్రసేకసంతోషనిద్రారుచిగౌరవార్తః ।
స్నిగ్ధంఘనంస్వాదుకఫాద్విశుద్ధంసలోమహర్షోల్పరుజంవమేత్తు ॥

తా॥ కఫఛర్దియందు కన్నులుమబ్బు నోటియందు తీపు కఫప్రసేకక్షుధ విషయమందు సంతోషము నిద్ర అరుచి జడత్వము మఱియు బంకగను గట్టిగను తీపుగను తెల్లగను వాంతియగుట మఱియు రోగిశరీరముపై రోమాంచము అల్పపీడ యివి గలుగు.

సన్నిపాతచ్ఛర్ది లక్షణము.

శ్లో॥ శూలావిపాకారుచిదాహ తృష్ణాశ్వాసప్రమోహా ప్రబలాప్ర

సక్తం । ఛర్ది స్త్రిదోషాల్లవణామ్లనీలం సాంద్రోష్ణరక్తంవమ
తాంనృణాంస్యాత్ ॥

తా॥ శూల అజీర్ణము అరుచి దాహము తృష్ణ శ్వాస మోహము వీటియుక్తముగ అతివేగముగను వుప్పగను పులుసుగను నీలవర్ణముగను గట్టిగను వేడిగను రక్తమిశ్రముగను సర్వదా వాంతియగుట త్రిదోషజ ఛర్దియని తెలిసికొనవలయు.

## అసాధ్యచ్ఛర్ది లక్షణము.

శ్లో॥ విట్స్వేదమూత్రాంబువహానివాయుః స్రోతాంసిసంరుధ్యయ
దోర్ధ్వమేతి। ఉత్పన్నదోషస్యసమాచితంతందోషంసముద్ధూ
యనరస్యకోష్ఠాత్ । విణ్మూత్రయోస్తత్సమగంధవర్ణం తృట్
శ్వాసకాసార్తియుతంప్రసక్తం । ప్రచ్ఛర్దయేద్దుష్టమిహాతి
వేగాత్తయార్దితశ్చాశువినాశమేతి ॥

తా॥ వాయువు మలము చమట మూత్రము వుదకము అనువానిని ప్రవహింపచేయుచుండు. స్రోతోమార్గముల సడ్డగించి ఊర్ధ్వముఖంబైనను మలమూత్రములతో సమానగంధవర్ణములుగలదై దప్పి శ్వాస దగ్గు పీడ వీటితోగూడినదై మనుజునియొక్క కోష్ఠమునందుండివెడలి కఫముగాని లేక పిత్తమునుగాని పలుమారు మిగులవేగముగ వమనగు. యిట్టివమనముచే పీడింపబడు మనుజుడు మిగుల శీఘ్రముగ నశించు.

## ఆగంతుకచ్ఛర్ది లక్షణము.

శ్లో॥ భీభత్సజాదౌహృదజా ఉమజాచఅసాత్మ్యతోవా క్రిమిజాచ
యాహి । సాపంచమీతాశ్చవిభావయేత్తుదోషోచ్ఛ్రయేణై
వయథోక్తిమాదౌ । శూలహృల్లాసబహుళా కృమిజాచవిశే
షతః । కృమిహృద్రోగతుల్యేనలక్షణేనచలక్షితా ॥

తా॥ భీభత్సపదార్థములను చూచుటచేతను గర్భిణీస్త్రీకిగల వేవిళ్ళచేతను అజీర్ణముచేతను యిమడని పదార్థములను భుజించుటచేతను జంతువుల వుపద్రవములచేతనుగలుగు ఛర్ది ఆగంతుకఛర్దియనంబడు. మఱియు క్రిమిజఛర్దియందు హృదయమునందు శూల వోకిరింత క్రిమిరోగము హృద్రోగము వీటియందుగల లక్షణములు యివియన్నియు గలిగియుండు.

శ్లో॥ క్షీణస్యయాచ్ఛర్దిరతిప్రసక్తాసోపద్రవాశోణితపూయయుక్తా ।
సచంద్రికాంతాంప్రవదేదసాధ్యాంసాధ్యాంచికిత్సేదనుపద్రవాంచ ॥



తా॥ క్షీణించినమనుజునికి మిగులబలముగను వుపద్రవసహితముగను రక్తము చీము వీటితోగూడినదియుగను చుక్కలతోగూడినదిగ గనుబడుచు వమనంబైన అట్టి ఛర్ది యసాధ్యమనంబడు. మఱియు కాస శ్వాసాదివుపద్రవములు లేక యుండిన ఔషధములచే సాధ్యమని యెఱుంగవలయు.

## ఛర్ద్యుపద్రవములు.

శ్లో॥ కాసశ్వాసౌజ్వరోహిక్కా తృష్ణావైచిత్యమేవచ ।
హృద్రోగస్తమకశ్చైవ జ్ఞేయాశ్ఛర్దేరుపద్రవాః ॥

తా॥ కాస శ్వాస జ్వరము యెక్కిళ్ళు తృష్ణ చింత హృద్రోగము తమకము యివియన్నియు ఛర్దివుపద్రవములని యెఱుంగవలయు.

## పిత్తచ్ఛర్దికి పర్పటాదికషాయము.

శ్లో॥ క్వాథఃపర్పటజఃపీత స్సక్షౌద్రశ్శిశిరీకృతః ।
పిత్తచ్ఛర్దిశిరస్తాప చక్షుర్దాహానపోహతి ॥

తా॥ పర్పాటకముకషాయముబెట్టి చల్లార్చి తేనెచేర్చిపుచ్చుకొనిన పిత్తఛర్ది తలమంట కన్నులయందుమంట వీటిని నశింపంజేయు.

## గుడూచ్యాది కషాయము.

శ్లో॥ గుడూచీత్రిఫలారిష్ట పటోలైఃక్వథితంజలం ।
క్షౌద్రయుక్తంనిహంత్యాశు చ్ఛర్దింపిత్తసముద్భవాం ॥

తా॥ తిప్పతీగ కరక తాడి వుశిరికలు నేలవేము చేదుపొట్లు వీటికషాయమునందు తేనెచేర్చి సేవించిన పిత్తఛర్దినివర్తించు.

## బిల్వాది కషాయము.

శ్లో॥ బిల్వత్వచోగుడూచ్యావా క్వాథఃక్షౌద్రేణసంయుతః ।
జయేత్త్రిదోషజాంఛర్దిం పర్పటఃపిత్తజాంతథా ॥

తా॥ మారేడుపట్టకషాయమునందుగాని లేక తిప్పతీగ కషాయమునందుగాని తేనెచేర్చిసేవించిన త్రిదోషఛర్దినశించు. మఱియు పర్పాటకకషాయము పిత్తఛర్దిని నశింపంజేయు.

## ముద్గ కషాయము.

శ్లో॥ కషాయోభ్రిష్టముద్గానాం సలాజమధుశర్కరః ।
ఛర్ద్యతీసారదాహఘ్నో జ్వరఘ్నఃసంప్రకాశితః ॥

తా॥ పెసలనువేయించి కషాయముకాచి వరిపేలాలు తేనె శర్కరయుక్తముగ సేవించిన వాంతి అతిసారము దాహము జ్వరము వీటిని నశింపజేయు.

## ఆమ్రాస్థి కషాయము.

శ్లో॥ ఆమ్రాస్థిబిల్వనిర్యూహః పీతస్సమధుశర్కరః ।
నిహంతిఛర్ద్యతీసారం వైశ్వానరఇవాహుతిం ॥

తా॥ మామిడివిత్తులోనిపప్పు మారేడుగిజరు వీటికషాయమునందు తేనె శర్కర చేర్చి పుచ్చుకొనిన ఛర్ది అతిసారము వీటిని « అగ్ని ఆహుతిని నశింపజేయు చందంబున " ఛర్ద్యతీసారములను నశింపజేయు.

## జంబూపల్లవాది కషాయము.

శ్లో॥ జంబ్వామ్రపల్లవశృతం క్షౌద్రందత్వాసుశీతలంతోయం ।
లాజైరవచూర్ణ్యాపిబేచ్ఛర్ద్యతిసారేపరంసిద్ధం ॥

తా॥ నేరేడి మామిడి యివి ప్రత్యేకము 50 చిగురుటాకులనుతీసి కషాయము కాచి అందు వరిపేలాలచూర్ణము తేనెచేర్చిపుచ్చుకొనిన వాంతులు అతిసారములు వీటిని నశింపజేయు.

## లాజాదియూషము.

శ్లో॥ లాజామసూరయవముద్గకృతాయవాగూ ఛర్ద్యాంహితా
మధుయుతాబహుపిత్తజాయాం । యూషాస్సుగంధిమధుతిక్త
రసాఃప్రయుక్తాముద్భృష్టలోష్ఠ భవమంబుహితంతృష్ణాయాం॥

తా॥ వరిపేలాలు మసూరుధాన్యము యవలు పెసలు వీటిగంజియందు తేనె చేర్చి పుచ్చుకొనినను సుగంధమగు పదార్థము తీపుపదార్థము చేదుపదార్థము వీటి యుక్తమగు మందులనుపుచ్చుకొనిన మిగులపిత్తముచేజనించిన ఛర్దినివర్తించు. మరియు మంటిగడ్డను నిప్పులయందు బాగుగకాచి నీళ్ళలోచల్లార్చి ఆయుదకమును పానము జేయవలయు.

## విడంగాది చూర్ణము.

శ్లో॥ విడంగత్రిఫలావ్యోష చూర్ణంమధుయుతంలిహేత్ ।
శామ్యత్యనేనకఫజా ఛర్దిస్సోపద్రవానృణాం ॥

తా॥ వాయువిడంగములు కరక తాడి పుశిరికలు శొంఠి మిరియాలు పిప్పళ్ళు వీటిని చూర్ణించి తేనెచేర్చిపుచ్చుకొనిన పుచ్ఛదవముతోగూడియుండు కఫఛర్ది శాంతినిజెందు.



## ఏలాది చూర్ణము.

శ్లో॥ ఏలాలవంగగజకేసరకోలమజ్జా లాజాప్రియంగుఘనచందనపిప్ప
లీనాం । చూర్ణంసితామధుయుతంమనుజోవిలిహ్య ఛర్దిం
నిహంతికఫమారుతపిత్తజాతాం ॥

తా॥ ఏలకలు లవంగపత్రి నాగకేసరములు రేగుపండ్లు పేలాలు ప్రేంకణము తుంగముస్తెలు చందనము పిప్పళ్ళు వీటినన్నియు సమభాగములుగదంచి బాగుగ చూర్ణించి తేనెతోసేవించిన కఫ వాత పిత్తములవలన జనించిన ఛర్దినివర్తించు.

## హరీతకీచూర్ణము.

శ్లో॥ హరీతకీనాంచూర్ణంతు లిహ్యాన్మాక్షికసంయుతం ।
అధోభాగీకృతేదోషే ఛర్దిస్తేననివార్యతే ॥

తా॥ కరకాయలచూర్ణమునందు తేనెచేర్చిపుచ్చుకొనిన దోషము అధోభాగమునుజెంది ఛర్దినివర్తించు.

## జాతీపత్రచూర్ణము.

శ్లో॥ జాతీపత్రరసంకృష్ణా మరిచంశర్కరాచితం ।
ఏతానిమధుయుక్తాని ఘ్నంతిఛర్దించిరోద్భవాం ॥

తా॥ జాజిఆకురసమునందు పిప్పళ్ళు మిరియాలు వీటిని చూర్ణించివైచి శర్కర తేనె చేర్చిపుచ్చుకొనిన చిరకాలముగనుండు ఛర్దిమానును.

## పారదాది చూర్ణము.

శ్లో॥ రసబలిఘనసారకోలమజ్జా మరకుసుమాంబుధర ప్రియంగులా
జాః। మలయజమగధాత్వగేలపత్రందళితమిదంపరిభావ్యచంద
నాద్భిః ॥ మధుమరిచయుతం రజోస్యమాషం జయతివమిం
ప్రబలాంవిలిహ్యమర్త్యః ॥

తా॥ పాదరసము గంధకము పచ్చకర్పూరము రేగువిత్తులోనిపప్పు లవంగములు తుంగముస్తలు ప్రియంగు వరిపేలాలు అగరు పిప్పలి లవంగపట్ట యేలకలు లవంగపత్రి వీటిచూర్ణమును చందనకషాయముతో భావనజేసి తేనె మిరియాలపొడిజేర్చి మాష మెత్తు పుచ్చుకొనిన ప్రబలమగు ఛర్దులు నివర్తించు.

## మాక్షికాశకృదవలేహము.

శ్లో॥ సితాచందనమధ్వాఢ్యం విలిహేన్మక్షికాశకృత్ ।
సోపద్రవాపి త్తభవా ఛర్దిరేతేనశామ్యతి ॥

తా॥ శర్కర చందనము తేనె యీగలమలము వీటినిచేర్చి సేవించిన నుపద్రవ సహితముగనుండు పిత్తఛర్దినివర్తించు.

## కోలాద్యవలేహము.

శ్లో॥ కోలామలకమజ్జాచ మక్షికావిట్ సితామధు ।
సకృష్ణాతండులోలేహ ఛ్ఛర్దిమాశువ్యపోహతి ॥

తా॥ రేగుపప్పు వుశిరికపప్పు పిప్పళ్ళు వీటిచూర్ణమునందు యీగలమలము శర్కర తేనెచేర్చి బియ్యముకడిగిన కుడితితో కలిపిపుచ్చుకొనిన ఛర్దినివర్తించు.

## మయూరపక్షభస్మావలేహము.

శ్లో॥ మయూరపక్షంనిర్దగ్ధ్వా తద్భస్మమధుమిశ్రితం ।
లీఢంనివారయత్యాశు ఛర్దింసోపద్రవామపి ॥

తా॥ నెమలియీకలనుకాల్చి భస్మముచేసి తేనెచేర్చిపుచ్చుకొనిన ఛర్దినివర్తించు.

## దధిత్థరసాది లేహము.

శ్లో॥ దధిత్థరససంయుక్తం పిప్పలీమాక్షికంతథా ।
ముహుర్ముహుర్నరోలిహ్యా ఛర్దిభ్యఃప్రతిముచ్యతే ॥

తా॥ వెలగపండురసమునందు పిప్పలిచూర్ణము తేనెచేర్చి మాటిమాటికి పుచ్చుకొనిన ఛర్దినివర్తించు.

## బిల్వాదిలేహము.

శ్లో॥ త్రింశత్పలంబిల్వమూలం పానీయంహ్యేఢకంక్రమాత్ । అష్ట
భాగావశేషంతు కషాయేతుపరిశ్రితే । గుడంత్రింశత్పలంచైవ
కించిత్పక్త్వావతారయేత్ । త్రిపలంచాథ సౌభాగ్యం మరీ
చాశ్చచతుష్పలాః । పిప్పల్యాః కుడుపార్థంచ చవ్యకాయాః
పలంతథా।ముష్టిస్తాలీసపత్రస్య ముష్టర్థం కేసరస్యచ।ద్విపలం
పిప్పలీమూలం చిత్రకస్యపలంతథా । పృథక్ త్రిజాతకంకర్షం
జీరకస్యచతుష్పలం। సంచూర్ణ్యతస్మిన్విపచేత్ప్రస్థంపుష్ప



రసంక్షిపేత్ ।ఏతద్బిల్వాదికంలేహ్యం సర్వచ్ఛర్దిన్నివారయేత్ ।
హృద్రోగ కామిలాగుల్మ గ్రహణ్యరుచిపీనసాన్ । హిక్కా
కాసక్రిమిశ్వాస ప్లీహరోగ గళగ్రహాన్ । అర్శాంసిపాండు
రోగంచ తత్కాలేతునసంశయః ॥

తా॥ తాటతీసిన మారేడువేళ్ళు 30 పలములు యిడ్డునీళ్ళయందువైచి అష్టభాగావశేషముగ కషాయముకాచి అందు 30 పలముల బెల్లమువైచి కలిపి వడియగట్టి సుపక్వముగవండి అందు శొంఠి 3 పలములు మిరియాలు 4 పలములు పిప్పళ్ళు 6 పలములు చవ్యము 1 పలము తాళిసపత్రి 1 పలము నాగకేసరములు $\frac{1}{2}$ పలము మోడి 2 పలములు చిత్రమూలము 1 పలము ఆకుపత్రి $1\frac{1}{2}$ తులము లవంగపుచెక్క $1\frac{1}{2}$ తులము యేలకులు $1\frac{1}{2}$ తులము జీలకఱ్ఱ 4 పలములు వీటినన్నియు చూర్ణించి వస్త్రఘాలితమొనర్చివైచి లేహ్యపాకముగవండి చల్లారినపిదప తేనె 20 పలములువైచి సేవించిన సర్వఛర్దులు హృద్రోగము కామిల గుల్మము అర్శస్సు పాండురోగములు యివియన్నియు తత్కాలమునందే నశించు.

## పద్మకాది ఘృతము.

శ్లో॥ పద్మకామృతనింబానాం ధాన్యచందనయోః స్తథా ।
కల్కేక్వాథేచహావిషః ప్రస్థంచ్ఛర్దినివారణం ॥

తా॥ తామరకాడలు తిప్పతీగ వేప ధనియాలు చందనము వీటికషాయమునందుగాని లేక కల్కమునందుగాని నెయ్యి 64 తులములుచేర్చి ఘృతపక్వముగకాచి పుచ్చుకొనిన ఛర్దినివర్తించు.

## పటోలాద్య ఘృతము.

శ్లో॥ పటోలశుంఠ్యోఃకల్కాభ్యాం కేవలంకులకేనవా ।
ఘృతప్రస్థంవిపక్తవ్యం కఫపిత్తవమింహరేత్ ॥

తా॥ చేదుపొట్ల శొంఠి వీటికల్కమునందుగాని లేక చేదుపొట్లకల్కమునందుగాని నెయ్యి 64 తులములుచేర్చి ఘృతపక్వముగకాచి పుచ్చుకొనిన కఫపిత్తముచే జనించిన ఛర్దులు నివర్తించు.

## పంచఛర్దులకు పూర్ణచంద్రోదయ సిందూరము.

శ్లో॥ తుల్యంతుల్యంరసంగంధం ఖల్వమధ్యేవినిక్షిపేత్ ।కపిత్థమూల
సారేణ మర్దితంచదినత్రయం । వటికాంచామయయాశుష్కం

భాండమధ్యేవినిక్షిపేత్ । కాచకుప్యాంవినిక్షిప్య వాలుకాభిః ప్రపూరయేత్ । దీపాగ్నిచద్విషడ్యామం స్వాంగశీతంసముద్ధరేత్ । కపిత్థమూలసారేణ త్రిదినంమర్దయేత్క్రమాత్ । బిల్వమూలకషాయేణ మర్దయే త్త్రిదినఃపునః । చాతుర్జాతకకర్పూర లవంగకుసుమాన్వితం । సర్వంరస సమంచైవ మేళయిత్వౌధచూర్ణకం । లాజచూర్ణ సితామిశ్రం మధునానహ సేవయేత్ । వల్లద్వయమిదంసూతం వమన స్తంభనంతథా । కాసాదిపంచఛర్దీనాం హ్యరుచేర్నాశక స్తథా । హృద్రోగం స్వరభంగంచ మందాగ్నించ నివారయేత్ । పూర్ణచంద్రోదయోనామ నిర్మితశ్శూలపాణినా ॥

తా॥ శుద్ధిజేసినరసము శుద్ధగంధకము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి వెలగవేళ్ళరసముతో 3 దినములు మర్దించి వటుకములుజేసి నీడనుయెండించి గాజుకుప్పెయందునిచి భాండమునందిసుకబోసి అందు కుప్పెనునిచి 12 యామములు దీపాగ్నిచే పచనజేసి స్వాంగశీతలమునదీసి చూర్ణించి మరల వెలగవేళ్ళరసముతో 3 దినములు బిల్వవేరుకషాయముతో 3 దినములు మర్దించి సిందూరమునకుసమము యేలకలు లవంగపుచెక్క ఆకుపత్రి నాగకేసరములు పచ్చకర్పూరము లవంగములు వీటినన్నియుచూర్ణించి కలిపి 2 వల్లములప్రమాణమౌషధమును పేలాలపిండి పంచదార తేనె వీటితోసేవించిన వమనము కాస శ్వాస 5 విధములగు ఛర్దులు అరుచి హృద్రోగము స్వరభంగము మందాగ్ని యివియన్నియు హరించు.

## లాజాది కల్పము.

శ్లో॥ లాజచూర్ణంసితాయుక్తం సిందూరంమధునాసహ ।
లిహ్యాత్సకలరోగేషు ఛర్దిస్తేనవినశ్యతి ॥

తా॥ పేలాలపిండి పంచదార సిందూరము వీటిని తేనెవైచి కలిపిసేవించిన సర్వపైత్యములు వాంతులు శమించు.

## కృష్ణాదికల్పము.

శ్లో॥ కృష్ణాలాజకపిత్థామ్ల కోలమజ్జాత్రిజాతకైః ।
వాసాపుష్పోద్భవంవారి గుడూచీకాండజంజలం ।
సక్షౌద్రస్సాధితోయోగ స్సర్వచ్ఛర్దినిబర్హణః ॥



తా॥ అడ్డసరపుపువ్వుల రసమునందుగాని లేక తిప్పతీగ రసమునందుగాని లేక పిప్పలిచూర్ణము పేలాలపిండి వెలగపండుగిజరు రేగువిత్తులలోనిపప్పు ఏలకులు లవంగపుచెక్క ఆకుపత్రి వీటిచూర్ణమును తేనెచేర్చి పుచ్చుకొనిన సర్వఛర్దులు నివర్తించు.

## కార్పాసాస్థి కల్పము.

శ్లో॥ కార్పాసాస్థిత్రుటీకృష్ణాలాజచూర్ణేనశర్కరాం ।
లిహ్యాచ్ఛర్దివినాశాయరహస్యమిదముత్తమం ॥

తా॥ ప్రత్తిగింజలలోపప్పు యేలకులు వేయించినపిప్పళ్ళు పేలాలపిండి వీటినన్నియు సమభాగములుగ చూర్ణించి శర్కరజేర్చి సేవించిన ఛర్దులు హరించు. (ఇది మిగుల రహస్యమగుక్రియ.)

## ఛర్దులయం దనుపానములు.

శ్లో॥ జాతీలవంగకంలాజమధుకంశర్కరామధు ।
పథ్యాగుళూచికాసత్వమేలావై కాంజికంతథా ।
మాతులుంగంకపిత్థంచబిల్వమూలంకరంజకం ।
ఏతానివాంతినాశాయరసరాగానుపానతః ॥

తా॥ జాజికాయ లవంగములు పేలాలు యష్టిమధుకము పంచదార తేనె కరకతిప్పసత్తు ఏలకలు కుడితి మాదీఫలము వెలగపండు మారేడు కానుగ వీటినన్నియు; సిందూరము సేవించునపుడు ఛర్దిరోగములయం దనుపానములుగ జేర్చుకొనవలయు.

## పిత్తఛర్దులకు వుపచారములు.

శ్లో॥ చందనంచాక్షమాత్రంచనియోజ్యామలకేరసే ।
పిబేన్మాక్షికసంయుక్తంపిత్తఛర్దివినాశనం ॥

తా॥ ఉశిరికెరసమునందు అక్షప్రమాణము చందనముచేర్చి తేనెవైచి కలిపి సేవించిన పిత్తఛర్ది హరించు.

## వాతచ్ఛర్దులకు వుపచారము.

శ్లో॥ క్షీరోదకసమాపీతాచ్ఛర్దిర్వాతేనసంభవా ।
ససైంధవంపిబేత్సర్పిర్వాతచ్ఛర్దినివారణం ॥

తా॥ పాలు నీళ్ళు పసుపు వీటివలె వాంతియైనను నది వాతచ్ఛర్దియనంబడు. అది నివర్తించుటకై నెయ్యి సైంధవలవణము కలిపి సేవించవలయు.

## వమనామృత యోగము.

శ్లో॥ గంధకఃకమలాక్షశ్చ యష్టీమధుశిలాజతు । రుద్రాక్షష్టంకణ
శ్చైవ సారంగస్యచశృంగకం । చందనంచతవక్షీరి గోరోచన
మిదంసమం । బిల్వమూలకషాయేణ మర్దయేద్యామమాత్ర
కం । మాత్రాంచైవప్రకుర్వీత వల్లసైవ్యప్రమాణతః।నానా
విధానుపానేనచ్ఛర్దిం హంతిత్రిదోషజాం । వమనామృతయో
గోయంకమలాకరభాషితః ॥

గంధకము తామరవిత్తులు యష్టిమధుకము శిలాజిత్తుభస్మము రుద్రాక్షములు టంకణక్షారము శృంగిభస్మము చందనము తవక్షీరి గోరోచనము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి బిల్వవేరుకషాయముచే నొక యామము మర్దించి వల్ల ప్రమాణము మాత్రలుజేసి అనుపానభేదములచే సేవించిన త్రిదోషచ్ఛర్ది నశించు. (ఇదియవమనామృత యోగమనంబడు.)

## ఛర్దిరోగములకు పథ్యములు.

శ్లో॥ విరేచనంఛర్దనలం ఘనానిస్నానంజపోలా జకృతశ్చమండః ।
పురాతనాశ్శాలికషష్టి ముద్గాకలాయగోధూమ యవామ
ధూనీ । శశాహిభుక్తి త్తిరిలావ కాద్యామృగద్విజాజాంగల
సంజ్ఞితాశ్చ। మనోజ్ఞనానారసగంధ రూపారసాశ్చయూషా
అపిఖాండవాశ్చ । గవాజలంకాంజలికా సురాచవేత్రాగ్రకు
స్తుంబరినారికేళం । జంబీరధాత్రీసహకారకోలద్రాక్షాకపిత్థాని
పచేలిమాని । హారీతకీ దాడిమబీజపూరంజాతీ ఫలంవాలకనిం
బవాసాః । సితాశతాహ్వా కరికేసరాణిభక్ష్యామనః ప్రీతికరా
హితాశ్చ । భుక్తస్యవక్త్రేశిశిరాంబుసేకః కస్తూరికాచందన
మిందుపాదాః । మనోజ్ఞగంధాన్యను పాలేపనానిపానాని
పుష్పాణిఫలానిచాపి। రూపాణిశబ్దాశ్చరసాశ్చగంధాః స్పర్శా
శ్చయోజ్యాఃస్వమనోనుకూలాః।దాహశ్చనాభేస్త్రిక పార్శ్వ
పృష్ఠే శస్తంహిపథ్యం వమనాతురస్య ॥

తా॥ విరేచనము వమనము లంఘనము స్నానము జపము పేలాలమండము 60 దినముల పాతబియ్యము పెసలు బటాణీలు గోధుమలు మద్యము మరియు కుందేలు



నెమలి తిత్తిరి లావకపక్షి మొదలగునవి అడవియందుండు మృగములు పక్షులువీటి మాంసములు మరియు మంచిరసములు సువాసనరసము యూషము ఖాండవము గోమూత్రము అనగా (వేళ్ళు ఫలములు వీటియందు ద్రావకముదీసి అందు సమభాగముగ నువ్వుపువ్వులపులుసు వీటినిచేర్చినమద్యము) వెదురుమొలకలు ధనియాలు టెంకాయ నిమ్మపండ్లు వుశిరిక మామిడి రేగు ద్రాక్ష వెలగ వుద్దులు కరక దాడిమీఫలము మాదీఫలము జాజికాయ వట్టివేరు వేప అడ్డసరము చక్కెర పెద్దసోపు నాగకేసరములు మరియు మనోల్లాసముగలుగునట్టి హితకరపదార్థములు భోజనోత్తరము నోటియందు చల్లని నీరువుంచుకొని పుక్కిలించుట కస్తూరి చందనము వెన్నెల వుత్తమమగు గంధము మనస్సుకు అనుకూలము చేయునట్టిపానము ఫలము పుష్పము మనస్సుకు ప్రియకరమగు:—శబ్ద స్పర్శ రూప రస గంధములను సేవించుట మరియు నాభి వెన్నెముకకు క్రిందిభాగము పక్కలు వీపు వీటియందు వాతవేయుట యివియన్నియు ఛర్దిరోగమునందు పథ్యములని తెలియవలయు.

## ఛర్దిరోగములకు అపథ్యములు.

శ్లో॥ నస్యంవస్తిస్వేదన స్నేహపానం రక్తస్రావం దంతకాష్ఠంద్ర
వాన్నం । వియత్ప్రేక్షాంభీతిముద్వేగముష్ణం స్నిగ్ధాసాత్మ్యం
హృద్యవైరోచకాన్నం । లంబాబింబీకోష్ఠవంత్యోమధూకం
చిత్రామలీసర్షపాదేవదాళీ; వ్యాయామంవాసాత్మ్యదుష్టాన్న
పానం ఛర్ద్యాంసద్యోవర్జయేదప్రమత్తః ॥

తా॥ నస్యము వస్తికర్మము చముట స్నేహపానము రక్తస్రావము దంతకాష్ఠము పలచటిఅన్నము ఆకాశ అవలోకనము భయము వుద్వేగము వేడిమి స్నిగ్ధము అసాత్మ్యము అప్రియము అరుచి వీటినిగలుగంజేయు. అన్నము సొరకాయ బీరకాయ అతిమధురము ముల్లంగికాయ తెల్లఆవాలు దేవదాళి వ్యాయామము దుష్టాన్నము యివియన్నియు ఛర్దిరోగమునందు అపథ్యములని తెలిసికొనవలయు.

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంత
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
అరుచి ఛర్ది ప్రకరణన్నామ
అష్టమోవిలాసః.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి

## ఆంధ్రతాత్పర్యము.

### కాసప్రకరణము.

#### కాసరోగ కర్మవిపాకము.

శ్లో॥ ద్రవాణీచాల్పసారాణాం స్తేయంకృత్వాన్యవేషతః ।
చరేత్సాంతపనంకృచ్ఛ్రమిత్యేవంమనురబ్రవీత్ ॥

తా॥ బీదలగువారిద్రవ్యమును మోసముజేసి దొంగిలించిన మనుజునికి కఫరోగము జనించు. అది నివర్తించుటకై కృచ్ఛ్రము సాంతపనకృచ్ఛ్రము యిట్టి ప్రాయశ్చిత్తములనుజేసిన నివర్తించునని మనువు వచించె.

#### రెండవ ప్రకారము.

శ్లో॥ త్రపుహారీచపురుషో జాయతేశ్లేష్మలస్సదా ।
వుపోష్యదివసంసోపి దద్యాత్పలశతంత్రపు ॥

తా॥ తగరమును దొంగిలించిన మనుజునికి కఫరోగము జనించు. అది నివర్తించుటకై 1 దినము వుపవాసముజేసి మరుదినము 400 తులములతగరము దానంబిడవలయు.

#### మూడవ ప్రకారము.

శ్లో॥ నిత్యానుష్ఠానవిముఖః కఫరోగీభవేన్నరః । పరాభవంసచాప్నోతీత్యాహవై భగవాన్యమః।తచ్ఛాంతయేమాసమేకం యావకం భక్షయేన్నరః।సహస్రనామపాఠంచ హోమచాష్టోత్తరాయుతం।నామమంత్రేణకుర్వీతచర్వాజ్యంచహవిర్భవేత్ ॥

తా॥ నిత్యకర్మాదులను వర్జించిన మనుజునికి కఫరోగము శత్రువులవలన పరాభవముగలుగునని యెముడువచించె. అది నివర్తించుటకై 1 మాసమువరకు యావకాన్నమును భుజించి విష్ణుసహస్రనామపఠనము నామమంత్రముతో చెర్వాజ్యద్రవ్యములను 10008 ఆవర్తులు హోమమునుం జేయవలయు.



#### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ సూర్యేకులీరజాతే బుధేనదృష్టేవిగతనేత్రః ।
కఫమారుతరోగార్తః పరస్వహారీవిలోలమతిచేష్టః ॥

తా॥ ఏమనుజునికి జననకాలమునందు కర్కాటకరాశియందు సూర్యుడుండి బుధునిచేత చూడంబడునో అట్టిమనుజునికి అంధత్వము కఫరోగము వాతరోగము జనించు. మఱియు దొంగతనము లేక చంచలబుద్ధి చంచలక్రియలుజేయుట యివి గలిగియుండు.

#### కారణము - సంప్రాప్తి - నిరుక్తి.

శ్లో॥ ధూమోపఘాతాద్రజసస్తథైవ వ్యాయామరూక్షాన్ననిషేవణాచ్చ । విమార్గగత్వాదపిభోజనస్య వేగావరోధాత్క్షవధోస్తథైవ । ప్రాణోహ్యుదానానుగతఃప్రదుష్టః సంభిన్నకాంస్యస్వనతుల్యఘోషః । నిరేతివక్త్రాత్సహసాసదోషో మనీషిభిః కాసయితిప్రదిష్టః ॥

తా॥ నోరు ముక్కు వీటియందుపొగ లేక దుమ్ముప్రవేశించి శ్వాసము నడ్డగించుట మిక్కుటముగ సంచరించుట రూక్షాన్నభోజనముచేయుట మిగుల శీఘ్రముగ భుజించుటవలన అన్నము విరుద్ధమార్గములనుజెందుట మలము మూత్రము తుమ్ములు వీటినినిరోధించుట వీటివలన ప్రాణవాయువు మిక్కిలి దుష్టంబై వుదానవాయువుతోజేరి పగిలిన కంచుపాత్రధ్వనివంటిధ్వనితో నోటివలన కఫయుక్తంబై బయిలువెడలు. దానిని కాసరోగమని వచించెదరు.

#### సంఖ్య - రూపము - సంప్రాప్తి.

శ్లో॥ పంచకాసాస్స్మృతావాత పిత్తశ్లేష్మక్షతక్షయైః ।
క్షయాయోపేక్షితాస్సర్వే బలినశ్చోత్తరోత్తరం ॥

తా॥ కాసరోగము వాతజము పిత్తజము కఫజము వురక్షతజము క్షయజములన 6 విధములుగనుండు. దీనిని ఏవిధంబుగనైనను వుపేక్షించిన క్షయరోగమునుగలుగంజేయు. మఱియు నీ 6 ను క్రమముగ నొకటికన్ననొకటి బలిష్ఠముగనుండు.

#### పూర్వరూపము.

శ్లో॥ పూర్వరూపంభవేత్తేషాం శూకపూర్ణగళాస్యతా ।
కంఠేకండూశ్చభోజ్యానా మవరోధశ్చజాయతే ॥

తా॥ కంఠము నోరు వీటియందు ముల్లు గొంతుయందునస అన్నము మింగకూడక యుండుట; యిట్టిలక్షణములు కాసరోగములకు పూర్వరూపములని యెరుంగవలయు.

## వాతజకాస నిదానము.

శ్లో॥ హృచ్ఛంఖమూర్ధోదరపార్శ్వశూలీక్షామాననఃక్షీణబలఃస్వరౌజాః।
ప్రసక్తవేగస్తుసమీరణేన భిన్నస్వరకాస్యతిశుష్కమేవ ॥

తా॥ హృదయము కంఠము శిరస్సు వుదరము పార్శ్వము వీటియందుశూల ముఖమువాడుట బలము తేజస్సు స్వరము యివిక్షీణించుట యెల్లపుడుదగ్గు వేగముగ నుండుట స్వరభేదము పొడిదగ్గు యిట్టిలక్షణములుగలది వాతజకాసమనంబడు.

## పిత్తజకాస నిదానము.

శ్లో॥ ఉరోవిదాహజ్వరవక్త్రశోషై రభ్యర్దితస్తిక్తముఖస్తృషార్తః।
పిత్తేనపీతానివమేత్కటూని కాసేత్సపాండుఃపరిదహ్యమానః ॥

తా॥ రొమ్ముయందుమంట జ్వరము నోరుయెండుట నోరుచేదుగనుండుట మిగులదప్పి పసురుగను చేదుగను వాంతియగుట శరరము తెల్లగనుండుట యిట్టి లక్షణములుగలది పిత్తకాసయని యెరుంగవలయు.

## కఫకాస నిదానము.

శ్లో॥ ప్రలిప్యమానేనముఖేనసీద న్శిరోరుజార్తఃకఫపూర్ణదేహః।
అభక్తరుగ్గౌరవకండుయుక్తః కాసేద్భృశంసాంద్రకఫఃకఫేనః ॥

తా॥ నోరుజిగటగనుండుట తలనొప్పి శరీరమంతయు కఫపూరితముగనుండుట అరుచి జడత్వము గొంతుయందునస దగ్గునపుడు కఫము వుంటలుంటలుగపడుట యిట్టి లక్షణములుగలది కఫకాసయని తెలియవలయు.

## క్షతకాస నిదానము.

శ్లో॥ అతివ్యవాయభారాధ్వ యుద్ధాశ్వగజనిగ్రహైః।
రూక్షస్యోరఃక్షతంవాయు గృహీత్వాకాసమావహేత్ ॥

తా॥ మిగులమైథునము అతిబరువుమోయుట మిగులమార్గమునడుచుట మల్ల యుద్ధముజేయుట గుఱ్ఱము యేనుగు వీటివేగమునడ్డగించుట మొదలగు కారణములచే అలసినపురుషునికి కుపితవాయువు హృదయస్థానమునందు గొట్టి కాసను జనింపంజేయు.



## క్షతకాస లక్షణము.

శ్లో॥ సపూర్వంకాసతేశుష్కం తతష్ఠీవతిశోణితం। కంఠేనరుజతా
త్యర్థం విభిన్నేనేవచోరసా। సూచీభిరివతీక్ష్ణాభి స్తుద్యమానే
నశూలినా। దుఃఖస్పర్శేనశూలేన భేదపీడాభితాపినా। సర్వ
భేదజ్వరశ్వాస తృష్ణావైవర్ణ్యపీడితః। పారావత ఇవాకూజా
న్కాసవేగాత్క్షయోభవేత్ ॥

తా॥ మొదట పొడిదగ్గు పిదప నోటివలన రక్తమిశ్రితముగ కఫమువెడలుట కంఠమునందు వేదన దగ్గువలన హృదయము పగులునటులనుండుట సూదితో పొడిచి నటులనుండుట హృదయము స్పృశించిన పగలకొట్టినటులనొప్పి సంతాపము గణుపుల యందునొప్పి జ్వరము శ్వాస దప్పి వివర్ణత్వము గొంతులో పావురపిట్టధ్వనివంటిధ్వని యిట్టిలక్షణములుగలది క్షతకాసయనంబడు.

## క్షయకాస నిదానము.

శ్లో॥ విషమాసాత్మ్యభోజ్యాతి వ్యవాయాద్వేగనిగ్రహాత్।
ఘృణినాంశోచతాంనౄణాం వ్యాప్యంతేగ్నౌత్రయోమలాః।
చిపితాక్షయజంకాసం కుర్యుర్దేహక్షయప్రదం ॥

తా॥ విషమాన్నముభుజించుట యిమడనిపదార్థములను భుజించుట అతిమైథునము మలమూత్రవేగమును నిరోధించుట మిగులదయచే శోకించుట యిట్టికారణముల వలన వాత పిత్త శ్లేష్మములు కుపితములై జఠరాగ్నియందు వ్యాపించి దేహమును క్షీణింపంజేసి క్షయకాసమును గలుగంజేయు.

## క్షయకాస లక్షణము.

శ్లో॥ సగాత్రశూలజ్వరదాహమోహా న్ప్రాణక్షయంచోపలభేచ్చ
కాసీ। శుష్కంవినిష్ఠీవతిదుర్బలస్తు ప్రక్షీణమాంసోరుధిరంస
పూయం। తంసర్వలింగంభృశదు శ్చికిత్స్యంచికిత్సితజ్ఞాః
క్షయజంవదంతి। ఇత్యేషక్షయజఃకాసో క్షీణానాందేహనా
శనః। సాధ్యోబలవతాంవాస్యా ద్యాప్యస్త్వేవసవోత్థితః ॥

తా॥ శరీరమంతయునొప్పి జ్వరము దాహము మోహము దగ్గునపుడు ప్రాణము పోవునటులనుండుట శ్రమములేక కఫమును వుమియుట దుర్బలత్వము సర్వమాంసములు క్షీణించుట చీమురక్తముగ్రక్కుట యిట్టిలక్షణములుగలది త్రిదోషజన్యముగను

దుశ్చికిత్స్యముగనుండునది క్షయకాసమని యెఱుంగవలయు. మఱియు నీక్షయకాస క్షీణించిన మనుజులకు జనించిన నశింపంజేయు. బలిష్ఠులకు నూతనముగ జనించిన సాధ్యమగు. చిరకాలముగనుండిన యాప్యమగు.

### సాధ్యాసాధ్య విచారః.

శ్లో॥ నవౌకదాచిత్సాధ్యౌతా మపిపాదగుణాన్వితౌ । స్థవిరాణాంజ
రాకాసస్సర్వోయాప్యఃప్రకీర్తితః । త్రీన్పూర్వాన్సాధయేత్సా
ధ్యాన్పథ్యైర్యాప్యాంస్తుయాపయేత్ ॥

తా॥ క్షయకాస నూతనముగజనించి శాస్త్రములలో జెప్పంబడిన లక్షణములలో పాతికపాలు లక్షణములుగలిగియుండిన వైద్యోపచారములచే కదాచిత్ సాధ్యములగు. వృద్ధులకుజనించిన యాప్యములగు. వాతాదిజనిత త్రివిధములగు క్షయకాసలు ఔషధసేవనచే సాధ్యములగు. యాప్యకాస పథ్యములవలన వుపశమించు.

### సన్నిపాతకాస లక్షణము.

శ్లో॥ సన్నిపాతభవోహ్యేషః క్షయాకాసస్సుదారుణః ।
సన్నిపాతహితంతస్మాత్కార్యమత్రచికిత్సితం ॥

తా॥ సన్నిపాతమువలన జనించిన క్షయకాస మిగులదారుణముగనుండు గాన దానికి సన్నిపాతహితకరంబగు చికిత్సజేయందగు.

### వింశతి శ్లేష్మరోగములు.

శ్లో॥ పూర్వకాసఃక్షయఃకాసో రక్తకాసశ్చచిప్పికా । వాతకాసః
పైత్తకాసః క్షతకాసశ్చశుక్తికా । ఆమకాసఃపాండుకాసఃకృష్ణ
కాసస్తథైవచ । శ్లేష్మకాసోదధిఃకాసః కాసశ్శ్లేష్మజిహ్వకః ।
కంఠజిహ్వోపజిహ్వాచ హంతిజిహ్వకకాసకః । ఊర్ధ్వ
కాసఃశ్లేష్మభంగః శ్లేష్మకుష్ఠకసంజ్ఞితః । ఇత్యేతేవింశతిః
కాసాః వక్ష్యామివిధివత్క్రమాత్ ॥

తా॥ పూర్వకాస క్షయకాస రక్తకాస చిప్పికాకాస వాతకాస పిత్తకాస క్షతకాస శుక్తికాకాస ఆమకాస పాండుకాస కృష్ణకాస శ్లేష్మకాస దధికాస శ్లేష్మజిహ్వకకాస కంఠజిహ్వకకాస వుపజిహ్వకకాస (జిహ్వకకాస యిది యసాధ్యము) ఊర్ధ్వకాస శ్లేష్మభంగకాస శ్లేష్మకుష్ఠకాస యిటుల వింశతి శ్లేష్మములని యెఱుంగవలయు.



### పూర్వకాస లక్షణము.

శ్లో॥ జన్మప్రభృత్యవీర్యంచ సతతంకాసపీడనం ।
అనారోగ్యంప్రభాతేచ పూర్వకాసస్యలక్షణం ॥

తా॥ కాసపుట్టినదిమొదలు యింద్రియములకు బలములేకయుండుట యెల్లపుడు దగ్గు వుదయమునందు అనారోగ్యము యిట్టిలక్షణములుగలది పూర్వకాసమని యెఱుంగవలయు.

### క్షయకాస లక్షణము.

శ్లో॥ దేహంశుష్కంచాంగకుష్ఠ మన్నంక్షీణంచపాండుతా ।
శిరోభ్రమశ్చహిక్కాచ క్షయకాసస్యలక్షణం ॥

తా॥ శరీరముశుష్కించుట శరీరమంతయు కుష్ఠరోగము బట్టినటులనుండుట అన్నముయందిష్టములేకయుండుట శరీరమంతయు పాండువర్ణముగనుండుట తలత్రిప్పుట యెక్కిళ్లు దగ్గు యిట్టిలక్షణములుగలది క్షయకాసయని యెఱుంగవలయు.

శ్లో॥ దేహంశుష్యతిశూలరోగ సహితంకుక్షివ్యథారోచకం ।
హిక్కాశుక్లవినాశగద్గద గళంకంపోగ్నిమాంద్యంజ్వరః ।
శ్లేష్మాగ్రంధినిభశ్చదుఃఖ విపులంమాంసస్యనిష్ఠీవనం ।
శ్వాసశ్చక్షయకాసలక్షణ మిదంవైవర్ణ్యతృష్ణాన్వితం ॥

తా॥ శరీరకృశత్వము శూల కుక్షియందుపీడ అరుచి యెక్కిళ్ళు శుక్రక్షీణము డగ్గుత్తిక శరీరమునందువణుకు అగ్నిమాంద్యము జ్వరము వుంటలుంటలుగ కఫముబడుట మిగులపీడ వుమిశిన మాంసమువడుట శ్వాస వైవర్ణ్యము దప్పి యిట్టిలక్షణములుగలది క్షయకాసయని యెఱుంగవలయు.

### రక్తకాస లక్షణము.

శ్లో॥ శోణితశ్లేష్మయుక్తస్స్రావః హృద్దాహఃకాంతిహీనతా ।
ఉష్ణాతిశయరూక్షంచ రక్తకాసేబలక్షయః ॥

తా॥ దగ్గినపుడు కఫముతోడనే రక్తమువెడలుట రొమ్మునందుమంట శరీరమునందు కాంతివిహీనత శరీరము మిగుల ఉష్ణముగనుండుట దుర్బలత్వము యిట్టిలక్షణములుగలది రక్తకాసయని యెఱుంగవలయు.

## చిప్పికాకాస లక్షణము.

శ్లో॥ వక్త్రేదుర్గంధతాకాంతి రరుచిర్గురుగాత్రతా।
దేహకాంతిహరఃకుష్ఠో మందాగ్నిశ్చిప్పికాసకే॥

తా॥ నోటియందు దుర్గంధము శరీరము మినమినలాడుట అరుచి శరీరమునందు బరువు శరీరకాంతిహరమగు కుష్ఠుపట్టినటులనుండుట అగ్నిమాంద్యము యిట్టిలక్షణములు గలది చిప్పికాకాసయని యెరుంగవలయు.

## వాతకాస లక్షణము.

శ్లో॥ హృచ్ఛంఖమూర్ధోదరపార్శ్వశూలీ క్షామాననఃక్షీణబలస్వరౌజాః।
ప్రసక్తవేగస్తుసమీరణేన భిన్నస్వరఃకాసతిశుష్కమేవ॥

తా॥ రొమ్ము కణత శిరస్సు కడుపు పార్శ్వము యివి శూలించుట నోరు యెండుట బలము స్వరము ధాతువులు వీటియొక్క తేజస్సు క్షీణించుట స్వరభేదము పలుమారు పొడిదగ్గు యిట్టిలక్షణములుగలది వాతకాసయని యెరుంగవలయు.

## పిత్తకాస లక్షణము.

శ్లో॥ ఉరోవిదాహజ్వరవక్త్రశోషై రభ్యర్దితస్తిక్తముఖస్తృషార్తః।
పిత్తేనపీతానివమేత్కటూని కాసేనపాండుఃపరిదహ్యమానః॥

తా॥ రొమ్మునందుమంట జ్వరమువచ్చుట నోరుయెండుట నోరుచేదుగ నుండుట మిగులదప్పివచ్చుగను కారముగను వాంతియగుట దగ్గు శరీరము పాండువర్ణముగనుండుట శరీరతాపము యిట్టిలక్షణములుగలది పిత్తకాసయని యెరుంగవలయు.

## క్షతకాస లక్షణము.

శ్లో॥ అతివ్యవాయభారాధ్వ యుద్ధాశ్వగజనిగ్రహైః। రూక్షస్యోరఃక్షతంవాయుర్గృహీత్వాకాసమావహేత్। సపూర్వం కాసతేశుష్కం తతఃష్ఠీవేత్సశోణితం। కంఠేనరుజతాత్యర్థం విభిన్నేనైవచోరసా। సూచీభిరివతీక్ష్ణాభిస్తుద్యమానేన శూలినా। దుఃఖస్పర్శేనశూలేన భేదపీడాభితాపినా। సర్వభేదజ్వరశ్వాస తృష్ణావైస్వర్యపీడితః। పారావతఇవాకూజన్కాసవేగాత్క్షతోద్భవాత్॥



తా॥ అతిమైథునము మిగులభారముమోయుట మిగులమార్గమునడుచుట మల్లయుద్ధముచేయుట గుఱ్ఱము యేనుగు మొదలగుజంతువులు పరుగిడునపుడు వాట్లనడ్డగించుట వీటిచే రూక్షముగల మనుజునియొక్క రొమ్ముపగిలి దానియందు వాతము ప్రకోపించి కాసను గలుగంజేయు. ఇది జనించుటకు పూర్వమున పొడిదగ్గుగలిగి రక్తయుక్తముగ కఫమువెడలుట కంఠము మిగులనొచ్చుట రొమ్ముపగిలినటులనుండుట రొమ్మునందు సూదులచే పొడుచునటులశూల శూలచే రొమ్మును స్పృశించకూడకనుండుట పక్కలయందు గొడ్డలితో కొట్టునటుల తాపయుక్తమగు శూలబుట్టుట సంధులుపగిలినటులనుండుట జ్వరము శ్వాస దప్పి స్వరభేదము పావురపిట్టవలె గుడగుడ శబ్దము యిట్టిలక్షణములుగలది క్షతకాసయని యెరుంగవలయు.

## శుక్తికాకాస లక్షణము.

శ్లో॥ శుక్తికాసేచమందాగ్నిః కంఠేచశ్లేష్మసంస్థితిః।
అంగనాంచైవవైకల్యం శుక్తకాసంవిదుర్బుధః॥

తా॥ అగ్నిమాంద్యము కంఠమునందు తేమడనిలుచుట అవయవశిథిలత్వము యిట్టిలక్షణములుగలది శుక్తికాసయని యెరుంగవలయు.

## ఆమకాస లక్షణము.

శ్లో॥ అతిశీతంచకాసశ్చ దధ్యాహారవివర్జితః।
శిరోర్తిఃక్షీణతాతృష్ణా హ్యామకాసస్యలక్షణం॥

తా॥ మిగులశీతలము దగ్గు పెరుగన్నమునందిచ్ఛలేకయుండుట తలనొప్పి శరీరకృశత్వము దప్పి యిట్టిలక్షణములుగలది ఆమకాసయని యెరుంగవలయు. ఇది (కష్టసాధ్యము.)

## పాండుకాస లక్షణము.

శ్లో॥ దేహేచపాండురచ్ఛాయా రాత్రౌశ్లేష్మసముద్భవః।
దివాశ్లేష్మవినాశశ్చ పాండుకాసస్యలక్షణం॥

తా॥ శరీరమునందు పాండువర్ణము రాత్రులయందు మిగులదగ్గు పగటియందు దగ్గులేకయుండుట యిట్టిలక్షణములుగలది పాండుకాసయని యెరుంగవలయు.

## కృష్ణకాస లక్షణము.

శ్లో॥ రాత్రౌశ్లేష్మప్రకోపశ్చ నిద్రాభోగవివర్జితః।
రాత్రౌదుఃఖంచకృష్ణత్వం కృష్ణకాసస్యలక్షణం॥

తా॥ రాత్రులయందుమిగులదగ్గు నిదురబట్టకయుండుట రాత్రులయందుపీడ శరీరము నలుపుబారియుండుట యిట్టిలక్షణములుగలది కృష్ణకాసయని యెరుంగవలయు.

శ్లేష్మకాస లక్షణము.

శ్లో॥ శ్లేష్మప్రకోపితఃకంఠ స్సతతంరోగవిగ్రహః ।
దివారాత్రప్రకోపశ్చ శ్లేష్మకాసంవినిర్దిశేత్ ॥

తా॥ కుతికయందు తెమడ శరీరమునందు యెప్పుడును శ్లేష్మమువ్యాపించి యుండుట రాత్రింబగలుదగ్గు యిట్టిలక్షణములుగలది శ్లేష్మకాసయని యెరుంగవలయు.

దధికాస లక్షణము.

శ్లో॥ శ్లేష్మోద్రేకశ్చరోగేచ దధిభుక్తివివర్జితః ।
రాత్రౌశ్లేష్మాదివానిద్రా దధికాసస్యలక్షణం ॥

తా॥ దగ్గు పెరుగుయందిష్టము లేకయుండుట రాత్రులయందు మిగులదగ్గు పగటియందునిద్ర యిట్టిలక్షణములుగలది దధికాసయని యెరుంగవలయు.

శ్లేష్మజిహ్వకకాస లక్షణము.

శ్లో॥ జిహ్వాచాపిసమండలా సపిటికాదేహేచకండూర్భవేత్ ।
తిక్తశ్లేష్మవివర్ణశీర్ణ తనుతాపీడాహ్యసంభాషితా ।
నిర్నిద్రత్వమహర్నిశంచ చలతాకర్ణేచబాధిర్యకం ।
ఏతచ్ఛ్లేష్మకజిహ్వకస్తు గదితశ్చైషహ్యసాధ్యోభవేత్ ॥

తా॥ నాలుకయందుదద్దులు పక్కులు శరీరము వీటియందు దురద కఫము వగరుగవెడలుట శరీరము వివర్ణముగను శిథిలముగను నుండుట మాటలాడుటకు శక్తిలేకయుండుట నిద్రావిహీనత రాత్రింబగలుదిరుగులాడుట చెవులు వినబడకయుండుట యిట్టిలక్షణములుగలది శ్లేష్మజిహ్వక కాసయని యెరుంగవలయు.

కంఠజిహ్వకకాస లక్షణము.

శ్లో॥ గరళజిహ్వకాశ్లేష్మా వాంతిర్మూర్ఛాపరిశ్రమః ।
నిద్రాభంగోవిహారశ్చ కంఠజిహ్వకలక్షణం ॥

తా॥ నాలుకవిషముతో సమానముగయుండుట దగ్గు వాంతి మూర్ఛ బడలిక నిద్రావిహీనత తిరుగుచుండుట యిట్టిలక్షణములుగలది కంఠజిహ్వకకాసయని యెరుంగవలయు.



ఉపజిహ్వకకాస లక్షణము.

శ్లో॥ జిహ్వోపరితథాజిహ్వా స్యన్నక్షీణ స్తథైవచ ।
రాత్రౌశ్లేష్మప్రకోపశ్చా ప్యుపజిహ్వకలక్షణం ॥

తా॥ నాలుకపై నాలుక మొలిచినట్లుండుట అన్నము భుజించుటకు శక్తిలేకయుండుట రాత్రులయందు మిగులదగ్గు యిట్టిలక్షణములుగలది ఉపజిహ్వక కాసయని యెరుంగవలయు.

జిహ్వకకాస లక్షణము.

శ్లో॥ శ్లేష్మలేపశ్చజిహ్వాయాః క్షీణవాక్యకృశతాతథా ।
నిద్రాహానిర్నిశిశ్లేష్మా జిహ్వకాసస్యలక్షణం ॥

తా॥ నాలుక కఫముచే లేపనముచేయబడినటులనుండుట మాట్లాడుటకు శక్తిలేకయుండుట శరీరకృశత్వము నిద్రావిహీనత రాత్రులయందు దగ్గు యిట్టిలక్షణములుగలది జిహ్వకకాసయని యెరుంగవలయు.

ఊర్ధ్వకాస లక్షణము.

శ్లో॥ ఆకర్షణంచతీవ్రేణ వాయునాశ్లేష్మణ స్తథా ।
మహామేఘాశ్శ్వాసవస్యు రూర్ధ్వశ్లేష్మప్రపీడితే ॥

తా॥ తీవ్రమగు వాతముచే శ్లేష్మము ఆకర్షింపబడుట అనగా వూర్ధ్వశ్వాసమబ్బువేసియుండునపుడు మిగుల వుబ్బసము యిట్టిలక్షణములుగలది వూర్ధ్వకాసయని యెరుంగవలయు.

శ్లేష్మభంగకాస లక్షణము.

శ్లో॥ ఆవికఃశ్లేష్మలఃకంఠా దంగేపీతంచనేత్రయోః ।
భాదిర్యంశ్లేష్మణాప్రోక్తం భ్రమమూర్ఛాశ్రమక్లమాః ।
స్యాద్రూపంశ్లేష్మలాజిహ్వా శ్లేష్మభంగస్యలక్షణమ్ ॥

తా॥ కంఠమునుండి మేక నోటియందుకారెడు తెమడవలె తెమడవెడలుట శరీరము కన్నులు పచ్చగనుండుట శ్లేష్మప్రకోపమువలన చెవుడు తబ్బిబ్బుమాటలు మూర్ఛ శ్రమ ఆయాసము నాలుక శ్లేష్మముతో గూడియుండుట యిట్టిలక్షణములుగలది శ్లేష్మభంగకాసయని యెరుంగవలయు.

## క్షతకాస లక్షణము.

శ్లో॥ అత్యర్థం తోఽప్యనాకారో ప్యంగవైకల్యదుఃఖితా ।
కంఠాశ్చదేహపాండుశ్చ శ్లేష్మక్షతస్యలక్షణమ్ ॥

తా॥ ఉలికిపడుట ఆకారముచెడుట అంగములయందుపీడ శరీరమునందు దురద పాండువర్ణము యిట్టిలక్షణములుగలది క్షతకాసయని యెరుంగవలయు.

## వాతకాసలకు దశమూలకషాయము.

శ్లో॥ దశమూలీశృతావిశ్వా కాసహిక్కారుజాపహా ।
యవాగూదీపనీవృష్యా వాతరోగవినాశినీ ॥

తా॥ దశమూలములు శొంఠి వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన కాస హిక్క వీటిని నశింపంజేయు.

## పంచమూల కషాయము.

శ్లో॥ పంచమూలీకృతః క్వాథః పిప్పలీచూర్ణసంయుతః ।
రసాన్నమశ్నతో నిత్యం వాతకాసముదస్యతి ॥

తా॥ పంచమూలములు (ముయ్యాకుపొన్న కోలపొన్న ములక-వాకుడు-పల్లేరు) వీటివేళ్ళను సమముగనైచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొని రసమన్నముభుజించిన వాతకాస నివర్తించు.

## పిత్తకాసలకు సింహాస్యాదికషాయము.

శ్లో॥ సింహాస్యామృతసింహీనాం క్వాథంమధుయుతంతథా ।
పిబేత్సపిత్తకఫజే కాసేశ్వాసేజ్వరేక్షయే ॥

తా॥ అడ్డరసము తిప్పతీగె వాకుడు వీటిని కషాయముబెట్టి తేనెజేర్చి పుచ్చుకొనిన పిత్త కఫ జనిత కాస పుబ్బసము జ్వరము క్షయ వీటిని నశింపంజేయు.

## బలాది కషాయము.

శ్లో॥ బలాద్విబృహతీద్రాక్షా వాసాభిఃక్వథితంజలం ।
పిత్తకాసాపహంపేయం శర్కరామధుయోజితం ॥

తా॥ చిట్టాముట్టివేరు వాకుడు ములక ద్రాక్ష అడ్డసరము వీటిని సమముగనైచి కషాయముబెట్టి అందు చక్కెర తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తకాస నివర్తించు.



## సట్యాది కషాయము.

శ్లో॥ సఠీహ్రీబేరబృహతీ శర్కరావిశ్వభేషజం ।
పక్త్వారసంపిబేత్పూతం సఘృతంపిత్తకాసనుత్ ॥

తా॥ కచ్చూరములు కురువేరు వాకుడు శొంఠి వీటిని సమముగనైచి కషాయముబెట్టి అందు నెయ్యి చక్కెర చేర్చిపుచ్చుకొనిన పిత్తకాస నివర్తించు.

## సట్యాదికషాయము మతాంతరము.

శ్లో॥ సఠీద్విపంచమూలస్య పిప్పలీద్రాక్షయోస్తథా ।
కషాయేణశృతంక్షీరం పిబేత్సమధుశర్కరం ॥

తా॥ కచ్చూరములు దశమూలములు పిప్పలి ద్రాక్ష వీటిని సమముగనైచి కషాయముబెట్టి అందుపాలు తేనె శర్కరవైచి పుచ్చుకొనిన కాసలు నివర్తించు.

## కంటకార్యాది కషాయము.

శ్లో॥ కంటకారీయుగద్రాక్షా వాసాకచ్చూరవాలకైః ।
నాగరేణచపిప్పల్యా క్వథితంసలిలంపిబేత్ ।
శర్కరామధుసంయుక్తం పిత్తకాసహరంపరం ॥

తా॥ వాకుడు ములక ద్రాక్ష అడ్డరసము కచ్చూరములు కురువేరు శొంఠి పిప్పళ్ళు వీటిని కషాయముబెట్టి అందు శర్కర తేనె చేర్చిపుచ్చుకొనిన పిత్తకాస నివర్తించు.

## పిప్పల్యాది కషాయము.

శ్లో॥ పిప్పలీకట్ఫలంశుంఠీ శృంగిభార్గీతథోషణం ।
కారకంకంటకారిశ్చ సింధువారోయవానికా ।
చిత్రకోవాసకశ్చైషాం కషాయంవిధివత్కృతం ।
కఫకాసవినాశాయపిబేత్కృష్ణారజోయుతం ॥

తా॥ పిప్పలి కాయఫలము శొంఠి అతివస గంటుభారంగి మిరియాలు వోమము వాకుడు వావిలి అజామోదము చిత్రమూలము అడ్డసరము వీటిని సమముగనైచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన కఫకాసము నివర్తించు.

## భార్గ్యాది కషాయము.

శ్లో॥ భార్గీసనాగరాసింహీ కులిత్థంమూలకంతథా ।
పిబేత్పిప్పలిచూర్ణేన కాసశ్వాసంవ్యపోహతి ॥

తా॥ గంటుభారంగి శొంఠి వాకుడు వులవచెట్టువేరు వీటిని కషాయముబెట్టి పిప్పలిచూర్ణము చేర్చిపుచ్చుకొనిన కాసశ్వాసలు మానును.

## కులిత్థాది కషాయము.

శ్లో॥ కులిత్థంకంటకారీచ తథాబ్రాహ్మణయష్టికా ।
శుంఠీసురభీసంయుక్తః కాసశ్వాసజ్వరాపహాః ॥

తా॥ వులవలు వాకుడు గంటుభారంగి శొంఠి ఆందుగ వీటిని సమముగవైచి కషాయముబెట్టి పుచ్చుకొనిన కాస శ్వాసలు మానును.

## పుష్కరాది కషాయము.

శ్లో॥ పౌష్కరంకట్ఫలంభార్గీ విశ్వాపిప్పలిసాధితం ।
పిబేత్క్వథంకఫోద్రేకే కాసేశ్వాసేచహృద్గదే ॥

తా॥ పుష్కరమూలము కాయఫలము గంటుభారంగి శొంఠి పిప్పలి వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన కఫోద్రిక్తమగు కాస శ్వాస హృద్రోగము యివి మానును.

## గురుపంచమూలీ కషాయము.

శ్లో॥ అంతఃపరంకోమలవాణి కాసశ్వాసప్రతీకారముదీరయామి ।
నిహంతికాసంగురుపంచమూలీ కృతఃకషాయశ్చపలాసహాయః ॥

తా॥ కోమలమగు వాక్కుగల ఓచంద్రకళా! యికమీదట కాసశ్వాసలు నివర్తించుటకై చికిత్సనుచెప్పెద. గురుపంచమూలీయొక్క కషాయము పిప్పలి చూర్ణ సహితముగ సేవించిన కాస శ్వాసలు నివర్తించు.

## వాసాది కషాయము.

శ్లో॥ వాసాహరిద్రాధనికాగుడూచీ భార్గీకణాపౌష్కరరింగణీనాం ।
క్వాథేనమారీచరజోన్వితేన కాసఃక్షయంయాతినకస్యపుంసః ॥

తా॥ అడ్డసరము మానిపసపు ధనియాలు తిప్పతీగ గంటుభారంగి పిప్పళ్ళు పుష్కరమూలము వాకుడు వీనిని సమముగవైచి కషాయముబెట్టి మిరియాలచూర్ణము వైచి పుచ్చుకొనిన కాసనివర్తించు.



## కాసలకు రుద్రపర్పటీరసము.

శ్లో॥ శుద్ధసూతంద్విధాగంధంసం మర్ద్యైషాంద్రవైఃపునః। వాతారి
రార్ద్రిశంశృంగీ కాకమాచ్యాదికర్ణికా॥ దినైకంమర్దయేత్ఖల్వే
పాచయేత్పర్పటీంతథా । ద్వయోఃపాదం మృతంతామ్రం
క్షిప్త్వామృద్వగ్నినాపచేత్ । రక్తవర్ణంభవేద్యావత్తావత్పా
చ్యంప్రచాలయేత్ । ప్రక్షిపేత్కదళీపత్రే స్థాప్యస్నిగ్ధ పుటే
పునః। ఆచ్ఛాద్యతేనయోగేన హ్యాధశోర్ధ్వంచగోమయం।
దగ్ధంవిచూర్ణయేత్పశ్చా చూర్ణపాదంవిషంక్షిపేత్ । రుద్ర
పర్పటికాహ్యేషా దేయాగుంజాద్వయంద్వయం। చూర్ణితం
కటునిర్గుండ్యా మూలనిష్కద్వయంపిబేత్ । భంగరాజరసేనై
వలిహేద్వామధునాసహ । వాతకాసంనిహంత్యాశు సర్వథై
వనసంశయః ॥

తా॥ శుద్ధిచేసిన పాదరసము 1 భాగము గంధకము 2 భాగములు వీటిని ఖల్వమునందునిచి ఆముదపువేరు అల్లము కర్కాటకశృంగి కాచి తక్కాలి వీటిరసములచే ప్రత్యేకముగ 1 దినము మర్దించి పిదప రసగంధకములకు చతుర్థాంశము తామ్రభస్మముచేర్చి మందాగ్నిచే పచనజేయునపుడు రక్తవర్ణముగ కనుబడినతోడనే పేడమీద అరటిఆకుపరిచి అందుమీద ఔషధమునుబోసి నెరిపి దానిపై మరల అరటిఆకుపరచి అందుపైపేడమూసి చల్లారినపిదప ఔషధమునుదీసి చూర్ణించి ఔషధమునకు చతుర్థాంశమును శుద్ధిజేసిననాభిచేర్చినూరి 2 గుంజములయెత్తు అనుపానయుక్తముగ సేవించి పిదప కటునిర్గుండిమూలచూర్ణము $\frac{1}{2}$ తులముగాని గుంటగలిజేరురసముగాని తేనెచేర్చి సేవించిన సర్వవాతకాసలు నివర్తించు.

## భూతాంకుశ రసము.

శ్లో॥ శుద్ధసూతస్యభాగైకం ద్విభాగంశుద్ధగంధకం । భాగత్రయం
మృతంతామ్రం మరీచం దశభాగికం । మృతాభ్రస్య చతు
ర్భాగం భాగమేకంవిషంక్షిపేత్ । భూతాంకుశస్యభాగైకం
సర్వమామ్లేనమర్దయేత్ । రసోభూతాంకుశోనామ మాషై
కోవాతకాసజిత్ । అనుపానంలిహేత్క్షౌద్రం భిభీతకఫలత్వచః॥

తా॥ శుద్ధిజేసినరసము 1 భాగము శుద్ధగంధకము 2 భాగములు తామ్రభస్మము 3 భాగములు మిరియాలు 10 భాగములు అభ్రకభస్మము 4 భాగములు నాభి 1 భాగము భూతాంకుశరసము 1 భాగము వీటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముచే మద్దించి కరాటమునందునిచి 1 మాషమాత్రమవుషధమును తాడికాయచూర్ణము తేనెయీ అనుపానమునందు 1 మాసము సేవించిన వాతకాస నివర్తించు.

## పిత్తకాస రసము.

శ్లో॥ భస్మతామ్రాభ్రతీక్ష్ణానాం కాసమర్దపరీరసైః ।
మునిజైర్శ్వేతశామ్లేన దినమర్దేతుపీడితం ॥
నిష్కార్థంపిత్తకాసార్తో భక్షయేన్నాత్రసంశయః ॥

తా॥ తామ్రభస్మము అభ్రకభస్మము కాంతభస్మము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి కసివింద పిల్లపీచర అగసి ఆమ్లవేతసము వీటిరసములు మద్యము వీటిచేప్రత్యేకము వొక్కొకదినముమర్దించి అర్ధనిష్కముపంతున 2 మాసములుసేవించిన పిత్తకాస నిర్తించు.

## తారేశ్వర రసము.

శ్లో॥ రసపాదంమృతంతారం శిలాతాప్యంచతుర్గుణం । వాసాచేక్షురసాభ్యాంచ మర్దయేత్ప్రహారద్వయం।ద్వియామంవాలుకాయంత్రే స్వేద్యమాదాయ చూర్ణయేత్ । గుంజాద్వయం నిహంత్యాశు కాసంక్షుతభవంధ్రువం । రసస్తారేశ్వరోనామ హానుపానంచకథ్యతే।దాడిమంత్రిఫలావ్యోషంత్రయాణాంచ సమంగుడం।చూర్ణితంభక్షయేత్కర్షం క్షుతకాసాపనుత్తయే॥

తా॥ శుద్ధిచేసినపాదరసము 1 భాగము రజితభస్మము $\frac{1}{4}$ భాగము మనుశిల $\frac{1}{2}$ భాగము సువర్ణమాక్షికభస్మము 4 భాగములు వీటిని ఖల్వమునందునిచి అడ్డసరము చెరకు వీటిరసములచే 2 యామములుమర్దించి పదప కాచకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 2 యామములువండి సాంగశీతలమునదీసి మరలచూర్ణించి దాడింబ త్రిఫలములు త్రికటుకములు వీటిని సమముగచూర్ణించి చూర్ణమునకు సమముగ బెల్లము చేర్చిచే 1 తులము చూర్ణమునందు 2 గురిగింజలెత్తు ఔషధమునుజేర్చి సేవించిన క్షుతకాసలు మానును.



## సూర్య రసము.

శ్లో॥ రసమేకం ద్విధాగంధం త్రితాప్యంపంచతాళకం । సర్వంశుద్ధం విచూర్ణ్యాథ చతుర్భాగమృతాభ్రకం।వచాకుష్ఠహరిద్రాగ్ని టంకణం సైంధవంవిషం । సపాఠా లాంగలీవ్యోషం సర్వం ప్రత్యేకకర్షకం । భావితంభృంగిసారేణ దినైకంతంచభక్షయేత్ ।మాసస్సూర్యరసోనామ హిక్కావైస్వర్యకాసజిత్ । అష్టగుంజా మితంభక్ష్యం విఖ్యాతా రసపర్పటీ । త్రికంటమూలశుంఠీచ హ్యజాక్షీరసమోదకం।క్షీరావశిష్టంతంక్వాథం సకణంపాయయేన్నిశి ॥

తా॥ శుద్ధిచేసిన పాదరసము 1 భాగము గంధకము 2 భాగములు సువర్ణమాక్షికము 3 భాగములు తాళకము 5 భాగములు అభ్రకభస్మము 4 భాగములు వస చెంగల్వకోష్టు మానిపసపు చిత్రమూలము పేల్చినవెలిగారము సైంధవలవణము వసనాభి అగలుశొంఠి నీటిపిప్పలి శొంఠి పిప్పలి మిరియాలు వీటిని ప్రత్యేకము కర్షప్రమాణము చేర్చి చూర్ణించి వీటినన్నియు భృంగరాజరసమున 1 దినము మర్దించి కరాటమునందునిచి 1 మాషప్రమాణము 1 మాసము సేవించిన యెక్కిళ్లు స్వరభంగకాస యివి నశించు. మరియు మేకపాలు పాలకుసమము వుదకముజేర్చి అందు పల్లేరువేళ్లు శొంఠి వైచి పాలు మిగులనటులకాచి వడియగట్టి పిప్పలిచూర్ణముచేర్చి 8 గురిగింజలప్రమాణము రసపర్పటినిచేర్చి రాత్రియందుసేవించిన కాసలు నివర్తించు.

## కాసవిధూనన రసము.

శ్లో॥ రసభాగోభవేదేకోద్వౌ భాగౌగంధకస్యచ ।
యవక్షారంత్రిభాగం స్యాద్రుచకంచచతుర్గుణం ।
మరీచంపంచభాగంస్యా చ్ఛుద్ధంరసవిమర్దితం ।
కాసంపంచవిధంహన్యా చ్ఛ్వాసంపంచవిధంహరేత్ ॥

తా॥ శుద్ధిచేసినరసము 1 భాగము గంధకము 2 భాగములు యవక్షారము 3 భాగములు పాదిరిలవణము 4 భాగములు మిరియాలు 5 భాగములు వీటినిజేర్చి అల్లపురసముతో మర్దించి పుచ్చుకొనిన పంచవిధకాసలు పంచవిధశ్వాసలు మానును.

## హేమగర్భపోటలీరసము.

శ్లో॥ రసస్యభాగాశ్చత్వార స్తావంతఃకనకస్యచ । తయోశ్చపిష్టి

కాంకృత్వా గంధోద్వాదశభాగికః । కుర్యాత్కజ్జలికాం తేషాం ముక్తాభాగాశ్చషోడశ । శతుర్వింశచ్ఛశంఖస్యభాగై కంటంకణస్యచ ఏకత్రమర్దయేత్సర్వంపక్వనింబూకజై రసైః । కృత్వాతేషాం తతోగోలం మూషాసంపుట కేన్యసేత్ । ముద్రాందత్వాతతోహస్తమాత్రేగర్తేచగోమయైః । పుటేద్గజపుటేనైవ స్వాంగశీతంసముద్ధరేత్ । పిష్ట్వాగుంజాచతుర్మానం దద్యాద్గవ్యాజ్యసంయుతం । ఏకోనత్రింశమన్మామరిచైస్సహదీయతే। రాజతేమృన్మయేపాత్రే కాచజేవావలేహయేత్ । లోకనాధ సమంపథ్యం కుర్యాచ్ఛుచి తమానసః । కాసేశ్వాసేక్షయేవాతే కఫగ్రహణికాగదే। అతిసారేప్రయోక్తవ్యా పోటలీహేమగర్భికా॥

తా॥ శుద్ధిజేసినరసము 4 భాగములు స్వర్ణచూర్ణము 4 భాగములు యివి 2 ను భాగుగమర్దించి పాదరసమునకు 12 భాగములు గంధకముచేర్చినూరి కజ్జలిజేసి పిదప రసమునకు 16 భాగములు ముత్యాలు కంఖభస్మము 24 భాగములు వెలిగారము 1 భాగము వీటినన్నియు నేకముగజేర్చి నిమ్మపండ్లరసమున మర్దించి వుంటజేసి మూస యందునిచి చీలజేసి ఆవుపేడపిడకలతో గజపుటంబిడి చల్లారిన పిదప దీసి చూర్ణించి 4 గుంజముల ప్రమాణము 29 మిరియాలచూర్ణముతోచేర్చి ఆవునేతితో సేవించి లోకనాధరసమునందుజెప్పిన పథ్యమునుజేసిన కాస శ్వాస క్షయ వాతము కఫము సంగ్రహణి అతిసారము యివియన్నియు నశించు.

## పర్పటీరసము.

శ్లో॥ భాగారసస్యద్వావేకోద్వావేకోలోహభస్మనః । ఏతద్ద్రుతేద్రవీభూతం మృద్వగ్నౌకదలీదళే । పాతయేద్గోమయగతే తస్యోపరియోజయేత్ । తతఃపిష్ట్వాద్రవైరేభిర్మర్దయేత్సప్తధాపృథక్ । భార్గీశుంఠీ మునివరా జయానిర్గుండి కాద్రిభిః । వ్యోషవాసకకన్యార్ద్రిభి శ్శుష్కైఃపుటేల్లఘు । అగంధఖర్పరోనామ్నా పర్పటీతిరసోభవేత్ । సర్వరోగ హారశ్శైవైస్సైవరనుపానైర్ద్వివమాషతః । తాంబూలపత్రసహితః కాసశ్వాసహారకః । పక్వణమ్నరసాక్వాథో ఽనుపానంవాసగోజలం॥



తా॥ పాదరసము 12 భాగములు లోహభస్మము 12 భాగములు వీటినన్నిటిని మందాగ్నిలో పచనజేసి ద్రవించిన పిదప పేడపై అరటిఆకువరిచి దానిపై ఔషధమునువైచి నెరిపి దానిపై అరిటాకుపరిచి మరల దానిపై పేడమూసి చల్లారిన పిదప భారంగి శొంఠి పుండరీకము కరక వావిలి మిరియాలు పిప్పళ్ళు అడ్డసరము కలుబంద అల్లము వీటికషాయముతోమర్దించి యెండించి లఘుపుటంబిడిన దీనిని అగంధ ఖర్పరనామరసమనియును పర్పటీరసమనియును వచించెదరు. దానిని 2 మాషముల ప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన సర్వరోగములు తమలపాకులతో గాని లేక తులసి కషాయమునందు పిప్పలి చూర్ణయుక్తముగగాని లేక గోమూత్రముతోగాని పుచ్చుకొనిన కాస శ్వాసలు యివియన్నియు నివర్తించు.

## తామ్రపర్పటీరసము.

శ్లో॥ మృతంతామ్రంత్రిభాగంచ రసంగంధంచతత్సమం । భాగమేకం వత్సనాభం కజ్జలీంఖల్వ మధ్యగాం । గోఘృతేన కృతం కల్కంలోహపాత్రేవి పాచయేత్ । ఘాలయేదర్కపత్రేస్థ పర్పటీరససిద్ధయే । గుంజాద్వయంత్రయంచైవ పిప్పలీమధుసంయుతం।త్రిస్సప్తరాత్రయోగేన రోగరాజంచనాశయేత్ । ఆర్ద్రికస్యరసేనైవ సన్నిపాతం నియచ్ఛతి । త్రిఫలాఖండసంయుక్తం సర్వపాండుంవినాశయేత్ । వాతారితైలసంయుక్తం సర్వశూలనివారణం । కుమారీరసయోగేన వాతపిత్తోపశాంతయే । వాకుచీరససంయుక్తం సర్వదద్రువినాశనం। త్రిఫలామధుసంయుక్తం సర్వమేహనివారణం । ఖదిరక్వాథపానేన కుష్ఠాష్టాదశనాశనం। మంథానభైరవేణోక్తాలోకానాంహితకామ్యయా ॥

తా॥ తామ్రభస్మము పాదరసము గంధకము యివిప్రత్యేకము 3 భాగములు వత్సనాభి1 భాగము వీటినన్నియు అవునేతితోనూరి కజ్జలిజేసి పిదప మర్దించి యినపపాత్రలోవైచి నిప్పులమీదనునిచి పక్వముజేసి జిల్లేడుఆకులపైపోసిన పర్పటీరసమనంబడు. దానిని 2 గుంజములుమొదలు 3 గుంజములయెత్తువరకు పిప్పలిచూర్ణము తేనె వీటితోకలిపి 21 దినము సేవించిన రాజయక్ష్మ అల్లపురసముతో సేవించిన సన్నిపాతము త్రిఫలచూర్ణము ఖండశర్కరతోసేవించిన సర్వపాండువులు ఆముదముతో సేవించిన శూలము కలుబందరసముతో సేవించిన వాతపిత్తము బావంచిరసముతోసేవించిన సర్వ

దద్రురోగములు త్రిఫలచూర్ణమునందు మధుయుక్తముగ సేవించిన సర్వమేహములుచంద్రకషాయముతో సేవించిన అష్టాదశకుష్ఠువులు యిటుల అనుపానభేదములచే సేవించిన యివియన్నియు నశించు. దీనిని (మంథానభైరవుడు లోకహితార్థముకొరకై పచించె.)

హేమగర్భపోటలీరసము - రెండవప్రకారము.

శ్లో॥ శుద్ధసూతంపలంచైకం పాదాంశం శుద్ధహేమకం।శుద్ధగంధస్య
మాషైకం ప్రతికర్షేణయోజయేత్ ।త్రయమేకత్రకుర్వీత శ్లక్ష్ణ
చూర్ణంచకారయేత్ ।సుదృఢంబంధయేద్వస్త్రే బహిస్సూతం
సమంబలిం।వస్త్రంగృహీత్వాగుటికాతదంతర్బంధయేత్పునః।
శరావసంపుటేన్యస్య ముఖేముద్రాంచ కారయేత్ । భూమి
సంపుటగంకృత్వా భూధరాఖ్యేపచేత్పుటే । సాంగశీతంసము
ద్ధృత్యాశ్యజేజీర్ణంచగంధకం।పునస్సంచూర్ణ్యగుటికాసుదృఢం
బంధయేద్భిషక్ । తయాబహిర్బలిందత్వా భూధరాఖ్యేపునః
పచేత్ । ఏవందత్వామునిపుటంరసస్స్యాద్ధేమగర్భకః । శ్వాస
కాసేషుసర్వేషు శూలేషువిహితస్తథా ॥

తా॥ శుద్ధపాదరసము 4 తులములు శుద్ధబంగారుచూర్ణము 1 తులము శుద్ధగంధకము 1 మాషము వీటినన్నియు చేర్చి చూర్ణించి ఘట్టివస్త్రమునందు మూటకట్టి పాదరసమునకు సమము గంధకమును వస్త్రిముపరిచి అందుపైనునిచి మరల మూటకట్టి దానిపై నూలుచుట్టి పిదప శరావసంపుటమునందునిచి నోటికి ముద్రజేసి భూమియందు పల్లముదీసి నాపల్లమునందు శరావమునునిచి దానిపైకొంచము మన్నుతోమూసి దానిపై అగ్నియిచ్చి భూధరపుటంబిడి స్వాంగశీతలమునదీసి కాలిన గంధకమునుతీసి పారవైచి మరల అందుండు ఔషధమునునూరి పైజెప్పిన ప్రకారముగ 7 మార్లు పుటంబిడిన హేమగర్భపోటలీరసమనంబడు. దీనిని అనుపానయుక్తముగ సేవించిన దగ్గు వుబ్బసము శూల యివియన్నియునశించు.

కాసకేసరీ రసము.

శ్లో॥ దరదంమరిచంముస్తం టంకణంచవిషంసమం ।
జంబీరాద్భిశ్చసంమర్ద్య కుర్యాన్ముద్గనిభాంవటీం ।
ఆర్ద్రికస్వరసేనైవ కాసంవ్యపోహతి ॥



తా॥ ఇంగిలీకము మిరియాలు తుంగముస్తలు వెలిగారము నాభి వీటినన్నియు సమభాగములుగ నిమ్మపండ్లరసముతోనూరి పెసరగింజలంతమాత్రలు జేసి అల్లపురసముతో సేవించిన కాస శ్వాస యివినశించు.

నీలకంఠ రసము.

శ్లో॥ సూతకంగంధకంలోహం విషంచిత్రకపత్రకం । వరాంగంరేణు
కాముస్తా గ్రంధికంనాగకేసరమ్। ఫలత్రికంత్రికటుకం శుల్బం
తుల్యంతథైవచ।ఏతానిసమభాగాని గుడోద్విగుణముచ్యతే।
సంమర్ద్యంగుటికాంకృత్వా భక్షయేచ్చణమాత్రకం । కాసే
శ్వాసేతథాగుల్మే ప్రమేహే విషమజ్వరే । మూత్రకృచ్ఛ్రే
మూఢగర్భే వాతరోగేచ దారుణే । నీలకంఠ రసోనామ్నా
శంభునాసిర్మితిస్స్వయం ॥

తా॥ రసము గంధకము లోహభస్మము నాభి చిత్రమూలము లవంగములు లవంగపత్రి రేణుకలు తుంగముస్తలు మోడి నాగకేసరములు కరక తాడి వుశిరికలు శొంఠి మిరియాలు పిప్పళ్లు తామ్రభస్మము యివియన్నియు సమభాగము వీటికి రెండింతలు బెల్లముచేర్చి మర్దించి శనగగింజలంత మాత్రలుజేసి సేవించిన కాస శ్వాస గుల్మము ప్రమేహము విషమజ్వరము మూత్రకృఛ్రము మూఢగర్భము వాతరోగము యివియన్నియు నశించు. (ఇదియ శంభునిచే జెప్పంబడిన నీలకంఠరసమనంబడు.)

లోకనాధపోటలీ రసము.

శ్లో॥ కృత్వాజంభ రసేనగంధ రసయోస్త తుల్యతామ్రావృతం ।
గోలంలావణ యంత్రగర్భ నిహితం రుద్ధ్వాపచేత్తంశనైః ।
యామాసష్టకపర్దజేన సకలంతుల్యేన తద్భస్మనా । యుక్తం
చిత్రకవారిణాలఘు తరంపిష్ట్వాపుటం దాపయేత్ । సంశుద్ధా
మితిపోటలీంసహ విషంమారీచచూర్ణేనతాం। మృద్వీయాదితి
లోకనాధ విధినాదార్బల్య కాసాదిషు । శోఫామానిలగుల్మ
శూల కసనశ్వాసగ్రహణ్యర్శసీ । ప్రౌఢేయక్ష్మణిపాండురోగ
సహితేసంతాపమాంద్యారుచౌ ॥

తా॥ గంధకము పాదరసము వీటిని సమభాగములుగ శేర్చి,నిమ్మపండ్లరసముతో మర్దించి కజ్జలిజేసి కజ్జలికి సమమెత్తు తామ్రిముతో డబ్బిచేసి అందుఔషధము

నునిచి మూతవైచి పిదప కుండయందర్ధభాగము వుప్పుబోసి అందుపై డబ్బినునిచి మరల కుండనోటికిసమముగ వుప్పుబోసి కుండకు మూతమూసి చీలమన్నుజేసి 8 యామములు అగ్నియందు పచనజేసి స్వాంగశీతలమునదీసి ఆడబ్బిలో ఔషధమును దానికిసమము గవ్వలభస్మముజేర్చి చిత్రమూలగసముతో నూరి పుటంబిడి చల్లారినపిదపదీసి అందు నాభి మిరియాల చూర్ణముచేర్చి చూర్ణించి లోకనాథరసమువలెనే సేవించిన దుర్బలత్వము కృశత్వము వాపు ఆమ్లవాతము గుల్మము శూల కాస వుబ్బసము సంగ్రహణి అర్శస్సు క్షయ పాండు సంతాపము అగ్నిమాంద్యము అరుచి వీటిని నశింపంజేయు.

## అమృతార్ణవ రసము.

శ్లో॥ పారదంగంధకంశుద్ధం మృతలోహంచటంకణం।
రాస్నావిడంగత్రిఫలా దేవదారుకటుత్రయం।
అమృతాసద్మకంక్షౌద్రం విషంతుల్యాంశచూర్ణితం।
త్రిగుంజంసర్వకాసార్తో సేవయేదమృతార్ణవం॥

తా॥ రసము గంధకము లోహభస్మము వెలిగారము రాస్న వాయువిళంగములు కరక తాండ్ర వుశిరికలు దేవదారు శొంఠి మిరియాలు పిప్పళ్లు తిప్పతీగ తామరకాడలు నాభి వీటినన్నియు సమభాగములుగచేర్చి చూర్ణించి 3 గుంజములయెత్తు తేనెతో సేవించిన సర్వకాసలు మానును. దీనిని (అమృతార్ణవమనియెదరు.)

## అగ్ని రసము.

శ్లో॥ రసగంధకపిప్పల్యో హరీతక్యాక్షవాసకః।
యష్టిస్సమంగుడంచూర్ణం బబ్బూలక్వాథభావితం।
ఏకవింశతివారేణ శోషయిత్వావిచూర్ణయేత్।
భక్షయేన్మధునాహంతి కాసమగ్నిరసోహ్వయం॥

తా॥ రసము గంధకము పిప్పలి కరక తాండ్ర అడ్డసరము అతిమధురము వీటి నన్నియు సమభాగములుగ చూర్ణించి బెల్లమువైచినూరి నల్లతుమ్మపట్టకషాయముతో 21 భావనజేసి మాత్రలుజేసి యెండించి తేనెతోసేవించిన కాసనశించు. దీనిని (అగ్ని రసమనియెదరు.)

## రసయోగాగ్ని కుమారరసము.

శ్లో॥ సమానంగంధకరసం తదర్ధంసత్సనాభకం।రసతుల్యంతామ్ర
భస్మ ఖల్వేనిక్షిప్యమర్దయేత్ । హంసపాదిరసేనైవగుటికాం



కారయేత్తతః । కాచకుప్యాంవినిక్షిప్య వాలుకాయంత్రి
కేపచేత్ । స్వాంగశీతలముద్ధృత్య పునఃఖల్వేచమర్దయేత్ ।
వహ్నిత్రికటుకీధూర్తః సమంచార్ద్రికవారిణా। గుంజామాత్రం
పదాతవ్యః మందాగ్నౌసన్నిపాతకే । అయమగ్నికుమారస్తు
కాసశ్వాసక గుల్మనుత్ । ధనుర్వాతే త్వజీర్ణేచ శూలేచ
క్షయకాసకే ॥

తా॥ శుద్ధిచేసినరసము శుద్ధిచేసిన గంధకము యివి సమము వీటిలోసగము వత్స నాభి రసమునకుసమంతామ్రభస్మము వీటిని ఖల్వమునందువైచి హంసపాదిరసముచె మర్దించి ఘుటికలుచేసి వాలుకాయంత్రమున 12, యామములువండి స్వాంగశీతలమున దీసి ఔషదమునకుసమం చిత్రమూలము త్రికటుకచూర్ణము నల్లవుమ్మెత్తవిత్తుల చూర్ణముచేర్చి మరల మర్దించి గుంజామాత్రము అల్లపు రసముతోసేవించిన మందాగ్ని సన్నిపాతములు కాస శ్వాస గుల్మము ధనుర్వాతము అజీర్ణము శూలము క్షయ కాస యివియన్నియు నశించు.

## స్వయమగ్ని రసము.

శ్లో॥ శుద్ధసూతంద్విధాగంధంకుర్యాత్ఖల్వేచకజ్జలీం । తయోస్సమం
తీక్ష్ణచూర్ణం మర్దయేత్కన్యకాద్రవైః । ద్వియామాంతేకృ
తంగోళం తామ్రపాత్రేవినిక్షిపేత్ । ఆచ్ఛాద్యైరండపత్రేణ
యామాంతేప్యుష్ణతాంవ్రజేత్ । ధాన్యరాశౌ న్యసేత్పశ్చా
ద్వియామాంతేసముద్ధరేత్ । సంపేష్యగాలయేద్వస్త్రేసద్యో
వారితరంభవేత్ । త్రికటుత్రిఫలాచైవ జాతీఫల లవంగకం ।
ఏతేషాంనవభాగానాంసమంపూర్వోదితంభవేత్।సంచూర్ణ్య
లోడయేత్క్షౌద్రైర్భక్ష్యంనిష్కద్వయంతథా । స్వయమగ్ని
రసోనామా క్షయకాసనికృంతకః । ఇంద్రవారుణికామూలం
భృంగీకృష్ణా తిలైస్సహ । భక్షయేత్క్షయ కాసార్తో నిష్క
మాత్రంప్రశాంతయే ॥

తా॥ శుద్ధరసము 1 భాగము శుద్ధగంధకము 2 భాగములు వీటిని ఖల్వమునందు వైచి బాగుగమర్దించి దానికిసమం ఉక్కుభస్మముచేర్చి కలుబందరసముతో 2 యామములు మర్దించి ముద్దజేసి రాగిసంపుటములోనునిచి దానిపై ఆముదపాకులను

జుట్టి 1 యామమువరకునునిచిన వృష్ణంబగు. పిదపదానిని ధాన్యరాశియందు 2 యామములుగాని లేక 2 దినములుగాని వునిచి పిదప దానిని దీసి ఖల్వమునందువైచి మెత్తగ చూర్ణించి వస్త్రఘాలితముజేసి నీటిపైవైచిన తేలిన పిదప ఈ లోహచూర్ణమునకు సమము త్రికటుకములు త్రిఫలములు ఏలకులు జాజికాయ లవంగములు వీటినన్నియు చూర్ణించి కలిపి తేనెచేర్చి 2 నిష్కములచొప్పున సేవించినను లేక నిష్కముయెత్తు వెట్టిపుచ్చవేరు గుంటగలగర పిప్పళ్ళు నువ్వులు వీటియనుపానముతో సేవించినను క్షయకాసము హరించు.

## సర్వాంగ సుందరరసము.

శ్లో॥ శుద్ధసూతం విషంగంధం శుద్ధతాళకమాక్షికం । ఏతానిసమ
భాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్ । హంసపాదీ రసేనైవ
ద్వియామంమర్దయేద్దృఢం । కాచకుప్యాంనివేశ్యాథ వాలు
కాభిఃప్రపూరయేత్ ।సాంగశీతలముద్ధృత్యద్విగుంజంభక్షయే
త్సదా । చిప్పికాసం నిహంత్యాశు సర్వకాసంనియచ్ఛతి ।
సర్వాంగసుందరోహ్యేష రోగరాజనికృంతనః । దశభిర్మ
రిచైర్యుక్తాం పథ్యాంపిష్ట్వాంభసాతథా । నాభిజానాతికా
సంచ నిద్రాసుఖకరంపరం ॥

తా॥ రసము నాభి గంధకము తాళకము హేమమాక్షికము వీటినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిరసముతో 2 యామములు బాగుగమర్దించి గాజుకుప్పెలోనునిచి వాలుకాయంత్రమున 2 యామములు మృద్వగ్నితోవండి సాంగశీతలమునదీసి 10 మిరియాలు 1 కరక్కాయ వీటిని వుదకముతో నూరి ఈ అనుపానముతో 2 గుంజములయెత్తు సేవించిన చిప్పికాకాసము సర్వకాసలు క్షయరోగము యివి నివర్తించు.

## విజయభైరవ రసము.

శ్లో॥ రసభాగాభవేదేకో గంధకోద్విగుణోమతః । త్రిభాగాపిప్పలీ
గ్రాహ్యా చతుర్భాగాహరీతకీ। విభీతఃపంచభాగస్తు వాసాషడ్గు
ణికామతా । భార్జిసప్తగుణాగ్రాహ్యా శ్వేతచూర్ణంప్రకల్ప
యేత్। బర్బరక్వాథమాదాయ భావయేదేకవింశతి। విభీతకీ



ప్రమాణేన మధునాగుళికాక్రియా। ఏకైకాంభక్షయేత్ప్రాతః
కాసశ్వాసవినాశనీ।బ్రహ్మణానిర్మితోహ్యేషరసోవిజయభైరవః ॥

తా॥ శుద్ధిచేసినరసము 1 భాగము శుద్ధగంధకము 2 భాగములు పిప్పళ్ళు 3 భాగములు కరక్కాయలు 4 భాగములు తానికాయలబెరడు 5 భాగములు అడ్డసరపుయాకులు 6 భాగములు గంటుభారంగి 7 భాగములు వీటినన్నియు చూర్ణించి నూరి వావింటివేరుకషాయముతో 21 మార్లు భావనజేసి తానికాయలంత మాత్రలుజేసి యెండించి యందొకమాత్రచొప్పున ప్రాతఃకాలమున తేనె అనుపానముతోసేవించిన సర్వ కాసశ్వాసలు హరించు.

## త్రినేత్రక రసము.

శ్లో॥ భస్మతామ్రాభ్రతీక్ష్ణానాం కాసమర్దవరీరసైః ।
మునిజైశ్వేతసామ్లేన దినంమర్ద్యంసుపిండితం ।
నిష్కార్ధంపిత్తకాసార్తో సర్వకాసంనియచ్ఛతి ॥

తా॥ తామ్రభస్మము అభ్రకభస్మము వుక్కుభస్మము వీటినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి కసివింద పిల్లపీచరవేళ్ళు అగశిఆకు పుల్లప్రబ్బలి వీటి రసములతో ప్రత్యేకముగ వొక్కొకదినముమర్దించి 2 గురిగింజలంతగాని లేక అర్ధ నిష్కప్రమాణముగాని మాత్రలుజేసి యెండించి వొక్కొకమాత్రచొప్పున సేవించిన పైత్యకాసలు సర్వకాసలు హరించు.

## ఆమకాసమునకుచంద్రామృత రసము.

శ్లో॥ శుద్ధసూతామృతంగంధం నేపాళంచసమాంశకం ।
అర్కమూలకషాయేణ మర్దితంచత్రియామకం ।
డోలాయంత్రే యామమాత్రం పాచితంచసముద్ధరేత్ ।
గుంజామాత్రంప్రదాతవ్య మామకాసంనియచ్ఛతి ।
అయంచంద్రామృతోనామ చంద్రనాథేననిర్మితః ॥

తా॥ రసము నాభి గంధకము నేపాళములు వీటినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందునిచి జిల్లేడువేళ్ళ కషాయము 3 యామములు మర్దించి పిదప డోలాయంత్రమున నొకయామమువండి గురిగింజలంతమాత్రలుజేసి యెండించి యందొక్కొక్క మాత్రచొప్పున సేవించిన ఆమకాసము నివర్తించు.

## పాండుకాసకుకాససంహారభైరవ రసము.

శ్లో॥ మృతసూతంసమంచాభ్రం హింగుళంవిషతాళకం । తుల్యం తుల్యంఖల్వమధ్యే క్షిపేన్మర్ద్యందినద్వయం।హంసపాదికషాయేణ కుక్కుటీ పుటపాచితం । చూర్ణీకృతం చతత్సమ్య గ్మాషమాత్రంప్రదాపయేత్ । పాండుకాసవినాశస్స్యా త్సర్వకాసక్షయోభవేత్ ।శ్రీమద్గహననాథేన కాససంహారభైరవః । రసోయంనిర్మితోయత్నా ల్లోకరక్షణహేతవే ॥

తా॥ రసభస్మము అభ్రకభస్మము శుద్ధఇంగిలీకము శుద్ధనాభి తాళకము వీటిని సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాదియాకుకషాయముతో 2 దినములు మర్దించి కుక్కుటపుటంబిడి స్వాంగశీతలమునదీసి చూర్ణించి మినపగింజప్రమాణము పిప్పలి చూర్ణము తేనెచేర్చిసేవించిన పాండు కాస సర్వకాసలు నివర్తించు.

## శ్లేష్మజిహ్వకకాసమునకుశిలాతాళ రసము.

శ్లో॥ త్రికంటకరసైర్భావ్యం తాళకంచమనశ్శిలా।దినంవాసారసైః పిష్ట్వా వాలుకాయంత్రపాచితం। ద్వియామాంతేసముద్ధృత్య తత్తుల్యంచ కటుత్రయం । నిర్గుండీమూలచూర్ణంచ త్ర్యూషతుల్యంవిచూర్ణయేత్ । శిలాతాళ రసోనామ్నా మాషైకం శ్లేష్మజిహ్వకే । వైజయంతీజయాక్వాథ మాక్షికేనైవకాసజిత్ । త్రిశూలీమూలజక్వాథ త్రికటుస్స్యాచ్చకాసజిత్ ॥

తా॥ శుద్ధతాళకము శుద్ధమణిశిల వీటిని సమభాగములుగ ఖల్వమునందువైచి అడ్డసరపాకురసముతో 1 దినము మర్దించి పిదప పల్లేరుకషాయముతో 1 దినము భావనజేసి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 2 యామములువండి స్వాంగశీతలమువదీసి చూర్ణించి చూర్ణమునకుసమం త్రికటుచూర్ణము త్రికటుచూర్ణమునకు సమం వావిలివేళ్ళపట్టచూర్ణముచేర్చి మర్దించి మాషప్రమాణము ఔషధమును తక్కలికరక వీటికషాయమునందుచేర్చి తేనెవైచిపుచ్చుకొనినను లేక పల్లేరుకషాయమునందు శొంఠి పిప్పలి మిరియాలచూర్ణమువైచి ఈఅనుపానముతోగాని సేవించిన శ్లేష్మజిహ్వకకాస హరించు.

## చిత్రకాదిలేహ్యము.

శ్లో॥ చిత్రకంపిప్పలీమూలం వ్యోషంముస్తా దురాలభా।శఠీపుష్కరమూలంచ శ్రేయసీసురసావచా । భార్గీఛిన్నరుహారాస్నా



కర్కటాఖ్యాచకర్షికా । కల్కాగ్నిదగ్ధద్వితులం కషాయేపలవింశతిః । మత్స్యండికాయాదశవా సర్పిషః కుడవంపచేత్ । సిద్ధశీతే పృథక్క్షౌద్ర పిప్పలీ కుడవాన్వితం । చతుఃపలం తుగా క్షీర్యా శ్చూర్ణంతత్ర ప్రదాపయేత్ । లేహయేత్కాసహృద్రోగ శ్వాసగుల్మనివారణం ॥

తా॥ చిత్రమూలము మోడి శొంఠి పిప్పలి మిరియాలు తుంగముస్తలు దురదగొండిమూలము కచోరములు పుష్కరమూలము కరక్కాయ తులసి వస గంటుభారంగి తిప్పతీగ సన్నరాస్నము కర్కాటకశృంగి వీటినన్నియు ప్రత్యేకము కర్షప్రమాణము చేర్చినూరి కల్కముజేసి 200 పలములనీటియందుకలిపి 20 పలములు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు 10 పలముల బెల్లము కుడవమెత్తు నెయ్యిచేర్చి లేహపాకముగవండి చల్లారినపిదప తేనె 1 కుడవము పిప్పలిచూర్ణము 1 కుడవము వెదురుప్పు చూర్ణము 4 పలములువైచి కలియబెట్టి సేవించిన కాసము రొమ్మునొప్పి శ్వాసము గుల్మము యివియన్నియు నివర్తించు.

## క్షుద్రావ లేహము.

శ్లో॥ వ్యాఘ్రీశతం స్యాదభయాశతంచ ద్రోణేజలస్య ప్రపచేత్కషాయం । తులాప్రమాణేన గుడేనయుక్తం పక్త్వాభయాభిస్సహతాభిరత్ర । శీతేక్షిపేత్షణ్మధునః పలానిచత్రీణి కటుత్రయస్య । త్వక్పత్రకైలాగరుకేసరాణాం చూర్ణాత్పలంచేతి విదేహదుష్టః । క్షుద్రావలేహః కఫజాన్వికారాన్ సశ్వాసశోషానపిపంచకాసాన్ । హిక్కాముగ్రోరోగమపస్మృతించ హత్వావివృద్ధింకురుతేనలస్య ॥

తా॥ నేలములక 100 పలములు కరక్కాయలు 100 పలములు వీటిని నలియగొట్టి ద్రోణప్రమాణోదకమునందు చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి అందు పాతబెల్లము 100 పలములుకలిపి పైకషాయములోని కరక్కాయలనందువైచి పక్వముజేసి చల్లారినపిదప తేనె 6 పలములు త్రికటుచూర్ణము 3 పలములు లవంగపట్ట ఆకుపత్రి యేలకులు అగరు నాగకేసరములు వీటినన్నియు ప్రత్యేకముచూర్ణించి ప్రత్యేకము వొక్కొకపలముచొప్పునచేర్చి లేహపక్వముగవండి సేవించిన శ్లేష్మరోగములు శోష పంచవిధకాసలు యెక్కిళ్ళు రొమ్మునొప్పి అపస్మారము వీటిని నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయు.

## మహాక్షుద్రాది లేహ్యము.

శ్లో॥ వ్యాఘ్రీమూలంతులాంచైవ పంచకోలం తదర్ధకం । తదర్ధం గ్రంధికంచైవ భార్గీరాస్నా పృధక్పలం । హరీతక్యాశ్శతంచైవ ద్వికుంభంజలమేవచ । వాసాభృంగంచనిర్గుండీ కురంటక్షుద్రమేవచ।స్వరసంప్రస్థమేకైకంప్రస్థంగోఛాగమూత్రయోః। పురాణగుడమాదాయ తులామేకాం నిధాపయేత్ । త్రికటుత్రిఫలాగ్రంధి చాతుర్జాతకసైంధవం । ద్విక్షారంపంచలవణం టంకణంరామఠంపృధక్ । పలంపలం వినిక్షేప్యం కాసానాం వింశతింజయేత్ । మహాక్షుద్రాదికోనామ లేహ్యరాజోన సంశయః ॥

తా॥ నేలములకవేళ్ళు 100 పలములు పంచకోలములు 50 పలములు మోడి 25 పలములు గంటుభారంగి రాస్న యివి ప్రత్యేకము వొక్కొకపలము కరక్కాయ పలుపు 100 పలములు వీటినన్నియు 2 కుంభముల వుదకమువందువైచి చతుర్థాంశముగ కషాయముకాచి అందు అడ్డసరము గుంటగలగర వావిలి ములుగోరింట వీటి ఆకులు నేలములకవేళ్ళు వీటిరసము ప్రత్యేకము వొక్కొక ప్రస్థము ఆవుపంచితము 1 ప్రస్థము మేకపంచితము 1 ప్రస్థము ప్రాతబెల్లము 100 పలములువైచి పక్వంబగునపుడందు త్రికటుకములు త్రిఫలములు మోడి చాతుర్జాతములు సైంధవలవణము యవక్షారము సజ్జక్షారము పంచలవణములు పేల్చినవెలిగారము పేల్చినయింగువ వీటిని ప్రత్యేకము వొక్కొకపలముచొప్పునచేర్చి లేహ్యపక్వముగవండి సిద్ధపరిచి సేవించిన 20 కాసలు హరించు. ఇదియ (మహాక్షుద్రాదిలేహ్యమనబడు.)

## లఘుక్షుద్రాది లేహ్యము.

శ్లో॥ సమూలంకంటకారీచ చపలాచపలాజటా ।
అపామార్గస్యబీజాని జీర్ణంసాముద్రకంతథా ।
మధునాలేహయేత్సర్వం కాసశ్వాసహరంపరం ।
ఉరఃక్షతక్షయేతీవ్రే కఫరక్తంవమీష్వపి ॥

తా॥ వాకుడుసమూలము పిప్పలి మోడి ఉత్తరేణివిత్తులు జీలకఱ్ఱ సైంధవలవణము వీటిని సమముగచూర్ణించి తేనెచేర్చి సేవించిన కాస శ్వాస ఉరఃక్షతక్షయ తీవ్రమగు కఫరక్తవాంతులు వీటిని నశింపంజేయు.



## క్షతకాసలకు ఇక్ష్వాదిలేహ్యము.

శ్లో॥ ఇక్ష్వీక్షువాలికాపద్మ మృణాళోత్పలచందనైః । మధుకంపిప్పలీద్రాక్షా లాక్షాశృంగీశతావరీ । ద్విగుణాచతుగాక్షీరీ సితాసర్వైశ్చతుర్గుణా । లిహ్యాత్తంమధుసర్పిర్భ్యాం క్షతకాసనివృత్తయే ॥

తా॥ చెరుకురసమునందు మోదుగగడ్డి తామరపూలు తామరతూండ్లు నల్లకలువలు చందనము యష్టిమధుకము పిప్పలి ద్రాక్ష లక్క కర్కాటకశృంగి పిల్లపీచర వీటిని సమభాగములుగచూర్ణించి చూర్ణమునకు 2 భాగములు తవక్షీరిచేర్చి వీటికన్నిటికి నాలుగోపాలు చక్కెరచేర్చి నెయ్యివైచి లేహ్యపాకముగవండి పిదప తేనెచేర్చి సేవించిన క్షతకాస నివర్తించు.

## వాసాకూష్మాండ లేహ్యము.

శ్లో॥ పంచాశతపలంసన్నం కూష్మాండంప్రస్థమాజ్యతః । పక్వంపలశతంఖండం వాసాక్వాథాఢకేపచేత్ । శుభ్రాధాత్రీఘనోభార్గి త్రిసుగంధిశ్చకర్షకైః । ఏలాతివిషధాన్యాక మరిచైశ్చపలాంశకైః । పిప్పలీకుడుపంచైవ మధుమానంప్రదాపయేత్ । కాసంశ్వాసం క్షయంహిక్కాం రక్తపిత్త హలీమకాన్ । హృద్రోగమమ్లపిత్తంచ పీనసంచవ్యపోహతి ॥

తా॥ సన్నగతరిగిన పెద్దగుమ్మడికాయ ఖండములు 50 పలములు 16 పలముల నేతితో పక్వముగ వేయించి అందు కలకండ 100 పలములువైచి 64 పలముల అడ్డసరపుకషాయమువందు పచనజేసి అందు తవక్షీరి వుశిరికెవలుపు తుంగముస్తలు భారంగి లవంగపట్ట ఏలకులు లవంగపత్రి యివి ప్రత్యేకము 1 కర్షము ఏలకులు అతివస ధనియాలు మిరియాలు యివిప్రత్యేకము 1 పలము పిప్పళ్ళు 4 పలములు వీటినిచూర్ణించి అందువైచి 8 పలముల తేనెచేర్చి కలిపి లేహపాకముగవండి సేవించిన కాస శ్వాస క్షయ హిక్క రక్తపిత్తము హలీమకము హృద్రోగము అమ్లపిత్తము పీనస వీటిని నశింపంజేయు.

## పిప్పల్యాది లేహ్యము.

శ్లో॥ పిప్పలీమధుకంపిష్టం కషాయంససితోపలం । ప్రస్థైకంగవ్యమాజ్యంచ క్షీరమిక్షురసస్తథా । యవగోధూమమృద్వీకచూర్ణమామలకీరసం । తైలంచప్రసృతాంశాని తత్సర్వంమృధు

వహ్నినా। పచేల్లేహఘృతక్షౌద్ర యుక్తస్స్యాశ్వాసకాసనుత్ ।
క్షయహృద్రోగకాసఘ్నో హితోవృద్ధాల్పరేతసాం ॥

తా॥ పిప్పళ్ళు అతిమధురము వీటిని నలియగొట్టి వైచి కషాయముకాచి అందు చక్కెర ఆవుపాలు నెయ్యి చెరుకురసము యివిప్రత్యేకము 16 పలములు యవలపిండి గోధుమపిండి ద్రాక్ష వుసిరికెరసము మంచినూనె వీటిని ప్రత్యేకము 2 పలములుచేర్చి మందాగ్నిచే లేహ్యాపక్వముగవండి పిదప నెయ్యి తేనెచేర్చి కలిపి సేవించిన శ్వాస కాస క్షయ హృద్రోగము వీటిని నశింపంజేయు. ఇది వృద్ధులు క్షీణవీర్యముగల వారలు వీరికి హితముగనుండు.

## కంటకార్యాది లేహ్యము.

శ్లో॥ కంటకారీంతులాంనీరే ద్రోణేపక్త్వాకషాయకం । పాదశేషం
గృహీత్వాచ తస్మిన్ చూర్ణానిదాపయేత్ । పృథక్పలాంశాన్యే
తానీ గుడూచీచవ్యచిత్రకం।ముస్తాకర్కటశృంగీచ త్ర్యూషణం
ధన్వయాసకం।భార్గీరాస్నాసఠీచైవ శర్కరాపలవింశతిః।ప్రత్యే
కంచపలాన్యష్టౌప్రదద్యాద్ఘృతలోహయోః।పక్త్వాలేహత్వజా
తేచ శీతేమధుపలాష్టకం । చతుష్పలంతుగాక్షీరీ పిప్పలీనాం
చతుష్పలం । క్షిప్త్వాని దధ్యాత్సుదృఢేమృణ్మయే భాజనే
శుభే । లేహోయంహన్తికాసార్తిం హిక్కాశ్వాసానశేషతః॥

తా॥ వాకుడు 100 పలములు ద్రోణప్రమాణోదకమునందువైచి నాలవ పాలు మిగులునటుల కషాయముకాచి అందు తిప్పతీగ చవ్యము చిత్రమూలము తుంగముస్తలు కర్కాటకశృంగి శొంఠి పిప్పలి మిరియాలు దూలగొండి భారంగి సన్నరాస్న కచోరములు వీటిని ప్రత్యేకము 1 పలచొప్పున చూర్ణించిచేర్చి చక్కెర 20 పలములు నెయ్యి లోహభస్మము యివిప్రత్యేకము 8 పలములుచేర్చి పక్వముగవండి చల్లారిన పిదప 8 పలములు తేనె తవక్షీరి 4 పలములు పిప్పలిచూర్ణము 4 పలములుచేర్చి బాగుగకలిపి దృఢమగు మృణ్మయ పాత్రయందునిచి ధాన్యపుటమిడి సేవించిన కాస ఎక్కిళ్ళు శ్వాస వీటిని నశింపంజేయు.

## అగస్త్యహరీతక్యాది లేహ్యము.

శ్లో॥ దశమూలీస్వయంగుప్తా శంఖపుష్పీశఠీబలా । హస్తిపిప్పల్యపా
మార్గపిప్పలీమూలచిత్రకాన్ । భార్గీపుష్కరమూలంచ ద్విప
లాంశంయవాఢకం। హరీతకీశతంచైవ జలేపంచాఢకేపచేత్।



యవైఃస్విన్నైఃకషాయే చపూతంతచ్చాభయాశతం।పచేద్గు
డతులాందత్త్వాకుడపంచపృథక్ఘృతంతైలంపిప్పలిచూర్ణంచ
సిద్ధేశీతేచమాక్షికం। లిహ్యాద్ద్వేచాభయే నిత్యమతఃఖాదేద్ర
సాయనం। వలించపలితంహన్యాద్వర్ణాయుర్బలవర్ధనం। పంచ
కాసాన్ క్షయాన్ శ్వాసాన్ హిక్కాంచ విషమజ్వరాన్ ।
హన్యాత్తథాగ్రహణ్యర్శో హృద్రోగారుచిపీనసాన్ । అగస్త్య
విహితంధన్యమిదంశ్రేష్ఠంరసాయనం ॥

తా॥ దశమూలములు దూలగొండి శంఖపుష్పి కచోరములు చిట్టాముట్టి గజ పిప్పలి వుత్తరేణు మోడి చిత్రమూలము భారంగి పుష్కరమూలము యివి ప్రత్యేకము 2 పలములు యవలు 256 పలములు కరక్కాయలు 100 పలములు వీటినన్నియు 1280 పలముల నీళ్ళయందువైచి కషాయముకాచి యవలు వుడికినపిదప వడియగట్టి కషాయమునందుండు కరక్కాయలవిత్తులనుతీసి మరలచేర్చి బెల్లము 100 పలములు నెయ్యి 4 పలములు నూనె 4 పలములు పిప్పలిచూర్ణము 4 పలములు వీటినన్నియు కలిపి లేహ్యాపాకముగవండి చల్లారినపిదప 4 పలముల తేనెచేర్చి కలిపి నేతికుండయం దునిచి ధాన్యపుటమిడి నిత్యము 2 కరక్కాయలు అందుండు లేహ్యము భక్షించిన వలీ పలితము పంచవిధకాసలు క్షయ శ్వాస ఎక్కిళ్ళు విషమజ్వరము సంగ్రహణి మూల వ్యాధి అరుచి పడిశము వీటిని నశింపంజేయుటయే గాక వర్ణము ఆయుష్యము బలము వీటిని గలుగంజేయు. ఇదియ (అగస్త్యమహాముని చే జెప్పంబడిన హరీతక్యాది లేహ్య మనంబడు.)

## ఆర్ద్రికాది లేహ్యము.

శ్లో॥ ఆర్ద్రికాస్యాద్తులంగుడస్యచ తథార్ద్రాంభ్రించకుస్తుంబరీ ।
దీప్యాయోజరణాత్రిజాత కటుకంచైతత్పచేద్యుక్తితః ।
లేహోరత్నకలేతదైవ కధితఃప్రాణప్రియాయామయా ।
కాసార్శోజ్వరపీనసశ్వయ థుగుల్మక్షయధ్వంసకః ॥

తా॥ అల్లము 50 పలములు బెల్లము 50 పలములు ధనియాలు వోమము లోహ భస్మము జీలకఱ్ఱ లవంగపట్ట ఆకుపత్రి యేలకులు కటుకరోహిణి వీటిని ప్రత్యేకము $\frac{1}{2}$ పలమువంతున చూర్ణించిచేర్చి యుక్తిగలేహ్యాపాకముగవండి సేవించిన కాస అర్శస్సు జ్వరము పీనస వాపు గుల్మము క్షయ వీటిని నశింపంజేయు.

## వ్యాఘ్రీహరీతక్యాది లేహ్యము.

శ్లో॥ సమూలపుష్పచ్ఛదకంటకార్యాస్తులాజలేద్రోణపరిప్లుతాచ।
హారీతకీనాంచ శతంనిదధ్యా దేతత్తుపక్త్వా చరణావశేషం।
గుడస్యదత్వా శతమేతదగ్నౌ విపక్వముత్తార్య తతస్సుశీతే।
కటుత్రికంచత్రిపలప్రమాణం పలానిషట్పుష్కరసస్యచాపి। క్షిపే
చ్చతుర్జాతపలంయథాగ్ని ప్రయుజ్యమానో విధినానలేహః।
వాతాత్మకంపిత్తకఫోద్భవంచ ద్విదోషకాసానపిసన్నిపాతాన్।
క్షతోద్భవం కాసక్షయంచ హన్యాత్సపీనస శ్వాసమురః
క్షతంచ।యక్ష్మాణమేకాదశముగ్రభూయం భృగూపదిష్టంహి
రసాయనంస్యాత్ ॥

తా॥ వాకుడుసమూలము 100 పలములు కరక్కాయలు 100 పలములు 512 పలములనీళ్ళయందునిచి 4 పాలు మిగులునటుల కషాయముకాచి అందు బెల్లము 100 పలములుకలిపి లేహ్యపాకముగవండి చల్లార్చిపిదప శొంఠి పిప్పలి మిరియాలు లవంగపట్ట ఆకుపత్రి యేలకులు నాగకేసరములు యివిప్రత్యేకము 1 పలము చూర్ణము తేనె 6 పలములుచేర్చి కలిపి బలానుగుణ్యముగ సేవించిన పిత్తకఫ ద్విదోష సన్నిపాత కాసలు క్షతకాస క్షయ పీనస శ్వాస వురఃక్షతము యేకాదశవిధక్షయలు వీటిని నశింపజేయు.

## కాసఖండనావ లేహ్యము.

శ్లో॥ అజామూత్రం శతపలంమందాగ్నౌగుడపాకవత్ । పక్త్వావిభీతకంచూర్ణంపలద్వయమితంక్షిపేత్। పలంపిప్పలిచూర్ణంచ
పలమాత్రంమృతాయసం। కంటకారీఫలరజోనిఃక్షిపేచ్చపల
ద్వయం। తతోమాసద్వయంఖాదే ట్టంకకర్షమథాపివా।క్షౌద్ర
రంభాంబునావాపి సర్వకాసాత్ప్రముచ్యతే। అసాధ్యభిషజా
త్యక్తా శ్చిరజాఃపథ్యవర్జితాః। యేకాసాస్తేత్వనేనాశు ప్రణ
శ్యంతీనసంశయః। ।కాసఖండననామాయం యోగఆత్రేయ
భాషితః ॥

తా॥ మేకపంచితము 100 పలములు 1 పాత్రయందునిచి మందాగ్నిచే బెల్లపు పాకమువలె వచ్చునంతవరకుకాచి అందు తానికాయలచూర్ణము 2 పలములు పిప్పలీ



చూర్ణము 1 పలము లోహభస్మము 1 పలము వాకుడుకాయలచూర్ణము 2 పలములు వీడిసన్నియుజేర్చి తేనె అరటిపండ్లరసమువైచి తులప్రమాణమువంతున 2 మాసములు సేవించిన సర్వకాసలు నశించు.

## ఖండామలక లేహ్యము.

శ్లో॥ ధాత్రీఫలందశపలం జలంస్యాదాఢకార్ధకం। దేయంపచేత్త్రి
దివసం ఖండందశపలంక్షిపేత్ । లేహ్యపాకేనవిపచే త్కల్క
ద్రవ్యాణిదాపయేత్ ।ఖర్జూరంద్విపలందత్వా గోస్తనీద్విపలం
తతః। పలమాత్రంకణాశుంఠీ మరీచంచపలార్ధకం। జాతీఫలం
చతత్పత్రం విళంగంచసుదీప్యకం। ద్విజీరకంచతాళీసం ప్రత్యే
కంచతులార్ధకం । సర్వమేకత్రసంచూర్ణ్య లేహ్యపాకేనిదాప
యేత్ । తతఃపుష్పరసందత్వా దశముష్టీసమన్వితం। ప్రాత
స్సాయేషుసేవేత సర్వకాసవినాశనం। మోహకాసాస్త్రిశ్వా
సంచసర్వపైత్యవినాశనం। ఖండామలకనామేదం లేహ్యంకాస
కులాంతకం ॥

తా॥ వుశిరికెవలుపు $1\frac{1}{2}$ శేరును యిరసనీళ్ళయందునిచి 3 దినములు కషాయము కాచి వడియగట్టి అందు కలకండ 10 పలములుచేర్చి లేహ్యపాకముగవండి అందు ఖర్జూరపుపండ్లు 2 పలములు ద్రాక్ష 2 పలములు శొంఠి 1 పలము పిప్పళ్ళు 1 పలము మిరియాలు $1\frac{1}{2}$ పలము జాజికాయ జాపత్రి వాయువిళంగములు వోమము జీలకర్ర నల్లజీలకర్ర తాళిసపత్రి యివిప్రత్యేకము $1\frac{1}{2}$ తులముచొప్పునచేర్చి చూర్ణించి లేహ్యమునందువైచి పక్వముగవండి అందు 10 పలములు తేనెకలిపి ప్రాతస్సాయంకాలముల యందు 40 దినములు సేవించిన సర్వకాసలు మేహకాస శ్వాస సర్వపైత్యములు వీటిని నశింపజేయు.

## కాసలకు శుంఠ్యాది చూర్ణము.

శ్లో॥ శుంఠీదురాలభైరండ మూలంకర్కటశృంగికా।
చచుందరీదేవదారు చూర్ణమేషాంసమాంశతః।
ఉష్ణేనవారిణాకింవా తైలేనాలోడ్యభక్షితం।
వాతజంశ్లేష్మజంకాసం నాశయత్యతివేగతః ॥

తా॥ శొంఠి దూలగొండి ఆముదపువేరు కర్కాటకశృంగి చచుందరము దేవదారు వీటిని సమముగచూర్ణించి వుష్ణోదకముతో సేవించినను లేక నూనెతో సేవించినను వాతజకాస శ్లేష్మజకాస వీటిని నివర్తింపంజేయు.

### భద్రముస్తాది చూర్ణము.

శ్లో॥ భద్రముస్తాకణాచూర్ణం నమాంశంమధునాసహ ।
నిహన్తిభక్షితంశీఘ్రం శ్లేష్మకాసంనసంశయః ॥

తా॥ భద్రముస్తలు పిప్పళ్ళు వీటిని సమాంశములుగ చూర్ణించి తేనెతో సేవించిన శ్లేష్మకాస నివర్తించు.

### కటుత్రయాది చూర్ణము.

శ్లో॥ కటుత్రయంపావకదేవదారురాస్నావిడంగత్రిఫలామృతానాం।చూ
ర్ణంసమాంశంసితయాసమేతం కాసంజయేద్విష్ణుగదేవదైత్యాన్॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు చిత్రమూలము దేవదారు సన్నరాస్న వాయులవంగములు కరక తాడి వుశిరికలు తిప్పసత్తు వీటిని సమముగచూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చి పుచ్చుకొనిన కాస నివర్తించు.

### భార్గ్యాది చూర్ణము.

శ్లో॥ భార్గీశుంఠీకణాచూర్ణం గుడేనశ్వాసకాసనుత్ ।
సంయుతోమధుసర్పిర్భ్యాం చూర్ణంత్రికటుసంభవం ।
నిహన్తితరసాకాసం శ్వాసానివగజాన్హరిః ॥

తా॥ భారంగి శొంఠి పిప్పలి వీటిని సమముగచూర్ణించి బెల్లముచేర్చి పుచ్చుకొనినను లేక శొంఠి పిప్పలి మిరియాలు వీటిని చూర్ణించి అందు తేనె నెయ్యిచేర్చి పుచ్చుకొనినను కాసశ్వాసలు నివర్తించు.

### లవంగాది చూర్ణము.

శ్లో॥ లవంగజాతీఫలపిప్పలీనాం భాగాశ్చకల్ప్యాఃక్షసమానపూర్వాః ।
పలార్ధమానంమరిచంప్రదేయం పలానిచత్వారిమహౌషధస్య ।
సితాసమస్తేనసమాప్యచూర్ణం రోగానిమానాశుబలాన్నిహన్తి ।
కాసజ్వరారోచకమేహగుల్మశ్వాసాగ్నిమాంద్యగ్రహణీవికారాన్॥

తా॥ లవంగములు జాజికాయలు పిప్పళ్ళు యివిప్రత్యేకము 1 తులము తాడికాయలు 3 తులములు మిరియాలు 2 తులములు శొంఠి 4 పలములు వీటినన్నియు



చూర్ణించి చూర్ణమునకుసమము చక్కెరచేర్చి పుచ్చుకొనిన కాసజ్వరము అరుచి మేహము గుల్మము శ్వాస అగ్నిమాంద్యము గ్రహణీవికారము వీటినన్నిటిని నివర్తింపంజేయు.

### పిప్పల్యాదిచూర్ణము.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలం శుంఠీచూర్ణంబిభీతకం ।
మధునాలేహయేచ్చాశు హరేత్కాసంత్రిదోషజం ॥

తా॥ పిప్పళ్ళు మోడి శొంఠి తాడికాయ వీటిని సమముగచూర్ణించి తేనెతో సేవించిన సన్నిపాతకాస నివర్తించు.

### కర్పూరాది చూర్ణము.

శ్లో॥ కర్పూరవాలుకంకోల జాతీఫలదళంసమం ।
లవంగంనాగమరిచం కృష్ణాశుంఠీవివర్ధితా ।
చూర్ణంసితాసమంగ్రాహ్యం రోచనంక్షయకాసజిత్ ।
వైస్వర్యశ్వాసకాసఘ్నం ఛర్దిస్తృష్ణాక్షయాపహం ॥

తా॥ పచ్చకర్పూరము వట్టివేరు కంకోలములు జాజికాయలు జాపత్రి వీటిని సమముగగ్రహించి లవంగములు నాగకేసరములు మిరియాలు పిప్పళ్ళు శొంఠి వీటిని క్రమవృద్ధిగగ్రహించి వీటినన్నియుచూర్ణించి సమముగ చక్కెరచేర్చి పుచ్చుకొనిన క్షయ కాస స్వరభేదము శ్వాసకాస వాన్తి దప్పి క్షయ వీటిని నశింపంజేయుటయేగాక రుచిని గలుగంజేయు.

### త్రికటుకాది చూర్ణము.

శ్లో॥ కటుత్రికంచ్ఛిన్నలతాకృశాను ఫలత్రికంవేల్లభవంసరాస్నా ।
సశర్కరంచూర్ణమిదంతుసేవ్యం కాసాటవీదాహదవానలాఖ్యం॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు తిప్పతీగ చిత్రమూలము కరక తాడి వుశిరికెలు మిరియాలు రాస్న వీటినిచూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి పుచ్చుకొనిన కాస నివర్తించు.

### ద్విక్షారాది చూర్ణము.

శ్లో॥ ద్వాక్షారాపంచమూలాని పంచైవలవణానిచ ।
సఠీనాగరకోదీచ్య కల్కంవావస్త్రఘూలితం ।
పాయయేచ్చఘృతోన్మిశ్రం సర్వకాసనిబర్హణం ॥

తా॥ సర్జక్షారము యవక్షారము పంచమూలములు పంచలవణములు కచూరములు శొంఠి కురువేరు వీటిని చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి నెయ్యికలిపి పుచ్చుకొనిన సర్వకాసలు నివర్తించు.

## ఘనాది గుటికలు.

శ్లో॥ ఘనవిశ్వశివాగుడజాగుటికా త్రిదినంవదనాంబుజమధ్యధృతా।
హరతిశ్వసనంకసనంలలనే లలనేవహిమంహృదయేనిహితా॥

తా॥ తుంగముస్తలు శొంఠి కరక్కాయవలుపు వీటిని సమాంశములుగ చూర్ణించి అందుబెల్లముకలిపి మాత్రలుచేసి 3 దినములు భక్షించిన శ్వాసకాసలు నివర్తించు.

## హరీతక్యాది ఘుటికలు.

శ్లో॥ హరీతకీకణాశుంఠీ మరిచంగుడసంయుతం।
కాసఘ్నోమోదకఃప్రోక్తః పరంచానలదీపనః॥

తా॥ కరక్కాయవలుపు పిప్పళ్ళు శొంఠి మిరియాలు వీటిని సమముగ చూర్ణించి అందు బెల్లముకలిపి మాత్రలుచేసి పుచ్చుకొనిన కాసము నివర్తించుటయేగాక అగ్నిదీపనము కలుగు.

## త్రిజాతాది ఘుటికలు.

శ్లో॥ త్రిజాతమర్ధ కర్షంచ పిప్పల్యర్ధ పలంసితా। ద్రాక్షామధుక
ఖర్జూరం పలాంశం శ్లక్ష్ణకల్కితం। మధునా గుటికాఘ్నంతి
తావృష్యాఃపిత్తశోణితే। కాసశ్వాసా రుచిచ్ఛర్ది మూర్ఛా
హిధ్మామదభ్రమాన్। క్షతక్షయస్వరభ్రంశ ప్లీహశోషాఢ్య
మారుతాన్। రక్తనిష్ఠీవహృత్పార్శ్వ రుక్పిపాసాజ్వరానపి॥

తా॥ లవంగపట్ట ఆకుపత్రి యేలకులు యివిప్రత్యేకము ½ తులము పిప్పళ్ళు 2 తులములు ఖండశర్కర ద్రాక్ష అతిమధురము ఖర్జూరములు వీటిని ప్రత్యేకము 4 తులములవంతునచేర్చి మెత్తగచూర్ణించి తేనెచేర్చి మాత్రలుజేసి సేవించిన బలముకలుగును మఱియు పిత్తరక్తము దగ్గు వుబ్బసము అరుచి వాంతి మూర్ఛ యెక్కిళ్ళు మదము భ్రమ క్షతక్షయ స్వరభ్రంశము ప్లీహము క్షయ ఆఢ్యవాతము రక్తవాంతి హృద్రోగము పార్శ్వశూల దప్పి జ్వరము ఇవియన్నియు నశించు.



## మరీచ్యాది ఘుటికలు.

శ్లో॥ మరిచంకర్షమాత్రంచ పిప్పలీకర్షసంమితా।అర్ధకర్షోయవక్షారో
కర్షయుగ్మంచదాడిమం। ఏతచ్చూర్ణీకృతంయుంజ్యా దష్టకర్ష
గుడేనహి। శాణప్రమాణగుటికా కృత్వావక్త్రేవిధారయేత్।
అస్యాఃప్రభావాత్సర్వే పికాసాయాన్త్యేవసంక్షయం॥

తా॥ మిరియాలు 1 కర్షము పిప్పళ్ళు 1 కర్షము యవక్షారము ½ కర్షము దాడిమపండువలుపు 2 కర్షములు వీటినిచూర్ణించి ఈ చూర్ణమునందు బెల్లము 8 కర్షములుచేర్చి శాణప్రమాణము మాత్రలుజేసి పుచ్చుకొనిన సర్వకాసలు నివర్తించు.

## లవంగాది ఘుటికలు.

శ్లో॥ తుల్యాలవంగమరిచాక్షఫలత్వచస్సుస్సర్వైస్సమోనిగదితః
ఖదిరస్యసారః। బబ్బూలవల్కలకషాయయుతావిభావ్యా
త్కాశాన్నిహన్తిగుటికాఘుటికాష్టకాన్తే॥

తా॥ లవంగములు మిరియాలు తాడికాయవలుపు వీటిని సమముగను వీటికి సమముగ చంద్రచావచేర్చి వీటినన్నిటిని నల్లతుమ్మచక్క కషాయముచేనూరి మాత్రలుజేసి పుచ్చుకొనిన నొకజాములోపల కాసము నివర్తించు.

## ధనంజయ ఘుటికలు.

శ్లో॥ ధనంజయత్రిజాతకం కణాజటాకటుత్రికం।
రసార్ద్రకేవభావితం జయేచ్చకాసమాతతం॥

తా॥ మద్దిపట్ట లవంగపట్ట ఆకుపత్రి యేలకులు పిప్పలిమూలము శొంఠి పిప్పలి మిరియాలు వీటిని సమభాగములుగ చూర్ణించి అల్లపురసముచే మర్దించి గుటికలుజేసి పుచ్చుకొనిన ప్రబలమగు కాసనశించు.

## ఖదిరాది ఘుటికలు.

శ్లో॥ ఖాదిరం పౌష్కరంశృంగీ కట్ఫలం ద్విజయష్టికా। హరీతకీ
లవంగంచ వ్యోషంచాతివిషంతథా। కారవీయాసమమృతా
బృహతీద్వయమక్షకం। పృథక్కర్షద్వయంగ్రాహ్యం సూక్ష్మ
చూర్ణంతుకారయేత్। సర్వైస్సమంఖాదిరంచ మేళయిత్వా
విభావయేత్।దాడిమత్వక్తథాక్షుద్రాఖదిరాంభోభిరార్ద్రకైః।

బబ్బూలత్వగ్ద్వైః క్వాథో చాటరూపజలంతథా । సప్తధా
భావయేద్భధ్వా గుటికాఖాదిరాభిధాః । కాసశ్వాసౌ నిహ
న్త్యాశు దుస్తరౌచిరజావపి ॥

తా॥ చంద్రచావ పుష్కరమూలము కర్కాటకశృంగి కాయఫలము గంటు భారంగిమూలము కరక్కాయవలపు లవంగములు శొంఠి మిరియాలు పిప్పళ్ళు అతిపస వోమము దూలగొండి తిప్పతీగె వాకుడు నేలములక తాడికాయవలుపు వీటిని ప్రత్యేకము 2 తులములువంతున చేర్చి చక్కగచూర్ణించి యీ చూర్ణమునకు సమముగ చంద్రచక్క చూర్ణమును చేర్చి దాడింబపండుతోలు వాకుడువేళ్ళు చంద్రపట్ట అల్లము వీటి రసము నల్లతుమ్మపట్ట ఆకులు వీటికషాయము అడ్డసరపాకురసము వీటిచే ప్రత్యేకము 7 భావనలుజేసి మాత్రలుజేసి సేవించిన కాసశ్వాసములు చిరకాలముగనుండినదైనను నివర్తించును.

## వ్యోషాది ఘుటికలు.

శ్లో॥ వ్యోషామ్ల వేతసంచవ్యం తాలీసం చిత్రకంతథా । జీరకం
తింత్రిణీకంచ ప్రత్యేకంకర్షభాగికం । త్రిసుగంధి త్రిశాణంస్యా
ద్గుడస్స్యాత్కర్షవింశతిః । సర్వమేకత్రసంయోజ్య గుటికా
కర్షసంమితా । భక్షయేత్ప్రాతరుత్థాయ సర్వాన్కాసాన్వ్య
పోహతి । పీనసంశ్వాసమరుచిం స్వరభేదంవ్యపోహతి ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు ఆమ్లవేతసము చవ్యము తాళిసపత్రి చిత్రమూలము జీలకఱ్ఱ చింతబెగడు యివిప్రత్యేకము 1 కర్షము లవంగపట్ట యేలకులు లవంగపత్రి యివిప్రత్యేకము 4 మాషములయెత్తు బెల్లము 20 తులములు వీటినన్నియు చేర్చి నూరి కర్షప్రమాణము వటుకములుజేసి ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన సర్వకాసము పీనస పుబ్బసము అరుచి స్వరభేదములు వీటిని నశింపంజేయు.

## పిప్పల్యాది ఘుటికలు.

శ్లో॥ సపిప్పలీపుష్కరమూలపథ్యాశుంఠీముస్తకసూక్ష్మచూర్ణం ।
గుడేనయుక్తాగుటికాప్రయోజ్యా శ్వాసేషుకాసేషువివర్ధితేషు ॥

తా॥ పిప్పళ్ళు పుష్కరమూలము కరక్కాయవలుపు శొంఠి కచూరములు తుంగముస్తలు వీటిని సమాంశములుగ చూర్ణించి బెల్లముచేర్చి మాత్రలుజేసి పుచ్చుకొనిన వృద్ధినొందిన శ్వాసకాసములు నివర్తించును.



## కఫాగ్ని వటుకములు.

శ్లో॥ కర్పూరమర్ధకర్షం మృగమదమపి దేవకుసుమయుగ్మంచ ।
మరిచంకణాక్షకులింజన మేకైకంశుక్తిపరిమాణం ।
దాడిమఫలవల్కల పలమఖిలసమం ఖదిరసారమవచూర్ణ్య ।
వటికాముద్గసమానా కృతాధృతాస్యే కఫఘ్నీస్యాత్ ॥

తా॥ పచ్చకర్పూరము ½ కర్షము కస్తూరి ½ కర్షము లవంగములు 2 కర్షములు మిరియాలు పిప్పళ్ళు తాడికాయవలుపు కులింజనము యివిప్రత్యేకము ½ తులము దాడింబపండుతోలు 1 పలము వీటికి సమము చంద్రచావచేర్చి చూర్ణించి పెసరగింజలంత మాత్రలుజేసి భక్షించిన కాసముమానును.

## దగ్గులకు దశమూలాది ఘృతము.

శ్లో॥ దశమూలీకషాయేణ భార్గీకల్కైర్ఘృతంపచేత్ ।
దశతిత్తిరనిర్యూహైస్తత్పరంవాతకాసనుత్ ॥

తా॥ దశమూలకషాయము భారంగికల్కము 10 తిత్తిరిపక్షుల మాంసకషాయము వీటియందు నెయ్యిచేర్చి ఘృతపక్వముగకాచి సేవించిన వాతకాసములు నివర్తించు.

## వ్యోషాది ఘృతము.

శ్లో॥ వ్యోషాజమోదచిత్రక జీరకషడ్గ్రంధిచవ్యకల్కితంసర్పిః ।
కఫకాసశ్వాసహరం వాసకరససాధితంమధు ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు అజామోదము చిత్రమూలము జీలకఱ్ఱ వస చవ్యము వీటిని సమభాగములుగజేర్చి కల్కముజేసి అడ్డసరపురసము తేనెచేర్చి నెయ్యిబోసి ఘృతపక్వముగవండి సేవించిన కఫసంబంధమైన కాసశ్వాసములుహరించు.

## పిప్పల్యాది ఘృతము.

శ్లో॥ పిప్పలీగుడసంసిద్ధం ఛాగక్షీరయుతంఘృతం ।
ఏతదగ్నివివృద్ధ్యర్థ ముక్తంచక్షయకాసినామ్ ॥

తా॥ పిప్పళ్ళు బెల్లము మేకపాలు నెయ్యిచేర్చి ఘృతపక్వముగకాచి సేవించిన క్షయకాసము నివర్తించు.

## నిర్గుండీ ఘృతము.

శ్లో॥ నిర్గుండీరసభాగైకం రసచాతుర్గుణంఘృతం। పాచ్యంఘృతావశేషంచ చవ్యంవహ్నివిడంగకం । చాతుర్జాతం కటుఃకుష్ఠం సమంచూర్ణ్య ఘృతేపచేత్ । అష్టమాంశ ఘృతంచూర్ణం నిర్గుండ్యాఖ్యం ఘృతంపిబేత్ । యవాగూః కృష్ణశాల్యాస్తు తండులైఃపరిమాచితైః । నిర్గుండీఘృతసంయుక్తం కాసశ్వాసహరంపిబేత్ ॥

తా॥ వావిలిఆకురసము 1 భాగము రసమునకు 4 గింతలు నెయ్యిచేర్చి నెయ్యిమిగులువరకుకాచి అందు చవ్యము చిత్రమూలము వాయులవంగములు లవంగపట్ట యేలకులు ఆకుపత్రి నాగకేసరములు కటుకరోహిణి చంగల్వకోష్టు వీటిని సమముగ చూర్ణించి యీచూర్ణము నెయ్యికి 8వ భాగముచేర్చి కాచిన నిర్గుండీ ఘృతమనంబడు. దీనిని నల్లవడ్లతండులములు వేయించి గంజికాచి దానితో సేవించిన కాస శ్వాస నివర్తించు.

## వ్యాఘ్రాది ఘృతము.

శ్లో॥ వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నాకట్ఫలగోక్షురవ్యోషైః ॥ సర్పిస్స్వరోపఘాతం నిహన్తికాసంచపంచవిధమ్ ॥

తా॥ వాకుడు రసమునందు రాస్న కాయఫలము పల్లేరు శొంఠి పిప్పళ్ళు మిరియాలు నెయ్యి వీటినిచేర్చి ఘృతపక్వముగకాచి సేవించిన పంచవిధకాసలు మానును.

## గుడూచ్యాది ఘృతము.

శ్లో॥ సర్పిర్గుడూచీవృషకంటకారీ క్వాథేనకల్కేనచసిద్ధమేతత్ । పేయంపురాణజ్వరకాసశూల ప్లీహాగ్నిమాంద్యగ్రహణీగదేషు ॥

తా॥ తిప్పతీగె అడ్డసరము వాకుడు వీటికషాయముచేతగాని కల్కముచేతగాని సిద్ధముజేయబడిన ఘృతమును సేవించిన పురాణజ్వరము కాసము శూల ప్లీహము అగ్నిమాంద్యము గ్రహణి వీటిని నవర్తింపంజేయు.

## త్ర్యూషణాది ఘృతము.

శ్లో॥ త్ర్యూషణంత్రిఫలాద్రాక్షాకాశ్మర్యాటపరూషకం। ద్వేపాఠే దేవదార్వృద్ధి. నగుప్తం చిత్రకంపటీ । వ్యాఘ్రీ తమాలకీమేదా కాకనాసా శతావరీ । త్రికంటకంవిదారీచ విష్టావకర్షసమార్ణ



ఘృతాత్ । ప్రస్థంచతుర్గుణంక్షీరం సిద్ధంకాసహరంపిబేత్ । జ్వరగుల్మారుచిప్లీహ శిరోహృత్పార్శ్వశూలనుత్ । కామిలార్శోనిలాష్ఠీలా క్షతశోషక్షయాపహం । త్ర్యూషణంనామ విఖ్యాతం ఘృతమేతన్మహోత్తమం ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి పుశిరికలు ద్రాక్ష గుమ్ముడు అడ్డసరము అగరుశొంఠి వివబొద్ది దేవదారు తుంగముస్తలు నగుప్తము చిత్రమూలము కచోరములు వాకుడు కానుగ మేద కాచి పిల్లపీచర పల్లేరు నేలగుమ్ముడు వీటినన్నిటిని 1 తులముచొప్పున నూరి 64 తులముల ఆవునేతిలోవేసి నెయ్యికి 4 గింతలు పాలుజేర్చి ఘృతపక్వముగవండి సేవించిన కాస జ్వరము గుల్మము అరుచి ప్లీహము శిరస్సు హృదయము పార్శ్వము వీటియందు శూల కామిల అర్శస్సు వాయువు అష్ఠీల క్షతక్షయము క్షయ వీటిని నశింపంజేయు.

## కంటకారీ ఘృతము.

శ్లో॥ సమూలఫలపత్రాయాః కంటకార్యారసాధకం । ఘృతప్రస్థం బలావ్యోష విడంగంశఠిదాడిమం । సౌవర్చలం యవక్షారం విశ్వామలక పౌష్కరైః । వృశ్చీవద్బృహతీపథ్యా యవానీ చిత్రకాదిభిః। మృద్వీచచవ్యవర్షాభూ దురాలంభామ్లవేతసైః। శృంగీత మాలకీభార్గీ రాస్నాగోక్షురకైఃపచేత్ । కల్కైస్తు సర్వకాసేషు శ్వాసహిధ్మాసుశస్యతే । కంటకారీఘృతంసిద్ధం పంచకాసనిషూదనం ॥

తా॥ సమూలమగు వాకుడురసము 1 ఆఢకము నెయ్యి 1 ప్రస్థము చిట్టాముట్టి శొంఠి పిప్పలి మిరియాలు వాయువిడంగములు కచూరములు దాడిమపట్ట సౌవర్చలవణము యవక్షారము శొంఠి పుశిరికెవలుపు పుష్కరమూలము యెఱ్ఱగలిజేరు వాకుడు కరక వోమము చిత్రమూలము ద్రాక్ష చవ్యము తెల్లగలిజేరు దూలగొండి అమ్లవేతసము కర్కాటకశృంగి తమాలపత్రి భారంగి రాస్న పల్లేరు వీటికషాయము లేక కల్కము తీసి ఘృతపక్వముగవండి సేవించిన సర్వకాసలు శ్వాస యెక్కిళ్ళు పంచకాసలు యివి నివర్తించు.

## కాసధూమములు.

శ్లో॥ దంతీమూలస్యధూమాద్వా నిర్గుండీధూమపానతః । శ్లేష్మఃపలాయతేకాస ఇదంప్రాప్తంతుడంగమాత్ ॥

తా॥ దంతివేళ్ళచూర్ణమునుగాని వావిలిఆకుచూర్ణమునుగాని పొగతాగిన శ్లేష్మకాసము నివర్తించు. ఈక్రియ నొక జంగమకునివల్ల లభించినది.

శ్లో॥ అపామార్గస్యపంచాంగం సంపిష్టంనళికారసైః ।
తల్లిప్తవస్త్రేచాలిప్య తాళకంచమనశ్శిలా ।
తంత్రిస్తాగ్నౌపిబేద్ధూమం సప్తాహంశ్వాసకాసజిత్ ।

తా॥ సమూలమగువుత్తరేణి నళికారసముచేనూరి గుడ్డకుపూసి దానిపై తాళకము మణిశిల యీరెంటినినూరి లేపనముచేసి ఆగుడ్డనుచుట్టి పొగతాగిన శ్వాసకాస 7 దినములలోపల నివర్తించు.

## అర్కమూలాది ధూమము.

శ్లో॥ అర్కమూలశిలైస్తుల్యం తతోర్ధేనకటుత్రికం ।
చూర్ణితంవహ్నౌనిక్షిప్తం పిబేద్ధూమంతుయోగవిత్ ।
భక్షయేదథతాంబూలం పిబేద్దుగ్ధమథాపివా ।
కాసఃపంచవిధోయాతి శాంతిమాశునసంశయః ॥

తా॥ జిల్లేడువేళ్ళు మనుశిల వీటికిసమముగ శొంఠి పిప్పలి మిరియాలుచేర్చి చూర్ణించి పొగతాగి పిదప తాంబూలమువేసుకొని పాలుత్రాగిన 5 విధములగు కాసలు నశించు.

## మనశ్శిలాది ధూమము.

శ్లో॥ మనశ్శిలాభిర్మరిచ మాంసీముస్తేంగుదీయుతం ।
ధూమంతస్యానుపచయం సుఖోష్ణంసగుడంపిబేత్ ।
ఏషకాసాన్పృథగ్ద్వంద్వ సన్నిపాతసముద్భవాన్ ।
శతైరపిప్రయోగాణాం సాధయేదప్రసాధితాన్ ॥

తా॥ మణిశిల మిరియాలు జటామాంసి తుంగముస్తలు యింగువ వీటినిచూర్ణించి బెల్లముకలిపి సుఖోష్ణముగ ధూమపానమొనర్చిన ద్వంద్వసన్నిపాతజ కాసలు నివర్తించు.

## జాతీపత్రాది ధూమము.

శ్లో॥ జాతీపత్రంశిలారాలై ర్యోజయేద్గుగ్గులుంసమం ।
అజామూత్రేణపిష్టోయం ధూమఃకాసహరఃపరః ॥



తా॥ జాజిపత్రి మణిశిల రేలగుగ్గిలము వీటినిసమముగ మేకపంచితముతోనూరి పొగతాగిన కాస నివర్తించు.

## హారిద్రాధూమము.

శ్లో॥ రాత్రిద్వయశిలాధూమ పానత్కాసస్రుతిఃకుతః ।
జలపానాదపితథా క్షణేనక్షణదాక్షయే ॥

తా॥ పసుపు మానిపసుపు మణిశిల వీటిని సమముగనూరి పొగతాగిన లేక ఉషఃకాలమున ఉదకపానముజేసినను కాసము నివర్తించు.

## కాసకుపథ్యములు.

శ్లో॥ శాలీపిష్టకగోధూమ మాషముద్గకుళిత్థకాః । ఛాగ్యాఃపయోఘృతంబింబీ వార్తాకంబాలమూలకం । కాసమర్దక జీవన్తీవాస్తుకంబీజపూరకం । గోస్తనీలశునంలాజా వ్యోషముష్ణోదకంమధుపథ్యమేతద్యథాదోష ముక్తంకాసగదాతురే ॥

తా॥ వరిపిండి గోధుమలు మినుములు పెసలు ఉలవలు మేకనెయ్యి పాలు దొండపండు వంకాయ లేతముల్లంగి కసివిందఆకు పాలకూర చిర్రికూర మాదీఫలము ద్రాక్ష వుల్లి వరిపేలాలు శొంఠి పిప్పలి మిరియాలు ఉష్ణోదకము తేనె యివియన్నియు కాసరోగమునకు పథ్యములని యెఱుంగవలయు.

## కాసలకు అపథ్యములు.

శ్లో॥ మైథునంస్నిగ్ధమధురం దివాస్వాపంపయోదధి ।
పిష్టాన్నపాయసాదీని కాసీధూమంచవర్జయేత్ ॥

తా॥ మైథునము స్నిగ్ధపదార్థములు మధురపదార్థములు పగలునిద్రించుట పాలు పెరుగు పిష్టాన్నము పాయసాదులు ధూమము యివియన్నియు కాసరోగమునకు అపథ్యములని యెఱుంగవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

## శ్వాసప్రకరణము.

### శ్వాసరోగకర్మవిపాకము.

శ్లో॥ కృతఘ్నోజాయతేమర్త్యః కఫవాన్ శ్వాసకాసవాన్ ।
ఉష్ణజ్వరీచనిత్యంహి పిత్తరోగసమన్వితః ।
చాంద్రాయణత్రయంకుర్యాత్పంచాశద్విప్రభోజనం ।
విష్ణోర్నామజపంకుర్యాత్తథాచైవద్విజోత్తమాన్ ।
పూజయేద్భోజయేద్దద్యాత్తస్మానానాన్యమానసః ॥

తా॥ కృతఘ్నుడగుమనుజుడు కఫము శ్వాస కాస ఉష్ణజ్వరము పిత్తరోగము యివిగలవాడుగ జనించు. తన్నివృత్తికై మూడు చాంద్రాయణ కృచ్ఛ్రములు 50 బ్రాహ్మణులకు భోజనము విష్ణునామజపమునుంజేసి పిదప భక్తియుక్తుడై దేవ బ్రాహ్మణులకు పూజాదులంజేసిన శ్వాస నివృత్తియగు.

### కర్మవిపాకశాన్తి.

శ్లో॥ కురుక్షేత్రాదిదేశేషు కాలేషుగ్రహణాదిషు । మహాదానాని
గృహ్ణీయాన్నిషిద్ధాన్యథవాస్వయం । అపాత్రభూతోదా
తృభ్యో నిషిద్ధేభ్యశ్చమానవః।సపామాశ్వాసకాసైశ్చ కుక్షి
స్థకృమిభిస్తథా । కండూత్యాచైవపీడ్యేత తద్రోగస్యప్రశా
న్తయే।మహిషీంయమదైవత్యాం దద్యాద్విత్తానుసారతః ।
కామ్యంయద్దీయ్యతేదానం తత్సమగ్రంసుఖావహం । అసమ
గ్రంతుదోషాయ భవతీహాపరత్రచ । జపేన్నారాయణస్యాథ
నామ్నాంచైవసహస్రకం। హిరణ్యంరక్తవాసాంసి పంచాశద్వి
ప్రభోజనం । సహస్రకలశస్నానం ప్రకుర్యాద్రోగశాన్తయే ॥



తా॥ కురుక్షేత్రాది పుణ్యదేశములయందు గ్రహణాది పుణ్యకాలములలో మహాదానము నిషిద్ధదానము వీటిని గ్రహించినను తాను అపాత్రుడై సతితులవలన దానములగ్రహించినను గజ్జి శ్వాస కాస కుక్షిస్థకృమిరోగము కండూతి వీటిచేపీడితుడగు. తచ్ఛాంతికై యమదేవతాకమగు మహిషీదానమును విత్తానుసారముగజేసి కామ్యదానంబులసగా యథావిధిగజేసిన సుఖమునుజెందు. అసమగ్రముగజేసిన యిహపరలోకములయందు ఫలముజనించదు. మఱియు విష్ణుసహస్రనామజపమునుంజేసి బ్రాహ్మణులకు హిరణ్యదానము రక్తవస్త్రదానము 50 బ్రాహ్మణులకు భోజనము సహస్రకలశ స్నానమునుజేసిన శ్వాసరోగము నివర్తించు.

### అన్యచ్చ.

శ్లో॥ పిశునోనరకస్యాన్తే జాయతేశ్వాసకాసవాన్ ।
ఘృతంతేనప్రదాతవ్యం సహస్రపలసంఖ్యయా ॥

తా॥ పిశునుడై పూర్వోక్తదానాదులంజేయని నరుడు నరకాంతమునందు శ్వాస కాసరోగముగలవాడుగ జనించు. తచ్ఛాంతికై సహస్రపలసంఖ్యగల ఘృతదానంబొసంగిన శ్వాసకాస నివర్తియగు.

### శ్వాసభేదములు.

శ్లో॥ మహోర్ధ్వచ్ఛిన్నతమక క్షుద్రభేదైశ్చపంచధా ।
భిద్యతేసమహావ్యాధి శ్శ్వాసఏకోవిశేషతః ॥

తా॥ శ్వాసరోగము మహాశ్వాస ఊర్ధ్వశ్వాస ఛిన్నశ్వాస తమకశ్వాస క్షుద్రశ్వాస యిటుల 5 విధములుగలదిగనుండు.

### సంప్రాప్తి.

శ్లో॥ యదాస్రోతాంసిసంరుధ్య మారుతఃకఫపూర్వకః ।
విష్వగ్వ్రజతిసంక్రుద్ధస్తదాశ్వాసంకరోతిచ ॥

తా॥ వాయువు కఫముతోచేరి ప్రకోపించినదై సర్వసిరలను అడ్డగించి అంతట సంచరించుచు శ్వాసను గలుగంజేయు.

### మహాశ్వాస లక్షణము.

శ్లో॥ ఉద్ధూయమానవాతోయ శ్శబ్దవాన్దుఃఖితోనరః । ఉచ్చైశ్శ్వ
సితిసంరుద్ధ మత్తర్షభఇవానిశం । ప్రనష్టజ్ఞానవిజ్ఞాన స్తథా

విభ్రాన్తలోచనః । వివృత్తాక్ష్యానసోబద్ధ మూత్రవర్చాః
విశీర్ణవాక్ ।దీర్ఘంప్రశ్వసితంచాస్య దూరాద్విజ్ఞాయతేభృశం ।
మహాశ్వాసోపసృష్టస్తు క్షిప్రమేవవిపద్యతే ॥

తా॥ వాతముప్రకోపించి పైయికి యీడ్వబడుటవలన శబ్దము బంధించబడిన వృషభమువలె ఉచ్ఛ్వాసమువిడుచుట జ్ఞానవిజ్ఞానములు నశించుట స్తబ్ధముగనుండుట భ్రమించినటులుచూచుట ముఖనేత్రములుదిరుగుట మలమూత్రములు బంధించుట వాక్శైథిల్యమునుజెందుట యిట్టిలక్షణములుగలది మహాశ్వాసయనియును నీ శ్వాసముగల మనుజుడు దీర్ఘముగ నిట్టూర్పువిడుచుచుండెనేని జీవించడనియును తెలిసికొనవలయు.

## ఊర్ధ్వశ్వాస నిదానము.

శ్లో॥ ఊర్ధ్వంశ్వసితియోత్యర్థం నచప్రత్యాహరత్యధః ।
శ్లేష్మావృతముఖస్రోతాః క్రుద్ధగంధవహార్దితః ।
ఊర్ధ్వదృష్టిర్విపశ్యంశ్చ విభ్రాన్తాక్షఇతస్తతః ।
ప్రముహ్యన్వేదనార్తశ్చ శుష్కాస్యోఽరతిపీడితః ॥

తా॥ వాతప్రకోపమువలన మిగుల ఊర్ధ్వశ్వాసముగలిగి అది అధోముఖముగ వెడలకయుండుట నోరు నేత్రములు నాసికారంధ్రములు కర్ణరంధ్రములు యివి కఫముచే నడ్డగింపబడియుండుట వాతప్రకోపమువలన పీడ ఊర్ధ్వదృష్టి గలుగుట చంచలదృష్టితో అంతట భ్రమసిచూచుట మూర్ఛ వేదనగలుగుట నోరుయెండుట దేనియందాసక్తిలేకయుండుట యిట్టిలక్షణములుగలది ఊర్ధ్వశ్వాసయని యెఱుంగవలయు.

## ఊర్ధ్వశ్వాసాధ్య లక్షణము.

శ్లో॥ ఊర్ధ్వశ్వాసేప్రకుపితే హ్యధశ్శ్వాసోనిరుధ్యతే ।
ముహ్యతస్తామ్యతశ్చోర్ధ్వం శ్వాసస్తస్యైవహన్త్యసూన్ ॥

తా॥ ఊర్ధ్వశ్వాసము ప్రకోపించి అధశ్శ్వాసమునడ్డగించి మోహము బడలిక వీటిని గలుగంజేసి ప్రాణములను నశింపంజేయు.

## ఛిన్నశ్వాస నిదానము.

శ్లో॥ యస్తుశ్వసితివిచ్ఛిన్నం సర్వప్రాణైర్నిపీడితః । నవాశ్వసితిదుః
ఖార్తో మర్మఛేద రుజార్దితః । ఆనాహ స్వేదమూర్ఛార్తో

దహ్యమానేనబస్తినా । విప్లుతాక్షఃపరిక్షీణః శ్వసన్రక్తైక
లోచనః।విచేతాఃపరిశుష్కాస్యో వివర్ణఃప్రలపన్నరః । ఛిన్న
శ్వాసేనవిచ్ఛిన్నః సశీఘ్రంవిజహాత్యసూన్ ॥

తా॥ విచ్ఛిన్నముగునటుల శ్వాసము వెడలుట సర్వశరీరపీడ క్లేశముతోనైనను శ్వాసము విడుచుటకు శక్తిలేకయుండుట సర్వసంధులయందు పోట్లు కడుపుబ్బరము చెముట మూర్ఛ పొత్తికడుపుయందుమంట కన్నులుతిరుగుట బలహానిచే నిశ్వాసను విడుచుట కన్నులెఱ్ఱగనుండుట నోరుయెండుట చైతన్యము దప్పియుండుట వైవర్ణ్యము ప్రలాపము. ఇట్టిలక్షణములుగలది ఛిన్నశ్వాసమని యెరుంగవలయు. ఈ రోగి శీఘ్రముగ మృతినిజెందు.

## తమకశ్వాస లక్షణము.

శ్లో॥ ప్రతిలోమంయదావాయుః స్రోతాంసిప్రతిపద్యతే । గ్రీవాంశి
రశ్చసంగృహ్య శ్లేష్మాణం సముదీర్య చ । కరోతి పీనసంతేన
రుద్ధోఘుర్ఘురకంతథా । అతీవతీవ్ర వేగోత్థ శ్వాసాత్ప్రాణ
ప్రపీడకం।ప్రతామ్యతిసవేగేన త్రస్యతేసన్నిరుధ్యతే।ప్రమోహం
కంపమానశ్చ సగచ్ఛతిముహుర్ముహుః । శ్లేష్మణ్యముచ్య
మానేతు భృశంభవతి దుఃఖితం । తస్యైవచ విమోక్షాంతే
ముహూర్తంలభతేసుఖం। తథాఽస్యోర్ధ్వంసతేకంఠః కృచ్ఛ్రా
చ్ఛక్నోతిభాషితుం।నచాపిలభతేనిద్రాంశయానఃశ్వాసపీడితః।
పార్శ్వేతస్యావగృహ్ణాతి శయానస్యసమీరణః । ఆసీనోలభ
తేసౌఖ్య ముష్ణంచైవాభినందతి। ఉచ్ఛ్రితాక్షోలలాటేన స్విద్య
తాభృశమార్తిమాన్ । విశుష్కాస్యోబహుశ్వాసో ముహు
శ్చైవావధమ్యతే । మేఘాంబుశీత ప్రాగ్వాతైః శ్లేష్మలైశ్చ
వివర్ధతే।సయాప్యస్తమకశ్వాస స్సాధ్యోస్యాన్నవోద్ధితః ॥

తా॥ వాయువు కంఠము శిరస్సు వీటినాశ్రయించి అధోముఖనాడీ మార్గములం జెంది కఫమును ప్రకోపింపంజేసిన యాకఫముచే నడ్డగింపబడి పీనస ఘురశబ్దము అతివేగయుక్తమై ప్రాణపీడాకరమగు శ్వాసముగలుగంజేసి దానివేగముచే నిరోధము మోహము వణుకు వీటిని జనింపంజేసి పలుమారుదగ్గుటవలన మోహమును బుట్టించుట

కఫము వెడలకనుండిన మిగులపీడ కఫము వెడలినను ముహూర్తకాలము సుఖము మరల కంఠమునందుదురద మిగులకష్టముచే మాట్లాడుట నిదురబోవుటకు పరుండినను శ్వాసపీడవలన నిదురబట్టకయుండుట పరుండిన వాతముచే యిరుపార్శ్వముల నీడ్వబడుట కూర్చుండిన కొంచము ఆప్యాయమానముగనుండుట వుష్ణపదార్థసేవనయందిష్టపడుట కన్నులుబ్బుట నుదుటచెమటబుట్టుట నోరెండుట పలుమారుశ్వాసగలుగుట ఏనుగుమీదగూర్చున్నవాని శరీరమువలె శరీరము వూగులాడుట మబ్బు వర్షము తూర్పుగాలి కఫకరపదార్థసేవన వీటివలన శ్వాసము వృద్ధిజెందుట ఇట్టిలక్షణములుగలిగిన తమకశ్వాసయని యెరుంగవలయు.

### ప్రతమక నిదానము.

శ్లో॥ జ్వరమూర్ఛాపరీతస్య విద్యాత్ప్రతమకంతుతం ।
ఉదావర్తరజోజీర్ణ క్లిన్నకాయనిరోధజః ।
తమసావర్ధతేత్యర్థం శీతైశ్చాశుప్రతామ్యతీ ।
మజ్జత స్తమసీవాస్య వింద్యాత్సంతమకంతుతం ॥

తా॥ ఉదావర్తము శరీరమునందు రజోవ్యాప్తి విదగ్ధాజీర్ణము శరీరము యొల్లప్పుడు తడిసినటులనుండుట మనంబు తమస్సుయందు మునిగినటులనుండుట శీతపదార్థసేవనచే శాంతినిజెందుట యిట్టిలక్షణములతోగూడిన పైజెప్పంబడిన ప్రతమకమే సంతమకమనంబడు. ఇది మలమూత్రవిరోధమువలన జనించు.

### క్షుద్రశ్వాస నిదానము.

శ్లో॥ రూక్షాయాశోద్భవఃకోష్ఠే క్షుద్రోవాతముదీరయేత్ ।
క్షుద్రశ్వాసేనసోత్యర్ధం దుఃఖేనాంగప్రబాధకః ।
హీనస్తినసగాత్రాణి నచదుఃఖంయథేతరే ।
నచభోజనపానానాం నిరుణధ్యుచితాంగతిం ।
నేంద్రియాణాంవ్యథాంనాపి కాంచిదాపాదయేద్ద్విజం ॥

తా॥ రూక్షపదార్థసేవ ఆయాసము వీట్లచే క్షుద్రశ్వాసజనించు. ఇది కోష్ఠమునందు స్థిరముగనిలిచి వాతమును ప్రకోపింప జేయుచుండును. దీనియందు దుఃఖము అంగబాధ ప్రాణవియోగము యితరశ్వాసములయందుండునట్టి వుపద్రవములు అన్నపానాదులయొక్క నిరోధము యింద్రియవ్యథ యివి కలిగియుండు. ఇదియె బలిష్ఠమగు పురుషునికి జనించిన సాధ్యమగు.



### అసాధ్య లక్షణము.

శ్లో॥ సుసాధ్యఉక్తోబలిన స్సర్వేచావ్యక్తలక్షణాః ।
క్షుద్రస్సాధ్యమత స్తేషాం తమకఃకృచ్ఛ్రఉచ్యతే ।
త్రయఃశ్వాసానసిధ్యన్తి తమకోదుర్బలస్యచ ।
కామంప్రాణహరారోగా బహవోనతుతేతథా ।
యథాశ్వాసశ్చహిక్కాచ హరతఃప్రాణమాశుచ ॥

తా॥ క్షుద్రశ్వాస బలిష్ఠునికిజనించినను మహాశ్వాసాదులు అవ్యక్తలక్షణములుగనుండినను సాధ్యములనియు తమకశ్వాసను కష్టసాధ్యమనియు దుర్బలునికిజనించిన తమకశ్వాసము మహాదాది 3 శ్వాసములును అసాధ్యములని నెరుంగవలయు. ప్రాణములనుహరించునట్టి రోగములు అనేకములుండినను అవి కొన్నిసాధ్యంబులు; కొన్ని అసాధ్యంబులు ; కొన్ని కష్టసాధ్యంబులుగనుండు. శ్వాస యెక్కిళ్ళవ్యాధి యివి తక్షణమునందే ప్రాణములనపహరించు.

### దశమూలాది కషాయము.

శ్లో॥ దశమూలస్యవాక్వాథః పౌష్కరేణావచూర్ణితః ।
శ్వాసకాసప్రశమనః పార్శ్వశూలవినాశనః ॥

తా॥ దశమూలములను కషాయముబెట్టి అందు ఆనుదపువేళ్ళ చూర్ణమును చేర్చి పుచ్చుకొనిన శ్వాస కాస పార్శ్వశూల యివిహరించు.

### శుంఠ్యాది కషాయము.

శ్లో॥ అయిప్రాణప్రియేజాతీ ఫలలోహితలోచనే ।
శుంఠీభార్గీకృతఃక్వాథ శ్శ్వాసత్రాశాపాయయేత్ ॥

తా॥ శొంఠి భారంగి వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్వాస హరించు.

### ద్రాక్షాది కషాయము.

శ్లో॥ ద్రాక్షామృతానాగరముష్ణతోయం కృష్ణావిపాకంబహురోగ
నిఘ్నం । శ్వాసంచశూలం కసనంచమాంద్యంజీర్ణజ్వరంచైవ
జయేచ్చతృష్ణామ్ ॥

తా॥ ద్రాక్ష తిప్పతీగ శొంఠి వీటినికషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణమునుజేర్చి పుచ్చుకొనిన శ్వాస కాస శూల అగ్నిమాంద్యము జీర్ణజ్వరము దప్పి వీటిని నివారింపంజేయు.

## కుళుత్థాది కషాయము.

శ్లో॥ కుళుత్థనాగరవ్యాఘ్రీ వాసాభిఃక్వథితంజలం ।
పీతంపౌష్కరసంయుక్తం శ్వాసకాసనివారణం ॥

తా॥ నల్లవులవలు శొంఠి ములకవేళ్ళు అడ్డసరము ఆముదపువేళ్ళు వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్వాసకాసలు నివర్తించు.

## దేవదార్వ్యాది కషాయము.

శ్లో॥ దేవదారువచావ్యాఘ్రీ విశ్వాకట్ఫలపౌష్కరైః ।
కృతఃక్వాథోఽవ్యయత్యాశు శ్వాసకాసావశేషతః ॥

తా॥ దేవదారు వస వాకుడు శొంఠి కాయఫలము పుష్కరమూలము వీటిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్వాసకాసలు హరించు.

## సింహ్యాది కషాయము.

శ్లో॥ సింహీంనిశాసింహముఖీగుడూచీ విశ్వోపకుల్యాభృగుజాఘనానాం।
కృష్ణామరీచైర్మిళితఃకషాయ శ్వాసాటవీదాహవయోదపహః ॥

తా॥ వాకుడు పసపు అడ్డసరము తిప్పతీగ శొంఠి పిప్పలి భారంగి తుంగముస్తలు వీటిని సమముగ కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణము మిరియాలచూర్ణము చేర్చి కలిపిపుచ్చుకొనిన శ్వాస హరించు.

## వాసాది కషాయము.

శ్లో॥ వాసాహరిద్రామగధాగుడూచీ భార్గీఘనానాగరరింగిణీనాం ।
క్వాథేనమారీచ్యకణాన్వితేన శ్వాసశ్శమంయాతినకస్యపుంసః ॥

తా॥ అడ్డసరము పసపు పిప్పలి తిప్పతీగ భారంగి తుంగముస్తలు శొంఠి వాకుడు వీటిని సమముగ కషాయముకాచి అందు మిరియాలచూర్ణము పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన శ్వాస నివర్తించు.

## మరీచ్యాది కషాయము.

శ్లో॥ మరీచభృంగిమహౌషధికుండలీక సనహౌవృషవృశ్చికభార్గిభిః ।
క్వథితమంబుకణారజసాన్వితం శ్వసనహృత్క్షయకాసవినాశనం ॥

తా॥ మిరియాలు గుంటగలగర శొంఠి నల్లవుప్పి కసివింద అడ్డసరము గలిజేరువేరు గంటుభారంగి వీటిని సమముగ కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణము చేర్చి పుచ్చుకొనిన శ్వాస క్షయ కాస యివి హరించు.



## సూర్యావర్త రసము.

శ్లో॥ సూతార్ధంబలిమేకయామమభితఃకృత్వారసైర్మర్దయేత్తత్।
ద్వంద్వేనసమంతుశుల్బ జలదంలిప్త్వాఘటీయంత్రకే। పక్త్వై
కాహమథాహరేన్నిగదితోవల్లోన్మిత శ్వాసజిత్సూర్యా
వర్తరసోథగంధ మరిచైస్సాజ్యఃకఫశ్వాసజిత్ ॥

తా॥ పాదరసము 1 భాగము గంధకము ½ భాగము వీటిని 1 యామము మర్దించి వీటికిసమము తామ్రభస్మముచేర్చి ఘుటికజేసి తుంగముస్తలనుసూరి లేపనము జేసి ఘటీయంత్రమునందునిచి 1 దినముపండి స్వాంగశీతలమువదీసి శుద్ధగంధకము మిరియాలు వీటిని చూర్ణముజేర్చి నెయ్యిగలిపిపుచ్చుకొనిన కఫశ్వాసలు మానును.

## అమృతార్ణవ రసము.

శ్లో॥ పారదంగంధకంశుద్ధం మృతంలోహంచటంకణం ।
రాస్నావిడంగత్రిఫలా దేవదారుకటుత్రయం ।
అమృతాపద్మకంక్షౌద్రం విషంతుల్యాంసచూర్ణితం ।
త్రిగుంజంశ్వాసకాసార్తస్సేవయేదమృతార్ణవమ్ ॥

తా॥ శుద్ధిజేసినపాదరసము గంధకము లోహభస్మము పేల్చినవెలిగారము రాస్న వాయువిడంగములు కరక తాడి వుశిరికెలు దేవదారు శొంఠి పిప్పలి మిరియాలు తిప్పతీగె తామరకాడలు వాభి వీటినన్నియు సమముగ చూర్ణించి 3 గుంజములయెత్తు తేనెతోసేవించిన కాస నివర్తించు.

## శ్వాసహేమాద్రి రసము.

శ్లో॥ ఆచ్ఛాదితాంశిలాంతామ్రే ద్విగుణంవాలుకాహ్వయే ।
పక్త్వాసంచూర్ణ్యగంధేశౌ దినార్ధంతాంపునఃపచేత్ ।
శ్వాసహేమాద్రినామాయం మహాశ్వాసవినాశనః ।
వర్ణవృద్ధికరోహ్యేష సౌవర్ణ్యశ్చనసంశయః ॥

తా॥ తామ్రపాత్రయందు మణిశిలనునిచి వాలుకాయంత్రమునవండి మరల గంధకము పాదరసము వీటిని ఖజ్జలిజేసి అందువైచి మరల ½ దినమువండి స్వాంగశీతలమునదీసి సేవించిన శ్వాస నివర్తించుటయేగాక శరీరకాంతి వర్ణము వృద్ధి వీటిని గలుగంజేయును.

### ఉదయభాస్కర రసము.

శ్లో॥ ధాన్యాభ్రింసూతకంగంధం శ్వేతాపామార్గజద్రవైః ।
తుల్యాంశమర్దయేచ్ఛాయః పత్రేపాచనకేపచేత్ ।
ఊర్ధ్వలగ్నంతతోగ్రాహ్యం రసోహ్యుదయభాస్కరః ।
శ్వాసంపంచవిధంహన్తి గుంజాద్వయమనుపానతః ।
నిష్కేకంలేహయేచ్ఛాను క్షౌద్రేణకటురోహిణీ ॥

తా॥ ధాన్యాభ్రకము రసము గంధకము యివి సమాంశములుగ తెల్లవుత్తరేణి వేళ్ళరసముచేమర్దించి ప్రాతఃసాయంత్రమున 1 దినమువండిన పైకుండయందు లగ్నమైనరసమునుదీసి 2 గురిగింజలయెత్తు తేనె కటుకరోహిణీ యీ అనుపానమున సేవించిన పంచవిధశ్వాసలు నివర్తించు.

### శ్వాసకాలేశ్వర రసము.

శ్లో॥ మృతంవంగంమృతంలోహం మృతార్కం మృతమభ్రకం ।
శుద్ధసూతంతథాగంధం మాక్షికంహింగుళంవిషం।జాతీఫలం
లవంగంచ త్వగేలానాగకేసరం।ఉన్మత్తకస్యబీజాని జైపాలం
రాత్రిదుర్లభం । ఏతానిసమభాగాని మరిచంహరనేత్రయోః।
సర్వంతద్వా క్షిపేత్ఖల్వే లోహదండేన మర్దయేత్ । తావ
చ్చూర్ణీకృతందీమాన్ యావత్సూతోనదృశ్యతే।శక్రాననస్య
స్వరసైర్భావనాఏకవింశతిః । ద్విగుంజా ఉత్తమామాత్రా
ఆర్ద్రకస్వరసైర్యుతా । తదర్ధంబాలవృద్ధేషు పథ్యందేయంత
దుచ్యతే । పంచశ్వాసాన్ క్షయంకాసం రాజయక్ష్మనివా
రణం।శ్వాసకాలేశ్వరోనామ లోకానామపిదుర్లభః ॥

తా॥ వంగభస్మము లోహభస్మము తామ్రభస్మము అభ్రకభస్మము శుద్ధిచేసిన రసము శుద్ధిజేసినగంధకము సువర్ణమాక్షికభస్మము పేల్చినయింగువ వసనాభి జాజికాయ లవంగములు లవంగపట్ట యేలకలు నాగకేసరములు వుమ్మెత్త విత్తులు నేపాళములు పసపు కచ్చూరములు యివి సమభాగములు మిరియాలు 3 భాగములు చేర్చి ఖల్వమునందునిచి లోహదండముచే రసముకనుపడక కలసిపొయ్యేవరకు మర్దించి కొడిశపాలరసముచే 21 భావనలుజేసి దానిని 2 గురిగింజలంత అల్లపురసముతో సేవించవలయు. బాలురు వృద్ధులు వీరలు 1 గురిగింజలంత ప్రమాణము పుచ్చుకొనిన పంచశ్వాసలు క్షయ కాస రాజయక్ష్మ యివి నివర్తించు.



### శ్వాసకుఠార రసము.

శ్లో॥ రసోగంధోవిషంచాపి టంకణంచమనశ్శిలా ।
ఏతానికర్షమాత్రాని మరిచంచాష్టకర్షకం ।
కటుత్రయంకర్షయుగ్మం పృథగత్రవినిఃక్షిపేత్ ।
రసశ్శ్వాసకుఠారోయం సర్వశ్వాసనివారణః ॥

తా॥ పాదరసము గంధకము వత్సనాభి వెలిగారము మణుశిల వీటిని ప్రత్యేకముగ కర్షప్రమాణముగ్రహించి మిరియాలు 8 కర్షములు శొంఠి పిప్పలి మిరియాలు యివి ప్రత్యేకము 2 కర్షములు వీటినన్నిటిచేర్చి నేకముగ చూర్ణించిన శ్వాసకుఠారరసమనంబడు. దీనిని సేవించిన శ్వాసకాసలు నివర్తించు.

(అన్యచ్చ)

శ్లో॥ రసగంధంవిషంచైవ టంకణంచమనశ్శిలా । ఏతానిటంకమా
త్రాణి మరిచంచాష్టటంకకం । ఏకైకమరిచందత్వా ఖల్వే
సూక్ష్మంవిమర్దయేత్।త్రికటుంటంకషట్కంచ దత్వాపశ్చా
ద్విచూర్ణయేత్ । సర్వమేకత్ర సంయోజ్య కాచకుప్యాంవినిః
క్షిపేత్ । శ్వాసేకాసేచమందాగ్నౌ వాతశ్లేష్మామయేషుచ।
గుంజామాత్రంప్రదాతవ్యం పర్ణఖండేనధీమతా। సన్నిపాతేచ
మూర్ఛాయా మపస్మారేతథాపునః।అతిమోహాత్వమాపన్నే
నస్యందద్యాద్విచక్షణః । రసశ్శ్వాసకుఠారోయం సర్వశ్వాస
గదప్రణుత్ ॥

తా॥ రసము గంధకము వత్సనాభి వెలిగారము మణుశిల యివి ప్రత్యేకము 1 తులము మిరియాలు 8 తులములు శొంఠి పిప్పలి మిరియాలు యివి ప్రత్యేకము 2 తులములు వీటిని ఖల్వమునందునిచి చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి కాచకుప్పెయందునిచి ప్రాతఃసాయంకాలములయందు గుంజామాత్రము తమలపాకుతో సేవించిన శ్వాస కాస అగ్నిమాంద్యము వాతశ్లేష్మరోగము సన్నిపాతము మూర్ఛ అపస్మారము అతిమోహము యివి నశించు.

### శ్వాసకుఠార లేహ్యము.

శ్లో॥ ద్రోణప్రమాణంబృహతీ ఫలసారంప్రపీడయేత్ । భృంగీకురుం
టకవాసా క్షుద్రాశర్కస్నుహీత్రయం।ప్రస్థంప్రస్థంప్రదాతవ్యం

ప్రతిపాకమితంపునః । భృంగీకటుత్రయంచవ్యం గ్రంధికంచిత్ర
కంఫలం । చాతుర్జాతంచ తాళీసం లవంగంసైంధవంవచా ।
దీప్యంజీరకభార్గీచ ప్రత్యేకంతుపలత్రయం।గుడస్యతు లయూ
యుక్తం లేహపాకేనకారయేత్ ।శీతేతస్మిన్సమాలోడ్యప్రస్థం
పుష్పరసస్యచ । నామ్నాశ్వాసారిలేహ్యంచ కాసశ్వాసక్షయా
పహం।ఛర్దింహిక్కామయంహన్యా త్పాండూదరభగంధరం।
పీనసానాహశమనం విశేషేణజ్వరంహరేత్ ॥

తా॥ ములకపండ్లరసము నల్లుము గుంటగలగర దుష్టుపాకు అడ్డసరము వాకుడు ములుముస్తెలు బ్రహ్మజెముడు ఆకుజెముడు సన్నజెముడు వీటిరసము ప్రత్యేకము కుంచడు వీనిని కుండయందువైచి 100 పలముల బెల్లముకలిపి లేహ్యపాకముగవండి అందు కర్కాటకశృంగి త్రికటుకములు చవ్యము మోడి చిత్రమూలము త్రిఫలములు యేలకులు లవంగపుచెక్క ఆకుపత్రి నాగకేసరములు తాళిసపత్రి లవంగములు సైంధవలవణము వస వోమము జీలకఱ్ఱ గంటుభారంగి వీటిని ప్రత్యేకము 3 పలములు గ్రహించి చూర్ణించి అందువైచి తేనె కుంచెడుచేర్చి కలియబెట్టిదించిన లేహ్యము సిద్ధంబగు. దీనిని సేవించిన శ్వాసకాస క్షయ వాంతి యెక్కిళ్ళు పాండు ఉదరము భగందరము పీనస ఆనాహము జ్వరము వీటిని నశింపంజేయు.

## పంచపత్రసార లేహ్యము.

శ్లో॥ వాసాభృంగీచనిర్గుండీ గోరంటాక్షుద్రమేవచ ।
ఏతేషాంపత్రమాదాయ స్వరసంచప్రపీడయేత్ ।
పిప్పలీమధుసంయుక్తం తీవ్రశ్వాసంవ్యపోహతి ॥

తా॥ అడ్డసరము గుంటగలగర వావిలి గోరింట వాకుడు వీటిఆకులరసమును ప్రత్యేకముగదీసి అందు పిప్పలిచూర్ణముచేర్చి లేహ్యపాకముగవండి తేనెచేర్చి సేవించిన తీవ్రశ్వాస నివర్తించు.

## కళింగాది లేహ్యము.

శ్లో॥ కళింగ ఫలసారంచ ప్రస్థంచ గుడసంయుతం । పలానిదశసం
చూర్ణ్య త్రికటుత్రిఫలానిచ । పృథక్కర్షంమధుద్వేచ పలాం
శంలేహయేత్తతః।ప్రాతరుద్ధాయనిష్కైకం సేవయేచ్ఛ్వాస



కాసినం।పాండుగుల్మోదరాష్ఠీల వాతాధ్మానాదిశూలికాః।
జీర్ణజ్వరంచశోఫంచ కామిలాంత్రప్రవృద్ధితామ్ ॥

తా॥ కొడిశపాలపండ్లరసము 1 ప్రస్థమునందు 10 పలముల బెల్లముచేర్చి లేహ్యపాకముగవండి అందు శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికెలు వీటిని ప్రత్యేకము కర్షప్రమాణము చూర్ణించివైచి 2 కర్షములు తేనెచేర్చి కలియబెట్టిన లేహ్యముసిద్ధంబగు, దానిని ప్రాతఃకాలమునందు నిష్కప్రమాణము సేవించిన శ్వాస కాస పాండువు గుల్మము వుదరము అష్ఠీలవాతము ఆధ్మానము శూల జీర్ణజ్వరము వాపు కామిల అంత్రవృద్ధి యివి నశించు.

## లఘువ్యాఘ్ర్యాది లేహ్యము.

శ్లో॥ క్షుద్రామూలతులాశతం చవిజయాషష్ఠీప్రస్థాంబుకుంభేపచేత్ ।
తత్క్వాథేవిజయాగుడస్య చతులాయష్టీచతుర్జాతకం ।
వ్యోషంత్రీణిపలానిమక్షికమధు పలాన్యావాప్యసిద్ధంజయేత్ ।
లేహ్యంశ్వాసమురోవిబంధ మరుచింకాసంశిరోహృద్గతం ॥

తా॥ వాకుడువేళ్ళు 100 పలములు 100 కరక్కాయలు 800 పలముల వుదకమునందువైచి కషాయముకాచి 4 వ భాగము మిగులునటులదించుకొని దానిని వడియగట్టి ఆకరక్కాయలవిత్తులుతీసి కషాయమునందువైచి 100 పలములు బెల్లము కలిపి లేహపాకముగవండి అందు యష్టిమధుకము లవంగపట్ట ఆకుపత్రి యేలకులు నాగకేసరములు శొంఠి పిప్పలి మిరియాలు వీటిని ప్రత్యేకము 3 పలములవంతున చూర్ణించివైచి తేనె 6 పలములుచేర్చి కలియబెట్టిన సిద్ధమగు. దానినిసేవించిన శ్వాస రొమ్మునొప్పి అరుచి కాస శిరోరోగము హృదయరోగము యివి నశించు.

## క్షుద్రాది లేహ్యము.

శ్లో॥ వ్యాఘ్రీశతంస్యాదభయాశతంచ ద్రోణేజలస్యప్రపచేత్కషాయం ।
తులాప్రమాణేనగుడేనయుక్తం పక్త్వాభయాభిస్సహతాభిరత్ర ।
శీతేక్షిపేత్షణ్మధునఃపలాని పలానిచత్రీణికటుత్రయస్య ।
త్వక్పత్రకైలాకరికేసరాణాంచూర్ణాత్పలంచేతిదేహదృష్టః ।
క్షుద్రావలేహఃకఫజాన్వికారాన్స శ్వాసశోషానపిపంచకాసాన్ ।
హిక్కామురోరోగమపస్మృతించ హత్వావివృద్ధింకురుతేనలస్య॥

తా॥ వాకుడు 100 పలములు కరక్కాయలు 100 పలములు వీటిని ద్రోణప్రమాణోదకమునందువైచి 4 వ పాలుమిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు

100 పలముల బెల్లముచేర్చి అందుండు కరక్కాయలలోని విత్తులనుదీసి మరలకషాయమునందువైచి లేహ్యపాకముగవండి చల్లారినపిదప 6 పలముల తేనెవైచి కటుత్రయము 3 పలములు లవంగపట్టి ఆకుపత్రి యేలకులు నాగకేసరములు వీటిని ప్రత్యేకము $\frac{1}{2}$ పలము చూర్ణించి వైచికలిపిన సిద్ధమగు. దానినిసేవించిన కఫవికారములు శ్వాస శోష పంచకాసలు యెక్కిళ్ళు హృదయరోగము అపస్మారము యివి నశించుటయేగాక అగ్నిసగాగలుగు.

## కంటకార్యాద లేహ్యము.

శ్లో॥ కంటకారీతులాంనీర ద్రోణేపక్త్వాకషాయకం । పాదశేషంగృ
హీత్వాచ తస్మిన్చూర్ణానిదాపయేత్ । పృథక్పలానిచైతాని
గుడూచీచవ్యచిత్రకాః । ముస్తంకర్కాటశృంగీచత్ర్యూషణం
ధన్వయాసకః। భార్గీరాస్నాసఠీచైవ శర్కరాపలవింశతి।ప్రత్యే
కంచపలాన్యష్టౌ ప్రదద్యాద్ఘృతతైలయోః । పక్త్వాలేహత్వ
మానీయ శీతేమధుపలాష్టకం । చతుఃపలంతు గాక్షీర్యాః
పిప్పలీనాంచతుఃపలం । క్షిప్త్వానిదధ్యాత్సుస్నిగ్ధే మృణ్మ
యేభాజనేశుభే । లేహోయంహన్తిహిక్కార్తం శ్వాసకాసాన
శేషతః ॥

తా॥ వాకుడు 100 పలములు ద్రోణప్రమాణోదకమునందువైచి 4 వ పాలు మిగులునటుల కషాయముకాచి అందు తిప్పతీగ చవ్యము చిత్రమూలము తుంగముస్తలు కర్కాటకశృంగి శొంఠి పిప్పలి మిరియాలు దూలగొండి భారంగి రాస్న కచ్చూరములు వీటిని ప్రత్యేకము 1 పలమువంతునచూర్ణించివైచి శర్కర 20 పలములు నెయ్యి నూనె యివిప్రత్యేకము 8 పలములుచేర్చి లేహ్యపాకముగవండి చల్లారినపిదప తేనె 8 పలములు తవక్షీరి 4 పలములు పిప్పలిచూర్ణము 4 పలములు వీటినన్నియు చేర్చికలిపి నేతితోమాగిన కుండయందునిచి ధాన్యపుటమిడి పిదప సేవించిన యెక్కిళ్ళు శ్వాస కాస యివి నివర్తించు.

## వాసావ లేహ్యము.

శ్లో॥ వాసాతులామష్టగుణేచనీరే విపాచ్యతాంపాద జలేనసాకం ।
క్షుణ్ణాథకంతద్విపచేచ్ఛవానాం ఖండాప్రయోజ్యాసకలస్యతుల్యా।
తతస్సముత్తార్యపలానిచాష్టౌ క్షౌద్రస్యచద్వేకిలవంశజాయాః ।



క్షిపేత్తథామాగధికాపలార్థం పలంచతుర్జాతభవంప్రయోజ్యం ।
యోజ్యంపలార్థంశ్వసనేచకాసే క్షయేఽపిత్తేకఫపీనసేచ ।
హృద్రోగకార్శ్యేకిలవిద్రధౌచ ఉరఃక్షతేశోణితవాన్తికోపే ॥

తా॥ అడ్డసరము 100 పలములు 800 పలముల నీళ్ళయందునిచి 4 వ పాలు మిగులునటులకాచి అందు కరక్కాయచూర్ణము ఖండశర్కర వీటిని ప్రత్యేకము 1 ఆఢకమువైచి లేహ్యపక్వముగవండి చల్లారినపిదప తవక్షీరి 2 పలములు పిప్పలి $\frac{1}{2}$ పలము చాతుర్జాతము 1 పలము వీటినిచూర్ణించివైచి తేనె 8 పలములుచేర్చికలిపి ధాన్యపుటమిడి పిదప సేవించిన శ్వాస కాస క్షయ రక్తపిత్తము కఫము పీనస హృద్రోగము కృశత్వము విద్రధి వురఃక్షతము రక్తవాన్తి వీటిని నశింపజేయు.

## ద్రాక్షాది లేహ్యము.

శ్లో॥ ద్రాక్షాంహరీతకీముస్తాం కర్కటాఖ్యాందురాలభాం ।
సర్పిర్మధుభ్యాంవిలిహ్యా శ్వాసాన్హన్తిసుదారుణాన్ ॥

తా॥ ద్రాక్ష కరక్కాయ తుంగముస్తలు కర్కాటకశృంగి దూలగొండి వీటిని చూర్ణించి నెయ్యి తేనెచేర్చి సేవించిన దారుణమగు శ్వాసలు మానును.

## హారిద్రాద్యవ లేహ్యము.

శ్లో॥ హరిద్రాంమరిచంద్రాక్షాం కణాంరాస్నాంశఠీంగుడం ।
కటుతైలంలిహ్యాహన్యాచ్ఛ్వాసాన్ప్రాణహరానపి ॥

తా॥ పసపు మిరియాలు ద్రాక్ష పిప్పలి రాస్న శొంఠి వీటిని చూర్ణించి అందు బెల్లము కటుతైలము వీటినికలిపి సేవించిన ప్రాణహరములగు శ్వాసలు మానును.

## భార్గ్యాది లేహ్యము.

శ్లో॥ ప్రలిహ్యాన్మధుసర్పిర్భ్యాం భార్గీంమధుకసంయుతాం ।
పథ్యాంతిక్తాకణావ్యోష యుక్తాంవాశ్వాసనాశినీం ॥

తా॥ భారంగి యష్టిమధుకము కరక్కాయ కటుకరోహిణి పిప్పళ్ళు శొంఠి పిప్పలి మిరియాలు వీటిని సమముగచూర్ణించి తేనె నెయ్యి కలిపిసేవించిన శ్వాస మానును.

## గుడాద్యవ లేహ్యము.

శ్లో॥ గుడదాడిమమృద్వీకా పిప్పలీవిశ్వభేషజైః ।
మాతులింగరసంక్షౌద్రం లీఢంశ్వాసనిబర్హణమ్ ॥

తా॥ బెల్లము దాడింబబెరడు ద్రాక్ష పిప్పలి శొంఠి వీటిని సమముగ మర్దించి మాదీఫలరసము తేనెచేర్చి కలిపి పుచ్చుకొనిన శ్వాస నివర్తించు.

## శిలాద్య లేహ్యము.

శ్లో॥ శిలావ్యోషాభయాహింగు మాణిమంధవిడంగకైః ॥
లేహస్సాజ్యమధుఃకాస హిక్కాశ్వాసేషుశస్యతే ॥

తా॥ మణిశిల శొంఠి పిప్పలి మిరియాలు యింగువ సైంధవలవణము వాయువిడంగములు వీటిని సమముగచూర్ణించి తేనె నెయ్యిచేర్చి పుచ్చుకొనిన కాస యెక్కిళ్ళు శ్వాస యివి మానును.

## విభీతక లేహ్యము.

శ్లో॥ ప్రస్థంవిభీతకానామ స్థివినాసాధయేదజామూత్రే ।
అయమేవలేహోబాలీఢో మధుసహితశ్శ్వాసకాసఘ్నః ॥

తా॥ విత్తులుతీసిన తానికాయలు 1 ప్రస్థము అజామూత్రమునందువండియుండించి చూర్ణముజేసి తేనెతోకలిపి పుచ్చుకొనిన శ్వాస కాస మానును.

## శృంగ్యాది చూర్ణము.

శ్లో॥ శృంగీకటుత్రయఫలత్రయ కంటకారీ భార్గీచపుష్కరజటాలవణానిపంచ। చూర్ణంపిబేద శిశిరేణజలేనహిక్కాశ్వాసోర్ధ్వవాతకసనారుచిషుప్రశస్తం ॥

తా॥ కర్కాటకశృంగి శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి ఉసిరికాయలు వాకుడు గంటుభారంగి పుష్కరమూలము జటామాంసి సైంధవలవణము సౌవర్చలవణము బిడాలవణము కాచలవణము పాదిరిలవణము వీటిని సమముగ చూర్ణించి వుష్ణోదకముతో పుచ్చుకొనిన యెక్కిళ్ళు శ్వాస వూర్ధ్వవాతము కాస అరుచి యివి నశించు.

## శుంఠ్యాది చూర్ణము.

శ్లో॥ శుంఠీకణామరిచ నాగదళంత్వగేలా చూర్ణీకృతంక్రమ వివర్ధిత మూర్ధ్వమంత్యాత్ । ఖాదేదిదంసమసితం గుదజాగ్నిమాంద్య కాసారుచిశ్వసనకంఠహృదామయేషు ॥

తా॥ శొంఠి 6 భాగములు పిప్పళ్ళు 5 భాగములు మిరియాలు 4 భాగములు నాగకేసరము 3 భాగములు లవంగపట్ట 2 భాగములు యేలకులు 1 భాగము వీటిని



క్రమముగచూర్ణించి యీచూర్ణమునకు సమము చక్కెర చేర్చి పుచ్చుకొనిన మూలవ్యాధి అగ్నిమాంద్యము కాస అరుచి శ్వాస కంఠరోగము హృదయరోగము యివి నివర్తించు.

## మర్కటీ చూర్ణము.

శ్లో॥ మర్కటీనాంతుబీజానాం చూర్ణంమాక్షికసర్పిషా ।
ప్రలిహ్యాత్ప్రాతరుత్థాయ శ్వాసార్తఃశ్వాస్థ్యమాప్నుయాత్ ॥

తా॥ దూలగొండివిత్తులచూర్ణమును తేనె నెయ్యి వీటితోచేర్చి పుచ్చుకొనిన శ్వాస మానును.

## శఠ్యాది చూర్ణము.

శ్లో॥ శఠీభార్గీవచావ్యోష పథ్యారుచకకట్ఫలం ।
తేజోహ్వాపౌష్కరంశృంగీ సక్షౌద్రంశ్వాసకాసహృత్ ॥

తా॥ కచూరములు భారంగి వస శొంఠి పిప్పలి మిరియాలు కరక్కాయపాదిరి లవణము కాయఫలము తేజోహ్వ పుష్కరమూలము కర్కాటకశృంగి వీటిని సమాంశములుగచూర్ణించి తేనెకలిపి పుచ్చుకొనిన శ్వాసకాస మానును.

## భార్గ్యాది చూర్ణము.

శ్లో॥ భార్గీనాగరయోశ్చూర్ణం లీఢమార్ద్రికవారిణా ।
శ్వాసంనిహన్తిదుర్ధర్షం పంచాననఇవద్విపం ॥

తా॥ భారంగి శొంఠి వీటిని చూర్ణించి అల్లపురసముతో పుచ్చుకొనిన శ్వాస మానును.

## విడంగాది చూర్ణము.

శ్లో॥ విడంగంపిప్పలీచైలా త్వచంచప్రతికర్షకం ।
ద్వికర్షమరిచంచూర్ణం నాగరంచచతుఃపలం ।
సర్వైస్తుల్యాసితాయోజ్యా కర్షమాత్రంచభక్షయేత్ ।
శ్వాసకాసజ్వరప్లీహ పాండురోగజ్వరాపహం ॥

తా॥ వాయువిడంగములు పిప్పళ్ళు యేలకులు లవంగపట్ట యివి ప్రత్యేకము 1 కర్షము మిరియాలు 2 కర్షములు శొంఠి 4 పలములు వీటినిచూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చి కర్షమాత్రముభక్షించిన శ్వాస కాస జ్వరము ప్లీహము పాండు యివి నశించు.

## దాడిమాది చూర్ణము.

శ్లో॥ దాడిమంనాగరంహింగు కృష్ణాచలవణంసమం ।
అమ్లవేతససంయుక్తం శ్వాసహృద్రోగజిద్భవేత్ ॥

తా॥ దాడింబబెరడు శొంఠి యింగువ పిప్పళ్ళు సైంధవలవణము వీటిని చూర్ణించి అమ్లవేతసరసముతోచేర్చి పుచ్చుకొనిన శ్వాస హృద్రోగము మానును.

## కూష్మాండశిఖా చూర్ణము.

శ్లో॥ కూష్మాండశిఖాచూర్ణం పీతంకోష్ణేనవారిణా ।
శీఘ్రంశమయతిశ్వాసం కాసంచాపిసుదారుణమ్ ॥

తా॥ గుమ్మడివేళ్ళచూర్ణమును వుష్ణోదకముతోపుచ్చుకొనిన శ్వాస కాస యివి మానును.

## పారదాది గుటికలు.

శ్లో॥ పారదంగంధకంనాగం తామ్రంవ్యోషానలైస్సమం।సర్జరసేన
సంచూర్ణ్య ప్రదేయా భావనాదశ । పునఃపత్ర రసేనమ్య
క్చార్ద్రికస్యరసైస్తథా । మిరిప్రమాణాకఫజి త్కార్యానా
గుటికోత్తమా । మందాగ్నికఫరోగేషు శ్వాసకాసేవిశేషతః।
ఆధ్మానప్రతిపన్నార్త ప్రదేయాసుఖకారిణీ ॥

తా॥ పాదరసము గంధకము నాగభస్మము తామ్రభస్మము శొంఠి పిప్పలి మిరియాలు చిత్రమూలము సర్జరసము వీటిని సమభాగములుగ చూర్ణించి తమలపాకు రసముచే 10 భావనలుజేసి అల్లపురసముచే 10 భావనలుజేసి మిరియప్రమాణము మాత్రలుజేసి సేవించిన మందాగ్ని కఫరోగము శ్వాస కాస ఆధ్మానము యివినశించు.

## లవంగాది గుటికలు.

శ్లో॥ లవంగమరిచేతుల్యై త్రిఫలారసభావితే ।
బబ్బూలస్యత్వచఃకార్యా గుటీశ్వాసకఫాపహా ॥

తా॥ లవంగములు మిరియాలు త్రిఫలములు వీటినిచూర్ణించి తుమ్మచెక్క కషాయముచే భావనజేసి మాత్రలుజేసిసేవించిన శ్వాస కాస యివి నివర్తించు.

## అన్యచ్చ.

శ్లో॥ లవంగత్రికటూనాగ భృంగీక్షుద్రావిభీతకైః ।
కన్యారసేనగుటికా కార్యాశ్వాసనివారిణీ ॥



తా॥ లవంగములు శొంఠి పిప్పలి మిరియాలు నాగభస్మము గుంటగలగర వాకుడు తాడికాయ వీటిని సమముగచూర్ణించి కలబందరసముచే భావనచేసి మర్దించి మాత్రలుజేసిపుచ్చుకొనిన శ్వాస నివర్తించు.

## త్రికటు నటుకములు.

శ్లో॥ త్రికటుటంకణంనాగ పత్రేణాక్రియతేనటీ ।
మిరీప్రమాణాకఫజి న్నామ్నాత్రిపురభైరవీ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు వెలిగారము వీటినిచూర్ణించి తమలపాకుల రసముచేనూరి మాత్రలుజేసిపుచ్చుకొనిన శ్వాస మానును.

## ఫలత్రయ గుటికలు.

శ్లో॥ ఫలత్రయంనాగరదారుకృష్ణా విషాన్యపావేల్లసువర్ణబీజైః ।
దినత్రయంభృంగరసైర్విమర్ద్య కార్యాగుటీశ్వాసకఫాపహారిణీ ॥

తా॥ ఫలత్రయము శొంఠి దేవదారు పిప్పళ్ళు వత్సనాభి కురువేరు మిరియాలు వుమ్మెత్తవిత్తులు వీటిని గుంటగలగరఆకురసముచే 3 దినములు మర్దించి మాత్రలుజేసి సేవించిన శ్వాస కఫము యివి మానును.

## తాళీస ఘృతము.

శ్లో॥ తాళీసపత్రంత్రాయన్తీ జీవన్తీకుష్ఠసైంధవం ।
కణాకరంజజీవన్తీ పుష్కరంభీషణాగ్నిభిః ।
పథ్యాజ్యోతిష్మతీయుక్తైః సర్పిర్జలచతుర్గుణం ।
హింగుపాదయుతంసిద్ధం సర్వశ్వాసహరంపరం ॥

తా॥ తాళిసపత్రి నేలతాడిదుంప కలుగచ్చవేళ్ళు మనుబాలవేళ్ళు చంగల్వకోష్ఠు సైంధవలవణము పిప్పళ్ళు కానుగవేళ్ళు తవసివేళ్ళు పుష్కరమూలము చిత్రమూలము కరక్కాయ జ్యోతిష్మతీవిత్తులు యివి సమాంశములు 1 పదార్థములో 4 గో పాలు యింగువ వీటినిచూర్ణించి నేతికి 4 గో పాలు చూర్ణము నేతికిసమం పాలు నేతికి చతుర్గుణం నీళ్ళుబోసి ఘృతపక్వముగవండి సేవించిన శ్వాస నివర్తించు.

## పంచసార ఘృతము.

శ్లో॥ వాసామృతాభృంగరాజ కాసమర్దనిదిగ్ధికా । సాతుభ్యొరస
మాదాయ ద్విగుణేసర్పిషస్తథా। భార్గీవిళంగత్రిఫలా రాస్నా

వ్యోషయవాహ్వయం । కర్కటక్యాంచమతిమాన్ చూర్ణీ
కృత్వాతతోభిషక్ । శ్వాసంక్షయమసృక్పిత్తం హృద్రోగం
విషమజ్వరం।పంచసారమిదంసర్పిః పంచకాసనివారణం ॥

తా॥ అడ్డసరము తిప్పతీగ గుంటగలగర కసివింద వాకుడు వీటిరసము 2 భాగములు నెయ్యి 1 భాగము వీటికిసమముగ పాలుచేర్చి ఘృతపక్వముగకాచి అందు భారంగి వాయులవంగములు త్రిఫలములు రాస్న త్రికటుకములు యవక్షారము కర్కాటకశృంగి వీటి చూర్ణమును నేతికి 9 వ పాలు కలిపి సేవించిన శ్వాస క్షయ రక్తపిత్తము హృద్రోగము విషమజ్వరము పంచకాసలు యివి హరించు.

భార్ఙ్గీగుడ రసాయనము.

శ్లో॥ శతంసంగృహ్యభార్ఙ్గ్యాస్తుదశమూల్యాస్తథాశతం । శతంహరీ
తకీనాంచ పచేత్తోయేచతుర్గుణే। పాదావశేషేతస్మింస్తు రసే
వస్త్రనిపీడతే।ఆలోఢ్యచతులాంపూతాం గుడస్యాహ్యభయాం
తతః।పునఃపచేత్తుమృద్వగ్నౌ యావల్లేహత్వమేతితత్ ।శీతేచ
మధువస్త్రత్ర షట్పలానివినిఃక్షిపేత్ । త్రికటు త్రిసుగంధంచ
పలమాత్రంపృధక్పృథక్ ।యవక్షారంకర్షయుగ్మంసంచూర్ణ్య
ప్రక్షిపేత్తతః।భక్షయేదభయామేకాం లేహస్యార్థపలంతథా।
శ్వాసంసుదారుణంహన్తి కాసంపంచవిధంతథా । అర్శాంస్య
రోచకంగుల్మం శకృద్భేదంక్షయంతథా॥స్వరవర్ణప్రదోహ్యేష
జఠరాగ్నేః ప్రదీపనః । నామ్నాభార్ఙ్గీ గుడఃఖ్యాతోభిషగ్భి
స్సకలైర్మతః ॥

తా॥ భారంగి దశమూలములు కరక్కాయలు యివి ప్రత్యేకము 100 పలములు 400 పలముల నీళ్ళయందువైచి 4 వ పాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు 100 పలములబెల్లము విత్తులనుతీసి కరక్కాయలనువైచి మందాగ్నిచే లేహపాకముగవండి అందు శొంఠి పిప్పలి మిరియాలు లవంగపట్ట లవంగపత్రి యేలకలు యివి ప్రత్యేకము 1 పలము యవక్షారము 2 కర్షములు వీటిచూర్ణము తేనె 6 పలములు చేర్చికలిపి పూటకు 1 కరక్కాయ $\frac{1}{2}$ పలము లేహము భక్షించిన శ్వాస పంచవిధ కాసలు అర్శస్సు అరోచకము గుల్మము విడ్భేదము క్షయము యివి నశించు. మఱియు స్వరము వర్ణము జాఠరాగ్ని దీప్తి వీటిని గలుగంజేయు.



శ్వాసకు పథ్యములు.

శ్లో॥ విరేచనంస్వేదనధూమ్రపాన ప్రచ్ఛర్దనానిస్వపనందివాచ ।
పురాతనాష్షష్టికరక్తశాలి కుళుత్థగోధూమయవాప్రశస్తాః ।
శశాహిభుక్తిత్తిరిలావదక్షః శుకాదయోధన్వమృగాద్విజాశ్చ ।
పురాతనంసర్పిరజాప్రభూతం పయోఘృతంవాపిసురామధూని ।
పటోలవార్తాకరసోనబింబీ జంబీరతండులీయవాస్తుకంచ ।
ద్రాక్షాత్రుటిఃపౌష్కరముష్ణవారికటుత్రయంగోజనితంచమూత్రమ్
అన్నానిపానానిచభేషజాని శ్లేష్మానిలఘ్నానిచపథ్యవర్గః ॥

తా॥ విరేచనము స్వేదనము ధూమపానము వాంతి దివానిద్ర 60 దినముల పంటగల పాతయెఱ్ఱబియ్యము గోధుమలు యవలు కుందేలు నెమలి తిత్తిరి లావుకపిట్ట పాలపక్షి చిలుక యివి మొదలగువాటిమాంసము ధన్వమృగము పక్షులు వీటిమాంసము పాతనెయ్యి మేకనెయ్యి పాలు మద్యము తేనె పొట్లకాయ వంకాయ వెల్లుల్లి దొండకాయ జంబీరము చిత్తీకూర వాస్తుకము ద్రాక్ష యేలకలు పుష్కరమూలము వుష్ణోదకము త్రికటుకములు గోమూత్రము శ్లేష్మవాత నివర్తకములగు అన్నములు పానములు ఔషధములు యివి శ్వాసకు పథ్యములని తెలియవలయు.

అపథ్యములు.

శ్లో॥ రక్తస్రావం పూర్వవాతాన్నపానం మేషీసర్పిర్దుగ్ధమంభోపి
దుష్టం । మత్స్యకందాస్సర్షపాశ్చాన్నపానం రూక్షంశీతం
గుర్వపిశ్చాపవర్జ్యం। మూత్రోద్గారచ్ఛర్దితృట్ శ్వాసరోధో
నస్యంబస్తిర్దంతకాష్ఠంశ్రమంచ ॥

తా॥ రక్తస్రావము తూర్పుగాలి వాతకరములగు అన్నపానములు గొఱ్ఱెనెయ్యి పాలు దుష్టమగుపుదకము మత్స్యము కందమూలములు ఆవాలు రూక్షము శీతలము గురుకరము యిట్టి అన్నపానములు మూత్రము వుద్గారము ఛర్ది దప్పి శ్వాస వీటి నిరోధము నస్యము వస్తికర్మ దంతకాష్ఠము శ్రమ వీటిని శ్వాసరోగి వర్జించవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

ఆంధ్రతాత్పర్యము.

## హిక్కాప్రకరణము.

### హిక్కారోగ కర్మవిపాకము.

శ్లో॥ అకృత్వాబ్రాహ్మణోభుంక్తే స్నానహోమజపాదికం।
సహిక్కారోగసంయుక్తస్తత్పాపస్యాపనుత్తయే ।
చాంద్రాయణత్రయంకుర్యాత్ త్రీన్కృచ్ఛ్రాంశ్చసమాచరేత్॥

తా॥ బ్రాహ్మణుడు స్నానము హోమము జపము వీటినిచేయకనే భోజనము చేసిన హిక్కారోగముగలవాడగు. అప్పాపము నివర్తించుటకై 3 చాంద్రాయణములం జేసి 3 కృచ్ఛ్రములంజేసిన హిక్కారోగము నివర్తించు.

### హిక్కానిదానము.

శ్లో॥ విదాహిగురువిష్టంభి రూక్షాభిష్యందిభోజనైః ।
శీతపానాశనస్నాన రజోధూమాతపానిలైః ।
వ్యాయామకర్మభారాధ్వ వేగఘాతాపతర్పణైః ।
హిక్కాశ్వాసశ్చకాసశ్చ నృణాంసముపజాయతే ॥

తా॥ విదాహకరములగు మద్యమరీచాదికములు గురుపదార్థములు విష్టంభకర పదార్థములు రూక్షపదార్థములు అభిష్యందిపదార్థములు వీటిని భోజనముజేయుట శీతపానము శీతాన్నభక్షణము శీతోదకస్నానము రజము ధూమము యెండ వాయువు వ్యాయామము భారవహనము అతిమార్గగమనము మూత్రపురీషాదివేగనిరోధము అపతర్పణక్రియ వీట్లచే యెక్కిళ్ళు శ్వాస కాస యివి జనించు.

### సంప్రాప్తి.

శ్లో॥ ముహుర్ముహుర్వాయురుదేతిసస్వనో యకృత్ప్లీహాంత్రాణి
ముఖాదివాక్షిపత్ । సఘోషవానాశుహినస్తియస్మాత్తతస్తు
హిక్కేత్యభిధీయతేబుధైః ॥



తా॥ హృదయస్థమగువాయువు కంఠమువందుండువాయువు యివియకృత్ప్లీహ పేగులు వీటినెగరవేయుచు పలుమారు విలక్షణమైనశబ్దయుక్తముగ నోటివలన బైటికివెడలు. నీవాయువు త్వరితముగ ప్రాణమును నశింపజేయుగాన దీనిని హిక్కయనియు యెక్కిళ్ళనియు వచించెదరు.

### హిక్కాభేదములు.

శ్లో॥ అన్నజాంయమళాంక్షుద్రాం గంభీరాంమహతీంతథా ।
వాయుఃకఫేనానుగతః పంచహిక్కాఃకరోతిచ ॥

తా॥ వాతము కఫముతోగలసి అన్నజహిక్క యమళహిక్క క్షుద్రహిక్క గంభీరహిక్క మహాహిక్కలను 5 విధములైన హిక్కలను గలుగంజేయు.

### పూర్వరూపము.

శ్లో॥ కంఠోరసోగురుత్వంచ వదనస్యకషాయతా ।
హిక్కానాంపూర్వరూపాణి కుక్షేరాటోపఏవచ ॥

తా॥ కంఠము రొమ్ము వీటియందు జడత్వము నోటియందువగరు కుక్షియం దారాటము యివి హిక్కకు పూర్వరూపములని యెఱుంగవలయు.

### అన్నజహిక్కా నిదానము.

శ్లో॥ పానాన్నైరతిసంయుక్తైః సహసాపీడితోనిలః ।
హిక్కయత్యూర్ధ్వగోభూత్వా విద్యాత్తామన్నజాంభిషక్ ॥

తా॥ అన్నపానములను మిక్కుటముగ సేవించుటవలన వాతము అకస్మాత్తుగ పీడింపబడినదై ఊర్ధ్వగతంబై యెక్కిళ్ళనుగలుగంజేయునది అన్నజహిక్కయనంబడు.

### యమళాహిక్కా నిదానము.

శ్లో॥ చిరేణయమళైర్వేగైర్యాహిక్కాసంప్రవర్తతే ।
కంపయన్తీశిరోగ్రీవం యమళాంతాంవినిర్దిశేత్ ॥

తా॥ చిరకాలముమీద యెక్కిళ్ళు జంటగగలసి మిగులతీవ్రముగ బయలువెడలుట శరీరము కంఠము యివివణుకుట యిట్టిలక్షణములుగలది యమళహిక్కయని యెఱుంగవలయు.

### క్షుద్రహిక్కా నిదానము.

శ్లో॥ ప్రకృష్టైర్యావేగైర్మందైస్సమభివర్తతే ।
క్షుద్రికానామసాహిక్కా జత్రుమూలాత్ప్రధావతి ॥

తా॥ చిరకాలముమీద ఎక్కిళ్ళు జత్రుమూలమునుంచి మందముగ జనించిన క్షుద్రహిక్కయని యెరుంగవలయు. జత్రుమూలమన మెడకొంకులు.

## గంభీరహిక్కా నిదానము.

శ్లో॥ నాభిప్రవృత్తాయాహిక్కా ఘోరాగంభీరనాదినీ ।
శుష్కాస్యకంఠజిహ్వాస్యా చ్ఛ్వాసకాసరుజాకరీ ।
అనేకోపద్రవవతీ గంభీరానామసాస్మృతా ॥

తా॥ ఎక్కిళ్ళు నాభివలనవెడలి గంభీరశబ్దము నోరు కంఠము నాలుక యివి యెండుట వుబ్బసము దగ్గు దప్పి జ్వరము మొదలగు వుపద్రవములతోగూడి భయంకరముగ వెడలిన గంభీరహిక్క యనంబడు.

## మహాహిక్కా నిదానము.

శ్లో॥ మర్మాణ్యుత్పీడయంతీవ సనతంయాప్రవర్తతే ।
మహాహిక్కేతిసాజ్ఞేయా సర్వగాత్రప్రకంపనీ ॥

తా॥ రొమ్ము నాభి పొత్తికడుపు మొదలగు మర్మస్థలములయందు పీడ ఎల్లపుడు ఎక్కిళ్ళు సర్వాంగములయందు వణుకు యిట్టిలక్షణములుగలది మహాహిక్కయని యెరుంగవలయు.

## అసాధ్యహిక్కా నిదానము.

శ్లో॥ ఆయమ్యతేహిక్కతోయస్య దేహాదృష్టిశ్చోర్ధ్వంతామ్య
తేయస్యనిత్యం । క్షీణోన్నద్విట్ క్షౌతియశ్చాతి మాత్రంతౌ
ద్వౌచాంత్యౌవర్జయేద్ధిక్కమానౌ । అతిసంచితదోషస్యభక్త
చ్ఛేదకృశస్యచ । వ్యాధిభిఃక్షీణదేహస్య వృద్ధస్యాతివ్యవా
యినః। ఆసాంయాసాసముత్పన్నా హిక్కాహంత్యాశుజీవితం।
యాచకాసప్రలాపార్తి మోహతృష్ణాసమన్వితా ॥

తా॥ గంభీరహిక్క మహాహిక్కలను యెక్కిళ్ళు జనించునపుడు శరీరము ఊర్ధ్వముగ యీడ్వబడుట ఊర్ధ్వదృష్టి గ్లాని శరీరకృశత్వము అన్నద్వేషము మిక్కుటముగ తుమ్ములు యివిగలిగిన అట్టిరోగిని వైద్యుడు వర్జించవలయు. మరియు మిక్కుటముగ దోషసంచయము అన్నద్వేషము కృశత్వము వ్యాధిచే దేహక్షయము యివిగల పురుషునికి వృద్ధునికిని అతిమైథునమునందు ప్రవర్తించినవానికిని ఎక్కిళ్ళతో నేదిజనించినను అట్టిమనుజుడు మృతినిజెందు. మరియు కాసము ప్రలాపము పీడ మోహము దప్పి వీటితోగూడి ఎక్కిళ్ళు జనించిన యదియు నసాధ్యమని యెరుంగవలయు.



## కులిత్థాది కషాయము.

శ్లో॥ కులిత్థానాగరంవ్యాఘ్రీ వాసాభిఃక్వథితండలం ।
పీతంపుష్కరసంయుక్తం హిక్కాశ్వాసనివారణమ్ ॥

తా॥ ఉలవలు శొంఠి వాకుడు అడ్డసరము వీటిని కషాయముబెట్టి అందు ఆమదపువేరు చూర్ణమునుజేర్చి పుచ్చుకొనిన ఎక్కిళ్ళు శ్వాస యివి నశించు.

## అభయాది కల్కము.

శ్లో॥ అభయానాగరకల్కంపౌష్కర యావశూకమరిచకల్కంవా ।
తోయేనోష్ణేనపిబత శ్వాసహిక్కాంనియచ్ఛతి ॥

తా॥ కరక్కాయ శొంఠి వీటిని కల్కముగజేసిగాని లేక పుష్కరమూలము యవశూకములు మిరియాలు వీటిని కల్కముజేసిగాని వుష్ణోదకముతో పుచ్చుకొనిన శ్వాస ఎక్కిళ్ళు యివి నివర్తించు.

## చంద్రసూర కషాయము.

శ్లో॥ చంద్రసూరసబీజాని క్షిపేదష్టగుణేజలే ॥
యదామృదూనిగృహ్ణీయా త్తతోవాససిగాలయేత్ ।
హిక్కాతివేగకలల స్తంజ్జలంపలమాత్రయా ।
పిబేత్పునఃపునశ్చాపి హిక్కాశీఘ్రంప్రణశ్యతి ॥

తా॥ తుంగముస్తవిత్తులు 1 భాగము 8 భాగముల వుదకమునందువైచి విత్తులు మెత్తవగువరకు కషాయముగాచి వడియగట్టి వొక్కొక్కపలముచొప్పున పలుమారు పానముచేసిన ఎక్కిళ్ళు నివర్తించు.

## దశమూలీ కషాయము.

శ్లో॥ దశమూలీజలయుతం హితంహిక్కాసుయోజయేత్ ।
శ్వాసకాసహరస్సర్వో విధిరత్రాపియుజ్యతే ॥

తా॥ దశమూలములను కషాయముబెట్టి పుచ్చుకొనిన హిక్కారోగము నివర్తించు.

## కులిత్థాది కషాయము.

శ్లో॥ కులిత్థయవకోలాంబు దశమూలబలాజలమ్ ।
పానార్థకల్పయేత్కాస హిక్కాశ్వాసప్రశాంతయే ॥

తా॥ ఉలవలు యవలు రేగువట్టివేరు దశమూలములు చిట్టాముట్టి వీటిని కషాయముబెట్టి పుచ్చుకొనిన కాస ఎక్కిళ్ళు శ్వాస యివి నివర్తించు.

## ధాత్ర్యాది కషాయము.

శ్లో॥ ధాత్రీచమాగధీశుంఠీ క్వాథస్త్వేషాంసితాయుతః ।
హీనస్త్రిహృదయోద్భూతాం హిక్కాంప్రాణాపనోదినీమ్ ॥

తా॥ ఉశిరికెవలుపు పిప్పళ్ళు శొంఠి వీటిని కషాయముబెట్టి చక్కెరచేర్చి పుచ్చుకొనిన ప్రాణమును హరించెడిదైనను హిక్కారోగము నివర్తించు.

## దశమూలీ కషాయము.

శ్లో॥ దశమూలీకషాయేణ మధునాచసమన్వితం ।
కాన్తాయోభస్మహిక్కానాం పంచానాంపంచతాంనయేత్ ॥

తా॥ దశమూలకషాయమునందు తేనె కాన్తలోహభస్మము వీటినికలిపి పుచ్చుకొనిన పంచహిక్కలు నివర్తించు.

## శంఖమూళ రసము.

శ్లో॥ రసాభ్రిహేమభస్మాని వైక్రాన్తంసర్వతుల్యకం ।
సర్వైఃపంచగుణంశంఖ చూర్ణంశుష్కంవిమర్దయేత్ ।
లేహయేన్మధునామాష చతుష్కంసానుపానకం ।
హిక్కాంపంచవిధాంహన్తి ముమూర్షోరపితత్క్షణాత్ ॥

తా॥ పాదరసభస్మము అభ్రికభస్మము సువర్ణభస్మము వీటిని సమభాగములుగ గ్రహించి వీటికి సమము వైక్రాన్తభస్మము వీటికి 5 దింతలు శంఖభస్మమునుచేర్చి మర్దించి 4 మాషములయెత్తు తేనెతో సేవించిన పంచవిధహిక్కలు నివర్తించు.

## మేఘడంబర రసము.

శ్లో॥ తండులీయద్రవైఃపిష్టం సూతతుల్యంచగంధకం।వజ్రమూషా
గతంచైవ భూధరేభస్మతాంవ్రజేత్ । దశమూల కషాయేణ
భావయేత్త్రిహరద్వయం । గుంజాద్వయంహరత్యేష హిక్కా
శ్వాసంజ్వరంకిల।అనుపానేనదాతవ్యో రసోయంమేఘడంబరః ॥

తా॥ శుద్ధిజేసినపాదరసము శుద్ధిగంధకము సమములుగగ్రహించి చిర్రివేళ్ళ రసముచేనూరి ముద్దలుజేసి వజ్రమూషయందునిచి భూధరపుటమిడి సాంగశీతలమున దీసి మరల నాభస్మమును దసమూలకషాయముచే 2 యామములు భావనజేసి 2 గురిగింజలయెత్తు అనుపానయుక్తముగ సేవించిన హిక్క శ్వాస జ్వరము యివి నివర్తించు.



## హారిద్రాది లేహము.

శ్లో॥ హారిద్రామరిచంద్రాక్షా గుడంరాస్నాకణాశఠీ ।
లిహ్యాత్తైలేనవిలిహచ్ఛ్వాసంప్రాణహరామపి ।
హిక్కాంశ్వాసంచహరతి ప్రబలామపితత్క్షణాత్ ॥

తా॥ పసపు మిరియాలు ద్రాక్ష బెల్లము రాస్న పిప్పళ్ళు కచ్చూరములు వీటిని చూర్ణించి తైలమునందుకలిపి పుచ్చుకొనిన ప్రాణహరంబులగు శ్వాస ఎక్కిళ్ళు యివి నివర్తించు.

## శిఖి లేహ్యము.

శ్లో॥ శిఖిపింఛభస్మకృష్ణాచూర్ణం మధుమిశ్రితంముహుర్లీఢం ।
హిక్కాంహరతిప్రబలాం శ్వాసంచైవాతిదుస్తరాంఛర్దిమ్ ॥

తా॥ నెమలిరెక్కభస్మము పిప్పలిచూర్ణము వీటిని తేనెలోకలిపి మాటిమాటికి పుచ్చుకొనిన ప్రబలమగు ఎక్కిళ్ళు శ్వాస దుస్తరమగు వాన్తి యివి నివర్తించు.

## పిప్పల్యాద లేహము.

శ్లో॥ పిప్పలీమూలమధుకం గుడగోశ్వశకృద్రసాన్ ।
హిధ్మాభిష్యందకాసఘ్నాన్ లిహేన్మధుఘృతాన్వితాన్ ॥

తా॥ పిప్పలిమూలము యష్టిమధుకము బెల్లము గోమయము గుఱ్ఱపులద్ది వీటిని కషాయముబెట్టి వడియగట్టి తేనె నెయ్యిచేర్చి పుచ్చుకొనిన ఎక్కిళ్ళు అభిష్యందము కాస యివి నివర్తించు.

## కోలమజ్జాది లేహ్యము.

శ్లో॥ కోలమజ్జాంజనంలాజా స్తిక్తాకాంచనగైరికం ।
కృష్ణాధాత్రీసితాశుంఠీ కాసీసందధినామచ ।
పాటల్యాస్సఫలంపుష్పం కృష్ణాఖర్జూరముస్తకం ।
షడేతేపాదికాలేహా హిక్కాఘ్నామధుసంయుతాః ॥

తా॥ రేగుపండ్లగింజలు సుర్మారాయి పేలపిండి కటుకరోహిణి నాగకేసరములు కావిరాయి వీటినిచూర్ణించి తేనెచేర్చిగాని పిప్పళ్ళు వుశిరికెవలుపు చక్కెర శొంఠి కాసీసము దధి వీటినిచూర్ణించి తేనెచేర్చిగాని పాటలీఫలము పుష్పములు పిప్పలి ఖర్జూరము తుంగముస్తలు పాదికా వీటినిచూర్ణించి తేనెచేర్చిగాని సేవించిన ఎక్కిళ్ళు మానును.

### యష్ట్యాది చూర్ణము.

శ్లో॥ యష్ట్యాహ్వయంవామాక్షి కేణావలీఢంకణాచూర్ణంశర్కరా
ఢ్యంచకింవా। సర్పిఃకోష్ణంక్షీరముష్ణం రసోవాహన్యాదిక్షో
పానతఃపంచహిక్కాః ॥

తా॥ యష్టిమధుకచూర్ణమును తేనెలోకలిపి పుచ్చుకొనినను లేక పిప్పలి చూర్ణమును శర్కరచేర్చి పుచ్చుకొనినను లేక కొంచెము వుష్ణముగనుండు పాలు నెయ్యి చెరుకురసము వీటిని పుచ్చుకొనినను పంచవిధహిక్కలు మానును.

### విశ్వా చూర్ణము.

శ్లో॥ విశ్వాశివాకణాచూర్ణ స్ససితస్సమధుస్మృతః।
గుడూచీనాగరంనస్యం హిక్కాధిక్కారకారకం ॥

తా॥ శొంఠి కరక్కాయ పిప్పళ్ళు వీటిచూర్ణమున చక్కెర తేనెజేర్చి పుచ్చుకొనినను లేక తిప్పతీగ శొంఠి వీటినిచూర్ణించి నస్యముజేసినను హిక్కారోగము మానును.

### కృష్ణా చూర్ణము.

శ్లో॥ కృష్ణామలకశుంఠీనాం చూర్ణంమధుసితాయుతం।
ముహుర్ముహుఃప్రయోక్తవ్యం హిక్కాశ్వాసనివారణం ॥

తా॥ పిప్పళ్ళు వుశిరికెపలుపు శొంఠి వీటినిచూర్ణించి తేనె చక్కెరచేర్చి పలుమారు పుచ్చుకొనిన హిక్క శ్వాస యివి నివర్తించు

### శృంగ్యాది చూర్ణము.

శ్లో॥ శృంగీకటుత్రిక ఫలత్రయకంటకారీ భార్గీసపుష్కరజటాలవణా
నిచైషామ్। చూర్ణంపిబేదశిశిరేణజలేనహిక్కాం శ్వాసోర్ధ్వ
వాతకసనారుచిపీనసేషు ॥

తా॥ కర్కాటకశృంగి శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికెలు వాకుడు భారంగి పుష్కరమూలము జటామాంసి సైంధవలవణము వీటిని చూర్ణించి వుష్ణోదకముతో సేవించిన హిక్క శ్వాస ఊర్ధ్వవాతము కాస అరుచి పీనస యివినశించు.

### భార్గ్యాది చూర్ణము.

శ్లో॥ హిక్కాశ్వాసీపిబేద్భార్గీం సవిశ్వాముష్ణవారిణా।
నాగరంవాసితాభార్గీ సౌవర్చలసమన్వితం ॥



తా॥ భారంగి శొంఠి వీటినిచూర్ణించి వుష్ణోదకముతో సేవించినను శొంఠి భార్గి సౌవర్చలవణము వీటినిచూర్ణించి చక్కెరజేర్చి పుచ్చుకొనిన హిక్కా శ్వాసలు మానును.

### దశమూలాది యవాగు.

శ్లో॥ దశమూలీసఠీరాస్నా పిప్పలీవిశ్వపౌష్కరైః।
శృంగీసామలకీభార్గీ గుడూచీనాగరాదిభిః।
యవాగూంమధునాసిద్ధాం కషాయంవాపిబేన్నరః।
కాసహృద్గ్రహపార్శ్వార్తి హిక్కాశ్వాసప్రశాంతయే ॥

తా॥ దశమూలములు కచ్చూరములు రాస్న పిప్పలి శొంఠి పుష్కరమూలము కర్కాటకశృంగి నేలవుశిరిక గంటుభారంగి తిప్పతీగ తుంగముస్తలు వీటిచే సిద్ధము చేయబడిన యవాగునందు తేనెవైచిపుచ్చుకొనినను లేక వీటికషాయమును పుచ్చుకొనినను కాస హృద్రోగము పార్శ్వశూల ఎక్కిళ్ళు వీటిని నివర్తింపంజేయు.

శ్లో॥ హింగుసౌవర్చలాజాజి బిడపుష్కరచిత్రకైః।
సిద్ధాకర్కటశృంగ్యాచ యవాగూశ్శ్వాసహిక్కినాం ॥

తా॥ ఇంగువ సౌవర్చలవణము జీలకఱ్ఱ బిడాలవణము పుష్కరమూలము చిత్రమూలము కర్కాటకశృంగి వీటిచే సిద్ధముచేయబడిన యవాగును పానముజేసిన ఎక్కిళ్ళు శ్వాస ఇవి నశించు.

### పాటలీయోగము.

శ్లో॥ పాటల్యాఫలయోగేన క్షౌద్రేణచసమన్వితం।
హేమభస్మనిహన్త్యేవ హిక్కాఃపంచాతిదుస్తరాః ॥

తా॥ పాటలీఫలరసమునందు తేనె స్వర్ణభస్మముచేర్చి సేవించిన ఎక్కిళ్ళు నివర్తించు.

### ఛాగదుగ్ధయోగము.

శ్లో॥ హిక్కార్తస్యపయశ్ఛాగం హన్తినాగరసాధితం।
అమ్లవేతససారంవా లాజచూర్ణైస్ససైంధవైః ॥

తా॥ మేకపాలయందు శొంఠిచూర్ణమువైచి పక్వముచేసి సేవించినను అమ్లవేతసరసమునందు లాజచూర్ణము సైంధవలవణముచేర్చి సేవించినను హిక్కారోగము మానును.

తా॥ కచ్చూరములు పుష్కరమూలము త్రికటుకములు మాదీఫలము పుల్లప్రబ్బలి 60 దినములకు పండెడి వడ్లబియ్యము గోధుమలు యవలు పెసలు ఉలవలు నిద్ర యివి హిక్కా శ్వాస కాస తృష్ణారోగము వీటియందు పథ్యములని తెలియవలయు.

## అపథ్యములు.

శ్లో॥ విష్టంభీనివిదాహీని రూక్షాణి కఫదానిచ । నిష్పావ మాషపి
ణ్యాక వారిజాదూప మామిషం । అవిదగ్ధందన్తకాష్ఠం వస్తి
మత్స్యాంశ్చసర్షపాన్ । ఆమ్లతుంబీఫలంకందంతైలభృష్టము
పోతకీం । గురుశీతంచాన్నపానం హిక్కారోగీవివర్జయేత్ ॥

తా॥ మలబద్ధకరద్రవ్యములు వెదురుమొలక మద్యము మరియాలు మొదలగు విదాహకరద్రవ్యములు రూక్షకరద్రవ్యములు కఫకరద్రవ్యములు అనుములు మినుములు గానిగెపిండి నీటిలోజనించిన ద్రవ్యములు పూటభూమిలో జనించిన జంతుమాంసములు పక్వముజేయబడిన ద్రవ్యములు దంతకాష్ఠము వస్తికర్మ మత్స్యములు ఆవాలు పులుసు అనగపుకాయ గడ్డలు నూనెతో వేయించబడిన ముట్టుబచ్చలికూర జడముగను శీతకరముగనుండు అన్నపానములు వీటిని యెక్కిళ్ళుగలవారలు వర్జించవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్ర తాత్పర్యము.

## స్వరభేద ప్రకరణము.

శ్లో॥ అత్యుచ్చభాషణవిషాధ్యయనాభిఘాతసందూషణైః ప్రకుపి
తాఃపవనాదయస్తు। స్రోతస్సుతేస్వరవహేషుగతాః ప్రతిష్ఠాం
హన్యుస్స్వరంభవతిచాపిహిషడ్విధస్సః ॥

తా॥ మిగులగట్టిగ మాటలాడుట విషసంపర్కము మిగులగట్టిగ అధ్యయనము జేయుట అభిఘాతము అనగా కాష్ఠాదికములచే ప్రహారణము వీటిచే దుష్టంబులై ప్రకోపించిన వాతాదులు స్వరవాహినులయందు జేరినవై స్వరభంగమును గలుగంజేయును. ఇది వాతము పిత్తము కఫము సన్నిపాతము క్షయము మేదస్సు లన 6 భేదంబులుగనుండు.

### వాతికస్వరభేద నిదానము.

వాతేనకృష్ణనయనాననమూత్ర వర్చాభిన్నంశనైర్వదతిగర్ద
భవత్స్వరంచ ॥

తా॥ నేత్రములు ముఖము మూత్రము మలము యివి నల్లగనుండుట గార్దభస్వరమువలెస్వరము సావకాశముగలుగుట యిట్టిలక్షణములుగలది వాతికస్వరభేదమని యెరుంగవలయు.

### పైత్తికస్వరభేద నిదానము.

శ్లో॥ పిత్తేనపీతనయనాననమూత్రవర్చా బ్రూయాద్గళేనసచదాహ
సమన్వితేన ॥

తా॥ నేత్రములు ముఖము మూత్రములు మలము యివి పీతవర్ణముగనుండుట మాటలాడునపుడు కంఠము దాహయుక్తముగనుండుట యిట్టిలక్షణములుగలది పిత్తజస్వరభేదమని యెరుంగవలయు.

### కఫజస్వరభేద నిదానము.

శ్లో॥ బ్రూయాత్స్వనేనసతతం కఫరుద్ధకంఠః స్వల్పంశనైర్వదతి చాపిదివావిశేషాత్ ॥

తా॥ నిరంతరము కఫముచే కంఠనిరోధము తిన్నగ సావకాశముగ మాటలాడుట కఫముచే పగటియందు మిగుల సంకటమును జెందుట యిట్టిలక్షణములు గలది కఫజ స్వరభేదమని యెఱుంగవలయు.

### సన్నిపాతస్వరభేద నిదానము.

శ్లో॥ సర్వాత్మకేభవతి సర్వవికారసంపత్ తంచాప్యసాధ్యమృష యస్స్వరభేదమాహుః ॥

తా॥ పూర్వోక్తస్వరలక్షణయుక్తముగనుండు. నది సన్నిపాతజస్వరభేదమని యెఱుంగవలయు. ఇది యసాధ్యము.

### క్షయకృతస్వరభేదము – మేదజస్వరభేద నిదానము.

శ్లో॥ ధూమ్యేతవాక్క్షయకృతేక్షయమాప్నుయాచ్చసర్వేషుచాపిహతవాక్పరివర్జనీయః । అంతర్గతస్వరమలక్ష్యపదంచిరేణ మేదఃక్షయాద్వదతిదిగ్ధగళస్తృషాళుః ॥

తా॥ మాటలాడునపుడు హిక్కయందు పొగవెడలుట శబ్దవిహీనముగనుండుట ధాతుక్షయముగలుగుట యిట్టిలక్షణముగలిగియుండిన క్షయకృతస్వరభేదమని యెఱుంగవలయు. వాతాదిస్వరభేదములయందు రోగికి వాతవాక్యగనుండిన వానిని వర్జించవలయు. మరియు మేదజస్వరభేదమునందు మేదముచే లేక కఫముచే కంఠము రిక్తమగును. దానివలన పలుకులు యితరులకు తెలియకుండునటుల హీనస్వరముగ మాటలాడుట రోగికంఠము శుష్కించి తృష జనించుట ఇవి గలిగియుండు.

### అసాధ్య లక్షణము.

శ్లో॥ క్షీణస్యవృద్ధస్యకృశస్యచాపి చిరోత్థితోయస్సహజోపిజాతః మేదస్వినస్సర్వసముద్భవశ్చ స్వరామయోనాపిహిసిద్ధిమేతి

తా॥ క్షీణించినవానికి వృద్ధునికి కృశించినవానికి మేదోరోగము గలవానికి జనించిన స్వరభేదము చిరకాలముగజనించిన స్వరభేదము జననకాలము మొదలు జనించిన స్వరభేదము సాన్నిపాతికస్వరభేదము యివి అసాధ్యములు.



### యష్టిమధుక కషాయము.

శ్లో॥ అశ్నీయాచ్చససర్పిష్కం యష్టీమధుకషాయకం ॥

తా॥ యష్టిమధుక కషాయములో నెయ్యివైచి పుచ్చుకొనిన స్వరభేదము నశించు.

### కటుకాది కషాయము.

శ్లో॥ కటుకాతివిషాపాఠాదారుముస్తకళింగకాః । గోమూత్రక్వథితాః పేయాః కంఠరోగవినాశకాః ॥

తా॥ కటుకరోహిణి అతివస విషబొద్ది మానిపసపు తుంగముస్తలు కొడిశపాల వీటిని గోమూత్రముతో కషాయముబెట్టి పుచ్చుకొనిన స్వరభేదము మానును.

### బదరీ కల్కము.

శ్లో॥ బదరీపత్రకల్కంవాఘృతభృష్టంససైంధవం । స్వరోపఘాతేకాసేచలేహమేనంప్రయోజయేత్ ॥

తా॥ రేగుఆకుకల్కముగాని లేక నేతితోవేయించిన రేగాకుతో సైంధవలవణమునుచేర్చిగాని సేవించిన స్వరభేదము కాస యివి నివర్తించు.

### మరీచ ఘృతపానము.

శ్లో॥ సర్వోపఘాతేనిలజేభుక్త్వోపరిఘృతంపిబేత్ । మరీచచూర్ణసహితం మరుత్స్వరహతిప్రణుత్ ॥

తా॥ వాతజ స్వరభేదమువందు భోజనానంతరము మిరియాలచూర్ణము నేతిలో కలిపి సేవించిన అది మానును.

శ్లో॥ అద్యోష్ణజలంపేయం జగ్ధ్వాఘృతగుడౌదనం । పీతంఘృతంహన్త్యనిలంసిద్ధంమార్కవజేరసే ॥

తా॥ నెయ్యి బెల్లముతోచేరిన అన్నము వీటిని భక్షించి వుష్ణోదకమును పానము చేసినను లేక గుంటగలగరఆకురసముచే సిద్ధముచేయబడిన ఘృతమును పానముచేసినను వాతజ స్వరభేదము నివర్తించు.

శ్లో॥ పైత్తికేతువిరేకస్స్యాత్పయశ్చమధురైశ్శృతం । లిహ్యాన్మధురవస్తూనాం చూర్ణంమధుసమన్వితం ॥

తా॥ విరేచనమునకు పుచ్చుకొని పిదప మధురపదార్థములతో పక్వమైనక్షీరమునుగాని మధురవస్తువులను చూర్ణించి అందు తేనెజేర్చిగాని సేవించిన పిత్తజ స్వరభేదము నివర్తించు.

### పయఃపానము.

శ్లో॥ శర్కరామధుమిశ్రాణి శృతానిమధురైస్సహ ।
పిబేత్పయాంసియస్యోచ్చైర్వదతోపిహతస్స్వరః ॥

తా॥ మధురపదార్థములతో పక్వముచేయబడిన క్షీరమును శర్కరతేనెతోచేర్చి పుచ్చుకొనిన సర్వభేదము మానును.

### పిప్పలీయోగము.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలం మరిచంవిశ్వభేషజం ।
పిబేన్మూత్రేణమతిమాన్కఫజేస్వరసంక్షయే ॥

తా॥ పిప్పళ్ళు మోడి మిరియాలు శొంఠి వీటినిచూర్ణించి గోమూత్రముతో కలిపి పుచ్చుకొనిన కఫజస్వరభంగము మానును.

### కాకజంఘాది ధార్యము.

శ్లో॥ కాకజంఘావచాకుష్ఠం పిప్పలీమధుసంయుతం ।
సప్తరాత్రంముఖేధార్యం కింనరైస్సహగీయతే ॥

తా॥ వెలమసంధి వస కోష్ఠము పిప్పలి వీటిని చూర్ణించి తేనెచేర్చి 7 రాత్రులు నోటియంచుకొని రసమును మింగుచుండిన స్వరభేదము నివర్తించి కిన్నరులతో సమముగ గానముచేయు.

శ్లో॥ అభిలషతివిజేతుంయస్స్వరస్య ప్రణాశంసనిబతిసహ దుగ్ధేనా
మలక్యాఃఫలంవా ॥

తా॥ వుశిరికపండును నూరి పాలలోకలిపి పుచ్చుకొనిన స్వరభేదము మానును.

### ఖదిరధార్యము.

శ్లో॥ తైలాక్తంస్వరభేదేవా ఖాదిరంధారయేన్ముఖే ।
పథ్యాపిప్పలియుక్తంవాసం యుక్తంనాగరేణవా ॥

తా॥ ఖదిరసారము పిప్పలి కరక్కాయ వీటినిచూర్ణించి తైలముతోచేర్చిగాని లేక శొంఠితోచేర్చిగాని సేవించిన స్వరభేదము మానును.

### శతావరీ చూర్ణము.

శ్లో॥ శతావరీచూర్ణయోగం బలాచూర్ణమథాపివా ।
లాజాశతావరీచూర్ణం లిహ్యాన్మధుసితాయుతం ॥



తా॥ పిల్లపీచరచూర్ణమునుగాని లేక చిట్టాముట్టిచూర్ణమునుగాని లేక పిల్లపీచరచూర్ణము లాజచూర్ణముగాని తేనె చిక్కెరజేర్చి పుచ్చుకొనిన స్వరభేదము మానును.

### ఆమ్లవేతస చూర్ణము.

శ్లో॥ చవ్యామ్లవేతసకటుత్రయతింతిడీకం తాళీసజీరకతుగాదహనైస్సమాంశైః । చూర్ణంగుడప్రముదితం త్రిసుగంధి యుక్తం
వైస్వర్యపీనసకఫారుచిషుప్రశస్తం ॥

తా॥ చవ్యము ఆమ్లవేతసము శొంఠి మిరియాలు పిప్పళ్ళు తింతిడీకము తాళిసపత్రి జీలకఱ్ఱ తవక్షీరి చిత్రమూలము లవంగపట్ట ఆకుపత్రి ఏలకులు వీటిని సమాంశములుగ చూర్ణించి బెల్లముజేర్చి పుచ్చుకొనిన వైస్వర్యము పీనస కఫము అరుచి యివి మానును.

### అజామోదాది చూర్ణము.

శ్లో॥ అజామోదంనిశాంధాత్రీం క్షారంవహ్నింవిచూర్ణయేత్ ।
మధుసర్పిర్యుతంలీఢ్వా త్రిదోషస్వరభంగనుత్ ॥

తా॥ ఓమము పసపు వుశిరికెవలుపు యవక్షారము చిత్రమూలము వీటిని చూర్ణించి తేనె నెయ్యిచేర్చి పుచ్చుకొనిన త్రిదోషస్వరభంగము మానును.

### ఫలత్రిక చూర్ణము.

శ్లో॥ ఫలత్రికత్ర్యూషణ యావశూకచూర్ణా నిహన్త్యస్స్వరభంగమాశు।కింవాకులిత్థంచవదనాం తరస్థంస్వరామయంహన్త్యథ
పౌష్కరంవా ॥

తా॥ కరక తాడి వుశిరికెలు శొంఠి పిప్పలి మిరియాలు యవక్షారము వీటిని చూర్ణించిగాని లేక వులవచూర్ణమునుగాని పుష్కరమూల చూర్ణమునుగాని పుచ్చుకొనిన స్వరభేదము మానును.

### బ్రాహ్మ్యాది చూర్ణము.

శ్లో॥ బ్రాహ్మీముండీవచాశుంఠీ పిప్పలీమధుసంయుతా ।
సేవితాసప్తవారేణ జాయతేకింకిణధ్వనిః ॥

తా॥ భారంగి బోడతరము వస శొంఠి పిప్పలి వీటిని చూర్ణించి తేనెతో 7 రాత్రులు పుచ్చుకొనిన స్వరభంగము మానును.

## వచాది చూర్ణము.

శ్లో॥ బ్రాహ్మీవచాభయావాసా పిప్పలీమధుసంయుతా ।
అస్యప్రయోగాత్సహసా కింనరైస్సహగీయతే ॥

తా॥ భారంగి వస కరక్కాయ అడ్డసరము పిప్పలి వీటినిచూర్ణించి తేనెతో పుచ్చుకొనిన స్వరభంగము మానును.

## నిదిగ్ధికాది లేహ్యము.

శ్లో॥ నిదిగ్ధికాతులాం గ్రాహ్య తదర్ధంగ్రంధికస్యతు । తదర్ధంచిత్రకస్యాపి దశమూలంచ తత్సమం । జలద్రోణ ద్వయేకాథ్యం గృహ్ణీయాదాఢకంతతః । పూతేక్షిపేత్తదర్ధంతు పురాణస్య గుడస్యచ । సర్వమేకత్రకృత్వాతు లేహవత్సాధుసాధయేత్ । అష్టౌపలానిపిప్పల్యా స్త్రిజాతక పలంతథా । మరిచస్యపలం చైకం సర్వమేకత్రచూర్ణితం । మధునఃకుడుపందత్వా తదగ్ని యాద్యథానలం।నిదిగ్ధికావలేహోయంభిషగ్భిర్మునిభిర్మతః। స్వరభేదహరోముఖ్యః ప్రతిశ్యాయహర స్తథా।కాసశ్వాసాగ్ని మాంద్యాదీ న్గుల్మమేహగళామయాన్ । ఆనాహం మూత్ర కృచ్ఛ్రాణి హన్యాద్గ్రంధ్యర్బుదానిచ ॥

తా॥ వాకుడు 100 పలములు పిప్పలిమూలము 50 పలములు చిత్రమూలము 25 పలములు దశమూలములు 25 పలములు ఇవియన్నియు 2 ద్రోణముల నీళ్ళయందునిచికాచి 1 ఆఢకము గ్రహించి అందు 32 పలములు పాతబెల్లముకలిపి మందాగ్నిచే లేహ్యపాకముగవండి అందు 8 పలములు పిప్పలిచూర్ణము లవంగపట్ట యాలకలు ఆకుపత్రి యివి 1 పలము మిరియాలు 1 పలము యివి చూర్ణించి కలిపి తేనె 1 కుడువము కలిపి ధాన్యపుటమిడి సేవించిన స్వరభేదము పీనస కాస శ్వాస అగ్నిమాంద్యము గుల్మము మేహము గళగ్రహము ఆనాహము మూత్రకృఛ్రము గ్రంధి అర్బుదము వీటిని నశింపంజేయు.

## జాతీఫలాది లేహ్యము.

శ్లో॥ జాతీఫలైలామధుమాతులుంగైః పత్రైస్త్రిశ్చలాజైర్యుతపిప్పలీకైః।
కృతోవలేహఃకురుతేనరాణాంకంఠధ్వనింకింనరనాదతుల్యాం ॥



తా॥ జాజికాయ ఏలకులు మాదీఫలము లవంగపత్రి పేలాలు పిప్పళ్ళు వీటిని చూర్ణించి తేనెచేర్చి లేహ్యముగకలిపి పుచ్చుకొనిన కంఠధ్వని కిన్నరధ్వనితో తుల్యముగనుండు.

## జాతీదళాది లేహ్యము.

శ్లో॥ జాతీదళైలాపిప్పలిమజ్జక మధుమాతులింగదళలేహః ।
సతతాభ్యాసాత్కురుతే కిన్నరమధురస్వరంరుచిరమ్ ॥

తా॥ జాపత్రి ఏలకులు పిప్పళ్ళు వట్టివేళ్ళు మాదీఫలము లవంగపత్రి వీటిని చూర్ణించి తేనెచేర్చి లేహ్యముగకలిపి సేవించిన కంఠమునందు కిన్నరమువలె మధురధ్వనిగలుగు.

## గుడూచ్యాది లేహము.

శ్లో॥ గుడూచ్యపామార్గవిడంగశంఖినీ వచాతథాశుంఠీశతావరీసమం ।
ఘృతేనలీఢంప్రకరోతిమానవం త్రిభిర్దినైశ్లోకసహస్రధారిణం ॥

తా॥ తిప్పతీగ వుత్తరేణు వాయువిడంగములు శంఖిని వస శొంఠి పిల్లపీచర వీటిని చూర్ణించి నెయ్యితోకలిపి 3 దినములు పుచ్చుకొనిన శ్లోకసహస్రమును వచించువాడగు.

## కాసమర్ద ఘృతము.

శ్లో॥ కాసమర్దరసందత్వా భార్గీకల్కంశనైశ్శనైః ।
సిద్ధంసర్పిర్యుతంపీతం స్వరభేదంమరుద్భవం ॥

తా॥ కసివిందఆకురసము భార్గీకల్కము వీటిచే సిద్ధముచేయంబడిన ఘృతమును పానముజేసిన వాతజస్వరభేదము మానును.

## వ్యాఘ్రీ ఘృతము.

శ్లో॥ వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నావాట్యాలగోక్షురైస్సిద్ధం।
సర్పిస్స్వరోపఘాతం హన్యాత్కాసంచపంచవిధం ॥

తా॥ వాకుడురసము రాస్న చిట్టాముట్టి పల్లేరు వీటిచే సిద్ధముజేయబడిన ఘృతమును పానముజేసిన స్వరభేదము పంచవిధకాసలు యివి నివర్తించు.

## శుంఠీ ఘృతము.

శ్లో॥ శుంఠీత్వచోద్ధవతాంద్రుమాణాం సంపిష్యదుగ్ధేవిపచేత్తుతేన ।
కల్కేనయష్టీమధుకస్యసర్పిః సర్కరంపిత్తరుజామయఘ్నం ॥

తా॥ శొంఠి లవంగపట్ట వీటిచూర్ణము మఱ్ఱి మొదలైన క్షీరవృక్షములయొక్క పాలచేవుడికించి చక్కెరచేర్చిపుచ్చుకొనినను లేక యష్టిమధుకముచూర్ణించి నెయ్యి చక్కెరచేర్చిపుచ్చుకొనిన పిత్తజస్వరభేదము మానును.

గోరక్ష వటుకములు.

శ్లో॥ రసభస్మార్కలోహస్య భావితస్య త్రిసప్తధా।
క్షుద్రాఫలరసైర్ముద్గ తుల్యాకార్యావటీశుభా।
ముఖస్థాహారతేసర్వం స్వరభంగమసంశయం।
గోరక్షనాథైర్గదితా స్వరామయికృపాళుభిః॥

తా॥ రసభస్మము తామ్రభస్మము లోహభస్మము వీటిని వాకుడుపండ్లరసముచే 21 మార్లు భావనజేసి పెసలతో సమమగు మాత్రలు జేసి ముఖమునందునుచుకొని రసమును మ్రింగుచుండిన స్వరభంగము నివర్తించు.

గండూషము.

శ్లో॥ ఆర్ద్రికస్వరసోపేతం సైంధవంచకటుత్రికైః।
బీజపూరరసైస్సార్ధం గండూషఃకఫకేసరీ॥

తా॥ అల్లపురసమునందు సైంధవలవణము త్రికటుకములు మాదీఫలరసము వీటిని చేర్చి గండూషముజేసిన స్వరభంగము నివర్తించు.

స్వరభేదమునకు పథ్యములు.

శ్లో॥ స్వేదోబస్తిర్ధూమపానం విరేకఃకబళగ్రహః।
నస్యంబాలశిరావేధో యవాలోహితశాలయః।
హంసాటవీతామ్రచూడం కేకిమాంసరసాస్సురాః।
గోకంటకఃకాకమాచీ జీవన్తీబాలమూలకం।
ద్రాక్షాపథ్యామాతులింగం లశునంలవణార్ద్రికం।
తాంబూలంమరిచంసర్పిః పథ్యానిస్వరభేదినాం॥

తా॥ చమటతీయుట బస్తికర్మ ధూమపానము విరేకము ఔషధమును నోటిలోధరించుట నస్యము శిరస్సున చిటికెవ్రేయుట యవలు యెఱ్ఱవడ్లు హంస అడవి కోడి నెమలి వీటిమాంసరసము పల్లేరుఆకు కాచిఆకురసము జీవన్తికూర లేతముల్లంగి ద్రాక్ష కరక మాదీఫలము వెల్లుల్లి వుప్పు అల్లము తాంబూలము మిరియాలు నెయ్యి ఇవి స్వరభేదరోగమునకు పథ్యములని యెఱుంగవలయు.



అపథ్యములు.

శ్లో॥ ఆమ్రిఃకపిత్థంవకుళం శాలకంజాంబవానిచ।
తిందుకానికషాయాణి వమిస్స్వప్నంప్రజల్పతాం।
అన్నపానంవిరుద్ధంచ స్వరభేదేవివర్జయేత్॥

తా॥ మామిడిపండు వెలగపండు వకుళము శాలకము జంబూఫలము నల్లతుమికి కషాయములు వాంతి నిద్ర విశేషముగమాటలాడుట విరుద్ధాన్నపానములు ఇవి స్వరభేదమునకు అపథ్యములని తెలియవలయు.

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంఠ
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ కాస
శ్వాస హిక్కా స్వరభేద ప్రకరణన్నామ
నవమోవిలాసః.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

### ప్రమేహప్రకరణము.

ప్రమేహరోగకర్మవిపాకము.

శ్లో॥ చాండాలీగమనాత్సర్వః ప్రమేహవ్యాధిమాన్భవేత్ ।
క్షుత్పిపాసాతురశ్చైవ జాయతేతస్యనిష్కృతిః ।
చాంద్రాయణత్రయంకుర్యా ద్యవమధ్యంతథాపరే ।
జుహుయాత్సర్పిషాచైతా న్జపేన్మంత్రాన్సమాహితః ॥
ఇదమాపఃప్రవహతఇతి ద్వయోర్మేధాతిథిఋుర్షిః ॥

తా॥ చండాలస్త్రీ సంపర్కముజేయువానికి మేహరోగము లేక క్షుద్రరోగము పిపాసారోగము ఇవి జనించు. చాంద్రాయణత్రయము లేక యవమధ్య చాంద్రాయణముల నాచరించి పిదప (ఇది మాపఃప్రవహత) ఇత్యాదిమంత్రజపము జేసి నీమంత్రములతోడనే సహస్రాజ్యహోమములజేసిన నది నివర్తించు.

శూలమేహకర్మ విపాకము.

శ్లో॥ తిర్యగ్గామీసశూలేన ప్రమేహేనయతోభవేత్ ।
కుర్యాత్సాంతపనాద్యంచ ప్రాయశ్చిత్తంయథావిధి ॥

తా॥ గుఱ్ఱము ఏనుగ మొదలగు తిర్యగ్జంతు మైధునముజేసినవానికి శూలమేహముజనించు. యథావిధిగ సాంతపనాది కృఛ్రింబులనాచరించిన నది నివర్తించు.

వాతమేహకర్మ విపాకము.

శ్లో॥ పర్వవ్యవాయీమనుజః కన్యాగామీతథైవచ ।
వాతప్రమేహయుక్తస్స్యా త్కుర్యాచ్చాంద్రాయణవ్రతం ॥



తా॥ అమావాస్య పూర్ణిమ మొదలగు తిథులయందు స్వస్త్రీగమనముజేసిన వానికి కన్యాగమనముజేసినవానికిని వాతమేహము జనించు. చాంద్రాయణ ప్రాయశ్చిత్తమునుజేసిన నది నివర్తించు.

మధుమేహకర్మ విపాకము.

శ్లో॥ మధుమేహీమాతృగామీ సతతంజాయతేనరః ।
యోగచ్ఛేద్భగినీంనిత్య మిక్షుమేహీభవేన్నరః ।
ప్రాయశ్చిత్తంక్రమాదత్ర షడ్వర్షాణ్యథపంచచ ।
త్ర్యబ్దమిత్యాచరేత్సమ్యక్ తతోరోగాత్ప్రముచ్యతే ॥

తా॥ మాతృగమనముజేసినవానికి మధుమేహము చవతిత్తల్లితో పొందినవానికి జలమేహము సహోదరీగమనముజేసినవానికి యిక్షుమేహమును జనించు. మధుమేహము జలమేహము యిక్షుమేహము యివిగలవారలు క్రమముగ షడబ్ద పంచాబ్ద త్ర్యబ్ద కృఛ్రింబుల నాచరించిన అవి నివర్తించు.

ప్రమేహ నిదానము.

శ్లో॥ ఆస్యాసుఖంస్వప్నసుఖందధీనిగ్రా మ్యౌదకానూపరసాఃపయాంసి ।
నవాన్నపానంగుడవైకృతంచ ప్రమేహహేతుఃకఫకృచ్చసర్వం ॥

తా॥ నిశ్చేష్టితుడుగ సుఖముగకూర్చుండుట మిగులనిద్రించుట పెరుగు త్రాగుట గ్రామము వుదకము జలప్రాంతము వీటియందుండు జంతువులమాంసరసము పాలు క్రొత్తబియ్యపుఅన్నము క్రొత్తనీరు గుడపక్వములగు భక్ష్యములు కఫకరములగు సర్వపదార్థములు వీటిని మిక్కుటముగసేవించిన ప్రమేహము జనించు.

శ్లో॥ నవాన్నదధిమద్యాంబు గుడధూమనిషేవణాత్ ।
దూషయంతిపలంమేద శ్శుక్లంమజ్జాంరసంరజః ।
జాయంతేవింశతిర్మేహాద శసాధ్యాఃకఫోత్థితాః ।
పిత్తోత్థితాశ్చషడ్యాప్యాశ్చ తుర్వోమారుతాత్త్యజేత్ ।
సాధ్యాన్యాప్యానసాధ్యాంశ్చ క్రమేణోత్థంవినిర్దిశేత్ ॥

తా॥ క్రొత్తబియ్యపుఅన్నము పెరుగు మద్యము వుదకము గుడపక్వపదార్థములు ధూమము వీటిని మిక్కుటముగసేవించుటచే మాంసము మేదస్సు శుక్రము మజ్జా రసము రక్తము యివిదుష్టంబులై 20 మేహముల జనింపంజేయు అందు కఫజనితంబులగు 10 మేహములు సాధ్యంబులనియు పిత్తజనితంబులగు 6 మేహములు

యాప్యంబులనియు వాతజనితంబులగు 4 మేహములు అసాధ్యంబులనియును క్రమముగ మేహరోగములయొక్క సాధ్య కష్టసాధ్య అసాధ్యములం దెలిసికొనవలయు.

## కఫాది మేహసంప్రాప్తి.

శ్లో॥ మేదశ్చమాంసంచశరీరజంచ క్లేదంకఫోబస్తిగతఃప్రదూష్య ।
కరోతిమేహాన్సముదీర్ణముష్ణై స్తానేవపిత్తంపరిదూష్యచాపి ।
క్షీణేషుదోషేష్వవకృష్యధాతూన్సందూష్యమేహాన్కురుతేని
లశ్చ । సాధ్యాఃకఫోత్థాదశపిత్తజాష్షడ్యాప్యానసాధ్యంపవనా
చ్చతుష్కం। సమక్రియత్వాద్విషమక్రియత్వాన్మహాత్యయ
త్వాచ్చయథాక్రమంతే ॥

తా॥ కఫము వస్తిగతమై ప్రకోపించి మేదస్సు మాంసము శరీరమునందలి రసము వీటినిజెరిచి కఫమేహమును గలుగంజేయును. ఇటులనే వుష్ణపదార్థసేవనవలన పిత్తముప్రకోపించి పైజెప్పంబడిన మేదాదులన్నిటినింజెరిచి పైత్తమేహమును గలుగంజేయు. లంఘనాదులచే వాత పిత్త శ్లేష్మములుక్షీణించిన వాతముప్రకోపించి మజ్జాది ధాతువులనాకర్షించి వాటినింజెరిచి వస్తిముఖమునందుజేర్చి వాతజమేహమును గలుగంజేయును. అందు 10 మేహంబులు కఫజనితంబులుగనుండు. అవి కఫహరములగు కటుతిక్తాదిసేవనక్రియలు మేదోమాంసాదులను జక్కపరుచు. కటుతిక్తాదిపదార్థసేవనక్రియలు వ్యాధిబలము యివి సమానంబులుగనుండుటచే సాధ్యంబులుగనుండు. మరియు 6 మేహములు పిత్తజన్యములుగనుండు. అవి పిత్తహారకరమగు శీతమధురాదిపదార్థసేవనచే మేద ఆది ధాతువృద్ధి మేద అది ధాతువులను జక్కపరుచు. కటుతిక్తాదిపదార్థసేవనచే పిత్తవృద్ధియుగలుగుగాన యాప్యములని యెరుంగవలయు. మరియు 4 మేహంబులు వాతజనితంబులుగనుండు. అవి అతి గంభీరంబులుగనుండు. మజ్జాది సప్తధాతువులనాకర్షించి మిక్కిలి బాధను గలుగజేసుటవలనను పైజెప్పినరీతిగ విషమక్రియలగుటవలనను అసాధ్యంబులని యెరుంగవలయు.

## పూర్వరూపము.

శ్లో॥ దంతాదీనాంమలాఢ్యత్వం ప్రాగ్రూపంపాణిపాదయోః ।
దాహశ్చిక్కణతాదేహేతృట్ శ్వాసశ్చప్రజాయతే ॥

తా॥ దంతములు నాలుక దవడలు నేత్రములు కర్ణములు వీటియందు పాచిచేరియుండుట చేతులు కాళ్ళు యివి మండుట దేహము బంకగనుండుట దప్పి శ్వాస యిట్టిలక్షణములు మేహరోగమునకు పూర్వరూపములని యెరుంగవలయు.



## వింశతిమేహములయొక్క భేదములు.

శ్లో॥ ఉదకేక్షుసాంద్రసురా సికతాశుక్లశీతలం ।
పిష్టలాలాతిమూత్రంచ క్షారహారిద్రరక్తకం ।
మంజిష్టానీలకాలాశ్చ వసామజ్జామధూత్థితః ।
హస్తిమేహావింశతిస్స్యు ర్జ్ఞాత్వావర్ణేనలక్షయేత్ ॥

తా॥ ఉదకమేహము యిక్షుమేహము సాంద్రమేహము సురామేహము సికతామేహము శుక్లమేహము శీతమేహము పిష్టమేహము లాలామేహము బహుమూత్రమేహము క్షారమేహము హారిద్రామేహము రక్తమేహము మంజిష్ఠామేహము నీలమేహము కాలమేహము వసామేహము మజ్జామేహము మధుమేహము హస్తిమేహము యిటుల మేహరోగంబులు 20 విధంబులు. వాటివర్ణభేదములచే యెరుంగవలయు.

## కఫజనితదశమేహముల వివరము.

### ఉదకమేహ లక్షణము.

శ్లో॥ స్వచ్ఛంబహుసితంశీతం నిర్గంధముదకోపమం ।
మేహత్యుదకమేహేన కించిదావిలపిచ్ఛిలం ॥

తా॥ నిర్మలముగను అధికముగను తెల్లగను చల్లగను గంధవిహీనముగను వుదకతుల్యముగను కొంచముకలుషముగను జిగటగను మూత్రమువెడలుటయే వుదకమేహలక్షణమని యెరుంగవలయు.

### ఇక్షుమేహ లక్షణము.

శ్లో॥ ఇక్షోరసమివాత్యర్థం మధురంచేక్షుమేహతః ॥

తా॥ చెరుకురసమువలె మధురముగ మిక్కుటముగ మూత్రమువెడలుటయే యిక్షుమేహలక్షణమని యెరుంగవలయు.

### సాంద్రమేహ లక్షణము.

శ్లో॥ సాంద్రీభవేత్పర్యుషితం సాంద్రమేహంతదుచ్యతే ॥

తా॥ మూత్రమువిడిచిన 1 ఝామునకుపిదప పేరినయెడల దానిని సాంద్రమేహమని యెరుంగవలయు.

### సురామేహ లక్షణము.

శ్లో॥ సురామేహీసురాతుల్యము పర్యచ్ఛమధోఘనం ॥

తా॥ మూత్రము కల్లువలెవెడలుట మూత్రము పైభాగమున నిర్మలముగను అధో భాగమున గట్టిగనుండుట యిట్టి లక్షణములుగలది సురామేహమని యెరుంగవలయు.

## సికతామేహ లక్షణము.

శ్లో॥ మూత్రాణూన్సికతామేహీసికతారూపిణోమలాన్ ॥

తా॥ మూత్రబిందువులు యిసుకవలెవెడలిన దానిని సికతామేహమని యెరుంగవలయు.

## శుక్లమేహ లక్షణము.

శ్లో॥ శుక్లాభంశుక్రమిశ్రంవా శుక్లమేహీప్రమేహతి ।

తా॥ మూత్రము యింద్రియమువలెగాని యింద్రియయుక్తముగగాని వెడలిన దానిని శుక్లమేహమని యెరుంగవలయు.

## శీతమేహ లక్షణము.

శ్లో॥ శీతమేహీసుబహుశో మధురంచాతిశీతలం ॥

తా॥ మూత్రము మధురముగను మిగుల శీతలముగను పలుమారువెడలిన దానిని శీతమేహమని యెరుంగవలయు.

## పిష్టమేహ లక్షణము.

శ్లో॥ సంహృష్టరోమాపిష్టేన పిష్టవద్బహుళంసితం ॥

తా॥ మూత్రము పిండికలిపినటుల దట్టముగనుండుట తెల్లగనుండుట మూత్రము విడుచుకాలంబున రోమములు గగుర్పొడుచుట యిట్టిలక్షణములుగలది పిష్టమేహమని యెరుంగవలయు.

## శనైర్మేహ లక్షణము.

శ్లో॥ శనైశ్శనైశ్శనైర్మేహీ మందంమందంప్రమేహతి ॥

తా॥ మెల్లమెల్లగను కొంచకొంచముగను మూత్రము వెడలిన దానిని శనైర్మేహమని యెరుంగవలయు.

## లాలామేహ లక్షణము.

శ్లో॥ లాలాతంతుయుతంమూత్రం లాలామేహేనపిచ్ఛిలం ॥

తా॥ జొల్లువలె తంతియుక్తముగను జిగటగను మూత్రము వెడలిన లాలామేహమని యెరుంగవలయు.



## పిత్తజన్య షణ్మేహములు.

## క్షారమేహ లక్షణము.

శ్లో॥ గంధవర్ణరసస్పర్శైః క్షారేణక్షారతోయవత్ ॥

తా॥ క్షారోదకమువలె గంధము వర్ణము రుచి స్పర్శములంగలదిగ మూత్రము వెడలుటయే క్షారమేహలక్షణమని యెరుంగవలయు.

## హారిద్రమేహ లక్షణము.

శ్లో॥ హారిద్రమేహీకటుకం హారిద్రాసన్నిభందహాత్ ॥

తా॥ కారముగను పసుపువర్ణముగను తాపయుక్తముగను మూత్రము వెడలిన దానిని హారిద్రామేహలక్షణమని యెరుంగవలయు.

## రక్తమేహ లక్షణము.

శ్లో॥ విస్రముష్ణంసలవణం రక్తాభంరక్తమేహతః ॥

తా॥ దుర్గంధముగను వుష్ణముగను వుప్పగను రక్తమువలె యెఱ్ఱగను మూత్రము వెడలిన దానిని రక్తమేహమని యెరుంగవలయు.

## మంజిష్ఠామేహ లక్షణము.

శ్లో॥ విస్రంమాంజిష్ఠమేహేన మంజిష్ఠాసలిలోపమం ॥

తా॥ దుర్గంధముగను మంజిష్ఠాకషాయమువంటి వర్ణముగలదిగను మూత్రము వెడలిన దానిని మంజిష్ఠామేహమని యెరుంగవలయు.

## నీలమేహ కాలమేహ లక్షణములు.

శ్లో॥ నీలమేహేననీలాభం కాలమేహీమషీనిభం ॥

తా॥ నీలవర్ణముగ మూత్రము వెడలిన దానిని నీలమేహమనియు బొగ్గువలె నల్లగ మూత్రము వెడలిన దానిని కాలమేహమనియును తెలిసికొనవలయు.

## వాతజనితమేహ చతుష్టయము.

## మజ్జామేహ లక్షణము.

శ్లో॥ మజ్జాభంవాసమజ్జంవా మజ్జామేహీముహుర్ముహుః ॥

తా॥ మజ్జతోసమమగు వర్ణముగలదిగగాని లేక మజ్జాయుక్తముగగాని పలుమారు మూత్రము వెడలిన దానిని మజ్జామేహమని యెరుంగవలయు.

### వసామేహ లక్షణము.

శ్లో॥ వసామేహీవసామిశ్రం వసాభంమూత్రయేన్ముహుః ॥

తా॥ వసతోఁగలసిగాని వసతోఁసమానముగగాని పలుమారు మూత్రము వెడలిన దానిని వసామేహమని యెఱుంగవలయు.

### హస్తిమేహ లక్షణము.

శ్లో॥ హస్తీమత్తఇవాజస్రం మూత్రంవేగవివర్జితం ।
సలసీకంవిబద్ధంచ హస్తిమేహీపమేహతి ॥

తా॥ మదపుటేనుగు మదముతో సమానముగను యెల్లప్పుడు వేగరహితముగను త్వఙ్మాంసమధ్యగత రసయుక్తముగను నిలిచినిలిచి మూత్రము వెడలిన హస్తిమేహమని యెఱుంగవలయు.

### మధుమేహ లక్షణము.

శ్లో॥ మధుమేహేమధుసమం మధునాతస్యలక్షణం ॥

తా॥ మూత్రము తేనెవలె వెడలినపిదప నామూత్రమును చీమలు యీగలు యివి ముసురుకొనిన దానిని మధుమేహమని యెఱుంగవలయు.

### శ్లేష్మమేహోపద్రవములు.

శ్లో॥ అతిపాకోరుచిశ్ఛర్ది ర్నిద్రాకాసస్సపీనసః ।
ఉపద్రవాభవంత్యేతే మేహానాంకఫజన్మనాం ॥

తా॥ అజీర్ణము అరుచి వాంతి నిద్ర దగ్గు పడిశము యివి కఫజనితమేహోపద్రవములని తెలిసికొనవలయు.

### పైత్యజమేహోపద్రవములు.

శ్లో॥ వస్తిమేహనయోస్తోదో ముష్కావదరణంజ్వరః ।
దాహస్తృష్ణామ్లికామూర్ఛా విడ్భేదఃపిత్తజన్మనాం ॥

తా॥ పొత్తికడుపు మేఢ్రము వీటియందు సూదులతో పొడిచినటులబాధ గలుగుట వృషణములయందలి చర్మముపగులుట జ్వరము తాపము దప్పి పులితేనుపులు మలము పలచవగవెడలుట యివి పిత్తజనిత మేహోపద్రవములని తెలిసికొనవలయు.

### వాతజమేహోపద్రవములు.

శ్లో॥ వాతజానాముదావర్త కంఠహృద్గ్రహలోలతాః ।
శూలమున్నిద్రతాశోషః కాసశ్శ్వాసశ్చజాయతే ॥



తా॥ ఉదావర్తరోగము జనించుట కంఠము వక్షస్థలము యివి బంధింపబడి నటులనుండుట సర్వసములయందిచ్ఛ శూల నిద్రలేకయుండుట శోష పొడిదగ్గు శ్వాస యివి వాతజనిత మేహోపద్రవములని తెలిసికొనవలయు.

### అసాధ్యమేహ లక్షణము.

శ్లో॥ యథోక్తోపద్రవావిష్టం హ్యతిప్రస్రుతవేదనం ।
పిటికాపీడితంఘోరం ప్రమేహోహంతిమానవం ॥

తా॥ పైనజెప్పంబడిన అవి పాకాద్యుపద్రవయుక్తుడై మూత్రమును మిగుల వేదనాసహితముగ విడుచువాడై ముందుజెప్పబోయెడు శరావికాదిపిటికాయుక్తుడై యుండు మేహరోగి మరణమునుజెందునని యెఱుంగవలయు.

### స్త్రీలకు ప్రమేహోత్పత్తి కలగకయుండుటకు కారణము.

శ్లో॥ రజఃప్రవర్తతేయస్మా న్మాసిమాసివిశోధయత్ ।
సర్వాఞ్ఛరీరదోషాంశ్చ నప్రమేహాస్త్యతస్స్త్రియః ॥

తా॥ స్త్రీకి ప్రతిమాసమున శరీరమునందు సమస్తదోషములను శోధించుచు రజస్సు బైలువెడలుగాన ప్రమేహము జనించనేరదు.

### అసాధ్య లక్షణము.

శ్లో॥ జాతఃప్రమేహీ మధుమేహినావాయోన సాధ్యరోగ స్సహిబీజ
దోషాత్ । యేచాపికే చిత్కులజావికారా భవంతితాంశ్చ
ప్రవదంత్యసాధ్యాన్ ॥

తా॥ మధుమేహముగలపురుషునికి ప్రమేహముజనించినవానికి గలుగు మేహరోగము బీజదోషమువలన జనించినదిగాన అసాధ్యము. మఱియు కుష్ఠాపస్మారాదిరోగంబులుసగా వంశానుక్రమముగ జనించెనేని నవియును అసాధ్యంబులని యెఱుంగవలయు.

### మధుమేహోత్పత్తి కారణము.

శ్లో॥ ఏవంసర్వేప్రమేహాశ్చ కాలేనాప్రతికారిణః ।
మధుమేహత్వమాయాంతి తదాసాధ్యాభవంతిహి ॥

తా॥ పైజెప్పంబడిన సమస్తప్రమేహములు చికిత్సారహితంబులయ్యెనేని కాలక్రమముగ మధుమేహముగ పరిణమిల్లి అసాధ్యంబులగు.

## రెండవ ప్రకారము.

శ్లో॥ మధుమేహేమధుసమం జాయతేసకిలద్విధా ।
క్రుద్ధేధాతుక్షయాద్వాయౌ దోషావృతపథేథవా ॥

తా॥ మధుమేహమునందు మూత్రము తేనెతోసమానముగనుండిన నది ధాతుక్షయ జన్యవాతప్రకోపమనియు వాతాదిదోషములచే మూత్రమార్గము నడ్డగింపబడుట ఇటుల 2 కారణములచే 2 విధంబులుగ జనించు.

## బహుమూత్రి లక్షణము.

శ్లో॥ శోషస్తాపోంగకార్శ్యంచ బహుమూత్రంతృషాభ్రమః ।
అసాధ్యంసర్వగాత్రేషు మేహోయంబహుమూత్రకః ॥

తా॥ శోష తాపము బహుమూత్రము దప్పి భ్రమ ఇవిగలుగుట సర్వావయవములయందు సత్వహీనముగనుండుట ఇట్టిలక్షణములుగలది బహుమూత్రరోగమని యెఱుంగవలయు.

## బహుమూత్రమేహ నిదానము.

శ్లో॥ కార్శ్యంస్వేదోంగగంధఃకరపద రసనానేత్రకర్ణోపదాహః ।
కాసశ్శైథిల్యమంగేరుచిరపి పిటకాకంఠతాల్వోష్ఠశోషః ।
దాహశ్శీతప్రియత్వంధనళిమ తనుతాశ్రాంతతాపీతమూత్రం ।
మూత్రస్థామక్షికాద్యాశ్చిరమపి బహుమూత్రాఖ్యరోగేప్రవృద్ధే॥

తా॥ బహుమూత్రము వృద్ధినిజెందెనేని కృశత్వము స్వేదము శరీరమునందు దుర్గంధము అరికాళ్ళు అరిచేతులు నాలుక నేత్రములు కర్ణములు వీటియందు తాపము దగ్గు శరీరము వదిలనటులనుండుట అరుచి పిటికములు ఇవి జనించుట కంఠము దవడలు పెదవి ఇవియెండుట శరీరమునందు తాపము శీతపదార్థములయందిచ్ఛ శరీరము తెల్లబారుట బడలిక మూత్రము పసుపువర్ణముగ వెడలుట మూత్రమునందు ఈగలు మొదలగునవి ముసురుట ఇట్టిలక్షణములు గలిగియుండు.

## పిటికాభేదములు.

శ్లో॥ ప్రమేహీణాంప్రజాయంతే పిటికాస్సర్వసంధిషు।శరావికాకచ్ఛపికా జాలినీవినతాలజీ। మసూరికాసర్షపికా పుత్రిణీసవిదారిణీ।
విద్రధిశ్చేతిపిటికాః ప్రమేహోపేక్షయాదశ । సంధిమర్మసుజాయంతే మాంసలేషుచధామసు ॥



తా॥ మేహరోగమునందు చికిత్సజేయక ఉపేక్షజేసిన సకలసంధులయందు శరావిక కచ్ఛపిక జాలినీ వినత అలజీ మసూరికా సర్షపికా పుత్రిణీ విదారిణీ విద్రధి ఇటుల 10 విధంబులగు మేహపిటికలు జనించు.

## పిటికా లక్షణము.

శ్లో॥ అంతోన్నతామధ్యనిమ్నా శ్యావాక్లేదరుజాన్వితా । శరావమానసంస్థాన పిటికాస్యాచ్ఛరావికా । గౌరసర్షప సంస్థానా తత్ప్రమాణాచసర్షపీ। సదాహాకూర్మసంస్థానా జ్ఞేయాకచ్ఛపికాబుధైః । జాలినీతీవ్రదాహాతు మాంసజాలసమాశ్రితా । అవగాఢరుజాక్లేదా పృష్ఠేవాప్యుదరేపివా। మహతీపిటికానీలా సాబుధైర్వినతాస్మృతా । మహత్యల్పచితాజ్ఞేయా పిటికా సాతుపుత్రిణీ । మసూర దళసంస్థానా విజ్ఞేయాసామసూరికా । రక్తాసితాస్ఫోటయుతా దారుణాత్వలజీమతా । విదారికందవృత్తాచ కఠినాచవిదారికా । విద్రధేర్లక్షణైర్యుక్తా జ్ఞేయావిద్రధికాతుసా ॥

తా॥ చుట్టూవున్నతముగను మధ్యపల్లముగను నలుపువర్ణముగలదిగను బంకపోట్లు యివిగలిగి మూకుడువలెనుండునది శరావికయనియును తెల్లఆవాలవలె జనించి వాటితో తుల్యములుగనుండిన సర్షపికయనియును మంటలతోగూడి తాబేటి పెంకువలెనుండునది కచ్ఛపికయనియును మిగుల మంటలతోగూడి దుర్మాంసముచే నాశ్రయింపబడియుండునది జాలినియనియును వీపునగాని ఉదరమునందుగాని నీలవర్ణముగలదిగ పిటికజనించి లోపలపోట్లు బంక ఇవిగలిగి గొప్పదిగనుండునది వినతయనియును సన్నపిటికలతో జుట్టబడి గొప్పగజనించిన నొకపిటిక పుత్రిణియనియును చిఱుశనగబేడలతో తుల్యముగనుండునది మసూరికయనియును ఎఱ్ఱగగాని లేక తెల్లగగాని జనించి సన్నపిటికలతోగూడి దారుణముగనుండునది అలజియనియును నేలగుమ్మడుగడ్డవలె గుండ్రమై కఠినముగనుండిన విదారికయనియును విద్రధిలక్షణములుగలది విద్రధియనియును తెలియంగవలయు.

## అసాధ్యపిటికా లక్షణము.

శ్లో॥ గుదేహృదిశిరస్యంసే పృష్ఠేమర్మసుచోత్థితాః ।
సోపద్రవాదుర్బలాగ్నేః పిటికాఃపరివర్జయేత్ ॥

తా॥ అగ్నిపుష్టిలేనిమనుజునికి గుదము హృదయము శిరస్సు వీపు మర్మస్థానములు వీటియందు వుపద్రవసహితములుగ జనించిన పిటికలు అసాధ్యంబులని యెఱుంగవలయు.

## పిటికోపద్రవములు.

శ్లో॥ తృట్ శ్వాసమాంససంకోచ మోహహిక్కామదజ్వరాః ।
విసర్పిమర్మసంరోధాః పిటికానాముపద్రవాః ॥

తా॥ దప్పి శ్వాస మాంససంకోచము మోహము ఎక్కిళ్ళు మదము జ్వరము విసర్పి మర్మస్థానములు బిగబట్టుట యివి పిటికోపద్రవములని యెఱుంగవలయు.

## మర్మస్థాన వివరణము.

శ్లో॥ భ్రూమధ్యేమూర్ధ్నిమధ్యేచ కంఠేచశిరసస్తథా ।
హృదయేనాభిమధ్యేచ పక్ష్మోర్వృషణయోరపి ।
గుల్ఫయోర్జంఘయోఃకట్యాం పాదాంగుష్ఠేవ్యవస్థితం
తర్జన్యాంబాహుమూలేచ మర్మస్థానంచతుర్దశ ॥

తా॥ కనుబొమలమధ్యదేశము శిరోమధ్యదేశము కంఠము శిరస్సు హృదయము నాభిమధ్యము నేత్రములు వృషణములు చీలమండలు పిక్కలు నడుము కాలిబొటనవ్రేలు తర్జని బాహుమూలము యీ 14 మర్మస్థానములయందుబుట్టిన మేహపిటికలు అసాధ్యములని యెఱుంగవలయు.

## మేహరోగమునందు మూత్రపరీక్ష.

శ్లో॥ వాతపిత్తకఫమేహనముత్థం మూత్రమగ్నిక్వథితంపరిపాకాత్ ।
పంచసప్తనవభాగతః క్రమాత్కల్కముద్భవతిచేత్తదసాధ్యం ॥

తా॥ వాతజ మేహరోగియొక్క మూత్రమును నిడల్పుగల పెంచుయందుబట్టి సన్నపు శనగనుకాచిన అదిచిక్కనై 5 వ భాగము మిగిలినను పిత్తజమేహరోగియొక్క మూత్రము అటులకాచిన 7 వ భాగము మిగిలినను కఫజమేహరోగియొక్క మూత్రము అటులనే 9 వ భాగము మిగిలినను అసాధ్యంబులని యెఱుంగవలయు.

## మూత్ర పరీక్ష.

శ్లో॥ అతిరక్తంమేహరోగే జ్వరేహరిద్రవర్ణకం ।
జ్వరేవామేహరోగేవాప్య సాధ్యంబహుమూత్రకం ॥



తా॥ మూత్రము మేహరోగమునందు మిక్కిలి యెఱ్ఱగను జ్వరమునందు పసపువర్ణముగనుండు. జ్వరమునందుగాని మేహరోగమునందుగాని బహుమూత్రము జనించెనేని అసాధ్యమని తెలియవలయు.

శ్లో॥ యస్యమూత్రంస్రవేత్తైలం మధుమద్యంస్రవేత్తదా ।
యమేననీయతేశీఘ్రం కారితఃపశుపాలకః ॥

తా॥ యేరోగియొక్క మూత్రము తైలము మద్యము వీటివలెవెడలునో ఆరోగి యమునిచే శీఘ్రముగ నాకర్షింపబడునని తెలియవలయు.

## కఫజన్యమేహములకు లోధ్రాది కషాయము.

శ్లో॥ లోధ్రాభయాకట్ఫలముస్తకానాం విడంగపాఠార్జునధన్వకానాం।
కదంబశాఖార్జునదీప్యకానాం విడంగదార్వీఘనశాల్మలీనాం ।
చత్వారఏతేమధునాకషాయాః కఫప్రమేహేషునిషేవణీయాః ॥

తా॥ లొద్దుగ కరక్కాయలు కాయఫలము తుంగముస్తలు వీటికషాయమునందుగాని వాయువిడంగములు విషబొద్దివేరు మద్దిపట్ట దూలగొండివేళ్ళు వీటికషాయమునందుగాని కడిమిపట్ట మద్ది వోమము వీటికషాయమునందుగాని వాయువిడంగములు మానిపసపు తుంగముస్తలు బూరుగపట్ట వీటికషాయమునందుగాని తేనెచేర్చి పుచ్చుకొనిన కఫజనితప్రమేహములు మానును.

## కఫజనిత దశమేహములకు కషాయములు.

శ్లో॥ హరీతకీకట్ఫలముస్తలోధ్రాః పాఠావిడంగార్జునధన్వయాసాః।
ఉభేహరిద్రేతగరంవిడంగం కదంబశాలార్జునదీప్యకాశ్చ॥దార్వీ
విడంగంఖదిరోధవశ్చ సురాహ్వకుష్ఠార్జునచందనాని॥దార్వ్యగ్నిమంథౌ త్రిఫలాన పాఠా పాఠాచ మూర్వాచ తథాశ్వదంష్ట్రా । యవాన్యుశీరాణ్యభయాగుడూచీ జంబూశివా చిత్రకసప్తపర్ణాః । పాదైఃకషాయాః కఫమేహినాంతే దశోపదిష్టామధుసంప్రయుక్తాః॥ జలప్రమేహేత్వురసప్రమేహే సాంద్రప్రమేహే చసురాప్రమేహే । పిష్టప్రమేహే పిచశుక్ర మేహే క్రమాదమీస్యు స్సికతాప్రమేహే । శీతప్రమేహే చశనైః ప్రమేహే లాలాప్రమేహే పిసుఖాయతేషాం ॥

తా॥ కరక్కాయ కాయఫలము తుంగముస్తలు లొద్దుగ వీటికషాయమునందుగాని విషబొద్దివేళ్ళు వాయువిడంగములు మద్దిచెక్క దూలగొండి వీటికషాయమునందుగాని పసపు మానిపసపు గ్రంథితగరము వాయువిడంగములు వీటికషాయమునందుగాని కడిమివేరుపట్ట యేపెచెక్క మద్దిపట్ట వోమము వీటికషాయమునందుగాని మానిపసపు వాయువిడంగములు చంద్రచెక్క ధవ ధవవృక్షము వీటికషాయమునందుగాని దేవదారు కోష్ఠము మద్దిపట్ట చందనము వీటికషాయమునందుగాని మానిపసపు కూరనెల్లి వేళ్ళు త్రిఫలములు విషబొద్దివేళ్ళు వీటికషాయమునందుగాని వోమము వట్టివేళ్ళు కరక్కాయలు తిప్పతీగ వీటికషాయమునందుగాని నేరేడుచెక్క పుశిరికెవలుపు చిత్రమూలము యేడాకులఅరటిగడ్డ వీటికషాయమునందుగాని తేనె చేర్చి పుచ్చుకొనిన క్రమముగ కఫజనితంబులగు జలప్రమేహము ఇక్షుమేహము సాంద్రమేహము సురామేహము పిష్టమేహము శుక్రమేహము సికతామేహము శీతమేహము శనైర్మేహము లాలామేహము యీ 10 మేహంబులు నివర్తించు.

## పిత్తజమేహ సామాన్య కషాయము.

శ్లో॥ లోధ్రార్జునోశీరకుచందనానా మరిష్టసవ్యామలకాభయానాం
ధాత్ర్యర్జునారిష్టకవత్సకానాం నీలోత్పలాజాజినిశార్జునానాం।
చత్వారఏతేవిహితాకషాయాః పిత్తప్రమేహేషుమధుప్రయుక్తాః॥

తా॥ లొద్దుగ మద్దివేరుపట్ట వట్టివేరు రక్తచందనము వీటికషాయమునందుగాని వేపయీనెలు కురువేరు పుశిరికెవలుపు కరక్కాయ వీటికషాయమునందుగాని పుశిరికెవలుపు మద్దిపట్ట వేపయీనెలు కొడిశపాల వీటికషాయమునందుగాని నల్లకలువకాడలు జీలకఱ్ఱ పసపు మద్దివేరుపట్ట వీటికషాయమునందుగాని తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తజప్రమేహములు మానును.

## పిత్తజప్రమేహములకు విశేష కషాయములు.

శ్లో॥ ఉశీరలోధ్రాసురచందనానా ముశీరముస్తామలకాభయానాం।
పటోలనింబా మలకామృతానాం ముస్తాభయాపుష్కరవృక్ష
కాణాం। లోధ్రాంబుకాలీయకధాతకీనాం విశ్వార్జునానాం
మిశికోత్పలానాం। మాంజిష్టహారిద్రకనీల క్షారకృష్ణాఖ్యరక్తే
క్రమశఃకషాయాః॥

తా॥ వట్టివేళ్ళు లొద్దుగ చందనము వీటికషాయము వట్టివేళ్ళు తుంగముస్తలు పుశిరికెవలుపు కరక్కాయ వీటికషాయము చేదుపొట్ల వేపయీనెలు పుశిరికెవలుపు



తిప్పతీగె వీటికషాయము తుంగముస్తలు కరక్కాయ అముదపువేళ్ళు వీటికషాయము లొద్దుగ కురువేరు మానిపసపు ఆరెపువ్వు వీటికషాయము వీటిని క్రమముగ మాంజిష్టమేహము హారిద్రమేహము నీలమేహము క్షారమేహము, కాలమేహము రక్తమేహము వీటియందు సేవించిన నివర్తించు.

## కఫవాతజమేహమునకు కషాయము.

శ్లో॥ పారీతకీకట్ఫలముస్తలోధ్రి కుచందనోశీరకృతఃకషాయః।
క్షౌద్రేణయుక్తఃకఫవాతమేహం నిహంతిపీతారజసాచపీతః॥

తా॥ కరక్కాయ కాయఫలము తుంగముస్తలు లొద్దుగ రక్తచందనము వట్టివేళ్ళు వీటిని కషాయముబెట్టి అందు తేనెగాని పసపు చూర్ణమునుగాని చేర్చి పుచ్చుకొనిన కఫజవాతమేహము నివర్తించు.

## పిత్తవాతజమేహమునకు కషాయము.

శ్లో॥ విడంగరజనీద్వంద్వం ఖదిరోశీరపూగజః।
క్వాథఃపీతప్రగేహంతి మేహంపిత్తానిలోద్భవం॥

తా॥ వాయువిడంగములు పసపు మానిపసపు చంద్రచావ వట్టివేళ్ళు పోకలు వీటిని కషాయముబెట్టి. ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన పిత్తవాతజన్య మేహము నివర్తించు.

## త్రిఫలాది కషాయము.

శ్లో॥ త్రిఫలాదారుదార్వ్యబ్ద క్వాథక్షౌద్రేణమేహహా।
గుడూచ్యాస్స్వరసఃపీతో మధునాసర్వమేహజిత్॥

తా॥ కరక తాడి పుశిరికెలు మానిపసపు తుంగముస్తలు వీటిని కషాయముబెట్టి అందు తేనెచేర్చిగాని తిప్పతీగె స్వరసమునందు తేనెచేర్చిగాని పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించు.

## త్రిఫలాది కషాయము.

శ్లో॥ ఫలత్రికందారునిశావిశాలా ముస్తాచనిష్కాథ్యనిశాసమేతం।
పిబేత్కషాయమధునాప్రయుక్తం సర్వప్రమేహేషుసముత్థితేషు॥

తా॥ కరక తాడి పుశిరికలు దేవదారు మానిపసపు పాపరవేరు తుంగముస్తలు వీటిని కషాయముబెట్టి అందు పసపుచూర్ణము తేనెచేర్చి పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించు.

పలాశపుష్ప కషాయము.

శ్లో॥ పలాశతరుపుష్పాణాం క్వాథశ్శర్కరయాయుతః ।
నిషేవితః ప్రమేహాంశ్చ హంతినానావిధానపి ॥

తా॥ మోదుగపువ్వుల కషాయముబెట్టి అందు శర్కరకలిపి పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించు.

విడంగాది కషాయము.

శ్లో॥ విడంగరజనీయష్టిలోధ్రాగోక్షురకైఃకృతః ।
కషాయోమధునాహంతి ప్రమేహాన్దుస్తరానపి ॥

తా॥ వాయువిడంగములు పసుపు యష్టిమధుకము లొద్దుగ పల్లేరు వీటిని సమభాగములుగ కషాయముపెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన దుస్తరములగు మేహములు నశించు.

కపిత్థనిర్యాస కషాయము.

శ్లో॥ కపిత్థనిర్యాసబబ్బూలానాంచ కార్పాసగుంజాకతకాస్థిదార్వీ ।
త్వక్కింశుకంతింత్రిణీబీజకంచ సిద్ధంజలంమేహహరంమధూక్తం ॥

తా॥ వెలగబంక మారేడుమొగ్గలు తుంగముస్తలు పత్తిగింజలు గురుగింజవేళ్ళు చిల్లగింజలు మానిపసుపు మోదుగచెక్క చింతగింజలు వీటినన్నియు సమభాగములుగ చేర్చి కషాయముబెట్టి అందు తేనెచేర్చి పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించు.

ఏలాది చూర్ణము.

శ్లో॥ ఏలాశిలాజతుకణాపాషాణభేదనిర్మితంచూర్ణం ।
తండులజలేనపీతం ప్రమేహరోగం హరత్యాశు ॥

తా॥ ఏలకులు శిలాజిత్తు పిప్పళ్ళు పాషాణభేద (కొండపిండివేళ్ళు) వీటిని చూర్ణించి బియ్యపుకడుగుతో పుచ్చుకొనిన ప్రమేహములు నశించు.

కర్కట్యాది చూర్ణము.

శ్లో॥ కర్కటీబీజసింధూత్థత్రిఫలాసమభాగికం ।
పీతముష్ణాంబునాచూర్ణం మూత్రరోధంనివారయేత్ ॥

తా॥ దోసవిత్తులు సైంధవలవణము కరక తాడి పుశిరికలు వీటిని సమభాగములుగ చూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన మూత్రనిరోధము నివర్తించు.



త్రిఫలాది చూర్ణము.

శ్లో॥ ఏకాహరీతకీయోజ్యా ద్వౌచయోజ్యౌవిభీతకౌ ।
చత్వార్యామలకాన్యేవ త్రిఫలైషాప్రకీర్తితా ।
త్రిఫలాశోథమేహఘ్నీ నాశయేద్విషమజ్వరాన్ ।
దీపనీశ్లేష్మపిత్తఘ్నీ కుష్ఠహంత్రీరసాయనీ ।
సర్పిర్మధుభ్యాంసంయుక్తా సేవ్యానేత్రామయాన్జయేత్ ॥

తా॥ కరక్కాయ 1 భాగము తానికాయ 2 భాగములు పుశిరికపలుపు 4 భాగములు వీటినిచూర్ణించి నెయ్యి తేనెచేర్చి పుచ్చుకొనిన వాపు మేహము విషమజ్వరము శ్లేష్మపిత్తము కుష్ఠము నేత్రరోగము వీటిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తినిసగా గలుగంజేయు.

తలపోటక చూర్ణము.

శ్లో॥ తలపోటకపంచాంగం ఛాయాశుష్కంవిచూర్ణయేత్ ।
తదర్థమప్యామలకం తదర్థంరజనీద్వయం ।
మధుతక్రేణవాపీతం సర్వమేహహరంపరం ॥

తా॥ తంగేడుసమూలము నీడనుయెండించి చూర్ణించి చూర్ణమునకు సగము పుసిరికచూర్ణము. పుశిరికచూర్ణములో సగము పసపు మానిపసపు వీటిచూర్ణము వీటినన్నియు నేకముగకలిపి తేనెతోగాని మజ్జిగతోగాని సేవించిన సర్వమేహములు నివర్తించు.

శిలాజతు చూర్ణము.

శ్లో॥ ఏలశిలాజితుమాక్షికమధుకం వ్యోషవిళంగఫలత్రయయుక్తం ।
సర్వసమంతలపోటకబీజం చూర్ణమిదందశమేహమపోహేత్ ॥

తా॥ ఏలకలు శుద్ధిజేసిన శిలాజితు శుద్ధిజేసిన హేమమాక్షికము యష్టిమధుకము త్రికటుకములు వాయువిడంగములు త్రిఫలములు వీటిని సమముగచేర్చి చూర్ణించి యీచూర్ణమునకు సమం తంగేడువిత్తులచూర్ణమునుజేర్చి కర్షమువంతున తేనెతో సేవించిన సర్వమేహములు మానును.

బహుమూత్రమునకు తాలేశ్వరరసము.

శ్లో॥ మృతంసూతంమృతంవంగం మృతంలోహాభ్రకంసమం ।
మర్దయేన్మధునాసార్థం రసోయంతాలకేశ్వరః ।
మాషైకంభక్షయేత్ప్రాతః బహుమూత్రాపనుత్తయే ॥

తా॥ రసభస్మము వంగభస్మము లోహభస్మము అభ్రకభస్మము వీటినన్నియు సమముగజేర్చి ఖల్వమునందునిచి తేనెవైచిమర్దించి తాళేశ్వరరసమనంబడు. దీని నొకమాషప్రమాణము తేనెతో పుచ్చుకొనిన బహుమూత్రము నివర్తించు.

## సర్వమేహములకు వంగేశ్వరరసము.

శ్లో॥ శుద్ధసూతంసమంగంధం వంగంచద్విగుణంభవేత్ ।
ఏకత్రమర్దయేత్సర్వం వల్లమేకంప్రమేహిణాం ।
శర్కరామధుసంయుక్తం పథ్యంచక్షారవర్జితం ।
ఏషవంగేశ్వరోనామ్నా సర్వమేహనికృంతనః ॥

తా॥ శుద్ధరసము 1 భాగము శుద్ధగంధకము 1 భాగము వంగభస్మము 2 భాగములు వీటిని నేకముగజేర్చి చూర్ణించి వల్లప్రమాణము తేనె శర్కరతో సేవించి పుప్పు పులుసు మొదలగువాటిని వర్జించిన సర్వమేహములు నివర్తించు.

## ప్రమేహబద్ధ రసము.

శ్లో॥ సూతభస్మ మృతంకాంతం ముండభస్మ శిలాజతు । తుత్థం
తాప్యం శిలావ్యోషం త్రిఫలాం కోలబీజకం । కపిత్థంరజనీ
చూర్ణం భృంగరాజేనభావయేత్ । వింశద్వారంవిశోష్యాథ
మధుయుక్తంలిహేత్సదా।నిష్కమాత్రం హరేన్మేహా న్మేహ
బద్ధరసోమహాన్ । మహానింబస్యబీజాని పిష్ట్వాపట్టంమితా
నిచ।పలతండులతోయేన ఘృతనిష్కద్వయేనచ । ఏకీకృత్య
పిబేచ్చాను హంతిమేహంచిరంతనం ॥

తా॥ రసభస్మము కాంతభస్మము లోహభస్మము శిలాజతుభస్మము శుద్ధ భస్మము హేమమాక్షికభస్మము మనశిలభస్మము శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికలు ఊడుగవిత్తులు వెలగ పసపు వీటినన్నియు సమభాగములుగజేర్చి చూర్ణించి గుంటగలగరరసముతో 20 భావనలుజేసి యెండించి తేనె అనుపానముతో నిష్కప్రమాణము ఔషధమును సేవించిన మేహము నివర్తించు. పిదప మహానింబ బీజములు 6 చూర్ణించి 1 పలము బియ్యపుకడుగునందు కలిపి 2 నిష్కముల నెయ్యి చేర్చి సేవించిన చిరకాలముగనుండు మేహము నివర్తించు.

## హరిశంకర రసము.

శ్లో॥ సూతాభ్రీమామలజలై స్సప్తవారంవిభావయేత్ ।
హరిశంకరసంజ్ఞస్స్యా ద్రసస్సర్వప్రమేహనుత్ ॥



తా॥ రసభస్మము అభ్రికభస్మము వీటిని ఉశిరికరసమునందు 7 మార్లు భావన జేసిన హరిశంకరరసమనంబడు. దీనిని సేవించిన సర్వమేహములు నశించు.

## మేఘనాద రసము.

శ్లో॥ సూతంకాంతంగంధతీక్ష్ణం తాప్యంవ్యోషంఫలత్రికం ।
శిలాజతుశిలాంకోల బీజంరాత్రికపిత్థకం ।
త్రిస్సప్తకృత్వోభృంగాద్భి ర్భావయేన్నిష్కమానకం ।
మధునామేఘనాదోయం సర్వమేహాన్వినాశయేత్ ॥

తా॥ రసభస్మము కాంతభస్మము గంధకము ఉక్కుభస్మము హేమమాక్షిక భస్మము శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి ఉశిరికలు శిలాజతు మణిశిల ఊడుగ విత్తులు పసపు వెలగ వీటినన్నియు సమభాగముగగ్రహించి గుంటగలగరకషాయముచే 21 మార్లు భావనచేసి 1 నిష్క ప్రమాణము తేనెతో సేవించిన సర్వమేహములు నివర్తించు.

## మేహారి రసము.

శ్లో॥ వంగభస్మమృతంసూతం తుల్యాంశంక్షౌద్రేవిమర్దయేత్ ।
ద్విగుంజలేహయేన్నిత్యం హంతిమేహాంశ్చిరంతనాన్ ॥

తా॥ వంగభస్మము రసభస్మము వీటిని సమముగ తేనెతో మర్దించి 2 గుంజ ములయెత్తు సేవించిన చిరకాలముగనుండు మేహములు నివర్తించు.

## లఘుచంద్రోదయ రసము.

శ్లో॥ అభ్రికంగంధకంసూతం వంగభస్మసమాంశకం ।
ఏలాశిలాజతుంచైవ రంభాసారేణమర్దయేత్ ।
ప్రమేహాన్వింశతింహన్యా త్కామిలాపిత్తనాశనః ॥

తా॥ అభ్రికభస్మము గంధకము పాదరసము వంగభస్మము ఏలకులు శిలాజత్తు వీటిని సమభాగములుగజేర్చి అరటిగడ్డరసముచే మర్దించిన చంద్రోదయరసమనంబడు. దీనిని సేవించిన వింశతిమేహమును కామిల పిత్తము ఇవి నివర్తించు.

## వంగేశ్వర రసము.

శ్లో॥ రసమేకంత్రయంవంగం వంగసామ్యంతుగంధకం। మర్దయేద్దిన
మేకంతు కుమార్యాస్స్వరసేబుధః । సంస్థాప్య గోలకంభాండే
రుంధ్వాచ్చైవదృఢంముఖం । పాచయేద్వాలుకాయంత్రే దిన

మేకం దృఢాగ్నినా । స్వాంగశీతలమాదాయ సంపూజ్యద్విజ
దేవతాః। పిప్పలీమధునాయుక్తం సర్వమేహేషు యోజయేత్ ।
క్షీరాన్నం యోజయేత్పథ్య మనల్పక్షారవర్జితం । రసోవంగే
శ్వరోనామ్నా సర్వమేహనికృంతనః ॥

తా॥ శుద్ధరసము 1 భాగము వంగభస్మము 3 భాగములు గంధకము 3 భాగములు వీటిని ఖల్వమునందునిచి కలబందరసముచే 1 దినము మర్దించి మాత్రలు జేసి గాజుకుప్పెయందునిచి చీలజేసి వాలుకాయంత్రమున 1 దినము గాఢాగ్నిచే పచనచేసి స్వాంగశీతలమునదీసి దేవబ్రాహ్మణపూజలంజేసి పిప్పలి చూర్ణము తేనె ఈ అనుపానమున సేవించి పాలుఅన్నముభక్షించి క్షారవర్జితముగనుండిన సర్వమేహములు నివర్తించు.

## మేహకుంజర కేసరీ రసము.

శ్లో॥ రసగంధాయసాభ్రాణి నాగవంగౌసువర్ణకం। వజ్రకంమౌక్తికం
సర్వమేకీకృత్య విచూర్ణయేత్ । శతావరీరసేనైవ గోలకం
శుష్కమాతపే । బద్ధ్వాశుష్కంతముద్ధృత్య శరావేసుదృఢే
క్షిపేత్ । సంధిలేపం మృదాకుర్యాత్ గర్తాయాంగోమయా
గ్నినా । పుటేద్యావచ్చతుర్యామ ముద్ధృత్యస్వాంగశీతలం।
శ్లక్ష్ణంఖల్వేవినిక్షిప్య గోలంతంమర్దయేద్దృఢం। దేవబ్రాహ్మణ
పూజాంచ కృత్వాధృత్వాచకూపికాం । ఖాదేద్వల్లద్వయం
ప్రాతశ్శీతంచాపిబేజ్జలం । అష్టాదశ ప్రమేహాంశ్చ జయే
న్మాసప్రయోగతః । తుష్టింతేజో బలంవర్ణం శుక్రవృద్ధించ
దారుణం । అగ్నేర్బలంవితనుతే మేహకుంజరకేసరీ । దివ్యం
రసాయనంశ్రేష్ఠం నాత్రకార్యావిచారణా ॥

తా॥ శుద్ధరసము శుద్ధగంధకము లోహభస్మము అభ్రకభస్మము సీసభస్మము వంగభస్మము సువర్ణభస్మము వజ్రభస్మము మౌక్తికభస్మము వీటినన్నియు సమాంశములుగజేర్చి పిల్లపీచరరసముతోమర్దించి బిళ్ళజేసి యెండించి మూకుటియందునిచి మూకుడుమూసి చీలజేసి యేరుపిడకలచే 4 యామములు పుటంబిడి స్వాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి మర్దించి దేవబ్రాహ్మణపూజలంజేసి కుప్పెయందునిచి 2 వల్లముల చొప్పున సేవించి పిదప శీతోదకమును పుచ్చుకొనవలయు. ఇటుల 1 మాసము



సేవించిన అష్టాదశప్రమేహములు నశించుటయేగాక తుష్టి తేజస్సు బలము వర్ణము శుక్రవృద్ధి అగ్నిదీప్తి యివిగలుగు.

## పంచలోహ రసాయనము.

శ్లో॥ మృతాభ్రంకాంతలోహంచ నాగంవగంవిశోధితం । యథో
త్తరంభాగవృద్ధ్యా ఖల్వమధ్యేవినిఃక్షిపేత్। తలపోటనవారా
హ్యా శతావర్యాహిమాంబునా । భావనాత్ర ప్రకర్తవ్యా
యామంయామంపృథక్ పృథక్ । చణమాత్రాం వటీంకృత్వా
నవనీతేన సేవయేత్ । ప్రాతరుత్థాయ విధినా సర్వమేహ
కులాంతకః । శాల్యన్నంసపటోలంచ తండులీయకవాస్తుకం।
మత్స్యాక్షీముద్గయూషంచ హ్యపక్వంకదళీఫలం। అర్శాంసి
గ్రహణీదోష మూత్రకృచ్ఛ్రాశ్మరీప్రణుత్ । కామిలా పాండు
శోఫంచ హ్యపస్మారంక్షతక్షయమ్ । రక్తకాస వినాశాయ
పంచలోహరసాయనం ॥

తా॥ అభ్రకభస్మము 1 భాగము లోహకాంతభస్మము 2 భాగములు నాగభస్మము 3 భాగములు వంగభస్మము 4 భాగములు వీటిని ఖల్వమునందునిచి తంగేడు సమూలము నేలతాడి పిల్లపీచర చందనము వీటికషాయములచే ప్రత్యేకము వొక్కొక యామము భావనజేసి శనగగింజప్రమాణము మాత్రలుజేసి ప్రాతఃకాలమునందు వెన్నతోసేవించి శాల్యోదనము పొట్లకాయ చిర్రికూర చక్రవర్తికూర పొన్నగంటికూర పెసరకట్టు అరటిపిందెలు వీటిని భుజించిన సర్వమేహములు అర్శ గ్రహణీదోషము మూత్రకృఛ్రము అశ్మరీ కామిల పాండు శోఫ అపస్మారము క్షతక్షయ రక్తకాస యివియన్నియు నశించు.

## మహావంగేశ్వర రసము.

శ్లో॥ వంగంకాంతంచగగనం హేమపుష్పంసమంసమం । కుమారీ
రసతోభావ్యం సప్తవారంభిషగ్వరైః । ఏషవంగేశ్వరోనామ
ప్రమేహాన్వింశతింజయేత్ । మూత్రకృచ్ఛ్రం సోమరోగం
పాండురోగం మహాశ్మరీం । రసాయనవరశ్శ్రేష్ఠో నాగార్జున
వినిర్మితః ॥

తా॥ వంగభస్మము కాంతభస్మము అభ్రకభస్మము నేలతంగేడు పుష్పములు (హేమపుష్పము). వీటినన్నియు సమభాగములుజేర్చి కలబందరసముతో 7 భావనలు

జేసిన వంగేశ్వరరసమనంబడు. దీనిని సేవించిన వింశతి మేహములు మూత్రకృఛ్రము సోమరోగము పాండువు అశ్మరి యివి నశించు.

### వసంతకుసుమాకర రసము.

శ్లో॥ పృథక్ ద్వౌహాటకంచంద్రంత్రయోవంగాహికాంతజం। చత్వా
రస్సూతమభ్రించ ప్రవాళం మౌక్తికంతథా । భావనాగవ్య
దుగ్ధేక్షు వాసాశ్రీ ద్విజలైర్నిశా । మోచకం దరసైస్సప్త
క్రమాద్భావ్యంపృథక్ పృథక్ । శతపత్రరసేనైవ మాలత్యాః
కుసుమైస్తథా । పశ్చాన్మృగ మదైర్భావ్య స్సుసిద్ధోరస
రాడ్భవేత్ । కుసుమాకర విఖ్యాతో వసంత పదపూర్వకః।
వల్లద్వయ మితస్సేవ్య సితాజ్యమధు సంయుతః । వలీపలిత
హృన్మేధ్యః కామదస్సుఖదస్సదా । మేహహృత్పుష్టిదఃశ్రేష్ఠః
పరంవృష్యో రసాయనం।ఆయుర్వృద్ధి కరంపుంసాంప్రజాజనన
ముత్తమం । క్షయకాసతృషోన్మాద శ్వాసరక్తవిషార్తిజిత్ ।
సితాచందనసంయుక్త మమ్లపిత్తాదిరోగజిత్ । హంతిపాండ్వా
మయాన్మూల మూత్రఘాతా శ్మరీర్హరేత్ । యోగవాహి
త్విదంసేవ్యం కాంతిశ్రీ ర్బలవర్ధనం । సుసాత్మ్య మిష్టభోజీచ
రమయేత్ప్రమదాశతం। మదనంమదయన్మద ముజ్వలయన్ప్ర
మదానివహానతివిహ్వలయన్ । సురతైస్సుఖదైర్గతి విన్యచ
నైర్భవసారజుషామయమేపనుహృత్ ॥

తా॥ సువర్ణభస్మము 2 భాగములు రౌప్యభస్మము 2 భాగములు వంగభస్మము 3 భాగములు నాగభస్మము 3 భాగములు లోహకాంతభస్మము 3 భాగములు పారద భస్మము 4 భాగములు అభ్రికభస్మము 4 భాగములు ప్రవాళభస్మము 4 భాగములు మౌక్తికభస్మము 4 భాగములు వీటినన్నియుఁజేర్చి ఆవుపాలు చెరుకురసము అడ్డసర పాకురసము చందనము కురువేరు వట్టివేరు పసపు అరటిగడ్డ ప్రత్యేకముగ వీటికషాయములు కమలరసము జాజిపూలరసము వీట్లచే ప్రత్యేకము 7 డేసి భావనలుజేసి పిదప కస్తూరిచేర్చి భావనజేసిన వసంతకుసుమాకర రసమనంబడు. దీనిని తేనె చక్కెర నెయ్యి యీ అనుపానములతో 2 వల్లములయెత్తు సేవించిన ముదిమి మేహము క్షయ కాస తృష్ణ వున్మాదము శ్వాస దుష్టరక్తము విషము పాండువు శూల మూత్రాఘాతము అశ్మరీ వీటిని నశింపంజేయును. చక్కెర చందనము వీటిచూర్ణములతో సేవించిన



అమ్లపిత్తము నశించు. మఱియు శరీరస్థైర్యము మేధ కామము సుఖము పుష్టి వృష్యము ఆయుస్సు బుద్ధి పురుషులకు సంతానోత్పత్తి సామర్థ్యము కాంతి బలము మన్మథో ద్దీపనము వీటిని గలుగంజేయు. మరియూ నీ ఔషధమునుసేవించి సాత్మ్యముగ భుజించిన 100 గురుస్త్రీలతో రమించునట్టి సామర్థ్యముగలుగు.

### జలజామృత రసము.

శ్లో॥ తవక్షీరంశిలాధాతు ర్వంగకుండలిసత్వకం ।
మేహారిబీజసంయుక్తం విదారీజీవనీరసైః ।
భావయేత త్త్రివారంతు సితోపలసమన్వితః ।
జలజామృతవిఖ్యాతో రసోయంమేహకృఛ్రనుత్ ॥

తా॥ తవక్షీరి శిలాజతుభస్మము వంగభస్మము తిప్పసత్తు తంగేడువిత్తులు తెల్ల నేలగుమ్మడుగడ్డరసము పాలకూరరసము వీటితో 3 భావనలుజేసి కలకండతో సేవించిన మేహకృఛ్రములు మానును.

### మేహాంతక రసము.

శ్లో॥ రసభస్మత్రయోభాగాః చతుర్భాగంతుహాటకం । రౌప్యం
తీక్ష్ణంతామ్రికంచ నాగంవైక్రాన్త మభ్రికం । శిలాగంధక
చూర్ణంచ ప్రత్యేకంసూతతుల్యకం। సుముహూర్తేక్షి పేత్ఖల్వే
త్రిఫలాద్రవమర్దితం। మోదకాన్ఛాయశుష్కాంశ్చ త్రిపుటే
చాంగశీతలం । ఉశీరచందనరసే చత్వారోభావనాస్తథా ।
చతుర్గుంజాప్రమాణేన శర్కరా మధుసంయుతం । మధుమే
హంచేక్షుమేహం దాహతా పౌచనాశయేత్ । ఉదకంశుక్ల
మేహంచ లాలాతంతువినాశనం । క్షయమేహంవాతమేహం
కాసశ్వాసాన్నిహన్తిచ । అంగదాహశిరోదాహం నానా
రోగాన్నివారయేత్ । వంధ్యాచల భతేగర్భం నష్టవీర్య
ప్రసన్నకం । బలపుష్టికరంతేజో భక్షణాదమృతంభవేత్ ।
మేహాన్తకరసోనామ్నా మూత్రరోగనివారణః ॥

తా॥ రసభస్మము 3 భాగములు సువర్ణభస్మము 4 భాగములు రజితభస్మము పుష్కరభస్మము తామ్రభస్మము నాగభస్మము వైక్రాంతభస్మము అభ్రికభస్మము శిలాజితుభస్మము గంధకచూర్ణము వీటిని ప్రత్యేకము 3 భాగములుచేర్చి

సుమహార్తమున ఖల్వమునందునించి త్రిఫలకషాయముచే మర్దించి మాత్రలుజేసి నీడను నెండించి 3 పుటంబులిడి సాంగశీతలమునదీసి వట్టివేళ్ళు చందనము వీటికషాయముచే 4 భావనలుజేసి 4 గుంజలప్రమాణము శర్కర తేనె వీటితో పుచ్చుకొనిన మధుమేహము ఇక్షుమేహము దాహము తాపము వుదకమేహము శుక్లమేహము లాలామేహము తంతుమేహము క్షయమేహము వాతమేహము కాస శ్వాస అంగదాహము శిరోదాహము నానారోగములు వీటిని నశింపంజేయుటయేగాక వంధ్యాస్త్రీ సేవించిన గర్భమునుధరించు. మఱియు నష్టవీర్యవృద్ధి బలము పుష్టి తేజస్సు వీటిని గలుగంజేయు.

## మేహమృగాంక రసము.

శ్లో॥ పారదం గంధకంవంగం మృగనాభిశ్చ హింగుళం । ధాన్యకం
కుంకుమంచైవ ధాత్రీచేలక చందనం । త్రికటు త్రిఫలాముస్తా
కర్పూరంచసమంసమం । శ్రీగంధవారిణాచాపి మదయేద్యామ
యుగ్మకం । రక్తమూత్రవికారాంశ్చ సర్వమేహకులానిచ ।
శర్కరాజ్యానుపానేన మహాదాహంచ నాశయేత్ । మేహా
మృగాంకనామాయంకాశ్యపేనవినిర్మితః ॥

తా॥ శుద్ధిజేసిన పాదరసము గంధకము వంగభస్మము కస్తూరి యింగిలీకము ధనియాలు కుంకుమపువ్వు పురికవలపు (యేరుజాజిపువ్వు) యేలకులు శ్రీగంధము త్రికటుకములు త్రిఫలములు తుంగముస్తలు పచ్చకర్పూరము వీటిని సమభాగములుగ జేర్చి శ్రీగంధపుచక్క కషాయముతో 2 యామములు మర్దించి చిహ్నమెత్తు అనుపానయుక్తముగ సేవించిన రక్తమూత్రము సర్వమేహములు నివర్తించు. శర్కర నెయ్యి యీ అనుపానముతో సేవించిన మహాదాహము నివర్తించు. ఇది కశ్యపమునిచే నిర్మింపబడిన మేహమృగాంకరసమని యెఱుంగవలయు.

## మేహగజకేసర రసము.

శ్లో॥ మృతాభ్రికాస్తతీక్ష్ణంచ మృతసూతంసముద్రకం।మృతనాగం
మృతంవంగం మృతమండూరమేవచ।సర్వతుల్యంవిచూర్ణ్యాథ
మేహార్యాబీజకంతథా । దినంతు త్రిఫలాద్రావే పంచాంగై
రాకులీరసైః । కతకస్యరసేనైవ భావయేచ్చూర్ణయేద్భిషక్।
త్రివల్లసేవనాచ్చైవ గోతక్రేణదినేదినే। మేహానాంవింశతించైవ
మూత్రఘాతంచనాశయేత్ ।గజకేసరినామాయం హారిపాదేన
నిర్మితః ॥



తా॥ అభ్రకభస్మము కాంతభస్మము తీక్ష్ణభస్మము రసభస్మము సైంధవలవణము నాగభస్మము వంగభస్మము మండూరము యివియన్నియు సమభాగములు వీటికి సమము తంగేడువిత్తులచూర్ణము వీటిని నేకముగజేర్చి కరక తాడి పురిరికలు తంగేడు సమూలము చిల్లగింజలు వీటిని ప్రత్యేకముగ కషాయముబెట్టి యీకషాయములచే ప్రత్యేకముగా ఒక్కొకదినము మర్దించి ఆవుమజ్జిగయందు 3 వల్లముల ప్రమాణము సేవించిన వింశతిమేహములు మూత్రాఘాతము యివి నశించు.

## నారికేళ రసాయనము.

శ్లో॥ నారికేళజలంక్షీరం కూశ్మాండంచశతావరీ। మత్స్యాక్ష్యామ
లక్ష్మీచైవ కృష్ణరంభాచ మాసలీ । కదలీఫల శారశ్చ గోకంట
కరస్తథా । పృథక్ప్రస్థంసమాదాయ ఘృతప్రస్థంవిపాచయేత్ ।
మంజిష్ఠా కుష్టతగరం జాతీహ్రీబేర చందనం । ఏలాచనాగ
కుసుమం యష్టితక్కోల చోరకం । ఉశీరం పర్పటంముస్తా
మృణాళం శారిదాద్వయం । సర్వంసంచూర్ణ్య కుడుపం
ఘృతార్ధంశర్కరాంక్షిపేత్ । పిబేత్తదౌషధంమర్త్యస్సోమ
రోగనివారణం। ప్రమేహంమూత్రకృఛ్రంచ హ్యంగదాహంచ
నాశయేత్ । కృశానాంపుష్టిజనకం రసాయనమిదంపరం ॥

తా॥ టెంకాయనీరు ఆవుపాలు పెద్దగుమ్మడికాయరసము పిల్లిగడ్డలరసము పొన్నగంటిరసము ఉశిరికరసము నల్లఅరటిపండ్లరసము నేలతాడిరసము అరటిపండ్ల రసము గోరింటఆకురసము నెయ్యి వీటినన్నియు ప్రత్యేకము ఒక్కొకప్రస్థముచేర్చి వండి అందు మంజిష్ఠ చెంగల్వకోష్ఠు గ్రంథితగరము జాజికాయలు కురువేరు చందనము యేలకులు లవంగాలు యష్టిమధుకము తక్కోలములు కచోరములు వట్టివేరు పర్పాటకము తుంగముస్తలు తామరతూండ్లు గూడపాల సుగంధపాల వీటిని ప్రత్యేకము 4 పలములు చూర్ణించి ½ ప్రస్థము చక్కెరవైచి రసాయనపాకముగవండి సేవించిన సోమరోగము ప్రమేహము మూత్రకృఛ్రము శరీరతాపము యివి నశించుటయేగాక కృశించియుండు మనుజునికి పుష్టియునుగలుగు.

## శైలూషాది రసాయనము.

శ్లో॥ శైలూషంమధుకంద్రాక్షా ప్రస్థంప్రస్థంపృథక్పృథక్ । ఖండ
యిత్వాభాండగర్భే జలద్రోణద్వయేపచేత్ । అష్టభాగావ

శేషంతు కషాయంచపరిశ్రితం । సర్పిషఃప్రస్థయుగ్మంచ పచే
త్తత్ప్రిథమాగ్నినా । చందనద్వితయంధాన్యం వరాళంనాగ
కేసరం।కచోరంపత్రకంయష్టి ర్జాతీఫలకటుత్రయం । ద్రాక్షా
ఖర్జూరరాస్నాచ భార్గీమంజిష్ఠశారిబా। త్రిఫలామోచతక్కోల
ముశిరద్వితియంతథా.ఏకైకంపలయుగ్మంచసూక్ష్మచూర్ణంచ
కారయేత్ । ఖండప్రస్థద్వయంపక్వే మేళయిత్వాశనైశ్శనైః।
క్షౌద్రప్రస్థంప్రదాతవ్యం శీతేచాపిప్రయత్నతః। ప్రాతరుద్ధాయ
సేవేత కర్షమాత్రందినేదినే । రక్తమేహంసురామేహంమూత్ర
మేహంచశర్కరాం । ఇక్షుమేహంమహామేహం వసామేహం
హారిద్రకం । లాలామేహంతంతుమేహం మంజిష్ఠాంసికతాం
తథా।శుక్లమేహంశిలామేహం ఖజ్జలీంమేహదాహకం । సర్వా
న్వింశతిమేహాంశ్చ ప్రదరంరక్తపైత్తికం।ఋతుశూన్యంచదు
శూలం కరపాదవిదాహకం । వ్రణంచపిటకాం గ్రంధిం వాత
మేహ విదాహకం । పిపాసా కంఠశోషంచ హృత్తాపం పాద
శోషకం । కాసశ్వాసంకఫోద్రేకంమూర్ఛాంసర్వాంచవిద్రధిం।
క్షయాన్వింశతి కాన్హన్యా జ్జిహ్వావదన శోషణం । ఏతా
న్సర్వాన్నిహంత్యాశు నాత్రకార్యావిచారణా । అశ్విభ్యాం
నిర్మితంపూర్వం శైలూషాదిరసాయనం ॥

తా॥ మారేడు వేళ్ళు యష్టిమధుకము ద్రాక్ష వీటిని ప్రత్యేకము 20 పలములు వలియగొట్టి భాండమునందు 2 తూముల నీళ్ళయందువైచి 8 వ భాగము మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు ఆవునెయ్యి 2 ప్రస్థములు ఖండశర్కర 2 ప్రస్థములుచేర్చి మందాగ్నిచే పక్వముగవండి అందు చందనము రక్తచందనము ధనియాలు లవంగాలు నాగకేసరములు కచోరములు ఆకుపత్రి యష్టిమధుకము జాజికాయ త్రికటుకములు ద్రాక్ష ఖర్జూరము దుంపరాస్న భారంగి మంజిష్ఠ సుగంధపాలవలుపు త్రిఫలములు బూరుగ తక్కోలములు కురివేరు వట్టివేరు వీటినన్నియు ప్రత్యేకము 2 పలములు చూర్ణించి వస్త్రఘాలితమొనర్చిచేర్చి చల్లారినపిదప 1 ప్రస్థము తేనెచేర్చి కలియబెట్టి ప్రాతఃకాలమునందు కర్షప్రమాణమువంతున సేవించిన రక్తమేహము సురామేహము మొదలగు వింశతిమేహములు మేహమువలన జనించెడి తాపము ప్రదరము రక్తపైత్యము ఋతుశూన్యత ఋతుశూల కరపాదతాపము వ్రణములు పిటిక



ములు గ్రంధులు వాతమేహతాపము దప్పి కంఠముయెండుట హృదయతాపము పాదశోష కాస శ్వాస కఫోద్రేకము మూర్ఛ విద్రధి వింశతి క్షయులు నాలుక నోరు యెండుట ఇవి నివర్తించు. సందేహముపలదు. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన శైలూషాదిరసాయనమనంబడు.

## మధుస్నుహీ రసాయనము.

శ్లో॥ ఫలత్రయంకటుత్రయం సుమోజయేద్భషగ్వర స్త్రిజాతకం
యవానియుగ్మవహ్ని జీరకంతథా।రాస్న భార్గి వహ్నిచవ్యధాన్య
యుగ్మజీరకం మాంసికుష్ఠవజ్రకేశ్యశారిబావరాహకం । అశ్వ
గంధిసంయుతంపృథక్చకర్షసంయుతం।మధుస్నుహీంచతత్సమా
నశర్కరాసమాక్షికం।గోఘృతంసుపక్వకంచ రసాయనంమనో
హరం । మేహపైత్యవాతకుష్ఠ గుల్మశూలహారకం । సప్త
ధాతువర్ధనంసుదీపనంయశస్కరం పూజ్యపాద నిర్మితంరసా
యనంసుపూజితం ॥

తా॥ త్రిఫలములు త్రికటుకములు త్రిజాతకములు ఓమము కురాసానిఓమము చిత్రమూలము జీలకఱ్ఱ దుంపరాస్న భారంగి పిప్పళ్ళు చవ్యము ధనియాలు మెంతులు నల్లజీలకఱ్ఱ జటామాంసి కోష్ఠు వట్టివేళ్ళు సుగంధపాలవేళ్ళవలుపు నేలతాడిగడ్డలు పెన్నేరుగడ్డ వీటిని ప్రత్యేకము 1 కర్షముచొప్పునచేర్చి చూర్ణించి వీటికి సమముగ పరంగిచెక్కచూర్ణమునుజేర్చి 30 పలముల చక్కెరపాకముబట్టి ఆపాకమునందు పైనుదహరింపబడిన చూర్ణమునుకలిపి ఆవునెయ్యివైచి పక్వముగవండి అందు 16 పలముల తేనెచేర్చి కలిపి సేవించిన మేహపైత్యవాతము కుష్ఠు వు గుల్మము శూల వీటిని నశింపజేయుటయే గాక సప్తధాతువృద్ధి దీపనము యశస్సు వీటిని గలుగంజేయు.

## మహాపరంగ్యాది రసాయనము.

శ్లో॥ త్రింశత్పలంవృద్ధదారు హాత్తారి స్త్రిశతంతథా।హింస్రాద్వయం
చిత్రమూలంహింగుదీమూలకంతథా।మకీచకాంద్రమూలంచ
శరపుంఖిచపూతికా । అశ్వగంధాచ వరుణా ప్రత్యేకం పల
షోడశం।తిదష్టగుణకంకృత్వా జలమాదాయ నిక్షిపేత్।శనై
ర్మృదవగ్నినాసమ్యక్ పాచయేత్సప్తరాత్రికం । చతుర్భాగావ
శేషేతు కషాయేతుపరిశ్రితే । పురాణస్య గుడస్యాపి తులాం

కల్కానిధాపయేత్ । కషాయద్రవ్యమూలాని చూర్ణీకృత్య ప్రయత్నతః।ప్రత్యేకంద్విపలంగ్రాహ్యం త్రింశద్భల్లాతబీజకం। పరంగ్యష్టపలంచైవ వాతార్యాశ్చచతుష్పలం।కటుత్రయంచ ఖదిరం రాస్నాకోష్ఠవిడంగకం।దీప్యద్వయంజాతిపత్రంతత్ఫలం త్రుటికేసరం। భార్గీటంకణమాసీనాం ప్రత్యేకంపలమాత్రకం। గంధంచాష్టపలంచైవచూర్ణీకృత్యయథావిధి। యోజయేద్రస సిందూర మష్టనిష్క ప్రమాణకం । క్షౌద్రం తులార్ధకంచైవ తదర్థంఘృతమేవచ । లేహ్యపాకం తథాకృత్వా సుపక్వమపి కారయేత్ ।విష్వక్సేనంసమభ్యర్చ్య ధన్వంతరిమథార్చయేత్ । దేవబ్రాహ్మణపూజాంచ వైద్యభాగంప్రదాపయేత్ ।ప్రత్యహం ప్రాతరుత్థాయ భక్షయే త్కర్షమాత్రకం । తదర్థం చైవసాయాహ్నే సేవయేన్మండలంక్రమాత్ । మేహవ్రణానిసర్వాణి మేహరోగాణిసర్వశః । భగందరంచపిటకాః కాసశ్వాసారుచి స్తథా । సర్వవాతా ... హరేచ్చాశు సర్వవ్రణనివారకం। పరంగ్యాదినామేదమ శ్విభ్యాంనిర్మితంపురా ॥

తా॥ బాగుగనుదిరిన పరంగిచక్క 30 పలములు యొజ్ఞివాలుడుచెక్క 300 పలములు తెల్లఉప్పివేళ్ళు 16 పలములు నల్లవుప్పివేళ్ళు 16 పలములు చిత్రమూలము 16 పలములు గారవేళ్ళు 16 పలములు మిరపగంద్రచెక్క 16 పలములు వెంపలివేళ్ళు 16 పలములు తపసిచక్క 16 పలములు పెన్నేరుగడ్డ 16 పలములు ఉలిమిడిచక్క 16 పలములు వీటినన్నిటిని నలియగొట్టి నేకముగచేర్చి వీటికి 8 దింతలు వుదకము వైచి మృద్వగ్నిచే 7 దినములు 4 వ భాగము మిగులనటుల కషాయముగాచి వడియగట్టి అందు 100 పలముల పాతబెల్లముకలిపి పాకముగకాచి నల్లవుప్పి తెల్లవుప్పి చిత్రమూలము గారవేళ్ళు మిరపగంద్రచక్క వెంపలి తపసిచక్క పెన్నేరుగడ్డ ఉలిమిడిచక్క ఇవిప్రత్యేకము 2 పలములు జీడిగింజలు 30 పలములు పరంగిచక్క 8 పలములు యొజ్ఞివాలుడుచక్క 4 పలములు శొంఠి పిప్పళ్ళు మిరియాలు చంద్రచావ దుంపరాస్న కోష్ఠువాయులవంగాలు కురాసానిఓమము వోమము జాపత్రి జాజికాయ ఏలకులు లవంగాలు లవంగపుచక్క ఆకుపత్రి నాగకేసరములు గంటుభారంగి వెలిగారముజటామాంసి ఇవి ప్రత్యేకము 1 పలము శుద్ధిజేసినగంధకము 8 పలములు రససింధూరము 8 వరహాలయెత్తు వీటినన్నియుచూర్ణించి అందువైచి తండి 50 పలములు



తేనె 25 పలముల నెయ్యిచేర్చి కలియబెట్టి చల్లారినపిదప విష్వక్సేనధన్వంతరి బ్రాహ్మణపూజలంజేసి వైద్యభాగమునిచ్చి ప్రాతఃకాలమున 1 కర్షము సాయంకాలమున ½ కర్షమువంతున సేవించిన మేహవ్రణములు సర్వమేహరోగములు భగందరము పిటికరోగము కాస శ్వాస అరుచి సర్వవాతములు ఇవియన్నియు నశించు.

## మేహమునకు శిగ్రుపుష్ప రసాయనము.

శ్లో॥ బాణకుండీశిగ్రుపుష్పం గోక్షీరంచచతుర్గుణం । శృతంపాదావశిష్టంచ ద్రాక్షా ఖర్జూరకంత్రుటీ । లవంగం విజయాదీప్యం అఫేనంపోస్తుపత్రికా। భూశర్కరాగసగసం వ్యోషంజాతీఫలం తథా । మదనాశ్వత్థ యోర్బీజం బీజంచక్షురకకింశుకయోః । పృథక్పృథ క్పంచనిష్కం విదారీ కదళీఫలం । నారికేళంచ వారాహి ప్రత్యేకం పలషట్కకం।సికతాషోడశపలంఘృతం ద్వాదశకంపలం । తత్సమానంపుష్పరసం క్వాథేనిక్షిప్య పచ్యతే । యోనరశ్శ్రద్ధ యానిత్యం ప్రభాతే భక్షయేద్యది । శతస్త్రియ శ్చరమతే స్తంభనం దేహపుష్టిదం । వీర్యవృద్ధికరం నృణాం మేహరోగ నివారణం । బహు మూత్రం మూత్రకృఛ్రం పిత్తమూత్రా మయంజయేత్ । అశ్విభ్యాం నిర్మితంపూర్వం శిగ్రుపుష్పరసాయనం ॥

తా॥ 5 శేర్ల మునగపూలు 20 శేర్ల ఆవుపాలయందునిచి 4 వ పాలు మిగులునటులకాచి అందు నేలగుమ్ముడు గడ్డలరసము అనటిపండ్లరసము టెంకాయనీరు నేలతాడిగడ్డలరసము వీటిని ప్రత్యేకము 1 ప్రస్థము 16 పలముల చక్కెర 12 పలముల ఆవునెయ్యిచేర్చి పక్వముగవండి అందు ద్రాక్ష ఖర్జూరము యేలకులు లవంగములు గంజాయివిత్తులు వోమము అభిని పోస్తుకాయ భూశర్కరగడ్డ గసగసాలు శొంఠి పిప్పళ్లి మిరియాలు జాజికాయ జాపత్రి మదనవిత్తులు రావివిత్తులు నీరుగొబ్బివిత్తులు మోదుగవిత్తులు వీటిని ప్రత్యేకము 1 తులముచొప్పున చూర్ణించివైచి పక్వముగవండి చల్లారినపిదప తేనె 12 పలములుచేర్చి కలిపి ప్రాతఃకాలమునందు సేవించిన మేహరోగము బహుమూత్రము మూత్రకృఛ్రము పిత్తమూత్రము యివి నివర్తించుటయేగాక స్తంభనము దేహపుష్టి వీర్యవృద్ధి యివిగలవాడై 100 గురు స్త్రీలను రమించు. ఇది (అశ్వినీదేవతలచే నిర్మింపబడిన శిగ్రుపుష్పరసాయనమనంబడు.)

### మేహములకు చణకయోగము.

శ్లో॥ ద్వినిశాత్రిఫలాకల్కం మాతపేధారయేత్ర్యహం ।
మృద్భాండేడోలికాయంత్రే చణకాన్ముష్టిమాత్రకాన్ ।
అహోరాత్రోషితాన్ఖాదే ద్వర్ధమానందినేదినే ।
అస్యాంసాధయేన్మేహం సిద్ధయోగఉదాహృతః ॥

తా॥ పసపు మానిపసపు త్రిఫలములు వీటిని కల్కముజేసి మృద్భాండమునందు వైచి 3 దినములు యెండయందునిచి పిదప అందు పిడికెడు శనగలను మూటగట్టి డోలాయంత్రమున 1 రాత్రి పగలునునిచి పిదప దానినితీసి ప్రతిదినము క్రమవృద్ధిగ భక్షించిన అసాధ్యమేహములు నశించు.

### అంకోల్యాది యోగము.

శ్లో॥ అంకోలముకుళంధాత్రీ హరిద్రామధునాలిహేత్ ।
వింశతించప్రమేహానాం హంతిసత్యంనసంశయః ॥

తా॥ ఊడుగమొగ్గలు ఉశిరికవలుపు పసపు వీటిని చూర్ణించి తేనెతో సేవించిన వింశతిమేహములు నశించు.

### గంధక యోగము.

శ్లో॥ గంధకంగుడసంయుక్తం కర్షంభుక్త్వాపయఃపిబేత్ ।
వింశతిస్తేననశ్యంతి ప్రమేహాపిటికాఅపి ॥

తా॥ గంధకము బెల్లము వీటిని సమముగజేర్చి భక్షించి పాలుత్రాగిన వింశతిమేహములు మేహపిటికలు నివర్తించు.

### శిలాజతు యోగము.

శ్లో॥ శిలాజతురజఃపీత్వా ప్రాతఃక్షీరసితాయుతం ।
ముచ్యతేసర్వమేహేభ్యః త్రిస్సప్తదివసైర్నరః ॥

తా॥ శిలాజతుచూర్ణమునందు చక్కెర పాలుచేర్చి ప్రాతఃకాలమునసే 21 దినము పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించు.

### స్వర్ణమాక్షిక భస్మయోగము.

శ్లో॥ మాక్షికంమధునాలీఢం మేహంహరతిసర్వథా ।
గుడూచీసత్వసంయుక్తం పిత్తమేహంవ్యపోహతి ॥



తా॥ మాక్షికభస్మమునందు తేనెచేర్చి పుచ్చుకొనిన మేహము నివర్తించు. తిప్పసత్తుచేర్చి పుచ్చుకొనిన పిత్తమేహము నివర్తించు.

### త్రిఫలాది యోగము.

శ్లో॥ త్రిఫలావేణుపత్రాబ్ద పాఠామధుయుతైఃకృతః ।
కుంభయోనిరివాంభోధిం బహుమూత్రంతుశోషయేత్ ॥

తా॥ త్రిఫలములు వెదురుఆకులు తుంగముస్తలు విషబొద్దివేరు వీటిని కషాయము పెట్టి అందు తేనెచేర్చి పుచ్చుకొనిన బహుమూత్రము నివర్తించు.

### చంద్రకలా వటుకములు.

శ్లో॥ ఏలాచకర్పూరశిలాచధాత్రీ జాతీఫలంగోక్షురశాల్మలీచ ।
సూతేంద్రవంగాయసభస్మసర్వ మేతత్సమానంపరిభావయేచ్చ ।
గుడూచికాశాల్మలికాకషాయై ర్నిష్కార్ధనామధునాతతశ్చ ।
బద్ధావటీచంద్రకలేతినామా సర్వప్రమేహేషునియోజయేత్తాం ॥

తా॥ ఏలకులు పచ్చకర్పూరము శిలాజతు ఉశిరికవొలుపు జాజికాయలు పల్లేరు బూరుగబంక శుద్ధరసము వంగభస్మము అయోభస్మము వీటిని సమభాగములుగజేర్చి తిప్పతీగ బూరుగపట్ట వీటికషాయముతో మర్దించి భావనజేసి ½ నిష్కప్రమాణము మాత్రలుజేసి తేనెతో వొక్కొకమాత్రచొప్పున సేవించిన సర్వమేహములు నివర్తించు.

### బహుమూత్రమునకు జాత్యాదివటుకములు.

శ్లో॥ జాతీఫలంత్వేకభాగం జాతీపత్రం తథామహత్ । అఫేనమేక
భాగంతు ద్విభాగందీప్యకంతథా । గాంధార్యాశ్చతుర్భాగం
ఖల్వమధ్యేవినిక్షిపేత్ । నారికేళోదకేనాథ మర్దయేత్త్రిదినం
దృఢం । చణకస్య ప్రమాణంతు మండలం భక్షయేన్నరః ।
మధురాహారభోజీతు బహుమూత్రప్రశాంతయే ॥

తా॥ జాజికాయ 1 భాగము జాపత్రి 1 భాగము పెద్దములక 1 భాగము అభిని 1 భాగము కురాసానివోమము 2 భాగములు గంజాయిఆకు 4 భాగములు వీటిని ఖల్వమునందునిచి టెంకాయనీళ్ళతో 3 దినములు దృఢముగ మర్దించి శనగలంత మాత్రలుజేసి 40 దినములు ప్రాతఃసాయంకాలములయందు సేవించి మధురాహారములను భుజించిన బహుమూత్రము నివర్తించు.

### గుగ్గులు.

శ్లో॥ త్రికటుత్రిఫలాముస్తం గుగ్గులుంచసమాంశకం। గోక్షురక్వాథ
సంయుక్తాం వటికాం కారయేద్బుధః । దేశకాల బలాపేక్షీ
భక్షయేచ్చానులోమికాం । నచాత్రపరిహారోస్తి కర్మకుర్యా
ద్యథేప్సితం । ప్రమేహాన్వాతరోగాంశ్చ వాతశోణితమేవచ ।
మూత్రాఘాతంమూత్రదోషం ప్రదరంచాపినాశయేత్ ॥

తా॥ శొంఠి పిప్పలి మిరియాలు కరక తాడి వుశిరికలు తుంగముస్తలు గుగ్గిలము వీటిని సమాంశములుగ చేర్చి పల్లేరువేళ్ళకషాయముచే మర్దించి మాత్రలుజేసి దేశకాల బలానుసారముగ అనులోమముగ సేవించిన మేహములు వాతరోగములు వాతశోణితము మూత్రాఘాతము మూత్రదోషము ప్రదరము యివియన్నియు నశించు. ఇందుకు యిచ్ఛాపథ్యము.

### గోక్షురాది గుగ్గులు.

శ్లో॥ అష్టావింశతి సంఖ్యాని పలాన్యానీయగోక్షురాన్ । విపచేత్
షడ్గుణేనీరే క్వాథోగ్రాహ్యోర్ధశేషితః । తతఃపునఃచేత్తత్ర
పురంసప్త పలంక్షిపేత్ । గుడపాక సమాకారం జ్ఞాత్వాతత్ర
వినిఃక్షిపేత్ । త్రికటు త్రిఫలాముస్తం చూర్ణితంపలసప్తకం ।
తతఃపిండీకృతంచాస్య గుటికాముపయోజయేత్ । హన్యా
త్ప్రమేహాం కృఛ్రించ ప్రదరం మూత్రఘాతకం । వాతాస్రం
వాతరోగాంశ్చ శుక్రదోషంతథాశ్మరీం ॥

తా॥ పల్లేరుసమూలము 28 పలములు 168 పలముల నీళ్ళయందువైచి సగము మిగులునటులకాచి వడియగట్టి అందు 7 పలములు గుగ్గిలచూర్ణమునువైచి గుడపాకము వచ్చువరకు కాచి త్రికటుకములు త్రిఫలములు తుంగముస్తలు వీటిని ప్రత్యేకము వొకొ్కకపలమువంతున చూర్ణించివైచి కలియబెట్టి మాత్రలుజేసి సేవించిన ప్రమేహములు మూత్రకృఛ్రము ప్రదరము మూత్రాఘాతము వాతరక్తము వాతరోగములు శుక్రదోషము అశ్మరి యివియన్నియు నశించు.

### చందనాది తైలము.

శ్లో॥ చందనంశారిబాముస్తా మధుకోశీరవాలుకం। బలాధాత్రీకేతకీచ
చంపకంచ నళంతథా । సర్వంసమం పేషయిత్వా జలద్రోణే



విపాచయేత్ । చాతుర్జాంచతక్కోలం త్రుటీతగరవాతకం ।
గుళూచీత్రిఫలావ్యోషం మేహారిబీజమూలకం । మృణాళం
చందనంకుష్ఠంకస్తూరి ర్మృగనాభికా।కుంకుమాగరు కర్పూరం
పౌష్కరం జీవనీయకం । శతావరీ క్షిపేత్పిష్ట్వా జలేక్షీరంచ
తత్సమం । తైలంప్రక్షిప్య విపచేత్ నానాపుష్పసువాసితం ।
పానాభ్యంజననస్యాద్యైః త్రిదోషోద్భవమేహినాం । అంత
ర్దాహేంగదాహేచ జ్వరేమూత్రప్రవాహికే । వ్రణాంగేశుక్ల
మేహేచ మూత్రకృఛ్రేవ్రణేషుచ । రక్తపిత్తేశిరోరోగే ప్రదరే
చిత్తవిభ్రమే। శస్యతేతైలయోగశ్చ పురానారాయణోదితః॥

తా॥ చందనము సుగంధపాల తుంగముస్తలు అతిమధురము వట్టివేరు కురువేరు పేరాముట్టి వుశిరికవలుపు మొగలిచన్నులరసము సంపంగిమొగ్గలు కామంచిగడ్డి వీటి నన్నియు సమభాగములుగజేర్చి బాగుగ నలియగొట్టి 4 తూముల నీళ్ళయందునిచి అష్ట భాగావశేషముగకాచి వడియగట్టి అందు యేలకులు లవంగపత్రి నాగకేసరములు తక్కోలములు పెద్దయేలకులు గ్రంధితగరము దోసవిత్తులు తిప్పతీగె కరక తాడి వుశిరికలు శొంఠి పిప్పలి మిరియాలు తంగేడువేళ్ళు దానివిత్తులు తామరతూండ్లు రక్తచందనము చంగల్వకోష్టు పుష్కరమూలము కూరపాలవేళ్ళు చల్లగడ్డ వీటినన్నియు సమముగ చూర్ణించివైచి కషాయమునకు సమము ఆవుపాలు పాలకుసమము మంచినూనెచేర్చి కాచి పిదప కస్తూరి జవ్వాజి కుంకుమపువ్వు అగరు పచ్చకర్పూరము పిటిని చూర్ణించి అందుచేర్చి పిదప సువాసనగల నానాపుష్పములనుజేర్చిన సిద్ధమగు. దీనిని పానము అభ్యంజనము నస్యము లేపనముచేసికొనిన సన్నిపాతమువలన జనించిన మేహరోగములు అంతర్దాహము బహిర్దాహము జ్వరము మూత్రము ప్రవాహిక అంగవ్రణములు శుక్లమేహము మూత్రకృఛ్రము కురుపులు రక్తపిత్తము శిరోరోగము ప్రదరము చిత్తభ్రమ యివియన్నియు నశించు.

### అశ్వగంధాదిపాకము.

శ్లో॥ పలాన్యష్టా వశ్వగంధాం విపాచ్యగో దుగ్ధేషట్ శేరకే మంద
వహ్నా । దర్వీలేపోయావదాస్తే సుపక్వేశ్చాతుర్జాతంక్షిప్య
కర్షప్రమాణం । జాతీజాతం కేసరంవంశసత్వం మోచంమాంసీ
చందనంకృష్ణసారం । పత్రీకృష్ణా పిప్పలీమూలదేవ పుష్పం

కంకోల్లావికాక్షోటసారం । భల్లీబీజంశృంగటంగోక్షురాఖ్యం
సిందూరాభ్రంనాగవంగంచలోహం । కర్షార్ధార్ధంసర్వచూర్ణం
ప్రకల్ప్యసంశోష్యాథో శర్కరాపక్వపాకే । పక్త్వాశీతంకార
యేదశ్వగంధాపాకశ్చాయం హంతిమేహానశేషాన్ । జ్వరం
జీర్ణం శేషగుల్మాన్వికారా న్పైత్తాన్వాతాన్శుక్రవృద్ధిం కరోతి ।
పుష్టిందద్యాదగ్నిసందీపనోయం కాంతింకుర్యాత్సౌమనస్యం
నరాణాం ॥

తా॥ పెన్నేరుగడ్డచూర్ణము 8 పలములు 6 శేర్ల ఆవుపాలయందునిచి మందాగ్నిచే పక్వమగువరకు కఱ్ఱతోకలియబెట్టి వండి అందు లవంగపట్ట ఏలకులు ఆకుపత్రి నాగకేసరములు యివి ప్రత్యేకము 1 కర్షము జాజికాయలు కుంకుమపువ్వు వెదురుప్పు బూరుకబంక జటామాంసి చందనము రక్తచందనము జాపత్రి పిప్పళ్ళు పిప్పలిమూలము లవంగాలు కంకోలములు వద్ది అక్షోటసారము భల్లిబీజములు శృంగటము పల్లేరు రససిందూరము నాగభస్మము వంగభస్మము లోహభస్మము వీటిని ప్రత్యేకము $\frac{1}{2}$ కర్షమువంతున చూర్ణించి అందువైచి మందాగ్నిచే పక్వముగవండి చల్లార్చి సేవించిన సకలమేహములు జీర్ణజ్వరము గుల్మములు పైత్యవికారములు వాతములు వీటిని నశింపజేయుటయేగాక శుక్రవృద్ధి పుష్టి అగ్నిదీప్తి కాంతి మనోనిర్మలత్వము వీటిని గలుగంజేయు.

## శాల్మపాకము.

శ్లో॥ క్షీరద్రోణయుతంచశాల్మ కుడవంమందాగ్నినాపాచితం ।
యావత్పాకముపావ్రజేత్పరిహితంప్రస్థంగుడంనిక్షిపేత్ ।
చాతుర్జాతలవంగజాతీ ఫలకై ర్ముస్తాతుగాధాన్యకైః ।
శుంఠీమాగధిశోషణాశ్వమ భయాలోహైశ్చమిశ్రీకృతం ।
హృద్రోగక్షయశోషమారుత గదాన్హిక్కామసృక్శోషణం ।
వింశన్మేహశిరోవికార శమనోరోగాన శేషాన్జయేత్ ॥

తా॥ 1 ద్రోణము ఆవుపాలయందు 1 కుడువప్రమాణము మద్దిపట్ట చూర్ణమును జేర్చి అందు 16 పలముల బెల్లమువైచి పాకమువచ్చువరకు మందాగ్నిచే వండి అందు లవంగపట్ట ఏలకులు తమాలపత్రి నాగకేసరములు లవంగములు జాజికాయ తుంగముస్తలు తవక్షీరి ధనియాలు శొంఠి పిప్పళ్ళు మిరియాలు పెన్నేరుగడ్డ కరక్కాయ



వలుపు లోహభస్మము వీటినన్నియు సమముగ చూర్ణించివైచి కలిపిసేవించిన హృద్రోగము క్షయ శోష వాతరోగము ఎక్కిళ్ళు రక్తశోష వింశతి మేహములు శిరోవికారములు ఇవియన్నియు నివర్తించు.

## ద్రాక్షాపాకము.

శ్లో॥ ద్రాక్షాదుగ్ధసితాపృథక్ పరి మితాప్రస్థేనసంపాచితా।యుక్త్వా
వైద్యవరేణచూర్ణమధునా దేయంపలార్ధంపృథక్।చాతుర్జాత
కటుత్రయంమృగ మదంలోహాభ్రకంకేసరం । పత్రీజాతీఫలం
మృగాంక రజతంకుస్తుంబరీచందనం । సమ్యగ్జాతరసంప్రభాత
సమయేసేవ్యంద్వికర్షోన్మితం ।స్నిగ్ధంశుక్రకరంప్రమేహశమనం
పిత్తామయధ్వంసనం । మూత్రాఘాత విబంధకృఛ్రశమనం
రక్తార్తినేత్రార్తి హృత్పాదేపాణితలేవిదాహశమనం సౌఖ్య
ప్రదంప్రాణినాం ॥

తా॥ ద్రాక్ష పాలు చక్కెర వీటిని ప్రత్యేకము 1 ప్రస్థమువంతునచేర్చి పక్వముగవండి అందు లవంగపట్ట ఏలకులు ఆకుపత్రి నాగకేసరములు శొంఠి పిప్పలి మిరియాలు కస్తూరి లోహభస్మము అభ్రకభస్మము కుంకుమపువ్వు జాపత్రి జాజికాయ పచ్చకర్పూరము రజితభస్మము ధనియాలు చందనము వీటిని ప్రత్యేకముగ చూర్ణించి $\frac{1}{2}$ పలముచొప్పునచేర్చి బాగుగకలియబెట్టి సిద్ధపరచి ప్రాతఃకాలమున 2 కర్షముల చొప్పున సేవించిన మేహములు పిత్తరోగములు మూత్రాఘాతము మలబంధము మూత్రకృఛ్రము రక్తపీడ నేత్రపీడ ఱొమ్మయందుమంట పాదదాహము హస్తదాహము వీటిని నివర్తింపంజేయుటయేగాక శుక్రవృద్ధి మిగుల సౌఖ్యము వీటిని సగాగలుగంజేయు.

## మేహరోగములకు పథ్యములు.

శ్లో॥ పురాణశాలిగోధూమ షష్టిజాంగలజామిషం।పిణ్యాకంతిలజం
తక్రంనవనీతముపోతకీ । తండులీయక ధుత్తూరం జీవన్తీశిగ్రు
పల్లవం । ముద్గయూషామృతాధాత్రీ పటోలంవత్సకంమధు।
ఔదుంబరఫలంబాల మిపక్వం కదళీఫలం । రంభాప్రసూనం
గాంగేరీ ఝరసీడుండుకంతథా।కపిత్థంమేషశృంగీచ ముష్కకం

కతకంతథా। కారవల్యాఖుకర్ణీచ తిక్తవర్గాణియానిచ।వ్యాయా
మస్నానమభ్యంగం ప్రమేహేషుహితంసదా ॥

తా॥ పాతబియ్యము గోధుమలు 60 దినములకు పండెడివడ్లు జాంగలమాంసరసము గానిగెపిండి మజ్జిగ వెన్న బచ్చలికూర మనుబాలకూర లేతమునగకూర పెసరకట్టు తిప్పతీగె ఉశిరికకాయ పొట్లకాయ కొడిశకాయ తేనె అత్తికాయ లేతఅరటికాయ అరటిపువ్వు పులిచింత చాతరాసికూర దుందిలపుకాయ వెలగపండు వద్దికూర మొక్కపుకాయ ఇందుపుకాయ కాకరకాయ ఎలుకచెవికూర చేదుగలపదార్థములు సంచారము అభ్యంజనము స్నానము ఇవి మేహరోగమునకు పథ్యములని తెలిసికొనవలయు.

మేహరోగమునకు అపథ్యములు.

శ్లో॥ దధిమధుగుడసర్పిః క్షీరమామ్లంచ హింగులవణ శుననిద్రా
సంగమంమత్స్యమాంసం। తిలసర్షపశుంఠీనారికేరాంబు పిష్టం
బృహతిపనసకందం మేహినాంశత్రునర్గః ॥

తా॥ పెరుగు కల్లు బెల్లము నెయ్యి పాలు పులుసు ఇంగువ ఉప్పు వెల్లుల్లి పగటినిద్ర స్త్రీసంగమము మత్స్యమాంసము నువ్వులు ఆవాలు శొంఠి టెంకాయనీరు పిండివంటలు ములకకాయలు పనసపండు కందగడ్డ ఇవి మేహరోగముగలవారలకు అపథ్యములని తెలియవలయు.

శ్రీ ర స్తు.

# వైద్య చింతామణి.

## ఆంధ్ర తాత్పర్యము.

### మూత్రకృఛ్రి ప్రకరణము.

మూత్రకృఛ్రి కర్మవిపాకము.

శ్లో॥ గురుజాయాభిగమనా న్మూత్రకృఛ్రింప్రజాయతే।
తేనాపినిఃష్కృతిఃకార్యా శాస్త్రదుష్టేనవర్తనా।
పశుయోనౌచగమనా న్మూత్రకృఛ్రింప్రజాయతే।
తిలపాత్రత్రయంచైవ సదద్యాదాత్మశుద్ధయే ॥

తా॥ గురుభార్యతో సంగమముజేసిన మనుజునికి మూత్రకృఛ్రిము జనించు. అది నివర్తించుటకై శాస్త్రమునందు జెప్పంబడియుండు ప్రాయశ్చిత్తమును జేయవలయు. మరియు పశుసంగమముచేసినవానికిని మూత్రకృఛ్రిము జనించు. అది నివర్తించుటకై ఆత్మశుద్ధ్యర్థము 3 తిలపాత్రలను దానంబిడవలయు.

జ్యోతిశ్శాస్త్రాభి ప్రాయము.

శ్లో॥ జన్మకాలేయథాయస్య స్మరేభవతిభాస్కరిః।
రాహుయుక్తఃప్రకురుతే మూత్రకృఛ్రాదికాంరుజం ॥

తా॥ ఏమనుజునికి జననకాలమునందు లగ్నమునకు సప్తమస్థానమునందు శని రాహువుతో గూడియుండునో ఆమనుజునికి మూత్రకృఛ్రాదిరోగములు జనించు.

మూత్రకృఛ్రి నిదానము.

శ్లో॥ వ్యాయామ తీక్ష్ణౌషధ రూక్షమద్య ప్రసంగ నిత్యద్రుతపృష్ఠ
యానాత్ । అనూపమత్స్యా ధ్యశనాదజీర్ణా త్స్యుర్మూత్ర
కృఛ్రాణి నృణాంతథాష్టౌ ॥

తా॥ మిగుల మార్గసంచారము తీక్ష్ణము లేక రూక్షముగనుండు ఔషధసేవన మిగుల మద్యపానము నిత్యము అశ్వాదులనెక్కి వేగముగ సంచరించుట జలసమీపము

నందుండు మత్స్యాదిమాంసభక్షణ మిక్కుటముగ భుజించుట అజీర్ణకరమగు పదార్థ సేవన మీటివలన 8 విధంబులగు మూత్రకృఛ్రములు జనించునని యెరుంగవలయు.

సంప్రాప్తి.

శ్లో॥ పృథక్ మలాస్స్వైః కుపితానిదానైః స్సర్వేథవాకోప ముపేత్య వస్తౌ । మూత్రస్యమార్గం పరిపీడయంతి యదాతదామూత్ర యతీహకృఛ్రాత్ ॥

తా॥ వాతాదిదోషములు ప్రత్యేకముగగాని లేక అన్నియు నేకకాలమునందుగాని స్వస్వకారణములచే ప్రకోపించి పొత్తికడుపు నాశ్రయించి మూత్రమార్గమును అడ్డగించి మూత్రకృఛ్రరోగమును గలుగంజేయు.

వాతజమూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ తీవ్రాతిరుక్వంక్షణబస్తిమేఢ్రేస్వల్పంముహుర్మూత్రయతీహవాతాత్ ॥

తా॥ గజ్జలు పొత్తికడుపు శిశ్నము వీటియందు మిగుల వేదన అతికష్టముగ మాటిమాటికి కొంచకొంచముగ మూత్రము వెడలుట యిట్టిలక్షణములుగలది వాతజమూత్రకృఛ్రమని యెరుంగవలయు.

పిత్తజమూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ పీతంసరక్తంసరుజంసదాహంమూత్రంముహుర్మూత్రయతీహపిత్తాత్ ॥

తా॥ పసుపువర్ణముగను రక్తమిశ్రముగను పోట్లు మంట వీటితోగూడి మాటిమాటికి మూత్రము వెడలుటయే పిత్తజమూత్రకృఛ్రలక్షణమని తెలిసికొనవలయు.

కఫజమూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ వస్తేస్సలింగస్యగురుత్వశోఫౌ మూత్రంసపిచ్ఛంకఫమూత్రకృచ్ఛ్రే ॥

తా॥ పొత్తికడుపు శిశ్నము వీటియందు బరువు వాపు వీటితోగూడి మూత్రము మాటిమాటికి చిక్కనగ వెడలుటయే శ్లేష్మజ మూత్రకృఛ్రమని యెరుంగవలయు.

సన్నిపాతజ మూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ సర్వాణిరూపాణితుసన్నిపాతాద్భవంతితత్కృఛ్రతమంహికృఛ్రం ॥

తా॥ పైజెప్పంబడిన వాత పిత్త శ్లేష్మ మూత్రకృఛ్రలక్షణములన్నియు గలిగియుండిన దానిని సన్నిపాతజ మూత్రకృఛ్రమని యెరుంగవలయు.



శల్యజ మూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ మూత్రవాహిషుశల్యేన క్షతేష్వభిహతేషుచ ।
మూత్రకృఛ్రంతదాఘాతా జ్జాయతేభృశదారుణం ।
వాతకృఛ్రేణతుల్యాని తస్యలింగానిలక్షయేత్ ॥

తా॥ మూత్రమునువహించు స్రోతస్సులయందు శల్యము ప్రవేశించుటచే గాయముగాని లేక దెబ్బగాని తగులుటచే మిగుల దారుణమగు మూత్రకృఛ్రము జనించి వాతమూత్రకృఛ్రలక్షణంబులన్నియు గలిగియుండిన దానిని శల్యజ మూత్రకృఛ్రమని తెలిసికొనవలయు.

శ్లో॥ ఆధ్మానవాతంశూలంచ మూత్రసంగంకరోతిచ ।
అశ్మరీహేతుకంపూర్వం మూత్రాఘాతోహ్యయంభవేత్ ।
సశుక్లంమూత్రయేత్కృఛ్రాద్వస్తిమేహనశూలవాన్ ॥

తా॥ కడుపుబ్బుట శిశ్నమునందు శూలగలుగుట మూత్రమును బిగబట్టుట మూత్రముతో శుక్లముగలిసి కొంచకొంచముగ స్రవించుట యిట్టి లక్షణములుగలది శుక్లమూత్రకృఛ్రమని యెరుంగవలయు. మరియు నీమూత్రకృఛ్రమే అశ్మరీమూత్రకృఛ్రమునకు కారణముగనుండుటచే దానియందును యిదే లక్షణములు గలిగియుండునని తెలిసికొనవలయు.

వాతకుండలిమూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ మూత్రమల్పంచరంధార్తి రాధ్మానంగురుకండుతా ।
సరుజంమూత్రరోధశ్చ కృఛ్రోయంవాతకుండలీ ॥

తా॥ మూత్రద్వారమున మూత్రము వెడలునపుడు చురుకుబుట్టి బొట్లుబొట్లుగ స్రవించుట కడుపుబ్బుట జడత్వము మిగుల దురదగలుగుట పొత్తికడుపుయందు వేదన మూత్రబంధము యిట్టిలక్షణములుగలది వాతకుండలీ మూత్రకృఛ్రమని యెరుంగవలయు.

పురీషమూత్రకృఛ్రి లక్షణము.

శ్లో॥ శకృతస్తుప్రతీఘాతా ద్వాయుర్వి గుణతాంగతః ।
ఆధ్మానంవాతసంగంచ మూత్రసంగంకరోతిచ ॥

తా॥ మలమును బంధించుటచే వాతనిరోధజన్య వాత ప్రకోపమువలన ఆధ్మానము వాతశూల వీటితోగూడి జనించెడి మూత్రకృఛ్రము పురీషజమూత్రకృఛ్రమనంబడు.

## వాతమూత్రకృచ్ఛ్రోపచారములు.

శ్లో॥ అభ్యంజనంస్నేహనిరూహవస్తి స్వేదోపనాహోత్తరవస్తిసేకాన్ ।
స్థిరాదిభిర్వాతహరైశ్చసిద్ధాన్ దద్యాద్రసాంశ్చానిలమూత్రకృచ్ఛ్రే॥

తా॥ అభ్యంజనము చమురుపూసికొనుట స్నేహపానము నిరూహక్రియ వస్తిక్రియ చెమటదీయుట వుపనాహక్రియ ఉత్తరక్రియ సేకక్రియ వాతహరములగు స్థిరాది కషాయపానము యివి వాతమూత్రకృచ్ఛ్రమునందు వుపచారములని యెఱుంగవలయు.

## కషాయము.

శ్లో॥ అమృతానాగరంధాత్రీ వాజిగంధాత్రికంటకం ।
నిష్కాథ్యప్రపిబేత్క్వాథం మూత్రకృచ్ఛ్రేసమీరజే ॥

తా॥ తిప్పతీగె శొంఠి వుశిరికెవలుపు పెన్నేరుగడ్డ పల్లేరు వీటిని కషాయము బెట్టి పుచ్చుకొనిన వాతజమూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## కుశకాశాది కషాయము.

శ్లో॥ కుశకాశంశరోదర్భ ఇక్షుశ్చేతితృణోద్భవం ।
పిత్తకృచ్ఛ్రహరం పంచమూలం వస్తివిశోధనం ।
ఏతైస్సిద్ధంపయఃపీతం మేఢ్రగంహంతిసోణితం ॥

తా॥ కుశ కాశ శర దర్భ చెరుకు వీటివేళ్ళను కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తజమూత్రకృచ్ఛ్రము నివర్తించు. మరియు వీటిని పాలలోవైచికాచి నా పాలు పుచ్చుకొనిన శిశ్నమునుండి స్రవించెడి దుష్టరక్తము నివర్తించు.

## త్రికంటకాది కషాయము.

శ్లో॥ త్రికంటకారగ్వధదర్భకాశ యవాసధాత్రీగిరిమేదపత్థ్యాః ।
నిఘ్నంతిపీతామధునాశ్మరీంచ సమీపమృత్యోర్యరపిమూత్రకృచ్ఛ్రం॥

తా॥ పల్లేరువేరు రేలగిజరు దర్భవేరు కాశదర్భవేరు దూలగొండివేరు వుశిరికెవలుపు పాషాణభేది కరక్కాయవొలుపు వీటిని కషాయముబెట్టి అందు తేనెచేర్చి పుచ్చుకొనిన అశ్మరీ ప్రాణహారకమగు మూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## శతావరీ కషాయము.

శ్లో॥ శతావరీకాశకుశాశ్వదంష్ట్రా విదారిశాలీక్షుకసేరుకాణాం ।
క్వాథంసుసీతంమధుశర్కరాభ్యాంయుక్తంపిబేత్పైత్తికమూత్రకృచ్ఛ్రే॥



తా॥ పిల్లపీచర కాశదర్భ కుశ పల్లేరు నేలగుమ్మడు చెరుకు కసివింద వీటిని కషాయముబెట్టి చల్లార్చి అందు తేనె చక్కెరచేర్చి పుచ్చుకొనిన పైత్తజమూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## పాషాణభేది కషాయము.

శ్లో॥ పాషాణభేదకృతమాలకధన్వయాస పథ్యాత్రికంటకకషాయ
నిషేవణేన । మధ్వన్వితేన సహసావిలయం ప్రయాతిరుగ్దాహ
బంధసహితం కిలమూత్రకృచ్ఛ్రం ॥

తా॥ పాషాణభేది రేల దూలగొండి కరకపిందెలు పల్లేరు వీటిని సమభాగములుగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన శిశ్నమునందలినొప్పి మంట మూత్రనిరోధము వీటితోగూడియుండు మూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## గోక్షురాది కషాయము.

శ్లో॥ సమూలగోక్షురక్వాథ స్సితామాక్షికసంయుతః ।
నాశయేన్మూత్రకృచ్ఛ్రాణి తథాచోష్ణసమీరణం ॥

తా॥ పల్లేరుసమూలముగ కషాయముబెట్టి అందు చక్కెర తేనెచేర్చి సేవించిన మూత్రకృచ్ఛ్రము వుష్ణవాయువు యివి నివర్తించు.

## హరీతక్యాది కషాయము.

శ్లో॥ హరీతకీదురాలంభకృతమాలకగోక్షురైః ।
పాషాణభేదసహితైః క్వాథోమాక్షికసంయుతః ।
వింబంధేమూత్రకృచ్ఛ్రేచ సదాహేసరుజేహితః ॥

తా॥ కరకపిందెలు దూలగొండి రేలగిజరు పల్లేరు పాషాణభేది వీటిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన మలబద్ధము మంట నొప్పి వీటితోగూడియుండు మూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## యవాది కషాయము.

శ్లో॥ యవోరుబూకంతృణపంచమూలీ పాషాణభేదైస్సశతావరీకైః ।
కృచ్ఛ్రేషుగుల్మేష్వభయావిమిశ్రైఃకృతఃకషాయోగుడసంప్రయుక్తః॥

తా॥ యవలు ఆముదపువేరు దర్భ కాశ శర రెల్లు చెఱుకు వీటివేళ్ళు పాషాణభేది చల్లగడ్డలు కరకవొలుపు వీటిని కషాయముబెట్టి అందు బెల్లము కలిపిపుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము గుల్మము ఇవి నివర్తించు.

## ఏలా చూర్ణము.

శ్లో॥ తక్రేణసురయావాపి కదలీస్వరసేనవా ।
కఫకృచ్ఛ్రవినాశాయ సూక్ష్మంకృత్వాత్రుటింపిబేత్ ॥

తా॥ ఏలకలు మెత్తగచూర్ణించి మజ్జిగ లేక మద్యము లేక కదళీఫలరసము వీటితో సేవించిన కఫజమూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## వాతమూత్రకృచ్ఛ్రమునకు ఏలాదిచూర్ణము.

శ్లో॥ ఏలాశ్మభేదకశిలాజతుగోక్షురాణామూర్వారుబీజలవణోత్తమ
కుంకుమానాం । చూర్ణానితండులజలేలులితానిపీత్వా ప్రత్య
క్షమృత్యురపిజీవతిమూత్రకృచ్ఛ్రీ ॥

తా॥ ఏలకలు పాషాణభేది శిలాజత్తు పల్లేరు దోసవిత్తులు సైంధవలవణము కుంకుమపువ్వు వీటిని సమముగచూర్ణించి బియ్యపుకడుగులో కలిపిపుచ్చుకొనిన ఆసన్నమృత్యువుగలవాడైనను మూత్రకృచ్ఛ్రముగల మనుజుడు జీవించు.

## వస్త్యామయాన్తక చూర్ణము.

శ్లో॥ త్రిజాతకంత్రిపుష్పంచ చందనోశీరవాలుకం । ఘనసారశ్శిలా
సారం కర్పూరకతకోత్పలం।సితనామా కృష్ణరంభా ధాన్యకా
మృతశర్కరా । గోక్షురంచమృణాళంచ పద్మకంపద్మకేసరం।
సర్వేషాంతు సమాంకుర్యాన్మృద్వీకాం త్రిఫలాంసితాం ।
ఘృతేన మధునావాపి పిబేత్సర్వప్రమేహనుత్ । మూత్రా
మయాన్మూత్రకృచ్ఛ్రాన్ సోమరోగాన్నిహన్తితత్ । వస్త్యా
మయాన్తకంచూర్ణం సంభునానిర్మితంపురా ॥

తా॥ ఏలకులు లవంగచెక్క లవంగపత్రి లవంగములు శ్రీగంధము వట్టివేళ్ళు కురువేరు పచ్చకర్పూరము శిలాజత్తు కర్పూరము చిల్లగింజలు కలువదుంప పర్పాటకము నల్లఅరటిదుంప ధనియాలు తిప్పసత్తు పల్లేరువేళ్ళు తామరతూండ్లు తామరగడ్డలు పద్మకేసరములు వీటిని సమాంశములుగ చూర్ణించి యీ చూర్ణమునకుసమము ద్రాక్ష త్రిఫలములు వీటిచూర్ణము చక్కెరచేర్చి తేనె నెయ్యి వీటితో పుచ్చుకొనిన సర్వప్రమేహములు మూత్రరోగములు మూత్రకృచ్ఛ్రములు సోమరోగములు ఇవి నివర్తించు. ఇది వస్త్యామయాన్తకచూర్ణమనియెదరు.



## త్రిఫలాది చూర్ణము.

శ్లో॥ త్రిఫలాసైంధవంకుష్ఠం చందనందేవదారుకం ।
ముస్తాపర్పటకోశీరం సమాంశంచూర్ణితంఘృతే ।
పాయయేత్త్రిదినంమూత్ర కృచ్ఛ్రంహన్తినసంశయః ॥

తా॥ త్రిఫలములు సైంధవలవణము చంగల్వకోష్ఠు చందనము దేవదారు తుంగముస్తలు పర్పాటకము వట్టివేళ్ళు వీటిని సమముగ చూర్ణించి నెయ్యికలిపి 3 దినములు పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## పురీషమూత్రకృచ్ఛ్రమునకు ఖర్జూరాది చూర్ణము.

శ్లో॥ ఖర్జూరామలబీజాని పిప్పలీచశిలాజతు । ఏలామధుకపాషాణం
చందనోర్వారుబీజకం । ధాన్యకంశర్కరాయుక్తం పాతవ్యం
యష్టివారిణా।అంగదాహంలింగదాహం గుదవంక్షణశుక్రజం।
శర్కరాశ్మరిశూలఘ్నం బల్యంవృష్యకరంపరం ॥

తా॥ ఖర్జూరము ఉశిరికవొలుపు పిప్పళ్ళు శిలాజత్తు ఏలకలు యష్టిమధుకము పాషాణభేది చందనము దోసవిత్తులు ధనియాలు వీటినిచూర్ణించి చక్కెరచేర్చి అతిమధురకషాయముతో పుచ్చుకొనిన అంగదాహము లింగదాహము గుదదాహము గజ్జలయందుమంట శుక్రదాహము అర్శస్సు అశ్మరి శూల వీటిని నశింపజేయుటయేగాక బలము వృష్యము వీటిని గలుగంజేయు.

## చంద్రకలా రసము.

శ్లో॥ ప్రత్యేకం కర్షమాత్రంస్యాత్సూతంతామ్రం తథాభ్రకం ।
ద్విగుణంగంధకంచైవ కృత్వాకజ్జలికాంశుభాం।ముస్తాదాడిమ
దూర్వోత్థైః కేతకీస్తనజద్రవైః । సహదేవ్యాఃకుమార్యాశ్చ
పర్పటస్యచవారిణా । రామశీతలికాతోయైశ్శతావర్యారసే
నచ। భావయిత్వాప్రయత్నేన దివసేదివసేపృథక్ । తిక్తాగుడూ
చికాసత్వం పర్పటోశీరమాధవీ । శ్రీగంధం శారిబాచైషాం
సమానంసూక్ష్మచూర్ణితం । ద్రాక్షాఫలకషాయేణ సప్తధా
పరిభావయేత్ । తతఃపాత్రా శ్రయంకృత్వా వట్యః కార్యా
శ్చణోపమాః. అయంచంద్రకలానామా రసేంద్రఃపరికీర్తితః।
సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః । అంతర్బాహ్యమహా

దాహ విధ్వంసన మహాఘనః । గ్రీష్మకాలే శరత్కాలే విశే
షేణప్రశస్యతే । కురుతేనాగ్నిమాంద్యంచ మహాతాపజ్వరం
హరేత్ । భ్రమంమూర్ఛాం నిహంత్యాశు స్త్రీణాంరక్తం
మహాస్రవం । ఊర్ధ్వాధోరక్తపిత్తంచ రక్తవాంతింవిశేషతః।
మూత్రకృచ్ఛ్రాణిసర్వాణి నాశయేన్నాత్రసంశయః ॥

తా॥ రసభస్మము తామ్రభస్మము అభ్రకభస్మము ఇవి ప్రత్యేకము 1 కర్షము శుద్ధగంధకము 2 కర్షములు వీటినన్నియు నేకముగజేర్చి కజ్జలిజేసి తుంగముస్తలు దాడింబ గరిక మొగలిచన్నె సహదేవి కలబంద పర్పాటకము రామశీతలికా పిల్లపీచర వీటిరసములచే ప్రత్యేకము వొక్కొకదానిచే వొక్కొకదినము భావనజేసి కటుకరోహిణి తిప్పసత్తు పర్పాటకము వట్టివేరు గురిగింజవేరు శ్రీగంధము సుగంధపాల వీటిని సమముగ చూర్ణించి అందు వైచి ద్రాక్షకషాయముచే 7 భావనలుజేసి పిదప శనగలంతమాత్రలుజేసిపుచ్చుకొనిన సర్వపిత్తరోగములు సర్వవాతపిత్తములు అంతర్బాహ్యదాహము తాపజ్వరము భ్రమ మూర్ఛ స్త్రీలకు జనించెడి రక్తస్రావము ఊర్ధ్వాధోరక్తపిత్తము రక్తవాంతి సర్వమూత్రకృచ్ఛ్రములు ఇవి నివర్తించుటయేగాక అగ్నిమాంద్యము యెప్పటికి జనించదు. మతియు నిది గ్రీష్మశరత్కాలములయందు సేవించిన మిక్కిలి ప్రశస్తముగనుండు.

## కృచ్ఛ్రకాంత రసము.

శ్లో॥ పారదాభ్రకవైక్రాంత హేమకాంతానిగంధకం । మౌక్తికం
విద్రుమం చైవ ప్రత్యేకం స్యాత్సమం సమం । జంభీరసేన
సమ్మర్ద్య మూషాయాం సన్నిరోధయేత్ । పంచవింశ
త్పుటందత్వా తతఃసూతం విచూర్ణయేత్ । మాషమాత్రం
రసందద్యా న్నవనీతసితాయుతం । మూత్రకృచ్ఛ్రాశ్మరీమేహ
వాతపిత్త కఫామయాన్ । క్షయానఖిల రోగాంశ్చ నాశయే
న్నాత్రసంశయః ॥

తా॥ రసభస్మము అభ్రకభస్మము వైక్రాంతభస్మము హేమభస్మము కాంతభస్మము శుద్ధగంధకము మౌక్తికభస్మము ప్రవాళభస్మము ఇవి ప్రత్యేకము సమములుగగ్రహించి నిమ్మపండ్లరసముచే మర్దించి మూసయందునిచి చీలమన్నుయిచ్చి ఇటుల 25 పుటంబులిడి పిదప ఔషధమును చూర్ణించి మాషమాత్రము వెన్న చక్కెర వీటితో సేవించిన మూత్రకృచ్ఛ్రము అశ్మరి మేహవాతము పిత్తము కఫరోగము వింశతిక్షయలు అఖిలరోగములు ఇవి నివర్తించు.



## లఘులోకేశ్వర రసము.

శ్లో॥ రసభస్మచ భాగైకం చతుర్భాగంతు గంధకం । పిష్ట్వా
వరాటకాన్ పూరాయ్యేద్రసపాదంచ టంకణం । క్షీరేణపిష్ట్వా
రుధ్వాస్యంభాండేరుధ్వాపుటేపచేత్ ।స్వాంగశీతంవిచూర్ణ్యాథ
లఘులోకేశ్వరోరసః । చతుర్గుంజోఘృతేదేయో మరీచైకోన
వింశతిః।జాతీమూలం పలైకంతు హ్యజాక్షీరేణపాచయేత్ ।
శర్కరాభావితంచాను పీతంకృచ్ఛ్రహరంపరం ॥

తా॥ పాదరసభస్మము 1 భాగము శుద్ధగంధకము 4 భాగములు వీటినిచేర్చి మర్దించి గవ్వలయందునిచి $\frac{1}{4}$ భాగము వెలిగారము పాలతోనూరి ఆగవ్వల ముఖమును బంధించి భాండమునందునిచి పుటంబిడి స్వాంగశీతలమునదీసి చూర్ణించి 4 గురిగింజల యెత్తు నేతితోపుచ్చుకొని పిదప జాజివేరు 1 పలము మేకపాలతోవుడికించి అందు 19 మిరియాలచూర్ణము చక్కెర ఇవి కలిపిపుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రములు హరించు. ఇది లఘులోకేశ్వరరసమనంబడు.

## వైక్రాంతగర్భ రసము.

శ్లో॥ రసేంద్రబలివైక్రాంత స్వర్ణంచాపిపృథక్సమం ।
ఖల్వమధ్యేవినిక్షిప్య మర్దయేజంభజద్రవైః ।
భూదరాఖ్యపుటేపక్త్వా వింశద్వారంవిచూర్ణయేత్ ।
మాషైకంమధునాలేహ్యం మూత్రకృచ్ఛ్రప్రశాంతయే ।
వైక్రాంతగర్భనామాయం సర్వకృచ్ఛ్రేషుయోజయేత్ ॥

తా॥ రసభస్మము శుద్ధగంధకము వైక్రాంతభస్మము సువర్ణభస్మము వీటిని సమముగజేర్చి నిమ్మపండ్లరసముచే మర్దించి మూసయందునిచి భూధరపుటమిడి స్వాంగశీతలమునదీసి మినపగింజలంత తేనెతోపుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రములు నివర్తించు. ఇది వైక్రాంతగర్భరసమనంబడు.

## బృహద్గోక్షురాది లేహ్యము.

శ్లో॥ గోకంటకంపలశతం కుశమూలంతథైవచ । పాషాణభేదోష్ట
పలం గుడూచీపలపంచకం।ఏరండోశీరుష్ఠాచ మూలందశ
ఫలంపృథక్ ।బద్మమూలంచాశ్వగంధా ప్రత్యేకంపలవింశతిః ।
సర్వమేకత్రసంకుట్య జలద్రోణే విపాచయేత్ । పాదశేషంతు

సంగ్రాహ్యవస్త్రపూతంసమాక్షిపేత్ ౹ గవ్యాజ్యంప్రస్థమేకంతు శిలాజంచతథాస్మృతం౹ ఘనీభూతేతుసంజాతే ద్రవ్యాణీమాని దాపయేత్ ౹ తాలమూలీశతాహ్వాచ త్రికటుత్రిఫలాతథా ౹ సూక్ష్మైలాభూతకేశీచ హ్రీంబేరంనాగకేసరం ౹ పద్మకంజాతిపత్రత్వ జ్మధుయష్టిస్సరోచనా ౹ జాతీఫలముశీరంచ త్రివృతా రక్తచందనం ౹ ధాన్యకంకటుకాక్షారా నాగవల్లీచశృంగికా ౹ పుష్కరాహ్వాంసఠీదారు సీసంలోహంచవంగకం ౹ ద్రవ్యాణీమానిసంగృహ్య ప్రత్యేకం పలమాత్రకం ౹ ఖాదేద్బలాగ్నిసంప్రేక్ష్య పథ్యంసేవేతమానవః ౹ స్నిగ్ధభాండే నిధాయాథ నిత్యంలిహ్యాత్పలోన్మితం ౹ అశ్మరీమూత్రకృఛ్రించ మూత్రాఘాతోవిబంధకః ౹ ప్రమేహావింశతిశ్చైవ శుక్రదోషస్తథైవచ ౹ ధాతుక్షయ శ్లేష్మవాతో వాత కుండలికాదయః ౹ తేసర్వేప్రశమంయాంతి భాస్కరేణతమోయథా ౹ నాతఃపరతరంకించి త్కృష్ణాత్రేయేణపూజితః ॥

తా॥ పల్లేరు 100 పలములు కుశదర్భవేరు 100 పలములు పాషాణభేది 8 పలములు తిప్పతీగ 5 పలములు ఆముదపువేరు 8 పలములు పిల్లిపీచర 10 పలములు తామరదుంపలు పెన్నేరుగడ్డ ఇవి ప్రత్యేకము 20 పలములు వీటినన్నిటిని చేర్చి నలియగొట్టి ద్రోణప్రమాణోదకమునందువైచి 4 వ పాలు మిగులునటుల కషాయము కాచి వడియగట్టి అందు ఆవునెయ్యి 1 ప్రస్థము శిలాజతుభస్మము 1 ప్రస్థము వీటిని చేర్చి లేహ్యపాకముగవండి నేలతాడిగడ్డలు పిల్లపీచర త్రికటుకములు త్రిఫలములు సన్నఏలకులు జటామాంసి కురువేరు నాగకేసరములు తామరకాడలు జాపత్రి లవంగపట్ట అతిమధురము వెదురుప్పు జాజికాయలు వట్టివేరు తెగడ రక్తచందనము ధనియాలు కటుకరోహిణి యవక్షారము వెలిగారము నాగవల్లి కర్కాటకశృంగి పుష్కరమూలము కచ్చూరములు మానిపసపు వీటిని ప్రత్యేకము 1 పలమువంతున చూర్ణించి నాగభస్మము లోహభస్మము వంగభస్మము వీటిని ప్రత్యేకము 1 పలముచేర్చి అందువైచి కలియబెట్టి దానిని నేతితోమాగిన కుండయందునిచి పూటకు 1 పలముచొప్పున సేవించిన అశ్మరి మూత్రకృఛ్రము మూత్రాఘాతము మూత్రబంధము వింశతిమేహ



ములు శుక్రదోషము నష్టవీర్యము అమ్లపిత్తము ధాతుక్షయము ఉష్ణవాతము వాతకుండలి ఇవి నశించు.

## నారికేళ ఘృతము.

శ్లో॥ నారికేళజలంక్షీరం కూష్మాండంచశతావరీ ౹ ఏకైకమాఢకం సమ్యక్ ఘృతప్రస్థేవిపాచయేత్ ౹ జీవకర్షభకౌయష్టి మృద్వీకోశీరశర్కరాః ౹ పిష్ట్వాకల్కంసమాలోడ్య శనైర్మృద్వగ్నినాపచేత్ ౹ అష్టౌచమూత్రకృఛ్రాణి సద్యఏవవినాశయేత్ ౹ అంగదాహంశిరోదాహం పిత్తకోపం విశేషతః ౹ అసృగ్దరం విశేషేణ యోనిరోగక్షయాపహం ౹ నారికేళఘృతంనామ్నా శుక్లవర్ధనముత్తమం ॥

తా॥ టెంకాయనీళ్ళు ఆవుపాలు గుమ్మడిపండ్లరసము పిల్లిగడ్డలరసము ఇవి ప్రత్యేకము 1 ఆఢకము నెయ్యి 1 ప్రస్థము జీవకము ఋషభకము యష్టిమధుకము ద్రాక్ష వట్టివేరు శర్కర వీటిని సమాంశములుగనూరి కల్కముజేసి నేతికి 8 వ పాలు చేర్చి మృద్వగ్నితో ఘృతపక్వముగ వండి సేవించిన 8 మూత్రకృఛ్రములు అంగదాహము శిరోదాహము పిత్తప్రకోపము అసృగ్దరము యోనిరోగము క్షయ ఇవినశించు.

## శతావర్యాది ఘృతము.

శ్లో॥ ఘృతప్రస్థం శతావర్యా రసస్యార్ధాఢకేపచేత్ ౹ అజాక్షీరేణ సంయుక్తం చతుఃప్రస్థాన్వితేనతు ౹ ద్విగోక్షురామృతానంతాకాకకంటకినీరసాత్ ౹ కుడవార్ధంపృథక్ దత్వా పిష్టైర్యష్టికటుత్రికైః ౹ శ్వదంష్ట్రాఫలనీదుగ్ధా శిలాజత్వశ్మభేదకైః ౹ త్రిసుగంధాన్వితైరర్ధపలాంశైస్సఘృతంపునః ౹ శర్కరాద్విపలోపేతం క్షౌద్రంపాదసమన్వితం ౹ హంతికృఛ్రాణిసర్వాణి మూత్రదోషాశ్మశర్కరాః ౹ శతావరీఘృతంచైత త్ప్రోక్తంప్రాజ్ఞచికిత్సకైః ॥

తా॥ నెయ్యి 1 ప్రస్థము పిల్లపీచరరసము $\frac{1}{2}$ ఆఢకము మేకపాలు 4 ప్రస్థములు సన్నపల్లేరు పెద్దపల్లేరు తిప్పతీగ దూలగొండి కాశదర్భ ములక వీటిరసములు ప్రత్యేకము 2 పలములు వీటినన్నియు నేకముగచేర్చివండి యష్టిమధుకము త్రికటుక

ములు పల్లేరుకాయలు తరిగొట్టు దుద్ధా శిలాజతు పాషాణభేది దాల్చిన్ని ఏలకులు తమాలపత్రి వీటిని ప్రత్యేకము ½ పలమువంతున చూర్ణించి అందువైచి శర్కర 2 పలములుచేర్చి పక్వముగవండినపిదప తేనెచేర్చికలిపిసేవించిన మూత్రకృచ్ఛ్రము మూత్రదోషము శర్కర ఇవి నశించు.

## త్రికంటకాఖ్య గుగ్గులు.

శ్లో॥ త్రికంటకానాంక్వథితేష్టనిఘ్నే పురంపచేత్పాకవిధానయుక్త్యా ।
ఫలత్రికవ్యోషపయోధరాణాంచూర్ణంపురేణప్రమితంవిదధ్యాత్ ।
వటీప్రమేహాంచసమూత్రఘాతం సవాతకృచ్ఛ్రంచతథాశ్మరీంచ ।
శుక్రస్యదోషాన్సకలాంశ్చవాతాన్నిహంతిమేఘానివవాయువేగః॥

తా॥ అష్టభాగావశేషముగ కాచిన పల్లేరుకషాయమునందు గుగ్గిలచూర్ణమును జేర్చి పక్వముగవండి అందు త్రికటుకములు త్రిఫలములు తుంగముస్తలు వీటినిచూర్ణించి గుగ్గిలమునకు సమముగచేర్చి కలిపి వటికలుజేసి సేవించిన ప్రమేహము మూత్రాఘాతము వాతమూత్రకృచ్ఛ్రము అశ్మరి శుక్రదోషము సర్వవాతములు ఇవియన్నియు నివర్తించు.

## దాడిమాది రసపానము.

శ్లో॥ దాడిమామ్లయుతాంత్రుట్యాం శంబుజీరకసంయుతాం ।
పీత్వాసురాంసలవణాం మూత్రకృచ్ఛ్రాత్ప్రముచ్యతే ॥

తా॥ పుల్లదానింబపండ్లరసము ఏలకలు జీలకఱ్ఱ సైంధవలవణము వీటిచూర్ణమును మద్యమునందుచేర్చి సేవించిన మూత్రకృచ్ఛ్రము మానును.

## యవక్షారపానము.

శ్లో॥ యవక్షారసమాయుక్తం పిబేత్తక్రంచకామతః ।
మూత్రకృచ్ఛ్రవినాశాయ తద్ధైవాశ్మరినాశనం ॥

తా॥ యవక్షారమునుచూర్ణించి మజ్జిగలోకలిపిపుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము అశ్మరి నివర్తించు.

శ్లో॥ మాషమేకంయవక్షారం కూష్మాండస్వరసంపలం ।
శర్కరాకర్షసంయుక్తం మూత్రకృచ్ఛ్రనివారణం ॥



తా॥ 1 పలము పెద్దగుమ్మడికాయరసమునందు మాషమెత్తు యవక్షారము కర్షమెత్తు చక్కెరచేర్చి సేవించిన మూత్రకృచ్ఛ్రము నివర్తించు.

శ్లో॥ ఏలాశ్మభేదసశిలాజతు పిప్పలీనాం చూర్ణానితండులజలైర్గలి
తానిపీత్వా । యద్వాగుడేనసహితాన్యవలేహ్యధీమానాసన్న
మృత్యురపిజీవతిమూత్రకృచ్ఛ్రీ ॥

తా॥ ఏలకలు పాషాణభేది శిలాజతుభస్మము పిప్పలి వీటిని చూర్ణించి బియ్యపు కడుగులోకలిపి పుచ్చుకొనినను లేక బెల్లముతోకలిపి పుచ్చుకొనినను ఆసన్నమృత్యువగు మూత్రకృచ్ఛ్రము నివర్తించు.

## మూత్రకృచ్ఛ్రమునకు పథ్యములు.

శ్లో॥ వాతోద్భవేభ్యంగనిరూహవస్తిః స్నేహావగాహోత్తరవస్తి
సేకః । పైత్తేనగాహశ్శిశిరప్రదేహో ఇత్యాదిభిర్వస్తివిధిర్వి
రేకః । శ్లేష్మోద్భవేస్వేదవిరేకవాతం క్షారోయవాన్నానిచ
తీక్ష్ణమూలం త్రిదోషజేభ్యంగపురస్సరాణిసర్వాణ్యమూని
విమలోదితాని । అథోయథాదోషమయంగణోపిపురాతనా
లోహితశాలయశ్చ । తక్రంపయోదధ్యపిగోప్రభూతం ధన్వా
మిషం ముద్గరసాఃసితాచ । పురాణకూశ్మాండఫలంపటోలం
మహార్ద్రకం గోక్షురకంకుమారీ । ఏర్వారుఖర్జూరకనారికేళం
తాలద్రుమాణాంచశిరాంసిపథ్యం।సతండులీయేత్రపుసంత్రుటిశ్చ
శీతానిపానాన్యశనానిచైవ।ప్రతీరనీరంహిమవాలుకాచమిత్రం
నృణాంస్యాత్సతిమూత్రకృచ్ఛ్రే ॥

తా॥ వాతమూత్రకృచ్ఛ్రమునందు అభ్యంగనము నిరూహవస్తి స్నేహావగాహనము వుత్తరవస్తి వీటినిజేయవలయు. పిత్తజనిత మూత్రకృచ్ఛ్రమునందు స్నానము శీతల పదార్థములు మొదలగువాటిచే వస్తి విరేకము వీటిని జేయవలయు. కఫజనిత మూత్రకృచ్ఛ్రమునందు స్వేదము విరేకము వాయువు యవక్షారము యవాన్నము తీక్ష్ణమూలము వీటిని చేయవలయు. త్రిదోషజ మూత్రకృచ్ఛ్రమునందు పైనుదహరింపబడిన వాటి నన్నిటిని అభ్యంగపురస్సరముగ నాయాదోషానుగుణ్యముగ జేయవలయు. మఱియు పాతయెఱ్ఱబియ్యము ఆవుమజ్జిగ ఆవునెయ్యి ఆవుపాలు నిర్జలదేశమునందలి పశుమాంస

రసము పెసరకట్టుతేట చక్కెర బూడిదెగుమ్మడికాయ పొట్లకాయ శొంఠి పల్లేరు కలుబంద ములుదోసకాయ ఖర్జూరము టెంకాయ తాటిముంజులు నక్కదోస యేలకలు శీతలమగు అన్నపానములు నదీతీరమునందలి వుదకము పచ్చకర్పూరము యివి యన్నియు మూత్రకృఛ్రములని యెరుంగవలయు.

### అపథ్యములు.

శ్లో॥ మద్యంశ్రమంనిధువనం గజవాజియానం సర్వంవిరుద్ధమశనం
విషమాశనంచ । తాంబూలమత్స్యలవణార్ద్రికతైలభృష్టం
పిణ్యాకహింగుతిల సర్షపమూత్రవేగాః।మాషాః కరీరమతి
తీక్ష్ణవిదాహిరూక్షమమ్లం ప్రముంచతుజనస్సతిమూత్రకృఛ్రే॥

తా॥ మద్యము శ్రమ మైధునము యేనుగ గుఱ్ఱము వీటినెక్కి దిరుగుట విరుద్ధాన్నములు విషమాన్నములు తాంబూలము మత్స్యములు లవణము అల్లము తిలతైలముచే చేయబడిన పిండివంటలు యింగువ నువ్వులు ఆవాలు మూత్రమునుఅడ్డగించుట మినుములు వెదురుమొలకలు అతితీక్ష్ణము విదాహము రూక్షము పులుసు యివిగలపదార్థములు వీటినన్నిటిని మూత్రకృఛ్రరోగి విడువవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

## మూత్రాఘాత ప్రకరణము.

### మూత్రాఘాతరోగ నిదానము.

శ్లో॥ జాయంతేకుపితైర్దోషైర్మూత్రాఘాతాస్త్రయోదశ ।
ప్రాయోమూత్రవిఘాతాద్యైర్వాతకుండలికాదయః ॥

తా॥ మలమూత్రనిరోధమువలన వాత పిత్త శ్లేష్మములుప్రకోపించి తరుచుగ వాతకుండలిక మొదలగు 13 మూత్రాఘాతముల గలుగంజేయు. మరియు మూత్రకృఛ్రము మూత్రాఘాతములయందు కొంచము భేదము గలిగియుండు. అది యెటులనిన క్లేశము అధికముగను మూత్రనిరోధము కొంచముగనుండిన మూత్రకృఛ్రమనంబడు. నిరోధము అధికముగను క్లేశము అల్పముగనుండిన మూత్రాఘాతమనంబడు.

### వాతకుండలికా లక్షణము.

శ్లో॥ రౌక్ష్యాద్వేగవిఘాతాద్వావాయుర్వస్తౌసవేదనః ।
మూత్రమావృత్త్యచరతి విగుణఃకుండలీకృతః ।
మూత్రమల్పాల్పమథవా సరుజంసంప్రవర్తతే ।
వాతకుండలికాంతాంతు వ్యాధింవింద్యాత్సుదారుణాం ॥

తా॥ రూక్షపదార్థసేవన లేక మలమూత్రశుక్రనిరోధము వీటివలన వాతము ప్రకోపించి పొత్తికడుపుయందుచేరి మిగులవేదనను గలుగంజేయుచు దుష్టమై కుండలాకారముగ మూత్రమును ఆవరించి కొంచముకొంచముగగాని వేదనతోగూడిగాని మూత్రమును వెడలింపంజేసిన దానిని వాతకుండలికా మూత్రాఘాతమని తెలిసికొనవలయు.

### అష్ఠీలా లక్షణము.

శ్లో॥ ఆధ్మాపయన్వస్తిగుదం రుధ్వావాయుశ్చలోన్నతః ।
కుర్యాత్తీవ్రార్తిమష్ఠీలాం మూత్రమార్గావరోధినీం ॥

తా॥ వాతము పొత్తికడుపునుబ్బింపజేసి గుదస్థానమునడ్డగించి ఊర్ధ్వముగ సంచరించుచు మూత్రమార్గనిరోధకమగు మిగుల పీడనుగలుగంజేయునట్టి అష్ఠీలను గలుగంజేయు. దానిని అష్ఠీలామూత్రాఘాతమని తెలిసికొనవలయు.

వాతవస్తిక లక్షణము.

శ్లో॥ వేగంవిధారయేద్యస్తుమూత్రస్యాకుశలోనరః । నిరుణద్ధిముఖం
తస్య వస్తేర్వస్తి గతోనిలః । మూత్రసంగో భవేత్తేన వస్తి
కుక్షిరుజాకరః । వాతవస్తిరితిజ్ఞేయ స్సవ్యాధిఃకృఛ్రసాధనః ॥

తా॥ మనుజుడు వివేకహీనుడై మూత్రమునుబంధించుటవలన పొత్తికడుపుయందుండు వాతము ప్రకోపించి వస్తిముఖమునడ్డగించి మూత్రమునుబంధించి పొత్తికడుపు కుక్షి వీటియందు పీడనుగలుగజేయుచుండిన దానిని వాతవస్తియనియెదరు. ఇదియు కష్టసాధ్యము.

మూత్రాతీత లక్షణము.

శ్లో॥ చిరంధారయతోమూత్రం త్వరయానప్రవర్తతే ।
మేహమానస్యమందంవా మూత్రాతీతస్సఉచ్యతే ॥

తా॥ మూత్రమును చిరకాలమువరకు నిరోధించుటవలన శీఘ్రముగ వెడలక మెల్లమెల్లగ వెడలిన దానిని మూత్రాతీతమని తెలిసికొనవలయు.

మూత్రజఠర లక్షణము.

శ్లో॥ మూత్రస్యవేగేభిహతే తదుదావర్తహేతుకః ।
అపానఃకుపితోవాయు రుదరంపూరయేద్భృశం ।
నాభేరధస్తాదాధ్మానం జనయేత్తీవ్రవేదనాం ।
తంమూత్రజఠరంవిద్యా దధోవస్తినిరోధజం ॥

తా॥ మూత్రవేగమును నిరోధించుటవలన వుదావర్తరోగమునకు హేతువైన అపానవాయువు ప్రకోపించి మిగుల కడుపుబ్బరము బొడ్డుక్రింద మిక్కుటమగు వేదనతోగూడియుండెడి వుబ్బరమును గలుగంజేయు. దానిని అధోవస్తినిరోధమువలన గలిగిన మూత్రజఠరమని తెలిసికొనవలయు.

మూత్రోత్సంగ లక్షణము.

శ్లో॥ వస్తౌవాప్యథవానాళే మణౌవాయస్యదేహినః ।
మూత్రంప్రవృత్తంసజ్జేతసరక్తంవాప్రవాహతః ।



స్రవేచ్ఛనైరల్పమల్పం సరుజంవాథనీరుజం ।
విగుణానిలజోవ్యాధి స్సమూత్రోత్సంగసంజ్ఞితః ॥

తా॥ వాతము దుష్టమైవెడలిన మూత్రమును వస్తిమధ్యమునందుగాని లేక శిశ్నమునందుగాని లేక శిశ్నాగ్రమణియందుగాని చేర్చి రక్తయుక్తముగను మెల్లమెల్లగను కొంచకొంచముగను దాహయుక్తముగను లేక దాహవిహీనముగను మూత్రమును వెడలింపంజేయు. దానిని మూత్రోత్సంగమని తెలిసికొనవలయు.

మూత్రక్షయ లక్షణము.

శ్లో॥ రూక్షస్యక్లాంతదేహస్య వస్తిస్థౌపిత్తమారుతౌ ।
మూత్రక్షయంసరుగ్దాహం జనయేతాంతదాహ్వయం ॥

తా॥ ఉష్ణముచే కృశత్వముగలపురుషునియొక్క వస్తియందుండు పిత్తవాతములు ప్రకోపించి చురుకు మంట వీటితోగూడియుండెడి మూత్రక్షయమును గలుగంజేయు. దానిని మూత్రక్షయమని తెలిసికొనవలయు.

మూత్రగ్రంధి లక్షణము.

శ్లో॥ అంతర్వస్తిముఖేవృత్తః స్థిరోల్పస్సహసాభవేత్ ।
అశ్మరీతుల్యరుగ్గ్రంధిర్మూత్రగ్రంధిస్సఉచ్యతే ॥

తా॥ వస్తియొక్క ముఖమునందు గుండ్రముగను స్థిరముగను అల్పముగను అశ్మరీరోగమునకు సమానముగ పీడనుగలుగంజేయుచు అకస్మాత్తుగ జనించెనేని దానిని మూత్రగ్రంధియని తెలిసికొనవలయు.

మూత్రశుక్ర లక్షణము.

శ్లో॥ మూత్రితస్యస్త్రియంయాతో వాయునాశుక్రముద్ధతం ।
స్థానాచ్చ్యుతంమూత్రయతః ప్రాక్పశ్చాద్వాప్రవర్తతే ।
భస్మోదకప్రతీకాశం మూత్రశుక్రంతదుచ్యతే ॥

తా॥ మూత్రమువచ్చినపుడు యామూత్రమును విసర్జింపక స్త్రీసంభోగము జేసెనేని వాతము శుక్రమును ఊర్ధ్వముఖముగ స్థానభ్రష్టమగునటులజేసి మూత్రము విడుచునపుడు ముందుగగాని వెనుకగాని భస్మముచేగలపబడిన నీరువలె వెడలింపంజేయు. దానిని మూత్రశుక్రమని తెలిసికొనవలయు.

ఉష్ణవాత లక్షణము.

శ్లో॥ వ్యాయామాధ్వాతపైః పిత్తం వస్తింప్రాప్యానిలాయుతం ।

వస్తిమేఢ్రంగుదంచైవ ప్రదహేత్స్రావయేదథః ।
మూత్రంహారిద్రమథవా సరక్తంరక్తమేవవా ।
కృఛ్రాత్ప్రసఃపునర్జాతో యూష్ణావాతంవదంతితం ॥

తా॥ మిగుల పనిచేయుట మిగుల దారినడచుట యెండయందు సంచరించుట వీటిచే పిత్తము ప్రకోపించి పొత్తికడుపునాశ్రయించి వాతముతోగూడి వస్తి మేఢ్రము గుదము వీటియందు మంటనుగలుగంజేయుచు పచ్చగను యెఱ్ఱగను రక్తసహితముగను మాటిమాటికి కష్టముచే మూత్రమును వెడలింపంజేయు. దానిని వుష్ణవాతమని తెలిసికొనవలయు.

## మూత్రసాద లక్షణము.

శ్లో॥ పిత్తంకఫోవాద్వావాపి సంహాన్యేతేనిలేనచేత్ ।
కృఛ్రాన్మూత్రంతదాపీతం రక్తంశ్వేతంఘనంస్రవేత్ ।
సదాహంరోచనాశంఖ చూర్ణవర్ణంభవేచ్చతత్ ।
శుష్కంసమస్తవర్ణంవా మూత్రసాదంవదంతితం ॥

తా॥ పిత్తకఫములు ప్రత్యేకముగగాని లేక కలిపిగాని వాతముతో జేరెనేని పచ్చగను యెఱ్ఱగను తెల్లగను ఘట్టిగను మంటతోగూడినదిగను స్వల్పముగను మూత్రమునుకష్టముగ వెడలింపంజేయు. మరియు మూత్రమునువిడిచిన పిదప భూమిపై యెండెనేని గోరోచనమువలెను శంఖచూర్ణమువలెను లేక అనేకవర్ణములుగలదిగను వుండిన దానిని మూత్రసాదమని యెరుంగవలయు.

## విడ్విఘాత లక్షణము.

శ్లో॥ రూక్షదుర్బలయోర్వాతా దుదావర్తంశకృద్యదా ।
మూత్రస్రోతోనుపద్యేత విట్విస్రుష్టంతదానరః ।
విడ్గంధంమూత్రయేకృఛ్రా ద్విడ్విఘాతంవినిర్దిశేత్ ॥

తా॥ కారణవిశేషమువలన వుష్ణము దౌర్బల్యము యివిగలపురుషునికి వాతము ప్రకోపించుటచే మలము మూత్రవాహినులగు నాడులంజెందెనేని మూత్రద్వారము నుండి మలముగాని మలముతో సమానగంధముగల మూత్రముగాని కష్టముగ వెడలు. దానిని విడ్విఘాతమని తెలిసికొనవలయు.

## అసాధ్య లక్షణము.

శ్లో॥ మూత్రాఘాతఃకఫోత్పన్నో నసిధ్యతికథంచన ।
శోషగౌరవయుక్స్నిగ్ధం శ్వేతంమేహతియోఘనం ॥



తా॥ కఫజన్యమూత్రాఘాతమునందు శోష గురుత్వము యివిగలిగి జిడ్డుగను దట్టముగను తెల్లగను మూత్రమువెడలిన అది అసాధ్యము.

## వస్తికుండలికా లక్షణము.

శ్లో॥ ద్రుతాధ్వలంఘనాయాసై రభిఘాతాత్ప్రపీడనాత్ । స్వస్థానా
ద్వస్తిరుద్వృత్తః స్థూలస్తిష్ఠతిగర్భవత్ । శూలస్పందన
దాహార్తోబిందుంబిందుంస్రవత్యపి । పీడితస్తుసృజేద్ధారాంసం
రంభోద్వేష్టనార్తిమాన్ । వస్తికుండలమాహుస్తం ఘోరం
శస్త్రవిషోపమం పవనఃప్రబలఃప్రాయో దుర్నివారమబుద్ధిభిః ।
తస్మిన్పిత్తాన్వితేదాహ శూలంమూత్రవివర్ణతా । శ్లేష్మణా
గౌరవంశోఫస్స్నిగ్ధం మూత్రంఘనంసితం । శ్లేష్మరుద్ధబిలో
వస్తిఃపిత్తోదీర్ణేనసిధ్యతి। అవిభ్రాంతబిలస్సాధ్యోనచయఃకుండ
లీకృతః । స్యాద్వస్తౌకుండలీభూతేతృణ్మోహశ్వాసఏవచ ॥

తా॥ త్వరితముగ మార్గమునడుచుట దుముకుట ఆయాసమునుజెందుట రాయి కఱ్ఱ వీటివలన ఘాతనుజెందుట పిసుకుట యీ కారణములవలన మూత్రాశయము స్వస్థానమునందుండిలేచి పొర్లి వుబ్బి గర్భమువలె కఠినమైయుండుటవలన శూలకంపము తాపము వీటితోగూడ వొక్కొకబొట్టుగ మూత్రమువెడలుట వస్తినిబలాత్కారముగ పిసికిన మూత్రము ధారగవెడలుట వస్తియందు తొందరకలుగుట పొర్లాడుట పీడకలుగుట ఈలక్షణములుగలది వస్తికుండలి మూత్రాఘాతమని తెలియవలయు. ఇది శస్త్రవిషతుల్యంబై భయంకరముగనుండు. ఇందు వాతము ప్రబలముగనుండుటవలన మందబుద్ధిగలవైద్యుండు దీనిని నివారింపచేయుటకసమర్థుడుగనుండు. మరియు దీనియందన్యదోషసంబంధమువలన గలుగు లక్షణంబులెవ్వియనిన పిత్తయుక్తంబైన దాహము శూల మూత్రవివర్ణత యవిగలుగు. కఫయుక్తంబైన జడత్వము వాపు యివిగలిగిన మూత్రము జిడ్డుగను గట్టిగను తెల్లగను వెడలు. మరియు కఫముచే వస్తిముఖముడ్డగింపబడి పిత్తోల్బణముగనుండిన యది యసాధ్యంబనియు వస్తిముఖమడ్డగింపబడక కుండలీకృతముగాయుండిన సాధ్యంబనియు మూత్రాశయము కుండలీభూతమైదప్పి మోహము శ్వాస వీటితోగూడియుండిన అసాధ్యంబని తెలియవలయు.

## సాధ్యాసాధ్య విచారములు.

శ్లో॥ శ్లేష్మరుద్ధగళోవస్తిః పిత్తోదీర్ణోనసిధ్యతి। అవిభ్రాంతబిలస్సాధ్యో
నచయఃకుండలీకృతః।స్యాద్వస్తౌకుండలీభూతేతృణ్మోహశ్వాసఏవచ॥

తా॥ వస్తిముఖము శ్లేష్మముచే నడ్డగింపబడి పిత్తోద్రిక్తముగనుండిన యీ మూత్రాఘాతమసాధ్యము. వస్తిముఖము శ్లేష్మముచే నడ్డగింపబడకను వస్తి కుండలీకృతముగనుండిన నది సాధ్యము. మఱియు వస్తి కుండలీఘాతముగనుండిన దప్పి మోహము శ్వాస యివిగలుగు.

త్రిఫలాది కషాయము.

శ్లో॥ వరాంబులవణంచైవ ససూతంయఃపిబేన్నరః।
తస్యనశ్యంతివేగేన మూత్రాఘాతాస్త్రయోదశ॥

తా॥ త్రిఫలకషాయమునందు పుష్పరసభస్మము వీటినిచేర్చి పుచ్చుకొనిన 13 మూత్రకృఛ్రములు మానును.

గోధావన్యాది కషాయము.

శ్లో॥ గోధావన్యామూలంకృథితం ఘృతతైలగోరసోన్మిశ్రం।
పీతంవిరుద్ధమచిరాత్ భిన త్తిమూత్రస్యసంఘాతం॥

తా॥ ఋషభకము వేరును కషాయముబెట్టి అందు నెయ్యి నూనె ఆవుపాలు వీటినిచేర్చిపుచ్చుకొనిన విరుద్ధమగు మూత్రఘాతము మానును.

దశమూలాది కషాయము.

శ్లో॥ దశమూలీశృతంపీతం సశిలాజతుశర్కరం।
వాతకుండలికాష్ఠీలా వాతవస్తిహరంపరం॥

తా॥ దశమూలకషాయమునందు శిలాజతుభస్మము చక్కెరచేర్చిపుచ్చుకొనిన వాతకుండలిక అష్ఠీల వాతవస్తి ఇవి నివర్తించు.

గోక్షురాది కషాయము.

శ్లో॥ పీతోగోకంటకక్వాథ స్సశిలాజతుకౌశికః।
మూత్రక్షయాన్మూత్రశుక్రాన్మూత్రోత్సంగాద్విముచ్యతే॥

తా॥ పల్లేరుకషాయమునందు శిలాజతుభస్మము గుగ్గిలము వీటినిచేర్చిపుచ్చుకొనిన మూత్రక్షయము మూత్రశుక్రము మూత్రోత్సంగము ఇవి నివర్తించు.

వరుణాది కషాయము.

శ్లో॥ వరుణగోక్షురవిశ్వభృతంజలం గుడయవాగ్రజకల్కసమన్వితం।
జయతిసాశ్మరిమూత్రవినిగ్రహం విరజమప్యతివిస్తరసంచయం॥



తా॥ వులిమిడిపట్ట పల్లేరు శొంఠి వీటిని కషాయముబెట్టి అందు బెల్లము యవక్షారముకలిపిపుచ్చుకొనిన అశ్మరిసహితమగు మూత్రాఘాతము మూత్రనిగ్రహము మూత్రశర్కర ఇవి నివర్తించు.

కర్కటీబీజాది చూర్ణము.

శ్లో॥ కర్కటీబీజసింధూత్థ త్రిఫలాసమభాగికం।
పీతముష్ణాంభసాచూర్ణం మూత్రరోధంనివారయేత్॥

తా॥ దోసవిత్తులు సైంధవలవణము కరక తాడి ఉసిరికలు వీటిని సమముగ చూర్ణించి వుష్ణోదకముతో పుచ్చుకొనిన మూత్రరోధము మానును.

స్వగుప్తాది చూర్ణము.

శ్లో॥ స్వగుప్తాఫలమృద్వీకా కృష్ణేక్షురసితారజః।
సమానమర్ధభాగాని క్షీరక్షౌద్రఘృతానిచ।
సర్వంసమ్యగ్విమర్ద్యాక్షమాత్రంలీఢ్వాపయఃపిబేత్।
హంతిశుక్రక్షయోత్థాంశ్చ దోషాన్వంధ్యాసుతప్రదం॥

తా॥ తెల్లదూలగొండికాయలు గోస్తనీద్రాక్ష నల్లచెఱుకువేళ్ళు నీలివేళ్ళు వీటిని సమముగచూర్ణించి పిదప పాలు తేనె నెయ్యి వీటిని $\frac{1}{2}$ భాగముచేర్చి మర్దించి పూటకు అక్షప్రమాణముసేవించి పిదప పాలుద్రాగిన శుక్రక్షయమువలన జనించిన మూత్రదోషములు నివర్తించుటయేగాక వంధ్యాస్త్రీ సేవించిన పుత్రవతియగు.

ఉశీరాది చూర్ణము.

శ్లో॥ ఉశీరంవాలుకంపద్మ కుష్ఠంధాత్రీచమాసలీ। ఏలాహరేణుకం దార్విత్వా కుంకుమంనాగకేసరం। పద్మకేసరకంచైవ కర్పూరం. చందనద్వయం।వోశ్యషంమధుకలాజాశ్చ హ్యశ్వగంధా శతావరీ। గోక్షురంకర్కటాఖ్యంచ జాతీకంకోలచోరకం। ఏతాని సమభాగాని ద్విగుణామృతశర్కరా। మత్స్యండికా మధుభ్యాంచ పాత్రితరేవచభక్షితం। క్షయంచరక్తపిత్తంచ పాదదాహమసృగ్దరం। మూత్రాఘాతం మూత్రకృఛ్రం రక్తస్రావంచనాశయేత్। అశీతింవాతజాన్రోగా న్విశేషాన్మేహనుత్తర్పరం॥

తా॥ వట్టివేరు కురువేరు తమాలపత్రి చెంగల్వకోష్టు ఉశిరికపలుపు నేలతాడిగడ్డలు ఏలకలు రేణుకలు ద్రాక్ష కుంకుమపువ్వు నాగకేసరములు పద్మకేసరములు పచ్చకర్పూరము చందనము రక్తచందనము త్రికటుకములు యష్టిమధుకము వరిపేలాలు పెన్నేరుగడ్డ పిల్లిగడ్డలు పల్లేరు కర్కాటకశృంగి జాజికాయలు కంకోలములు కచోరములు వీటిని సమభాగములుగ గ్రహించి చూర్ణముజేసి యీచూర్ణమునకు రెండింతలు తిప్పసత్తుగలిపి కలకండ తేనె యీఅనుపానముతో ప్రాతఃకాలమున భక్షించిన క్షయ రక్తపిత్తము పాదదాహము అసృగ్దరము మూత్రాఘాతము మూత్రకృచ్ఛ్రము రక్తస్రావము అశీతివాతరోగములు మేహరోగము ఇవి నివర్తించు.

## గోక్షురాది వటుకములు.

శ్లో॥ త్రికటు త్రిఫలాతుల్యం గుగ్గులుంచసమాంశకం ।
గోక్షురక్వాథసంయుక్తం గుటికాఃకారయేద్భిషక్ ।
దోషకాలబలాపేక్షీ భక్షయేచ్చానులోమికాం ।
నచాత్రపరిచారోస్తి కర్మకుర్యాద్యథేప్సితం ।
ప్రమేహాన్వాతరోగాంశ్చ వాతశోణితమేవచ ।
మూత్రాఘాతంమూత్రదోషం ప్రదరంచాశునాశయేత్ ॥

తా॥ త్రికటుకములు త్రిఫలములు ఇవి సమభాగములు వీటికిసమము గుగ్గిలము వీటిని యేకముగచేర్చి పల్లేరుకషాయముతో మర్దించి మాత్రలుజేసి దోషకాలబలానుసారముగ అనులోమముగ భక్షించిన ప్రమేహము వాతరోగము వాతరక్తము మూత్రాఘాతము మూత్రదోషము ప్రదరము ఇవి నివర్తించు. ఇందుకు ఇచ్ఛాపథ్యము.

## ఉష్ణవాతమునకు యవాదియోగము.

శ్లో॥ శృతంశీతంపయోమాంసీ చందనంతండులాంబునా ।
పిబేత్సశర్కరం శ్రేష్ఠ ముష్ణవాతేసశర్కరే ॥

తా॥ పాలయందు జటామాంసి చందనము వీటిచూర్ణము బియ్యపుకడుగు వీటినిజేర్చికాచి చల్లార్చి అందు చక్కెరవైచిపుచ్చుకొనిన మూత్రాఘాతసహితమగు ఉష్ణవాతము నివర్తించు.

## క్షౌద్రాద్య ఘృతము.

శ్లో॥ క్షౌద్రార్ధభాగఃకర్తవ్యో భాగస్స్యాత్క్షీరసర్పిషోః । శర్కరా
యాశ్చ చూర్ణంచ ద్రాక్షాచూర్ణంచ తత్సమం । స్వయం



గుప్తాఫలంచైవ తథైవేక్షురకస్యచ । పిప్పలీనాంతథాచూర్ణం
సమభాగంప్రదాపయేత్ । తథైకస్థంమేళయిత్వా ఖల్వేనో
న్మర్ద్యచక్షణం । తచ్చపాణి తలంచూర్ణం లిహేత్క్షీరం తతః
పిబేత । ఏతత్సద్యః ప్రయుంజాన శ్శుద్ధదేహానరస్సదా ।
శుక్రదోషాజ్జయేత్సర్వానే వాతిభృశ దుర్జయాన్ । జయే
చ్ఛోణితదోషాంశ్చ వంధ్యాస్త్రీగర్భమాప్నుయాత్ ॥

తా॥ తేనె $\frac{1}{2}$ భాగము పాలు నెయ్యి ప్రత్యేకము 1 భాగము శర్కర ద్రాక్షాచూర్ణము దూలగొండివిత్తులచూర్ణము నల్లచెఱుకుచూర్ణము పిప్పలిచూర్ణము వీటిని ప్రత్యేకము 1 తులమువంతునచేర్చి ఖల్వమునందునిచి 1 క్షణము మర్దించి 1 తులము చూర్ణమును భక్షించి పిదప పాలుత్రాగిన శుక్రదోషము రక్తదోషము ఇవి నశించుటయేగాక దేహము పరిశుద్ధంబగు. మఱియు వంధ్యాస్త్రీ సేవించిన గర్భవతియగు.

## చిత్రకాద్య ఘృతము.

శ్లో॥ చిత్రకంసారిబాచైవ బలాకాలాచశారిబా । ద్రాక్షావిశల్యా
పిప్పల్యా స్తథాచత్రిఫలాభవేత్ । తథైవమధుకం దద్యా
ద్దద్యాదామలకానిచ । ఘృతాఢకం పచేదేతైః కల్కైరక్ష
సమన్వితైః । క్షీరద్రోణేజలద్రోణే తత్సిద్ధమవతారయేత్ ।
శీతంపరిశ్రుతంచైవ శర్కరాప్రస్థసంయుతం। తుగాక్షీర్యాచ
తత్సర్వం మతిమాన్పరిమిశ్రయేత్ । తతోమితంపిబేత్కాలే
యథాదోషయథాబలం। మూత్రగంధింమూత్రసాద ముష్ణ
వాతమసృగ్దరం । విడ్విఘాతం నిహంత్యేతత్ వస్తికుండలి
మప్యలం। సర్పిరేతత్ప్రయుంజానా స్త్రీగర్భంలభతేచిరాత్ ।
అసృగ్దోషే యోనిదోషే శుక్రదోషే తథైవచ । ప్రయో
క్తవ్యమిదంసర్పి శ్చిత్రకాద్యంసదాబుధైః ॥

తా॥ చిత్రమూలము సుగంధపాల చిట్టాముట్టి నీలి గూడపాల ద్రాక్ష తిప్పతీగె పిప్పళ్ళు త్రిఫలములు అతిమధురము వుశిరికెపలుపు వీటిని ప్రత్యేకము 1 తులము వంతున చూర్ణించి ఆఢకఘృతము 1 ద్రోణము పాలు 1 ద్రోణము నీళ్ళు వీటి

నన్నియు నేకముగఁజేర్చి ఘృతపక్వముగవండి చల్లార్చి 1 ప్రస్థము చక్కెఱ 1 ప్రస్థము వెదురుప్పు కలిపి దోషబలాబలముల నెఱింగి సేవించిన మూత్రగ్రంథి మూత్రసాదము వృష్ణవాతము అసృగ్దరము మలబంధము వస్తికుండలి రక్తదోషము యోనిదోషము శుక్రదోషము యివి నివర్తించుటయే గాక స్త్రీసేవించిన గర్భవతియగు.

### మూత్రాఘాతమునకు పథ్యములు.

శ్లో॥ అభ్యంజనస్వేదవిరేకవస్తిస్స్వేదోవగాహోత్తరవస్తయశ్చ।
పురాతనాలోహితశాలయశ్చమాంసాని ధన్వప్రభవాని
మద్యం । తక్రంపయో దధ్యతిమాషయూషః పురాణ
కూశ్మాండ ఫలంపటోలం। ఉర్వారుఖర్జూరకనారికేళ తాల
ద్రుమాణామపిమస్తకాని।యథాబలం సర్వమిదంచ మూత్రా
ఘాతాతురాణాం హితమాదిశంతి ॥

తా॥ అభ్యంజనము చమటదీయుట విరేకము వస్తికర్మ సేకము స్నానము వుత్తరవస్తికర్మ పాతయెఱ్ఱవడ్లబియ్యము నిర్జలదేశమునందుండు జంతుమాంసము మద్యము మజ్జిగ పెరుగు పాలు మినుములయూషము బూడిదెగుమ్మడిపండు పొట్లకాయ నక్కదోసకాయ ఖర్జూరము టెంకాయ తాటిముంజలు వీటినన్నిటిని రోగబలాబలంబుల నెరింగి పథ్యంబిడవలయు.

### అపథ్యములు.

శ్లో॥ విరుద్ధాన్నానిసర్వాణి వ్యాయామంమార్గశీతలం।
రూక్షంవిదాహివిష్టం భివ్యవాయంవేగధారణం।
కరీరంవమనంచాపి మూత్రాఘాతీవివర్జయేత్ ॥

తా॥ విరుద్ధాన్నము వ్యాయామము దారినడుచుట రూక్షపదార్థము విదాహకరపదార్థము మలబద్ధకరపదార్థము మైథునము మూత్రాదివేగనిరోధము వెదురుమొలకలు వమనము వీటినన్నిటిని మూత్రాఘాతరోగముగల మనుజుడు వర్జించవలయు.

శ్రీరస్తు.

# వైద్యచింతామణి.

## ఆంధ్రతాత్పర్యము.

## అశ్మరీప్రకరణము.

### అశ్మరీరోగ కర్మవిపాకము.

శ్లో॥ పరస్త్రీగామీహ్యపస్మారీభవత్యశ్మరివా ।
స్వర్ణదానంకార్యంతస్య సర్వరోగేదానస్యోక్తత్వాత్ ॥

తా॥ పరస్త్రీగమనము జేయువానికి అపస్మారముగాని అశ్మరీరోగముగాని జనించు. కావున అవి నివారించుటకై స్వర్ణదానములను జేయవలయు.

### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము.

శ్లో॥ శూలప్రమేహప్రపీడిత మశ్మర్యోపహతమాననంచాపి। జన
యతిరవిణాదృష్టోజీవగ్రహేచంద్రజఃపురుషం। గురుగ్రహ
వర్తమానరవిదృష్ట బుధజనితాశ్మరీరోగ ప్రతీకారరూపం
బుధప్రీతయే పూర్వోక్తమేవజపాదికంకుర్యాత్ ॥

తా॥ జననకాలమునందు గురువుతోడ బుధుడుండి సూర్యునిచే జూడబడిన ప్రమేహము అశ్మరీరోగము యివి గలుగు. అది నివర్తించుటకై బుధగ్రహప్రీత్యర్థముగ పూర్వోక్త జపాదులం జేయవలయు.

### అశ్మరీ నిదానము.

శ్లో॥ వాతపిత్తకఫైస్తిస్రశ్చతుర్థీశుక్రజామతా ।
ప్రాయశ్శ్లేష్మాశ్రయాస్సర్వా హ్యశ్మర్యస్స్యుర్యమోపమాః॥

తా॥ వాతాశ్మరి పిత్తాశ్మరి కఫాశ్మరి శుక్లాశ్మరి అని అశ్మరీరోగములు 4 విధంబులుగనుండు. ఇవి తరుచుగ కఫాశ్రితంబులై మృత్యుతుల్యంబులుగనుండు.

### సంప్రాప్తి.

శ్లో॥ విశోషయేద్వస్తిగతస్సశుక్రం మూత్రంసపిత్తంపవనఃకఫంవా ।
యదాతదాశ్మర్యుపజాయతేతుక్రమేణపిత్తేష్వివరోచనాగోః ॥

తా॥ వస్తిగతమగువాయువు కారణవిశేషమువలన ప్రకోపించి శుక్రమును మూత్రమును పిత్తమును కఫమునుక్రమముగ శోషింపజేసి గోగర్భమునందు గోరోచనోత్పత్తిక్రమముగ అశ్మరీరోగమును గలుగంజేయును.

అశ్మరీపూర్వరూపము.

శ్లో॥ వైకదోషాశ్రయాస్సర్వాః అశ్మర్యాపూర్వలక్షణం ।
వస్త్యాధ్మానంతదాసన్న దేశేషుపరితోతిరుక్ ।
మూత్రేబస్తసగంధత్వం మూత్రకృచ్ఛ్రోజ్వరోరుచిః ॥

తా॥ వాతాద్యనేకదోషజన్య అశ్మరీరోగములయందు మూత్రాశయమునందు ఉబ్బరము దానిసమీపదేశములయందంతట మిక్కిలిపీడ మూత్రమున మేకమూత్రమువంటిగంధము మూత్రకృచ్ఛ్రము జ్వరము అరుచి యివి పూర్వరూపములని తెలిసికొనవలయు.

## సామాన్య లక్షణము.

శ్లో॥ సామాన్యలింగంరుజ్నాభి సేవనీవస్తిమూర్ధసు ।
విశీర్ణధారంమూత్రస్స్యాత్తయామార్గనిరోధనే ।
తద్వ్యపాయాత్సుఖం మేహేదచ్ఛంగోమేధకోపమం ।
తత్సంక్షోభాత్క్షతేసాస్రమాయాసాచ్చాతిరుగ్భవేత్ ॥

తా॥ నాభి అస్థిసంధులు వస్త్యగ్రభాగము వీటియందు శూల అశ్మరీసంబంధముచే మూత్రరంధ్రము అడ్డగింపబడి ధారవిచ్ఛిన్నమై మూత్రమువెడలుట అశ్మరి మూత్రద్వారమునుండి తొలంగిన స్వచ్ఛముగను గోమేధికరత్నతుల్యముగను సుఖముగ మూత్రమువెడలుట మూత్రాశయాంతమునందు అశ్మరీసంబంధముచే గాయముతగిలెనేని మూత్రము రక్తమిశ్రితముగవెడలుట బలాత్కారముగ మూత్రమువిడిచిన మిగుల పీడ యివి అశ్మరీసామాన్యలక్షణములని తెలిసికొనవలయు.

## వాతాశ్మరీ లక్షణము.

శ్లో॥ తత్రవాతాద్భృశార్తార్తోదంతాన్ఖాదతివేపతే
మృద్నాతిమేహనంనాభిం పీడయత్యనిశంక్వణన్ ।
సానిలంముంచతిశకృన్ముహుర్మేహతిబిందుశః ।
శ్యావారూక్షాశ్మరీచాస్య స్యాచ్చితాకంటకైరివ ।



తా॥ మిగులపీడగలుగుట పండ్లుపటపటకొరుకుట వణుకుట శిశ్నమును నలుపుకొనుట నాభియందు పిసికికొనుట బాధవలన రాత్రింబగలు అరుచుట అపానవాయువుతో మలమువెడలుట బిందువులు బిందువులుగ మూత్రమునువిడుచుట అందు అశ్మరి నీలవర్ణముగను రూక్షముగను గరుకులుగనునుండుట యిట్టిలక్షణములుగలది వాతాశ్మరి యని యెఱుంగవలయు.

## పిత్తాశ్మరి లక్షణము.

శ్లో॥ పిత్తేనదహ్యతేవస్తిః పచ్యమానఇవోష్మవాన్ ।
భల్లాతకాస్థిసంస్థానా రక్తాపీతాసితాశ్మరీ ॥

తా॥ పొత్తికడుపుయందుమంట పొత్తికడుపుతాకిన వుడుకునటుల వేడిమిగనుండి అశ్మరి నల్లగను యెఱ్ఱగను పచ్చగను జీడిగింజలోని పప్పువలెనుండుట యిట్టిలక్షణములుగలది పిత్తాశ్మరియని యెఱుంగవలయు.

## కఫాశ్మరి లక్షణము.

శ్లో॥ విస్తుద్యతఇవ శ్లేష్మణాశీతలాగురుః ।
అశ్మరీమహతీశ్లక్ష్ణామధువర్ణాథవాసితా ॥

తా॥ పొత్తికడుపుయందు పోట్లుగలిగి శీతముగను జడముగను గొప్పదిగనున్నగను తేనెవర్ణముగను లేక శుభ్రవర్ణముగనుండిన కఫాశ్మరి యనియెఱుంగవలయు.

## బాలాశ్మరి నిదానము.

శ్లో॥ ఏతాభవన్తిబాలానాం తేషామపిచభూయసా ।
ఆశ్రయోపచయాల్పత్వాద్గ్రహణాహరణేసుఖాః ॥

తా॥ గురువు మధురము శీతలము స్నిగ్ధములగు పదార్థముల సేవించుటవలన వాత పైత్య కఫాద్యశ్మరులు బాలురకు తరుచుగజనించు. ఐనను వారియొక్క వస్తి స్వల్పముగను మిగుల వృద్ధిజెందకనుండుటవలన దానిని గ్రహించుటకును బైలువెడలజేయుటకును మిక్కిలి సులభముగనుండు.

## శుక్రాశ్మరి నిదానము.

శ్లో॥ శుక్రాశ్మరీతుమహతాం జాయతేశుక్రధారణాత్ ।
స్థానాచ్చ్యుతమముక్తం హిముష్కయోరంతరేనిలః ।
శోషయత్యుపసంగృహ్య శుక్రంతచ్ఛుక్రమశ్మరీ ॥

తా॥ యౌవనకాలమునందు శుక్రధారణమువలన శుక్రము ఘనీభవించి మైథునకాలమునందు స్వస్థానమునుండివెడలి పూర్తిగ మైథునము జేయబడకయుండుటచే బైలువెడలక శిశ్నవృషణమధ్యములయందు వాతముచేచేర్చబడి శోషించు. దానిని శుక్రాశ్మరియని తెలిసికొనవలయు.

శుక్రాశ్మరి లక్షణము.

శ్లో॥ వస్తిరుక్కృచ్ఛ్రమూత్రత్వం ముష్కశ్వయథుకారిణి ।
తస్యాముత్పన్నమానాయాం శుక్రమేతివిలీయతే ॥

తా॥ వస్తియందుశూల మూత్రకృచ్ఛ్రము వృషణములయందు వాపుగలిగి తత్క్షణమునందే శుక్రము వెడలుట ఇట్టి లక్షణములుగలది శుక్రాశ్మరియని తెలిసికొనవలయు.

శర్కరాశ్మరి నిదానము.

శ్లో॥ పీడితేత్వవకాశేస్మిన్నశ్మర్యేవచశర్కరా । అణుశోవాయునా
నాభిన్నాసాతస్మిన్ననులోమగే। నిరేతిసహమూత్రేణ ప్రతిలో
మేవిబధ్యతే। మూత్రస్రోతః ప్రవృత్తాసా సక్తాకుర్యాదుప
ద్రవాన్।దౌర్బల్యంసదనంకార్శ్యం కుక్షిశూలమథారుచిః।
పాండుత్వముష్ణవాతశ్చ తృష్ణాహృత్పీడనంవమిః ॥

తా॥ మేఢ్రవృషణ మధ్యములయందదిమిన ఆ అశ్మరి యే శర్కరాశ్మరిగను సికతాశ్మరిగను పరిణమించు. అది కొంచము గొప్పగనుండిన శర్కరాశ్మరియనియును మిక్కిలి చిన్నదిగనుండిన సికతాశ్మరియనియును జెప్పంబడు. నది వాయువుచే ప్రేరితమై అనులోమమైనను మూత్రముతోడ బైలువెడలు. ప్రతిలోమమైనను మూత్రమును బంధింపబడు. మూత్రముతో బైలువెడలునపుడు దౌర్బల్యము శ్రమ కృశత్వము కుక్షియందుశూల అరుచి శరీరము తెల్లబారుట వుష్ణవాయువు దప్పి రొమ్ముయందునొప్పి వాంతి యిట్టి వుపద్రములు గలిగియుండు.

శర్కరాశ్మరీ అసాధ్య లక్షణము.

శ్లో॥ ప్రశూననాభివృషణం బద్ధమూత్రంరుజాన్వితం ।
అశ్మరీక్షపయత్యాశు శర్కరాసికతాన్వితా ॥

తా॥ సికతా శర్కరాశ్మరీలయందు నాభి వృషణములు వీటియందు వాపు మూత్రబంధము మిగులవేదన యివిగలిగియుండిన నసాధ్యంబులని తెలిసికొనవలయు.



వరుణమూల కషాయము.

శ్లో॥ క్వాథోవరుణమూలస్య తస్యకల్కేనసంయుతః ।
శిగ్రుమూలస్యచక్వాథః కదుష్ణశ్చాశ్మరీంజయేత్ ॥

తా॥ ఉలిమిడివేరుకషాయముబెట్టి అందు ఉలిమిడిమూలకల్కము నేకలిపి పుచ్చుకొనిన లేక మునగవేళ్ళకషాయము కొంచము వుష్ణముగపుచ్చుకొనినను వాతాశ్మరి నివర్తించు.

పిత్తాశ్మరికి పాషాణభేదికషాయము.

శ్లో॥ పీత్వాపాషాణభిత్క్వాథం సశిలాజతుశర్కరం ।
పిత్తాశ్మరీంనిహంత్యాశు వృక్షమింద్రాశనిర్వ్యథా ॥

తా॥ పాషాణభేదికషాయమునందు శిలాజతుచూర్ణము చక్కెరకలిపి పుచ్చుకొనిన పిత్తాశ్మరి నివర్తించు.

కఫాశ్మరికిశిగ్రు కషాయము.

శ్లో॥ క్వాథోనిపీతస్సక్షార శ్శిగ్రుత్వగ్వరుణత్వచోః ।
కఫజామశ్మరీంహంతి శక్రాశనిరివద్రుమం ॥

తా॥ మునగవేరుపట్ట వులిమిడివేరుపట్ట వీటిని కషాయముబెట్టి అందు యవక్షారముకలిపిపుచ్చుకొనిన కఫాశ్మరి నివర్తించు.

శర్కరాశ్మరికి వరుణాది కషాయము.

శ్లో॥ వరుణస్యత్వచంశ్రేష్ఠం శుంఠీగోక్షురసంయుతాం ।
యవక్షారంగుడందత్వా క్వాథంకృత్వాపిబేద్ధిమం ।
అశ్మరీశర్కరామూత్ర కృచ్ఛ్రాఘాతరుజాపహం ॥

తా॥ మావిలింగపట్ట శొంఠి పల్లేరు వీటిని కషాయముబెట్టి అందు యవక్షారము బెల్లముచేర్చిపుచ్చుకొనిన శర్కరాశ్మరి మూత్రకృచ్ఛ్రము మూత్రాఘాతము యివి నివర్తించు.

ఏలాది కషాయము.

శ్లో॥ ఏలామధుకగోకంట రేణుకైరండవాసకాః ।
కృష్ణాశ్మభేదసహితాః క్వాథపషాంసుసాధితః ।
శిలాజ్జతుయుతఃపేయ శ్శర్కరాశ్మరికృచ్ఛ్రహా ॥

తా॥ ఏలకలు 1 భాగము అతిమధురము 2 భాగములు పల్లేరు 3 భాగములు రేణుకలు 4 భాగములు ఆముదపువేరు 5 భాగములు అడ్డసరము 6 భాగములు పిప్పళ్ళు 7 భాగములు పాషాణభేది 8 భాగములు వీటిని కషాయముబెట్టి శిలాజతుచూర్ణమును జేర్చిపుచ్చుకొనిన శర్కరాశ్మరి నివర్తించు.

శ్లో॥ వరుణాత్వక్కషాయస్తు పీతో గుడసమన్వితః ।
అశ్మరీంపాతయత్యాశు వస్తిశూలంచనాశయేత్ ॥

తా॥ ఉలిమిడిపట్టకషాయమున బెల్లముకలిపిత్రాగిన అశ్మరిపడుటయేగాక వస్తిశూల నివర్తించు.

## శుంఠ్యాది కషాయము.

శ్లో॥ శుంఠ్యగ్నిమంథాపామార్గ శిగ్రువరుణగోక్షురైః ।
అభయారగ్వధఫలైః క్వాథంకుర్యాద్విచక్షణః ।
రామఠక్షారలవణ చూర్ణందత్వాపిబేన్నరః ।
అశ్మరీమూత్రకృచ్ఛ్రఘ్నం దీపనంపాచనంపరం ॥

తా॥ శొంఠి కూరనెల్లి ఉత్తరేణు మావగవేరుపట్ట వులిమిడిపట్ట పల్లేరు కరక్కాయవొలుపు రేలగిజరు వీటిని సమాంశములుగ కషాయముబెట్టి అలదు ఇంగువ యవక్షారము సైంధవలవణము వీటినిచేర్చి సేవించిన అశ్మరి మూత్రకృచ్ఛ్రము ఇవి నశించుటయేగాక దీపనపాచనములు గలుగు.

## పాషాణభేది కషాయము.

శ్లో॥ పాషాణభిద్వరుణ గోక్షురకోరుబూక క్షుద్రాద్వయంక్షురక
మూలకృతఃకషాయః । దధ్నాయుతోజయతిమూత్రవిబంధ
శుక్రముగాశ్మరీమపిశర్కరయాసమేతాం ॥

తా॥ పాషాణభేది వులిమిడిపట్ట పల్లేరు ఆముదపువేరు వాకుడువేరు ములకవేరు యేనుగుపల్లేరువేరు వీటిని కషాయముబెట్టి పెరుగుచేర్చి పుచ్చుకొనిన మూత్రాఘాతము శుక్రదోషము ఉగ్రమగు అశ్మరి శర్కరాశ్మరి ఇవి నివర్తించు.

## కులిత్థ కషాయము.

శ్లో॥ పలద్వయమితేకోష్ణే కులిత్థస్యశృతేత్వపః ।
లవణంశరపుంఖేన సార్ధంమాషద్వయోన్మితం ।



క్షిత్వాపిబేత్పతేత్తస్య మూత్రేణసమమశ్మరీ ।
శర్కరాసికతాచాపి దృష్టమేతదనేకధా ॥

తా॥ 2 పలములు ఉలవలకషాయముగ్రహించి అందు సైంధవలవణము వెంపలివేరు చూర్ణము వీటిని 2 మాషములయెత్తువంతున కలిపిపుచ్చుకొనిన అశ్మరి మూత్రముతో బైటికివెడలుటయేగాక శర్కరాశ్మరి సికతాశ్మరి ఇవి నివర్తించు.

## మంజిష్ఠాది చూర్ణము.

శ్లో॥ మంజిష్ఠాత్రాపుసంబీజం జీరకశ్శతపుష్పికా ।
ధాత్రీఫలంబదరకం గంధకంచమనశ్శిలా ।
ఏతేషాంసమభాగానాం చూర్ణంటంకమితంనరః ।
భక్షయేన్మధునాసార్ధం పతేత్తస్యాశ్మరీధ్రువం ॥

తా॥ మంజిష్టములు దోసవిత్తులు జీలకఱ్ఱ సదాప ఉశిరికవలుపు రేగుగిజరు శుద్ధిజేసిన గంధకము శుద్ధిజేసినమణుశిల వీటినన్నియు సమభాగములుగచూర్ణించి టంకప్రమాణము తేనెతో సేవించిన అశ్మరి బయలువెడలు.

## త్రికంటకాది చూర్ణము.

శ్లో॥ త్రికంటకస్యబీజానాం చూర్ణంమాక్షికసంయుతం ।
ఆవిక్షీరేణసప్తాహం పిబేదశ్మరిభేదనం ॥

తా॥ పల్లేరుకాయలచూర్ణమునందు తేనె మేకపాలుకలిపి 7 దినములుపుచ్చుకొనిన అశ్మరి నివర్తించు.

## వరుణాది ఘృతము.

శ్లో॥ వరుణస్యతులాంక్షుణ్ణాం జలద్రోణేవిపాచయేత్ । పాదశేషం
పరిశ్రావ్య ఘృతప్రస్థం విపాచయేత్ । వారుణీకదళీబిల్వం
తృణజంపంచమూలకం । అమృతాత్వశ్మజందేయం బీజంచ
త్రపుసస్యచ।శతపర్వాతిలక్షారః పలాశక్షారఏవచ । యూధి
కాయాశ్చమూలాని కర్షైకానిసమర్పయేత్ ।అస్యమాత్రాం
పిబేజ్జంతు ర్దేశకాలాద్యపేక్షయా।జీర్ణేచానుపిబేత్సర్వ మజీర్ణే
మస్తుమేనచ । అశ్మరీం శర్కరాంచైవ మూత్రకృచ్ఛ్రంచ
నాశయేత్ ॥

తా॥ ఉలిమిడిపట్ట 100 పలములు నలియఁగొట్టి ద్రోణప్రమాణోదకమునందు వైచి 4 వ పాలు మిగులునటుల కషాయముకాచి వడియఁగట్టి అందు 1 ప్రస్థము నెయ్యిచేర్చి నెయ్యి మిగులునటులవండి (వారుణీ) అరటిగడ్డ బిల్వవండు తృణపంచమూలములు తిప్పతీగ శిలాజతుభస్మము ములుదోసవిత్తులు గరికె వేరు తిలజక్షారము పలాశక్షారము అడవిమల్లెవేరు వీటినన్నియు ప్రత్యేకము 1 కర్షప్రమాణము చూర్ణించి వైచి కలియఁబెట్టి దేశకాలానుగుణ్యముగ జీర్ణశక్తికలిగియుండువాడు సేవించవలయు. జీర్ణశక్తిలేనివాడు దీనిని సేవించి పిదప పెరుగుమీది తేటనుపుచ్చుకొనిన అశ్మరి శర్కర మూత్రకృచ్ఛ్రము ఇవి నివర్తించు.

## పాషాణభేది రసము.

శ్లో॥ శుద్ధసూతంద్విధాగంధం శిఖితుత్థంరసోపమం । శ్వేతాపునర్నవావాసా గిరికర్ణీరసోద్భవైః। ప్రతిద్రావైస్త్ర్యహంమర్ద్యం శుష్కంతచ్ఛారు సంపుటే । స్వేదయేద్వాలుకాయంత్రే దినైకంతంవిచూర్ణయేత్ ।రసఃపాషాణభిన్నామ ద్విగుంజోఽహ్యశ్మరీహరః।గోపాలకర్కటీదుగ్ధే భూధాత్రీచాపిపేషితా। కుళుత్థస్యాపిచక్వాథః స్త్వనుపానం ప్రశస్యతే । సఘృతం గోక్షురక్వాథం రాత్రౌతైలేనలేహయేత్ ॥

తా॥ శుద్ధరసము 1 భాగము శుద్ధగంధకము 2 భాగములు శుద్ధమణుశి 1 భాగము వీటినన్నిటిని ఖల్వమునందునిచి తెల్లగలిజేరు అడ్డసరము గంటెన [illegible] రసములతో ప్రత్యేకము 3 మార్లు మర్దించి నీడనుయెండించి కాచకుప్పెయందునిచి వాలుకాయంత్రమున 1 దినము మందాగ్నితోవండి సాంగశీతలమునదీసి చూర్ణించి 2 గుంజనులయెత్తు బుడమ నేలవుశిరిక వీటిని పాలతోనూరి ఈ అనుపానముతోగాని లేక ఉలవలకషాయముతోగాని పల్లేరుకషాయములో నెయ్యిచేర్చిగాని సేవించిన అశ్మరీరోగములు నివర్తించు. రాత్రులయందైనను పల్లేరుకషాయములో తెల్లనిఆవాలనూనె అనుపానముతో ఔషధమును సేవించవలయు.

## శర్కరాశ్మరికి త్రివిక్రమ రసము.

శ్లో॥ తామ్రభస్మత్వజాక్షీరే పాచ్యంతుల్యే ఘృతేపచేత్ । తత్తామ్రంశుద్ధసూతంచ గంధకంచసమంసమం।నిర్గుండ్యుత్థద్రవైర్మర్ద్యం దినంతద్గోళముద్ధరేత్ ।దినైకంవాలుకాయంత్రేపాచ్యం యోజ్యంద్విగుంజకం । బీజపూరస్య మూలంతు సజలం



చానుపాయయేత్ । రసస్త్రివిక్రమోనామ్నా మాసైకం చాశ్మరీప్రణుత్ ॥

తా॥ తామ్రభస్మమును మేకపాలయందువైచి బాగుగకాచి పాలకు సమముగ నెయ్యిచేర్చి పచనజేసి పిదప తామ్రభస్మమునకుసమము శుద్ధరసము శుద్ధగంధకము చేర్చి వావిలాకుపసురుతో 1 దినము మర్దించి ఘుటికజేసి వాలుకాయంత్రమున 1 దినమువండి 2 గుంజములయెత్తు చొప్పున సేవించి మాదీఫలపువేరు కషాయము త్రాగిన అశ్మరీరోగము హరించు. ఇదియు త్రివిక్రమరసమనంబడు.

## పాషాణవజ్రక రసము.

శ్లో॥ శుద్ధసూతంద్విధాగంధం ద్రవైః శ్వేతపునర్నవైః । మర్దయిత్వాదినంఖల్వే రుద్ధ్వాతంభూధరేపచేత్ । దినాంతేతత్సముద్ధృత్య చూర్ణయేదతిచిక్కణం। పాషాణభేదసంయోజ్య చూర్ణతుల్యం ద్విమాషకం । భక్షయేదశ్మరీంహంతి రసఃపాషాణవజ్రకః।గోపాలకర్కటీమూల క్వాథంమధుయుతం పిబేత్ । గోకంటకకుభాభద్రా మూలక్వాథంపిబేన్నిశి ॥

తా॥ శుద్ధరసము 1 భాగము శుద్ధగంధకము 2 భాగములు వీటిని ఖల్వమునందునిచి తెల్లగలిజేరు రసముతో 1 దినము మర్దించి గాజుకుప్పెయందునిచి మూతిని [illegible]చి 1 దినము భూధరపుటంబిడి చల్లారినపిదప దీసి మెత్తగ చూర్ణించి చూర్ణమునకు సమము కొండపిండివేళ్ళ చూర్ణమునుచేర్చి పగటియందు బుడమవేరు కషాయములో తేనెచేర్చి 2 మాషములయెత్తు ఔషధమును రాత్రులయందు పల్లేరు వెదురుప్ప భద్రముస్తలు వీటికషాయముతోడను సేవించిన అశ్మరీరోగములన్నియు నశించు.

## పథ్యములు.

శ్లో॥ కుళుత్థముద్గగోధూమా జీర్ణశాలీయవాహితాః ।
ధన్వామిషంతండులీయం జీర్ణకూశ్మాండకంఫలం ।
ఆర్ద్రకంయవక్షారశ్చ పథ్యమశ్మరిరోగిణాం ।

తా॥ ఉలవలు పెసలు గోధుమలు పాతబియ్యము యవలు నిర్జలప్రదేశమునందుండు జంతుమాంసము చిర్రికూర గుమ్మడిపండు అల్లము యవక్షారము ఇవి యన్నియు అశ్మరీరోగములయందు పథ్యములని యెఱుంగవలయు.

శ్లో॥ వస్తిర్విరేకో వమనంచలంఘనం స్వేదోవగాహో పిచవారి సేచనం। యవాఃకుళుత్థాశ్చ పురాణశాల్యోమద్యా నిధన్వాండజ సంభవోరసః। పురాణ కూశ్మాండఫలంచడూలో గోకంటకోవారుణశాకమార్ద్రికం। పాషాణభేదోయవశూకవైణవాః బిత్వాసమాకర్షణమశ్మనామపి। ఏతానిసర్వాణి భవంతి సర్వదాముదేశ్మరీ రోగనిపీడితాత్మనాం॥

తా॥ వస్తికర్మ విరేచనము వమనము లంఘనము చమటదీయుట స్నానము శరీరముపై వుదకము ప్రోక్షించుట యవలు ఉలవలు పాతసంబాబియ్యము మద్యము నిర్జలదేశమునందు జనించిన పక్షిమాంసరసము పాతగుమ్మడికాయ ఛిల్లీశాకము పల్లేరు పులిమిడి అల్లము కొండపిండివేరు యవక్షారము వెదురుమొలకలు ఇవి మూత్రస్థానము నందుండు అశ్మరిని భేదించి బైలుపరుచుటచే అశ్మరీరోగములకు హితకర పథ్యములని యెరుంగవలయు.

## అపథ్యములు.

శ్లో॥ మూత్రస్యశుక్రస్యమలస్యరోధం విష్టంభిరూక్షంగురుచాన్నపానం। విరుద్ధపానాశనమశ్మరీ వాన్ప్రివర్జ.యేత్సతతం చాప్రమత్తః॥

తా॥ మూత్రము శుక్రము వీటివేగముల నడ్డగించుట మలమును బద్ధకము చేయు నట్టి అన్నము రూక్షాన్నము జడాన్నము ఇవియన్నియు అపథ్యములని యెరుంగవలయు

ఇతి శ్రీమదాపస్తంబసూత్రకుల సుధార్ణవ పూర్ణసుధాకర శ్రీవత్సగోత్రతిలక
సకలవిద్యాప్రవీణ శ్రీమదమరేశ్వర భట్టారకప్రియతనూజ భైషజ్య
విద్యాపారీణ సకలపాండిత్యప్రవీణ శ్రీమదింద్రకంఠ
వల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ
ప్రమేహ మూత్రకృచ్ఛ్ర మూత్రా
ఘాత అశ్మరీ ప్రకరణన్నామ
దశమోవిలాసః.

1656

1656

165b

165b

END OF
TITLE